మువిరా యద్వృత్తి రాజ్యేన కిను

గోలకొండ కవుల సంచిక

సంపాదకుడు

సురవరము ప్రతాపరెడ్డి. బి. ఏ., బి. ఎల్.

ప్రకాశకులు:

గోలకొండపత్రికా కార్యాలయము

హైదరాబాదు - దక్కను

శా. శ. ౧౮౫౬

మూల్యము

గోలకొండపత్రిక చందాదారులకు ... రూ ౧ — ౦ —

ఇతరులకు ... ... ,, ౨ — ౦ —

గోలకొండ ముద్రణాలయము

హైదరాబాదు - దక్కన్

1934

అంకితము

అమరచింత - ఆత్మకూరు సంస్థాన ప్రభ్వీణి

శ్రీ శ్రీ శ్రీ

సవై రాణీ భాగ్యలక్ష్మమ్మ

బహాదరువారికి

శ్రీవారి నిర్మల యశ స్సౌరభము
నిఖిలాంధ్ర ప్రపంచము నందు
చిరస్థాయిగా బ్రసరించు నట్లు

గోలకొండ

ఆంధ్రకవివరేణ్య కవితావిలాసపుష్పము

కృతజ్ఞతాబద్ధముగ - అనుజ్ఞాపూర్వకముగ

సమర్పితము

ఆశీస్సు

౧

శ్లో. శ్రీమద్దివ్యరథాంగ శంఖసుమహా పద్మాదిసర్వాయుధైః
శ్రీమత్కౌస్తుభ దివ్యహారమణిభి శ్శ్రీవత్సచిహ్నాదిభిః
యుక్తశ్శ్రీపతి శ్శేషనిత్యమవతు శ్రీభూమినీళాదిభిః
శ్రీరామా వనిపాల మౌళిమహిషీం శ్రీభాగ్యలక్ష్మ్యంబికాం.

— తి. బు. వేంకటాచార్యులు

౨

మ. స్థిరసామ్రాజ్యమనామయంబు జయలక్ష్మీవ్యాప్తి శశ్వద్యశ
స్స్ఫురణంబండిత పోషణాభిరతి సంపూర్ణానుకంపాప్తియుఁ
బరమోదార్యము నైజపాదభజన వ్యాసంగముఁ గూర్చి శ్రీ
కర కుమ్మార్తి గిరీశుఁడోము నిను దీర్ఘఁ భాగ్యలక్ష్మ్యంబికా.

— దీక్షితుల నరసింహశాస్త్రి

౩

జయతుజయతు నైజాం చక్రవర్తీచ రాజ్యం
జయతుజయతు రాజత్పుత్రజా తత్కుటుంబం
జయతుజయతు తస్యా న్నుగ్రహాల్లబ్ధరాజ్యా
జయతుజయతు రాజ్ఞీ భాగ్యలక్ష్మ్యంబికాఖ్యా.

—జోశ్యం వేంకటాచార్యులు

కీ. శే. శ్రీమంతు

సవై రాజా శ్రీరామ భూపాలరావు బహద్దరుగారు

ఆత్మకూరు సంస్థానాధిపతులు.

గోలకొండ కవుల సంచిక



సంపాదకుడు

శ్రీ సురవరము ప్రతాపరెడ్డి గారు

బి. ఏ. బి. ఎల్.

ఆత్మకూరు సంస్థాన చరిత్ర 7/5-

ఇది మహిబూబునగరము జిల్లాలో చేరినది. ఇది పూర్వము అజరు చింత (అమరచింత) వర్ధమాను అను రెండు పరగణాలదిగానుండెను. ఈ సంస్థానములో ౬౮ గ్రామములున్నవి. ఈ సంస్థాన మూలపురుషుడు గోపాలరెడ్డి. వీరి తర్వాతివారి వంశవృక్షమిది.

వంశావళి

- గోపాలురెడ్డి
  - పెద్దగోపిరెడ్డి
  - చిన్నగోపిరెడ్డి
    - చంద్రారెడ్డి
      - రామకృష్ణారెడ్డి
        - తిరుమలరావు
          - సాహెబురెడ్డి
          - రెండవ గోపిరెడ్డి
            - సర్వారెడ్డి
              - చిన్నారెడ్డిదేశాయి
                - సర్వారెడ్డి
                  - ప్రథమతిమ్మారెడ్డి
                    - ప్రథమసాహెబురెడ్డి

రంగారెడ్డి

గోపిరెడ్డి

రెండవసాహెబురెడ్డి

బుక్కారెడ్డి

లక్ష్మారెడ్డి

శేషాద్రిరెడ్డి

తాతారెడ్డి

రెండవతిమ్మారెడ్డి

సోమిరెడ్డి

పెద్దవెంకటరెడ్డి	చిన్నవెంకటరెడ్డి

(పెద్దవెంకటరెడ్డి)

బాలకృష్ణారెడ్డి

రాజా సోమభూపాలరావుగారు

రాజా సీతారామభూపాలరావుగారు

రాజా శ్రీరామభూపాలరావుగారు

ఆత్మకూరు సంస్థాన చరిత్ర.

ఈ కడపటి రాజులుంగారు చనిపోయి ౪౪ సంవత్సరములయ్యెను వీరి ధర్మపత్ని శ్రీమంతు సవై రాణీ భాగ్యలక్ష్మమ్మ బహద్దరుగారు యిప్పుడు రాజ్యము చేయుచున్నారు.

ఈ సంస్థాన మూలపురుషులగు గోపాలరెడ్డిది మొదట తిరుపతి ప్రాంతపు చంద్రగిరి యనునగరము. రుద్రమదేవి సామంతుండగు గోనబుద్ధారెడ్డి తిరుపతియాత్రచేసినపు డీగోపాలురెడ్డి వారికి సపర్యలుచేసెను. వీరిని బుద్ధారెడ్డి తన రాజధానికి శా. శ. ౧౨౧౮ లో పిలిపించి మఖ్తల నాడ గౌడరికమిచ్చెను. ఇతని యనంతరము చిన్నగోపిరెడ్డి శా. శ ౧౨౭౫ లో ౫ పరగణాలు పంచుమహాల్ తాలూకా, సర్నాడగౌడివతన్ కాట భూపతిసనదుమూలమునపొందెను. క్రీ.శ. ౧౩౦౪లో ప్రతాపరుద్రుని తోగ్లాకు కొడుకు జయించెను. తదనంతరము బహమనీరాజ్య స్థాపనయ్యెను- అప్పుడు అల్లావుద్దీన్ హసన్ గంగూ బహమనీపై రాజారాం అనువాడు తిరుగుబాటు చేయ గోపిరెడ్డికి వానిని బట్టుటకై తాకీదయ్యెను. అప్రకార మొనర్పుటచే ఫిరోజు గడునకు సంబంధించిన సర్కారు ముజఫర్నగర్ పరగణాలో కడేచూరులో నాడగౌడు సర్నాడగౌడు, దేశముఖ దేశపాండ్యాగిరి, దేశాయిగిరి మున్నగు రుసుములు వీరికిసనదుద్వారా యియ్యబడెను. వీరియనంతరము చంద్రారెడ్డి ౩౫ వండ్లు రాజ్యముచేసెను. వీరే కురుమూర్తి దేవాలయము కట్టించిరి.

రెండవ గోపిరెడ్డికాలములో గోలకొండరాజ్యము అభివృద్ధికివచ్చెను. అప్పుడు అబ్దుల్లాకుతుబుషా రాజ్యము చేయుచుండెను. ఆకాలములో గుత్తి ముగడ్డ దుర్గమును గోపాలరావు అనునతడు స్వాధీనపరచుకొని తిరుగుబాటు చేసినందున సుల్తానుయాజ్ఞపై గోపిరెడ్డి యతనిఁబట్టుకొనెను. ఈపనికై వీరికి ముచ్చింతల అల్లిపురము అను జాగీర్లనిచ్చి పాన్సద్ (౫౦౦) మన్సబ్ దారీ ౨౦౦ సవార్లు ఉంచుకొనుటకు సెలవయ్యెను. ఇతని కిద్దరు కొడుకులు వారు తమ జాగీరు భాగించుకొనిరి. గోపిరెడ్డి భాగమునకు అమరచింత వడ్డెమానులు వచ్చెను. సాహెబురెడ్డికి కడేచూరు, మగ్తలవచ్చెను.

గోపిరెడ్డి యనంతరము శర్వారెడ్డి హి. ౧౧౯౮ లో రాజ్యముచేసెను. తర్వాత రెండవ సర్వారెడ్డి ఔరంగజేబు కాలములో రాజ్యమునకు వచ్చెను. ఆకాలములో అలంగీరు సేనాని రాయచూరుమీదుగా సైన్యముతో పోవుచుండ నతనికి సర్వారెడ్డి సాయపడెను. తత్ఫలితముగా వీరికి

మొత్తము తాలూకాను ౫౦ వేలకు గుత్తకిచ్చి దుప్పల్లిగ్రామము జాగీరు గానిచ్చి జుండా, నగార, ౫౦౦ సవార్లు మున్నగు రాజచిహ్నము లుంచుకొన సనదియ్యబడెను.

తిమ్మారెడ్డి కాలమువరకు పీష్వాల అధికారము ప్రారంభమయ్యెను. రాజా చంద్రసేన జిలేదారు పీష్వాల యాజ్ఞచే నీదేశమువచ్చి తిమ్మారెడ్డికి హి. ౧౧౨౧ లో అమరచింత, వడ్డెమాను పరగణాల మా. ౫౦ వేలకు గుత్తకిచ్చి తనపేర చంద్రగడము, తన భార్యపేర ధర్మపురము అను గ్రామముల గట్టించి వాని దేశముఖీ మున్నగురుసుములు వీరికేయిచ్చిపోయెను.

రెండవ సాహేబురెడ్డి కాలమువరకు ఆసఫ్జాహీ ప్రభుత్వము స్థాపింపబడెను. హి. ౧౧౩౬ లో ఆసఫ్జాహీ కర్ణాటకముపై దండెత్తిపోవుచుండ సాహెబురెడ్డి వారికి సాయపడినందున వారికి సవై రాజా బిరుదమును నిచ్చి పూర్వ సనదులు ఖాయపరచిరి.

తర్వాత వేంకటరెడ్డికి హి. ౧౨౩౫ లో సికిందర్జా దర్శనమబ్బెను. వారికి అమరచింత, వడ్డెమాను పట్టేల సనదులను రాజా చందూలాలుగా రిప్పించిరి. ఇతని కాలమందే తిప్పడంపల్లెనుండి ప్రకృతపు ఆత్మకూరునకు రాజధాని మార్పబడెను.

రాజా సోమభూపాలరావుగారికి హి. ౧౨౨౬ లో సిరాజుద్దౌలా మంత్రికాలములో రూ ౫౨౦౧ ల మాఘుకు వర్ధమాను అమరచింత పట్టీలను శాశ్వతముగా బిక్‌మఖ్తాగా సనదులియ్యబడెను. సర్ సాలార్‌జంగు కాలములో నీ మొత్తము ౭౦ వేలు చేయబడెను.

వీరి కుమారులు శ్రీమంతు సవై రాజా సీతారామ భూపాలరావు బల్వంతె బహాదరు విరోధికృతు సంవత్సర ఆశ్వయుజ బహుళ పంచమినాడు జన్మించిరి. ఆజానుబాహువు. గంభీరాకారము. వీరాగ్రేసరులు. రాజ్యమును మిక్కిలి బాగుగ పరిపాలించుచుండినవారు. అనేక విద్వత్కుటుంబములను తమ సంస్థానమునందు నివసింపజేసినవారు. వీరు గుఱ్ఱపుస్వారియం దద్భుత శక్తిగలవారుగానుండిరి. గురికాల్చుటయందు నిరుపమానులు. పెద్దపులులను వేటాడుటయందు అత్యుత్సాహ సాహసములు గలవారుగానుండిరి. వీరుతమ కాలమున ఉకుశలవాగునుండి అనేక కాలువలను తీయించినవారు లక్షరూపాయలను వ్యయముచేసి మహాసత్త్రాహామును తమ తల్లిగారి యాజ్ఞచే తమకు ౧౮ వ వయస్సున శుక్ల సంవత్సరమునచేసి తమ వంశమును తమసంస్థానమును దిగంతములకు ప్రసిద్ధి జెందునట్లు చేసినారు. వీరు తమ జీవితకాల

మున విశ్వావసు సంవత్సర కార్తిక బహుళ సప్తమినాడు తమ కుమారులగు రాజా శ్రీరామభూపాలు గారికి పట్టాభిషేకము నొనరించి అదే కార్తిక బహుళ నవమినాడు పరలోకగతులైరి.

వీరి కుమారులు కీర్తిశేషులయిన శ్రీమంతు స్వర్గీయ రాజా శ్రీరామ భూపాలు బల్వంత బహదరుగారు అమరచింతాత్మకూరు సంస్థానము ౧౭౧౦ శా.శకమున సర్వధారి సంవత్సర అధిక చైత్ర శుక్ల పంచమినాడు వృశ్చికలగ్న మందు రాజా సీతారామభూపాల బల్వంత బహదరు గారివలన రామలక్ష్మ మ్మగారి గర్భాబ్ధియందు నావిర్భవించిరి. ఈ రాజా శ్రీరామభూపాల్ బహ దరుగారు ఆంధ్రాంగ్లఫార్సీ భాషలను అభ్యసించి యుండిరి. మరియు శాంతి, శమ, దమ, వివేకాది గుణములచే కూడుకొని యుండెడివారు. ఈ రాజా శ్రీరామభూపాలు బహదరుగారు విశ్వావసు సంవత్సర కార్తిక బహుళ సప్త మినాడు తమ తండ్రిగారగు శ్రీమంతు స్వర్గీయ రాజా సీతారామభూపాలు బల్వంత బహదరు అమరచింతాత్మకూరు సంస్థానాధీశుల యాజ్ఞచే సింహాస నమున మూర్ధాభిషిక్తులై ప్రసిద్ధిబొంది ప్రమోదూత సంవత్సర వైశాఖ బహుళ అమావాస్యనాడు పరలోకమును జెందిరి.

శ్రీమంతు స్వర్గీయ రాజా శ్రీరామభూపాలరావు బల్వంత బహదరుగారి పట్టపురాణీ శ్రీమంతు స్వర్గీయరాణీ భాగ్యలక్ష్మమ్మగారు పతివ్రతా శిరోమణులు, దేవబ్రాహ్మణ భక్తియుక్తలు, ప్రజాపాలనా పారీణురాలు, న్యాయైకవిచక్షణలు, ధైర్య స్థైర్య సౌశీల్య చాతుర్యవినయాది సుగుణో పేతలు, విద్యావివేకయుతలు, రాజనీతినిపుణురాలు. ఈ రాణీబహాదరు గారిట్టి వారైనందుననే హెచ్. ఇ. హెచ్. నిజాం ఉస్మానియా పాదుషా గారి ప్రేమధారాప్రవాహ పాత్రులై ఫసలి ౧౩౨౩ లో భావసంవత్సర జ్యేష్ఠ శుక్ల పూర్ణిమనాడు అమరచింతాత్మకూరు సంస్థాన సింహాసనమునందు పట్టా భిషిక్తులయిరి. ఈ రాణీ బహాదరుగారు ఖరసంవత్సర ఆశ్వయుజ శుక్ల షష్ఠి నాడు వృషభలగ్నమందు దోమకొండ సంస్థానాధీశులగు జస్వంత్ గారివలన రంగమాంబయొక్క గర్భశుక్తిముక్తాఫలమై జన్మించిరి. వీరు చిన్నతనము ననే యనేక సత్కార్యములను, అనంతశయనము సేతు మొదలగు దక్షిణ యాత్రలను తమ పెనిమిటియగు రాజా శ్రీరామభూపాలు ప్రభువరేణ్యుల తోపాటు చేసిన మహాపుణ్యమూర్తులు. శ్రీవారి రాజ్యపరిపాలనములో రాజ్యాభివృద్ధి సర్వతోముఖముగా నుండుగాత మని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

ప్రస్తావన

వాగ్రచన వర్తమానమున కుపకరించునది. గద్యప్రబంధము కతిపయకాలజీవితముకలది. పద్యప్రబంధము బహుకాలము వర్తించునది. ఏతద్రహస్యమును గ్రహించియే ప్రాజ్ఞులు తమ యమూల్యాభిప్రాయములను విశ్వశ్రేయమభిలషించి ఛందోబద్ధమగు వాక్యములలో లిఖించియున్నారు. ప్రపంచవాఙ్మయమును బరిశీలించినయెడల ఆదికావ్యములన్నియు ఛందోబద్ధములే. అవియే మన పూర్వులగు ప్రాజ్ఞులు మనకిచ్చినయమూల్యసంపత్తు. కవిత్వమే ప్రపంచాభివృద్ధికి ముఖ్యకారణము. వాల్మీకి, వ్యాస, కాళిదాసాదులను దీసివేసిన నింక సంస్కృతమున మిగులునది తక్కువే. నన్నయ, తిక్కన, పోతనాదులను విస్మరించినచో నాంధ్రమున కస్థిభారము లేనట్లే. ఇట్టి కవుల గ్రంథపఠనమువలననే నేటికిని హైందవనాగరికత నిలచి యున్నది.

“సుకవితా యద్యస్తి రాజ్యేనకిం’ (మంచికవితయున్నచో రాజ్యమెందులకు) అని భర్తృహరి తనయభిప్రాయమును వెల్లడించినాఁడు.

కావ్యం యశసేర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యఃపరనిర్వృతయే కాంతాసమ్మిత తయోపదేశయుజే.

(కావ్యమువలన యశస్సు, ధనము, వ్యవహారజ్ఞత, అమంగళపరిహారము, ఉత్తమానందము కలుగును. మరియునది కాంతవలె సరసముగా నుపదేశ మొనరించును.) అని కావ్యప్రకాశిక నిర్వచించి యున్నది. కవిత్వమసామాన్యమైనశిల్పము. కావుననే తిక్కన “అమలోదాత్త మనీషనేనుభయ కావ్యప్రౌఢిఁ బాటించు శిల్పమునఁ బారగుఁడఁ” అని చెప్పికొనెను- కవిత్వమునకుఁదోడు పాండిత్యముండినా యట్టి ధనసంపన్నులు వీరలే కాని యన్యులుగారు అని ఉద్భటసాగరుఁ డిట్లు వాక్రుచ్చెను:

అవయః కేవలకవయః కీరాస్స్యుః కేవలంధీరాః
వీరాః పండితకవయః తానవమంతాతు కేవలంగవయః.

ప్రస్తావన.

మఱియు "నానృషిఃకురుతేకావ్యం". అని పెద్దలువచించిన వాక్యము సత్యేతరముకాదు. ఆనంద తన్మయులును, ప్రతిభావంతులునునగువారి యుత్తమానంద సమయములందుఁ బ్రకటీకృతమైనదే కవిత (Poetry is the record of the best and happiest moments of the happiest and best minds) అని షెల్లీకవియును, ప్రేమమయులును, సత్యద్రష్టలై వానినిఁ బ్రవచనము చేయువారును కవులు (Poets are all who love, who feel great truths and tell them) అని బెయిలీ మహాశయుఁడును జాటియున్నారు.

కవిత్వమహిమ యిట్టిది గనుకనే దానిని లలితకళలయందొకటిగనేకాక ప్రాముఖ్యమయినదిగా మనవారు పరిగణించియున్నారు. భూతభవిష్యద్వర్తమానములను దన దివ్యనేత్రములతో వీక్షించి యుత్తమసందేశమొసంగువాఁడు కవి. రవిగాననిచో కవిగాంచునే కదా యను నుడి సుప్రసిద్ధము. "హిందూదేశమునైననువదలుకొందుముగాని మాషేక్స్పియరునువదలము" అని యొకానొకపండితుఁడు చెప్పినమాటలవలన నింగ్లీషువారికిఁ గవులయెడగలభక్తి స్పష్టమగుచున్నది. కవిలేనిదేశమరణ్యము. కవిలేనిజాతి యనాగరక సంఘము.

ఇట్టి భావపరంపరలలోఁ దన్మయులైయున్న వారికి "నిజాంరాష్ట్రములోఆంధ్రకవులు పూజ్యము."అని గోలకొండపత్రిక తొమ్మిదవ సంవత్సరాదిసంచికలో ఆధునిక భావకవిత్వతత్వము అను శీర్షికగల వ్యాసమునందుశ్రీముడుంబ వేంకట రాఘవాచార్యులు, బి. ఏ. బి. ఇ. డి. గారు నుడువుటఅసామాన్యముగాఁగనఁబడెను.ఇట్టి విడ్డూరపు అభిప్రాయములు నిజాంరాష్ట్రములోని యాంధ్రులనుగూర్చి పలుమారువినుట తటస్థించినది. అయిననీయభిప్రాయములు ఇచ్చటిపరిస్థితులుదెలియకను, తెలిసికొనుట కవకాశములేమియు వెల్లడింపఁబడినవేగాని ద్వేషబుద్ధిచేఁ గాదనుట నిశ్చయము:

నిజాంరాష్ట్రాంధ్రభూభాగము "అచ్చతెనుంగుగబ్బమునకాదిపదంబయి పొల్చుభాగ్యముఁ హెచ్చుగఁగన్న దేశ"మనియు నిచ్చట కవులునుపండితులును తండోపతండములుగా నుండుటయు నట్టివారి పాండిత్యము మిడిమిడి, పాండిత్యముగాక దిట్టమై సాహిత్యయుక్తమై భావప్రపూర్ణమైపూర్వపు శ్రీనాథపోతనాదులను దలపించునదైయుం

డుటయు స్థానికులకుఁ దెలిసినవిషయమే. కావున నట్టికవులకవితా సామర్థ్యప్రాగల్భ్య ప్రావీణ్యతలను జగమునకెఱిఁగించుటఅవసరముగాఁ గనఁబడెను. అంత గోలకొండపత్రికవారీ కార్యభారము వహింప నిశ్చ యించుకొని భావ సం॥ జ్యే॥ బ॥ ౧ నాఁడు ౯ సంపుటము ౧౫ సం చికయందు ఈక్రిందివిన్నపమును బ్రకటించిరి.

"మ. ఘ. వ. నిజాం ప్రభువరేణ్యుల పాలనలోని ఆంధ్రప్రాం తము పూర్వకాలమునుండియు ఆంధ్రభాషామతల్లికి విహారరంగస్థలమై యొప్పారుచున్నది. బమ్మెరపోతన, విద్యానాథుఁడు, పాల్కురికి సోమనాథుఁడు, మల్లికార్జున పండితారాధ్యులు, రుద్రదేవచక్రవర్తి, మారన, గోనబుద్ధారెడ్డి, వేములవాడ భీమకవి, పిల్లలమఱ్ఱి పినవీర భద్రుఁడు, మల్లినాథసూరి మొదలగు పండితప్రకాండులు కవిసిం హులు, ఈప్రాంతమునందు వాఙ్మయక్షేత్రమునందు కృషిసల్పి అజరామరకీర్తిఫలమును గడించినమహనీయులు. ఇప్పటికిని సంస్కృ తాంధ్రములందు విశేష పాండితీప్రభావ సంపన్నులై దివ్యప్రబంధ రచనా ధురంధరులై వెలసినమహనీయులు ఈప్రాంతమునందుతండో పతండములుగఁ గలరు. ఆధునికభావపరిణామమునననుసరించి నూతన ముగ వెలువడిన "భావకవిత్వ" సాంప్రదాయమును గ్రహించిఆంధ్ర భారతి నుపాసించుచున్న నవయువకకవులును అనేకులు గలరు. కాని, వీరందరును పల్లెటూళ్ల నివాసులు. పత్రికా ప్రచారమేలేని మారుమూలల నున్న వీరు తమతమ యభిరుచుల ననుసరించియు, తమ కానందము నభిలషించియు, వాఙ్మయకృషి సల్పుచుండుటయే కాని, ఆధునిక పద్ధతులననుసరించి ప్రచారము చేసికొనుటయు, చేయించుకొనుటయు, నెఱుఁగరు. అందుచేత "నిజాంరాష్ట్రమునందు ఆంధ్రకవులుపూజ్యము" పండితులులేరు, అని పలువురు భ్రమ ప్ర మాదములకు లోనగుటలో నాశ్చర్యమేమి కలదు?

గోలకొండపత్రిక ఆంధ్రుులవిజ్ఞానమునకై కృషిసల్పుచుండుట మాపత్రికాపాఠకులకు విదితమైన విషయము. మాయోపినకొలఁది వివిధోద్యమములకు దోహదమొనర్చుటయే మాయాశయము. కావున నివురుగప్పిననిప్పువలెనున్న ఇచ్చటి యాంధ్రకవుల ప్రజ్ఞా పాండితీ విభవములను ప్రచారముచేయుటయు, బయటివారికీవిషయ

మునఁగల భ్రమను నివారించుటయు, పరమకర్తవ్యముగా భావించి "గోలకొండ కవులసంచిక" యను నామకరణముతో పుస్తకరూపమున ప్రత్యేకసంపుటము వెలువరచుటకు నిశ్చయించుకొన్నారము. ఇది గోలకొండ కవులసంచికా "దీపావళి పుష్పము" గాఁ బ్రకటితముగాఁగలదు. నిజామురాష్ట్రములోని ఆంధ్రులగు సంస్కృతాంధ్రపండితుల కవితావిలాసములిందుఁ బ్రకటింపఁబడును.

ఈవిషయమునందీ క్రిందినియమములను గమనించవలెను:—

౧. కవి నిస్సంశయముగా నిజాంరాష్ట్రవాసియై యుండవలయును

౨. కవి తన జన్మస్థానము గ్రామము తాలూకా, జిల్లా, టప్పాఖాన మొదలగువానినిఁ దెలుపవలయును.

౩. సంచికలో పద్యములుమాత్రమే ప్రకటింపఁబడును.

౪. ప్రతికవియు సంస్కృతమునందైనను, ఆంధ్రమునందైనను లేక రెంటియందైనను రచనగావింపవచ్చును.

౫. విషయము వర్ణనాంశమైనచో ౫ పద్యములలోను, కథాంశమైనచో ౧౦౦ చరణములలో నుండవలయును.

౬. కవి తన వంశవృత్తాంతము, వయస్సు, ఉద్యోగాదికములు, ఉన్నచో బిరుదులు తెలుపవలయును.

౭. కవి తానురచించిన గ్రంథములపట్టికనిచ్చుచు, వానికథాంశములను సంగ్రహముగా వివరించవలయును. ముద్రితాముద్రిత గ్రంథములను వేర్వేరు చూపవలయును. ముద్రితగ్రంథముల మాకార్యాలయమునకుఁ బంపిన స్వీకృతిప్రకటింపఁబడును.

౮. పద్యముల నిప్పటినుండియే పంపుచుండవలయును. శ్రావణమాసాంతరము వచ్చినపద్యములను ప్రకటింపఁజాలము.

౯. భావకవితఁగూడ ప్రకటింపఁబడును.

౧౦. ఉన్నచో తమఫోటోగ్రాపులను (తస్వీరులను) పంపవలయును.

౧౧. ౧౩౦౦ ఫసలీనుండి యుండుకవులనుఆధునికులనుగా నిర్ణయించినాము కావున నెవ్వరేని ౧౩౦౦ ఫసలీతర్వాత గతించినయెడల నాకవి బంధుమిత్రు లతఁడురచించియుండిన పద్యములను బంపఁగలరు.

ఈవిషయమునుగూర్చి కవులందఱకును ప్రత్యేకాహ్వానములు పంపుటకు మాఅపరిచితి కొంతయాటంకముగా నుండఁగలదు. కావున పత్రికాపాఠ

కులు మాయీప్రయత్నమును తమమిత్రులగు కవులకుఁ దెలిపి వారినిఁ బ్రోత్సహింపవలయునని వారిని గోరుచున్నాము. నిజాంరాష్ట్రాంధ్రకవులీ తరుణమును గైకొని, ఉత్సాహముతో తోడ్పడి మా ప్రయత్నమును ఫలప్రదము గావింపవలయునని ప్రార్థించుచున్నాము.”

ఈసమయమును బురస్కరించుకొని సంస్కృతాంధ్రములకు సమాన గౌరవములనియ్య నుద్దేశించితిమి. మా యీ యుద్యమమును బ్రశంసించుచు స్థానికులును బరస్థానికులును మాకాశీర్వాదపూర్వకముగా లేఖలు వ్రాసి మమ్ము బ్రోత్సాహపరచిరి. కవులు ప్రోత్సాహముతో దమతమ కవితల నంపియున్నారు. మరియు మాసదుద్యమమునువిని శ్రీమంతు సవైరాణీ భాగ్యలక్ష్మమ్మ బహద్దరువారు అత్యంతానుగ్రహపూర్వకముగా నేతత్కవితావిలాస పుష్పప్రచురణ భారమును వహింప సమ్మతించి శ్రీవార ఆంధ్రభాషాభిమానమును బ్రకటించియున్నారు. అట్టి సంతోషపరిస్థితులచే ద్విగుణితోత్సాహులమై మూడుమాసముల పరిశ్రమమూలకముగ నిప్పుడే కవితాపుష్పమును సరస్వతీ పాదపీఠమున సమర్పింపఁగలిగిన భాగ్యమబ్బినందులకు మేము కడుంగడు ధన్యులమని భావించుకొనుచున్నాము.

ప్రకృతము మేము నివేదించుకొను నీసంచికయందు ౩౫౪ గురి కవితలను బ్రకటించియున్నాము. ఇందలివిషయములనుబట్టి వీనిని ౧౧ శాఖలుగా పాఠకులసౌకర్యార్థము విభజించియున్నాము. మొత్తము పద్యములసంఖ్య ౧౪౧౮. ఆయా శాఖలపేర్లను వానినివ్రాసినకవులసంఖ్యను అందలి సంస్కృతాంధ్ర పద్యములసంఖ్యను గ్రిందనిచ్చుచున్నాము.

విషయము	కవులసంఖ్య	పద్యసంఖ్య.
౧ స్తోత్రములు	౯౪	౩౫౦
౨ మహాపురుష ప్రశంస	౨౩	౮౨
౩ శృంగారము	౧౯	౭౬
౪ హితోపదేశము	౨౬	౯౯
౫ సంచికా ప్రశంస	౧౫	౫౭
౬ వివిధవర్ణనలు	౭౬	౨౬౫
౭ కథాలహరి	౧౩	౨౫౦
౮ ప్రబోధము	౨౨	౫౨
౯ నిజాంరాష్ట్ర ప్రశంస	౧౨	౬౦

విషయము	కవులసంఖ్య	పద్యసంఖ్య
౧౦ కవిత్వతత్త్వము	౯	౩౯
౧౧ సంకీర్ణము	౪౫	౧౧౦

ఈ ౩౫౪ కవులలో సంస్కృతమునందుఁ గవితనల్లినవారు ౭౨ మంది ఆంధ్రమునందుఁ గవితనల్లినవారు ౨౮౨ మంది. సంస్కృతశ్లోకముల సంఖ్య ౨౩౭. ఆంధ్రపద్యములసంఖ్య ౧౧౮౧. పురుషులసంఖ్య ౩౪౭ స్త్రీల సంఖ్య ౭. మరియు కులమునుబట్టి చూచినచో క్రిందివిధముగాఁ గవులసంఖ్య తెలుచున్నది.

శ్రీవైష్ణవులు	౧౦౮
నియోగులు గోలకొండ వ్యాపారులు	౭౪
వైదికులు	౬౬
రెడ్లు	౧౭
చాత్తాద వైష్ణవులు	౧౬
కోమట్లు	౧౧
భట్రాజులు	౧౧
వీరశైవులు	౬
పద్మశాలీలు	౫
తెలగలు	౪
రాజపుత్రులు	౪
వెలమలు	౩
విశ్వబ్రాహ్మణులు	౩
క్రైస్తవులు	౩
ముసల్మానులు	౩
ఈడిగవారు	౨
కుమ్మరివారు	౧
యాదవులు	౧
ఆదిమాంధ్రులు	౧
అజ్ఞాతకులజులు	౧౫

ప్రస్తావన

జిల్లాలవారిగాఁజూచిన నీ క్రిందివిధముగానున్నది.

౧	మహబూబునగరు జిల్లా	౮౭
౨	వరంగల్లు జిల్లా	౮౫
౩	నల్లగొండ జిల్లా	౫౭
౪	కరీంనగరము జిల్లా	౩౭
౫	అత్రాపుబల్దా జిల్లా	౩౩
౬	రాయచూరు జిల్లా	౨౩
౭	మెదకు జిల్లా	౨౧
౮	గుల్బర్గా జిల్లా	౫
౯	నిజామాబాదు జిల్లా	౩
౧౦	ఆదిలాబాదు జిల్లా	౩

ఇఁక నీసంచికలో మేమవలంబించినపద్ధతి నించుక వివరించుట యవసర మనిపించెడి-

కవులసంఖ్యను నిర్ణయించుటలో హెచ్చుతగ్గు లొనర్చినామని యపోహపడగూడదు. మేము నిర్ణయించుకొనిన భాగములోనికి వచ్చినకవులను ఏవిచక్షణయులేక ముద్రించినామేకాని మొదటిసంఖ్యవారు హెచ్చుతర్వాతి సంఖ్యవారు తచ్చు అని నిర్ణయించినామని యెవరేని తలంపఁగూడదని మనవి. అదేవిధముగాఁ బటములముద్రణముగూడ జరిగినది. మఱియు మా నిర్ణితభాగములు ముద్రితమైనతర్వాత వచ్చినవారి కవితలను సంకీర్ణము శీర్షికతో ముద్రించితిమేకాని పనికిరానివారినందరిని నీభాగములోఁ బడవేసినామని యపోహపడకూడదని మనవిచేయుచున్నాము.

మేముచేసిన నిర్ణయమునకు విరుద్ధముగాఁ గొందఱు హెచ్చుగను,కొందఱు అనేకవిషయములను గూర్చియు పద్యావళిని రచించిరి. అవిచారముగా నట్లే ముద్రించినయెడల గ్రంథముయొక్క రమ్యత చెడిపోఁగలదు. కావున మా యుద్దేశము పరిపూర్తియగునట్లును, కవులందఱకు స్థానముదొఱకునట్లును మావిచక్షణ నుపయోగించి కొన్నిపద్యములుతగ్గించి కొన్నివదలి ప్రకటించి యున్నాము. కవులెల్లరు మాసద్భావమునుగ్రహించి మన్నింతురుగాక.

మేము పెట్టిన గడువుప్రకారము కవితలురానందున మేమనుకొనినంత శీఘ్రముగా నీసంచికను బ్రకటింపలేక పోయినాము. ఇంకను కవితలను

బంపుచునేయున్నారు. అందుచే వానిని విచారముతో విడువవలసివచ్చినది. ఈ సంచికా ప్రకటనమువలన మాయుద్యమమును విరమించితిమని కవులు భావింపఁగూడదు. ఇప్పుడు విడిచినవానిని ఇకముందు వచ్చువానినిఁగలిపి మఱియొకసంపుటమును బ్రకటింపనుద్దేశించియున్నాము. కావున నిరుత్సాహ పడవలదని సూచించుచున్నాము.

ఈసంచికా ప్రకటనానుభవమునుబట్టి యీరాష్ట్రములో నింతకురెండింతల సంఖ్యగల కవులున్నారని చెప్పఁగలము. మఱియు పండితులసంఖ్యయు నపారముగా నున్నది. మాకుఁదెలిసినవారే యెందఱోయున్నారు. ఇంకఁదెలియనివారెందఱున్నారో చెప్పలేము. అట్టివారినందఱను బ్రోత్సహించుట మాయుద్దేశ్యము. కవులనేకులు తమకుఁబత్రికలు ప్రోత్సాహమొసంగుట లేనందున కవిత్వ్రాయుటలేదని వ్రాసియున్నారు. అవియన్నియు వెనుకటి మాటలుగా భావింపవలయును. ఈరాష్ట్రమునందలి కవులలో పెక్కండ్రు తమను దమకవితను బ్రకటించుకొను నుత్సాహముగాని యూపాప్రితమునుగాని లేనివారుగాఁ గనఁబడుచున్నారు. అట్లు మూలలందొదిగి యున్నవారిలోఁ జాలమందిని నీసంచికామూలమున ముంగటికిఁ దేఁగలిగితిమి. బంధకవిత్వము బంధముల చిత్రములతోఁ గొందఱుకవులుబంపిరి. ఆబంధములను బ్లాకులు చేసిముద్రింపయత్నించితిమి కాని కాలవ్యవధి లేనందునఁ దుదిలోఁ గవివ్రాసిన పెక్కింటి బంధములలో నొక్కటొక్కటి మాత్రమే ప్రకటించినాము.

కొందఱు విపరీతవాదులు "అందఱు కవులగుట కష్టాలా" యని ప్రశ్నింతురు.

"పురాకవీనాం గణనాప్రసంగే కనిష్ఠికాధిష్ఠిత కాళిదాసా
అద్యాపితత్తుల్య కవేరభావా దనామికా సార్థవతీ బభూవ."

అని యొక సంస్కృతనానుడికలదు. "పెద్దనవలెఁ గృతిఁజెప్పిన పెద్ద" అనవలె అని కవిచౌడప్ప పలికియున్నాఁడు. ఈనిర్వచనముక్రిందికి నీ ౩౫౪ మంది కవులువత్తురా! "వీరందరు "కవి"యను నామమునకు నర్హులా?" అని వారు శంకింపవచ్చును. ఈ నిర్వచనమునే ప్రామాణికముగాఁ గైకొన్నచో స్వదేశ విదేశ కవులపేర్లన్నియో తుడిచివేయవలసివచ్చును. దానిభావ మది యెన్నటికినిగాదు. అదియొక విశేషవాక్యము. కావున కవియనుపదమును సర్వసాధారణముగా నన్వయించు నర్థమునందే మాయీకవులయెడల నన్వయించుచున్నాము. ఇందలి కవులయందుఁ బ్రస్ఫుటముగు

సుప్రజ్ఞ, చక్కని కవితాధార, మనోహరభావనాపటిమ, ధారాళమగు శైలి, ఛందో వ్యాకరణాలంకార శాస్త్రపరిజ్ఞానము, సంస్కృతాంధ్రభాషా వైదుష్యము గనంబడుచున్నది. అల్పారంభముతే మహద్దశ ననుభవించుట కలదు. భోజరాజువంటి కవిజనమందారముల యౌదార్యము, కృష్ణరాయ సార్వభౌములంబోలుకవిజనకల్పతరువుల ప్రోత్సాహము, నాలుగు వేలు కాదు కదా యొనిమిదివేలిచ్చు అనవేమునిబోలురసికాగ్రగణ్యుల పరామర్శయున్నచో వీరిలో నుండి యెంతమంది కాళిదాసులు, ఎంతమంది పెద్దనలు మఱియెంతమంది శ్రీనాథులు బయలు దేరుదురో! కాలగర్భమున నేమున్నదో యెవరికెఱుక?

మా యీసంచిక రెండుమూడు కారణములచే సంపూజ్యమైయున్నది. శ్రీ శ్రీ శ్రీ పరమహంస పరివ్రాజక పూజ్యపాదులైన శ్రీ పరకాలస్వాములు మద్గురును అందు ప్రకృతము విజయముచేసియున్న శ్రీ శ్రీ శ్రీ అభినవ రంగనాథ మహాదేశికులవారును శ్రీ కృష్ణభారతీతీర్థ యతీంద్రులును మా సంచికకు సుత్కృష్టకవిత నంపి మమ్ము కృతకృత్యులను జేసినారు. మఱియు సకలసంస్థానాస్థాన కవులును కవిసార్వభౌములును శతవృద్ధులైన కవిపండితులును ననేకులు మమ్మాశీర్వదించి తమ యుత్సాహయుక్త కవిత్వము నంపి తోడ్పడినారు. ఇంతియ కాదు. హిందువులే కాక మహమ్మదీయులును క్రైస్తవులును ఆంధ్రభాషాభిమానమును ప్రకటించుట గమనింపదగిన యంశము.

మేముచేసిన సేవ యల్పము. శక్త్యతీతమైనపని యిది. ప్రతిసంవత్సర మిట్టి సంచికను ప్రకటించు బాధ్యత ఆంధ్ర సంస్థానాధిపతులకైగలదు. కానివారు ప్రతిసంవత్సరము వేనవేలు కవిపండితులకై వ్యయముచేయుచుండియు నిట్టి పనినిం జేయంబూనకపోవుట యీరాష్ట్రకవుల దుర్భాగ్య మనవలసినదే. ఈసంచిక కేవలము తాత్కాలిక కాలహరణమునకో వినోదమునకో పనికివచ్చునది గానుండక శాశ్వతమగు చారిత్రకపుం గవిలెగాంగూడనుండునట్లొనర్చినాము. ప్రతికవియుం దనఫోటో పంపిన బాగుండెడిది. ప్రాచీనకవులెట్లుండిరో గుర్తుంగంగొనువారుండరు. తిక్కన చిత్రలేఖన మీనాండెవరికేని దొరికిన, పోతనపటమిది యే యని యెవరేని నిరూపించిన వానికి లక్షలిచ్చువారున్నారు. కావున భావికాలములో కవుల ఛాయాప్రకృతులెంతో విలువ కలవిగానుండునో చెప్పనవసరములేదు. మరియు కవికాలము స్థలమునిర్ణయించుటలో విమర్శకులు పడిన శ్రమ పాండవులయజ్ఞాతవాసశ్రమకన్న మించినదేయైనది. ఒక్కొక్క కవిని ౧౦-౧౫ శతాబ్దములమధ్య వెనుకకు ముందునకులాగి బీభత్సముచేసినారు.

వాఁడు మాప్రాంతమువాఁడేయనియు, మావాఁడేయనియు ముప్పతిప్పలుపడి గోవలుగోవలుపడ వ్రాసి అచ్చుకొట్టి పెట్టినారు. పాపము ఓరుగల్లుపోతన్నను లాగుకొనిపోయి కడపమండలములో స్థాపించినారు. మహబూబునగరు అప్పకవిని గోదావరిలో వేయుదమా, కృష్ణలో ముంచుదమా, లేక గుంటూరులో నిశ్చయముచేయుదమా, అని తగవు లాడినారు. బిక్కనవోలు (దోమకొండ) సంస్థానము కవియగు మల్లారెడ్డిని లాగుకొనిపోయి గోదావరిలో పడవేసినారు. కావున కవిపరిచయమను భాగములో కవికాలము, స్థలము, వయస్సు, రచనలు నిర్ణయముగా వ్రాసినాము. మఱియు నింతటితోఁ దృప్తినొందక ప్రాచీనకవులపట్టికనుగూడ నిచ్చినారము. కొన్ని సంవత్సరములకు పూర్వము శ్రీ శేషాద్రిరమణకవులు ౧౧౮ పూర్వకవులపట్టికను ప్రకటించియుండిరి. ఇప్పుడు మాకు హెచ్చుగా ప్రకటితాప్రకటిత కవులవిషయము తెలిసినది. మొత్తము ౧౫౩ ప్రాచీనకవులవివరములను సంక్షేపముగాఁ బ్రకటించియున్నాము. మాయనుభవమునుబట్టి యీ రాష్ట్రములో నింకసుమారు ౨౦౦ మంది ప్రాచీనకవులు గలరని చెప్పఁగలము. మాకు (మా ముద్దేశాం కురరీత్యా) సంచికానుబంధ ప్రకటనానుకూల్యమబ్బెనేని యీకవులజాడల గుర్తెఱిఁగి ప్రకటింతుమని మనవి చేయుచున్నాము.

పూర్వకవులలోఁ గొందఱిచరిత్రలుమాకు సమగ్రముగా దొఱకినవి. అవి గోలకొండపత్రికలోఁ బ్రకటించితిమి. అట్టివారిచరిత్రలీసంచికలోఁ బ్రకటించిన బాగుండెడిది. కాని కాలము లేమి, స్థలము లేమి, ప్రకృతమువిరమించినను ముందుప్రకటింపనుద్దేశించిన యనుబంధము స్వరూపముఁదాల్చెనేని అందు తప్పక ప్రకటింతుము. పూర్వకవులపట్టికతో ముగ్గురు ప్రాచీనకవులచిత్రలేఖన ప్రతిబింబములు ప్రకటించినాము. శ్రీ కిరీటి వేంకటాచార్యులు, శ్రీనివాస నిగమాంతదేశికులు, శ్రీ అణ్ణయాచార్యులు అను వీరు సుమారు ౨౦౦ వందల సంవత్సరములనాఁటివారు. వీరిపటములు చిత్రించిన చిత్రకారులు గుల్బర్గా జిల్లాలోచేరిన షోలాపురసంస్థానమువారు. ఈపటములు ప్రాచీనకవులవగుటచేతను ప్రాచీనచిత్రలేఖన ప్రతిబింబములగుటచేతను వీనివిలువచాలకలదని పాఠకులు గమనింపఁగలరు. శ్రీ కిరీటి వేంకటాచార్యులే అచలాత్మజాపరిణయమను ద్వ్యర్థిప్రబంధకర్త. అదియసమగ్రముగాలభించినదని ఏలూరు ముద్రాపకులువ్రాసిరి. కాని కిరీటివారివంశీయులవద్ద నాగ్రంథపు సమగ్రప్రతికలదు.

ప్రస్తావన

పూర్వకవుల పట్టికను సిద్ధముచేయుపనిని తదనుభవము విజ్ఞానమును బట్టి సమర్థులగు మామిత్రులు శ్రీమాన్ దూపాటి వేంకటరమణాచార్యులు శతావధానులుగారిని ప్రార్థింపంగా వారు సంతోషముతో శ్రమయనక వానిని సమకూర్చి సకాలమునకిచ్చి మాకు సాయపడినందులకు వారికనేక కృతజ్ఞతావందనములర్పించుచున్నాము. మాకు సంచికా ప్రకాశనమందు సర్వవిధములతోడ్పడి యడిగినయంతనే తమకవితలనంపిన కవులకు ముఖ్యముగా కృతజ్ఞులము. అనుదినము ప్రూఫులనుదిద్ది సలహాయిచ్చుచుండిన శ్రీమాన్ కిడాంబి వాదికేసరి శృంగారం కృష్ణాచార్యులు గారును, తమయధకానుధనముచే ప్రూఫులు సవరించుటయందును గ్రంథస్వరూపమును సుందరముగా చేయుటయందును మరియు నితరవిధములను శ్రమయనక ప్రతిదినము కార్యాలయమునకువచ్చి ప్రోత్సాహపఱచి సాయపడిన పండిత శ్రీ ఆదిరాజు వీరభద్రరావు గారును మాకృతజ్ఞతకు పాత్రులు. మఱియు శ్రీ బెల్లముకొండ నరసింహాచార్యులు గారు ముద్రణపత్రములం జదివి తప్పొప్పులపట్టికను సిద్ధముచేసియిచ్చి సాయపడినందులకు వారియెడ కృతజ్ఞులము. తదితర మిత్రులు చాలకలరు. వారందరికిని నమస్కృతులు. ఈకవులసంచికకు అలంకారముగా భారతీచిత్రమును చిత్రించియిచ్చిన శ్రీమాన్ వరార్వాల రామాచార్యులు గారికిని మావందనములు సమర్పించుకొనుచున్నాము. వీరియందు చిత్రకళానుష్యము కవితానైపుణ్యము జోడుగానుండుట ముదావహమగు విషయము. ముఖ్యముగా శ్రీమంతు సర్వై రాణీ భాగ్యలక్ష్మమ్మ బహద్దరు ఆత్మకూరు పరిపాలకులు చేసిన సహాయమునకై మేము నిరంతము కృతజ్ఞులము. వారిదే యీసంచిక. ఈసంచికయే వారి విద్వాస్థానము. శ్రీవారి యాస్థానమునకు అష్టదిగ్గజములు కాదుకదా నవరత్నములు కాదుకదా కేవల కవికుంజరములను కవిసార్వభౌములను తీసికొనివచ్చి ఏతదాస్థానము సలంకరించినారము.

ఆత్మకూరు రాజబంధువులును సహృదయులును నగు కోటకొండ అనంతరెడ్డి బి. ఏ. ఎల్. ఎల్. బి. గారు మా యుద్యమమును గూర్చి శ్రీ సర్వై రాణీ భాగ్యలక్ష్మమ్మ బహద్దరు ఆత్మకూరు రాణిగారితో మనవి చేసి మాకు సాయముచేయించి పలుమారు ప్రోత్సహించినవారు. వీరియెడ మే మత్యంత కృతజ్ఞులమై యున్నారము.

గోలకొండ కవుల సంచిక

హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయమువారొక్క బ్లాకును, రాజమండ్రి కాకతీయ సంచికవారొక్క బ్లాకును, శ్రీలాల్జీమేఘ్జీగారొక్క బ్లాకును కవులవి మాకు ముద్రించుట కిచ్చినందులకు పైవారికి మాకృతజ్ఞత నర్పించు చున్నారము.

గోలకొండపత్రికాధిపతులీ సంచికాసంపాదకీయ కార్యభారమునునాపైఁ బడవేసిరి. భారతీసేవాసక్తుఁడ నగు నాకిట్టి సదవకాశము లభింపఁజేసినందున గోలకొండ పత్రికాధిపతులకు నమఃపూర్వకమగు వందనము లాచరించు చున్నాఁడను. మహోన్నతమగు నీకార్యనిర్వహణము నెడ నెంత భక్తిశ్రద్ధలతోఁ బనిచేసినను గొన్నిలోపము లుండకపోవు అట్టివానికి నన్ను మన్నింపవలసినదిగాఁ బండితవర్యులను, కవిశ్రేష్ఠులను ప్రార్థించుచున్నాఁడను.

సీ. భగవంతు సంపూర్ణభక్తితో నతియించి యాదర్శపురుష గీతాళిఁ దనిసి
రసరాజ శృంగార రసవాహినిం గ్రుంకి సదుపదేశము నాత్మఁ బదిలపరచి
సంచికోద్యమమునఁ బ్రాశస్త్యముఁ గ్రహియించి వర్ణనావీచికావళులఁ దేలి
మహనీయ తరకథా మాధుర్యముం గ్రోలి దివ్యప్రబోధ సందీప్తమించి

గీ. శ్రీ నిజాంరాష్ట్ర ఘనతా విశేష మెఱిఁగి
పటుకవిత్వంపుఁ దత్త్వమ్ము ప్రాప్తి నరసి
యితర రసముల చవిఁజూచి యీ ప్రబంధ
పాఠకుల్ పుణ్య పురుషార్థ భవ్యు లగుత.

గీ. ఇది యపర పారిజాతంబు, సదయహృదయ
సంతతానంద సంధాన సాధనంబు
ప్రకటితోన్నత సౌరభ్య భాసురంబు
రాష్ట్రీయసుకవిపోషణ భ్రాజితంబు
నిత్య నూత్నగుణంబుచే నెగడు గాత.

హైదరాబాదు
౧౨-౧౩-౧౯౩౪

సంపాదకుఁడు
సురవరము ప్రతాపరెడ్డి బి. ఏ. బి. ఎల్.

విషయసూచిక

1. అంకితము. III
2. ఆశీస్సు. IV
3. ఆత్మకూరు సంస్థాన చరిత్ర V
4. ప్రస్తావన XI
5. కవితాభాగము:—

౧	స్తోత్రములు	...	౧
౨	మహాపురుషప్రశంస	...	౮౩
౩	శృంగారము	...	౧౦౭
౪	హితోపదేశము	...	౧౨౫
౫	సంచికా ప్రశంస	...	౧౪౯
౬	వివిధవర్ణనలు	...	౧౬౭
౭	కథాలహరి	...	౨౩౭
౮	ప్రబోధము	...	౨౮౧
౯	నిజాంరాష్ట్రప్రశంస	...	౨౯౯
౧౦	కవిత్వతత్త్వము	...	౩౦౧
౧౧	సంకీర్ణము	...	౩౨౧

6. కవిపరిచయము ౩౪౯
7. పూర్వకవి పరిచయపీఠిక ౩౮౯
8. పూర్వకవి పరిచయము ౩౯౪

పటముల సూచిక

౧. రాజా శ్రీరామభూపాలరావు బహద్దరుగారు. ఆత్మకూరు సంస్థానాధిపతులు. I

౨. సంపాదకుడు కవి. ౨౫౭. సురవరము ప్రతాపరెడ్డిగారు బి. ఏ. బి. ఎల్, II

౩ కవి. ౧ శ్రీకృష్ణ బ్రహ్మతంత్ర పరకాల యతీంద్రులవారు ౮

౪. కవి. ౯౫ శ్రీవాగీశ బ్రహ్మతంత్ర పరకాలస్వాములవారు ,,

౫. కవి. ౨౯౧. చిదిరెమఠము వీరభద్రశర్మగారు ౯

౬. కవి. ౨౫౪. యాదవరము రామశాస్త్రిగారు ,,

౭. కవి. ౯౨. శ్రీమదభినవరంగనాథ బ్రహ్మతంత్ర పరకాలస్వాములవారు ౪౮

౮. కవి. ౨౮౧. పులిజాల వేంకటరంగారావుగారు ౪౯

౯. కవి. ౧౯౯: బూర్గుల రామకృష్ణారావుగారు ,,

౧౦. కవి ౧౬౬. వలంటఘుళ్ చక్రవర్తుల తంయాల లక్ష్మీనృసింహాచార్యులుగారు ౧౦౦

౧౧. కవి. ౩౦౪. తెలకపల్లి రామచంద్రశాస్త్రిగారు ౧౦౧

౧౨. కవి. ౧౮౦. యం. కృష్ణారావుగారు ,,

౧౩. కవి. ౯౮. కో. క. [illegible] సంపత్కుమారాచార్యులుగారు ,,

౧౪. కవి. ౨౧౧ ముద్దువీసు వేంకటరామ నరసింహారావుగారు ౧౪౮

౧౫. కవి. ౩౨౭. మాడపాటి. హనుమంతరావుగారు ,,

౧౬. కవి. ౨౨౧. కే. వి: పురుషోత్తమరావుగారు ౧౪౯

౧౭. కవి. ౧౧. బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులుగారు ,,

౧౮. కవి. ౪౩. కాళ్లూరి రాజేశ్వరరావుగారు ౨౦౦

౧౯. కవి. ౯౯. వేలూరి రంగధామనాయుడుగారు ,,

౨౦. కవి. ౬. వారణాసి రామయ్యగారు ౨౦౧

౨౧. కవి. ౨౧౯. రామకవచం అనంతశాస్త్రిగారు ,,

౨౨. కవి. ౨౦౯. రామకవచం కృష్ణయ్యగారు ౨౪౮

౨౩. కవి. ౩౦౯. పుల్లగుమ్మి వేంకటాచార్యులుగారు ,,

౨౪. కవి, ౧౮౫. జం. ఉమామహేశ్వరరావుగారు ౨౪౯

౨౫ కవి. ౧౨౮. కల్లాల సదాశివశాస్త్రిగారు ,,

౨౬. కవి. ౨౨౩. అవధానం శేషశాస్త్రిగారు ,,

౨౭ కవి. ౨౭౦. గంగుల కాయిరెడ్డిగారు ౩౦౦

౨౮. కవి. ౫౯. కవం వేంకట నరసింహారావుగారు ,,

౨౯. కవి. ౨౮౨. ఆరిగె రామస్వామిగారు ౩౦౧

౩౦. పూర్వకవి. ౧౪౫ తి. బు. కిరీటి వేంకటాచార్యులవారు ౩౮౮

౩౧. పూర్వకవి. ౧౫౯ శ్రీనివాస దేశికులవారు ౩౮౯

౩౨. పూర్వకవి. ౨ తిరుమల బుక్కపట్టణము అన్నయ దీక్షితాచార్యులవారు ,,

కవి నామ సూచిక

అ

పేరు	పుట
అంజనిదాసు, లక్ష్మకూరు	౧౪౧
అచ్యుతరాజు, చక్రవాకి	౮౦
అచ్యుతరాజు, భట్టు	౮౬
అజ్మతుల్లా	౧౭౪
అణ్ణయాచార్యులు, బుక్కపట్టణము	౩౩౭
అనంత రాఘవాచార్యులు, వంద్యాల	౩౩౦
అనంత రామయ్యశర్మ, ఊటుకూరు	౨౦౩
అనంతరామశర్మ, శాస్త్రులవారు	౬౪
అనంతశాస్త్రి, శ్రీరామకవచము	౨౦౭
అనంతాచార్యులు, కర్నమడకల	౧౦౯
అనంతాచార్యులు, భట్టర్	౩౨౪
అభినవ రంగనాథ బ్రహ్మతంత్ర పరకాలస్వాములు	౭౧
అమృతరెడ్డి, గవ్వా	౨౭౪
అళహసింగరాచార్యులు, గోవర్ధనము	౧౫౬
అహోబలాచారి, పుల్లగుమ్మి	౮౫

ఆ

పేరు	పుట
ఆంజనేయకవి, పంతము	౩౨౫
ఆండాళమ్మ, శ్రీ	౨౭౩
ఆంధ్రమాసు, సి: ఇ	౩౦౬
ఆనందమాంబ, పునిగోటి	౨౯౩

ఇ

పేరు	పుట
ఇందుమతీబాయి, సోమరాజు	౧౭౮

ఉ

పేరు	పుట
ఉమామహేశ్వరరావు, యం.	౧౮౭

ఎ

పేరు	పుట
ఎల్లారెడ్డి, బొన్న	౨౩

క

పేరు	పుట
కిష్టయ్య, ఆర్తి	౧౩౦
కృష్ణదాసు: గంగు	౬౮
కృష్ణదేశకాచారి, బి	౧౪౨
కృష్ణబ్రహ్మతంత్ర పరకాలస్వాములు	౧
కృష్ణమాచారి, వేంకటనమాల్	౧౬౦
కృష్ణమాచార్యులు, గోవిందుల	౩౧౯
కృష్ణమాచార్యులు, మోటెపల్లి	౧౪౦
కృష్ణమాచార్యులు, హోసదుర్గం	౫
కృష్ణయ్య, రామకవచం	౨౦౧
కృష్ణశాస్త్రి, టి.	౧౬౨
కృష్ణశాస్త్రి, భావి	౧౨౯
కృష్ణశాస్త్రి, శ్రీధర	౪౯
కృష్ణశాస్త్రులు, శ్రీధర	౩౩౮
కృష్ణాచార్యులు, శృంగారం	౨౫౫
కృష్ణానంద భారతీదేశికులు	౧౯
కృష్ణారావు, కె. వి.	౩౪౭
కేశవరావు, రంగరాజు	౨౬౩
కేశవులు, గుండా	౭౨
కొండలరావు, ఐతరాజు	౧౩౪
కొండలరావు, చెన్నమరాజు	౧౯౨

గ

పేరు	పుట
గిరిధరరావు,	౩౧౦
గుండేరావు, హెచ్.	౧౬౯
గోపాలరావు, అయిల్నేని	౫
గోపాలరావు, ఒద్దిరాజు	౨౩౬
గోపాలరావు, కొండపల్లి	౧౦౬
గోపాలరావు, పులిజాల	౧౩౩
గోపాలరావు, మాటేటి	౧౨౨
గోపాలాచార్యులు, తాటిపర్తి	౧౯౧
గోపాలాచార్యులు, నరహరి	౧౩౭

చ, జ, ఝ

పేరు	పుట
చంద్రమౌళి	౭
చంద్రమౌళిశాస్త్రి, విశాల	౪౫
చంద్రయ్య, ఇబ్బనూరు	౯౯
చంద్రశేఖరశర్మ పల్లా	౧౬౬
జగన్నాథం, శిలిగం	౨౯
జగన్నాథాచారి. శేషం	౨౦౪
జగన్నాథాచార్యులు, వానమామలై	౨౩౦
జానకిరాంరెడ్డి, గవ్వ	౨౯౧

పేరు	పుట
జాషవా, కే. యస్.	౧౭౩
జీవరత్నము, చిదరాంబరం యాత్. వై.	౧౦౩
జ్ఞానమాంబ	౪౬
త	
తిరుమలాచార్యులు, సుదర్శనం	౪
ద	
దివాచార్యులు, పారెతి	౩౪౦
దుర్గారామారావు, పుట్టంరాజు	౧౨౪
దేవీప్రసాదు, జి. యం.	౯౮
దేశికాచార్యులు మాడభూషణం	౨౧౩
ధ	
ధర్మయ్యశాస్త్రి, టి.	౩౦౨
న	
నందెరమాష్టి, పరకాల	౧౬౫
నమ్మాళ్వార్లు, అత్తి	౩౯
నరసయ్య, కోరపట్టం	౩౪
నరసరాజు, చక్రహరి	౧౯
నరసింగశాస్త్రి, అభినవ పాణిని	౧౯౮
నరసింహము, వాడాల	౨౦౮
నరసింహాచారి, కేదర్ల	౩౨౮
నరసింహావధాని, కోక్కెరేని	౩౪౪
నరసింహారెడ్డి, బొల్లెటి	౨౦౭
నరసింహశాస్త్రి, ఖండవల్లి	౯౨
నరసింహశాస్త్రి, కిష్కింటల	౨౩౦
నరసింహకిశోరం, చౌడుపల్లి	౩౨౯
నరసింహాచారి, కందాళ	౨౩౫
నరసింహాచార్యులు, చింతామణి	౨౨౯
నరసింహాచార్యులు, చింతామణి	౩౩౩
నరసింహాచార్యులు, డింగరి	౩౨౭
నరసింహాచార్యులు, బెల్లంకొండ	౨౮౬
నరసింహాచార్యులు, మొలుగు	౨౯౬
నరసింహాచార్యులు, విక్రాల	౩౨౬
నరసింహాచార్యులు, వెలికట్టె	౨౨౯
నరసింహాచార్యులు, సేనాపతి	౩౧౯
నరసింహారావు, ఏ.	౬౫
నరహరికవి, పట్టెము	౨౯౮
నరహరిరావు, మారలిఖర్	౨౬
నాగభూషణరావు, మామునూరు	౩౦౮
నాగయ్యశాస్త్రి, ఉమాపతి	౬౯
నారసింహకవి చిన్నమత్తి	౨౧౪
నారాయణ భట్టుమూర్తి, చక్రహరి	౨౩౦
నారాయణాచార్యులు, కొండపాక	౩౩౦
నారాయణాచార్యులు, గోవర్ధనం	౯౨
నిలకంఠ చంద్రమౌళీశ్వరకవులు	౨౭౫
నృసింహాచార్యులు, పచ్చి	౭౨
నృసింహాచార్యులు, కే. వి.	౧౫౭
నృసింహాచార్యులు, గొబ్బూరి	౨౫౯
నృసింహాచార్యులు, వీరవల్లి	౧౨౩
ప	
పట్టాభిరామారావు, మునిపట్ల	౧౨౨
పట్టాభిరామారెడ్డి, కొంతిరెడ్డి	౨౦౫
పద్మనాభయ్య, ఆముదవింత	౧౩౫
పాండురంగయ్య, టి	౬౬
పాపకవి, వట్టెము	౨౮
పాపయ్యశాస్త్రి, తిరువరంగం	౨౨౪
పాపశాస్త్రి, కడుకుంట్ల	౨౪౬
పురుషోత్తమదాసు, ఇవ్వుల	౨౦
పురుషోత్తమరావు	౨౭౯
పుల్లమరాజు, పాపకంటి	౩౪౩
పుల్లయ్య, కోట్టిక	౪౯
పెరుమాళ్ళరాజు, చెన్నమాధవుని	౬౬
పెరుమాళ్ళాచారి, అర్వకం	౨౪
ప్రతాపరెడ్డి, సురవరం	౨౪౭
బ	
బాలయోగి, పోతంశెట్టి	౨౨౨
బుచ్చి వేంకటాచార్యులు, మంగశెల్లి	౩౪౦
బృహస్పతిరావు, మేడిశెట్టి	౮౯
బ్రహ్మయ్య లింగశాస్త్రి, ముదిగొండ	౧౧౮
భ	
భరతయ్య, పస్పుల	౧౭౦
భవానీసింగు, ఠాకూరు	౯౩
భాస్కరలింగము, వాగంటి	౨౫

మ

పేరు	పుట
మల్లికారాధ్యులు, ముదిగొండ	౩౨౪
మల్లయ్య, పురాణం	౩౦౪
మహబూబాలీ, వ్యాపర్ల	౧౪౭
మహాదేవశాస్త్రి, పులిపాక	౧౦౫
మాణిక్యరావు, వేలూరు	౧౫౮
మాధవరావు, యం. వి.	౨౦౦
ముక్తిలింగం, గుండా	౧౪౮

య

యల్లయ్య, కొండా	౨౩
యామునాచారి, కే	౩౯
యోగానందరావు, బొమ్మకంటి	౧౩౬

ర

రంగకవి, తిరువాయిపేట	౨౯౩
రంగదాసు	౧౫౯
రంగధామనాయుడు, వేలూరి	౯౧
రంగనాథాచారి	౫౬
రంగయ్యచారి, తిరువాయిపేట	౪౪
రంగయ్య, మేల్నాటి	౧౧౭
రంగాచారి, మార్చాల	౪౪
రంగాచార్యులు, నల్లానిచక్రవర్తులు	౩౧౭
రంగాచార్యులు, శేరక	౩౪౨
రంగాచార్యులు, బుక్కపట్టణము	౧౩౯
రంగాచార్యులు, బుక్కపట్టణము	౩౪౮
రంగాచార్యులు, శాపురము	౩౪౮
రంగావంపస్వామి	౩౨
రంగారావు, బోయినిపల్లి	౧౭౧
రత్నమ్మ, హుజ్జానుపేట	౧౪౮
రాఘవాచార్యశాస్త్రి, అచి	౬
రాఘవాచారి, నంబాకము	౧౭
రాఘవాచారి, నల్లానిచక్రవర్తుల ప్రతాపము	౧౧౮
రాఘవాచార్యులు, నల్లానిచక్రవర్తుల ప్రతాపము	౧౪౯
రాఘవయ్య, రాళ్లబండి	౨౪౩
రాఘవరంగరావు, ఒద్దిరాజు	౧౫౩
రాఘవరెడ్డి, గార్లపాటి	౨౧౨
రాఘవాచార్యులు, మాడభూషి	౩౪౬
రాజమౌళి, గుండ్లా	౩౩
రాజయ్య, ఇ	౨౮౨
రాజరెడ్డి, బొమ్మినేని	౩౨౮
రాజలింగకవి, గుండా	౩౪౭
రాజారాం, వైద్యము	౧౪౧
రాజేశ్వరరావు, కొల్లూరు	౪౧
రాజేశ్వరరావు, చిదిరె	౧౨౦
రాజేశ్వరరావు, వడగం	౨౯౬
రాజేశ్వరరావు వడగం	౧౮౪
రాధాకిషన్ రావు, జి	౨౧౦
రామకృష్ణయ్య, భట్టురాజు	౩౫
రామకృష్ణశాస్త్రి, నేతి	౮౪
రామకృష్ణారావు, కోడాటి	౧౭౭
రామకృష్ణారావు, బూర్గుల	౧౭౨
రామకృష్ణారావు, యం	౧౮౩
రామచంద్రకవి, ఆమరచింత	౧౦౧
రామచంద్రకవి, బుక్కపట్టణము	౩౧౪
రామచంద్రరావు, కొండపల్లి	౬౭
రామచంద్రరావు, గాదె	౨౬౮
రామచంద్రశర్మ, పల్లా	౧౯౦
రామచంద్రశాస్త్రి, తెలికపల్లి	౩౧౬
రామచక్రము, కే	౧౪౫
రామదాసు, తూము	౩౩౫
రామదాసుకవి, వరకవిగడ్డము	౫౭
రామన్నగుప్త, బచ్చు	౫౨
రామబ్రహ్మాచార్యులు, తొగిటి	౩౨౩
రామయ్య, మఠము	౬౦
రామయ్య, వారణాసి	౮
రామరాజు, బీ.వి	౨౨౧
రామరాజు, కోత్వాలి	౨౨౨
రామలింగశాస్త్రి, వారి	౧౦౬
రామశాస్త్రి యామవరము	౨౩౯
రామసింహము, రాఘవనగరము	౧౯౬
రామస్వామి, ఆరిగె	౨౯౫
రామాచారి, మార్చాల	౩౮
రామాచారి, వేంకటగిరి	౪౨

పేరు	పుట
రామానుజాచారి, గోవర్ధనం	౩౪౩
రామానుజాచారి, పేరక	౧౫౧
రామానుజాచారి, ముదుంబ	౪౪
రామానుజాచారి; సముద్రాల	౫౪
రామారావు ఖండేరావు	౩౧
రాములు. యస్. బి	౩౫
ల	
లక్ష్మణ దేశికులు, పరింగంటి	౩౩౮
లక్ష్మణరాయుడు, రజాల్లి	౩౨
లక్ష్మణశాస్త్రి, కప్పగంతుల	౧౨౩
లక్ష్మణశాస్త్రి. చిదిర	౧౩౮
లక్ష్మణశాస్త్రి, పదిర	౬౨
లక్ష్మణసింగు	౫౦
లక్ష్మణాచారి, కందాళ	౧౭౨
లక్ష్మణాచార్యులు. వానమామలై	౩౪౬
లక్ష్మమ్మ. గంగా	౨౧౭
లక్ష్మయ్య, మేల్పాటి	౩౦
లక్ష్మీదేవమ్మ వి	౨౭౭
లక్ష్మీనరసమ్మ బి	౫౧
లక్ష్మీనరసింహారావు ఒద్దిరాజు	౧౬
లక్ష్మీనారాయణ, ఆకుల	౮౮
లక్ష్మీనారాయణ, శ్రీరాముల,	౯౭
లక్ష్మీనారాయణశాస్త్రి, ఓరుగంటి	౧౮౬
లక్ష్మీనృసింహరాజు, అంబటి	౯౪
లక్ష్మీనృసింహాచార్యులు, నల్లంరిపూర్ చక్రవర్తులకందాయాల	౧౫౪
లక్ష్మీనృసింహాచార్యులు, సముద్రాల	౧౬౧
లక్ష్మీబాయి	౧౦౨
లింబాద్రిరెడ్డి, పింగిలి	౨౩౩
వ	
వరదరాజులు, తూము	౧౩౨
వరదాచార్యులు, పి. వి.	౨౨౭
వరదాచార్యులు, వానమామల	౨౩౧
వరవరరావు, మాచేటి	౨౧
వాగీశ్వబ్రహ్మతంత్ర పరకాలస్వాములు	౭౫
వాసుదేవశర్మ, బాజాల	౧౧౦

పేరు	పుట
విశ్వనాథకవి, మదిగొండ	౪౭
విశ్వనాథరావు, బోయినపల్లి	౧౭౬
విశ్వనాథశాస్త్రి. అత్తలూరు	౨౮
విశ్వనాథశాస్త్రి. బి.	౨౯౭
విశ్వనాథశాస్త్రి, శిరిశెల్లి	౧౦
విశ్వేశ్వరశాస్త్రి పత్రి	౩౧౫
వీరభద్రశర్మ. చిదిరెమఠము	౩౦౩
వీరభద్రశాస్త్రి, శివదేవుని	౮౧
వీరమల్లు, కొండేపల్లి	౨౫
వీరయ్య, చిదిరెమఠము	౧౧౫
వీరరామయ్య, కంబము	౧౪
వీరాస్వామి, మేడిశెట్టి	౨౧౯
వీరేశలింగశాస్త్రి, మదిగొండ	౫౩
వెంకయ్య: మాడుగుల	౩౨౭
వేంకట అప్పారావు, పలివెల	౫౮
వేంకటక్రిషన్ రావు, రంగరాజు	౧౩౧
వేంకట కృష్ణకవి, మండడి	౩౦౯
వెంకటకృష్ణమాచార్యులు, పెరుంబూరు	౩౧౮
వేంకటకృష్ణరాయుడు, అన్నగారి	౧౧౪
వేంకటకృష్ణారావు, రేమిడిచర్ల	౨౯౦
వేంకటధర్మారావు, రంగరాజు	౧౭౫
వేంకటనరసింహశాస్త్రి, కేశవపంతుల	౨౧౬
వేంకటనరసింహాచారి. కందాళ	౧౭౬
వేంకటనరసింహారావు, వనం	౨౫౪
వేంకటనృసింహాచారి, అయిట్ల	౨౨౮
వేంకటనృసింహాచార్యులు, అసురవాది	౨౨౪
వేంకటనృసింహాచార్యులు, అవసరవాది	౧౨౧
వేంకటనృసింహాచార్యులు, ఆచ	౭౬
వేంకటనృసింహాచార్యులు, గంధం	౧౧౩
వేంకటనృసింహాచార్యులు, గో[illegible]వం	౩౩౧
వేంకటనృసింహాచార్యులు, కొలకమూరి	౧౦౫
వేంకటనృసింహాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల కందాయాల	౨౦౩
వేంకటవెన్నరంగాచార్యులు, నల్లాని చక్రవర్తుల కందాయాల	౮౭
వేంకటపౌండరీకయాజులు	౧౯౭
వేంకట భుజంగకవి, ఘంటసాల	౫౫

కవినామసూచిక

పేరు	పుట
వేంకటరంగారావు, ప్రోలిజాల	౨౯౮
వేంకటరాజన్న, వైద్యవర	౨౭౪
వేంకటరాజశర్మ, యామవరం	౨౧౩
వేంకటరామకవి, ఇ. పి.	౩౩౨
వేంకటరామకృష్ణులు,	౧౯౮
వేంకటరామనరసింహారావు, షబ్నవీసు	౨౦౨
వేంకటరామరాజు, చెన్నమాధవ	౨౬౩
వేంకటరామానుజాచార్యులు, శేషభట్టరు	౧౪౧
వేంకట రామారావు, జములాపురం	౬౧
వేంకటరామారెడ్డి, బండి	౪౨
వేంకటరావు, ఉత్పల	౮౪
వేంకటరావు, వలివె	౧౧
వేంకటరెడ్డి, గుడిపల్లి	౩౩౬
వేంకటలక్ష్మమ్మ, రాణిసర్దేశాయి	౧౮౩
వేంకటశర్మ, గంపెల్లారు	౧౨౮
వేంకటశాస్త్రి, వరుకూరు	౨౦౬
వేంకటశాస్త్రులు, యామజాల	౨౧౪
వేంకటశ్రీనివాసరావు, రాజా	౪౬
వేంకటసుబ్బారావు, పైడిమఱ్ఱి	౯౯
వేంకటాచలపతిరావు, దేవులపల్లి	౯౫
వేంకటాచారి, నెరళ్ల	౧౬౮
వేంకటాచారి, బి. కే.	౧౯౩
వేంకటాచారి, బెల్లంకొండ	౧౪౫
వేంకటాచారి, విక్రాల	౫౬
వేంకటాచార్యులు, అది	౨౯౪
వేంకటాచార్యులు, జోస్యము	౩౮౫
వేంకటాచార్యులు, తోపు,	౩౦౧
వేంకటాచార్యులు, నేరళ్ల	౧౦౦
వేంకటాచార్యులు, పంచాంగము	౨౨౫
వేంకటాచార్యులు, పుల్లగుమ్మి	౩౨౦
వేంకటాచార్యులు, బుక్కపట్టణం	౩౮౫
వేంకటాచార్యులు, వటపురి	౩౩౫
వేంకటేశ్వరరావు, చెన్నమరాజు	౧౯౫
వేంకటేశ్వరరావు, దేశముఖు	౪౫
వేణుగోపాలరావు, అప్పనూరు	౧౬౬
వేణుగోపాలాచార్యులు, మరుతాటి	౨౭
వేదాంతాచార్యులు, చిరుక్షేత్ర	౩౩౯
వేదాంతాచార్యులు, హూసమర్థం	౩
శ	
శంకరశర్మ, కిర్లల	౨౭౯
శంకరశాస్త్రి, ముదిగొండ	౩౩౨
శఠగోపాచార్యులు, కందాళ	౪౪
శాయిరెడ్డి, గంగుల	౨౭౬
శివరామశాస్త్రి	౩౮౧
శివరామశర్మ, వెల్లాల	౭
శివరామునిసాంతి	౨౪౨
శేషగిరిరావు, ఉదయరాజు	౧౧౧
శేషయ్య, ఆలువాల	౨౨౧
శేషశాస్త్రి, అవధానం	౨౦౧
శ్యామరాజు, బి. వి.	౨౩౮
శ్రీనివాసరాఘవాచార్యులు, హూసమర్థము	౭౭
శ్రీనివాసరాయశర్మ, చకిలం	౨౦౧
శ్రీనివాసరావు, కూడవల్లి	౧౭౫
శ్రీనివాసాచారి, పుల్లగుమ్మి	౧౪
శ్రీనివాసాచారి, బుక్కపట్టణము	౧౨
శ్రీరంగాచార్యులు, తమారుసుసంగంటి	౩౧౦
శ్రీరంగాచార్యశాస్త్రి, నెమిలికొండ	౬౦
స	
సంజన్న, గొబ్బూరు	౧౨౭
సంపత్కుమారాచారి, కో. క., అణ్ణ	౭౯
సత్యనారాయణమూర్తి, కన్నెకంటి	౩౦౭
సత్యనారాయణరావు, ఏటూరు	౧౨౧
సత్యనారాయణరావు ఏటూరు	౧౭౧
సత్యనారాయణరావు క, హే	౨౭౯
సత్యనారాయణరావు, బొమ్మకంటి	౩౮౧
సత్యనారాయణశాస్త్రి, దేవంభట్ల	౩౦౬
సత్యనారాయణశాస్త్రి, పత్రి	౯
సత్యనారాయణాచారి, ధర్పూరి	౩౬
సదాశివశాస్త్రి, వెల్లాల	౧౦౯
సయ్యదలీ	౩౩౬
సాంబయ్య, ముత్యంపేట	౩౦౫
సాంబశివకవి, ముదిగొండ	౩౨౯

పేరు	పుట
సింగరశాస్త్రి, ఆకుంతల	౩౭
సింగరాచారి గోవర్ధనం	౧౮౮
సింగరాచారి, నలంకేఘుల్ చక్రవర్తుల తంయూల	౧౫౨
సింగరాచార్యులు, చింతామణి	౩౪౨
సింహాచారి, కవితార్కిక	౨౭
సిద్దప్ప, రాజయోగి	౯౬
సీతాపిరాట్టమ్మ, కే	౨౯౫
సీతారామచంద్రరావు, ఒద్దిరాజు	౩౧౩
సీతారామశర్మ, భాగవతము	౫౨
సీతారామశాస్త్రి, వనము	౧౨౮
సీతారామానుజాచార్యులు, మరింగంటి	౨౦౨
సీతారామానుజాచార్యులు, దరూరు	౩౩౭
సీతారామరావు, కొల్లూరు	౨౨౬

పేరు	పుట
సుబ్బారావు, గొట్టుపర్తి	౧౪౪
సుబ్రహ్మణ్యశాస్త్రి, గుడిమంచి	౨౫౨
సూర్యనారాయణరావు, ఊటుకూరు	౨౯౨
సోమలింగము, పూజారి	౧౪౫
సోమశేఖరకవి, తుమ్ముగోటి	౨౨౦
హ	
హనుమచ్ఛర్మ, పెండ్యాల	౧౧౬
హనుమంతరావు, అమనగల్లు	౩౪౮
హనుమంతరావు, మాడపాటి	౩౩౪
హనుమంతురెడ్డి, జొన్నలగడ్డ	౨౯౨
హనుమత్కవి, గజవల్లి	౮౩
హనుమద్దాసు, రెడ్డిపట్టి	౧౪౬
హరిగోపాలసూరి, మణిమణి	౨౨

శ్రీ రసవ

శ్రీ భారత్యై నమః.



౧

శ్రీనారాయణాష్టకమ్

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీకృష్ణపరబ్రహ్మతంత్ర.
పరకాల యతీంద్రులు

ధారాధరప్రవర నీరాజనీయరుచి పూరాయలోకగురవే
ఘోరాహతక్షుభిత నారామరాధిపతి సారాజ్యకల్పతరవే
నారాయణాయ ఘనసారావభాసిరుచి ధారాళభవ్యయశసే
పారాశరీన్ద్ర కలితారాధనాయ నతి రారాదుదాత్తమహసే. ౧

స్మేరాసితాభ్రరుచి దోరాహవాకలన ధీరాత్మదిత్యసుషమం
తారాధిపానిశ సమారాధనీయముఖ వారాశిజాత్తవిభవమ్
స్వారాజముఖ్యసుర వారాగ్ర్యమౌళిమణి నీరాజితాఙ్ఘ్రియుగళం
మారాదపీహ సుకుమారాకృతిం నమత నారాయణం ననుజనాః. ౨

వేలాతిశాయిశుభ లీలామృతాబ్ధిభవ బాలావిహారసుమహో
డోలాయమానవన మాలామనోహర మరాలాలకం సుతిలకమ్
నీలామ్బరాఙ్క శిశు పాలాన్తకాది యదుమౌళావుదఞ్చితపదమ్
శ్రీలాల్యమఞ్జుయదుశైలావతంస మవహేలామపాస్యహృదయ. ౩

బాలాతపచ్ఛురిత నీలాభ్రవత్కనక చేలాదృతే ర్విలసితం
కైలాసశైలపతి శూలాయుధాదినుతి కోలాహలప్రముదితం
ఏలాలవఙ్గముఖ సాలాభిరామయదు శైలాగ్రశృఙ్గవసతిం
నీలాదిదివ్యమహిషీలాలితాఙ్ఘ్రి మను వేలాఞ్చితం రచయతమ్. ౪

పాయాత్సదాశ్రిత మపాయాదిమంజన ముపాయాస్త్రశేషవిముఖం
శ్రీయాదవాద్రిరమణీయామహస్తతిర మేయాత్మదివ్యమహిమా
దేయాచ్ఛతాదృగనపాయాంశ్రియంవిధుతకాయాస్త్రరా
న్వయకథాం
ధ్యేయాత్మభవ్యతను కాయాఽభివిశ్లథిత కాయాధవార్తివితతిః. ౫

శ్రేయాంసిదాతుమిహ భూయాంసి మేజగతి భూయాత్స
ఏవహిపటుః
శ్రేయాన్స్వమానధిభ యో యాదవాచలముపేయాయ-
వైష్ణవపరాత్
ఆయాస్యకాయమవి ధేయాఁసుగాఢమవి నేయాన్జనానతితరాం
హేయాన్నితాన్తమను పేయాఁ విపద్యపిచ నేయాంకదాఽపి
శరణమ్. ౬

శ్రీరామ్భోనిధిభాగధేయ విభవాన్దారానుదారాకృతి
స్మేరాఁ స్వైరసిలాలయన్మణిమహో హారాంశుధారాశ్చతే
పారావారగభీరిమాఽబ్జజ శునాసీరాదిమారాధితః
సారాంసమ్పద మాతనోతు నమతాం వారాయ నారాయణః ౭

శ్రీరామానుజసంయమీన్ద్రవిభవాధారాయితస్తత్ప
స్సారాగస్య మహాత్ఫలం జగదలంకారాయమాణస్థితిః
ఐరావత్యనఘశ్రియాఽనవరతం రారాజ్యమానశ్శ్రియా
పారార్థ్యాచ్ఛరణాగతాన్వితనుయాన్నారాయణోఽస్మాన్
ప్రియాన్. ౮

శ్రీబ్రహ్మతంత్రపరకాలపదావతంస
శ్రీకృష్ణసంయమికృతం సతతం పఠన్తః
నారాయణాష్టకమిదం తదపాఙ్గధారా
సారాభిషేకశిశిరాస్సుఖినో భవన్తు.

శ్రీకృష్ణబ్రహ్మతన్త్రార్యవేదపాదస్తవము

శ్రీ హూనసముర్గం వేదాంతాచార్యులు గారు

విశిష్టాద్వైతసిద్ధాన్తశుద్ధాన్తస్థితమానసమ్
శ్రీకృష్ణబ్రహ్మతన్త్రార్యం పశ్యేమ శరదశ్శతమ్. ౧

శ్రీకృష్ణబ్రహ్మతన్త్రాఖ్యాన్నమస్కృత్య గురూత్తమాన్
ప్రాప్య తత్కరుణాదృష్టిం జీవేమ శరదశ్శతమ్. ౨

పరకాలయతిశ్రేష్ఠం జ్ఞానప్రదమహర్నిశమ్
సంసేవ్య ప్రకృతిం జిత్వా నందామ శరదశ్శతమ్. ౩

శ్రీకృష్ణబ్రహ్మతన్త్రార్యాత్సద్వదాన్యశిరోమణేః
పర్యాయలక్ష్మణాచార్యాత్ మోదామ శరదశ్శతమ్. ౪

విశ్వాచార్యాయ సద్విద్యానిష్ణాతాయ, నమో నమః
ఇతి సన్మన్త్రముఖరా భవామ శరదశ్శతమ్. ౫

ప్రణమామః పరమాచార్యం గణయామో న విపత్తతిమ్
జనవర్యైడ్యగురోః కీర్తిం శృణవామ శరదశ్శతమ్. ౬

బ్రహ్మతన్త్రగురుసన్నుతఖ్యాతిమేవహి శుభప్రదామ్
మోదమేదురముఖా వయం ప్రబ్రవామ శరదశ్శతమ్. ౭

గృహ్ణన్తోనామ శుభదం సదాచార్యస్య మధురం సతామ్
రమాకాన్తస్యదయయాఽహితైః అజీతాస్యామ శరదశ్శతమ్. ౮

3

ప్రార్థనాంజలి.

శ్రీ సుదర్శనం తిరుమలాచార్యులు గారు.

ఉ. శ్రీపతి సన్మనోవసతి
జీవనదద్యుతి ధూత చంచలా
రూప విభూతి మధ్యమ ని
రుద్ధ మహాంబర భాతి సద్విజే
లాపతి రాజమాన గతి
లక్షిత చక్రధర స్థితి స్తనో
ద్దీపిత హార గోప యువ
తీపతిమాకు శుభంబుఁ జేయుతన్. ౧

చ. స్ఫురదరహాస వక్త్రి మతి
సుందర కంజ సమీక్షణంబులున్
అరుణ సుధా సమాధరము
హస్తికరోపమ దీర్ఘబాహువుల్
సిరినిరవొందు వక్షమును
సింహకిశోర సమాన మధ్యమున్
హరిహయనీల సద్రుచిని
భాంగము గల్గిన రామమూర్తి సు
స్థిరముగ నాకుఁ దోఁచుఁ గనుఁ
జేర్చిన యప్పుడు విచ్చినప్పుడున్. ౨

చ. నగుమొగమున్ సుమధ్యమును
నల్లని దేహము లచ్చి కాట ప
ట్టగు నురమున్ మహాభుజము
లంచిత కుండల కర్ణముల్ మదే
భగతియు నీలవేణియుఁ గృ
పామృత దృష్టియుఁ గల్గి వెన్నుఁడి
మ్ముగఁ బొడసూపుగాతఁ గను
మూసిన యప్పుడు విచ్చినప్పుడున్. 3

౪

శ్రీ హయగ్రీవ ప్రబోధస్తుతి

కవికులతిలక

శ్రీ హోసదుర్గం కృష్ణమాచార్యులు గారు

సరససరసస్స్మేరాంభోజోదరోద్గళితామితా
తి మధురమధుక్షోదక్షేపాత్యుదంచితసౌరభః
మృదులమృదులంవాతవ్రాతోనువాతిదయానిధే
భవతుభవతస్సుప్రాతంశ్రీహయానన! వాసరమ్ ౧

త్వన్మూర్తే ద్యుతి సామ్యసంపదమసౌ సంప్రాప్తకామస్తప
స్తప్త్వాధః కృతమస్తకోపి నయథాపూర్వత్వమేవాశ్నువన్
అప్రాప్త్యాస్వమనోరథస్య మలినశ్శుభ్రాంశురభ్రాంతరాత్
పాశ్చాత్యే జలధౌ తథైవ పతతి స్యాత్సుప్రభాతం తవ. ౨

అసావహ్నాంనేతా హ్యవిదితకలంకోహమనిశం
కలంకాక్రాన్తోస్మీత్యధికతరచిన్తాఘనమనాః
కలంకం సంమార్ష్టుంకిలజలనిధౌ హన్త చరమే
నిశాంనేతామగ్నో భవతిభగవన్! జాగృహి హరే! . ౩

అసావిందుశ్శౌరీ మమ కిల గతోస్తంకుముదినీ
లతేయం సంప్రాప్తా పతివిరహతో గ్లానిమధునా
వదన్త్యేవం మాద్యన్మధుకర విరావైః కమలినీ
పరీహాసం నూనం రచయతితరాం జాగృహి హరే! . ౪

సరిత్పతిసముచ్ఛలన్మకరపుచ్ఛవిచ్ఛోటనా
ద్విధూతమరుణాం మహత్తరమనర్ఘరత్నంకిము
విరాజతి సరిత్పతేరుపరి భాస్వతో మండలం
హయానన! దయానిధే భవతుతే విభాతం విభో! . ౫

౫

శ్రీమచ్ఛేషాచల వేంకటేశ స్తుతి

ఆంధ్రగీర్వాణవాణీప్రవీణ

శ్రీ ఆచి. రాఘవాచార్యశాస్త్రిలు గారు

శ్రీశేషాచల శృంగదేశ విలసద్గాంగేయ హార్మ్యాంగణో
దివ్యోద్యాన విరాజమాన సరసీమాలాభి రాశోభిత
శ్శృంగారాంచిత వీధికాయుత మహాశృంగాటకై ర్భాసిత
శ్రీశ్రీనివాస నివాస పత్తనవరో జేజీయతే సర్వదా. ౧

అస్మిన్నారుత్నతమణిమయో మంటపో దివ్యరత్న
స్తంభైర్యుక్తో మరకతశిలా గోపురద్వార హృద్యః
ఐంద్రైర్నీలై ర్మణిభిరఖిలైః కుట్టిమో భాసితోంచ
న్ముక్తాజాలై రుపరితల సంప్రోత దీవ్యద్వితానః. ౨

మాణిక్య వజ్రమణి గుంభిత మౌళిదేశః
కస్తూరికోర్ధ్వగచితాలికపుండ్రకాంతః
రత్నోష్త్రకుండలవికాసితగండభాగ
శ్రీశంఖచక్ర పరిమండితదివ్యహస్తః ౩

శ్రీమత్కాంచన చేల యుక్తకటిభాగానంజితాంచత్కన
త్కాంచీఖడ్గవిరాజితఃకువలయశ్యామాకృతిశ్శ్రీధరః
బ్రహ్మేశాదిసురార్పితాబ్జతులసీమందారమాలావృతా
నందావాప్తికరాంఘ్రిపద్మయుగళో వందారుమందారకః ౪

ఏకోప్యసావహిశిలోచ్చయరాట్స్వయంస్వా
త్సప్తత్వమేత్య భువిసప్తగిరీంద్రసంజ్ఞః
తత్సప్తశైలశిఖరేఖిలరక్షణార్థ
మావిర్బభూవ భగవాన్పురుషోత్తమోఽసౌ ౫

౬

దత్తాత్రేయ స్తవము

శ్రీ వారణాసి రామయ్యగారు హరిదాసు

శా. శ్రీకైవల్య రమాకటాక్షవిలసచ్ఛృంగార భావప్రసూ
నాకీర్ణాంఘ్రిసరోజుఁడై తదనుభూత్యానంద సంధాన స
త్యైకానంద లసచ్చిదాన్వయవధూసేవారతిం జొక్కు వి
ద్యాకల్పోన్నతుఁడైన సద్గురుని దత్తాత్రేయునిం గొల్చెదన్ ౧

శా. ఏనః పుంజముఁ బాసి శుద్ధమతులై యిష్టార్థముల్ గాంచి నా
నా నిశ్శ్రేయస సౌఖ్యముల్ జనులు గన్నారంచు విన్నాఁడ నే
నీ నామోహ మహత్తు నల్లగుటచే నీదివ్య పాదాబ్జముల్
ధ్యానంబందున నిల్పి ప్రోవుమని దత్తాత్రేయునిం గొల్చెదన్ ౨

మ. అనసూయాత్రుల పుణ్యసంపదఁ ద్రిమూర్త్యంశమ్ములం బుట్టి తా
జననంబాదిగ బ్రహ్మచర్య ఘనదీక్షం బూని యాకల్ప జీ
వనసిద్ధిం గని జ్ఞానమార్గమును సర్వస్తుత్యమై యొప్ప ని
త్య నిధానంబుగ భక్తకోటికిడు దత్తాత్రేయునిం గొల్చెదన్ ౩

మ. సదయుండై పరులన్ భయంకర మహాసంసార ఘోరాంబు రా
శిఁ దరింపన్ బొనరింపఁ బుట్టెనగుటన్ జిత్తంబునన్ దాను తు
చ్ఛమరంతైహిక సౌఖ్య వేశముల పజ్జన్ జేర కెవ్వాఁడు స
త్యదశా రూఢత మించె నట్టిగురు దత్తాత్రేయునిం గొల్చెదన్ ౪

మ. నయధుర్యుల్ రఘురామ కృష్ణ ముఖులా నారాయణాంశుల్ జగ
న్నయధర్మంబులరక్షఁ జేయుచును గొన్నాళ్లుండి చన్నారు; నీ
వుయుగాంత ప్రళయాంతముందువు సదాపూర్ణానసూయాత్ర్యప
త్య! యథార్థాచలతత్త్వబోధ, నిను దత్తాత్రేయునిం గొల్చెదన్ ౫

౭

ఆర్యాపంచకము

శ్రీ వెల్లాల శివరామశర్మగారు

కుందేందుధవళహాసా
మిందీవర లోచనామంబాం
మందరసమానజఘనా
మార్యాంప్రణతోస్మి సంతతంభక్త్యా. ౧

ఇందిందిరాభ వేణీ
మిందునిభాస్యాం సరోజమృదుపాణీం
మత్తేభమందిగమనా
మార్యాంప్రణతోస్మి సంతతంభక్త్యా ౨

అంచితరూపామంబా
మంగదహారాది భూషణైర్యుక్తాం
అరుణారుణవస్త్రయుతా
మార్యాం ప్రణతోస్మిసంతతంభక్త్యా. ౩

కుండలి ధరార్ధదేహా
మండజయానాదిభిస్తుత్యాం
ఖండితరిపు దోర్దండా
మార్యాంప్రణతోస్మి సంతతంభక్త్యా. ౪

కేయూరమండితభుజా
మజవందితాంఘ్రిమార్యామనంగ
రిపుణాసహసంచరంతీం
కొల్లాపురీతి నగరే కుతుకేననిత్యం
సంవాసినీ మభయదాం
ప్రణతోస్మిభక్త్యా. ౫

శ్రీ శ్రీ శ్రీ శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య
శ్రీకృష్ణ బ్రహ్మతంత్ర యతీంద్రులవారు



శ్రీ శ్రీ శ్రీ శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య
శ్రీవాగీశ బ్రహ్మతంత్ర పరకాలస్వాములవారు

[౨౯౧] వేదకావ్య స్మృతితీర్థ
శ్రీ చిదిరెమఠ వీరభద్రశర్మగారు

[౨౯౪] శ్రీ యామవరము
రామశాస్త్రి గారు

౧

శంకరస్తవము

శ్రీపతిర్ సత్యనారాయణ శాస్త్రిగారు.

ఉ. కట్టఁగ బట్టలేక కడు గారియఁ జెందుచుఁ గుందు వారికిన్
బొట్టకుఁ బెట్ట నోగిరము పుట్టక కష్టములొందు వారికిన్
బట్టకుఁ బొట్టకిచ్చి పెనుబాము లడంచి దిగంబరుండవై
పొట్టకు బిచ్చమెత్తు కొనఁబోవుట చిత్రముగాదె శంకరా! ౧

ఉ. పాలసముద్రముం జిలుకుపట్ల సురాసుర సంఘ మందులో
హాలహలంబు పుట్టె నది యంతటినిన్ దిగ మ్రింగఁబోవ నా
వేలుపుఁ బెద్దలెల్ల తమ వీటి మొగంబయి పార దాని, లో
గ్రోలి జగత్త్రయంబుఁ గనుఁ బ్రోచిన దిట్టవు గాదె శంకరా! ౨

చ. పతియెడ భక్తి లేక యుపవాసములున్ సుర పూజలున్ గృహా
గతుల సపర్యలున్ యతుల గౌరవముల్ ధన ధాన్య ధర్మముల్
సతతము తీర్థ యాత్రలును సల్పుట కాంతకు బూదిలోన గో
ఘృతమును బోయుమాడ్కి యగుఁగీర్తియు స్వర్గము గల్గదీశ్వరా 3

చ. నరులిల గౌరవంబును ధనంబును జెందఁగఁ గారణంబుగా
దరయఁగ విద్య పూర్వజన నార్జిత పుణ్య విశేష మొండె సు
స్థిరముగఁ గారణంబగును దేవతలంచు బుధుల్ భజింతు రీ
పరుసపు రాళ్లులేమి చదువన్ గలిగెన్ వచియింపు మీశ్వరా! ౪

శా. పారావారములో మునింగి యసువుల్ వర్జింపఁ గావచ్చు దు
ర్వారాభీల దవాగ్నిలోఁ బడి శరీరత్యాగముల్ జేయ నాఁ
గ్రూరాహీంద్రు విషంబు మ్రింగి ధరపైఁ గూలంగవచ్చున్ దుర్
దారిద్ర్యంబు భరింపరా దెవరికిన్ దథ్యంబుగా శంకరా! ౫

౬

మారుతి

శ్రీ సిరివెల్లి విశ్వనాథ శాస్త్రిగారు.

మ. దిననాథాన్వయులైన రాకొమరులే తేరంగ వీక్షించి సూ
ర్యుని పుత్రుం డతివేగ నిన్ బనుపం బుణ్యోపేతులౌ వారితో
డను సుగ్రీవుని చెంతకుం జని నిరాటంకంబుగా మైత్రిఁ గూ
ర్చిన నీలీలలు గోరి వ్రాసెదను తండ్రీ! ప్రోవవే మారుతీ! ౧

చ. తన కులకాంతనున్ గుటిలదానవుఁ డొక్కఁడు దొంగిలించి వేఁ
జనుటయు నాదిగాఁ గలుగు సంగతులన్ వినిపింప సూర్యసం
దనుఁడు మనంబులోపలను దద్దయుఁ జింతిలి నిన్ను జానకీ
వనితనుగాంచి రమ్మనుచుఁ బంపిన నేగితి వీవు మారుతీ! ౨

మ. లవణాంభోనిధి దాఁటి రావణుపురీ లావణ్యమున్ జూచి దా
నవ రాజేంద్రుని రమ్య సౌధములలోనన్ గాంచఁగాలేక శో
కవనంబందునఁ గ్రూర దైత్యవనితాక్రాంతన్ ధరాజాత రా
ఘవునాతిం గనినట్టి నీకిదె నమస్కారంబులో మారుతీ! ౩

ఉ. జానకితోడ ముచ్చటలు సల్పి వనంబును భంగపెట్టఁగాఁ
బూని కుతూహలుండవయి భూరిగ నాదముఁజేసి శాఖలున్
మ్రానుగముల్ బడంగలఁచి రాక్షసులెల్లరు భీతినొందవే
భానుజుఁ జేరగాఁ జని సువార్తను దెల్పితివీవు మారుతీ. ౪

ఉ. అంగదుఁడాదిగాఁగల వనాటులతోడను రాము దేవిఁ గా
నంగను దక్షిణాబ్ధికి ఘనంబుగ నేగి ముదంబుతోడను
ప్పొంగుచు దాఁటి లంకకును బోయి నిశాచరనాథు శౌర్యమున్
భంగమునొందు వాక్యములు పల్కితి వచ్చుట నీవు మారుతీ! ౫

౧౦

ప్రార్థన

శ్రీ వలిపె వేంకటరావుగారు వకీలు

మ. జననంబాదిగఁ జేయు పాపములకై జాలిం గడున్ గాంతునా?
మును జన్మంబుల కర్మ సంచితము నాత్మన్ గాంచి దుఃఖింతునా?
ఘన సంసార దవానలంబునకునై గాసిల్లి ఘోషింతునా?
వనజాతేక్షణ! యేదిదారి యిఁక నీవ్యామోహమున్ మాన్పుమా. ౧

చ. సరసిజనాభ! నీదు పదసారసముల్ శిరమందుఁ దాల్చి నే
నిరతము సంస్మరించెదను నీ శుభనామ మనేకభంగులన్
బిరబిర నన్నుఁ బ్రోవఁగను భీమపరాక్రమ వేగ రాగదే
బిరుసు వహించి నన్నుఁ గడు భీతునిఁ జేసెదవేల మాధవా! ౨

ఉ. సారవిహీనమై తుదకు సంకటమౌ నరకంబుఁ జేర్చు సం
సారములో మునింగి కడు జాలిని నొందుటకంటె వేగ నా
సారసనాభునిన్ సుగుణసాగరు సూరిజనాళి వంద్యు వే
సారక నాత్మనుంచి మనసార భజింపఁగ సౌఖ్యమబ్బదే? ౩

ఉ. కోరినవారి కీవు పలు కోర్కెల నీయఁగ లేదె? వార తే
తీరునఁ గాన్కలిచ్చిరొకొ? తీరని భక్తియె కాక నే నిరా
ధారుఁడ నీదు నామము నెదన్ స్థిర భక్తి జపించువాఁడ నో
నీరజనేత్ర! నా పయిని నీదగు ప్రేమను జూపి ప్రోవవే. ౪

ఉ. తల్లివి దండ్రి వీవనుచుఁ దమ్ములు నన్నలు నీవ యంచు నే
నెల్ల విధమ్ములన్ మదిని నెన్నికతోడుత నున్నవాఁడ నో
పల్లవ కోమలాంఘ్రియుగ! పన్నగశాయి! పతంగవాహనా!
యుల్లమునందుఁ దా వొసఁగిఁ యుత్తమ మార్గము వేగఁ జూపుమా! ౫

౧౧

శ్రీనివాస ధ్యానసోపానము

శ్రీమద్బాల సరస్వతీ, తర్కతీర్థ

శ్రీ బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులు

సంస్కృతభాష

ఏకీభూతంకిలతనుజుషాం మన్మథానాం సహస్రం
రాశీభూతం కలజనదృశాం ప్రాక్తనంభాగధేయం
కారుణ్యానామివసముదయం కాంక్షితానామివౌఘం
కల్యాణానామివచ నివహం కామయే శ్రీనివాసం. ౧

ప్రాకృతి

మాణిక్కమంజణి ఉరజ్జఇ సంఝురాఅ
సంపక్కసంగహి అసోణిమ సందభావో
దవ్వీరఇందసిహరిందు సుహంఘిసోహా
బాలాఅతోమహహి అంబుఅముజ్జలేఉ. ౨

ఛాయా॥

మాణిక్య మంజునూపురద్యుతిసాంధ్యరాగ
సంపర్కసంగ్రథిత శోణిమసాంద్రభావః
దర్వీకరేంద్ర శిఖరీందు శుభాంఘ్రిశోభా
బాలాతపోమమహృదయాంబుజ ముజ్వాలయతు. ౩

శౌరసేని

జవహాపుంజప్పసరే
తాసవ్వవిలో అణా ఇమఉలీభోంతి
తారిసకొత్థుహావక్ఖో
కహణుసి ఆఅమ్హాణేత్తసుహసంసేవ్వో ౪

ఛాయా॥

యత్ప్రభాపుంజప్రసరే
తస్యైవవిలోచనేముకుళీభవతః
తాదృశకౌస్తుభవతూః
కథంనుస్యాదస్మన్నేత్ర సుఖసంసేవ్యః. ౫

మాగధి

మిదహశిదమిశాఏ చందిమాశంపఆఏ
శిలిణయణ చఓలాణంద మాకంద శెంతే
మహులిఉ ముహచందే అహ్మాణెత్తేసులమ్మం
ముఅదివి అతుశాలం భూ పేయూశధాలం. ౬

ఛాయా॥

మితహసిత మిషయా చంద్రికాసంపదా
శ్రీనయన చకోరానంద మాకందళయః
మధురిపు ముఖచంద్రోస్మన్నేత్రయోరమ్యాం
ముంచతీవతుషారాం భూరిపీయూషధారాం. ౭

పైశాచి

ణిబిడేక్కేక్కవ్వవహిత
మకుటప్పచ్చుత్త వజిరరతనరుచీ
సోభతిస మొప్పితాహరి
సిరమ్మిసితసోణ పొమ్మమాలవ్వ. ౮

ఛాయా॥

నిబిడైకైకవ్యవహిత
మకుటప్రత్యుప్త వజ్రరత్నరుచిః
శోభతేసమర్పితాహరి
రసిసిత శోణపద్మమాలేవ. ౯

౧౨

రామలింగస్తుతి

కంబము వీర రామయ్యగారు

సీ. కైలాస గిరిఖేల కల్యాణ గుణశీల
సురచక్ర పాల యశోవిశాల
భంజితాంహోజాల పాలిత మునిబాల
భావజేభమృగేంద్ర భక్తపాల
కరుణాలవాల శంకర పురహర బాల
నక్షత్ర రాడ్ధర నమిత లోల
సవనాంతకా భవ సంభృత కరశూల
దిగ్జాల చేలార్క రుగ్విశాల
గీ. దీన సురపాల గళరుగ్జితేంద్రనీల
నిలచి ప్రణుతించితిని గదే నీమ్రోల
యేలఁ జాలవిదేల నే నగడఁజాల
రాజమిహిరరథాంగ శ్రీ రామలింగ. ౧

సీ. రవిశశి శిఖనేత్ర భవలతాగ్రలవిత్ర
కవిజన స్తుతి పాత్ర ధవళ గాత్ర
దివిజోపవనచైత్ర భువన రక్షణ సూత్ర
నివసిత సితగోత్ర శివపవిత్ర
కుజనద్రు కరపత్ర విజిత శాత్రవ గోత్ర
వృజినౌఘ కానన వీతిహోత్ర
రక్షిత మునిపుత్ర దక్షప్ర ధనజైత్ర
పంకజాయత నేత్ర కంక పత
గీ. ధవళ వృషపత్ర సుచరిత ధనద మిత్ర
నిభృతదృక్కోత్రి శ్రీభవానీకళత్ర
మిత్రజామిత్ర మానిసం స్తోత్రపాత్ర
రాజ మిహిరరథాంగ శ్రీరామలింగ ౨

(ముక్తపదగ్రస్త)

సీ. శ్రీసర్వ మంగళా చేతోబ్జ సారంగ
సారంగ నిర్జర వైరిభంగ
భంగీ కృతత్రిపుర భవనాశ ధవళాంగ
యంగ సంభవ భంజి తార్క్యసంగ
సంగమేశ్వర సమస్తక భవ్యపురగంగ
గాంగేయ నగచాప కరకురంగ
రంగద్భుజంగేంద్ర రవణ కృపాపాంగ
యంగద జనక ద్విడఘవిభంగ

గీ. భంగరహిత ఫలప్రద భద్రసంగ
సంగ తామ్రస్వరూప హాసగిరి శృంగ
శృంగ మునినుత శుభ్ర వృషేత్తురంగ
రాజ మిహిరరథాంగ శ్రీరామలింగ ౩

(సర్వలఘు)

సీ. తరుణహిమ కిరణధర ధరణిరథ హరిణకర
మరణ జని రహిత హృత దురిత విసర
కమలభవ దమనసుర వినుతకుల శమనసర
నమితపద జలజయుగ యభయదకర
కదనతల విజయమద మదనహర కుధరవర
సదన జగదవన మృదువచనసుకర
విహగహయ వినుతపుర గహనదవ దహనచిర
బహుళతర విభవ నిరుపమ శుభకర

గీ. కమలనిధి శరధి గరళ గళ గగన చికుర
వరగమనసఖ సుఖఫలద మురహర శర
నిజగుణ కథన చణకమలజ మధుకర
రాజమిహిర రథాంగ శ్రీరామలింగ ౪

౧౩
భక్తిభిక్ష

శ్రీఒద్దిరాజు లక్ష్మీనరసింహారావుగారు.

ఉ. భావముపల్లవింప నిజభక్తహృదంబుజ లోకమిత్ర ! ల
క్ష్మీవిభవాభిరామ ! నినుగీర్తనసేయుదు; సర్వలోకసం
సేవితమైన నీదుపదచింతనమాననిబుద్ధినిచ్చి నన్
గావుము దీనపోష ! సనకప్రముఖాఖిలమౌనిసన్నుతా. ౧

చ. అనయమునీదు చెంగటఁ బ్రియంబున నిల్వఁగఁ గోటిసూర్యకాం
తినిభ మహావిలాస రమణీయభవత్తనుభూరిదీప్తి నా
త్మను పదిలంబుగానిలుప, మంజురుచీ రమణీయ దివ్యగా
ధనవిన తావకీన సునితాంతదయన్ మతినిచ్చి ప్రోవుమా. ౨

శా. నీరూపంబులు, నీదువేషములు, నీ నేర్పుల్, విలాసంబులున్
నేరంజాలరు తెల్యయోగులనఁగా, నేనెంతవాఁడన్ బృహ
ద్ధీరా ! భక్తినొసంగిప్రోచుటకు నీదే భారము ద్వేల దు
ష్టారిధ్వంసక ! పాలముంచినను నీటన్ముంచినన్ శ్రీహరీ ! ౩

మ. ప్రణవార్థప్రతిపాదకుండవు, సురారాతివ్రజాహార్య భం
జనదంభోళివి, యోగిమానసపయోజద్వాదశాత్ముండ వెం
దునదిక్కొద్దియులేని నాకలుషముం దూలించిరక్షించి నా
మనమందున్ భవదీయ నామమును సంస్థాపించి రక్షింపుమా. ౪

క. అనిశము చేత స్సాధాం
గనమునఁ గ్రీడించుపరమ కారుణ్య చిరం
తనమూర్తి భక్తిభిక్షా
ర్థిని దానిన యొసఁగు మైత్రేయమునొల్లన్. ౫

౧౪

శ్రీరామ పంచాక్షరీ స్తవము

శ్రీ పుల్లగుమ్మి శ్రీనివాసాచార్యులు గారు

ఓంకారప్రతిపాద్యః శ్రీభూదేవ్యంచితం నిగమవేద్యం.
శ్రీకేశవపరదేవం వన్దేహం సర్వసంపదాం ప్రాప్త్యై ౧

రాంకవభూషితవపుషం దయానిధిం మాత్స్యరూపమజ్ఞాతం
వేదోద్ధరణధురీణం శరణాగతరక్షిణం ప్రణౌమి హరిం. ౨

రాజన్మన్దరశైలం పృష్ఠే ధృతవాన్ దివాకసో నేతుం
జీవాతుమమృతమబ్ధేః కూర్మాకారో హరిస్స దావ్యాన్నః. ౩

మానాతీతవిభూతిర్దంష్ట్రోద్ధృతధరణిమండలశ్శ్రీశః
సదయోమమనాన్తరంగే మహావరాహశ్చింసరీవర్తు. ౪

యస్స్తంభభవోవ్యదృణాద్ధిరణ్యకశిపోరురః ఖరైర్నఖరైః
సనృసింహవపుర్లక్ష్మీజానిః పాయాద్విపత్తేరస్మాన్ ౫

నమతామాత్యంకరణో బలిమస్తస్య స్తశోభిశుభచరణః
మాతాద్యావాభూమ్యోః పదద్వయేనైవ వామనోఽవతు నః ౬

మర్త్యానిద్యోతితేః క్షితిమతః తాం మహారుషాకృతవాన్
త్రిస్సప్తకృత్వ ఏతజ్జమదగ్నిసుతస్సుఖాకరోత్వస్మాన్ ౭

౧౫

దశావతార స్తుతి

శ్రీ నంబాకం రాఘవాచార్యులుగారు.

మానాతిగ మీనాకృతి మేనా మాసాద్యహరసికిముజలధౌ
సోమక మాగమచోరం మామకముతచిత్త మకుశలైర్ఘోరం. ౧

కూర్మతనుహార్ణ్మాలిని మగ్నం నిర్మంథశైలముద్ధరసి
అపినామకిల్బిషార్ణవమగ్నం మామకుశలోర్మిషూద్విగ్నం. ౨

వారాహంవపురేత్యోపారాహంకారమథహిరణ్యాక్షం
శిక్షయసిపక్షివాహనదృప్తం మచ్చిత్తముతసదోత్రిక్తం. ౩

జిహ్మమథదైత్యసింహం సంహర్తుం నారసింహతనుమతనోః
ఉతవాబంహిష్ఠాహ్మస్సంహాతి పరిబృంహితంమదీయమనః ౪

అదితిమతిముదితసుతగతివిమతిం బలివంచనాదుపంచయితుం
వామన దధా వపురథవామనసీప్సాంమమాతిధృష్టశంకుం. ౫

కృతవీర్యతనయ మవినయకృతవీర్యం పితరిపీక్ష్యహాకుమనాః
జన్యే బలరాజన్యాన్ భార్గవరామాఽను పరశునాదకరోః. ౬

ఉగ్రదశగ్రీవ భయగ్రస్తదిశాధీశ పోషణవ్యగ్రః
దాశరథీ రామో ధియమాశరకులధూమకేతురేతుమమ. ౭

రామఃప్రలంబడింభక దంభీయస్తంభనోగ్రసంరంభః
కలయతుశంహలముసలస్ఖలనప్రతాసార్త దృప్తకురుధూర్తః. ౮

యదురాజకులవతంసస్సుదురాసదకంస దుర్మదధ్వంసః
గోపీమానసహంసః కోపి ధియామమమధినోత్వఘధ్వంసః. ౯

గీతాతరణి వితరణఖ్యాతాఖిలపాపజలధినిస్తరణః
సకలకలికలుషవిశరణ నిపుణధరాభరణ రేణుకణచరణః. ౧౦

౧౬

వేంకటేశ్వరస్తవము

శ్రీ చక్రహరి నరసరాజుగారు

చ. వరము లొసంగి భక్తజనవాంఛలఁ దీర్చెడి భారమెల్ల బల్
మురిపెముతోడఁ దాల్చిన విభుండవుగా, మదభీప్సితార్థసి
ద్ధి రయమునన్ బొనర్పఁ దగదే పెరవాఁడనె నీ పదాంబుజ
స్మరణ పరాయణుండఁ బలుమాట లికేటికి వేంకటేశ్వరా! ౧

చ. కరివరుఁ బ్రోచినప్పు డునికాంతకు శాపము దీర్చినప్డు భూ
సురవరుఁ గాచినప్డు సురసూనుని రక్షణ సేసినప్డు నీ
యరమర లేక యుండిన మహా కరుణారస మెందుడాఁగెనా
కరుణ యొకింత జిక్కి ననుఁ గావగ రాదటొ వేంకటేశ్వరా! ౨

ఉ. మానవుఁ డెప్పుడైన రిపుమందిర సీమను ద్రొక్కరాదు క
న్నానక నేఁగెఁబో యచటఁ గాంక్షఁ దలిర్పఁగ నిల్వరాదు పెన్
బూనిక నిల్చెఁబో యచట భోజనమున్ బొనరింపరాదిటుల్
గాని నరుండు మోసమును గాంచు గదా యిల వేంకటేశ్వరా!

ఉ. పోకలు లేని తమ్మలము పోటున కోర్వని మల్లయోధు పే
రాకలిలేని భోజనము నక్కఱమాలిన బంధుజాలమున్
మేకల పాడియున్ సమత మీరి యొనర్చు వివాహ కార్యముల్
పాకర గల్గు బండఁ గన వ్యర్థము తథ్యము వేంకటేశ్వరా!

ఉ. కాసులె దోలు దోషములఁ గాసులె యిచ్చు సుఖంబు లెన్నియేన్
గాసులె బాపు కర్మములఁ గాసులచేతనె గల్గు గౌరవాల్
కాసులచేతఁ దాఁ దలఁచు కార్య విశేషములున్ ఫలించెడిన్
కాసులు లేని మానవుఁడె కష్టము జెందును వేంకటేశ్వరా!

౧౭

మాధవనుతి

శ్రీ ఆవుల పురుషోత్తముదాసుగారు

ఉ. ఆయువు చూడ స్వల్ప మడియాసలు మెండు మనోవికారముల్
పాయకయుండు, సంతతము బాధలఁగూర్చుచునుండు రుగ్మతల్
ప్రాయము సర్వముం గలువ భాజనమై గనుపట్టుచుండు నా
కేయది రక్షణంబు పరమేశ్వర! దెల్పఁగదేర మాధవా! ౧

ఉ. బాలుఁడ దీనమానసుఁడ పాపవశుండను గోపచిత్తుఁడన్
గాలముచేతఁ గట్టువడి కామము లోభము మోహ మన్మహో
భీల దవాగ్ని బ్రుంగి భవ భీతినిఁ బొంది తపించుచుంటి నన్
బాలను ముంచెదో? జలము పాలొనరించెదొ తెల్పు మాధవా! ౨

శా. సంసారంబను ఘోర సాగరమునన్ సంతాప చిత్తుండనై
హింసల్ చేయుచు మాయచేత సమతా హీనుండనై యుంటినో
కంసారీ! గజరాజ రక్ష వరదా! కారుణ్యసంధాయకా!
సంసారాంబుధి తారకాఖ్య పరమేశా ప్రోవవే మాధవా! ౩

ఉ. పంకజనాభ! నీదు పద పంకజయుగ్మము నమ్మి మన్మనః
పంకజమందు నారతము పావన నామము సంస్మరించుచున్
శంకలు మాని శాంతమతి సజ్జన సంగతి గోరుచుంటి నా
వంక కృపారసంబుఁ బసు పంగను రాఁగదవయ్య మాధవా! ౪

ఉ. సూదిని నీడ్చుజాతి విధి సొంపరు స్త్రీల ముఖప్రదేశమున్
మోదము గూర్చు కెంజివురు మోవియుఁ గాంచిన యంతనే మహా
వేదనచేత నెమ్మనము వేగమె లాగుచునుండుఁ బాపపృ
థ్వీధరవజ్ర! ప్రోవఁగదవే కలుషంబు లడంచి మాధవా ౫

౧౮

గోపాల చూడామణీ!

శ్రీ మాడెట్టి వరవరరావు గారు

జీవిన్ జీవియె పొట్టకూటికయి భక్షింపంగ సృష్టించి యా
జీవిన్ బ్రహ్మనిజాంశ మంటకుఁ దగన్ జిత్రించి కర్మంబునన్
జీవన్ జీవినిఁ జిక్కఁజేసి తుది రక్షింపంగ నీవంచహో
గోవిందా! వినఁజెప్పినావు భళిరా! గోపాల చూడామణీ. ౧

"ఆవైకుంఠ పురంబులో నగరిలో నామూల సౌధంబులో"
నావిశ్వస్తుత దివ్యమందిరములో నా లక్ష్మితోఁగూడి క్రీ
డా విన్యాసములందు నిన్నుఁగనువేడ్కన్ బాహిమాం శ్రీహరీ
గోవిందా యని మ్రొక్కఁగల్గుదెపుడో గోపాల చూడామణీ. ౨

తలపంజాలక మానినాఁడ మిము మీ దాసాది వర్గంబుతో
నిలువంజాలక మానినాఁడఁ దుదకున్ నీ నామముల్ తల్పులో
నిలుపంజాలక మానినాఁడ తమరెన్నేరీతులం బ్రోచినన్
గొలువంజాలక మానినాఁడ శుభదా! గోపాల చూడామణీ. ౩

హాల వజ్రాంకుశ చక్ర శార్ఙ్గ వితతుల్ అబ్జాతకల్ప ధ్వజో
జ్జ్వల చిహ్నంబులఁబోలు మీపదము లీశా దేవ మన్మూర్ధ మం
దిల త్రైవిక్రమకాంచనాభరణమై దీపించుటెన్నండో మ
త్కుల కల్పోజ్జ్వల వాసుదేవ! వరదా! గోపాలచూడామణీ! ౪

౧౯

వేంకటేశ్వరా!

శ్రీధర్మవరము మణిమణిహారి గోపాలసూరిగారు.

అచ్చతెనుఁగు

ఉ. తియ్యనిపువ్వుదేనియల తేటలునీటుగఁ గ్రోలుమేటితేం
ట్లెయ్యెడనైననుమ్మెతల కేగనిలాగున లాతివేల్పులం
జయ్యనడాయఁబోకెపుడు చక్కఁగడెందపుఁ దమ్మినిల్పిని
న్నొయ్యనఁగొల్తునక్కటిక మూనఁగరాదొకొ వేంకటేశ్వరా. ౧

చ. అడుగునజాలుమబ్బుగమి నగ్గవబుచ్చెడుమేనిడాలుకై
నడరెడుచుట్టువాలు, మెయి నందముగొల్పెడుపట్టుసేలు, లే
బడినడగించునాలు, కడిమిందగ గల్గియుమేలుగాజగ
ములెడపకనేలు, నిన్నునెదనెంతయుఁ గొల్చెద వేంకటేశ్వరా. ౨

చ. చెడదలఁదీర్పుమయ్య నినుఁ జేర్మినివారకవేడుపల్కులన్
బెడచెవిఁబెట్టకయ్య, కడుపేదటికంబున నుంచినిచ్చలున్
సుడివడఁజేయకయ్య, గడుసుందనముల్ విడుమయ్య, కల్మలన్
వడిగనొసంగుమయ్య, నిను వావిరిఁగొల్చెద వేంకటేశ్వరా. ౩

చ. జిలిబిలిముద్దుపల్కులకటి చెన్నగ తేనియలొల్కఁ, నాదుమం
గలకరుదెంచియొక్కపరి గాటపుమక్కువమీఱఁబల్కు, నా
కలవరపాటులన్నిఁటిని గ్రన్ననఁదీర్పుమ వేనవేలుజో
తలిడుదునీకునెల్లపుడు తాల్మిదలిర్పఁగ వేంకటేశ్వరా. ౪

చ. చెలువగుకైత నీనెనరుచే దగనబ్బుటచేత రిత్తమెం
గలులనుగల్మికిం బొగడగా మదిఁగోరకనెమ్మినిన్నని
చ్చలుఁగొనియాడువాఁడబలు సంతసమందుచుఁబోవుమయ్యనే
సలిపినయెల్లదోసములు చయ్యనబాపవె వేంకటేశ్వరా. ౫

౨౦
దశరథరామా
శ్రీ కొండా యల్లయ్యగారు

క. శ్రీరవికులసుత్రామా, సూరిజన స్తోమవినుత సురచిరనామా
చారులసద్గుణధామా, దారుణసంగ్రామభీమ దశరథరామా.

క. బహుభంగులనిను వేడిన, గుహునకునిడినావుగా పెకోర్కులనెల్లన్
సహజును నీకిదిరిపువన, దహనా సీతాభిరామ దశరథరామా.

క. జానకిచెంగటలేదా, పూనిక భక్తులను బ్రోవ బోధింపద యో
మానితగుణగణ వినరా, దానా మొఱవినులార దశరథరామా.

౨౧
కాళీ!
శ్రీ జొన్న ఎల్లారెడ్డిగారు

క. శ్రీవిశ్వేశార్ధాంగివి, నీవై జగములసృజింప నేలగ లయమున్
గావింప నజహరాచ్యుత, భావంబున వెలయునీకు భద్రముకాళీ.

క. వాణివినీవేకదశ, ర్వాణివి సర్వార్థభోగవర్తివి గద పూ
బోణి వినుతగీర్వాణి, వీణాకర కమలనిన్ను వేడితిఁగాళీ.

క. పట్టితినీపాదంబులు, గట్టిగనాహృదయమునెడి కమలమునందున్
బెట్టితి దూరము వెడలన్, గొట్టకుధూర్తుండననుచుగోములికాళీ.

౨౨

పరమాత్మ

శ్రీ అర్పకం పెరుమాళ్ళాచార్యులు గారు

చ. అనుపమ సృష్టిసుస్థితిలయాదులె కేవల లీలగాఁగ మా
యను గొని దానికంగముగ హర్షముతో సకలంబు నిండి నూ
తనము విచిత్రమౌ ప్రకృతిధర్మమునన్ దలయూపి యూపునా
ఘనతరమైన బ్రహ్మమెరుఁగన్ సులభంబొకో! జీవకోటికిన్. ౧

ఉ. జీవులు బద్ధకర్మములఁ జిక్కి చరాచర జంతువాసియౌ
దేవునిఁ గానలేక తమతీరునెఱుంగక రాగ తృష్ణలోఁ
జావఁగ వహ్నిలోఁబడెడి జంతువులట్టుల దూఱుచుంద్రు సం
భావిత ధర్మవర్తులను భక్తిఁదలంపక నాపరాత్పరున్. ౨

ఉ. భూరిగుణోజ్జ్వలంబనిత పుణ్యతమంబకళంకమైన నా
కారమటంచు కొందఱు వికారవిహీనము దివ్యమౌ నిరా
కారము నిర్గుణంబు పలుకందగు నట్టిదటంచుఁ గొందఱున్
బోరున బల్కుచుంద్రు తమ బుద్ధికిఁదోఁచినరీతి బ్రహ్మమున్. ౩

చ. ప్రకృతి వికాసభాసిత చరాచర జంతు మయ ప్రపంచ రూ
పకమయి కానివానివలె భాసిలుపుణ్యుని సత్యరూప మిం
చుక గనలేక కర్మమున స్రుక్కినజీవుల నుద్ధరింప నా
సకలనియంత గన్పడగ జాలినవాఁడయి యుండు చేరువన్. ౪

చ. సురుచిరమౌ శ్రుతిస్మృతుల శోధనసేసి యఖండమైన యా
పురుషవిభూతి భక్తిగను పుణ్యులఁగాచు పరాత్పరుఁడు సా
దరమున రక్షసేయుత ముదంబలరార నిజామురాజ్య మం
దరుదుగ నిండియుండు విభుధావళి సత్కవితా విలాసమున్. ౫

౨౩

శంకర స్తవము.

శ్రీ కొండపర్తి వీరమల్లుగారు.

ఉ. భూధరకార్ముకుండఖిల భూసురసంతతి రక్షకుండు వా
ణీధవమాధవాబ్జముఖ నిత్యసమర్చితపత్కజుండునన్
శ్రీధవభానుఁడున్ సకల సిద్ధమనస్స్థితి భాసియైన యా
భూధరజామనోహరుఁడు ప్రోచును గాకననుం గృపాళుఁడై. ౧

ఉ. ఆర్తిహరుం ద్రినేత్రు తుహినాంశుధరున్ హరు శాంకరీప్రియున్
నర్తనలోలు నాశ్రితజనావళికల్పకుజంబు శారదా
మూర్తినగేంద్రచాపు వటమూలనివాసు గిరీశు దక్షిణా
మూర్తినిఁ గొల్తునిచ్చలు నమోఘకవిత్వపటుత్వమీయఁగన్. ౨

౨౪

విఘ్నేశ్వరా!

శ్రీ చాగంటి భాస్కరలింగముగారు

మ. సరసీజాసన వాసవాదిసుమన స్సంఘంబులెవ్వానిసత్
సరసీజంబుల భక్తియుక్తులగుచున్ ధ్యానించి విఘ్నావళిన్
జెరుపన్ జాలియు కీర్తిన్ గనియు వాసిన్ గాంచినారయ్యనీ
చరణాంభోజములన్ స్మరించియెకదా చర్చింపవిఘ్నేశ్వరా.

౨౫

శ్రీహరీ!

శ్రీ ముదల్ఘుర నరహరిరావుగారు

ఉ. శ్రీవనిత ప్రకోష్ఠయుగ శింజిత కంకణ ఘృష్టి తాంఘ్రి రా
జీవ విరాజితార్క భవ సీమ, పయోనిధి భోగ, భోగిభో
గా విరతస్ఫురన్మణి సమాన వికస్వర దేహ, దేవసం
భావిత సచ్చరిత్ర, నత భక్త హృదబ్జ పవిత్ర శ్రీహరీ ౧

చ. సరస గుణాభిరామ నయ జాల, యశోజితసోమ, సోమశే
ఖరనత భవ్యనామ, రిపు గర్వ విరామ, భవౌఘభీమ, భా
స్కర శతకోటిధామ, నత సద్వసుర వ్రజసార్వభౌమ, దృ
గ్వర కృత సూర్యసోమ, త్రిజగన్నుత దైవలలామ, శ్రీహరీ ౨

చ. అచల దృగోత్పలమ్ముల ధరారుణ బింబము లాస్య పద్మముల్
కుచ లికుచమ్ములున్ రదన కుట్మలముల్ కచపాశ బర్హముల్
రుచిరవచో వచస్సుల నిరూఢిగ గోపిక లర్పణంబొన
ర్చుచు భవదీయ గాన గతిఁ జొక్కి నటింతురు గాదె శ్రీహరీ ౩

మ. అరయన్ గోసలదేశమౌక్తికము సీతామోదమాణిక్యమున్
సురసంసేవిత కల్పకంబు హనుమత్సుగ్రీవ భాస్వద్గళా
భరణంబున్ దశకంఠవంశ మహీభృద్వజ్రంబ యైయొప్పు దా
శరథిన్ సత్కరుణాతరంగశరధిన్ జర్చించెదన్ శ్రీహరీ. ౪

౨౭

పార్వతీస్తవము

శ్రీ అత్తలూరు విశ్వనాథ శాస్త్రిగారు

శ్లో. మర్త్యేష్వదియ మహిమానర్గలతాం సంతతం నివేదయతి
స్వర్గేవసదమరస్త్రీవర్గకృతానంత పుష్పతతిపూజా. ౧

శ్లో. చింతాకులితం స్వాంతం, సంతతసంసారసాగరే మగ్నం
భ్రాంతిం హరమే పార్వతి, చింతిత చింతామణి! ప్రపంచేఽస్మిన్. ౨

శ్లో. కచబంధిత సుమవారే, కుచకలశోల్లాసి తారసంతానే
నిచయాంతే పతి పార్వతి, వచకరుణాపూరితోక్తిమాధుర్యం. ౩

౨౮

వేల్పు

శ్రీ వట్టెము పాపకవి గారు

సీ. కొమరు వీనులకంటి గమికాడు మొత్తగా
సత్తమిల్లిన మేటి సత్తివేల్పు
నెట్టనవాలిదిండ్ల పొట్టక్రొవ్వడగింప
జుట్టుకెదువు బట్టు దిట్టవేల్పు
పుట్టుగట్టునఁగను పట్టు వెట్టవెలుఁగు
బోనిమానికమెద బూనువేల్పు
మబ్బుబాబాబువ్వ గొబ్బునఁ గొనినిక్కు
పక్కి వెన్నెక్కి పెం పెక్కువేల్పు

గీ. పొన్నజిగిదువ్వలుఁ వదాల్చి యున్నవేల్పు
పెంచెరువునందు నెపుడు పెంపొందువేల్పు
బత్తులకు బుత్తి ముత్తు లేర్పఱచువేల్పు
పెల్లిదపుపొగడిత నివ్వటిల్లువేల్పు

౨౫

వేణుగోపాల ధ్యానము

శ్రీ మరతాటి వేణుగోపాలచార్యులు గారు

మధురిపువదనసరోజం దరహాసమరాళరాజరమణీయం
మురళీరవమధుధారాం విసృజద్విలసతుమదీయహృత్సరసి ౧
పదయుగగతకింకిణీనినాదానుకరణపేశలబాలహస్తతాళః
అపనుదతుమమాంతరంమురారిస్తిమిరముదారవిలాసలోలశీలః ౨
మంజులగుంజాహారీ మౌళిచలాచలశిఖండమాలీమాం
కులసుందరీ విహారీకువలయకర్ణావతంసితాపాతు ౩
ఉరగాలంకృతికలితం సుమశరసుందరమహీశగిరివాసం
కలయేవిశాలవక్షస్స్థలలసదరవిందనిలయమురుశరణం ౪

౨౬

కురుమతిగిరీంద్ర నిలయోవిలసతు

శ్రీ కవితార్కిక సింహాచార్యులు గారు

నవకువలయదళనీలఃకమలాస్తనకమలముకుళలోలాళిః
కురుమతిగిరీంద్రనిలయోవిలసతుమమమానసేరమావాసః ౧
శ్రీవత్సవైజయంతీకౌస్తుభలక్ష్మీపరిష్కృతోరస్కః
విలసతుహృదివిధిశతమఖహరిశరముఖవందితాంఘ్రిరాజీవః ౨
విద్యుద్రుచిరుచిరాంశుకసంవీతఃకిసలయాధరశ్శుభదః
విలసతుమమహృదికలశాంబుధికన్యాస్వాంతకమలకలహంసః ౩
షట్పదనివహమదాపహమంజులకుటిలాలకస్ఫురత్ఫాలః
కమలాకటాక్షదాసోవిలసత్వనఘఃకృతాసురత్రాసః ౪
పద్మాలయాపదాంబుజలాక్షాంకితవక్షసంసరోజాక్షం
కలయామికలుషజాలకకూలంకషమంశుమాలినిభభాసం ౫

30

నీరజాక్ష!

శ్రీ శిలింగం జగన్నాథం గారు

గీ. పుండరీకంబు నా కిప్డు పుండరీక
మయ్యె, శరము శరంబయ్యె, నా శుగంబు
నాశుగంబయ్యె, బర్హియు నయ్యె బర్హి,
నీ వియోగంబుచేత నో నీరజాక్ష! ౧

గీ. నీ వియోగంబు భరియింప నేర కేను
మదన తాపంబు తోడను మ్రగ్గుచుంటిఁ
జంద్రికల వెదఁ జల్లెడు చంద్రుఁ బోలు
నీదు వదనంబుఁ జూపు మో నీరజాక్ష! ౨

గీ. అంచితంబగు నీ యధరామృతంబు
తవిలి పానము సేయంగఁ దలఁపు గలదు
ఆశ్రితాభీష్ట సంధాత! యమృత మొలుకు
నీ యధర మానఁగా నిమ్ము నీరజాక్ష! ౩

గీ. విశ్వ మోహనమైన నీ వేణుగాన
మాధురిం గ్రోలి తడవాయె, మరల నొక్క-
సారి నీ మోవిఁ గ్రోవిని సరగఁ జేర్చి
నీవు గానము సేయు మో నీరజాక్ష! ౪

గీ. ఘోర నారాచమున మారుఁ డీరసమునఁ
గ్రుమ్మఁగాఁ జొచ్చె నిప్డు నా గుండెలవియ
దర్పకుని దర్ప మణఁగింపఁ దరలి రమ్ము
నీల నీరద నిభ గాత్ర! నీరజాక్ష! ౫

౩౧

స్తోత్ర పంచకము

శ్రీ మేల్కొటి లక్ష్మయ్యగారు

ఇష్టదేవతాస్తుతి

శా. శ్రీ వైదర్భి సరోజ సక్త భసలశ్రేణిం దొలంగించి న
త్తావుంబాసి ముఖాంబుజంబునఁ బడం దన్వాఁగి భీతిల్లి రా
భావం బాత్మ నెఱింగి గంధఫలులం బైఁజల్లి యత్తేటులం
బోవంజేసిన కృష్ణుఁ డెప్పుడు మముం బొల్పారఁగాఁ బ్రోవుతన్ ౧

లక్ష్మీస్తుతి

సీ. మెఱుఁగారు వదనంబు సరసిజంబులఁ గేరి
విధుమాడ్కిఁ దద్దయు వెలయుచుండఁ
జెలువొందు రోమాళి యాళులను నిరసించి
హారిభంగి సంతతం బలరుచుండ
జరికింప వేసవి వారిదంబుల దూఱి
యొడ్డాణం గృష్ణత్వ మెసఁగుచుండ
భావింప లేఁగాను, పంచాస్యమును నవ్వి
రహి ననంత విధంబుఁ గ్రాలుచుండఁ
గీ. దనరువాతెఱ బంధూకమును హసించి
మాధవస్ఫూర్తి విలసిల్ల మహి సదవయ
వంబులంతట శౌరి భావంబుఁ జెంది
పొసఁగు సిరిమాకు సంపద లొసఁగుగాత. ౨

బ్రహ్మస్తుతి

మ. వరఁగ న్భారతి కొప్పు వారిదముగా భావించి తా నెక్కు హం
సరహిస్స్ఫూర్తి వహించి యేగునని బల్చర్చించి సందేహతం
ద్వరగా వాణిని నైజ వక్త్రమున నిత్యం బొప్పగాఁ దాల్చుచున్
సరసత్వంబునఁ బొల్చుధాత ననుఁ దా జైవాతృకుం జేయుతన్. ౩

సరస్వతీస్తుతి

సీ. ప్రోల్ల సద్వల్లకీ పుస్తకాంచిత పాణి
రాజతాసిత ఫణి రాజవేణి
వినయ నిరంతర వినుత మునిశ్రేణి
మకరంద సుధా మధురవాణి
చాంచల్య లోచన, చకిత సుజ్వాలదేణి
దక్షిణభుజకనద్వర కృపాణి
కైవల్య హర్మ్యాగ్ర కాంచన నిశ్రేణి
యంచ తేజీ నెక్కు మించుబోణి

గీ. యాచితేంద్రాణి సర్వ విద్యాధికాళి
సన్నుతాఖిల గీర్వాణి స్మరవధూని
పులినజిచ్ఛ్రోణి జాణయౌ నలువరాణి
కలితకల్యాణి ధీ నిచ్చుఁ గాత వాణి. ౮

కవిస్తుతి

సీ. పరమ సత్యావాస పరుఁడగు వాగను
శాసను చతురాస్య సరణిఁ బొగడి
బహుముఖవక్త్రయౌ రహిఁ గుండలీంద్రుని
పదగూఢభావంబుఁ బ్రస్తుతించి
లలితవైదర్భిచేఁ జెలఁగు శ్రీనాథుని
పురుష సింహత్వంబు సరగఁ దలఁచి
విబుధ వత్సలుఁడన విలసిల్లు సోముని
సన్మార్గ గతులను సంస్మరించి

గీ. కవి వితానంబునకు మేలుఁ గలుగఁ జేయు
భాస్కరుని వృత్తి నియమప్రభావసమితి
నభినుతించియు నిరతపూ ర్వాంధ్రకావ్య
సృజన కౌశల కోవిద వ్రజముఁ గొలుతు ౯

౩౨
శరణాగత రక్షణ
శ్రీ రజాఅల్లి లక్ష్మణరాయఁడు గారు

క. శరణాగత రక్షణ తత్పరతం బోషించు మయ్య దామోదర శ్రీ
ధర భూధర ధరధరధర, నరసింహ పురీ నివాస నరహరిరూపా. ౧

గీ. మూఁడు మూర్తుల దాఁటి మూల మెవఁడు
ఉండి లేనట్టి పురుషుని యునికి యెచట
నామ రూపంబు లేనట్టి నాథుఁ డెవఁడు
అట్టి యీశునిఁ గొల్చెద నధిక భక్తి ౨

మాలిని. సరసిజనిభనేత్రా సాధు సంస్తుత్యపాత్రా
నిరుపమశుభనామా సిర్జరారాతిభీమా
సురుచిరమణిభూషా సూరిసంఘాతితోషా
సురమునిగణపాలా క్షోణిజాప్రాణలోలా ౩

౩౩
రంగశతకము
శ్రీ రంగానందస్వామి గారు

గీ. సకలజీవకోటి సాఁకెడిపరమాత్మ, నెపుడు వీడకుండ నెదభజించు
వాఁడె భక్తవరుఁడు వసుధలోఁ జూడంగ, విమలసుగుణలింగ వినుతరంగ.

గీ. భక్తి లేని పూజ పత్రిచేటందురు, ఫలము లేదు దాన పరగఁ జూడ
భక్తి చేతనిడిన పండొక్కటేఁ జాలు విమలసుగుణలింగ వినుతరంగ.

గీ. అణువు మొదలుకొని యజాండంబు వఱకును
నిండియుండు చిన్మయుండు నెపుడు
అతనిఁ గన్నవాఁడె యానందయోగిరా
విమలసుగుణలింగ వినుతరంగ. ౩

౩౪

సాంబమూర్తి స్తవము

శ్రీ గుండ్లా రాజమౌళిగారు

గీ. ఉన్నదనరాదు లేదనుకొన్నబోదు,
పట్టుకొనరాద దెప్పుడెడఁబాసిపోదు
ఇట్టిదామాయలేని నీగట్టిపాదు
సచ్చిదానంద గురుమూర్తి సాంబమూర్తి. ౧

గీ. ఎవ్వరేరూపునన్నుతియింపుచున్న
నేనదేరూపు గైకొని నిలిచికోర్కె-
లిడుదునసవింటి నీకీర్తి కడు ముదమున
సచ్చిదానంద గురుమూర్తి సాంబమూర్తి. ౨

గీ. బ్రహ్మ విష్ణు మహేశ్వర బలమనంగ
త్రిగుణమాయావిశిష్టమై తేజరిల్లు
దానిపైనుండు చోటునీ స్థానమయ్యా
సచ్చిదానంద గురుమూర్తి సాంబమూర్తి. ౩

గీ. ఈశ్వరానిన్ను నెడబాసి యెంతకాల
మేగెనో దేవ యికముందు నెంతకాల
మునకునిను జేరుదునో తెల్పు ముదముతోడ
సచ్చిదానంద గురుమూర్తి సాంబమూర్తి. ౪

౩౫

జీడికంటిరామ

శ్రీ కేశవపట్నం నరసయ్యగారు

సీ. నాకలోకమునీకు తీరుదివాన్ఖాన
నిగమపదార్థంబు నీఖజాన
యెన్నశక్యముగాదు రన్ననీకార్ఖాన
నిత్యంబు హెచ్చురా నీఘరాన
సనకాదిమునులకొసంగితే రోజీన
యెఱుఁగలేఁడింత నిన్నిదివాన
యిచ్ఛతోనన్ను నీకిచ్చితి నజరాన
పడఁద్రోయకయ్య నన్బందిఖాన
గీ నైజవిభవంపుఁ బుట్టిల్లు నీజనాన
ప్రస్తుతమకిచ్చుఁ దగుహిసా పాదియాన
సిరులకిరవైనజుంటి శ్రీజీడికంటి
ధామ సుగుణాభిరామ శ్రీరామ రామ. ౧

సీ. దేవనినుమఱచి తెచ్చుకొంటినిజేటు
పడెఁగదాభవముల బందిపోటు
గదిసె నింకెటుజొత్తు మదికితొందరపాటు
లేశమైనను దాగలేదు చోటు
ఏలికవైచేయు మిసుమంత తోడ్పాటు
మనుపు నీపాద పద్మములచాటు
చేరఁగోరితినయ్య సేయకు టాటోటు
దైవమాలేదు నీదయకుదీటు
గీ. సక్కృతము దక్కఁగలదె వేరొక్కబాటు
గద్దరించకు చేయుమా దిద్దుపాటు
సిరులకిరవైనజుంటి శ్రీ జీడికంటి
ధామసుగుణాభిరామ శ్రీరామరామ. ౨

౩౬

తారకనామా!

శ్రీ యస్. బి రాములు గారు

క. నారాయణనీనామము, పారాయణ జేయుచుండు భక్తులకెపుడున్
వారక బ్రోచెడిసర్వా, ధారుండవు గావె నీవు దాక్షిణ్యనిధీ.

క. దయగలవాడవు నీవని
భయమును విడనాడి ప్రేమభావముతోడన్
నయమొప్పఁ గొలుచుమమ్ములఁ
బ్రియముగ రక్షించి యాదరించవె కరుణన్

క. శ్రీరామా నిను గొలుతును, గారుణ్యముతోడ వచ్చి కనుపించఁగదే
తారకనామ భవాంబుధి, పారము ముట్టింపుమయ్య భద్రముతోడన్

౩౭

కృష్ణా

భట్టరాజు రామకృష్ణయ్య గారు

క. శ్రీమానితకురుమతిగిరిధామ పరంధామ సుగుణధామ జలధర
శ్యామ రిపుభీమ విక్రమ సోమార్కనయన రామసోదరకృష్ణా ౧

క. మూర్తిత్రయమునకవ్వలిమూర్తివసంగుఁడవు సర్వమునకునునీవే
కర్తవు భర్తవటంచని కీర్తింతురుబుధులు దేవకీసుత కృష్ణా ౨

క. సాక్షాత్పరుఁడవు త్రిభువనరక్షణదక్షుఁడవు భక్తరక్షణకార్యా
పేక్షను వీక్షింతువె కరుణాక్షమగుణాలక్షణా జనార్దన కృష్ణా ౩

క. నావిధముగాంచి దేశికుఁ డేవిధమునన్నైన వీనినెలమిఁ గృతార్థున్
గావింపవలయునని తమ సేవకునన్నంపెఁ బ్రణుతి జేకొను కృష్ణా ౪

క. దోషంబులెన్నియున్న నిమేషంబున మాన్చి పుచ్చుచిక్కులి ప్రియసం
భాషణముల నీదాసుల బోషింతువనంగ శరణుబొందితి కృష్ణా ౫

క. కొండంత దేవుఁడవు నీవుండి నిరాధార మానవుని గాఁ జేయన్
దండిదొరతనము సంపద లుండిన ఫలమేమి ధర్మముడిగితె కృష్ణా ౬

౩౮
భద్రసంధాయకా!

శ్రీ ధప్పూరి సత్యనారాయణాచార్యులు గారు

సీ. శ్రీనాయకాయ భాసితశుభాకారాయ
పద్మనాభాయ తుభ్యంనమోఽస్తు
జగదీశ్వరాయ సజ్జనపాలకాయ శో
భనచరితాయ తుభ్యంనమోఽస్తు
విశ్వరూపాయ సర్వేశ్వరాయ ధీరాయ
భవవిదూరాయ తుభ్యంనమోఽస్తు
కాంచనవసనాయ కమనీయదేహాయ
భక్తవంద్యాయ తుభ్యంనమోఽస్తు

గీ. అబ్జనిభలోచనాయ తుభ్యంనమోఽస్తు
పరమకరుణాకరాయ తుభ్యంనమోఽస్తు
భద్రసంధాయకాయ తుభ్యంనమోఽస్తు
భావరామభద్రాయ తుభ్యంనమోఽస్తు. ౧

మ. సకలాధారుఁడు వేదవంద్యుఁడుమహాశాంతుండుమౌనీంద్రర
క్షకుఁడజ్ఞానమహాంధకారపటలీసప్తాశ్వుఁ డబ్జాక్షుఁడ
త్యకలంకస్తవనీయనామకుఁడు నిత్యానందకైవల్యదా
యకుఁ డా శ్రీరమణీమనోహరు మహాత్మ్యంబెన్నఁగ నసాధ్యమే ౨

౩౮

ప్రార్థనము

శ్రీ మార్చాల రామాచార్యులు గారు

శా. శ్రీమంతంబునఁ జెన్నుమీరు ధరణీ సీమంతినీ భూషణ
గ్రామంబౌ మధురాపురంబున దివౌకవ్యూహ సంప్రార్థనన్
భూమేల్ జూప జనించినట్టి కరుణాభూష్ణుండు కృష్ణుఁడాగిన్
ధామైశ్వర్య సుఖాదికంబొసఁగి ప్రోచున్ గాత నెల్లప్పుడున్. ౧

మ. కడుమాగ్ధ్యంబున నివ్వటిల్లుపడతుల్ గాసిల్లి నిద్రించగా
నడురేయొయ్యన వారిఁజేరికినుకన్ దద్వేణిబంధంబులన్
వడి లేదూడల దోకలన్ బిగిచి యాహ్లాదించి మోదించు నా
తఁడుకృష్ణుండుకృపామతిన్ గనుటకై ధ్యానింతునశ్రాంతమున్. ౨

గీ. భవ్యబృందావనారణ్య భూరుహాళి
సాంద్రతరునీడలందు సుశ్రావ్యమహిత
నవసుధారస కలిత మాధుర్యవేణు
గానమొనరించ గోవులు గ్రాసముడిగి
యేమహాదివ్యమూర్తిని నెలమిఁగాంచు
నట్టికృష్ణుని సేవింతు ననుదినంబు. ౩

౪౦

శ్రీ మల్లికార్జున స్తవము

శ్రీ అక్షింతల సింగరశాస్త్రి గారు

దేవదానవయక్షకిన్నర సిద్ధచారణసేవితం
శ్రీగిరౌ భ్రమరాంబయానిఖిలార్థదం శరణార్థినాం
హేమమందిర మధ్యమే నివసన్తమద్భుతవిగ్రహం
మల్లికార్జున మీప్సితార్థ విధాయకంహృదిభావయే ౧

బ్రహ్మవిష్ణుమహేశ్వరాదిభి రర్చ్యమానపదాంబుజం
దివ్యచందన దీప్యమాన విశాలపీవరవక్షసం
మందహాసవిరాజమాన ముఖారవిందమనోహరం
మల్లికార్జున మీప్సితార్థవిధాయకం హృది భావయే. ౨

రత్నకుండలమండితామల కర్ణయుగ్మవిరాజితం
చంద్రఖండవిరాజమాన కిరీటశోభితమస్తకం
భోగిభూషణ భూషితం గిరిజాసహాయమగోచరం
మల్లికార్జునమీప్సితార్థ విధాయకంహృదిభావయే. ౩

పద్మపత్రవిశాలలోచన మాదదేవమయంవిభుం
పాపతూల హుతాశనం పరమేశ్వరంప్రణతార్తిహం
జన్మమృత్యుజరాతిగం జగదాదికారణమన్వహం
మల్లికార్జునమీప్సితార్థ విధాయకంహృదిభావయే. ౪

బిల్వపత్రవిభూషితం మునిపూజితం వరదాయకం
భస్మకాసురసూదనం నిజభక్తిముక్తివిధాయకం
భూతిభూషితవిగ్రహం శరణాగతోద్ధరణోద్యతం
మల్లికార్జునమీప్సితార్థవిధాయకం హృది భావయే. ౫

౪౧

భావసీమ

శ్రీ కే. యామునాచార్యులు గారు

సీ. దలితేంద్రనీలమంగలకోమలానీ్ర
ప్రావృషేణ్యపయోద పటలములను
జనవిలోచనమోదసంజననపటుత్క
లార్హ ఫుల్లకలార్హ బర్హిణముల
మందమారుతహతి మంద్రమధ్యమతార
మధురస్వనద్వేణు మండలముల
తరుణార్క కల్యాణ కిరణకిమ్మీరిత
దూర్వాప్రతాన సమోర్వీతటుల
గీ. తరళతరతారకానిరంతరమనోజ్ఞ
గగనతలములఁ గనుగొన్న కాలములను
నీ త్రిలోకమోహనోన్నిద్రమైన
బాలకృష్ణాకృతియ తోఁచు భావసీమ. ౧

సీ. కాంతనింతలుసేయు కాకాసురునిఁబోఁడి
అమలు సౌమిత్రిఁబోఁ నడచితీవు
అపరాధిసహజు మూర్ధాభిషిక్తునిజేసి
యనపరాధిని వాలిఁ దునిమితీవు
విదురులోఁగిటఁ బ్రీతి విందారగించియుఁ
గురురాజునామెతఁ గొనవునీవు
గుహునుసాదృతిఁ బ్రియోపగూహనంబునఁ దన్పి
ఋషిపుంగవుల స్పృశియింపవీవు
గీ. శత్రుమిత్రులు నుచ్చనీచములు నిద్ది
కార్య మిదియకార్యమనియుఁ గానవీవు
గుణివో? యగుణివో? యెది వాకొనఁగరాదు
దేవ! నీపూన్కి యెటులని తెలియవలయు. ౨

౪౨

అపంచవర్గీయ చిత్రస్తుతి

శ్రీమాన్ మార్చాల రంగాచార్యులు గారు

క. శ్రీసరసీరుహయోషా
సారోరోరుహవిహార సరసవరశయా
సూరివ్యూహాసరోరుహ
సూరాసాశీల్యహారి సురహరిశౌరి! ౧

క శేషాహీశ్వరశైలవి
శేషాలయ వాసలోల సేవావిరళా
శేషవరాశయవివశా
రోషాసుర శౌర్యశోష రురుహరశౌరి! ౨

క. స రవాళి వలయ సల్లల
సరవక్షోవీక్ష్యరాస సరసీరుహాక్షీ
సరసాక్షయలీలా వా
సర వేలాలవవిహార శాలీశౌరి! ౩

క. అశరీరశ్రీహాసిశి
వశరీరసహస్రవీక్షు వసుహాసుస్వై
రశరారుశరాశరసా
హాససర్వస్వహారవీర హరిహాయశౌరి! ౪

క. సర్వంసహాస్వరీశ్వర
సర్వాశావాసహార సలిలరుహశ్రీ
శర్వాహార్యశిశిరసా
రార్వశశియశోపశాల హారశౌరి ౫

౪౩

శ్రీవేంకటేశ్వర స్తవము.

శ్రీ కాళ్ళూరి రాజేశ్వరరావుగారు

సన్నిధినున్న మానినుల సంగతిమాని సమస్తకార్యభా
స్వన్నిజభారముల్ మరచి భక్తజనాళిఁ గృపాకటాక్షసం
పన్నతఁ బ్రోవవేల? నిజభావదయాస్థితిఁ జూపవేల మో
యన్నపురెడ్డిపల్లినగరాభ్యుదయేశ్వర ? వెంకటేశ్వరా ? ౧

ఎంతో కాలమునుండి యాశ్రితుఁడనై యేనిట్లు ప్రార్థించుచో
సంతోషించి వరంబు నీయవు పయిన్ సంధించు కష్టంబులన్
బొంతన్ జేరిన మోసగింపఁ దగునే పుణ్యాత్మ? చంచత్కృపా
నంతా ? అన్నపురెడ్డిపల్లి నగరేశా ? వేంకటేశప్రభూ. ౨

ఒక్కఁడు నవ్వుచుండు మరియొక్కఁడు దుఃఖము నొందుచుండు వే
రొక్కఁడు రూపయౌవనమహోత్సవమందు చరించుచుండు వే
రొక్కఁడు చాలహీనతను నొంది సుఖంబు త్యజించుచుండు నీ
చక్కి కర్తృకత్వమిది శక్తి యెవానిదో? వెంకటేశ్వరా ౩

జలసంచారము చేయు కాలమున నాజాతిస్వభావమ్ము నీ
కలవాటైనకతంబుచే నలతులందన్యాయముల్ బూని కే
వలహింసాపరబుద్ధి పూనికొనినావా? యిట్టి ధర్మఘ్నముల్
గలవా? అన్నపురెడ్డిపల్లి పురపాలా వేంకటేశప్రభూ ? ౪

ఒకనాఁడా మరి రెండునాళులొ కొ యేనోర్వన్ వహింపంగ నె
ట్లకటా? యేండ్లును బూండ్లుగాఁ దొడఁగె విద్యానష్టమై వ్యావహా
రికసంబంధములందు మున్గితినయారే! యంతముం లేదె యిం
తకు నో యన్నపురెడ్డిపల్లిపురనాథా? వేంకటేశప్రభూ. ౫

౪౪
వేంకటేశ్వరస్తవము
శ్రీ వేంకటగిరి రామాచార్యులుగారు.

సీ. ముగ్ధాంగనాజన మోహితతారుణ్య
మహనీయవిభవ రమావరేణ్య
దుగ్ధపానస్నిగ్ధ ముగ్ధాంగలావణ్య
కల్యాణభాస్వదగణ్యగుణ్య
దగ్ధసంసరణదుస్తరఘోరారణ్య
శరణాగతాసుర వరశరణ్య
నిరవధికానంకరపూర్ణకారుణ్య
నిరుపమానానంత నిరతపుణ్య
గీ. వినతసనకాదినారద మునివరేణ్య
సకలలోకాధిదేవతా నికరగణ్య
సరసగుణజాలవేంకట శైలఖేల
భక్తజనపాలగోపాల భర్మచేల. ౧

సీ. జితయాతుధాన సంవృతహేమపరిధాన
నతజనాధీన కంపితనదీన
కృతసర్వదాన నందితముక్తసంతాన
తతవేణుగాన సన్నుతనిధాన
సతతాభిమాన రక్షితపాదగతదీన
ఖగరాజయాన సాగరశయాన
పరమాభిదాన భాసురముక్తిదస్థాన
రుచిరకీర్తినవీన ఖచరయాన
గీ. అధిగతజ్ఞాన మునిజనావనవిధాన
ప్రబలతరదివ్యతేజో విరాజమాన

సరసగుణజాల వేంకట శైలఖేల
భక్తజనపాలగోపాల భర్మచేల ౨

సీ. నిరవధికానంద నిలయంబు నీప్రాపు
నిగమాంతముల కేపు నీదుచూపు
జగములన్నియు నిండు సొగసైన నీరూపు
సాటిలేదెందు నీమాటతీపు
నీపదస్మరణంబు నిరయంబు నెడబాపు
దయతోడ నాకు నీ దాపుజూపు
కడలికవ్వపుఁగొండఁ గడతేర్చె నీవీఁపు
ఛేదించు కుజనుల నీదుతూపు

గీ. పాపరాయఁడు నీకు రేబవలు కాఁపు
పరము నీకీర్తనము మోక్షపదము జేఁపుఁ
సరసగుణజాల వేంకట శైలఖేల
భక్తజనపాలగోపాల భర్మచేల. ౩

సీ. శ్రీమానినీమణి చిత్తాబ్జమత్తాళి
పదపంకరుహనమ్ర భక్తపాళి
శైశవవిధ్వస్త శకటాదిదనుజాళి
వరమౌనిహృత్సరోభవసుహాళి
ధారుణీసురగోత్ర దారుణదంభోళి
నందితద్రుహిణ బాలేందుమౌళి
మురళీనినాదసమ్మోహితగోపాళి
పరమకీర్తిత వియచ్చరమరాళి

గీ. కుటిలఫణివరపటుఫణా నటనకేళి
రాధికానవ్యకుచపటీ రార్ద్రపాళి
సరసగుణజాల వేంకట శైలఖేల
భక్తజనపాలగోపాల భర్మచేల. ౪

౪౭

వేంకటేశ్వరస్తుతి

శ్రీ ముడుంబ రామానుజాచార్యులు గారు

శా. శ్రీమదుగ్ధాంబుధికన్యకాహృదయ నీరేజాబ్జమిత్రా ముకుం
దా దేవాహితవారకాననకుఠారా భీష్మభీభత్స ప్ర
హ్లాదవ్యాసపరాశరాదిసుజనాహ్లాదప్రదా పూజితో
మాదా మోదర దేవదేవ యలవేల్మంగామనోనాయకా. ౧

మ. వరదా సర్వజగన్నియామక సదావాత్సల్యసింధూ పరా
త్పర దీనావన మోవిపన్నజనసద్బంధూ ముకుందా చరా
చరలోకప్రతిపాలనైకచతురా సర్వజ్ఞ లోకైకసు
స్మరణీయానుగుణప్రభావ యలవేల్మంగామనోయకా. ౨

మ. చతురత్వంబు పదప్రయోగరచనా సామర్థ్యముల్ లేమిచే
యతికిన్ బ్రాసకు నెన్నిపాట్లువడి మాయయ్యా నిరున్ గూర్చినే
నతుకుల్ పెట్టితి మూడపద్దెముల నందందున్న లోపమ్ములన్
మతిలో నెంచక నన్గ్రహింపు మలవేల్మంగామనోనాయకా. ౩

౪౮

దేవదేవ

శ్రీ తిరువాయిపేట రంగయ్యసూరి గారు

గీ. వేదవేదాంతములనెల్ల వెదకిచూడ, నీవెదిక్కని బోధించు నీరజాక్షు
యితరదైవతములమాట లేలనాకు తెరువుచూపవే యుంచుక దేవదేవ

గీ. సూర్యుడున్మేఘములువహ్ని సోముడావి
గాగలుగు నదులువృక్షముల్ గలతలేక
యెట్లుసృజియించినాడవో యేమొయేరు
తెలియగాజాలరేగతి దేవదేవ.

౪౭

భక్తవిజ్ఞప్తి

శ్రీ పిఠాల చంద్రమౌళిశాస్త్రి శతావధానిగారు

మ. ఒకటై యుండమె నీవు నేను దొలిమాయోద్యోగముంబూని న
న్నకటా! యన్యునిఁజేసి త్రోసితివి కర్మాంభోధిలో నేన నీ
ప్రకటైశ్వర్యము సత్యదృష్టిగమనింపంబూనుచో మిథ్యయై
సకలమ్మేకముగాక మానదు కృష్ణా! దేవకీనందనా. ౧

మ. అవివేకమ్మునఁ దావకావయవచౌర్యమ్మును గావింప నీ
భవకారాగృహవాసమబ్బె నిపుడవ్వానిన్ ద్వదీయేశసూ
త్రవిరాజ్యాత్ములకిచ్చి నేఁ జనెద నాత్మస్థానముం జేర నా
జ్ఞవిధింపన్ వలెనీవు నాకుఁ గృపఁ గృష్ణా! దేవకీనందనా! ౨

శా. నాయత్నమ్మను మాటలేమి కలనైనం జుమ్ము విశ్వమ్మొక
ర్త్రాయత్తమ్మన నేను కాననుట యెట్లాఁగాని నేనీకు "మూ
ఢా యొక్కింత యొసంగితిన్ బురుషకార"మ్మందువా? యప్పిదో
నాయత్నమ్ము త్వదంఘ్రిం బడుటె కృష్ణా! దేవకీనందనా! ౩

శా. త్వత్పాదాంబురుహమ్ములం బడెడు స్వాతంత్ర్యమ్ము నాకుండినన్
మత్పూర్వార్జిత కర్మరాశిదహియింపం జాలనా? నాప్రమా
దోత్పన్నంబు క్షమించి పాదపతనోద్యోగమ్మునన్ నీకృపా
సత్పాత్రమ్ముగ నీవెచేకొనుము కృష్ణా! దేవకీనందనా! ౪

మ. ఇదెయాధ్యాత్మిక ముఖ్యతాపములు మర్త్యత్వమ్ము ముఖ్యుల్ సదో
పదశోగ్రగ్రహముల్ వలెన్ దవిలినన్ బాధించునా నీవ దీ
నదయాళూ! తదనుగ్రహాత్ముఁడ వై నాతండ్రి! నాడెందమున్
బదునొక్కండవ యుంటనుండినను? కృష్ణా! దేవకీనందనా! ౫

౪౫

సూర్యనారాయణ స్తోత్రము

శ్రీ జ్ఞానమాంబ గారు

శా. స్వామీ! నీపదపంకజద్వయమె సంభావించి సేవింతునీ
నామంబొక్కఁడు దక్క నేయితరమౌ నామంబు నాబుద్ధిలోఁ
బ్రేమింపన్ విననొల్లఁ బల్కఁదలఁపన్ వీక్షింప నీరూపము
ద్దామావ్యాజకృపన్ ననున్ దనుపు నాథా! సూర్యనారాయణా! ౧

మ. నినుబద్యంబులఁ బాటలన్ గృతులతో నిక్కంపు సద్భక్తిమై
వినుతిన్ జేసెద నీకరంబులను హృద్వీథిన్ దగన్ జేర్చి మా
నిని నౌ నన్ను ననూనమౌ కరుణ నెంతేఁ జూచి పోషింపు నా
తనువున్ బ్రాణము నీకె యర్పితము నాథా! సూర్యనారాయణా! ౨

మ. హృదయేశుండవు పాశ్యదేవతవు నీవే కాని వేరేమిలే
దిది నిక్కంబు మదీయమానసము నీకే యర్పణంబయ్యె నా
యెదలోఁ దప్ప మఱేడ దాఁచెదను నేనేయర్థమున్ గాని త్వ
త్పదపంకేజములే శరణ్యమగు నాథా! సూర్యనారాయణా! ౩

శా. నిన్నున్ జూచినతోడనే తమము నా నేత్రద్వయిం బాయు శు
భ్రౌన్నత్యంబగు దారి దోఁచు మఱి స్నేహక్షీయమానంబుగా
దెన్నండున్ విను నాకు నీయెడల నిన్నే నేత్రమూర్త్యాత్మకుం
డన్నం జిత్తము సంతసించెడిని నాథా! సూర్యనారాయణా! ౪

శా. నాకుం దావక దర్శనంబె సుదినానందంబుఁ జేకూర్చు నీ
వేకన్ పుట్టక యున్నదుర్దినముగన్ వేదంబులున్ శాస్త్రముల్
నీకున్ మ్రొక్కుటయే విశేషమనియెన్ నిన్నెంతు నిన్గొల్తుము
ల్లోకాప్తుండవు నీవ నీకొలువె చాలున్ సూర్యనారాయణా! ౫

౪౬

జీవమా

శ్రీ ఉత్పల వేంకటరావు గారు

ఉ. శ్రీమదనంతశక్తిగణ సేవితుభక్తహృదంతరాళస
త్ప్రేమసుధాకరుం డిరులు దీనజనావను లోకపావనుం
బామరమెల్లమానిదృఢభక్తి భజించి తరించుమయ్య నీ
కామితసచ్చిదాత్ముఁడు సుఖప్రదుఁ డాతఁడె సుమ్ము జీవమా. ౧

ఉ. ఆశ్రితలోకబంధుఁడు సుఖాలయుఁ డార్త జనావనుండు వృ
ద్ధశ్రవపూజితుండు జితతామరసాక్షుఁడు వానిఁజూచి మో
దాశ్రువులొల్క మైమఱచి ధ్యానసుమంబులఁ బూజసేయు వా
రాశ్రయలంచుఁ జేరును బ్రియంబున మోక్షవధూటి జీవమా! ౨

ఉ. ఆర్తశరణ్యుఁడైన పరమాత్ముని నామము నంతతంబు సం
కీర్తనఁ జేయుచుండుము సుఖింతువిహంబు పరంబునందు స
త్కీర్తియుఁ గల్గుజన్మముల కీడు దొలంగును సుమ్ము మా జగ
త్కర్తకృపాకటాక్షమునఁ గాంతువనంత పదంబు జీవమా! ౩

ఉ. ద్రవ్యమదాంధుఁడేల పరతత్త్వవిచారము గోరఁడు స
ప్తవ్యసనాళిచేఁ బరితప్తుఁడునై చెడి చచ్చుగాని క
ర్తవ్యమెఱుంగలేఁడు తనరక్షకు నీశుఁ గనంగఁజాలఁ డా
యవ్యయశాంతి నేనియు ధనాదుల నేఁ గొననెంచు జీవమా! ౪

ఉ. ఇంద్రియభోగముల్ సతములే క్షణికంబులు ఛీ! దివౌకసా
పేంద్రపదంబదేని స్థిరమే హృదయంబున యోజసల్పి ని
స్తంద్రపయోధిభాతి పరతత్త్వమునందు విలీనమానజి
తేంద్రియుఁడై గతవ్యథ నిరీహతురీయమునందుము జీవమా! ౫

౫౦

సోమశేఖరా

శ్రీ ముదిగొండ విశ్వనాథకవి గారు

చ. పలుమరు వాక్యజాలములఁ బ్రార్థన చేసితిఁగాని నింతయున్
దలఁపునఁ బెట్టకుంట మదిఁ దల్లడమందెడు నా మనంబిఁకన్
గలుగదుగా మహాత్మ! నను గావఁగ కోరిక నీమనంబయో
శిలయొ సువజ్రమో మఱియు చింతిలలోహమొ సోమశేఖరా! ౧

ఉ. అక్కయు బావ నీవనుచు, నాత్మ గృహంబునఁబిల్వ రాఁగ బె
న్మక్కువ మీర నేగి యల, మైథునరామునిఁ బ్రోచినట్టి యా
నిక్కపుఁ బ్రేమనాపయి నొకించుక చూపుము సంతతంబునన్
దిక్కని నమ్మినట్టి కడుదీనుఁడ సూనుఁడ సోమశేఖరా! ౨

చ. శివశివయంచు నోటస్థిర చిత్తముతో ననలేద యీశ్వరా
భవ! యనిచేతులార కడుభక్తిని సేవలొనర్పలేద యో
భవదురితాపహార! యని ప్రార్థనసేసి మెఱుంగనయ్య యీ
శివదాస్య మెట్లు మనసార క్షమించెదొ సోమశేఖరా. ౩

ఉ. సంగరమే ఘటిల్లెనొ పిశాచరమూకగుఱించి, యార్యయున్
గంగయుఁ బోరుసల్ప నది గన్గొని తీర్పవచింపుచుంటివో
సంకటికాఁడెవండయిన చయ్యన విందుకుఁబిల్వఁబోయితో
జంగమదేవ యేల నను సన్మతి నేలవు సోమశేఖరా! ౪

చ. పలుకక రోకలందుకొని బాదగలేనని యేమొ పుక్కిటన్
గలుషితమైన తోయమును గ్రక్కనఁ బైనమియంగలేననో
తలఁపఁగరాని శాపములఁ దద్దయుఁ బూజలసల్పలేదనో
పిలచిన పల్కవేమి హర! బింకమ! కోపమ! సోమశేఖరా! ౫

శ్రీ శ్రీ శ్రీ శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య
[౨౯] శ్రీమదభినవరంగనాథ
బ్రహ్మతంత్రపరకాలస్వాములవారు

[౨౫౧] 'శ్రీ పులిజాల వేంకట రంగారావు గారు

[౧౮౯] శ్రీ బూర్గుల రామ
కృష్ణారావుగారు

౫౧
హరిహరస్తుతి

శ్రీ శ్రీధర కృష్ణశాస్త్రి గారు

సీ. విసము మెక్కినవాని మిసిమి మెక్కినవాని
భజియింపఁగల మహాభాగ్యమబ్బె
కరిఁగూల్చువాని మకరినిఁ గూల్చినవాని
సేవింపఁగల మహాశ్రీ లభించె
చర్మచేలమువాని భర్మచేలమువాని
వినుతింపఁగల మహావిభవ మొదవె
తెల్లమేన్గలవాని నల్లమేన్గలవానిఁ
బూజింపఁగల గొప్ప పుణ్యమబ్బె
ఆ. వె. ఎద్దునెక్కువాని గ్రద్ద నెక్కెడువాని
మహికుమారజనకు మారజనకుఁ
గన్నులారఁ జూచు కలిమి మా కొనఁగూడె
నొక్క నెలవునందు నొక్కమాఱె.

౫౨
స్తోత్రములు

శ్రీ కోట్రిక పుల్లయ్య గారు

క. శ్రీ రుక్మిణీ మనోహర
సారస దళనేత్ర విబుధ సన్నుత చరణా
నారద మునిగణ వందిత
నారాయణ నతు లొనర్తు నగధర కృష్ణా. ౧
కం. వాణీ నినుఁ దలఁచితి నలి
వేణీ కృపఁజూడు నన్ను వేవేగమునన్
ఏణీ నయనీ పుస్తక
పాణీ నిను సన్నుతింతుఁ బద్మజు రాణీ. ౨

౫౩

కేశవ స్తవము

శ్రీ లక్ష్మణసింగ్ గారు

మ. ఖలునిన్ దృక్తవివేకు హీనకులజున్ గామాంధుఁ బాపాత్ము దు
ర్మలినున్ మాంద్యునసత్యు ద్వేషుజడునిన్ మాత్సర్యుఁ గ్రూరాత్ము దు
ష్కాలహక్రీతుని నెట్టివానినయినన్ గాపాడఁగానీదు ని
ర్మలనామంబు మహౌషధంబుగ ధరన్ రాజిల్లె నో కేశవా. ౧

మ. పవనవ్యాప్తతృణప్రగాఢశకల స్ఫారాంధకారంబు మా
నవసంభూతమనోవికారకృత నానాభోగసంబంధముల్
పవనోద్ధూత తవప్రభశూన్యగగనోద్భాస్వరస్ఫుటజ్యోత్స్నమా
నవసంభూతమనోవికాసకృతి నానాయోగముల్ కేశవా. ౨

మ. తనద్రవ్యంబును యాచకోత్తములకున్ ధర్మంబుగానిచ్చినా
తనప్రాయంబును ధర్మపత్నిరతికై దత్తంబుగాఁ జేసియున్
తనకాయంబిలస్వామికార్యమున కేతథ్యంబుగా నిచ్చినా
తని జన్మంబతిపావనంబు నతఁడే ధన్యుండు శ్రీకేశవా. ౩

౫౪

మనసా!

శ్రీ అయిత్నేని గోపాల్‌రావు గారు

మ. దురితౌఘుల్ దొలఁధూళిగొందముల విపత్తుల్ దూరముల్ బారు దు
ర్భరసంసారదవాగ్నులారు విషయవ్యాపారముల్ మీరు నీ
స్మరణన్ సంపదలెల్ల మీరు మదినీసాన్నిధ్యముల్ గోరు ని
ర్జరసంస్తుత్యపదారవిందయుగళా రామా! కృపన్ బ్రోవరా. ౧

చ. కలశపయోధిఁబుట్టి హరిగాత్రమునన్ బసగట్టి లోకమిం
పలరఁగఁ బ్రోచినట్టి సిరియంఘ్రుల నెన్నుదురంటఁబెట్టి స
త్ఫలములొసంగుమంటి ననుఁ బాయకయుండఁగ మ్రొక్కుచుంటినో
జలజదళాక్షయంచు మనసా రఘువీరు మఱుంగు జేరుమా. ౨

౫౫

భక్తవత్సలా

శ్రీమతి బి. లక్ష్మీనరసమ్మ గారు

ఉ. శ్రీకర దీనబంధుసరసీరుహలోచన భక్తలోకప్రే
మాకర నీపదాబ్జములధ్యానము నామదికిమ్ము సర్వలో
కైకగురూ! కృపాకర నిరీహ నిరామయ నిష్ప్రపంచ మో
హాకర సర్వదుఃఖహరణా కరుణామయ భక్తవత్సలా.

ఉ. పూర్ణకృపాంబురాశి భవమోచన స్వాశ్రితభక్తపాల సం
పూర్ణసుధాంశుఁబోలు నగుమోమిటుచూపవదేల తండ్రి! ప్రే
మార్ణవపూర్ణభక్తిని హృదంతరమందుననిన్నుఁగొల్వ నీ
శీర్ణమనంబుచాలదెటుసేయుదుఁగావవె భక్తవత్సలా.

చ. వృజినవినాశ దేవనుత ప్రేమపయోనిధి భక్తజీవనా
మజనమనోబ్జవాస పరిశోషితదైత్యకులాబ్ధి శ్రీశ యో
త్రిజగదభీష్టదాయి మును దీనుల నెందఱఁగావలేదొ య
క్కజమయితోఁచె నన్నిపుడు గావఁగలేవొకొ భక్తవత్సలా.

ఉ. రామ భవాబ్ధిశోష మునిరాజనుతాంఘ్రిసరోజ మోక్షదా
స్వామి! జగత్ప్రజే హృదయశాంతి నొసంగి త్వదీయమహా పరం
ధామము జేర్చుకొమ్ము భవతారకనామ యనంతమూర్తి స
త్ప్రేమసుధానిధీ పతితదీనజనావన భక్తవత్సలా.

ఉ. ఎన్నెలవేల రామ! భవదీయపదాంబుజ సేవగోరు న
న్నిమ్మెయి చిక్కులంగలఁచ నెవ్వరివేడుదు నెందుఁ జోదు నో
యన్నకచెల్ల! యిట్లుతనయాత్మజనేనియుఁ గావలేని వా
రిమ్మహినుందు రే కృపవహింపవదేటికి భక్తవత్సలా.

౫౬

శ్రీ హనుమత్స్తవము

శ్రీ బచ్చు రామన్నగుప్త గారు

క. హరివై పుట్టినతోడనె హరిపదమున కెగసి బాల హరిని ఫలముగా
హరియింపఁదలఁచినాఁడవు హరిహరులాశ్చర్యమొంద హరివరతనయా
క. హరితనయునిఁ గూల్చియు మురహరియౌ దాశరథి సీతనన్వేషింపన్
హరి నిన్నంపిన శరధిన్ హరివిధిలంఘించి దాటితౌనన నమరుల్
క. హరివిధిరుద్రాత్మకుఁడవు హరిముఖసురగేయమానయద్భుతచరితా
హరిపుత్రుని ప్రియసఖుఁడవు హరికార్యమునర్పనీవె యర్హుఁడవయ్యా

౫౭

రాజరాజేశ్వరీ!

శ్రీ భాగవతము సీతారామశర్మ గారు

మ. జననీ! త్రాహి యటంచుఁ దావకపదాబ్జాతంబులన్ భక్తియుక్
వినయంబుట్టిపడంగ మ్రొక్కనెడ సత్ప్రేమంబుగాఁ గ్రుచ్చి యె
త్తి నయంబొప్పఁగ నీవు దట్టి ఘనకీర్తింగాంచుమీ యన్న నీ
ఘనరూపంబును నెప్డు చూపెదవొ దుర్గా! రాజరాజేశ్వరీ. ౧
మ. పరిహాసంబు లొనర్చి నీసభల విద్వద్వర్యులీతండు దు
శ్చరితుండంచు వచించనీ కవులు భాషాజ్ఞానహీనుండఁటం
చు రహింబల్కన జంక నిన్ బొగడ సంస్తుత్యంబుగా వాక్కునన్
గరమింపారగ నిల్చి బ్రోవగదె దుర్గా రాజరాజేశ్వరీ. ౨
మ. పతిభావంబు నెఱింగి సంతతము లోపంబింత లేకుండ స
న్మతిచే సేవనమాచరించు సతికిన్ మాన్యంబు చేకూరు సం
తతియుం గీర్తియు శోభనంబుగలుగున్ ధర్మంబు వర్ధిల్లు నీ
గతి వర్తించెడు కాంత ధన్య యగు దుర్గా రాజరాజేశ్వరీ. ౩

౫౭

స్తుతి

శ్రీ ముదిగొండ వీరేశలింగ శాస్త్రిగారు

శా. ఆపద్బాంధవ! యాదిదేవ ద్రుహిణా హంకారవిధ్వంసకా
యీపాపాత్ముని మూఢునిజ్ఞుని నీవేరీతి రక్షించెదో ?
నీపాదాంబుజపూజ నొక్కదినమే నింజేయలేదయ్యా నా
కేపాపంబుగళానంగట్టకుము తండ్రీ! రాజరాజేశ్వరా ! ౧

మ. నరుపై శైలజపై రమాసఖునిపై నాగేంద్రుపైఁ జండిపై
సురమందాకినిపై మృకండుసుతుపై శుభ్రాంశుపై భృంగిపైఁ
బగగంజూపిన నీకృపారసము నాపైఁ గొంతరానిమ్ము నీ
చరణాబ్జంబులు నమ్మినాఁడ జగదీశా! శ్రీయగస్త్యేశ్వరా, ౨

శ్లో. చేటీకృతఖేటీవన
వాటీకృత నీప పాదప కదంబా
ఘోటీకృత మృగరాజా
ధాటీం కవనే దదాతు జగదంబా. ౩

శ్లో. అంబేఽఖిలజగదంబే
సాంబాంతఃకరణపద్మరోలంబే
మాం బాలమవతు నిత్యా
లంబిత రాజత్కదంబ నికురంబే. ౪

౫౬

శ్రీకృష్ణసంస్తుతి

శ్రీ సముద్రాల రామానుజాచార్యులు గారు

కృతిశిరసివిహారం సూతవేషైకధీరం
భవదురితవిదూరం భక్తశత్రోర్విదారం
కరకమలముదారం కామినీవస్త్రచోరం
నరనుతభుజవీరం నౌమికృష్ణావతారం. ౧

నతజనపరిరక్షం నక్రగర్వప్రశిక్షం
నవనళిననిభేక్షం నర్మవాక్యేషుదక్షం
భవభయహరణేక్షం భక్తపాత్రైకదీక్షం
నతజనభవమోక్షం నౌమిగోపాలరక్షం. ౨

పురిజనపరితోషం పూతనాయావినాశం
ప్రమదజనవిలాసం భాషితంమందహాసం
నరవరకృతవేషం నాశితానార్యకంసం
నతసురవరజోషం నౌమిగోపాలవేషం ౩

సముచితగుణజాలం సర్వలోకైకపాలం
రుచిరకనకచేలం రుక్మిణీకాంతలోలం
దళితదనుజజాలం ధర్మరక్షైకశీలం
నతమునిహృదిలోలం నౌమిగోపాలబాలం ౪

శ్లో. వాధూలాన్వయజాతేన శ్రీరామానుజధీమతా
కృతైషాస్తుతిరార్యాస్తాం సంస్కృత్యక్షంతుమర్హథ.

౬౦

కృష్ణ వినతి

శ్రీ ఘంటంబట్ల వేంకటభుజంగకవి గారు

సీ. ఘనవినీలచ్ఛాయ నెనయునీ నెమ్మేని
కాంతిచూపఱులకు వింతగొలుపఁ
గ్రేఁగంటిచూడ్కుల లాఁగునీసద్భక్త
జనమనస్తాపంబు సక్కఁజేయు
భవదుజ్జ్వలత్ప్ర తాపస్ఫూర్తి శాత్రవ
నికరమ్మునకుభీతి నివ్వటిల్లఁ
దావకోన్నతదయా దాక్షిణ్యసంపద
లీరేడుజగముల కిమ్ముదనర
గీ. వెలయు నీదివ్యతేజంబు వినుతిసేయఁ
పరమెనాబోటిజడునకుఁ దలఁచిచూడ
సరసగుణధామ యదుకుల సార్వభౌమ
నన్నుఁగాపాడరావెయో చిన్నికృష్ణ. ౧

సీ. చనుబాలొసంగ వచ్చినపూతననుగాంచి
దుష్టురాలిదియని ద్రుంచినావు
గార్ధభాసురముఖ్య కఠినరక్షోరాజిఁ
దెంపుమైజముప్రోలి కంపినావు
కార్చిచ్చుదిక్కులఁ గమ్మగోపగణంబు
మేలుకై దావాగ్ని మ్రింగినావు
సంతసంబునగోప కాంతామణులవల
పించిపల్మారు భోగించినావు
గీ. నిఖిలలోకైకవిభుఁడన నెగడినావు
సంశ్రితావళిగరమర్థి సాఁకినావు
సరసగుణధామ యదుకుల సార్వభౌమ
నన్నుఁగాపాడరావెయో చిన్నికృష్ణ. ౨

౬౧

రాఘవస్తుతి

శ్రీ రంగనాథాచార్యులు గారు

శ్రీమజ్జనక తనూజా కుచయుగ సన్మార్దనవజ్ఞ మృదుహస్తః
అళినీల కేశహస్తో జయతుతరాం రఘువేశ్వ రశ్వస్తః ౧
కల్యదళత్సరసిజ సాకల్యవినోద ప్రతీతతరనేత్రః
కల్యఘ వనాగ్నిహోత్రః కల్యాణంసంతనోతు రఘుపుత్రః ౨
అవనావమోఘచర్యః పవనాశీంద్రాత్మజాత్తకైంకర్యః
భవనాశనప్రధుర్యః కవనస్ఫూర్తింకరోతురఘువర్యః ౩
అకలంకదివ్యకీర్తిః సకలాభిష్టూయమాన శుభమూర్తిః
శకలీకృతశ్రితార్తిః సుకలం విదధాతు మాం దయాపూర్తిః ౪
భాషాధిపాదివంద్యో యోషాభాషావిలాసనిష్పంద్యః
దోషాచరేంద్రనంద్యో తోషాయైవాత్మనోథ వేద్దవః ౫

౬౨

అపంచవర్గీయ హయగ్రీవ స్తుతి

శ్రీ విక్రాల వేంకటాచార్యులు గారు

స్వర్వాహివారాంలహరీవిహాసి వ్యాహారసారైశ్శిశిరాంశువాసీ
హేషాగవాహక్షిసురక్షిసేవ్యే శేషేశయేసంవిహరైర్హయాస్యే ౧
ఆశంసుసూరియశః సారసవాసంశ్రయిణాయవాహస్యం
సంసేవ్యయంసురేశా ఆశీరాశీరయాసిషుస్సహసా. ౨
శుశ్రూషాయీశ్వరహే శంయాయాసంహివాసవాసేవ్య
విశ్వస్యవేలాలస విశ్వస్యావేహిళారసాలోల. ౩
వాయుర్వారిరసావిహాయ సహవిర్వాహావశేయస్స్వయం
శ్రేయాంస్యావఃవారి షంసశిశిరాంశ్వావాసహేలాశ్రయః. ౪
ఆశంసావహసార సేశయహరే వాహస్యహేషారవ
శ్రీలీలారసలోలవాసవసురా శాస్యారహేఽవాశ్రవః. ౫

౬౩

శ్రీ రామ స్తవము

శ్రీ పలివెల వేంకట అప్పారావు గారు

శా. శ్రీ నారాయణ ఘోరపాపహరణా; సీతామనోనాయకా
జ్ఞానానందమయా? రమారమణ! సచ్చారిత్రలోకేశ యె
న్నైనన్ నీవెముదీయపాపచయసంహారంబుఁగావించి స
న్మాలింపన్ గలవాఁడవంటి నికరమ్మా రామచంద్రప్రభో. ౧

మ. సరసీజాక్ష, రమామనోహరకృపాసాంద్రా హృషీకేశ శ్రీ
కర గోవింద ముకుందసచ్చరిత లోకస్తుత్యనారాయణా
మురసంహార సురాళిసేవితహరీ మోక్షైకసంధాన నీ
వరకారుణ్యమె ముక్తిదాయకము దేవా రామచంద్రప్రభో. ౨

మ. బలిమిన్ దైత్యుఁడు కన్నపుత్రుఁడని సంభావింప కే నిర్దయన్
పలుమార్గంబుల స్వీయకింకరులచే బాధింప నబ్బాలుఁడో
జలజాక్షా! మధుసూదనా యన సభాస్తంభంబునన్ బుట్టి యా
ఖలునిన్ దానవుఁ ద్రుంపవే భువనరక్షా రామచంద్రప్రభో ౩

శా. ఘోరారణ్యమునన్ గజంబు జలమున్ గ్రోలంగఁ బో నత్తఱిన్
నీరాటంబు పదంబుఁబట్టి బలిమిన్ నిర్జింప నుత్తేభమున్
ధీరత్వంబెడ దక్కి నిన్ దలఁప నో దేవా వెసన్ బ్రోవవే
మారాకార త్రివిక్రమా హరి మహాత్మా రామచంద్రప్రభో. ౪

మ. కరుణాసాగర భక్తవత్సల జగత్కల్యాణ సంధాయకా
వరముల్ భాగ్యము లిమ్మటంచు మదినిన్ వాంఛింపగా లేదు సు
స్థిరతన్ నీపద పద్మముల్ గొలువఁగాఁ జిత్తంబునం దెంచితిన్
సరగన్ శ్రీధర కోర్కెదీర్పు పరమేశా రామచంద్రప్రభో. ౫

౬౪

భక్తవినతి

శ్రీ వరకవి గడ్డం రామదాసకవి గారు

సీ. చలినట్టుదిండి సజ్జనపరుండిన దిట్ట
  పొత్తి పొత్తియల కాపోయి నావ
కడలి కరళ్ళతూకమునఁ దూఁగు నొయారి
  తొట్ల తూఁగాకులఁ దొలఁకి నావ
డొసఁగలో బమ్మగ్రుడ్డుల నాపికొను తొంద
  యగ్గుబాలకుఁ జాలనుబికి నావ
యదుగున మిన్నేటి యలఁతిఁ గాంచిన తండ్రి
  తల్లిపుడి కేడు నీటఁదనిసి నావ
గీ. అవునవు నొకా నొకప్పుడు దవ్వులదొడ్డు
సన్నమునఁ దార్చిమైకొని యున్న వేమొ
మేలు రతనాలపెట్టె నెమ్మోటి జెట్టి
బంతి తేద్దొరపట్టి పాంబట్టుదట్టి. ౧

సీ. అనువంది పెనుపొంది నినుఁ జూలుగాఁ జెంద
  తొలినెల ననకారు కలిమియయ్యో
తులకించి తిలకించి వెలయఁగా నిను గాంచి
  తెలితెక్కు చందిరికలకు మించె
కడునెమ్మి నుడువొమ్మి యెడునిన్నుఁ గని తొమ్మి
  దవప్రొద్దు పూజలఁ దనరుచుండె
కసుగామి యసులొమి నిసువుగా వినునొము
  పొదరిండ్ల రెక్కమెప్పులకు నొప్పె
గీ. సొగస నినుఁగూర్చి నాలవఁగస మల్లి
తొగల చెలికాని మనికిమై నెగడుఁ జూవె

మేలు రతనాలపెట్టె నెమ్మోటిజెట్టి
బంతి తేద్దొరపట్టి హాంబట్టుదట్టి. ౨

సీ. మొలక నవ్వుల తేటలొలుకు నీదు మొగంబు
చెంజాయ లెనఁగు నీ చిగురు మోవి
మెలపు చూపులకల్మిఁ దెలుపు నీ కందోయి
గోటారు నీచిప్ప కూశటంబు
నునువన్నె చిన్నియల్ పొనుపు నీ చెక్కులు
మచ్చు గుత్తొలయు నీ మంపు ఘుమ్ము
నెఱు బుజంబులుఁ జాఁపులగు నీదు కేల్జోడు
నెరపు రేకలఁ గ్రాలు నీ యడుగులు

గీ కాంచి వేడుకలందు నిన్ గన్నవారు
నోము లెన్నెన్ని మునుపడ నోచిరొక్కొ
మేలు రతనాలపెట్టె నెమ్మోటిజెట్టి
బంతి తేద్దొరపట్టి హాంబట్టుదట్టి. ౩

సీ. కట్టాణి చౌకట్టుఁ గామిడీరాశేక
పులుగోళ్ల పతకంబు కలికిపచ్చ
మూల తా కెంపులు ముచ్చ టుంగరములు
హురుముంజి పేరులు సరులుఁ జల్లు
జాళువా మొలత్రాడు సందిలి దండలు
మురువు లందెలు మువ్వలరుసుటీవి
జొప్పిల్లు జలతారు చొక్కాయి వలవాటు
జెగజింక షొక్కిలీ సొగసుబొట్టు

గీ. మొల్లమియ్యఁ దెల్లముగ సంపతిల్ల తల్లి
ప్రొద్దు ప్రొద్దులు గైసేయు ముద్దుఁడాయు
మేలు రతనాలపెట్టె నెమ్మోటిజెట్టి
బంతి తేద్దొరపట్టి హాంబట్టుదట్టి. ౪

౬౫

భక్తిప్రభావము

శ్రీ నెమిలికొండ శ్రీరంగాచార్య శాస్త్రిగారు

అష్టావధాని

శ్లో. శ్రీమద్గోపవధూకిశోరమమలం కారుణ్యమూర్తిం జగ
న్నాథం స్వీకృతవ్యాజమానుషతనుం ధ్యానైకగమ్యం రమా
కాంతం కంసనిబర్హణం యదుపతిం పాండోస్సుతాభీష్టదం
పాంచాలీశరణం మునీంద్రహృదయాబ్జాదిత్యమాద్యం భజే.

శ్లో. శారదాబ్జసదృశాననశోభం శారదాబ్జదళలోచనదీప్తిం
ప్రావృడబ్జసమదివ్యశరీరం వాసుదేవమనఘం హరిమీడే.

శా. సీతారామపదారవింద ధృతసచ్చిత్తుండు సౌమిత్రి సం
జాతానందముతోఁ జనెన్ విపినసంచారంబుకై ప్రేమతోఁ
భ్రాతృకాలమునందు యోగ్యఫలసంపాద్యంబు గావించి సా
కేతేశున్ ముదమొందఁ జేసె గురుభక్తిన్ దాసుఁడై నిత్యమున్.

చ. భరతుఁడు రాజ్యభారము నుపాయముగాఁ బదునాలుగేండ్లు శ్రీ
కరమగు రామపాదుకలకై నెఱిఁ గాంచి మనంబునందుఁ దా
శరథి పదారవిందయుగ సన్నుతిఁ జేసి తదాగమంబుకై
మురిసెనుగాన లోకమునఁ బూజ్యము భక్తియె సౌఖ్యదంబగున్.

౬౬

శంకరా

శ్రీ మఠం రామయ్యగారు

శా. కైలాసాచలమందు స్వర్ణమణియుక్తంబైన సౌధంబులో
లీలన్ మోదితగౌరికూడి ప్రమథుల్ సేయుం బవల్ గొల్వఁగా
ఫాలాక్షా శివ బ్రోవుమంచు నెమటన్ ఫాలస్థలిన్ హస్తముల్
వాలాయంబుగ జేర్చి పెక్కుయుగముల్ వర్తింతు నిష్టంబుగాన్. ౧

చ. నరసురపర్వతత్వము వనత్వమృగత్వము పక్షికత్వభా
సురపశుకీటకత్వములు సూకృతిదుష్కృతిదిష్టమైతనుల్
నిరతము గల్గుచుండినను నీపదయుగ్మనిమగ్నమానసాం
తరమగు నేనిఁ జాలు తరు తత్వమదేమగు నేని శంకరా. ౨

౬౭

వేంకటేశ్వర స్తుతి

శ్రీ జములాపురము వేంకట రామారావు గారు

సీ. శరముతోఁ శిత ధరాధరముతోఁ శ్వేతకం
ధరముతో రాజ కంధరముతోడ
హిమముతోఁ శారదా గమముతోఁ దృణశూన్య
సుమముతోఁ సంతాన ద్రుమముతోడ
కంబుతో వరమల్లికంబుతో వాక్పార
దంబుతో రూప్యామృతంబుతోడ
ఫాళితో నవమౌక్తి కాళితో శిశిర రు
జ్మాళితో ద్రుహిణ భూభాళితోడ
గీ. మించి లసదమరులు సన్నుతించ జగతి
ప్రౌఢి రాణించె రమ్య భవత్సమాఖ్య
జములపురవాస మృదుహాస చారుభాస
వినతవాగీశ యోగీశ వేంకటేశ. ౧

సీ. అంభోజశరదభ్ర శుంభ దాద్రిక్రోడ
దంభోళిదీప్తుల జృంభమడఁచి
యభ్రకుంభేంద్ర శీతాభ్రభాండజకులేంద్ర
శుభ్రోత్పలవ్రజ శుభము దరిచి
ధనదసుహృద్గిరి ధరవైరిగంధర్వ
హాలధరదరకాంతి నవఘళించి
వాశ్వరాట్కేతన? మాతులామరధునీ
నాగదస్యుశ్రీల నవఘళించి
గీ. యమలమలయజధవళిమ రమ నదల్చి
దిశల వెలయించె ఘనయుష్మదీయకీర్తి
జములపురవాస మృదుహాస చారుభాస
వితతవాగీశ యోగీశ వేంకటేశ. ౨

౬౫

రామచంద్ర

శ్రీ పదిర లక్ష్మణ శాస్త్రిగారు

సీ. శేషునిశిరముల భూషించు నీపంట
పంటవెలంది నీ పాన్పుదంట
దంటగాతమునాలు తరియించె కాలంట
కాలంటబోరు నీ కరుణవెంట
వెంటరాదిహాభోగ వేషమెన్నగ పెంట
నగపెంటిరా చూలిము గనిదంట
దంటూరు మేనుల దయ్యామావలకంట
వలకంటమీనైతి వార్ధిగంట.
తే. గీ. గుంటచిక్కులఁజెట్టకు కుజనుడంట
నంటనానోట నీపేరు హరివికుంఠ
పదిరెపురసద్మ పావన పాదపద్మ
పద్మజాధిప రామ సద్భావసీమ.
సీ. బ్రహ్మహత్యాది పాపము బాపుపదధూళి
దూలించు చక్రంబు దుర్జనాళి
నళిపంక్తినదరించు నసితకుంతలపాళి
పాలించు రదము మొల్లలనుఁ వ్రాలి
వాలికచూపులు వాలుగలనుఁ బోలి
బోలుశంఖము మెడఁబొందఁజాలి
జాలిచప్పనిదొండ చవుకుపెదవులఁగూలి
కూలిముక్కుకు నవ్వు గుదిరెగోలి
తే. గీ. గోలిభవరోగ వనికి గోపాలకేలి
కేలెరిగి నిన్నుగను శూలి కీర్తిశాలి

పదిరె పురసద్మ పావన పాదపద్మ
పద్మజాధిప రామ సద్భావసీమ.

సీ. మఖదానసుఖధామ ముఖవినిర్జితసోమ
సోమపూజితభక్త సులభకామ
కామపాలసునామ కంసగర్వవిరామ
రామ భార్గవరూప రాజభామ
భామగర్వస్తోమ భస్మితానలభీమ
భీమాదరసశిష్ట భీతసామ
సామాదికామ్నాయ సన్నుతసుత్రామ
తామసగుణ వర్గదళితనేమ

తే. గీ. యేమహాత్మునిపాద పద్మేశమహిమ
హిమసుధాకర సీతమై యెసఁగుసీమ
పదిరెపురసద్మ పావన పాదపద్మ
పద్మజాధిపరామ సద్భావసీమ.

సీ. బ్రహ్మేంద్రవందిత పాదపంకజరాగ
పంకజరాగ దుష్టవివిభాగ
భాగవతవ్రత భద్రలాంఛనభోగ
భోగీశఫణతల భోగ్యయోగ
యోగమానస సుమార్గోచితగుణపూగ
పూగవీటీ జపముఖవిరాగ
రాగాది సంగీత రసమగ్నబుధనాగ
నాగరతప్రసన్న నాగసుభగ

తే. గీ. భగశశాంకులు గన్నులై భ్రమసిమరుగ
మరుఁగనిన చక్కనయ్యా నా మదినిఁదిరుగఁ
బదిరె పురసద్మ పావన పాదపద్మ
పద్మజాధిపరామ సద్భావసీమ

౬౯

చంద్రశేఖర నమస్కృతి

శ్రీ శాస్త్రులవారి అనంతరామ శర్మగారు

శ్లో. కేశవాదిభిరశేషసురేంద్రైః
పాపదాహకమితిస్మరణీయం
శర్వపాదయుగళంమునిగేయం
సర్వదామమశ్రియంవితనోతు ౧

శ్లో. యస్మైత్రివిక్రమఇషుస్తురగాశ్చవేదాః
మేరుశ్శరాసనమభూచ్చహిరణ్యగర్భః
సూతో భవత్త్రిపురదాహకృతే భవాయ
తస్మైనమోభగవతేభవతారకాయ ౨

శ్లో. శ్రుత్వామఖేఖలు పరాభవతేప్తగాత్రీ
దాక్షాయణీతిపురతః ప్రమథానవేక్ష్య
యోవీరభద్రమజశక్రనుతప్రతాపం
దక్షక్రతోర్వ్యకృతయే సుషువేజటాయాః ౩

శ్లో. యస్తారకాదివివిధాసురమారణాయ
బ్రహ్మాదిదేవనుతపాదసహస్రపత్రః
కాత్యాయనీకరపరిగ్రహణంచకృత్వా
సూతాత్మజంనిఖిలదైత్యహరంకుమారం. ౪

శ్లో. కోటిసూర్యసమదివ్యశరీరం
భాసురాగ్నికృతలోచనదీప్తిం
అబ్జరేఖధరమబ్జగళాభం
నౌమితంస్మరహరంగిరిజాపం. ౫

౭౦

వీర రాఘవా!

శ్రీ ఏ. నరసింహారావు గారు

ఉ. శ్రీరఘువంశచంద్ర! బుధ సేవితపాద! నవీనమేఘశ్యాం
గారశరీర! దైత్యకుల గర్వవిభంజన! లోకమోహనా!
వారిజనాభ! సత్యజన బాంధవ! రక్తసరోరుహాక్ష! సం
సారవిదూర! భవ్యగుణ సాంద్ర! నృపోత్తమ! వీరరాఘవా! ౧

చ. సనకసనందనాద్యఖిల సన్మునివందిత! సర్వలోకసం
జననవినాశకారణ! నిశాచరజైత్ర! మహాప్రభావ! యో
జనకతనూజనాథ! ఘన సత్యపరాక్రమ! పాపనాశ! స
జ్జనహృదయాంతరాత్మ! వర సాధుజనావన! వీరరాఘవా! ౨

చ. సురుచిరహేమరత్నమయశోభితపీఠము నందుసీతతోఁ
జిరునగ వంకురింపగ, వసిష్ఠమునీంద్రుఁడు స్వస్తిఁజెప్పఁగా
భరతుఁడు, లక్ష్మణుండెపుడు ప్రక్కవినమ్రత భక్తిఁగొల్వ, సుం
దరతరనీదురూపము ముదంబునఁగొల్తును వీరరాఘవా! ౩

చ. శివునకు ముఖ్యమంత్రమయి శ్రీకరమై, నిజదాసరక్షయై
పవనతనూజుఁ బ్రాణమయి పావనమై, భువనప్రసిద్ధమై
భవభయభేషజంబగుచు భద్రముని చ్చెడు నీదునామముఁ
బవలును రేలుమైమఱచి ప్రార్థనసేయుదు వీరరాఘవా! ౪

చ. అగణితభోగభాగ్యముల కాసవహింపఁగ లేదుగాని, నేఁ
బగలును రాత్రియందునిను బ్రార్థనఁజేయఁగ సుస్థిరంబుగా
జగముననున్ననాళ్లయినఁ జక్కనిభక్తి నొసంగుమయ్య నీ
నగవులమోముఁజూడఁగ మనంబుననెంచితి వీరరాఘవా! ౫

౭౧

యాదవా!

శ్రీ టి. పాండురంగయ్య కవిగారు

మ. సతతంబేను కుచేలునట్లు సకలైశ్వర్యంబు లిమ్మంచు వే
డితినే యెప్పుడు వెంటనుండుమని తండ్రీకోరితేఁ బొందు సం
తతివోలెన్ గన నొక్కసారియె భవత్సందర్శనంబీగదే
గతిలేనమ్మకు గంజయే సుధగదా? కంజాక్ష యో యాదవా. ౧

ఉ. అందములేని జవ్వనము నాదరణంబునులేని విందుఁ గో
విందుడులేని కోవెలయు వెన్నెలగాయనిరేయి భక్తి సం
బంధముగానివిద్య మతిమంతులులేని పురంబు తృప్తినిం
జెందనిజీవి వ్యర్థమని జెప్పరెపెద్దలుమున్న యాదవా. ౨

౭౨

కృష్ణస్తవము

శ్రీ చెన్నమాధవుని పెరుమాళ్లరాజు గారు

క. శ్రీకౌస్తుభధరవక్షా రాకేందునిభాస్యవిమల రాజీవాక్షా
నాకాధ్యవినుతపదయుగ నాకోరికదీర్చి కావు నన్నుముగఁగృష్ణా. ౧

క. ఒప్పుగసత్కృతులెఱుఁగను దప్పులుగామాటలన్ని దలఁచెడివాఁడన్
ఒప్పులకుప్పవు తెప్పవు గొప్పగమిమ్ముఁజాలవేడు కుందునుగృష్ణా ౨

క. అనుభవహీనుఁడదీనుఁడ వినయంబుగఁదలఁచిమిమ్ము వేడతరంబే
తనయుఁడుపల్కినమాటలు వినినంత నెతండ్రికెగ్గ వినరా కృష్ణా. ౩

క. క్రూరుఁడనై చరియించితి జారుఁడనై స్త్రీలపొందు సల్పితినిఁక నా
నేరము లెన్నఁబనేమిఁకఁ గారుణ్యముతోడనన్ను గావుము కృష్ణా. ౪

౭౩

హనుమంత!

శ్రీ గంగు కృష్ణదాసు గారు

సీ. తీరైన గౌతమీ తీరమా యిది నీకు
నీరులూరెడి సుబేదారు బావి
కోవైన పంచవటీ స్థలమా నీకు
బాలతాళ రసాల కేళివనము
మేలైన యీ పర్ణశాలా విలాసమా
మెచ్చులు గుల్కు బల్గచ్చు మిద్దె
బాల కృష్ణారాయ భక్తవర్య ప్రతి
ష్ఠాపనా యిది నీకుఁ బ్రాపకంబు
గీ. నింతటికి నీదు చారిత్ర మింత చిత్ర
మంత యింతనఁ దోఁచదు నలవిగాదు
భూరి బలవంత తెరగూరి పురనిశాంత
వీర హనుమంత శాంత వివేకవంత. ౧

సీ. భాను ఫలాసక్తిలో నూని మిన్నంటఁ
బ్రాఁకి నప్పుడు పసిబాలకుఁడవు
రామ సుగ్రీవుల కామోదమున సఖ్య
పఱచునప్పుడు మహా పండితుఁడవు
ద్రోణాద్రి లక్ష్మణ ప్రాణరక్షణ కని
జరుగు నప్పుడు వీర సాహసుఁడవు
నమ్మించి యీ జానకమ్మ నెమ్మది చింత
మాయించు నప్పుడు మాయికుఁడవు
గీ. యెక్కుడకు నెక్కువాఁడవు తక్కువాఁడ
గాన నిను తెక్కఁగొన బ్రహ్మకైనఁ గాదు
భూరి బలవంత తెరగూరి పురనిశాంత
వీర హనుమంత శాంత వివేకవంత. ౨

౨౪
చవితి గణపతి
శ్రీ కొండపల్లి రామచంద్రరావు గారు

మ. తనపైఁబడ్డ వృథాపవాదమున కాత్మం గుందుచుఁ దన్నివా
రణకై కృష్ణుఁడు లోర్చియుం బిదప సత్రాజిత్తునకుఁ సన్మణిం
గొని కీర్త్యుజ్వలుఁడౌచుఁ దన్గొలుచు నా గోపాలు భవ్యాత్మునిగా
నొనరం జేసిన విఘ్నరాజు కృతిఁ బ్రత్యూహంబు పోఁదార్చుతన్.

మ. నిను విఘ్నాధిపు మున్న గొల్చి పిదపన్ దేవావళిం బూజ సే
యును లోకావళి సర్వకార్యముల విధ్యుక్తంబుగా, "మొట్టు దే
వుని గా కెవ్వఁడు పెట్టు దేవరను దాఁ బూజించు" నన్మాట యిం
దు నిజంబై చెలువారెగా, సుజనబంధూ! దేవ! విఘ్నేశ్వరా!.

ఉ. ము జ్జగముల్ రచించు ఫలముల్ పలుబప్పులు మోదకంబులున్
బొజ్జను నింపుకొన్న నిను మూషక మొక్కఁడు మోయుటెట్లొ వి
ద్వజ్జనవంద్య? యౌఁగద! భవత్కృపఁ గల్గినఁ జాలుగాని పెన్
రజ్జువుచేత నిడ్వఁబడు రమ్యకులావని భృచ్చయంబులున్.

మ. జిలుగుం బచ్చని యాకుపూల గమితో సింగార మేపార పూ
జలు గావించెను మా త్రిలింగ ధరణీశ వ్రాతమేనాఁడొ త
త్ఫలముఁన్ నేటికి నేము పొందెనము; త్వద్దాక్షిణ్యముంజేసి మా
తెలుఁగుం దేశము సంపదాకరముగా దే! పార్వతీనందనా!.

మ. ఇవె తోయంబుల నాంధ్రవాహినులు నాకిచ్చెన్ భవత్పూజన
వ్యవసాయంబున కొంటిపంటిదొర! మీ కర్పింతు, శ్రీ కాకతీ
య వరానీకము పోలె, తత్కలిత విద్యాశూరతా దేశభ
క్తి విశేషంబులనైన నా కొసఁగి దాతృత్వంబు పాటింపవే!

౨౫

ఉమామహేశ్వర స్తుతి

శ్రీ ఉమాపతి నాగయ్యశాస్త్రి గారు

చ. గిరిచరులన్ గిరీశ్వరుల గీష్పతివాక్యవిశేషవాక్యులన్
బరమదయాసముద్రులను బాపవిమోచన శీలవంతులన్
ధరఁగలవస్తురూపులను ధర్మచయప్రభులన్ ధనాఢ్యులన్
కరములు మోడ్చి మ్రొక్కెదను గన్నులఁగాంచఁగ వత్తురంచునన్ ౧

చ. శివులను శంకరాకృతుల సేవకసేవిత పాదపద్ములన్
భవులను భాగ్యవంతులను భానుకరాంతర దీప్తిదాతలన్
బవిసమగాత్రులన్ భువన పాలనదీక్ష సుబద్ధసూత్రులన్
జవగల వారినిందరినిఁ జాలఁగ మ్రొక్కుచు వేడుచుండెదన్ ౨

చ. ఈశ్వరులన్ దయామయుల నీప్సితకార్య ధురంధరాత్ములన్
శాశ్వత సౌఖ్యదాయకుల సర్వశరణ్యుల సాధు వేదలో
కేశ్వరవంద్యపాదుల నిరీశ్వరులన్ భవబంధదూరులన్
సేశ్వరలోకపాలకుల నెంచుచునుండెద నామనంబునన్ ౩

చ. ప్రణవరథాధిరూఢులను బద్మజసారథులన్ హరీషులన్
గుణసముదాయవంతులను గూఢవిచార వివేకవంతులన్
గణనయ భాగ్యవంతులను గానవినోదుల నాట్యశీలురన్
మణిగణ సర్పభూషణుల మానక యెప్పుడు వేడుచుండెదన్ ౪

౭౬

వేంకటేశ్వరా

శ్రీ చక్రహరి అచ్యుత రాజ గారు

ఉ. శ్రీపతి వాసుదేవ సరసీరుహలోచన చక్రపాణి స
ద్రూప విరించి శంకర శిరోమణి మండిత పాదపద్మ తా
రాపతి భానునేత్రయుగ రాజిత చెన్నమనేని వేంకట
క్ష్మాపతి నేలునట్టి శిరిశాల పురీశ్వర వేంకటేశ్వరా. ౧

చ. లలియతి కర్తృకర్మక్రియలన్ భువినీకృతి సంస్కృతాంధ్రసం
ధులఁగల తప్పులన్ని విడఁద్రోచి సలక్షణ మయ్యె గాదె భూ
జలమది గంగలోఁ గలసి సన్నుత మాక్రియ నీసమాఖ్యచే
జలధర నీలదేహ శిరిశాల పురీశ్వర వేంకటేశ్వరా. ౨

ఉ. కొంకక యుష్మదంకితము గూర్చి రచించితిఁ జక్కఁజేయు నా
వంకలు భట్టు చక్రహరి వంశ్యుఁడ నచ్యుత రాట్కవీంద్రుఁడన్
వేంకటరామ పౌత్రుఁడ వివేకసులక్షణ మూర్తిపుత్రుఁడన్
సంకటదైత్యనాశ శిరిశాల పురీశ్వర వేంకటేశ్వరా. 3

౬౭

రాజరాజేశ్వరీ స్తవము

శ్రీ శివదేవుని వీరభద్రశాస్త్రి గారు

శ్లో. కమలాసన లలనామణి కమలాది నతాంఘ్రి పుల్లకమలే మే
విమలం కురుష్వ మానస కమలం సంసారకాననోద్విగ్నం. ౧

శ్లో. ఓంకారజాలలగ్నాం హ్రీంకారీం సర్వలోకజనయిత్రీం
శంకాకలంకహృదయో౽హం కుర్యాం వందనాన్యవేహి. ౨

౬౮

చూడికుడుత్త దేవి

శ్రీ ఖండేరావు రామారావు గారు

మ. దనుజారిప్రియ దివ్యపుష్పతులసీ దామార్పణైకాంత దా
స్యనిరూఢాశయభట్టనాయక సుధీ సంవర్ధితాత్యంశపా
వనభాస్వత్తులసీ వనాంతరమునన్ వైదేహిరీతిన్ జనిం
చినమాతల్లిని విష్ణుచిత్తతనయన్ సేవింతు నశ్రాంతమున్. ౧

మ. కలితాత్మీయ వచస్సుధారసఝరీ కల్లోలమగ్నాత్మయై
ఫలమందన్ హరిమోద మొందగ తిరుప్పావై ప్రబంధంబు భూ
స్థలిలో నానతి యిచ్చి దాసజనతా దౌర్గత్యముంబాపి భా
సిలుమాతల్లిని విష్ణుచిత్తతనయన్ సేవింతు నశ్రాంతమున్. ౨

మ. ఘననీలాశ్మ సమాత్మ క్రమకబరీ గంధాంకితోత్కృష్టమా
ల్యనవీనోజ్జ్వల సౌరభానుభవ లౌల్యంబొప్ప ధన్యోత్సహామం
చును దన్మాలికల్ కృష్ణుఁడందుకొనుటన్ చూడికుడుత్తాఖ్య గాం
చినమాతల్లిని విష్ణుచిత్తతనయన్ సేవింతునశ్రాంతమున్. ౩

మ. తనయందే దురితక్రియాచరణుఁడై దౌర్గత్యమున్ బొందివ
చ్చినకాకాసురు నాత్మనాథుపద రాజీవంబులన్ జేర్చిప్రో
చినకారుణ్యసతీమతల్లిని జగత్ప్రేమావహాపాంగ రా
శిని మాతల్లిని విష్ణుచిత్తతనయన్ సేవింతు నశ్రాంతమున్. ౪

౭౬
దేవీ స్తోత్రము

శ్రీ బండి వేంకటరామారెడ్డి గారు
అష్టావధాని

శా. నీహారాద్రిసుతా పితామహముఖానేకామరప్రార్థితా;
బాహానిర్జిత భీకరా సురవరవ్రాతా త్రయీసంస్తుతా
మోహాంధద్యుమణిప్రభాపటలితా మూర్ధేందుభారాజితా;
దేహార్ధాయితశంకరా సురనుతా దీవ్యత్సుధీవందితా. ౧

మ. అవతంసాయిత బాలచంద్రకళతో నాకాశకేశాళితో
నవకుందాంకురతారకాపటలితో నవ్యప్రభాస్ఫూర్తితో
నవనీకల్పకటిస్థలీభరముతో నభ్రోత్తరీయంబుతో
భవదీయాకృతి విశ్వరూపమటు సంభావింతునే నంబికా ౨

శా. ఓకల్యాణనిరీక్షణీ సకలినీ యో పాపసంహారిణీ
యోకాదంబ విహారిణీ గుణఖనీ యోంకారిణీ తారిణీ
యోకామప్రతిపంథిమూర్తిగృహిణీ యోచంద్రచూడామణీ
మాకాలంబన మీగదే త్రిజగతీ మాతా జగన్మోహినీ. ౩

మ. రతనాల్ గూరిచినట్టి హారములు లీలన్ తుంగ రంగత్కుచో
న్నతభాగంబున నాట్యమాడఁగ గళన్యాసాభిరమ్యక్రియన్
స్మితభావోజ్జ్వల వక్త్రచంద్రుఁడు ప్రకాసింపన్ నటద్భ్రూలతాం
చితవీక్షావినిబద్ధుఁజేసితి భవున్ శీతాంశుచూడామణీ. ౪

౨౦

సదాగతి

శ్రీ గజవల్లి హనుమత్కవి గారు

క. కొందఱు హరిహరవిధులను
  గొందఱుశక్తులను నింకఁ గొందఱుయోగీ
  ద్బృందముల సదాగతియని
  యందురునిను వీడియొక సదాగతి కలఁడే. ౧

సీ. నిక్కాక రుజనెప్డుఁ బొక్కెడుప్రజకీవ
      యర్థవ్యయములేని యౌషధంబు
  వేసవి సంజల వేళ తోటలఁగ్రుమ్మ
      రెడు దంపతులకీవ లేడికూన
  చింతాటవీభ్రాంతి చేతస్కులకునీవ
      శాంతిసద్మముఁజూప సరణిమాత
  తెఱపు మేడలను సుందరగవాక్షపుటిండ్ల
      మెలఁగు లోకముకీవ మేటిబువ్వ
గీ. అతిశిరోబాధలకు నీవ యమృతధార
  పీటికిని వాటి కననేల విబుధులెల్ల
  వాడిరి సదాగతిని జగత్ప్రాణుఁడనుచుఁ
  దగును భళి నీకయాపేర్లు తగు సమీర. ౨

ఉ. ఈకలి నెవ్వరైనసుఖమిత్తురు సన్ముఖులైన నిత్తురా
  వ్యాకులతన్న దావిముఖులైన భవత్క్రియ రూపమేలకో
  లోకమునం గనంబడు విరుద్ధముగా నెటు లన్నఁ జూడుమా
   సైకిలు నెక్కు నాగరిక సంఘముసాక్ష్యముగా ప్రభంజనా. ౩

౮౧

మాధవా

శ్రీ నేతి రామకృష్ణశాస్త్రి గారు

ఉ. శ్రీధరయాదవాంబునిధి శీతకరా కమలా మనోహరా
సాధుహృదబ్జ సూర్యవర చందనలిప్తశరీర గోపికా
గోధన గోప దుఃఖహర గోత్రధరా బలభద్రసోదరా
భూధవపూజ్య రారవడి పోషణసేయర నన్ను మాధవా. ౧

ఉ. నారదగానలోల కరుణారసపూర్ణ కటాక్షజాల స
త్కీర్తి విశాల ధామవర కేసరిరూప జితారి భీమదే
వారిసమూహ వైరి శరణాగతరక్షణశాలి గోపికా
వారిజనేత్రకామ ముని వందితమంగళధామ ప్రోవరా. ౨

చ. శతధృతివై సృజింపుచును సర్వ చరాచర విశ్వముఁ రమా
పతివయి ప్రీతితో భువన పాలనమున్గరుణించియీశ్వరీ
పతివయి యుగ్రరూపమున పంతమునన్విలయంబొనర్చియుఁ
శ్రుతులకగోచరుండవయి శుద్ధచిదాకృతి నందియుందువే. 3

౮౨

హరిస్తవము

శ్రీ పుల్లగుమ్మి అహోబలాచార్యులు గారు

సూక్ష్మచిదచిద్విశిష్టం దహరే ధ్యాయామి కారణం బ్రహ్మ
స్థూలచిదచిద్విశిష్టం విశ్వాకారం ప్రణౌమి తదభిన్నం ౧
భవదీయ భాషణరసం జ్ఞాత్వాయావదతి సారసజ్ఞేతి
అన్యాతు శకం ధ్వాదా పాతేతి వినిశ్చినోమి మమ హృదయే ౨
యం సంశ్రిత్య విరాజతి పశ్చాత్తేనైవ హాస్యతే లోకే
అధరో ద్విజాశ్రిత స్సన్ తారుణ్యే తేన హాస్యతే శ్రుణుత ౩

౮౩

రామవరా

శ్రీ వేంకటేశ్వరరావు దేశముఖు గారు

ఉ. నిక్కము దాఁప నేల మది నీపదపద్మము నమ్మినాఁడ నే
నెక్కడికేఁగువాఁడ మదినెవ్వరివేఁడుదు సార్వభౌమ యో
రక్కసిగండ భీమనుత రంగదరాతివిభంగ దీనునిన్
జిక్కుల పెట్టవద్దనుచుఁ జెప్పెద జానకిరామ ప్రోవరా. ౧

ఉ. కొందఱు యోగ మార్గమునఁ గొందఱు వేద విచారదృష్టిచేఁ
గొందఱు సాధు భావమునఁ గోరి భజింతురు నాదుభావముల్
కొందలమందు చుండ ముచుకుందన తెందుని భాస్య దేవకీ
నందన నన్నుఁ గావుమని నమ్మితి వేగమె నన్నుఁ బ్రోవరా. ౨

౯౪
శ్రీ వేంకటేశ్వరా

శ్రీ భట్టు అచ్యుతరాజు గారు

చ. అటమదియేను భిక్షుమునకై చరియించుటకుఁ బ్రయాణ మె
చ్చటికిఁ దలంచుకొన్నఁ గొనసాగఁగ నీయవు నిన్నుఁగూర్చి యే
మిట నపరాధినైతి నో క్షమించఁగఁబూని ఫణీశ్వరాద్రి వేం
కటరమణ ప్రభో యిఁకను గావుము లింగపురాచ్యుతాఖ్యునిన్. ౧

చ. తటుకున సత్కృపారసము దాలిచి నీ హృదయంబునందు నే
కుటిలము లేక యెప్పుడును గోరికలన్ ఘనభోగ భాగ్యముల్
ఘటనముఁగాఁగఁ జేసి కలకాలము నూనక గారుడాద్రి వేం
కటరమణ ప్రభో యిఁకను గావుము లింగపురాచ్యు తాఖ్యునిన్. ౨

౯౫
శ్రీ వేంకటేశ్వర చంపకమాలిక

శ్రీ రాజా వేంకట శ్రీనివాసరావు గారు

వరగుణరత్నహార నవవారిద నీలశరీర దివ్యసుం
దర జితమారమాముఖ సుధాకరబింబచకోరభక్తహృ
త్సరసిజసూర కాంచన నిశారసకిల్బిషదుష్టదూర శ్రీ
కరకరసంభృతారి దర ఖడ్గగదాధర శార్ఙ్గశూరభీ
కరపలలప్రసాద చయకాండవిదార భవాబ్ధిదార సం
గరనతధీర యోగి హృదగార విహారదురంత విస్ఫుర
చ్ఛరధిగభీర దీనజన సంఘ ఘనార్తినివార దుర్మదాం
కురపరిహార చారుతర గోపకిశోర భవాంబుజాత రు
ద్సురవరుతైన యీ పరమశోభనచర్య గణింపజాలరో
హారనుత శేషశైల సువిహార రమేశ్వర వేంకటేశ్వరా.

౮౬
జ్యేష్ఠాదేవీ స్తవము

శ్రీ కందాళ శఠగోపాచార్యులు గారు

చ. తలఁచితిఁ గొంతకాలము నుదారతకీర్తి గడింతునంచు హృ
ద్బలము నశించె మీఁద ముని భావముచే తప మాచరించగా
మొలఁగఁగ రక్తపాటవము మీ రెవిరక్తి ! స్వధర్మ వృత్తియే
సులభమటంచు జెప్పఁ విని స్తోత్రము జేసితిఁ బెద్దతల్లినిన్ ౧

ఉ. భావమునందు దేహమును భాగ్యము బందుగు లన్నదమ్ములున్
గావగలా రటంచు బహు కాంక్ష మెలంగక నిశ్చలంబుగా
దేవునినమ్మ మన్ననుడి దీరిచె సంశయ మాత్మకిప్పుడే
చావుదరిద్ర మెప్పటికి శాశ్వతమంచుఁ దలంచితక్కరో. ౨

ఉ. అంగనలెల్ల హేయముగ నారసి నవ్విరి గుడ్డపేలికల్
దొంగలు గూడ ముట్టుకొన దోసమటంచుఁ బరిత్యజించి రీ
సంగతిఁజూచి చుట్టములు చల్ది నొసంగిరి తొల్తనే కృపన్
మంగలితోడఁగూడఁ బని మాలి కృతార్థుఁడ నైతి సోదరా. ౩

౮౭
నా ఙెము

శ్రీ ఆకుల లక్ష్మీనారాయణ గారు

ఉ. శ్రీరమణీ మణీధవుని చిత్రవినిర్మల పాదపద్మముల్
కూరిమిభక్తి మీర మదిఁగొల్చి తరించుట లోకమందునన్
ధీరతయంద్రు కావున మదిందలపోయుచుఁ దత్క్రియార్థమై
పేరిమియత్నముల్ సలిపి వెన్నుని సన్నిధిఁ జేర నాఙెమా.



౨౨

వేణుగానము

శ్రీ నల్లాని చక్రవర్తుల వేంకటపెన్న రంగాచార్యులు గారు

ఉ. వ్రేళుల యంగుళీకములు వెన్నెలలోన వెలుంగ నందమా
మాళి మయూర పింఛము స మంజస మోహన రీతితోడ నాం
దోళన సేయ లేనగవు దోఁపగ మోమున నేత్రయుగ్మ సం
చాళనతోడ మోహనుఁడు చక్కఁగఁ జేసెను వేణుగానముల్. ౧

ఉ. అంబరవీథియం దనిమి షాంగన లబ్బుర మొంద భారతీ
తుంబురు నారదాదు లతి తుష్టిని శీర్షము లూప వృక్షరా
జంబులు లేఁ జిగుర్పొడమఁ జప్పున రాల్గరుగంగ వేణుగా
నంబును జేసెఁ గృష్ణుఁడు వినందగు భైరవి రాగ మాధురిన్ ౨

చ. విమల సుగంధ నవ్య సుమ వృక్షములందునఁ గీర చక్రవా
కములు వసించి చూడ నుర గంబుల మస్తకము ల్చలింప నా
కమున విరించి దేవతలు కౌతుక మొందగఁ జేసె వేణుగా
నమును ముఖారి రాగమున నందకిశోరుఁడు సుస్వరంబులన్. ౩

మ. మధుపంబు ల్మకరంద పానమునకై మందారపుష్పాళినిం
గదియంబోవక యాలకింప మదభృంగంబు ల్నినాదంబులన్
వదలన్ గ్రేపులు నాలమంద దరియింప న్వేణుగానంబు శా
రద రాగంబునఁ జేసె కేశవుఁడు సంరంభంబు శోభిల్లఁగన్. ౪

౮౯
రామచంద్ర స్తుతి

శ్రీ మేడిసెట్టి బృహస్పతి గారు

ఉ. శ్రీరమణీ మనోహరు విశేష వరప్రదు దీనబంధు నోం
కార సురూపు దైత్య రిపుఁ గంజదళాక్షు మహాత్ము భక్తమం
దారు సురేంద్ర వంద్యు వర తాపస మానసధాము దివ్యు నా
శ్రీరఘురాముఁ గొల్చెదను జిత్తమునం దనిశంబు భక్తిమై. ౧

గీ. దుఃఖముంగూర్చి మఱలఁ దోఁడ్తోడ సంత
సంబుఁజేకూర్చు చుండుమో సదయ హృదయ
నీదు మహిమంబుఁ గొని యాడు నేర్పుఁగలదె
రమ్య గుణసాంద్ర శ్రీరఘు రామచంద్ర. ౨

౯౦
విచారమేల!

శ్రీ ఆర్తినమ్మాళ్వారు గారు

చ. ప్రవిమలపాద రేణువున రాతిని నాతిగఁ జేసి యంతటన్
శివువిల్లుద్రుంచి మించి తగ సీతను మోహముతో వరించి తన్
గవిసిన నుగ్రభార్గవుని గర్వమడంచిన జీడికంటి స
ద్భవనుఁడు రామమూర్తి మనపాల గలండు విచారఁమేటికిన్. ౧

చ. సవినయభక్తిలక్ష్మణుఁడు జానకిఁగొల్వఁ విరాధుద్రుంచి స
త్కవులునుతింప దుష్టులను గర్వమణంచి జటాయుకప్పుడున్
ధ్రువముగ మోక్షమిచ్చి పరితోష మొనర్చిన జీడికంటి స
ద్భవనుఁడు రామమూర్తి మనపాలఁగలండు విచార మేటికిన్ ౨

చ. పవనజవాక్యపద్ధతి కృపామతితో రవిసూను నేలియున్
జవమున వాలినప్పుడును సంహారణంబొనరించి సేనతో
గవిసి పయోధిదాఁటి దశకంఠునిఁగూల్చిన జీడికంటి స
ద్భవనుఁడు రామమూర్తి మనపాలఁగలండు విచార మేటికిన్ 3

౬౧

శ్రీ అర్ధనారీశ్వరస్తవము

శ్రీ చంద్రమౌళి గారు

శా. శ్రీవిశ్వేశ్వర చంద్రమౌళిధర కాశీ వాససర్వేశ మం
త్రావిర్భావప్రసన్నరూపధనదార్తత్రాణపారీణబు
ద్ధి విద్యాదికవిత్వసత్పటిమవాక్ప్రౌఢిరత్వమైశ్వర్యముం
దేవబ్రహ్మణభక్తిముక్తులిడు దేవాయర్ధనారీశ్వరా. ౧

మ. వరకైలాసనివాసయీశ త్రిజగద్ వంద్యావిరాడ్రూపవ్యా
ప్తర సీజాంతరవాసభక్తవరదా సర్వేశత్రైనేత్రశం
కరమృత్యుంజయ కృత్తివాసహిమవత్ కన్యాప్రియాయంచునే
నోరిగల్ జేసిస్తుతింతునెప్డు సుమనోనమ్రదార్ధనారీశ్వరా. ౨

మ. బతిమాలఁబనిలేదు భూవిభుల నింబ్రార్థించినంజాలు స
మ్మతితోఁ శ్రీలనొసంగి బ్రోచెదవు సుమ్మా సర్వజీవాళుల
పతివై రక్షణసేయు దేవరవు త్వత్పాదంబులర్చింతుదు
స్థితి బాపంగదె తండ్రి దైవమ కృపాబ్ధీ యర్ధనారీశ్వరా. ౩

౯౨

హయగ్రీవ స్తుతి

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య
శ్రీమదభినవ రంగనాథ బ్రహ్మతంత్ర
పరకాల స్వాములవారు

విష్ణుం కృష్ణంయమేకం విదురపిబహుధాబుభుచ్ఛ్రితా వార్యవిప్రాః
స్రష్టావిస్రంసమాణః స్వమథసమదధాచ్ఛందసాంయేనదానాత్
కృష్ణంవిష్ణుంచజిష్ణుంకలయితురపియత్వంహితామాయురుక్తమ్
వాచాశ్లిష్టంవయస్తంహాయముఖమనుసందధ్మహేకింవృథాన్యైః- ౧

ఇన్ద్రోవృత్రం హనిష్యన్ సఖవరవితరం విక్రమస్వేతివిష్ణుమ్
సంప్రార్థ్యాతోహతారిస్తత ఉపజనితాంబ్రహ్మహత్యాంవ్యపోఢుమ్
సూక్తాభ్యాంయంపుమాంసంప్రతిష్ఠుతిమజుహోన్మూర్ధ్నిగంధర్వపణో
దేవానాంనామధారీసమమదృఢమతాదదద్వాచస్పతిస్తాత్. ౨

ఈశానాసర్వస్యా వాచోదేవీయదఙ్ఘ్రియుగధ్యాస్తే
కర్ణాటదేశభాగ్యంవాగీశ్వర ఏషమమమనోవిశతాత్. ౩

ఆచార్య పాదుకాశతకే:—

గురుపాదం రామపాదస్పర్శాదేకాశిలాఙ్గనాభూతా
పాషాణకాష్ఠభూతాః సర్వాఙ్గమయస్యమన్దమానన్దంత్వమ్. ౪

శిశుపాలశిరశ్ఛేత్తాకృష్ణఃపార్థాయసారముపదేష్టా
సారార్థానుష్ఠాతా శిశుపాలశ్రేయసేత్వదీశానః ౫

౬౩
శ్రీ రా మ స్తు తి

శ్రీ విద్వాన్ పండిత శిరోమణి అచ్చినరసింహాచార్యులు గారు

సీ. శ్రీరంగనాథుండు శ్రితజనపోషుండు
కామితఫలదుండు కారణుండు
వేదాంతవేద్యుండు వేదహర్తృహరుండు
భావజజనకుండు భాసురుండు
బ్రహ్మాదిసేవ్యుండు పరమ కల్యాణుండు
శేషాహిశయనుండు చిన్మయుండు
నారద పూజ్యుండు నాగారి వాహుండు
నతలోక రక్షుండు నక్షరుండు
గీ. వారిజాక్షుండు శ్రీరమా వల్లభుండు
పద్మదళ నిభనేత్రుండు పావనుండు
శేషశయనుండు ప్రహ్లాద పోషకుండు
మిమ్ము నెల్లర రక్షించు మించువేడ్క.

౬౪
దే వ స్తు తి

శ్రీ గుండా కేశవులు గారు

గీ. దైవమా నీమకృపలేక ధైర్యమెల్ల
సడలఁ గృశియించుచుంటినీ సమయమందు
నాదుకొనరావదేల నా యార్తిఁబాప
నార్తజనరక్ష సర్వ లోకాధినాథ. ౧
గీ. సత్యమైనట్టి వైరాగ్య సంపదలను
గరుణతోనిచ్చి కాచెడి గురుఁడవనుచు
నమ్మియుంటినినిన్ను నా నెమ్మనమున
భక్తజన పారిజాత సద్భద్రమూర్తి. ౨

2

సహజదశ ప్రపంచ



౬౫

శ్రీకృష్ణ బ్రహతంత్ర పరకాలస్వామి ప్రశంస

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య

శ్రీ వాగీశబ్రహ్మతంత్ర పరకాలస్వాముల వారు

శ్లో॥ అతిపాతకిలంకాధిపసంసర్గసమేధమానకలుషభరం
శోధితవాజ్జ్వరవహ్నైఃసోఽయంజగతిజయతిరఘువీరః ౧

శ్లో॥ వ్యాకర్త్రీ బహుధాభవేయమితియాసంకల్ప్యనామ్నాసమం
రూపంజీవశరీరకేణకరణేనానుప్రవిశ్యాత్మనా
తస్మాత్సర్వపదాభిధేయసుకృతంసైషాపరాదేవతా
భూయాన్మేకరుణావశీకృతమనాస్తత్త్వార్థసంపత్ప్రదా ౨

శ్లో॥ వైష్ణవ్యాఽపాంగస్పృత్యాసమధిగతమహాసత్త్వరాశిప్రభావైః
ప్రాప్యాయత్పాదపంకేరుహయుగళసిధిధ్యానాకల్పవల్లీ
దుర్వాద్యారబ్ధగర్వప్రలపితకుహనాయుక్తివిచ్ఛేదనాయ
శ్రీకృష్ణబ్రహ్మతంత్రాగ్రిమపదపరకాలార్యవర్యంశ్రయేతం ౩

శ్లో॥ యత్పాదాంభోజతీర్థామృతరసకణికాసేవనాదేతిలోపం
పాపంసంసర్గలబ్ధంనిజమపిచయునఃకాయవాగాదిమూలం
తానేతాన్స్పృహయాస్యాఖిలజనదురితధ్వంసనాయావతీర్ణాన్
శ్రీకృష్ణబ్రహ్మతంత్రాదిమపదకలిజిద్దేశికేంద్రాన్ప్రపద్యే ౪

శ్లో॥ శ్రీకృష్ణబ్రహ్మతంత్రోత్తమకలిమథనానుగ్రహప్రాప్తవిద్యా
వైశద్యేనాత్తగద్వాలనగరమహిపాస్థానధర్మాధికారాత్
ధర్మ్యామావిష్కృతాంద్రాక్కృతిమిహనరసింహార్యవర్యాత్సు
దేతాంనిష్పక్షపాతాదురితవసదవాన్సజ్జనాన్సజ్జయంతుధీంద్రా

౬౬

శ్రీ కర్మచంద్రోదయము

కవికేసరికిశోర అవధానకుశల
శ్రీ ఆచి వేంకట నృసింహాచార్యులు గారు

సీ. న్యాయవాదాస్త్ర విద్యాభ్యాస మొనరించి
కృతకృత్యుఁడౌ రాజ కీయవేత్త
కకినోవ వాసదీక్షలచేత నాత్మీయ
యౌవనంబును గన్న యోగికుండు
హరిజనాభ్యుదయ పుణ్యాంభోజ పుంజ వి
కాసంబు నేసిన కర్మసాక్షి
పత్నీసుతాలయ పశు ధనాదికము ను
దాసీనతఁ జూచు త్యాగి యతుఁడు
గీ. భూరి భూమిమాతృ ఋణ విముక్తి కొఱకు
బంధనాలయావాసి యా భాగ్యశాలి
ధన్యమోహన దాస చైతన్యమూర్తి
కర్మచంద్రుఁడు బొడిచె లోకము సుఖింప. ౧
సీ. తల్లిదండ్రులకు విశంతుపుత్రీపరి
తాపంబు గాంచుకే ధర్మసరణి
జాతిమతాది వైషమ్య వివాదముల్
వృద్ధిగావించుకే విద్యమహిని
దీనజనాళివిహీన పరిస్థితుల్
గనుచుంటయే యధికార విధియు
నంగనామణుల విద్యావాప్తి ప్రతిబంధ
కోపాయ చింతయే యుక్తిఫలము
గీ. టంచు జనులను వంచించి హాయిగాను
వాసిఁగాంచితి వింధాక నోసనాత

నాంధకారమా! యిప్పుడు నీ యంత్యకర్మ
చంద్రుఁ డుదయించెఁ దిన్నఁగా జాఱుకొనుము. ౨

సీ. కటిమాత్ర వస్త్రవైఖరి విశేషమె కాని
 నాణ్యమా వారవాణంబు కాదు
రాటంబుపైన దారంబుదీయుటె కాని
 నవ్యకార్మిక విధానంబు కాదు
క్షురితశిరోజప్రచుర శీర్షమె కాని
 చలలసచ్చూర్ణ కుంతలము కాదు
స్థవిరతాక్రాంత విచార వేషమె కాని
 యౌవన పీనావయవము కాదు

గీ. క్రిందు మొగముతోఁ జింతిలు క్రియయె కాని
స్వైరితా జీవికా విలాసంబు కాదు
కాని యిదియేమి మహిమమో కర్మచంద్ర
రీతియే భారతీయుల నీతియయ్యె. ౩

సీ. తన వస్త్రధారణంబున భాఁతిమాత్ర
 తుదిలేని స్వాస్థ్య సంపదభజింపఁ
దన సత్త్వభావ సదాగతి పెంపున
 శత్రుభూరుహ తతి సంచలింపఁ
దనదు దీనావనోద్యమమున నిఖిల హైం
 దవజాతి భువి మహోన్నతి వహింపఁ
దన దయాశాంతి సత్యములకు దేశారు
 లధిక పశ్చాత్తాప మనుభవింపఁ

గీ. దన విభూతియు సేతు శీతనగ మధ్య
ధరణి రంగస్థలంబునఁ దాండవింపఁ
గర్మ చంద్రోదయంబయ్యె గాంధివంశ
జలధి నీమహాత్మునికగు జయము సతము ౪

౬౭

రామేశ్వర ప్రశంస

శ్రీ హూణదుర్గం శ్రీనివాసరాఘవాచార్యులుగారు

సమ్యక్షోణ్యాముల్లఘట్టునామనిగిరౌ యః ప్రాదురాసీత్పురా
తత్త్రాదృగ్వనపఙ్క్తి రాష్ట్రికుశలాధానాయమానాయకః
రమ్యాం పుష్కరిణీంవిధాయవితతాం తత్ప్రీత యే తద్గిరౌ
మాసే కార్త్తికకేమహోత్సవమపిప్రావర్త్తయద్వార్షికమ్ ౧

అసౌదిక్పాలాళీమకుటమణిపాళీసఖయశా
విశాంనేతాహ్యేతాదృశఇహనభూతోనభవితా
ఇతిశ్లాఘ్య ఽ సర్వప్రగుణగుణ వన్మాన్యచరితో
వశీనానాభాషా లిపివచన లేఖాతి చతురః ౨

ప్రసన్నాత్మానిత్యంవిలసదసదృక్శౌర్యమహిమా
క్షమాశాలీకాలీకృతరిపుజనాలీకఫలకః
దయాదాక్షిణ్యశ్రీనయవినయవిజ్ఞానజనిభూః
ప్రభూణాంమూర్ధన్యస్సుమతిరతిధన్యస్సురసవాక్ ౩

ప్రభుత్వేతారుణ్యేఘనకనకరత్నాదివిభవే
మహోద్దామేసత్యప్యనధిగతగర్వాఙ్కురకథః
గభీరోఽదారాత్మాకులసముచితాత్యద్భుత గుణో
ల్లసద్భూమారామేశ్వరధరణిపాలోవిజయతామ్. ౪

౬౮

శివాజీ ప్రశంస

శ్రీ కో. క. అణ్ణా. సంపత్కుమారాచార్యులు గారు

సీ. ఎవ్వానిశకమందు హిందూమతంబున
జాతీయవైరముల్ సక్కఁబడియె?
నెవ్వానిశకమందు హిందూమతంబున
నరవిక్రయముగూడ నురుమఁబడియె?
నెవ్వానిశకమందు హిందూమతంబున
వర్ణాశ్రమాచారవసతినిలిచె?
నెవ్వానిశకమందు హిందూమతంబున
గోబ్రాహ్మణులభక్తి కొమరుమిగిలె?
గీ. నతఁడు రాజన్యలోక చూడావతంసుఁ
డనఘుఁ డార్యుఁడు ధైర్యశౌర్యాఢ్యుఁడనఁగఁ
బొగడఁబడియెడి సద్గుణభూషణుండు
శ్రీశివాజీమహారాజశేఖరుండు. ౧

సీ. పరమతాభిమతంబుఁ బ్రకటింపయవనుల
గోరీలెనేటికి గొప్పసాక్షి
పరభామలఁ మాతృభావంబుతోఁజూడ
ఛత్రపురనవాబు పుత్రిసాక్షి
దానధారనుఁదెల్పఁ దనమహారాజ్యమ్మ
యతికినొసంగినాఁడనుటసాక్షి
గోసంఘములయందు గొప్పప్రేమనుజాట
ధర్మశాలలవన్ని తగినసాక్షి
గీ. సాక్షులింకేల? సజ్జనాచారసరణి
ధర్మమూర్తి యటన్న సద్యశమొకండె

దిక్కులన్నింట నిక్కుచుఁ బిక్కటిల్లఁ
దక్కువేమి శివాజీకి ధాత్రిలోన. ౨

సీ. వ్యాయామసంఘపుఁ బద్ధతుల్ జనులకు
విరివిగా నీవకా కఱపినావు
ధైర్యశౌర్యాదిసద్గుణముల నభివృద్ధి
నొందుటకీవకా యొజ్జవైతి
పరరాజబలగర్వ భంజనమార్గమ్ము
నీవకా జనులకు నేర్పినావు
స్వాతంత్ర్యసాహస సాధనసంపత్తిఁ
గాంచుటకీవకా కారణంబు

గీ. అరయనన్నింటికాదర్శమగుదువీవ
నిన్నుఁ బోలినవ్యక్తులే సున్నసుమ్ము
పరమపావనచారిత్ర! భరతపుత్ర!
శ్రీశివాజీమహారాజ! సిద్ధతేజ!! ౩

గీ. కడుపుకూటికి నెండతో కాళులొత్తి
జీవయాత్రలఁ గడపుచుఁ జేవఁ దక్కి
మడియుచున్నారు నరశరీర మాత్రులగుచు
భారతాంబిక దౌర్భాగ్య భరముకతన. ౪

చ. నరపతిలేని రాజ్యమటు నాథునిఁ బాసిన నాతికైవడిన్
వరశశికాంతివీడిన విభావరిచందముగాఁగ నేఁడు దు
ర్భరమగుశోకవార్ధిఁ బడివందురుచున్నది భారతాంబ శ్రీ
వరదుఁడ! వేగఁ బంపుము శివాజినిఁ గ్రమ్మఱ దుఃఖమారెడిన్.

౬౬

నీలకంఠ గురువు

శ్రీ రంగధామ నాయుడు గారు

గీ. జాతిభేదము నెంచక జనులకెల్ల
పరమ తత్త్వోపదేశంబు గరిమతోడఁ
జేసి సంతుష్టి నిచ్చిన సిద్ధపురుష
సచ్చిదానంద గురుమూర్తి చారుకీర్తి. ౧

గీ. బుద్ధిమాంద్యతచే నిన్నుఁబూజ్యుఁడనుచు
మదిని నెంచక సామాన్య మానవునిగ
నెంచి మెలఁగిన నన్ను మన్నించవయ్య
సచ్చిదానంద గురుమూర్తి చారుకీర్తి. ౨

గీ. సతిసుతాదులఁ బోషింప జన్మమెల్లఁ
గడిపివైచితి నిఁక సూక్ష్మకాలమేను
గేలు ముకుళించి ప్రార్థింతుఁ గృపనుజూడు
సచ్చిదానంద గురుమూర్తి చారుకీర్తి. ౩

గీ. సకలశాస్త్ర పురాణముల్ సదువనేమి
జ్ఞానసంపత్తి ప్రాప్తంబు గలుగదయ్యెఁ
బ్రాపుఁజేరితి గతిచూపు ప్రణుతిసేతు
సచ్చిదానంద గురుమూర్తి చారుకీర్తి. ౪

గీ. పూర్వ సుకృతంబుచేనీదు పూజ్యమైన
పాదదర్శన లాభ సంప్రాప్తి కలిగె
మనసు చపలతలేనట్లు మనుపుమయ్య
సచ్చిదానంద గురుమూర్తి చారుకీర్తి. ౫

౧౦౦
రామానుజ ప్రశంస

శ్రీ గోవర్ధనం నారాయణాచార్యులు గారు

శ్లో. తవపదాంబుజంతత్వదర్శనం భవమహాంబుధేర్భ్యప్రతారకం
భువనసుందరంభూరిదానదం భవతునోయతేర్భావుకప్రదం.
శ్లో. యతిపతేర్వచోయస్మ్యక్షేస్థితం పతితపావనం పావకర్సనం
తతపరంపదంతత్క్రేస్థితం మతిమతాంమతంమన్మహేద్యతత్.
శ్లో. కనకకుండలం కాయవాసనం జనకకేశవంజైనశాసనం
ఘనకమండలుంఘాతిసౌగతం వనరుహేక్షణంవచ్చ్యహంయతిం.
శ్లో. వదయతీశ్వరం వాఞ్ఛితార్థదం సదయమన్వహంసారసాననం
పదసరోరుహంపద్మలోచనం మదనసుందరం మాధవప్రియం.
శ్లో. చరమసారదం చారువిగ్రహం పరమతాహిరాట్పన్నగాశనం
కరకుశేశయంకల్మషాపహం స్మరయతీశ్వరం సాత్వికంముహుః.

౧౦౧
మాణిక్యప్రభుగురువు

శ్రీ ఖండవల్లి నరసింహ శాస్త్రిగారు

శ్లో. దూరీకృతైవణీకస్స్వీయ యశోవ్యాప్తనిఖిలధరణీకః
ముఖనృత్యద్వాణీకోజయతి శ్రీగురువరేణ్యమాణీకః ౧
శ్లో. శ్రీమన్మాణీకగురోయస్మాకపదాంబుజాతరజఆప్తేః
అరిజనకాజనస్యప్రభవతిఖలుచిత్రమేతదిహజగతి. ౨
శ్లో. అపూర్వోమార్తండశ్శ్రితజనహృదాభ్యన్తరతమః
పరిచ్ఛేత్తానక్తందివమవికలస్వచ్ఛసుషమః
సదానద్భృందస్యప్రసృజతిమహానన్దమతులః
కలిప్రీతిస్థానంజయతిభువిమాణీకనగరే. ౩
శ్లో. మార్తండమాణికగురోశ్చరణాబ్జయుగ్మ
మాపన్నతారకమితిప్రవదన్తిసంతః
యుక్తంయదేతదమలాంఘ్రిసమాశ్రితానాం
సంఘోపిసంవహతితారకతాంనఖానామ్. ౪

౧౦౨
బమ్మెర పోతన

శ్రీ భవానిసింగ్ ఠాకూర్ గారు

మ. సరసంబుల్ సహజంబు నౌకవితయల్ జాల్వట్టియాంధ్రావనిన్
విరియన్ బారిన వెల్లువన్ బరఁగనీ విశ్వంబుభక్త్యంకుర
స్ఫురితంబై తనరారె నేశిఖరి నాపోతన్నయన్ బర్వతం
బరరే! చూడు నిజాము రాష్ట్రమున నెట్లానందముల్ గొల్పునో. ౧

ఉ. పండితశేఖరుండు కవి పట్టపురాజు గుణప్రకాశమా
ర్తాండుఁడు పోతనార్యుఁడు కృతార్థుఁడు తద్వదనప్రభూతని
ష్కుండనచోఝురిన్ దొరలు గండశిలల్ వలె నుద్ధృతోక్తులు
ద్దండత రానెవండచటఁ దాళితరింపఁగ శక్తుఁడిమ్మహిన్. ౨

చ. నిరుపమభక్తిపూరవర నిర్ఝరిణిం బడి యీదులాడు నీ
శ్వరగుణవర్ణనప్రకట వైఖరి విస్మృతిఁ జెందు మేనలం
కరణము లూన్చుచోఁ దనకుఁ గల్గిన యర్థము లుబ్బచిత్తుఁడై
పరిపరి వెచ్చపెట్టు నటువంటి మహాత్ము నుతింపశక్యమే. ౩

మ. జననం బందితి వోరుగల్ నగరి నైజాంరాష్ట్రమే కాక పా
వనమయ్యెన్ భవదీయజన్మమునఁ బ్రాక్పాశ్చాత్య లోకంబునిన్
వినుతిన్ జేయుటచేఁ ద్వదీయకవితా విఖ్యాతి నేభారతీ
యుని చిత్తంబు సగర్వమై వెలుఁగఁ దత్యుచ్చైఃప్రభావంబునన్ ౪

మ. నుడులా ముత్తెపుఁ బేరులై తనరఁ జెన్నున్ గాంచు సింగారపుం
బొడులా మేలిమిసొమ్ములై వెలుఁగ సొంపుల్ నింపు మేలౌ గొనాల్
మడుఁగుల్ వోలె నెసంగఁ బల్కు చెలువన్ మన్నించుచున్ బెంచితే
కడు ప్రేమంబునఁ దెల్గుమన్నియలకున్ గన్నెత్తగాఁ బోతనా. ౫

౧౦౩

రామరాజ భూషణుఁడు

శ్రీ అంబటి లక్ష్మీనృసింహరాజు గారు

సీ. రామరాజాస్థాన రత్నమీ వౌటచే
రామభూషణుఁడన్న నామమలరె
రసకవిత్వంబుతో రంజైనసాహిత్య
రసపోషణుఁడటన్న వసతిగల్గె
బహునృప బహుమాన పటిమచే నిరుపాధి
కైశ్వర్యయుతుఁడన్న యశముగల్గె
ధారణా పాండిత్య తత్వమబ్బుటచేత
శారదామూర్తియన్ బేరుగల్గె
గీ. వసుచరిత్రప్రబంధంబువంటి కావ్య
మొకటిఁజూచెదమన్న నేఁటికినిఁగలదె
యద్వితీయంబు నీ కవితాతిశయము
రామరాజ విభూషణ నామసుకవి. ౧

శా. కర్ణాట క్షితిపాల రామధరణీకాంతానుకంపారసో
దీర్ణప్రాపిత రత్నహారహయదంతిగ్రామ రాట్ప్రీరసా
వర్ణాంచన్మకుటాభి భూషణకళావాల్లభ్య సత్కారముల్
వర్ణింపన్ వశమే చతుర్విధకవిత్వ ప్రౌఢ నీ పుణ్యముల్. ౨

క. మీయప్పటి సన్మానము
మీయప్పటిరాజవరులు మీజీవనముల్
మాయందుఁగల్గియుండిన
బాయక కవులెల్లఁడఁగనఁ బడరిమహాత్మా.

౧౦౪

పోతనామాత్యుఁడు

శ్రీ దేవులపల్లి వేంకటాచలపతిరావు గారు

క. కవులకుఁ దలమానికమై భవబంధంబులను ద్రుంచు భాగవతంబున్
దవిలిరచించితి తెనుఁగున భువినీకిఁక భవములేమ పురుషవతంసా.

చ. కొండఱు రెడ్డిరాజులును గొందఱు వెల్మవజీరులున్మహా
నందముతోడ నీకృతికి నాయకునన్నొనరింపుమంచు ని
ర్బంధము సేయఁగా వినక పంకజనాభునకే యొసంగి సం
బంధముద్రెంపుకొంటివి నృపాలురతోఁ గృతివయ్య పోతనా. ౨

ఉ. హాలికుఁడంచు నిన్ను బరిహాసముగొందఱు సేయ "సత్కవుల్
హాలికులైననేమి గహనాంతరసీమలఁ గందమూలకౌ
ద్దాలికులైననేమి" యని దార్ఢ్యముతోడుత బల్కినట్టి నీ
శీలము నెన్నఁగాఁ దరమె శిష్టజనాధిప పోతనాధిపా. 3

ఉ. ఆఁకలిబాధచేత నడయాడినయాలును బిడ్డలందఱున్
వీఁకదొలంగిపోయినను వేమరుబందుగు లెంతచెప్పినన్
నీ కమనీయదీక్ష విడ నేరవుఱేలను గొల్వఁబోవు వ
హ్వా కలరే కవీశ్వరు లవారిక నీకిలసాటి పోతనా ౪

మ. పదలాలిత్యము, భావవైభవము, సత్పాత్రౌచితుల్ వ్యర్థపున్
బదరాహిత్యము, సత్ప్రబంధరచనా పారీణతల్ భక్తి సం
పద నీకావ్యమునందుఁ గా కపరికింపన్ గల్గునే యెందు, దో
హదముల్ గూర్చితివయ్య భారతి కమేయప్రజ్ఞతన్ బోతనా ౫

౧౦౫

ఘటబ్రహ్మ

శ్రీ సిద్దప్ప రాజయోగి గారు

సీ. కులముగుండబ్రహ్మ కులము మాయదివినుఁడు
బంకి రేగడిఁ దెచ్చి పరగఁద్రొక్కి
సారెపై మన్నేసి చవురంగకఱ్ఱతోఁ
ద్రిప్పి కుండలు వాని దీక్షతోడ
గుంటలోపలఁ బెట్టి గుణముతోడ జరసి
కుండరూపముఁ జేసి యెండఁబెట్టి
కర్మంపుటావానఁ గాలఁబెట్టియువాని
జనులకిచ్చితినయ్య జయమునొంద
గీ. కర్మచేఁగుండ బ్రహ్మముగాఁబడియె
ఎంచిచూడ నాకులంబెచటలేదు
వినుఁడి మాయప్పసిద్దప్ప విహితుఁడప్ప
కనుఁడి కరమొప్ప కవికుప్పకనకమప్ప. ౧

సీ. వేమనార్యునిఁబోలు విజ్ఞానియును లేఁడు
కాళిదాసునఁబోలు కవియు లేఁడు
పోతులూరయ్యంతె బోధకుండును లేఁడు
సిద్దప్పయంతె శిష్యుఁడును లేఁడు
ఘనకబీరునఁబోలు కనినదాసుఁడు లేఁడు
సుమతితో సరిబోలు సుమతి లేఁడు
రామదాసునఁబోలు రాజయోగియు లేఁడు
తల్లిదండ్రులఁబోలు ధనము లేదు.
గీ. ఘటముకంటెను వేఱైన మఠము లేదు
ఆత్మకంటెను వేఱైన హరియు లేఁడు
వినుఁడి మాయప్ప సిద్దప్ప విహితుఁడప్ప
కనుఁడి కరమొప్ప కవికుప్ప కనకమప్ప. ౨

౧౦౬

యాదవ ప్రబోధము

శ్రీ జి. యం. దేవీప్రసాదు గారు

సీ. విశ్వమంతటమహా వినుతమౌ యాదవ
వంశంబు నిలఁబెట్టి వరలె నెవఁడు
కాఁపింటిబిడ్డఁడై దాపుఁజేఁరగవచ్చి
యల్లుఁడై దేవుఁడై యలరెనెవఁడు
ఖడ్గతిక్కనస్నానఘట్టాన పసుపుంచు
దుర్విధిఁగూర్చిన దొడ్డయెవఁడు
ఆహ్లాదకరమైన యక్షగానాదుల
రచియించిసత్కీర్తిఁ గ్రాలెనెవ్వఁ
గీ. డట్టికృష్ణుండు, మైలారు నధిపుఁడైన
కాటమవిభుండు యాదవ కవివరుండు
గలరు వేల్పులు శూరులు కవులుచాల
యాదవా! మేలుకొనుము నీయాత్మఁదలచి. ౧

చ. భయపడి కంస భూపతికిఁ బారినయాదవు లెల్లగోవులన్
బ్రియమునఁ బెంచఁగా జనులు పిల్చిరి గోపక గొల్లలంచు సం
దియమిసుమంతయుం గలదె దేవగిరిన్ మఱి ద్వారసీరధిన్
జయజయ నాద ముప్పతిల నల్పిరి రాజ్యము గాదె యాదవా, ౨

మ. బలిమై పోయెను గోలకొండకొక గోపాలుండు మండాదిలోఁ
బొలియన్యోం దురమందు వేరొకఁడు గోపుంజంబుకై యిట్లుభూ
తల మందెక్కుడు స్వామిభక్తికయి కాదా ప్రాణమర్పించి స
త్ఫలముంగీర్తినిఁ దెచ్చిరీ తెగకు సద్భావంబుతో యాదవా. ౩

౧౦౭

మహాకవి కాళిదాసు

శ్రీ శ్రీరాముల లక్ష్మీనారాయణ గారు

చ. పలుకుల యందు మార్దవము భావములందు విచిత్రభంగి వ్య
క్తుల కథనంబు నందు రసగుంభనముం రచనాక్రమంబు నం
దలఘుతరప్రశక్తి చెలువారఁగఁ గబ్బము లల్లి కీర్తిమై
చెలఁగిన కాళిదాస కవిశేఖరు పాదము లాశ్రయించెదన్. ౧

ఉ. అల్లికలందు వర్ణనములందుఁ గథాంశములందు భవ్యభా
వోల్లసనంబు నందు నొడయండయి సంస్కృత వాఙ్మయంబు రా
జిల్లఁగఁ జేసినట్టి కవి శేఖరభూషణుఁ గాళిదాసునే
నుల్లమునం దలంతు సరసోజ్జ్వల నవ్యకవిత్వసిద్ధికిన్. ౨

ఉ. లేరె కవీశ్వరుల్ ధరణి లెక్కకు మిక్కిలి గాఁగవారిలో
నేరయినన్ గవిత్వమున నిప్పటికేనియుఁ గాళిదాసునిన్
మీరఁగఁ జాలిరే రస సమృద్ధియు, భావ సమృద్ధిగల్గి యొ
ప్పారిన కాళిదాసకృతు లాంధ్రజగత్తునఁ బెంపుఁగాంచుతన్. ౩

గీ. తెలుఁగు కవితయందుఁ దిక్కన్న నేర్పరి
దైవభాషఁ గాళిదాసు ఘనుఁడు
ప్రకృతి వర్ణనమున భరతవర్షమ్మున
కాళిదాసుజోడు కానరాఁడు. ౪

౧౦౫
గురుప్రణతి

శ్రీ ఇబ్బనూరు చంద్రయ్యగారు

సీ. శ్రీదస్వ శేడీడ్యసుట్ భ్రీద్యభేద్ధ్వ్యవా
డ్బ్రీధ్న ధ్రగ్ధ్వారిధన్వి భర్మకుధ్రి
కుంభీధ్ధతిజసింధు కుంభరుద్ధరు ద్విష
చ్ఛంబదంష్ట్రౌఘాద్రిజంభదుస్స్య
స్వభ్రేభ భేట్కృభుక్స్వఃగీడ్వ్యషత్స్వర
ధకృస్సహాచ్ఛ్రిద భృద్ధంజహూక
విశ్వసృట్ ఛీష్ణరదృవిశ్వేడ్గునేట్కృభ్రూ
డేహార్వగేరాడ్జ గేడ్జజాని
గీ. కంధిభూణీరమేచకకంధరాహి
జాలఫణపతిశ్చందన జాహరంగ
పాణిమానీంద్రహృత్పద్మబంభరనిభ
మల్లికార్జున శ్రీశైలమామిడీశ.

౧౦౬
మహారాజా
సర్ కిషన్‌ప్రసాదు బహద్దరుగారు

శ్రీ పైడికంటి వేంకటసుబ్బారావుగారు

శా. శ్రీనైజాంప్రభు మన్ననల్వడయుచున్ క్షేమంబులన్గూర్చుచు
స్వీనత్వంబును బాపుచొప్పరయుచున్నేర్పంతయున్జూపుచు
న్నానాసౌఖ్యములిచ్చి రాజ్యమునుమహానైపుణ్యమున్గావ నీ
కేనిత్యంబగుఁగీర్తి జెల్వగుఁగదా! కృష్ణప్రసాదాధిపా. ౧
మ. ప్రతిభావంతునకున్ నిజాంప్రభునకున్భాసిల్లగామంత్రివై
మతిమంతుండవునీవు గల్గనల ధర్మంబందు గంధంబు రీ
తితగన్ దుల్యములేని సత్పథము వర్తింపంగ సత్కార్యస
త్కృతులన్దక్కువలేదు మాసుకృతమే కృష్ణప్రసాదాధిపా. ౨

౧౧౦

ఆచార్య ప్రశంస

శ్రీ నేరళ్ల వేంకటాచార్యులుగారు

శతావధాని

క. కారి మహనీయునకు సుకు
మారుండై చింతతోరిచె మధ్యంబందున్
గూరిమితోఁ దిరువాయ్ముడి
సారంబును దెలిపినట్టి శఠరిపుఁ దలంతున్ ౧

సీ. పూర్వమునందు సంపూర్ణ ఫణీంద్రుడై
శ్రీహరిశయ్యగాఁ జెలగినారు
త్రేతాయుగంబున ఖ్యాతిగా రామసో
దరులయి వైరులఁ దరిమినారు
ద్వాపరమునహల ధరులయి శ్రీకృష్ణ
పూర్వజులనకీర్తిఁ బొందినారు
కలియుగంబున మహాత్కాషాయవసనత్రి
దండయతీంద్రులై దనరినారు

తే. గీ. సకలపాషండులను ద్రోయఁ జాలినారు
నియతవైష్ణవమతముల నిలిపినారు
శ్రుతితతులకు సదర్థముల్ సూపినారు
స్వామి రామానుజా నీకు ప్రణతి శతము. ౨

[౧౬౬] శ్రీ నల్లంతిఘుల్ చక్రవర్తుల తంయూల
లక్ష్మీనృసింహాచార్యులుగారు

శ్రీ తెలకపల్లి రామచంద్రశాస్త్రిగారు

శ్రీ యం. రామకృష్ణా రావుగారు

శ్రీ కో. క. అణ్ణన్ సంపత్కుమారాచార్యగారు

౧౧౧

ప్రథమ రామేశ్వరరాయ ప్రశంస

శ్రీ అమరచింత రామచంద్రకవి గారు

సీ. శ్రీజనంపలి కులక్షీరాబ్ధి జనియించి
కంజారి సంపూర్ణ కళలమించి
కకుబంతములనెల్ల ఘనకీర్తిఁ బరగించి
సామంతజనసంస్తవముగాంచి
చాతుర్యమొప్ప భూచక్రంబు పాలించి
దిగ్విజనంబుల నెల్ల ధిక్కరించి
వినుతగు నాఢ్యుఁడై విబుధులఁ బోషించి
సద్ధర్మశీలఁ బ్రసిద్ధిగాంచి
గీ. అతఁడు పొగడొందు భూమండలాంతరాళ
రమ్య వనపతిఁ బట్టణ రాజ్యమునకు
రాజితాకార రామేశ్వర క్షితీంద్ర
చంద్రుఁడలరెను గాంతి నిస్తంద్రుఁడగుచు. ౧

సీ. ఒకచెంత విబుధులౌ యుర్వీసుర శ్రేణి
రమణీయ ధర్మమార్గములు దెలుప
నొకదండ సుకవీంద్ర నికరంబు లనవద్య
గద్యపద్యార్థఁ సద్విద్య లెనయ
నొకమొర నత్యంత సుకుమార గణికాంబు
జాతాస్య లభినయ ఖ్యాతిఁజూప
నొకదారి సన్మంత్రి నికురంబమనువంద
నప్పటప్పటికిఁ గార్యములు దెలుప
గీ. సకలకకుబంత కీర్తిరాణి కరదత్త
మందసం బనవెలసె భూమండలమున
రమ్య గుణసాంద్ర రామేశ్వర క్షితీంద్రుఁ
డదరె! భూలోక దేవేంద్రుఁ డనఁగఁదనరె. ౨

౧౧౨

ఆలా వేంకట నారాయణ రెడ్డిగారు

శ్రీమతి లక్ష్మీబాయిగారు

ఉ. దారసుతాదివర్గములు తల్లడమల్లడమందుచుండగా
భూరిసుహృజ్జనాళి మదిఘోరనిదుఃఖము నొందుచుండగా
మీరిటనున్కిమాని పర మేలుటకేగితిరయ్య నిత్య స
త్సూరిజనంబులో నధిక శోభవహించితిరయ్య నాయనా ౧

చ. పరమపవిత్ర సత్యపరి పాలనసక్త జనానురక్త సుం
దరతరగాత్ర వైష్ణవ మతాగమవేత్త పటంచుఁగీర్తి ని
ద్ధరణిఁబొంది రెడ్డికుల ధాములు ఘోరనికుందుచుండగాఁ
బరమపదంబుఁ గన్గొనెడి భాగ్యముగంటివి కాదె నాయనా. ౨

మ. శరణంబంచువచించు శత్రుసమితిన్ శీఘ్రంబుగాఁ బ్రోచితాఁ
పరనారీమణులెల్లఁ దల్లులనుచున్ భావించి రక్షించితా
గురుపాదంబులు నాత్మలోఁ దలఁచుచున్ గోరక్షగావించితా
ధరనీరూపము నేటితో ముగిసె నా దైవాజ్ఞ యోనాయనా ౩

గీ. శ్రీకరంబగునింబాద్రి శ్రీనృసింహు
పాదయుగళంబు నిశ్చల భక్తితోడఁ
దలఁచుచును విష్ణులోకంబుఁ దరలినావె
అయ్యొనాతండ్రి నారాయ ణావనీశ. ౪

గీ. వసుధనాలాకులాంబుధి వరశశాంక
మేలుమేలనిభక్తులు మెచ్చుచుండ
శ్రీశుపదములఁగంటివా శీఘ్రముగను
అయ్యొనాతండ్రి నారాయణావనీశ. ౫

౧౧౩

ఏసుక్రీస్తు

శ్రీ రెవరెండు యం. వై. జీవరత్నంగారు

క. శ్రీమన్నామా సుగుణ
స్తోమా యేసూ! పవిత్ర శోభితనామా
భూమీజన రక్షణ స
న్నామా విస్ఫురిత భావనస్థితప్రేమా. ౧

క. భువిగగనంబులు శశిమణి
రవితారలు మారుతంబు రాత్రింబవళుల్
అవిరతముగ నడిపించున
దెవఁడా త్రయ్యాత్మకుఁడగు దేవున్ గొలుతున్ ౨

మంగళంబు దేవదేవ మహితధర్మభావనా
మంగళంబు "మేరి" పుత్ర మనుజపాపనాశనా
మంగళంబు హృదినివేకు మనుజశుద్ధికారకా
మంగళంబు త్రైక్యదేవ మహినిభక్తపోషకా. ౩

క. నిరతము సిదముఁబడయుచుఁ
బరమకృపాలబ్ధ విభవ భాగ్యాత్ముఁడగాన్
శరణంటిని భవభయహర
కరుణించవె యేసు దేవ! కలుషాత్మునన్ ౪

క. ఏనే మార్గము సత్యము
యేనే జీవంబు నాకు నెచ్చోఁ జెప్పెన్
ఏనే పునరుత్థుండగు
నేనే యాద్యంతములగు నేమిఁక కొదువల్. ౫

౧౧౪

జోహారు

శ్రీ పుతుంబాక దుర్గాప్రసాదరావు గారు

శ్రీయును మోక్షము శాంతి రాట్నసే
వాయుతి భారతమాత కబ్బునని
తా ననుభవించి లోకమున జాటు
తండ్రి గాంధికిదె జోహార్. ౧

రాట్నలక్ష్మి మన రాజ్యలక్ష్మి యని
రామభక్తి భవతరణశక్తి యని
స్వీయానుభవానంతరము జెప్పు
శ్రీ మహితమూర్తి గాంధికి జోహార్ ౨

భారత ప్రపంచము సర్వస్వమ్ము
పాశ్చాత్య నాగరికతా వార్నిధి
బడి మునుగుచుండ తెప్పయై తేల్చు
పరమ కృపానిధి గాంధికి జోహార్. ౩

అంతరించవలె నస్పృశ్యత యే
నస్మజ్జీవిత మేని తదర్థం
బని చాటి చెప్పు ధీరమూర్తి యగు
నా మహాత్మునకు జోహార్. ౪

స్వీయ సౌఖ్య సర్వస్వ త్యాగము
జేసి మాతృ దేశోద్ధరణార్థము
కార్యరంగమున కొదమ సింగముల
కరణి దుముకు త్యాగులకిదె జోహార్. ౫

౧౧౪
ఉద్భటారాధ్యశంకరస్వామి
శ్రీ పులిపాక మహానంది శాస్త్రిగారు

శ్లో. ఫాలేయస్యవిభాతి భూతిరనిశం వక్త్రేచపంచాక్షరీ
కంఠేకాంచనలింగగేహ ముర సిశ్రీకంఠనేత్రస్రజః
హస్తేపుస్తకమైశ్వరం శ్రుతిశిరోమీమాంసయాధిష్ఠితం
తంవందే గురుముద్భటాన్వయభవం శ్రీశంకరస్వామినం. ౧
శ్లో. చేతోయస్యపరోపకారకరణే చింతాంతనోతిప్రియాం
ధత్తేయస్యవచస్సమస్తసుజనశ్రోత్రేనుకంపాంపరాం
కాయోయస్యకరోతి భూతవితతేస్తుష్టింపరాంసంతతం
తంవందే గురుముద్భటాన్వయ భవంశ్రీ శంకరస్వామినం. ౨
శ్లో. వాక్యంయస్యగిరీశభక్తహృదయాజ్ఞానాపహారక్షమం
బాహ్వోర్యస్యబలంసుధాంశుమకుట ప్రత్యక్షపూజారతం
ద్రవ్యంయస్యశివాంఘ్రి సేవకమనోభీష్టార్థసంపాదకం
తంవందే గురుముద్భటాన్వయభవం శ్రీశంకరస్వామినం. ౩

౧౧౫
శ్రీమద్రామానుజ ప్రశంస
శ్రీ చిలుకమర్తి వేంకటనృసింహాచార్యులు గారు

మ. ఒకనాఁడైన భవత్పదాబ్జరజము న్నొక్కింత గ్రోలించి మీ
యకళంకోజ్జ్వల దివ్య దేహరుచి భుక్తా సక్తుఁగావించి దా
సకదంబాఖిల దాసదాస పద దాస్యంబైననేమించిధా
రకమున్బోషక భోగ్యసిద్ధికిఁ గృపన్ రానిమ్ము రామానుజా. ౧
మ. ప్రకటంబైన భవద్గుణానుభవము న్బాల్యాజ్ఞుల్ వినందెల్పమా
మకచిత్తంబునఁ జేరదింతయయినన్ మాంద్య స్వభావంబుచే
నకటా కర్మవిపాక మీవిధమ భాగ్యచ్ఛత్ర సంపన్నుగాఁ
బ్రకటించెన్గద త్వత్కృపారసము నాపైనుంచు రామానుజా. ౨

౧౧౭

కీ. శే. కాళ్లూరు రాజేశ్వరరావు గారు

శ్రీ కొండపల్లి గోపాలరావు గారు

శ్రీ హరిరామలింగశాస్త్రి గారు

సీ. దొర యేనుఁగంబారిఁ ద్రొక్కఁజూచిన నాఁడు
కవిరాజులకు గల్గుఁ గౌరవంబు
కన్నెపెండ్లి కళింగుకడ కేగు రాయల
గఱపు నప్పాజి తిమ్మరుసు నీతి
ధర్మార్థ మాత్మనందను ప్రాణ మొసలించు
మాధవ వర్మ ధర్మంపు ఘణీతి
రుద్ర సమర్చనారూఢ ప్రతాప రు
ద్రుని శివాయతన విధ్యుక్త నియతి

గీ. నీయెడన్నిండి తెల్గు నిర్గ్రకీర్తి
విరిసిన దినంబు లెడఁదల మరువ లేదు
చెట్టవిధి నిన్ను నొక కీర్తి శేషుఁజేసె
నకట! కాళ్లూరు రాజేశ్వరార్య వర్య.

3

శృంగారము

౧౧౨

లలనా!

శ్రీ కర్నమడకల అనంతాచార్యులుగారు

త్రైశంకవావాసనివాస దోషముష్టాద్వియత్తోధరణీంప్రపన్నాః
తారాఇవా భాంతి సరోరుహాక్ష్యస్తారాధి నాథోజ్జ్వలవక్త్రబింబాః ౧
మృగమదతిలకకళంకంముఖచంద్ర తావకంవీక్ష్య
యువజననయనచకోరా మోదం తేతన్వితెకళతరనయనే ౨

నయననళినరమ్యే వాలశైవాలజాతే
వదనసరసిశోభా వారిపూరాభిధానే
తవతరుణిమనోజ్ఞంచిత్రకంభాతినీలో
త్పలమివపరఫుల్లంచోద్గతం చంచలాక్షి. ౩

వలమానమీనమిథునోపమేక్షణా
లలనాలతాంతమృదులాంగవల్లికాః
బలసూదనోపలవినీలకుంతలాః
కులశైలవిభ్రమకుచాశ్చరంత్యహో. ౪

కేశపాశజితనూత్నకాళికాః కంధరోల్లసితరత్నమాలికాః
కుంకుమాంకితకపోలపాలికా స్సంచరంతిపరితశ్చబాలికాః ౫

తారానాయకసుందరంతవముఖం తామ్రోఽధరోవిద్రుమ
చ్ఛాయస్తాళనిభౌకుచౌ కువలయశ్రీసూచనేలోచనే

బాహూబాహువిసంగరగ్రహణఋనో బాహూలతాభిప్పుతం
శ్రోణీనిర్జితవారిరాశిపులినశ్రేణిర్మనోహారిణీ. ౬
పరిస్ఫురతిపూర్ణిమాశశధరాననాసుందరీ
ధరాధరవరోన్నతస్తనభరావిచిత్రాంబరా
పురందరపురోల్లసత్సరసిజాననాజిత్వరీ
కరీశ్వరగతిర్మదంమమవితన్వతీపశ్యతః. ౭
హరిణశిశురేషముగ్ధోముగ్ధేదూర్వాంకరస్థితాంత్యక్త్వా
గారుత్మతమణిహారంచుంబతిదూర్వాంకురభ్రాంత్యా. ౮
యజ్జాతీయాతిమోహేనసీతారామౌచదుఃఖితౌ
తంమోహాయసికల్యాణికురంగం కుటిలాలకే ౯
న్యస్తన్యస్తనకోశపద్మయుగళీరత్నార్ధమంగేశవ
ప్రద్యుమ్నావనినాయకేన విలసత్తారుణ్యసేనాపతేః
హస్తాదంచితచారుఖడ్గలతికేవాభాతిరోమావళి
స్తత్తన్వ్యాస్సవర్ణవర్ణరుచి రేతామ్రాధరేసాంప్రతం. ౧౦

౧౧౬

మోహలత

శ్రీ జాజాల వాసుదేవశర్మ గారు బాలకవి

ఉ. ఎచ్చటనుండి యిప్పుడెట కేగెదునో గద యీలతాంగిబల్
ముచ్చటలాడ నేగెడినా మోమున లేనగవంకురింపఁగన్
పచ్చని చీరఁగట్టి నునుఁ బ్రాయపు సోయగముల్ ధరించి యా
పచ్చని విల్లు దాలుపున బాపురె సైతాన నేగు నోయనన్.

౧౨౦

మనోరమ

శ్రీ ఉదయరాజు శేషగిరిరావుగారు, బి. ఏ,

చ. విపులనితంబ బింబ పరివేష్టితకాంతదుకూలవై యురో
జపరివృతాచ్ఛకంచుక లసన్మణిహార విహారహారవై
యపరిమితాసితాళి నికరాజిత రాజిత కేశరాజిత
ప్తపురుషనాగవై, హృదయధామము సేరఁగదే మనోరమా! ౧

ఉ. వావిడిపల్కవేల మఱవా! విడియమ్మెడవేల? యిస్సియ
వ్వా! విరిదోఁట తెన్నులను వావిరిపూవుల బొందుమల్లెలన్
వావిలిపూలఁగోయ బరువా? విలిఖించెదవేల నేల? బా
వా! విడినావు నన్నుచు వావిడిగం దలతే మనోరమా! ౨

ఉ. పుత్తడిజగ్గునిగ్గు చినబుచ్చెడు మేనిమెఱుంగు వెల్లువల్
మత్తడిదూఁక, బిట్టదరి మాఁటికి బెళ్కులచూఁపు మీలు పై
రొత్తడివార, చేతి వలనొప్పుచు నాయెదఁ జోయ చిల్కరా
తత్తడిసామిగొల్వనకుఁ దాకుపడే నిను నో మనోరమా! ౩

చ. అకలుషనీలిమ ప్రథితహారి శిరోజ నిరస్త షట్పళి
న్నికరరదచ్ఛదారుణిమ నిందిత విద్రుమబింబికాఫల
ప్రకరమనోహరానన విభాపరిభావిత పంకజాత శ్రీ
తకర శిరీషపేశల సుధామృదుగీరమ యో మనోరమా! ౪

ఉ. తెమ్మెరతేరెపైఁ జిలుకతేజి హుటాహుటిఁ జౌకళింపఁగా
నిమ్మలమీను డాలెసఁగ నించువిలుంగొని తేఁటినారి జం
జుమ్మనఁ బూవుటమ్మెదెసఁ జూచుచుఁ గోయిలపించు కూయఁగా
నమ్మరుఁడల్లస్వారిజను నామవితోమని యో మనోరమా! ౫

చ. నళినవిశాల కమ్రసితనైగనిగీ పరిహాసిలోచనాం
చలవయి, హంసకాచరిత ఝణాళిఝుళీరవ మంజుయానవై
తలఁచినయంత నీవు నిరతంబు మదీయపవిత్రహృత్సర
స్సలిలవిహారముల్ సలుపఁజాలుదు హంసికవై మనోరమా! ౬

చ. ఉపవనవీథి కాఁగుచుతమాత్కరకంపనశీలి యధ్వనీ
నవటలమానసేంధన కనద్ఘనకేళి, విఘుంటితాభ్ర పా
లి పటపటధ్వనిస్ఫుటదలేశ దృషత్కనగాలి వానగా
లి పొరిఁబొరింభయమ్మొగను లేచెదునవ్వప్పమునన్ మనోరమా!

చ. నవరసభావ విప్రకటన క్షమమంజుసుధారసప్లుత
ప్రవచనబోధకమ్మ సితవాసుహాభాసురదృక్స్ఫురఃపత
ద్యవనిక, దుర్భరానవధి దంతుర భార వినమ్రశ్లీరభా
గవదనబింబమై నిడదుగా నిరసిబ్బితి యో మనోరమా! ౮

చ. వరములునస్త్రటాక భవధవ్యసరోజగుళుచ్ఛమంజిమా
కరములు లోలహారలతికా బిసమోహ నిలీన చక్రబం
ధురములు మీనకేతు ఫణితుండిక హాటక కందుకత్వమో
ధరములు కామిలోక జనతా ఘనతాహారముల్ మనోరమా! ౯

చ. నికటవనీధునీ వికచ నీరజకైరవహల్లకోత్పల
ప్రకట పరీమళోదరిల పార్శ్వ దరీహృదరీణ వైఖరీ
నికరదరీపకీత మహనీయ సుకీకబరీబరీభృత్తో
రుకుసుమ వాసనాయుతమరుద్వసరమ్మొరసెన్ మనోరమా! ౧౦

౧౨౧

సందేశము

శ్రీ గంధం వేంకటనరసింహాచార్యులు గారు

క. ఉన్నది, నినుఁ గాంచఁగ రమ్మన్నది, విరహార్తిఁ గోర్వ నన్నది, సర్వం
బున్నను నీదయ లేనపు డన్నియు వ్యర్థంబటంచు నన్నది కృష్ణా ౧

ఉ. ఎమ్మెయిఁ బ్రాణనాథు వలపించి దృఢంబుగఁ గౌఁగిలించి సౌ
ఖ్యమ్మును గాంతు నెట్లు విషమాయుధ కార్ముక ముక్త కాండ తా
పమ్మును బాయనే విధినిఁ బ్రాణము నిల్పుదు నంచు నీదు నా
మమ్ము జపించుచున్నది శ్రమంపడుచున్నది వేగ రాఁగదే. ౨

చ. కుడువదు, భూషణంబులను గోరదు, పెన్నెరి వేణియుండుఁ బూల్
ముడువదు, నెచ్చెలుల్ పిలువ మోముఁ ద్రిప్పు, నహర్నిశంబుఁ దాఁ
బడకను వీడకుండుఁ, బలుభంగుల నీకయి చింతనొంది యొ
క్కఁడు కృశియించుచున్న యది కోమలి రాధ ననుగ్రహింపవే. 3

క. వెన్నెలకోర్వదు, పవనుం డన్న మహాగ్రహము నొందు, నత్యాతురయై
నిన్నుఁ గన నున్న దిఁకనా విన్నప మాలించి వేగ వెంచేయఁగదే. ౪

సీ. ఎచటఁ దళుక్కన్న నేతెంచె శ్రీహరి
యంచు నల్దిశల శోధించి చూచు
నెచట గాన మొకింత నింతి తా వినినని
మురళీరవం బంచు మురియుచుండు
బాలకుల్ దధిభాండ పరిసరంబున కేగ
యదుకుంజ రుండంచు మదినిఁ దలఁచుఁ
బరిహాస మునకు నీవరుదెంచితి వటన్నఁ
బరికించి కానక నురిమి చూచు

గీ. నిట్లు భవదీయ సందర్శ నేచ్ఛఁ గలిగి
దుర్భర మనోభవార్తి దోదూయమాన
యగుచు హా కృష్ణ కృష్ణా యటంచు నన్నుఁ
బనిచె, జాగేన నేమానొ? పద్మనయన. ౫

౧౨౨

విరహిణి

శ్రీ అన్నగారి వేంకటకృష్ణారాయుఁడు గారు

సీ. సంతోషకరపుష్ప సముదయోద్యానవ
నంబులనంగకా నలనిదోచె
కమచిత్ర చిత్రప్రాకారసౌధాగ్రమం
దిరమును దంపోయ దిగులుడగిలె
మణిమయ సకల భూషణవితానములెల్లఁ
గనినఁ బన్నగముల గతివహించె
వినటకు సొంపుఁగా వింపువీణాదిగా
సద్ధ్వనుల్ సహ్య శూన్యంబులయ్యె
గీ. పతిని విడుచుట దేహమే వసదొలంగె
నేమిదోచదు నింకనేనేమిసేతు
వేగనీవేగి శ్రీబీబి నగరవాసుఁ
గృష్ణమూర్తిని దేగదే కీరవాణి. ౧
సీ. తెలుపవే నావెతల్ సలుపవే బహునుతుల్
కలుపవే యనుమతుల్ కాంతునకును
మలుపవే సతిజాడఁ గొలుపవే మరులీడ
నిలుపవే ననుగూడ నిజముతోడ
వద్దనే యానుద్ది కద్దనే యతిరద్ది
పద్దనే యీబుద్ధి పదుగురింట
రమ్మనే తగనేలు కొమ్మనే రతిమేలు
లిమ్మనే తననమ్మ కొమ్మననవె
గీ. కొమ్మనాయెద మదనుండు గ్రుమ్మెననవె
నన్ను మరుబారికోపింప కన్నదనవె
వేగనీవేగి శ్రీబీబి నగరవాసు
గృష్ణమూర్తిని దేగదే కీరవాణి. ౨

౧౨౩
విరహిణీ విలాసము

శ్రీ చిదిరెమఠము వీరయ్య గారు

చ. కలకల మాధురీ ధ్వనులు గ్రమ్మ పికంబులుఁ గూయశారికల్
చిలుకలుఁబల్క భృంగములు చేరువఝుమ్మని మ్రోయపుష్పము
ల్వాఁగొని గంధవాహుఁడు జవంబున డాయఁగఁ దాళఁజాలనా
వలన వశంబె మౌక్తికము వారక తప్తము సేయనిల్చునే. ౧

సీ. భువనంబులెల్ల నద్భుత కృపారసముచేఁ
బోషించు శౌరికిఁ బుత్రుఁడవయి
మేలొర్చి సురలకు మెసవ నన్నంబైన
యంబుజారికిని మే నల్లుఁడవయి
సకల జనంబుల సంపత్కృపలఁ జే
సెడురమాదేవికిఁ గొడుకు వగుచు
ననయంబు ధర్మ వర్తనలచేఁ బెంపొందు
సుమతియా రతిమనో రమణుఁడవయి

గీ. మఱియుఁ గరుణాగుణంబిసు మంతలేక
రసిక మతిని పరోప కారంబుమాని
సంచరించుట మేర దోషప్రచార
మంచిదికలేర మార రమాకుమార. ౨

పం. మురారి సత్కుమారనీవు మూఢవృత్తి నిత్తరి
స్మరాబరిణ్ గడంగిపొంగి బాధసేయఁ బూనియుణ్
సరాన నీ కఠారినూరి సారెసారె నాదు పే
రురాన నేయమేర గాదురోరి పోర మారుఁడా. ౩

౧౨౪

హృదయ నిర్వేదము

శ్రీ పెండ్యాల హనుమచ్ఛర్మ గారు

గీ. దుర్భర వియోగ వారిధిఁ ద్రోసిపోయి
వత్సరము లెన్నొ గడచెను వన్నెకాడ
తిరిగి యీజన్మమున నీదు దరిసెనంబు
గలిఁగె నేనియుఁ గాంతును గౌతుకంబు. ౧

నీదు ప్రేమాతిశయమును నిష్కళంక
వర్తనము గాంచి యానాడు ప్రాణనాథ
నీవు సర్వస్వమని నమ్మి నెమ్మితోడఁ
బొంగితిని గాని నేను నన్నోచినట్టి
హీనభాగ్యులు లేరని యెంచుచుంటి.
యడవి గాచినవెన్నెల యయ్యెఁ బ్రతుకు
క్షణము బాయక విహరించు చక్రవాక
దంపతుల సానురాగ విధంబు లరసి
మాటిమాటికి వచ్చి సంభ్రమ మొసంగఁ
బుష్పరసమాను భృంగము పోల్కిఁ జూచి
యింక సంతాపమెటుల సహింతునోయి.
అశిథిల ప్రేమ పాశము నట్టె త్రెంపి
వైచితివి సఫలమాయె నీ వాంఛితంబు
నాదు "మానస నిర్వేద నంబు" కాన్క
గాఁగ నర్పించు చుంటిని గడకు నీకు.

౧౨౫
రాధవలవంత

శ్రీ నల్లాన్ చక్రవర్తి ప్రతాపం రాఘవాచార్యులు గారు

గీ. గహన సుమమాలికలు నీదు కంఠమందు
మెరయ మురళిని కరమున మీటిపాడు
నీదు సుందర రూపంబు నేనుమరలఁ
జూచుటెన్నాళ్ళకో చిత్తచోరకృష్ణ. ౧

గీ. మురళి యెంతటి మంచి నోములను నోచి
నీదు యధరసుధారసాస్వాది యయ్యె
నట్టి నోముల నోచంగ నైతిగాన
నట్టి నాకెట్లు సంప్రాప్త మాదువీవు. ౨

గీ. మంత్రముల నేర్చుకొననైతి మందుపెట్టి
యెరుఁగనైతిని తంత్రంబు లెవ్వీలేవు
కపటవలపంత కంటెను గానరాదు
యిట్టి నను బాధపెట్టుట యేఁకృష్ణ. ౩

గీ. వంశమా యెవ్రతంబుల ప్రాపుఁజేసి
యెట్టి పుణ్యంబు జేసి సీ వీసుఁకుందు
దయకు పాత్రతవైతి వద్దానిఁదెలిపి
మాన్పవేనావగపుఁ బ్రతిమాలుఁకొందు. ౪

౧౨౬
తరుణీ

శ్రీ ముఁదిగొండ బ్రహ్మయ్యలింగ శాస్త్రిగారు

శ్లో. కటకధ్వనిమోహితప్రజా
కటివిన్యస్తసుహస్తపల్లవా
కరుణామలలోచనాంచలై
స్తరుణీవీక్షతి సత్వరావిటం.

౧౨౭

కంజాక్షి

శ్రీ మేల్నాటి రంగయ్య గారు

మ. కనదబ్జాకరతుంగ భంగములఁ దక్కంజాక్షి పార్శ్వంబునం
గనఁగానప్పుడు బెస్తవాఁడరిగి తద్గంభీరతోయంబున
ఝషమత్స్యద్వయముం గనుంగొని వలంగాంక్షించి వేవేసి గ్ర
క్కునఁదాలాగుకొనన్వృథావృథయగుంగా కెందుకో మీనము
ల్తనజాలంబునఁజిక్కవంచు మదిలోఁదర్కించు నశ్రాంతమున్ ౧

చ. అరయఁగనన్నుమిన్న మొగమందము రాజిత సోమభావ మా
హారివిభవంబు మధ్యమము హస్తము లా కమలేజరూపమా
గురుకుచయుగ్మముం బ్రబలగోత్ర పరత్వములోచనద్వయం
బరుమగఁజూడఁగా ననిమిషాధికలక్షణ మారుకాశియా
వరకటికాంచి కాయుతము వర్ణనసేయ విచిత్రమిమ్మహిన్. ౨

మ. ఘనచాంపేయసునాస చంద్రముఖి తాఁ గాంక్షించి కాసారతీ
రనివాసంబొనరించి భృంగతతుల న్రాజీవబృందంబులం
గనిభంగంబులఁజూడఁదేంట్లునసియెం గంజంబులున్వాడె న
ల్లనికల్వల్వికసించెనా పగలిదేలాచిత్రమూహింపఁగన్. ౩

శా. పంకేజేక్షణ మోముగాంచి శశితాఁబల్మాఱు కందె న్నను
జ్జింకల్బూచి తృణంబు నోటఁగఱచె న్సింగంబుకౌనంగని
న్బింకంబేగి వనింజరించె ఫణియున్వేణి న్నిరీక్షించి ని
శ్శంకంబుట్టదుమాటె బాసవినుచున్నాకంబు చెట్టెక్కెనో. ౪

౧౨౫

వ్యామోహము

శ్రీ వెల్లాల సదాశివశాస్త్రి గారు

కిమియం కనకస్య పుత్రికా
కిముసావా మదనస్య చాతురీ
అథవాకిమియం తటిల్లతా
నృపపార్శ్వేత్ర సచేతనావసంతీ. ౧

నతాంగీనైవేయం నహిచపునరక్షిద్వయమియం
నవానూనం రోమావళిరపిపరంతు త్రిజగతాం
జయాయాధిజ్యం తన్మదనధనురిందీవరమిదం
తదీయం సన్నద్ధం వికసదరవిందాస్త్రమపిచ ౨

నిజవర్ణవైపరీత్యన్నితరామభజత్తులామియాన్నళినం
నయనేనతాదృశేన ప్రయాతువా పంకజంకథంసామ్యం ౩

అథశ్శీర్షంకృత్వా సదవజమా కంఠముదకా
నిమజ్యాత్యుగ్రాణి ప్రచరతు తపాంసి ప్రతిదినం
తథాప్యేతద్భూయాజ్జన వదనమేవక్వవదనం
తన్వైతత్కుత్రేదం జలజమథవాశాజలవతీ. ౪

వక్త్రింధాతృపదం ద్విజైరపివృతం నేత్రేశ్రుతీనాంపరం
పారేసంయమినః పరంసుమనసావాసాశ్చకేశాఇమే
ముక్తానాం పురవైరిణశ్చపదవీ పీనౌకుచౌ మధ్యమం
విష్ణోరేవపదం విభో కథమసౌ జాతాపునః కోపనా. ౫

౧౨౬

ఆశాభంగము

శ్రీ చిదిరె రాజేశ్వరరావు గారు

గీ. ఆశకును మేర యుండదు లేశ మైన
నవిదసౌందర్య సామ్రాజ్య మొదవు ననుచుఁ
దెరపి లేకుండ ముద్దుల మురియు చుంటి
మేర కలిగించితివి భంగ మిపుడు చేసి
నా మనోరథ మిట్లు నా నావిధాలఁ
బాడు సేయఁగఁదలఁచిన ఫలమదేమొ

* * *

వాసనలఁజల్లు నుద్యాన వనము లందు
నవనవ పరీమళము లొల్కు పువ్వులు లేవొ
యొకఁడు చూచినపువ్వు నిం కొకఁడు వెదకి
కోయఁదలఁచు నిదేమి యన్యాయ మొక్క
యిదియె సృష్టిరహస్యమో వెదకియొక్క
విరినిఁగానమి యాశకు విలువలేదొ
యొకఁడు ప్రేమించు నది తన కొదవ దేని
యప్పుడే మూల్యమింతని చెప్పఁగలఁడు

* * *

నీదు మోహనమూర్తినో నీరజాక్షి
హృదయ ఫలకంబుపై వ్రాసె సదయుఁడెవఁడొ
చిత్రకారుఁడు చిత్ర విచిత్రమైన
రంగులను ప్రేమరసమునఁ బొంగఁజేసి
మాపఁదలఁచిన మాత్రాన మాసిపోవ
దెట్టిరంగులో ప్రతిబింబముట్టిపడును
దలఁచినప్పుడు నామనో దర్పణమున.

౧౩౦

మదన

శ్రీ అమరవాది వేంకటనృసింహాచార్యులు గారు

మలయ పవనయుక్తం మాధవీ కుంజసక్తం
మిథున జనవిలాసం మీనకేతోర్నివాసం
సురభిసుమ విభక్తం సుందరాంగోపభుక్తం
వనమిద మతిభాసం వల్లరీభిర్వికాసం.
ధనురతి మృదు పుష్పం ధీరహృద్భేద బాణం
పటు మధుకరపంక్తి ర్జ్యాముహుః శ్లోకకాంతి
సుమశర ఇతి సంజ్ఞా ధీరవీరప్రతిజ్ఞా
మదన తవ సమస్తం మానినాం మానవిఘ్నం.

౧౩౧

వియోగము

శ్రీ పటూరి సత్యనారాయణ రావుగారు

మ. అమితోల్లాస పరీత మోదమున బాల్యావస్థలం బుచ్చు కా
లమునం దప్పడెరుంగ వేని తమినన్ లాలించి పాలించు నీ
సుమనస్సంపద యీ వియోగ జలధిన్ సూచింపవే నావగా
గమకింతున్ దరహాస చంద్రికల వేడ్కన్ స్ఫూర్తి నశ్రాంతమున్

ఉ. పిన్నటి నాటి స్నేహమది ప్రేయసి నేటికె దూరమయ్యె నా
కన్నులు రాల్చె వేడికణికల్ తలపోయ వినూత్న యవ్వనా
భ్యున్నత రత్నమాలిక నభోంతర కానన సీమలందు నే
మున్నది నిన్నుఁ గాంచు దిన మున్నది యిన్నిదినాల సౌఖ్యమున్.

౧౬౨
విరహము
శ్రీ మాఁటేటి గోపాల రావు గారు

ఉ. తోరముగాఁగ మన్మథుఁడు తూపులు నాయెద నాటనేసె నే
నారక యున్న తాపమది యుజ్వల మందెను పల్కరించినన్
జారిణిరీతిఁ గాదు పలుచాయలఁ బల్చదనంబు లింక నే
యూరట యన్ని సెల్లునని యుండె వియోగ విహార సంపదన్ ౧
శా. స్వాంతంబందు ననేక భంగుల తదిచ్ఛా పారతంత్ర్యంబునన్
భ్రాంతింజెందియుఁ జిత్త విభ్రమకళా పారీణతం జిక్కి బల్
కాఁతంబైన తదాకృతిం దవిలి వైకాసంబుఁబోఁ బెట్టి యీ
కాంతుం జూచుచునుండె మన్మథ వశీకారాత్ముఁడై ప్రేల్మిడిన్. ౨

౧౬౩
సుందరి
శ్రీ మునిపల్లె పట్టాభిరామరావు గారు

గీ. మృదుల పరిమళ కుసుమ సమ్మిళితమగుచు
లతలచేఁ జుట్టుపట్టమై యితర దుర్ని
రీక్ష్యమై దంపతి రహస్య సాక్ష్యమగుచుఁ
బొదలుఁ బొదరిండ్లుఁ జూడుమా పూవుఁబోఁడి. ౧
చ. పొడిఁగొనె స్వేద బిందువులు మోమున వేనలి బల్సియుండు పైఁ
జెదరి నటింపఁగాఁ దొడఁగె శీతల వాతము లల్లనల్లనన్
గదురగ వట్టివేర్వివన కట్టువునై కొని వీతునా శ్రమం
బుఁ దొలఁగఁ బూలుచుట్టి తుఱుముఁ గరముఁ గయి సేతునా చెలీ
చ. వనలతలే సువాసినులు భావభవుండె పురోహితుండళి
స్వనములె మంత్రముల్ ప్రసవ పల్లవముల్ తలఁబ్రాలు కోకిల
ధ్వనులె సుగీతముల్ హృదయతాపభవాగ్నియె హోమవహ్నియ
య్యె నిచట నుత్సవంబున కిఁ కేమి కొఱంత వచింపు సుందరీ. 3

౧౩౪
నెచ్చెలీ!

శ్రీ వీరపల్లి నృసింహాచార్యులు గారు

చ. బడలికచే రతాంతమునఁ బానుపుడిగ్గుచు జారుపయ్యెదన్
సడలినసీవినిన్ గురులఁ జక్కనొనర్చుచు మెల్లమెల్లఁగా
నడుగిడఁ బాదముల్ బెణఁకి నంతనె కొంగుదొలంగనిల్వఁగన్
నడుమసియాడ నీవివిడ నవ్వుచురివ్వన వెన్కఁబోవఁగ్రొ
మ్ముడివిడి శ్రోణిభారమును మూయఁగ హాయిజనించె నెచ్చెలీ.

౧౩౫
శృంగారమంజరీ

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారు

భజతాంహృదయాంభోజభాగధేయముపాస్మహే
యజతామధిదైవంయద్వ్రజమృగీదృశామ్ ౧
అంకాయమానం మృగనాభిపంకం పంకేరుహాక్షీ వదనేనిధాయ
సభృంగపంకేజమివాజయత్స్వముఖస్య పంకాజ్జనిమత్వహానాత్ ౨
స్మరదీపదీప్తదృష్టింఘనాంధకారేఽపిప్రియమభిసరంతీం
ఝటితిప్రాదురభూవన్సఖ్యాదివచంచలాః పరితః. ౩
ఖిద్యతినాపథియాంతీ కోమలచరణానితంబభారేణ
ఖిద్యంతిహాంత దృష్ట్వాపరితస్త్రస్తాపవిభ్రమంతరుణాః ౪
అపుణమపివిద్రుమమణింమృదులతరంచాపికిసలయంబాలా
అధరీకరోతినితరామధరస్యస్య మధురిమాతిశయాత్. ౫
కమలాసనసుధాంత భాగిధేయ మువాసినాం
కళాకలితవైదుష్యదాయి వస్తు నమామ్యహం. ౬

౧౩౬

కలవరింపు

శ్రీ గఁడూరు వేంకటశర్మగారు

చ. తళతళలాడు నెమ్మొగము తామరపై వసనంబువైచి వి
చ్చలవిడినేగు నొక్క మృగశాబవిలోచనఁ జూచి తద్దయున్
సులలిత వాక్యసత్కృతిని సుందరి యీ నడిరేయి యొంటిగా
గళవళపాటుతోడఁ జనుగార్యము నాకు వచింపవేడెదన్ ౧

చ. వినుము కృపాల నాపలుకు విశ్వవిలోచను డస్తమించుటన్
జననమునొందుటన్గని విచారణసేయరు యొక్కరైన నీ
ఘనతర దుర్భవాంబునిధిఁ గాయమటంచుఁ దలంచి దుష్కృతం
బును సుకృతంబు సీకరణిబోధయొనర్చు మహానుభావునిన్ ౨

ఉ. చక్కనిచుక్కఁ బెట్టి నెరచక్కని మాటలనాడి ప్రక్కనన్
మిక్కిలి నాట్యమాడు నలమీనవిలోచన కన్నగేహమున్
గ్రక్కున నిత్తు విప్రునకు గాయకవర్యున కన్నయంగుళం
బెక్కగనీయనట్టి కలుషేతర శూన్యులు సూవెయిద్ధరన్ ౩

చ. నదులనదంబులన్ గిరుల నవ్యవనంబుల నష్టదిక్కులన్
ముదమున మోతుఁగాని యొకమూర్ఖసిఖామణి మాయఁజాలనా
పదమిది సూర్యచంద్రులును పశ్చిమభాగమునందుఁ దోచినన్
యుడజము రాయి మొల్చినను యుండదబో పొరపాటుదీనికిన్ ౪

చ. అనునెడ లోచనద్వయము నప్పుడె విచ్చితనేమి చెప్పనున్
ననుగని మాటలాడి సతినాకు నగోచరమయ్యె నెంతయున్
ధనమును గోలుపోయి మును దానుజెరించెడు రీతులెల్ల నె
మ్మనమునఁ గోరునట్టి యొక మానిసిరీతిగ నైతి నత్తరిన్ ౫

4

పూర్వదేశము

౧౩౭

హితోపదేశము

శ్రీవనం సీతారామ శాస్త్రిగారు

శ్లో. కామేసంజనితే తదీయవిషయప్రాప్త్యై ప్రయత్నాదర
స్తత్సిద్ధౌ పరిరక్షణశ్రమభరః క్రోధోదయస్త్వన్యథా
ఏవంభూతిమనర్థజాతవిషమం సంత్యజ్య కామంసఖే
బ్రహ్మానందఫలాప్తి సాధనమిమాంశాంతిం భజశ్రేయసే ౧

శ్లో. విశ్వాసంనకదాపిమాకురుసఖే కామేతినీచాత్మజే
సత్వామేవహినస్తి నిర్దయమతిః క్రూరస్వభావఃఖలః
నానాపుష్పఫలోపశోభిత తరుస్కంధాంతరాళోత్థిత
స్తత్రాద్రుగ్విపినంహినస్తి నచకిందావానలోఘుస్మరః ౨

శ్లో. తాపప్రలాపపరిశోషణకంప్రహేతుం
కామంపరిత్యజమహాహిమివాతిదూరం
యత్సంగృహీతవిషయాబహవోతిహింస్రా
జన్మాంతరేపిస్వగుణానపరిత్యజంతి ౩

శ్లో. యదధీనముపైతిమానసం సతుతేనైతిసమున్నతింపరాం
అవశేనతు తేనబాధ్యతే ఖలనావేవమహాబ్ధి నావికః ౪

శ్లో. మదమోహసమర్థితంతమః పరిభూయాత్మవివేకభానునా
భజశాంతిమతఃపరంభవేత్పరమానందలయోనిరామయః ౫

౧౩౫

మానసబోధ

శ్రీ గొబ్బూరు సంజన్నగారు

మ. వినుమా కామ్యము కష్టదాయకము గోవిందున్ప్రశంసించకన్
ధనమాద్యష్టవిభూతిఁ గోర తరమా ధర్మాతిరిక్తంబుగా
ననుమానింపక నవ్యయున్గనుటకై యత్యంతసద్భక్తితో
మనమా సత్పథమాశ్రయించి మనుమా మాకాంతుఁ జింతింపుమా

మ. నిను నిర్మించిన మేటిసామిఁ గనకన్ నీచప్రసంగావళిన్
గనులార న్దిలకించి రిష్టఫలముల్ గాంక్షించి గారించుటల్
ఘనమా నీకిది చూడ భవ్యతరమా గంభీరమా వైరమా
మనమా సత్పథమాశ్రయించి మనుమా మాకాంతుఁ జింతింపుమా

మ. మనవాడు స్వైరవారటంచనెదు సన్మాన్యుల్ ప్రమోదింతురే
మనవారేమి మదంబుఁ గూర్చెదరు నీ మర్యాదఁ గాపాడఁగన్
మనువారే మరణంబు మాని సతము న్మాంద్యంబుఁ బోనాడిరో
మనమా సత్పథమాశ్రయించి మనుమా మాకాంతుఁ జింతింపుమా

మ. నిను నిందించికొనంచు నల్గకుము బల్ నిక్కంబు లాగాధలీ
వను సంధించగ నెంచె దేనియగు నీ కథనంబు పత్రింపగా
నను వందన్వినుతించి వేడెదను సాహాయ్యంబు నేనెంతయున్
మనమా సత్పథమాశ్రయించి మనుమా మాకాంతుఁ జింతింపుమా

మ. వనజాతత్రయమూర్తిన్ నా నరహరిన్ వర్ధిష్ణునవ్యామనున్
మునిసూను న్రఘురాముఁ గోపతనయు న్మైత్రప్రదున్ బుద్ధునిన్
ఘనకల్కి న్వినుతించి సంచితముల న్ఖండించి కాపాడగన్
మనమా సత్పథమాశ్రయించి మనుమా మాకాంతుఁ జింతింపుమా

౧౩౮

సత్యము

శ్రీ పండిత భావికృష్ణ శాస్త్రిగారు

మ. ధరలో శాశ్వత కీర్తి నొందుటకు సోపానంబు గోవింద స
త్కరుణా పూరముకబ్ది సర్వవిధ సౌఖ్యప్రాప్తికిన్ గల్ప భూ
తరు వత్యంత విపత్తరంగ విషవాతక్షుభ్యదుగ్రారిసా
గరముల్ దాటఁగ నావయన్నిటికి ముఖ్యత్వంబు సత్యత్వమే. ౧

మ. ధరణీశుం డజసూనుఁడు ప్రగతరయుద్ధంబందు కైకేయికై
వరదానంబు నొసంగి సత్యమునకై ప్రాణాధికుండైన దా
శరథిన్ గానలకంపి ప్రాణములఁ దాఁ జాలించి సత్కీర్తినిన్.
వరుసన్ నిల్పెను పేరు సత్యమునకున్ వస్తుత్వమంబున్నదే. ౨

మ. హరికై మున్ను పదత్రయావనినిఁ దా నర్పింపఁగా దైత్యరా
డ్గురుఁ డేతెంచి హితంబు గాదనిన సంకోచింపకన్ తద్వసుం
ధర గోవిందునకిచ్చి సూనృతమునన్ దైత్యేంద్రుఁ డబ్జాక్షస
త్కరుణాపాత్రుఁడు గాఁడె యన్యములు సత్యత్వంబుకున్ సామ్యమే. ౩

మ. తొలి త్రైశంకుని గాధిపుత్త్రుఁడు మహాదుఃఖాబ్ధిలో ముంప ని
శ్చల సత్యవ్రతుఁడయ్యుదారసుతసంసర్గంబు నుంబాసి మా
లలకై దాస్యముఁ జేసి సత్యమున భూలక్ష్మిన్ ముదిన్ జెందఁడే
భళిరే సత్యముకన్న నన్యమగు సద్వస్తుత్వమంబున్నదే. ౪

మ. తరుణిన్ గేశములందుఁ బట్టి సభలో ధర్షించినన్ గౌరవుల్
ధరణీ భాగము మీకు లేదనియు ఛద్మంబంతగాఁ జేసిన
క్షమాసత్యముఁ దప్పకే యమతనూజాతుండు దుర్మార్గులం
దరినిన్ దున్మి సుఖింపలేదె మఱి సత్యత్వంబుకున్ సామ్యమే. ౫

౧౪౦

విశ్వరూప

శ్రీ ఆర్తి కిష్టయ్య గారు

సీ. పాడుమంత్రాలచే ప్రజలను బాధించఁ
బట్టి పండ్లూడఁగాఁ గొట్టవచ్చుఁ
బాటివంపులఁజేరి పసుల భక్షించెడి
పులినైనఁ గూల్చియుఁ గెలువ వచ్చు
వసుధ పాలనసేయు వచ్చు మానవులను
దిట్టనాగినవాని మొట్టవచ్చుఁ
బొక్కలోపల నిల్చి నిక్కు జనులఁ గర్చు
సర్పంబునైనను జంపవచ్చు
గీ. కవివరుల నోటి తిట్టును గడువరాదు
ధర కళింగాధిపతి ముప్పి కలుగకున్న
సత్య గుణసీమ హితసోమ సార్వభౌమ
వీరగిరి వాస రఘువీర విశ్వరూప. ౧

సీ. ఏ వ్యక్తికుండైన నిల ధర్మపద్ధతిఁ
బాలింపుచుండె నా ప్రభువతండె
సత్యమందున నిల్చి సంసారులను బ్రోచి
పరమేలు మెచ్చిన ప్రభువతండె
పూర్వు లిచ్చిన వృత్తిఁ బోనీక మన్నించి
బాధింపకుండెనా ప్రభువతండె
సంగీత సాహిత్య సకల విద్యాళయందు
బ్రాంతుఁడై యుండెనా ప్రభువతండె
గీ. యేమి యెరుఁగక తిని క్రొవ్వి కాముకతను
బరగు నా కొంటె కొడుకెట్లు ప్రభువటయ్య
సత్య గుణ సీమ హితసోమ సార్వభౌమ
వీరగిరి వాస రఘువీర విశ్వరూప. ౨

౧౪౧

ఆత్మవిచారము

శ్రీ రంగరాజ వెంకటకిషన్ రావు గారు

ఉ. ప్రొద్దున లేచి స్నాన జప పూజలు సంధ్యలు సత్క్రియల్ సదా
నొద్దికఁ జేసి మంత్రముల నోట జపించి స్మరించి మానముల్
జెద్దగఁ దాల్చి మానియని బేరు వహించుట లెల్లకల్ల స
ద్బుద్ధిగ నాత్మరాముఁగని బొందుము ముక్తి పదంబు జీవమా. ౧

ఉ. మక్కువ వేద శాస్త్రముల మర్మము లెల్ల నెరింగి విద్యలన్
బెక్కులు నేర్చి నేర్చి ధర బేరు వహించ ధనాది భోగముల్
నిక్కుచు గాంచి నిత్యమని నెంతువు నీయిహ సౌఖ్యముల్ సదా
జిక్కులు వచ్చు నాత్మఁగని జెందుము ముక్తి పదంబు జీవమా. ౨

చ. జప ముపవాసముల్ గనుచుఁ జేతులఁ దాళముఁ బట్టి మద్దెలన్
దపతపఁ గొట్టి దక్కిటతో ద్వైతనా లాడుచు బుఱ్ఱ మోటుచున్
జపలత రాగ బంధముల జిక్కుచు హా యని యేడ్చు టేమి ఛీ
నిపుణతనాత్మ రాముఁగన నీకగు ముక్తి పదంబు జీవమా. ౩

ఉ. కల్ల ప్రపంచమందుఁ బడి గాంక్షలు వీడఁగ లేని నిష్ఠలన్
జెల్లఁగఁ జేసి మౌనమును జెందుచు దండకమండలంబున
త్యుల్లసిఁ బూని తంత్రములు యూహలు యోగపు గారడీ క్రియల్
నేలగనంగ జేసినను నెంతయు సద్గతి నొందబోవు ఛీ
యుల్లమునందు నాత్మఁగని యొందుము ముక్తి పదంబు జీవమా. ౪

ఉ. గుట్టు నెఱుంగలేక మడి గుడ్డలఁ గట్టుచు మేన పట్టెలన్
బెట్టిన నేమి గోచి బిగఁ బెట్టుచుఁ గానల దిర్గి యోగముల్
బట్టుచు మూతి ముక్కు తగఁ బట్టుచు విడ్చుచు వాయువుల్ సదా
గట్టిగ నూది పట్టినను గాంచవు మోక్షముఁ గాన దుర్భ్రమల్
నెట్టుచు నాత్మ రాముఁగని నేర్చువు ముక్తి పదంబు జీవమా. ౫

౧౮౨

శాంతి

శ్రీ తూము వరదరాజులు గారు.

మ. ధరణీపాలునకున్ ధనాధిపతికిన్ దారిద్ర్య సంతాపికిన్
సరసోల్లాసికి సత్యవాదికిని సత్సంతాన సంశోభికిన్
వరుసన్ గన్పడు నీ మహత్త్వము భళీ వర్ణింపగా శక్తులె
వ్వరు నీకెద్ది సమానమౌను ధరణీభాగంబునన్ శాంతిరో ౧

అరయన్ బర్వతగహ్వరంబు పురి దివ్యారామమున్ భవ్యమం
దిరమున్ ఘోరవనంబు బంధుర నదీతీరంబు సంసార సా
గరమున్ నాటకశాలలున్ వెదకినన్ గాంచంగలేమొందు నీ
స్థిరవాసంబిదిశ్వసృష్టి నెందుఁగలదో తెల్పంగదే శాంతిరో ౨

చిఱునవ్వొప్పఁగ వాఁడి చూడ్కులలరన్ జేడెల్ మనంబిచ్చినన్
చిఱుతల్ పల్కులఁ దేనె లొల్కఁ జివురుంజేసాచి పైప్రాలినన్
సరసీజానన వీణచే మృదుకృతుల్ శ్రావ్యంబుగాఁ బాడినన్
పరమాహ్లాదము కల్గునే యచట నీ ప్రాపుండమిన్ శాంతిరో ౩

రచన ప్రౌఢిమ శ్రావ్యమై లలితమై రాజిల్లు కావ్యంబులన్
వచనశ్రీలు రసాభిరామములుగా వర్తిల్లు నాఖ్యాయికా
ప్రచయంబందుఁ బ్రసన్నజీవకళలన్ భాసిల్లు చిత్రంబులం
దెచటంగానము నిన్ను నీ నిలయమొందింపారునే శాంతిరో. ౪

అతివృద్ధాంగనయైన వంధ్యసుతుఁ దానైకన్న పుట్టంధుఁడే
వెతలేకుండఁగఁ గన్నులంబడసినన్ వేశ్యాంగనాలోలుఁడా
పతియర్ధాంగిని గాఁగిలించుకొనినన్ భావింపఁగా వీనియు
న్నతి యెట్లున్నదియూహ నీవలరకున్నన్ బేర్మిమై శాంతిరో. ౫

౧౬౩

సుబోధ

శ్రీ పులిజాల గోపాలరావు గారు

సీ. నాగేంద్రపదఘట్టనలకోడి రాయంచ
కోరకుండునె బిసాంకూరములను
అశనిపాతంబుల కడలి సారంగంబు
గ్రోలకుండునె ఘన స్రుతరసంబు
ఫలములు దమ మేనఁ బడునంచుఁ గోయిల
యొల్లకుండునె చూతపల్లవములఁ
జెఱగల్లునను భీతిఁ జెంది షట్పదములు
మఱచునే మకరంద మధురిమంబు

గీ. నిరత సత్కీర్తి కాంత సచ్చర్ణంకమల
మధురస స్ఫురితానంద మామకీన
బుద్ధి యన్యప్రసాదితోద్బోధనలకుఁ
గలుషితంబౌట కొప్పునే కన్నతల్లి. ౧

చ. గిరి శిఖరాగ్రమెక్కిఁ దలక్రిందుగ సాహసమేర్చి దూఁకినన్
శరనిధి మున్గినన్ మదగజంబుల కోరలఁ బట్టిలాగినన్
గరళము మ్రింగినన్ ఫణిఫణంబులఁ బట్టిన వహ్నిఁ జొచ్చినన్
మరణము రా దకాలయిన మర్త్యులకెప్పుడు మానవేశ్వరా. ౨

గీ. పిడికెడన్నంబు నెవ్వరైనఁ బెట్టిరేని
మారుమాటాడక విధేయుఁడై రయమున
నెట్టియాజ్ఞలనైనఁ జేఁబట్టవలయు
సేవకులకిది విధిగాదె క్షితితలమున. ౩

౧౪౪

కృతజ్ఞతాతత్త్వము

శ్రీ అయితరాజు కొండల్ రావు గారు

క. వెసనీని కోర్కులెన్నియొ
పసజెడి వైళంబె యహిత పరిణతినొందున్
పొసఁగదు మామతిగావున
నొసఁగని వరములకుసైత మొగివందనముల్. ౧

క. దొసఁగులు మూడెడివరములె
యొసఁగవనుటజూడవాని నొసఁగమియే, మే
లొసఁగుటగావునతండ్రీ
యొసఁగని వరములకుసైత మొగివందనముల్. ౨

క. పసియిది పసిగాదిదియని
పసిబాలురఁ బోలుమాకుఁ బాడియెచూపన్
గొసదీర్పరినీవగుటను
నొసగని వరములకుసైత మొగివందనముల్. 3

క. పసగఁద్రికరణవిపాకం
బెసఁగని కోరికలనీయ నెగ్గగుదానన్
కసిగాయ వగరెగాదే
యొసఁగని వరములకుసైత మొగివందనముల్. ౪

క. కసిగొని హిరణ్యకశిపుఁడు
ఉసిగొని ఘంటాసురుండు నొడిసిరివరముల్
మసఁగె నెశుభములు? గావున
నొసఁగని వరములకుసైత మొగివందనముల్. ౫

౧౪౪
సామెత

శ్రీ అమరచింత పద్మనాభయ్యా గారు

ఉ. రంగదరాతిభంగ కరరాజితచారుకురంగ నిర్జితా
నంగకృపాంతరంగ భువనత్రయపూజిత రామలింగస
త్సంగశుభస్ఫురాంగ పరతత్త్వసమంచిత మౌనిపుంగవో
త్తుంగమనస్సరోరుహావధూవ్రతచంద్ర గిరీశ శంకరా. ౧

ఉ. కోతికిపుండు గర్కటికకుంతితగర్భము రంభకున్ఫల
వ్రాతము హస్తికి న్నిదుర బాలునకు న్నెలసంది రోగికిన్
ఘాతనిదర్శనంబు నవతోయజగంధికిసహ్నాపాతము
న్నోబ్తుకుశూలరోగమును పోకకెచంద్రగిరీశశంకరా. ౨

ఉ. దాతలటన్న పూర్వమునదాతలుదాతలుగారుయాచక
వ్రాతకళాసమర్థత కృపామతియైకనిగౌరవించిన
న్దాతయతండెధాత్రికి విధాతయతండెధనప్రమత్తులౌ
ప్రేతలుదాతలౌదురె ధరిత్రినిచంద్రగిరీశశంకరా. ౩

ఉ. వేటసిఫాయిడేగ రణవీరునిచెంగటిపెద్దకత్తిమం
దేటుతుపాకిదెబ్బ మొలకేసినబాకు ఫిరంగిగుండు భీ
న్నోటుతెమంచరాపుశమనోగ్రపుచూపుభవత్సుకీర్తనల్
గాటపుదుర్విపన్మదము గాలికిచంద్రగిరీశశంకరా. ౪

ఉ. పొందుగధర్మశాస్త్రముల పోకడమూర్ఖులకెంతజెప్పిన
న్నిందురె యూరబందులకు వేడుకమీరగ భక్ష్యభోజ్యము
ల్ముందరబెట్టినం దినునె మోదముజెందునె చెందబోదురా
కేందుయశోవిశాల జగదీశ్వర చంద్రగిరీశశంకరా. ౫

౧౪౬

హితము

శ్రీ బొమ్మకంటి యోగానందరావు గారు

చ. అరయఁగ నెన్నిమార్గముల యత్న మొనర్చినఁ గార్యసిద్ధి చే
కురుట మహాశక్తి కార్యములు కొన్ని ప్రయత్నము చేయకుండినన్
దొరకొను సత్ఫలంబు దరితో నదిగావున సర్వకార్యముల్
ధర సఫలంబుఁ గాంచుటకు దైవము కారణమంచు నెంచుఁడీ. ౧

మ. అరరే పొట్టకుఁ బట్టెడన్నమునకై యత్యంత కష్టంబులన్
ధరణిన్ బొందుచు నీచమానవుల చెంతన్ దాస్యమున్ సల్పుచున్
నరులై సత్కృతులిచ్చుచున్ బహు దురన్తంబైన కార్యంబులన్
జరియించున్నరుఁ డాత్మయందెవ్వడు నెంచన్ బోడు మోక్షంబొగిన్.

చ. నడవడి మంచిచేయుటకునై కడుకష్టము దోఁచుచుండు దు
ర్నడవడి లభ్యమౌట సుకరంబగు నొక్కశిలన్ నగంబుపైఁ
గడపుట భూమినుండి కడు కష్టముతోఁ జనుగాని యాశిలన్
దడయక కొండనుండి వడిధారుణిపైఁ బడఁద్రోయ చుల్కనా. ౩

చ. ఒరులకుఁ గష్టమబ్బినపు డుర్వి దయాళువు లార్యులైన వా
రరయఁగ స్వీయ కష్టముగ నాత్మదలంచి విచార మొందు చుం
దురు సకలేంద్రియంబులకుఁ దోఁచెడు కష్టము లెల్లఁ గాంచి తా
మరుదుగ దుఃఖ మొందు నయనాంబురుహద్వయ మెన్ని భంగులన్

చ. తరుగని ద్రవ్యమున్నదని తద్దయు గర్వమునొంది క్రిందు మీ
దెఱుఁగక సంచరింపకుఁడ హీనమతిన్ ధనులార చూడుఁడీ
యురుతర హేమ భూధరము నొక్కని దావలచేత నక్కటా
ఎఱుఁగమె వంగిపోవుటయు నెంజఱుచెప్పను యొప్పిదంబుగన్. ౫

౧౪౭

దుస్సాంగత్యము

శ్రీ చిదిరె లక్ష్మణశాస్త్రిగారు

ఉ. దండవిఘట్టితంబొ పదతాడితమైననుగాక భోగి యు
ద్దండరయంబునన్ గరువఁ దాఁ జనుదెంచు నదంతె కాని దు
ష్టుండహికంటె ఘాతుకుఁ డసూయతవైరముఁ బూనుగాన నీ
వండకుఁ జేరఁబోకు కడు హానిఘటించును నీకు మిత్రమా. ౧

గీ. కఠినరావంబహేతుక కలహబుద్ధి
నిజగృహాగతవారణ నీచగుణము
నిరత సంతోషహీనమై నెగడునట్టి
శ్వాన ఖలయుగ్మ భేదంబు గానలేము. ౨

సీ. కన జగతిసిద్ధని గర్వమొందఁడెవండు
విషయి యాపదలేక వెలసెనెవఁడు
వనితలఁ గని కామవశుఁడు గాఁ డెవ్వండు
భువినర్థి పూజ్యతఁ బొందె నెవఁడు
దండధరుని బారిఁ దప్పిపోవు నెవండు
నృపులకిష్టుండయి నెగడెనెవఁడు
నవని నిర్ధనుఁ గని యాదరించు నెవండు
పొలఁతిబుద్ధుల మేలు పొందెనెవఁడు

గీ. కుజనవాగురనిపతిత కోవిదుండు
పుడమి నెచ్చోట నిడుమలఁ గుడువఁడెవఁడు
కుతలమున దుష్టసంగతి కూడదన్న
నయము నా నుడి సత్యంబు నమ్ముమన్న. 3

౧౪౯

కామగ్రహావేశము

శ్రీ నరహరి గోపాలాచార్యులు గారు

మ. స్థిర సమ్మోహన యంత్రముంగనితి నేధీయుల్లునుండాక సం
బర దేశంబు గమింతురంచు మదిలో భావింతువా పూర్వ మి
ద్ధర సర్వజ్ఞునిచేత భంగపడి ప్రేతంబైతి వింకైన భీ
కరమా విష్ణుసుదర్శనంబెరుఁగు మా కామగ్రహావేశమా! ౧

శా. బాల్యంబందు నెరుంగనైతిని భవద్వక్త్రంబెవో నైన వా
త్సల్యంబేర్పడ యౌవనాగమమునన్ సంతోషినై కోర్కె సా
ఫల్యంబౌనని నీదుసఖ్యమటు సంభావించితింగాని నా
కల్యంబేర్పడదయ్యె కాలమహిమన్ గామగ్రహావేశమా! ౨

మ. చెడుగా గర్వముఁబూని సాధుజనులన్ జీకాకు గావింతు ప్రము
క్కడివై యిక్కడ శత్రుమర్దన సమగ్రక్రోధులౌ వారి ముం
దడుగే సాగదు నీకు నాగినటులైనం బాదరక్షాప్తిఁ బో
కడలంబెట్టుదు రంత గర్వ మడఁగన్ గామగ్రహావేశమా! 3

శా. జంగంబుం బరికించి శ్వాన మతిరోషంబొప్ప బౌబౌ యటం
చుం గర్జించిననేమి యాతనికి సంచుల్నిండవా? పౌరు లె
ల్లం గారాబముతోడ భిక్షమిడరా? లాభంబునుం గాంచఁడా!
కంగారుంబడఁబోకు శ్వానము బలెన్ గామగ్రహావేశమా. ౪

శా. ఎన్నాళ్లిట్టులు వాగినన్ వృథయె లక్ష్మీనాథుఁ గీర్తించుటా?
చెన్నంగాంచెడి రామమూర్తి కథయా శ్రీకృష్ణు చారిత్రమా
చిన్నంబుచ్చెడి కాని స్వాంతము వృథా చింతాభరంబెందు కిం
కన్నా జోలికి రాక శాంతి గనుమా కామగ్రహావేశమా! ౫

౧౪౯
వేశ్యాగర్హణము

శ్రీ తిరుమల బుక్కపట్టణం రంగాచార్యులు గారు

సీ. గవ్వకైననుగాని గతిలేకయుండిన
పండుగ దినములు పరిక్షవిల్ల
అంగటింటికిబోయి రంగుగా బొంకించి
దీనతతోనైన దినుసు తెచ్చి
పంచభక్ష్యంబులు పరమాన్నములు చేసి
నీకుఁజూపింపక నీరజాక్ష
నాయకసానికి నైవేద్యమిచ్చిన
తలిదండ్రులును స్వర్గతలము జెంది
గీ. నటుల హర్షించి యవనిలో విటజనంబు
తుదకు దారిద్ర్య రోగజవ్యధలు చెంది
బ్రతికి చచ్చియు నరకాళి భాక్కుగాదె
శీత కాహాస కుసుమతి శ్రీనివాస. ౧
సీ. వేశ్యతో మాటలే వేదపాఠంబులు
వేశ్యయే దైవంబు వేరెలేదు
వేశ్యవేశ్య యటన్న వివిధ పాప హారంబు
వేశ్య సంపర్కమే వృద్ధికరము
వేశ్యల పాటలే వీనులకందంబు
వేశ్యలఁ జూచుటే వేడ్కమాకు
వేశ్యలుండినచోట వృషభవాహనుడుండు
వేశ్యలుండినచోట విష్ణువుండు
గీ. ననుచు మూర్ఖుఁడు నరకంబు లందుఁబడిన
సమయములయందు నాయకసాని జఘన
కుచయుగంబులుఁ గాచునే కోమలాంగ
శీతకరహాస కురుచుతి శ్రీనివాస. ౨

౧౫౦

శారదా!

శ్రీ మోటుపల్లి కృష్ణమాచార్యులు గారు

చ. జనని విషంబుఁ బెట్టఁదలఁచెన్ జనకుఁడు కుమారునమ్మఁగా
మనమున నిశ్చయించినను మాన్యుఁడు గానటువంటిరాజు స
జ్జనధనముల్ గొనంగ సతి సంపదలన్ హరియింపనెంచినన్
ధనికుఁడు లోభియైన వలదంచను చెప్పఁగలారె శారదా. ౧

ఉ. నవ్వకు సత్సభాస్థలిని నవ్వకు నీదగు తల్లిదండ్రితో
నవ్వకు పెద్దలన్ గనిన నవ్వకు నీయజమానుతోడుతన్
నవ్వకు లేనివానిఁగని నవ్వకు మన్య సతీలలామతో
నవ్విన చేటుమూడునని న్యాయవిదుండన వింటి శారదా ౨

ఉ. అక్కరగల్గు కాలమున నాపదవేళలఁ బిల్వకుండ నే
చిక్కు దరిద్రతాదశను చింతిలుచుండినవాని నార్తితోఁ
జక్కఁగ స్వార్థరిక్తగ విచారణచేసి మెలంగువాఁడె పో
నిక్కపు బంధువంచు జనసీ సుజనుల్ వచియింత్రు శారదా ౩

చ. విషము విషంబుగాదకట విప్రులసొమ్ము విషంబుసుమ్ము యా
విషము మదంబుచే ననుభవించినవానినె సంహరించు నీ
విషమది పుత్త్రపౌత్త్ర సుపవిత్ర కులంబడుగంటఁ జేయు దు
ర్విషమని నమ్మి భూసురుల విత్తమునంటఁగ రాదు శారదా. ౪

ఉ బొంకనివాఁడెయుత్తముఁడు పుణ్యుఁడు శత్రువుతోడఁ జివ్వకున్
జంకక నిల్చువాఁడె బలశాలియు నర్థికరంబు సాఁచఁగా
గొంకనివాఁడె దాత నిను గూర్మి భజించి తరించువాఁడె యే
వంకయు లేనివాఁడనుచుఁ బల్కిరి కోవిదులెల్ల శారదా. ౫

౧౪౧

హితబోధ

శ్రీ ఆత్మకూరు అంజనిదాసు గారు

గీ. వలదురా కల్లు సార నీ తెలివిఁ జెఱచు
నూడఁబైబట్టలై తెక్కలాడఁజేయు
సిగ్గువిడఁగొట్టుఁ బట్టించు సిగలుసిగలు
సకలపాపంబులకుసిల్లు సారకల్లు. ౧

గీ. కల్లు భంగు సారాయిచే సిల్లుకల్లఁ
గా బికారులై చెడెడి మూర్ఖత్వమేల
నీచ దుర్వ్యసనంబుల న్వీడి సకల
భూతదయఁగల్గి వర్తింప నీతియగును. ౨

గీ. చాలుచాలు వాదన కురులీలఁ దెలియ
కేల వాగెదు ధనమద మేలఁజూప
తను బలములకు గర్వింపఁ దగదుసాధు
జనుల దూషింపఁబోకు నాశనముగల్గు. ౩

౧౪౨

చిత్రము

శ్రీ వైద్యం రాజారామ్ గారు

మ. అవధూతోత్తములైన జ్ఞాననిధి యోగాభ్యాసులైనన్సదా
సువివేకుల్ మునిముఖ్యులైనను ముముక్షుల్ భక్తివైరాగ్య భా
గవత శ్రేష్ఠులునైన వైష్ణవులు నిష్కాముల్ జటాధారులై
జవరాండ్రంగని కాములైరి యకటా చర్చింపఁగాఁ జిత్రముల్. ౧

౧౫౩

నమ్మరాదు

శ్రీ కందాళ లక్ష్మణాచార్యులు గారు

చ. వనితల నమ్మరాదు చెలువంబగు పల్కులఁ బల్కి యూరకే
మనముఁ జలింపఁజేసి దమమర్మముఁ జెప్పక మాయబుత్తురో
దనుజవరేణ్యా నామనవిఁ దప్పకఁ జిత్తమునందుఁ జేర్చి కా
దనకను దీనిఁబంపు మహాదాపదచేకురు నిక్కమియ్యెడన్. ౧

౧౫౪

విచారణా

శ్రీ బి. కృష్ణదేశికాచార్యులు గారు

శ్లో. శ్రీస్త్రాద్యుష్మాకమత్యుజ్జ్వలనిజకరుణాలోకమాత్రైకపాత్రం
యంకించిన్మర్త్యమాత్రంకలయతిపురుహూతోపమైశ్వర్యధుర్యం
యన్నిత్యావాసహేతోరురసిమురరిపోఃకౌస్తుభప్రస్తరోపి
ప్రఖ్యాతాంమణ్యభిఖ్యాంకలయతిమహతాంసన్నిధిఃకింనధత్తే ౧
లోకేసంతిమహాన్తోలౌకికవిద్యాప్రచండతరధిషణాః
నహిసన్తిబ్రహ్మవిద్యానిపుణాస్తత్రచసంతివక్తారః ౨
అతిధనవన్తోబహవోనచ తేకుర్వంతిసత్సువినియోగం
తద్వత్కుశాగ్రధిషణాఃప్రయతంతిహినైవబ్రహ్మవిద్యాయాః ౩
యతమానాఅపికేచనస్వయంతుతీర్త్వాంప్రయాంతిముక్తిపథం
లోకోపకరణదక్షాదృశ్యంతేనైవభూరిశస్సంతః. ౪

౧౫౫

మానసబోధ

శ్రీ రాణీ వేంకటలక్ష్మాయమ్మ సర్ దేశాయి గారు

గీ. అంగమా యిది కడు క్షణభంగురంబు
సంపదది యెన్న మిగుల చంచలముఁ గాంచఁ
గాలుఁడు సమీపవర్తియై కాచుచుండు
హరిని ధ్యానించు మానందమబ్బు మనసా. ౧

గీ. బాహ్య శత్రుజయంబునఁ బ్రాభవంబు
గలుఁగ దెప్పుడు జగతి నిక్కంబుసుమ్మి
యెదుగు కామాదిషడ్వర్గ మదిమి భక్తి
హరిని భజియించు మానంద మబ్బు మనసా ౨

గీ. సారమును లేని సంసార సాగరమున
మునిఁగి పుట్టుచు గిట్టుచు మోహమొంది
దరినిఁ గానవు నీబాట నెఱుఁగలేవు
హరిని ధ్యానించు మానందమబ్బు మనసా. ౩

గీ. బలవదింద్రియ నిగ్రహపరతఁ గల్గి
వీతరాగాత్మయుతమవై వెలసి దంభ
వృత్తిఁ బోనాడి విమల సద్వృత్తిచేత
హరిని భజియించు మానందమబ్బు మనసా. ౪

౧౫౬

ఆత్మబోధ

శ్రీ గొట్టుపర్తి సుబ్బారావు గారు

ఉ. దగ్గఱరాని చుట్టములు దాతయుఁ దల్లియు నాలుబిడ్డలున్
మ్రగ్గెడు నట్టికాలమున నాయకు లోఁబడి యట్టివారికై
యొగ్గను సిగ్గులేక యెటో హీనధనం బొడఁ గూర్చుచుండ్రుతా
మొగ్గి యనేక దుష్కృతుల గోలి మనుష్యులు వేంకటేశ్వరా. ౧

చ. పరగ పురాకృతానుగతి బ్రాహ్మణులై జనియించి ధర్మమున్
దొరఁగియుఁ బొట్టకోసమయి దుష్కృతకర్మము లాచరించుచున్
దరమని యైహికంబు విరతిన్ గొనకల్పుల సేవకే త్రైకం
దొరలుచు మూఢచిత్తులయి ద్రోతురు కాలము వేంకటేశ్వరా. ౨

చ. సరసవధూ విలాసములు సౌఖ్యమటంచని మోహపాశమున్
దురుమఁగలేక దుర్భ్రమల తోఁ దుతదృశ్యపదార్థమెల్ల సు
స్థిరమని నమ్మి నీ పరమ తేజముఁ గాంచెడి దారిఁ ద్రొక్కఁగా
నరుగరు మానవాధము లయారె ధరాస్థలి వేంకటేశ్వరా. ౩

ఉ. స్నాన జపాగ్ని హోత్రముల సల్పఁగశక్తి యొకింత లేదికే
దానముగాని లేని యెడ ధర్మము గాని యొనర్ప యాత్రలన్
బూని చరింపఁగా మదినిఁ బూననొకప్పుడ కేని యెట్టులీ
దీనునిఁ బ్రోవనెంచెదో యతిప్రమదమ్మున వేంకటేశ్వరా. ౪

చ. తనువు లశాశ్వతంబులని దారసుతాదులు వ్యర్థమంచు నే
మనమున నూహఁజేసియును మానఁగలే నతిసౌఖ్యలోలతన్
నినునొకసారియైన కడు నిశ్చలతన్ గొలువంగలేన హా
వనరుహనేత్ర నన్నెటులఁ బాలనఁ జేసెదో వేంకటేశ్వరా. ౫

౧౫౬
కలికాలవాహినీ తరంగములు
శ్రీ కే. రామచంద్రం గారు

ఉ. ముక్కు మొగంబు లేదనుచు మూల మెఱుంగక నల్లజాలకున్
మ్రొక్కెద రంచు భక్తులను మూర్ఖప్రదూషణఁ జేసినంతనే
చిక్కెనె యీశ్వరుండు చెయిఁ జిక్కెనె పండిత రాజ్యపీఠమున్
అక్కట నాస్తివాదమున నంతయు శూన్యమె యైనసత్యమే. ౧

ఉ. కామము వీడలేరు పరకాంతలఁ జూచిన నోర్వలేరు ని
ష్కామముఁ బూనలేరు కనకంబునుఁ జూపినఁ గ్రూరకృత్యముల్
సామము వీడి చేయుదురు సంధ్యలు నింద్యము లంచుఁ బుచ్చి దు
ష్కామముచేత నాలయము గంగను గూల్చెబె వీరి ధర్మముల్ ౨

౧౫౭
ధర్మబోధ
శ్రీ పూజారి సోమలింగం గారు

గీ. పరుల కుపకార మొనరించుకొఱకె మనము
తనవుఁ దాల్చితి మని యెంచి ధర్మబుద్ధి
నెప్పుడును మనోవాక్కుల నెట్టిజీవ
రాసులకు హింసఁగల్గింప రాదుసుమ్ము. ౧

గీ. సజ్జనుల యందు లేని దోషములఁబన్ని
నింద పాల్జేయఁ బూనెడి నీచులెల్ల
కాలిపోదు రసూయాగ్ని కీలలందు
ముందుఁగూడ దుర్గతులనే చెందఁగలరు. ౨

గీ. తెగఁబొగడుకొను తనుఁదానె తెలివిలేని
మానవుఁడు గొప్పవారలఁ గానలేఁడు
గర్వమున నెంచుఁ దనవంటి ఘనుఁడు లోక
మందు నెందును గనరాఁడటంచు మదిని. ౩

౧౫౬
జీవమా

శ్రీ రెడ్డిసెట్టి హనుమద్దాసు గారు

చ. పరులను వేఁడఁబోకు శివభక్తులఁ గన్గొని దూరఁబోకు పా
మరులనఁ జేరఁబోకు ధనమత్తులతోఁ గలహింపఁబోకు భూ
వరులను నమ్మఁబోకు గుణవంతుల సంగతి మానఁబోకు శ్రీ
గురునిపదారవిందములఁ గోరిభజించి తరించుజీవమా. ౧

చ. కలిమియె శాశ్వతంబనుచు గర్వముసెందకు మెల్లకాలముౝ
నిలువదు భోగమెప్పటికి నిత్యముకాదిఁక నెంచిచూడ వె
న్నెల జనుచుండు మాడ్కి మదినేరక మాయనుజిక్కి దుర్మతిౝ
దలఁపక గీర్తిచేనిలను ధన్యతఁబొందుట మేలు జీవమా. ౨

చ. అమిత ధరాతలంబు కనకాద్రి సమానధనంబుఁ గూర్చియుౝ
సమహిత గోప్రదానములు సామజదానము లశ్వమేధముల్
క్రమముగ నెన్ని సేసినను కామవిరాముని కీర్తనాళికిౝ
సమమవిరావునమ్ముమిగి సత్యము నీమదిలోన జీవమా. ౩

చ. నిమసము నొక్కతావునను నిల్వదె యీమనసేమి పాపమో
కమలభవుండు దీనిమతి కల్పనసేయుటకేమి మూలమో
క్రమమునుదప్పి యక్రమముగాఁ జరియించుటకేమి న్యాయమో
భ్రమఁగొని దీనితోఁ జెలిమిఁ బట్టుట మోసముసుమ్ము జీవమా. ౪

చ. ఎక్కడి దుర్దినంబొ యిది యేమివిచిత్రమొ చెప్పరాదిఁకౝ
మ్రొక్కుదు పెద్దలంగనియు మోదముతోఁదుతి మోమువంచియుౝ
జక్కని స్త్రీలఁజూచి యతిసంతసమంది వరించుచుందు రీ
కుక్కగుణంబు మానవులఁగూడుట మోసముసుమ్ము జీవమా. ౫

౧౬౦

సంసార తరణము

శ్రీమతి రూఖ్వానుపేట రత్నమ్మగారు

క. సకలార్థప్రద నీకృప, యకళంకుల కబ్బుఁగాక నవరిన్ దయదా
ప్రకటించుకొనెడి జనకం, టకులకు దుర్లభము వేంకటాద్రివిహారా.
క. పలుమరు సంసారంబను, వలలోఁబడి పక్షివిధము వాపోవుచుబల్
కలహములుపూని యమ బా, టలుపట్టిరి జనులు వేంకటాద్రివిహారా
క. ఎరుకఁగల వారలైగురు, కరుణామృతమందిరేనికర్మముదొలఁగున్
ధరనట్లుఁగాక తుదముట్టరు నరులెన్నటికి వేంకటాద్రి విహారా.

౧౬౧

ధూర్జటీ

శ్రీ గుండా ముక్తిలింగం గారు

చ. అరయఁబతివ్రతాంగనల కడ్డములే దొనరింపఁ బూనినన్
హరిహర పంకజాసనులనైన గణింపక దెబ్బలన్నచో
మురిపెము తోడుతన్ మును త్రిమూర్తుల నత్రి మునీంద్రుభార్య బా
లుర నొనరించి తొట్టియల లోనిడి యూచినమాడ్కి ధూర్జటీ ౧
ఉ. దానముఁజేయునట్టి నెఱదాతలఁజేరియు వద్దటన్న య
వ్వానికి శిక్షగల్గు మురవైరికి మూడడుగుల్ ధరాస్థలిన్
దానముఁజేయఁబూన బలి దానవనాథుడు దాని మాన్పగాఁ
బూనియు భార్గవుండు చెడిపోవఁడె కన్నొకటయ్యె ధూర్జటీ ౨
చ. హరుని భజించువారు చతురాస్యుడు వ్రాసిన మూడుపంక్తులన్
జెరపియు మృత్యువున్ గణనసేయఁగఁ జాలరు షోడశాబ్దముల్
పరిమితి జీవనంబజుఁడుఁ వ్రాసిన తొల్లి మృకండుసూతి శం
కరుని భజించి మృత్యువనకగమ్యుఁడుఁగాడె తలంప ధూర్జటీ. ౩

౧౬౨

మిత్రమా

శ్రీ న్యాపర్తి మహబూబలీ గారు

కం. శ్రీకర వృక్షలతాదు ల
నేకవిహంగములు జంతునికరము లెల్లన్
లోకోపకారములు కవి
లోకులు, లోకోపకార లోలురు మిత్రా ౧

చ. ఇది తగదయ్య మత్కృతము నిందున నీకపకీర్తి యన్ననా
కెమురువచించె నంచతని కెంతెయుఁ బాధలొనర్పఁ జూతురే
యది విహితంబటంచుఁ గడు నాదరభావముఁ జూపువారలన్
మది ముదమొందమేలనుచు మాన్యతఁ బిల్తురుగాదె మిత్రమా. ౨

ఉ. తా నొక తప్పుఁజేసి తొలుతన్ యజమానినిఁ జేరి చెప్పరా
గా నతఁడే కదన్ సుజన గణ్యుఁడటంచును వానిపక్షమున్
బూని యనేకవాదములఁ బుణ్యజనాళికి నగ్గుసేతు రీ
మానవకోటి కెక్కడిది మంచియు చెడ్డలుసూడ మిత్రమా. ౩

చ. తెలివియొకంతఁ గల్గి గుణదీక్షితులై తగినంత భూస్థితిన్
నిలయములున్ సువర్ణము వినిర్మల కీర్తియుఁ గల్గి సౌఖ్యతన్
మెలఁగినవారికిన్ మదిని మిక్కిలి యీర్ష్యవఁ బూని పెక్కు చి
క్కుల నొనగూర్తు రిద్ధరణి క్రూరులు న్యాయముఁ దప్పి మిత్రమా. ౪

కం. పరధన యువతీహరులయి
కరమరుదుగఁ దనదు నేర్పు కల్పనచేతన్
హరిహరి "మిమునే చెఱచను
నిరుపేదలఁ బ్రోతు" ననెడు నిపుణులు మిత్రా. ౫



[౨౧౧] శ్రీపబ్నకీస్ వేంకటరామనరసింహారావు గారు

[౩_౨౮] మాడపాటి హనుమంతరావు గారు

[౨౨౧] శ్రీ కే, వి, పురుషోత్తమరావుగారు



[౧౧] ఛాలునుస్నతి
శ్రీ బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులుగారు

5



౧౬౩

పుష్పికాజయతు

శ్రీ పేరక రామానుజాచార్యులు గారు

యత్పుష్పశ్రవణేన జాతకవితాసామాజికేజృంభితా
యత్పుష్పస్థరజోఽప్యమూల్యమభవత్ప్రీతాపిథేపోషణాత్
యత్పుష్పంవిబుధాళిశక్తికథనే ప్రారంభతూర్యస్వనం
తత్పుష్పంజయతాంసదారఘువరశ్రీపాదపంకేరుహైః. ౧

విద్వద్భృంగసమూహతుష్టికరణే కించిచ్చ నాలక్షితం
తస్మిన్వైనిరపేక్ష సాహసకరీ దీపావళీపుష్పికా
తత్పూర్త్యైతదభూతపూర్వసురభిర్యేనేహసంప్రేషితా
దద్యాత్తాంరఘునాథపాదకమలేతస్మై శ్రియంసాహసం. ౨

భోభోనాటక కావ్యలక్షణసుధీ శ్శీఘ్రంసమాగమ్యతాం
గచ్ఛామోఽద్యవయంతు భాగ్యనగరే భోక్తుంతదీయంమధు
కింనజ్ఞాతమిదం వృథాచరసి కోలాభోఽత్ర సంలప్స్యసే
పుష్పేస్థాస్యసిచేద్భవిష్యతి సదాకీర్తి స్స్వకీయాస్థిరా. ౩

సురభితదిగధీశా శోభితాశేషలోకా
కుమతిదళనదక్షా కుచ్ఛితధ్వాంతభేదా
విబుధజనమదాళీ విస్తృతాశాంతకీర్తిః
జయతుసకలలోకే పుష్పికాదీపికాఖ్యా. ౪

ప్రతాపరుద్రేణ కృతం సుసాహసం
శ్రుత్వైవతాదృక్ప్రతిబింబితాత్మికా
ప్రతాపబుద్ధిశ్చ కవిత్వగారవే
ధనేన ధైర్యేణచయత్నితాఽభవత్. ౫

౧౬౪

దీపావళీపుష్పము

ఉభయభాషాప్రవీణ

శ్రీసలంతిఫుల్ చక్రవర్తుల రంయాల సింగరాచార్యులు గారు

శ్రీమచ్ఛ్రీనారసింహస్సురగిరినిలయ స్సర్వదాపూజ్యమానో
దేవైర్గంధర్వసాధ్యోరగనరనికరైశ్చక్రధారీ స దద్యాత్
శ్రేయోభూయోఽప్యకృష్టంధనమతివిమలం విద్యయాకోటిశత్వం
తద్వా తేపత్రికాయైకలయతువిభవం పత్రికాస్థాపకస్య. ౧

కావ్యకారమదేభానాం
వాఙ్ముక్తావళిమందసం
దీపికావళిపుష్పాఖ్యం
జృంభతాంసత్పథేసదా. ౨

ఉద్యత్సూర్యసహస్రకాంతి సదృశ శ్రీకాంతయాలింగితో
వర్షారంభఘనస్వరూపకలిత శ్శంఖాదిదివ్యాయుధైః
యుక్తశ్శ్రీసనకాదియోగిసహిత స్సద్భూషణైర్భూషిత
స్సర్వేశఃకృపయావివర్ధయతుతాం దీపావళీపుష్పికాం. ౩

త్వాం కేశవఃపద్మదళాయతాక్షో
హ్యవాచ్యసంస్థూయగుణాంబురాశిః
సురేశవిశ్వేశమహీశదానవై
రాచంద్రతారార్కమిహాభివర్ధతు. ౪

విపశ్చిద్వర బర్హిణాం
నిస్వనజ్జలదాగమా
దీపికావళి పుష్పాఖ్యా
జయతాంపత్రికాభువి. ౫

౧౬౯

ప్రశంసా

శ్రీ ఒద్దిరాజు రాఘవ రంగరావు గారు

బోధాభిః సాధువాద ప్రకటన పటువాగ్వైఖరీమాధురీభి
ర్గాథాభిర్హృద్యపద్యైర్మధుమయకలితైర్వ్యాసజాలైర్విశాలైః
స్తోత్రైశ్చిత్రైశ్చరిత్రైర్వివిధవిషయశాస్త్రార్థవాదైర్వినోదైః
సంయుక్తాగోలకొండా విలసతుసతతమ్పత్రికాఽత్రభూమ్యామ్ ౧

గుణప్రసక్తాచసువర్ణఘటితా
పత్రైఃప్రయుక్తా బహులక్ష్యగామినీ
నిశాతవృత్తిశ్చకరేవిరాజితా
తనోతిసమ్మోదమతీవ పత్రికా. ౨

ఏకత్రగాయతి మనోహరగీతజాలా
నేకత్రశాసతి పితేవ హితైస్సుబోధైః
ఏకత్రమిత్రమివవక్తికథాకలాపాన్
కింపత్రికానవిదధాతిముదం జనానామ్. ౩

వాణిజ్యమేధతే విద్యావర్ధతే మోదతేమనః
జనశ్రుతీనాంశ్రవణాత్తస్మాద్వై పత్రికావరా. ౪

నిజామ్యామ్యామాన్ధ్రాంలిఖితుమపివక్తుంనశక్తాః
సరస్వత్యామాన్ధ్ర్యామితి జనితనిర్మూలవాదమ్
ప్రమాష్టుంసత్కావ్యాన్ జుడతి యతతే గోలకొండా
కృతాన్ దేశీయాన్ధ్రైఃకథ మహ మిహ శంసామి చైనామ్. ౫

౧౬౬

ప్రశంస

శ్రీ నలంతిఘల్ చక్రవర్తుల తంయాల లక్ష్మీనృసింహాచార్యులు గారు

సీ. రమణమీరఁగ మహా రాజవంశోత్పన్న
రాజకుమారాభి రామజనిత
మైతద్గృహంబున నరయఁగఁ బాల్యోచి
తక్రీడలను జాల తనివిఁదీరఁ
గ్రీడించి యౌవన శ్రీయంకురించిన
రాజకీయాధిప రాజితంబు
గా భాగ్యనగరాంత రా భోగభాగ్యస్థ
నృపధనాఢ్య కవీంద్ర విపులకర్ణ
గీ. పుటయుగానందదాయక ముఖ్యమైన త
రలి సువార్తలఁ దెల్పఁగ రవళిఁగోల
కొండయను పత్రికాభిఖ్య కువలయాక్షి
వృద్ధియగుచుండు చక్కని వృత్తిఁగలిఁగి. ౧
సీ. ప్రాసాదకుట్టిమ ప్రాభవంబులు శ్రీకిఁ
గాపురంబైయొప్పు నే పురంబు
విద్వదుత్తమధనీ విలసితానేక ప్ర
సాఫల్య యగుచుండు నే పురంబు
దానధర్మాది సంతాన ప్రకాశత
చే పొలుపందందు నే పురంబు
అఘహార గుణగణ యవననృపాలక
దీపితంబైయొప్పు నే పురంబు
గీ. అట్టి శ్రీ భాగ్యనగరాంతరాతి రమ్య
గోలకొండ సమాభిఖ్య గురుతరమగు

పత్రికా తరుణీమణి పలువిధముల
వృద్ధియైయుండు చక్కని వృత్తిఁగలిఁగి. ౨

సీ. దేశవిదేశ విస్తృత రాజకీయార్థ
వార్తలం దెలిపెడి వన్నెలాఁడి
కవిరాజమానసాకరతిరోహితభావ
మలరింపఁజేసెడి కులుకులాఁడి
యువకుల హృదయసంభవ మృదువాగ్గుంభ
నల తెలివిడిసేయు నవ్యభావ
కలకాలమెల్లఁ బ్రాక్తనల మహనీయుల
వర్తనలను దెల్పు వామనేత్ర

గీ. ప్రకృతిగ ననేక గోప్యశబ్దప్రవచన
మాలికాలంకృతాచార మహిమలకును
నాటపట్టగు పత్రికా హంసయాన
వృద్ధియైయుండు చక్కని వృత్తిఁగలిఁగి. ౩

సీ. నవనాగరికతయు న్యాయవిచారము
తియు కవినాథప్రార్థితయునగుచు
సుందర సంచికా సురభిళపుష్ప మా
లికను దాఁజేఁబూని ప్రకటితమతిఁ
జరియించుచున్న దీ పరమహితంబైన
శ్రీ గోలకొండ పత్రిక సమగ్ర
కరుణామలేక్షణ ఘనసంపదవ్యాప్తి
కలుఁగంగ వెలసిన కమలకమల

గీ. నాథ హృదయనివాస పున్నాగయాన
సకల కలికలుష నిరస్త కమలహస్త
ఘనతరైశ్వర్య విస్తార కాంతకాంతి
కాంతుఁగాఁజేసి రక్షించు గారవమున. ౪

౧౬౭

పత్రికేశ్వరీ

శ్రీ విద్వాన్ గోవర్ధన అళహసింగరాచార్యులు గారు

ఆశుకవి

ఉ. శ్రీ యువతీమనోహర విశేషకృపా పరిలబ్ధభాగ్య భో
గ్యాయురఖండ కీర్తివినయాది గుణాకర సన్మనీషవై
పాయక సత్కవిప్రకరపద్యములన్ దగవెల్లడించుచున్
గేయచరిత్రవై వెలయు కేవలమొప్పుగ పత్రికేశ్వరీ. ౧

ఉ. శారద నీరదాబ్జ విధుశారద ఫేనతుషార మల్లికా
శారద తారహీర ఘన సారపటీర మరాళకాశమం
దారఫణీంద్ర జాతులను దప్పకమించెను నీయశంబహో
ధారుణి గోలకొండ పురధామిని భామిని పత్రికేశ్వరీ. ౨

శా. రాజా వేంకటరామరెడ్డి సుతవై రాజద్యశశ్శాలివై
తేజోరూప విభాసమానవతివై దివ్య ప్రభారాశివై
భ్రాజత్పండిత పద్యగద్య నికరోద్భావైక సంభావ్యవై
భూజానుల్ నుతియింపనుండుమిక నీ భూమిస్థలిన్ బత్రికా. ౩

గీ. సురవరాన్వయాబ్ధి సోమసమానుడౌ
శ్రీ ప్రతాపరెడ్డి శేఖరుండు
వృద్ధిసేయ నీవు వేయువత్సరములు
దనరుమమ్మ భూమి ధైర్యమతితో. ౪

౧౬౮

కవికోకిల

శ్రీ వేలూరు మాణిక్యరావు గారు

సీ. ఎలమావిఁ జివురుటాకులనున్న యొగరునీ
తలకెక్కఁ గనులెఱ్ఱఁ దనముఁగాంచి
యల మధూకముల తేఁతాకుఁదాకిన తావి
యొగసి మత్తనుమేన నిగుడఁజేసి
మందగతులవన మందు నిద్దురఁజెంది
పంచమశ్రుతిఁగూకు పాటమఱచి
యుండివత్సరమున కొకతూరి ధ్వనిఁజేయు
కవివరు లెన్నియో కథలఁజెప్పి

గీ. బయటి కీడ్చిరి నిన్ను తీవ్రముగ గోలు
కొండ సంచికా! నిద్రించి గుఱకవెట్టు
కవుల మేల్కొల్పఁ జీరిన కరణి నీదు
నియతి మంచిది కావున నేర్పు సకవి
కోకిలాకీర్తిఁ గాంచుమా కొఱఁతలేక. ౧

మ. గిరులున్ గైరికముల్ వనంబులు మహోత్కృష్టంబుగా నీరజా
కరముల్ నిత్య పయఃప్రపూరితతటాకంబుల్ నదుల్ దుర్గముల్
పురముల్ పూతశివాచ్యుతాలయములున్ బుణ్యస్థలంబుల్ నిరం
తరమున్ గీర్తికి మూలమై నిలిచె మా నైజాము రాజ్యంబునన్. ౨

౧౬౯

గోలకొండ పత్రిక

శ్రీ కే. వి నృసింహాచార్యులు గారు

సీ. భైక్షమే కవిరాజు బ్రతుకుఁగాఁ జేసిన
కాలమింతటమార్పుఁ గల్గనయ్యె
సేరుబియ్యము రాగి చెంబు దుప్పటి కల్లు
కవిత కెంతో భాగ్య గరిమయబ్బె
సంభావనమె వచ స్థలపరీక్షాలబ్ధ
దినములు కవులకుఁ దేజమొసగ
యుద్ధవీరులఁబోలె యొక్కుమ్మడి నిజాము
కవిచంద్రు లుదయించు కాలమొదవె
గీ. లలిత కవితా వితానవిలాసభాస
వాసపేశలతాంగి! దీపావళీసు
మంబునీతల నమితంపు మంజులతనుఁ
గూర్పుఁగావుత సిరిపండ గోలకొండ. ౧
సీ. అధునాతనకవి వ్యాప్తవా గ్బద్ధమహా
యతుల ప్రబంధవాహ్యాళిఁజూడ
నవరసభావ విన్యాస నాటకరాజి
పటలి గాంభీర్యంపు నటనఁగాంచ
శ్రవణపేయానూన కువలయామోదుతా
చాటుధారలఁగుల్కు నీటులరయ
ప్రాచీనశాసన ప్రాభవసంకీర్త
నామృతపూరంబు నభిలషింప
గీ. నేడు సత్కావ్యవీచికా నివహమందు
వ్యగ్రమతినీదు తండ్రి యుయ్యాలలూచి

పెద్దఁజేయఁగఁ దలఁచె నీ పేరు నింక
రత్నములకుండ గోల్కొండ ప్రతిభనిండ. ౨

గీ. అనుపమానమమేయ మత్యంత సౌఖ్య
మయ్యె నీసౌకుమార్య మవ్యాజశీల
లెన్న నైజాము కవులవా గ్వైభవనిధియె
నిన్న నీతండ్రి విజ్ఞాన నిధియగుటను. ౩

గీ. వీధినాటకములు చాల పెరిఁగినవ్వ
భవ్య లలితంపు టాకీలు ప్రజ్వరిల్లు
నట్లు పేరూరులేకుండ నణఁగియుండు
కవులఁ బిలచితె? గోల్కొండ కళలునిండ. ౪

గీ. పిన్నదానవు గోల్కొండ పెద్దవాఁడు
నీదు జనకుండుగా భాగ్య నిలయమైన
హైదరాబాద నీయున్కి నన్నివిధుల
చనువుచే సాకువాఁడు నైజామురేఁడు. ౫

౧౭౦

కుసుమము

శ్రీ కవి రంగదాసు గారు

కం. శ్రీపతికృపఁగలనైజాం భూపాలుని రాష్ట్రమునను భూరికవులకుఁ
బ్రాపునఁగలసుజ్ఞానము దీపావళి కుసుమమనఁగ దిక్కులువెలిఁగెన్

ఉ. ఆంధ్ర కవీంద్ర సంస్కృత మహాత్ముల సత్కవి తావిలాసముల్
సాంద్రతఁ గూర్చె నీకవుల సంచికనామము గోలకొండనై
జేంద్రనృపాల రాష్ట్రమున నింగితసత్కృతి సంగ్రహార్థమై
చంద్ర యశోవిశాలఘన సారవిచారము పారమొందఁగన్. ౧

౧౭౧

దీపావళీ పుష్పము

శ్రీ శిరిసినహళ్ కృష్ణమాచార్యులు గారు

అష్టావధాని - దైవజ్ఞశిఖామణి

శ్లో. కతిచిన్మధుమాధురీధురీణాః కతిచానర్ఘతరార్థభావబంధాః
నిజదేశకవీంద్రసాంద్రవాచః ప్రకటంయాంత్యనిశంభవత్ప్రభావాత్
నైజాంసురాష్ట్రకవినాంకవితానటీయ
మాటీకతాన్నటనమాశువిదేశరంగే
శ్రీగోలకొండకవిసంచికయాచచేట్యా
ప్రోద్ఘాటితప్రథమతిరస్కరణీనితాంతమ్. ౧

మ. అలగీతానులఁ జూపుచున్ మృదుపదన్యాసంబుఁ గావించి ని
ర్మల భావోదయ మబ్బఁజేసెదు నిజాంరాష్ట్రాంధ్ర విద్వత్కవీం
ద్రులనృత్యత్కవితామతల్లి నిపుడుం దూరస్థులౌవారికిం
దిలకింపంగనుఁ జేయుచుంటివి గదా దీపావళీ పుష్పమా. ౩

మ. పలుపూతేనియ లొల్కు పల్కులను కబ్బంబుల్ రచింపన్ విని
ర్గళపాండిత్యము గల్గియున్న నెడలో గాంభీర్యముంబూనియు
మ్మలలోనుండు నిజామురాష్ట్రసుకవుల్ మోదంబుతోఁ బాండితిం
దెలుపంబూనిరి నీసుగంధముననే దీపావళీ పుష్పమా. ౪

మ. విరులన్ నంద వనంబునందుఁ గనుచున్ వేత్త్వ్యబుగాఁ దీయుచున్
సరులం గూర్చినమాడ్కి నీవు నిజరాజ్యంబందు విద్వత్కవీ
శ్వరులంజేర్చి విదేశవాసవిబుధోత్సాహంబుఁ జేకూర్చిను
స్థిరకీర్తిన్ భువిఁగాంచుచుంటివిసుమా దీపావళీ పుష్పమా. ౫

౧౭౨
పత్రికాభివర్ణనము

శ్రీ సముద్రాల లక్ష్మీనృసింహాచార్యులు గారు

సీ. సంస్కృతాంధ్ర కవిత్వ చాతుర్యములటన్న
డాయకముం గాలు వేయువారు
తర్కవేదాంత శాస్త్ర ప్రశంసలటన్న
సభలోన నిలుఁవంగఁ జాలువారు
అవధానహృద్య విద్యా గౌరవములన్న
ధారణాభ్యాసంబుఁ దనరువారు
శబ్దశాస్త్రవిశేష సారస్యములటన్న
వితతవిఖ్యాతిని వెలయువాఱు
గీ. రసికులైనట్టి నైజాము రాజుగారి
రాష్ట్రమందుండు పండిత ప్రతతి నెంచి
లెక్కసేయంగ వేలకు లెక్కమించెఁ
గాన వీరికి సాటి జగానఁ గాన. ౧

చ. దినదిన వృద్ధిగాంచియుఁ బ్రతిష్ఠవహించెను గోలుకొండయం
దునజనియించి పత్రిక బుధుల్ గొనియాడఁగ నిత్యవైభవం
బునను స్వదేశసంగతులు పొల్పుగఁ దెల్పుచు రాజమాన్యతన్
గనియు యశోవిశేషము ననారతమొప్పె జగద్ధితంబుగన్. ౨

క. బాలులవృద్ధులకునునను
కూలంబుగ సౌఖ్యవృద్ధిఁ గూర్పగనర్హన్
జాలిన పత్రిక నిదివే
యేలను గోల్కొండపత్రికే నిజమింకన్. ౩

చ. కరమను రక్తిపాదముల గజ్జియలందెలు మ్రోగుచుండసుం
దరమగు దివ్యగానము హితంబుగఁబాడుచు బాలవృద్ధహృ
త్సరసిజ రంగసీమల యథార్థమునిల్చి యనారతంబులన్
తరికిటతత్తధిమ్మనుచు నాట్యముఁజేయును పత్రికాసతీ. ౪

౧౭౩

దీపావళీ పుష్పాభినందనము

శ్రీ టి. కృష్ణశాస్త్రి గారు

మ. కవితామార్దవ సత్ప్రబంధముల మీరాకై చెప్పి సర్వావనీ
కవిలోకంబు స్వకీయకీర్తిరమ నాకంబెల్ల నిండగ తదో
కవిహారుల్ గనలేని ఖ్యాతిఁగని మీ కందిచ్చిరారీతిలో
కవిమోదంబున గూర్చు మంచి పుడు శ్లోకవ్రాత మోమాధవా. ౧

సీ. చిరుతపళ్లాల నివసించుపండితజన
భ్రమరాళి కామోద భాగ్యమబ్బె
మారుమూలలనుండి మనియెడు విబుధేంద్ర
గంధేభములకు ప్రఖ్యాతికల్గె
నిజగేహపంజర నిర్బంధి సుకవివా
క్పికసంతతికి స్ఫూర్తి వెడలఁగలిఁగె
గౌరవఁబెఱుఁగని కవితాలతాంగికి
ధరణీశరాగ బంధంబు గలిఁగె

గీ. నాంధ్ర గీర్వాణ వాణిఁతి నాదరించు
కాల మెపుడేగుదెంచని గాంచుచుండ
నదిర దీపావళీపుష్ప మవతరించె
సకల రాజన్యమకుట సంస్థాయియగుచు. ౨

సీ. సుకవీంద్రులునుమన స్ఫూర్తిమైస్థైర్యంబుఁ
గాంతువటంచు దీవింతురమ్మ
బుధవర్గములు తమ పుత్రిక రీతిని
వెలలేని ప్రేమఁ జూపింతురమ్మ
రాజన్యులధిక గౌరవముచే జగమందుఁ
బెక్కు ప్రసిద్ధిఁ గావింతురమ్మ

విద్యాధికారులై వెలయు పండితులెల్ల
వింతసారముల గ్రహింతురమ్మ
గీ. తమ నిజాంలోనకవులు పూజ్యమనుప్రాజ్ఞు
లంతనతిశ్రద్ధనూని సేవింతురమ్మ
యఖిలభారతీయాంధ్ర భాగ్యాంకురమ్మ
మహిత దీపావళీకుసుమాభిధమ్మ.

సీ. నేఁడుఁగా సుకవీంద్ర నిబిడ యశశ్చంద్రి
కావళి దశదిశ లాక్రమించె
నేఁడుఁగా పండిత నివహంబున కగణ్య
ఘనమానసోల్లాస గరిమకలిఁగె
నేఁడుఁగా సద్విద్య నేర్చినందుకు ఫల
మిదియేయటంచు నూహింపనయ్యె
నేఁడుఁగా విబుధాళి నిజవంశ నామముల్
సకలోర్విననతిచిర స్థాయిఁగాంచె
గీ. నేఁడుఁగా మహోన్నత నిత్యప్రకీర్తిఁ
బ్రభువరేణ్యుల సత్కృపా పరవశమున
నలరి గోల్కొండ కవిసంచి కాఖ్యతోడ
నిలను దీపావళీపువ్వు మేగుదెంచె

మ. వసుధాస్థాన విరాజమాన సుకవి ప్రజ్ఞావృతంబయ్యు పెం
పెసఁగెన్ బండిత సుప్రతాప జలముగ్బిందు ప్రసారంబుచే
దినతెల్లన్ గనఁ గోలకొండపయి నుద్దీపించుఁ దీపావళీ
కుసుమంబియ్యది లోకమోదమునుఁ జేకూర్చంగఁ జూపట్టెడిన్ స

౧౨౪

దీపావళీ పుష్పము

శ్రీ నేరళ్ల వేంకటాచార్యులు గారు

సీ. కవికాంతులకు గీర్తిఁ గలుఁగింప నొనరింప
బూనరు దీపావళీ పుష్పమొకద
సకల భూస్థలిగేరు సద్వార్త నెరుఁగింపఁ
బోలుపు దీపావళీ పుష్పమొకద
పండిత పక్షమై బరుల బింకమడంపఁ
బూనఁగు దీపావళీ పుష్పమొకద
జ్ఞానహీనులను సుజ్ఞానులఁ గావింపఁ
బూను దీపావళీ పుష్పమొకద
గీ. అహహా యిద్దాని గుణము లింతని వచింప
నలవియే శేషునకును నిత్యము గణింపఁ
జోకఁబడు మేల్మిచె విశదీకరింప
మేటి దీపావళీపుష్ప మేకలంప ౧

ఉ. తావక సద్వచస్తతి సుధారస బిందువు లుప్పతిల్ల దీ
పావళి పుష్పమా! తమక మార యశోమణి హారవాసివై
పావన సజ్జనభ్రమర పంక్తులు నీదరి నాశ్రయించఁగా
నీవు జగత్ప్రసిద్ధిఁబడు దేయును వారి కొకింతవింతయే. ౨

౧౨౫

దీపావళీ ప్రసవము

శ్రీ పరవస్తు నంబెరుమాళ్లు గారు

చ. చెదరుగదా నిజాం కవులఁ జెందినదుర్యశమింతలోనఁ గాం
చెదరుగదా యశోరమ నశేషకృషీగవిరాజులిందు మిం
చెదరుగదా విదేశకవి సింహులవాక్పటి మంబుకంటెఁ బు
చ్చెదరుగదా స్వకీయముగఁ జెప్పినపద్యము లెల్లమీరు గూ
ర్చెదరుగదా సుమోపమ సువృత్తసరంబులు దేశమాతకి
చ్చెదరుగదా ధరింపఁ బరసీమలవారు భ్రమింపఁగా లిఖిం
చెదరుగదా స్వదేశకవిశేఖరు లిందరటంచునప్డు మె
చ్చెదరుగదా నిజామున విశేష కవీశ్వరు లుంటచే నుతిం
చెదరుగదా కవిత్వమునఁ జెందెడుకీర్తి నగణ్యమంచు నెం
చెదరుగదా నవీనముగఁ జేరి పఠింపఁగడంగుచుండఁ దీ
ర్చెదరుగదా త్వదీప్సితము రేబవలుల్ గడు శ్రద్ధతోఁ గణిం
చెదరుగదా యశోధనము శ్రేయము పండితనామముల్ నుతిం
చెదరుగదా విదేశనిజసీమల వారలు మీసహాయమెం
చెదరుగదా నిరంతర మశేషభవత్కరుణారసత్వముల్.

౧౭౬

కవి సంచికా

శ్రీ పల్లా చంద్రశేఖర శాస్త్రి గారు.

శ్లో॥ స్వచ్ఛన్దచారికవికౌశికధూమకేతు ర్విస్తారభావకిరణాన్వివిధాన్వికీర్య
ఆహ్లాదికాచసుమనోవరసన్తతీనాం సూర్యప్రభేవవివిధార్థవికాసశీలా.

శ్రీగోలకొణ్డకవిరాజవిరాజమానా
శ్రీశారదోద్భవవిచిత్రకలాప్రపూర్ణా
శ్రీచన్ద్రికేవవితతాకవిసఞ్చికేయం
జీయాత్సదాకువలయప్రతిబోధదక్షా.

గద్యేవసారసవతీయమునేవేయమ్కృతాన్తశరణవతీ
పాజయతువిపులభావాసరస్వతీవగుప్తవిషయావతీ.

యేఽజానన్తః కార్యకృబ్బార్థవాదమ్
దుర్గ్రాహ్యం యేపణ్డితంమన్యమానాః
తేషాం తేషాంమూకభావంవదన్తీ
జీయాత్సేయంసఞ్చికాసత్కవీనామ్.

యేభాగ్యాద్భాగ్యవాన్తవ్యాః ప్రవృద్ధకవికర్మిణః
తేషాముజ్జీవికానిత్యముదేతి కవిసఞ్చికా.

౧౭౭

గోలకొండ

శ్రీ ఆవునూరు వేణుగోపాలరావు గారు

శా. శ్రీ రాజిల్లు నిజామురాష్ట్రమున సంశ్రేయంబుగా నాంధ్ర భా
షా రామామణి వృద్ధిఁజెంద నిజ దేశంబందు వార్తావళిన్
ధారాళంబుగఁ దెల్పఁగా వెలసె నీ దక్షన్ యదృష్టంబె యా
కారంబై యలవార పత్రికయనంగా "గోలకొండా" ఖ్యతోన్. ౧

ఉ. ఆర్థిక సాంఘికైహికమతాదిక నైతిక ధర్మ కర్మ శా
స్త్రార్థ విమర్శనల్ సకల సారములన్ గొని చర్చఁజేసి కీ
ర్త్యర్థము దేశసేవ సుకరంబుగఁ జేయఁదలంచి నిర్ధరన్
వర్ధిలుచున్న దాంధ్రమున వక్తలవాగ్విభవంబుతోడుఁగాన్. ౨

6



౧౨౪

"ధర్మము"

శ్రీ హెచ్. గుండేరావుగారు వాచస్పతి

శ్లో. విశుద్ధసత్వాత్మతయాసదాస త్కర్మాద్యనుష్ఠానతఏవలభ్యమ్
ధర్మంనిజాంతఃకరణస్యవృత్తి విశేషరూపంప్రవదంతిసాంఖ్యాః

తాన్ పుద్గలాన్ పుణ్యవిశేషలభ్యా
నారంభకాన్ దేహవినిర్మితౌస్ఫుటం
వదంతిధర్మం పరమాణురూపాన్
జనానుగా అర్హత తత్వవాదినః. ౨

ఆమ్నాయసందర్శితమార్గవర్తినః
సదా సదాచార పరాయణస్య
అదృష్టరూపోగుణ ఆత్మవృత్తి
ర్ధర్మోభవేత్తార్కికసమ్మతోయం. ౩

యజ్ఞేనయజ్ఞం హ్యాయజంతిదేవా
ధర్మాణితాని ప్రథమాని చాసన్
ఇతిప్రమాణం పరిపశ్యతాంసతాం
మీమాంసకానాంయజిరేవధర్మః ౪

యద్యోగతస్సంఘటతేజనానాం
శ్రేయస్కరందర్శనమాత్మనోహి
తమేవధర్మం పరమంపవిత్రం
శ్రద్ధాలవోభాగవతావదంతి. ౫

ఇత్థంమహాజ్ఞానిషు ధర్మవాచ్యే
సందృశ్యతే విప్రతిపత్తిరేవ
అథాపిసామాన్యతయా సుబోధ్యం
యచ్ఛ్రేయసాంసాధనమేవధర్మః. ౬

శ్రేయస్త్రిదానీంకదరత్ జనస్య
స్వభావతోభిన్నరుచిప్రవృత్తేః
క్లిశ్నాతియన్న్యూనతయా జనోఽయం
శ్రేయస్తుతత్పూరణమేవమన్యే. ౭

అవైదికోవాస్త్వథవైదికోవా
సుధారకోవాస్తు సనాతనోవా
సామాజికోవావ్యవహారవాదీ
నైక్యంప్రవిందన్ననిశందునోతి. ౮

తస్మాదనేకత్వమనన్యయుక్తై
స్సర్వైః ప్రహాతవ్యమితీవసిద్ధం
శ్రేయోజనైక్యం తదభావరూపం
తదేవధర్మః పరమోమతోమే. ౯

తద్బ్రహ్మసాక్షాజ్జనతాస్వరూపం
తదైక్యసంపాదనమేవధర్మః
లోకేఽపివర్ణాశ్రమ భేదభిన్నే
సమంసమాభాతిహిభారతత్వం. ౧౦

సమాజసౌధస్యమహోన్నతస్య
స్తంభాఇమాబ్రాహ్మణముఖ్యజాతయః
తస్మాత్తదాధారతయాసమానాః
సాధర్మ్యమేతత్ ఖలుధర్మతత్వం. ౧౧

౧౭౯

ఆంధ్రనామ సంగ్రహము

శ్రీ శేషభట్టర్ వేంకట రామానుజాచార్యులు గారు

దేవవర్గు

తే. గీ. భాగ్యవంతుల కోర్కులు పండఁజేసి
భాగ్యహీనులఁ గష్టాల పాలొనర్చి
జగములెల్ల నిరంకుశ సరణినేలు
వ్యక్తి పేరొప్పు భగవంతుఁడన నుమేశ. ౧

బ్రాహ్మణవర్గు

తే. గీ. యజ్ఞమన భ్రూణహత్యకు నగ్నిహోత్ర
మనఁగ సిగరెట్లు గాల్చుట కాఖ్య లమరు
యాచకున కొప్పుఁ బండితుండనఁగ వేద
పాఠమనఁగను గవినాఁగఁ జార్వాకేశ. ౨

ఆశ్రమవర్గు

ఆ. వె. గుడిసెవ్రేటు నుంచుకొనుటచేఁ బెండిలి
కానివాఁడు పెండ్లికాక ముండ
నుంచుకొన్నవాఁడు నుర్విపై విలసిల్లు
బ్రహ్మచారి యనఁగఁ బ్రమథనాథ. ౩

కం. దినమెల్ల బిచ్చమెత్తుట
యును నిశలందెల్లఁ జౌర్య మొనరించుటయుం
బనిగల హిందూదేశపు
మనుజుఁడు సన్యాసి యనఁగ మహినొప్పు శివా! ౪

దరిద్రవర్గు

సీ. అద్దెకొంపనఁగఁ దాటాకులగుడిసెనాఁ
జెట్టుసీడయనంగఁ జెల్లునిల్లు
వికృతవేష కృశాంగి పిల్లలకోడి పెం
గయ్యాళియనుపేళ్ల గ్రాలునాలు

సజ్జయన్నము జొన్నసంకటి మంచినీ
ళ్లుపవాస మననొప్పు నోగిరంబు
కోటిమూక దరిద్రగొట్లు సోమర్లన
నామముల్ బరగు సంతానమునకు
గీ. నార్జనము పేళ్లు విలసిల్లు నప్పసంగఁ
జౌర్యవృత్తి యనంగ భిక్షంబనంగఁ
బనియనంగఁ జెల్లుఁ బనిలేనితనము పేరు
పురదనుజభంగ శేషాహిభూషితాంగ. ౫

వ్యవహారవర్గ

సీ. 'అప్రయోజకుఁడు' నా 'నవివేకి'యన రెండు
సంకేతములు సెల్లు సజ్జనునకు
'రండ' యన 'నపుంసకుం'డన నాఖ్యలై
యెసఁగుచుండును విజితేంద్రియునకు
'ఛాందసుం'డన, 'వేదజడుఁ'డన నామముల్
బరగు సదాచార వర్తనునకు
'స్నేహదూరుం'డనఁ 'జెనఁటి'నా నభిధలై
క్రాలుచుండును సత్యశీలునకును
తే. గీ. జరగుఁ 'బిసినిగొట్టనఁగఁ', 'బిశాచి' యనఁగ
ద్రవ్యశాలి కభిఖ్యలై ధరణియందుఁ
'దత్త్వవేత్త'కు 'గంజాయిదమ్ముగా'డ
నంగ నభిధేయమైయొప్పు నంగజారి. ౬

స్వదేశవర్గ

కం. ధనధాన్యములన, శౌర్యం
బన స్థైర్యమనంగ విద్యయన విజ్ఞానం
బనఁజెల్లు భరతఖండం
బునఁగానఁగరాని వస్తువులపేళ్ల భవా! ౭
కం. వేసారక శుష్కోప
న్యాసములిడువాఁడు దేశనాయకుఁడనఁగా
భాసిలుఁ దచ్ఛ్రోతలకగు
వాసవముఖవినుత 'దేశభక్తు'లనంగన్ ౮



ఉ. భండనమందు నన్నుఁ బలు భంగులగా సిలఁ జేసినట్టి ధూ
ర్తుండగు కర్ణ శీర్షమునఁ దున్మెదవీవని పుట్టెఁడాశతో
నుండఁగఁ గయ్యమందతని గోడి బిరాన గృహంబుఁ జేరు నీ
దండి మగంటిమేల? రణధర్మ వివేచనమేల? కాల్పనే? ౧

ఉ. గాండివముం ధరించి రిపుకాండము గుండెలు ఝల్లనంగ ను
ద్దండ విరోధిమధ్యమున దర్పమెలర్ప వెలుంగువేళ మా
ర్తాండుఁడొ? రుద్రుఁడో? పరశురాముఁడొ? రాముఁడొ? యంచుఁ (దోచు పా
ర్థుండొక సూతపుత్రునకు స్రుక్కె నటన్న హసింపరే జనుల్. ౨

ఉ. సూతుని చూపు మాపఁగల శూరుఁడెవండని నంత నీవునే
నేతగువాఁడనంచు వచియించు ప్రగల్భము లెల్లనమ్మి ని
ర్భీతిని సంగరంబు నొనరింపఁగఁ బూనితిఁ గాని; యయ్యయో!
యీతలవంపుఁ గూర్చు బలహీనుఁడవంచెఱుఁగంగనైతిఁగా! ౩

ఉ. అట్టులెఱింగియున్న నిటులాలముజోలికిఁ బోక హాయిగా
నెట్టుచునుందుఁ గాలము మునిప్రవరార్చనలన్ వనాళి ని
ప్పట్టున రెంటికిన్ జెడి యభాగ్యుడనైతిని నీకతాన నే
నెట్టులనింక వీఁద మొగమెత్తి చరింపఁగలాఁడ నక్కటా! ౪

సీ. మోహరమ్మునునిల్పి మూఁడు కన్నులవాని
నలయించి దివ్యాస్త్ర మందునాఁడు
ప్రళయానలునిభంగి భాసిల్లివిశిఖాగ్నిఁ
గాలకేయాదులఁ గాల్చునాఁడు
ఖాండవంబుఁదహింపఁ గనలిఖండొత్తిన
యింద్రునిఁదాఁకి జయించునాఁడు
నతిబలోద్ధతుఁడైన యంగారపర్ణునిఁ
గొలవిఁజేఁబూనిలోఁ గొన్ననాఁడు
గీ. కలిగినట్టి మగంటిమి గంగఁగలిపి
ప్రిడ విడనాడి పగఱకు వెన్నుఁజూపు
పిఱికిపందకు నీకేల వింటిగొడవ?
కృష్ణున కొసంగి మూాల వసించరాదె.

౧౫౧
కోవెల
శ్రీ వడగం రాజేశ్వరరావు గారు

ఉ, కోవెల! యుష్మదీయమగు కూఁతలు వీనుల కింపొసంగఁగా
నే వినుచుంటి నేఁటివర కింతయొమూగెడి వానకారునన్
బోవుచునుంటి వీవకట పువ్వులదేనెలు నింపు నీ కళా
రావములింక నాచెవుల డాయునొయెచ్చట క్రుంగిపోదువో. ౧
ఉ. కో యని నీవు గూయవినఁ గోరెదు నామరు కూఁతలన్నియున్
మాయముగాఁగ శ్రోతల మనంబులు ప్రేమము పొంగులెత్తఁగాఁ
జేయఁగఁబాడు చుంటి వెటు జేరెదొవర్షము దాపరింప? హా
కోయిలతాళలేను విన కుండిన నీమృదు గీతికావళుల్. ౨
ఉ. ఏను వసంతమున్ వదలి యేగఁగనయ్యెడు వానరాకచేఁ
గానమదీయ నేత్రములఁ గన్నులకింపుగఁ గాంచలేవు నా
గానము నెప్పుడున్ వినవుగా యనునట్టులఁ బాడుచుంటివా!
మానసమందునన్ దృఢతమంబుగ నాటిన ప్రేమతోడుతన్. 3

౧౫౨

సుందరుఁడు

శ్రీ బెల్లంకొండ వేంకటాచార్యులు గారు

సీ. సనవిల్తు సరిబోల్ప నగుఁగాని వాఁడు దే
హావిహీనతనుగుంచి యడలకున్న
నామని దొరయీడు నావచ్చు మురియెల్ల
నడవులపాల్గాక నడరియున్న
జాబిల్లి దొరయగాఁ జాలునేమోకాని
పదునాఱువ్రక్కలై బరఁగకున్న
పెట్టుచెట్టెకిమీని పట్టినెన్నఁగవచ్చుఁ
గాని కాకత్వంబుఁ గాంచకున్న
గీ. భవహితాత్మజుఁ డెనయంగ వచ్చునేమొ
యతఁడు పుణ్యజనేశత్వ మందకున్న
నేమి సెప్పుదు నాతుష్మాత లేశుపుత్త్రుఁ
బోలఁగల సుందరుఁడు లోకమునను గలఁడె. ౧

సీ. జేజేలరారాల జిగిమించు పసనించు
లలితభాసురకుంతలముల వాఁడు
చెలువారుబంగారు కలతీసులనుగేరు
కమనీయతరదేహ కాంతివాఁడు
సుమబాణు హరిసూను సొగసూనగాఁబూను
గరమొప్పుసౌందర్య గరిమ వాఁడు
శశిమాపు గతిమాప సరినోపు గలయేఁపు
గల్గిచెన్నారు ముఖంబువాఁడు
గీ. కరము తాఁబేళ్లనోంచు మీఁ గాళ్లవాఁడు
వాలుఁగ్రొమ్మిన్నులనేలఁగాఁ జాలుఁగాలు
గనుల వాఁడు వెడంద వక్షంబువాఁడు
వీని కెనయైనవాఁడునే వీటలేఁడు. ౨

౧౮౩

మయూర

శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణశాస్త్రి గారు

శ్లో. విశ్వోత్రేతరవో విహారనిలయాస్స్వచ్ఛంద చారీభవా
న్దైత్యధ్వంసవిహారకార్యచతురస్స్వామీ కుమారో విభుః
వీణాగానవినోదనీ [illegible]సఖీ సేవ్యా పరా దేవతా
సంజాతార్య! సఖే! మయూర! భవతా కిం నామ తప్తం తపః ౧
మాహేంద్రోపలరాజితంచ మకుటం చూడాభిసంచిత్రితం
ఛత్రం పింఛమయం మయూర! మృదులేపక్షాభిదే చామరే
ధృత్వా సద్గగనజ్ఞతో జలముచే లాస్యోపహారాన్వితం
కేకాస్వాగతమాహరన్నసి సఖే! కిం నామ తప్తం తపః. ౨
పింఛాధ్యక్షతనూరుహారవమయం ఘోరధ్వనిం ఖ్యాపయ
న్గత్వా నృత్యరణాఙ్గణం సునిశితం చూడాసి మాకమ్ప్రయన్
కేకావీర్యముదశ్చయ న్జయకృతే చోధృత్య పింఛధ్వజం
సజ్జోఽసి ద్విషతాం మయూర భవతా కిం నామ తప్తం తపః. ౩
కేకాపూర్వకసాంధ్యనర్తన విధిత్వత్తాలవృత్తిర్భవ
న్నానావర్ణ మనోజ్ఞపింఛరుచిభిర్వ్యాఖ్యాన్విధేశ్చాతురీమ్
కాత్రేకించిదదన్కృచిద్వనతలే నిద్రాం సుఖం యాపయ
న్నాలంచాసి సఖే! మయూర! భవతా కిం నామ తప్తం తపః. ౪
లోకోపద్రవకారి ఘర్మమదహృత్ప్రావృట్పయోదాగమ
ప్రశ్నజ్యోతిష వైదుషీమ్ప్రకటయన్నానన్దతో నిస్తులామ్
విశ్వద్రోహ పరాయణాన్విషధరాన్నిర్మూలయన్మానసై
ర్మాన్యశ్చాసి సఖే! మయూర! భవతా కిం నామ తప్తం తపః. ౫

౧౮౪

శ్రీ భాష్యము

శ్రీ గోవర్ధన సింగరాచార్యులు గారు

శ్లో. శ్రీరామానుజసూక్తిసారసరణిర్విష్ణోః పదస్యానఘా
సంసారాగ్నివిదీపన ప్రశమనీ శ్రీవిష్ణు దీపోజ్జ్వలా
శ్రీనాథస్య పరస్య చాంధతమసో మర్యాదిగర్వాపహా
సర్వాశేషాఘవిఘట్టనీ సుసరణిర్ద్యావర్చిరాదిర్నృణాం. ౧
శ్రీరామానుజ భాష్యపంక్తిరనఘా సంసారభీకోరంభీ
దివ్యా దేవ నృతిర్యగాదిజనుషస్సర్వాఘ నిర్వాపణీ
గీర్వాణీ యదికంఠగా యదిహృదా సంస్మారితా వాసకృ
త్తైవాముష్యజనస్య జన్మజలధేస్సంశోషణే బాడబీ. ౨
పాషండావ్రీశనిః కుదృష్టిమకుటారో బౌద్ధబుద్ధ్యర్థిత
స్సాంధ్రప్రాయకృదస్య చాంధతమసో భానుర్యసంతోజ్జ్వలః
చార్వాకోరగభేదనేపిగరుడో జైనేభసింహస్స్వయం
త్రయ్యా మంగళసూత్రమే తదనఘం శ్రీ భాష్యమత్యుజ్జ్వలం. ౩
పఠేద్వా శ్రీభాష్యం యదియతిపతేః పాదయుగళం
స్మరేద్వాతద్భక్త్యుజ్జ్వల హృదయ సంశోభితధియః
స్మరేద్వాంఘ్ర్యంభోజే సకృదపిహృదాజన్మజలధిం
తితీర్షుశ్శ్రీవిష్ణోఃపదసరణిరేషాహివిమలా ౪
శ్రీరామానుజభాష్య మేతదముపంజన్మాబ్ధిసంతారణం
ప్రాప్యంతత్కృపయైవ నాన్యదుముపం నిర్మంగళంనిశ్చితం.
తద్వక్త్రాపిశిఖోపవీతవిధురః క్వాస్యాధికారోనఘో
భాష్యం సూత్రవివర్జితం యదికలేః కారుణ్యసంశోషణం ౫

౧౭౫

రుక్మిణీ

శ్రీ యం. ఉమామహేశ్వరరావు గారు

మ. కులగోత్రాదివిచారముల్ సలుపకే గోపాలు నవ్యక్తుఁ గే
వలమాయాగుణశీలు శ్యాముఁ గరముల్ బట్టంగ విఖ్యాతరా
ట్కులసంజాతవు మానినీమణివి నీకుఁ జెల్లునే! జాతికా
దలవంపుల్ ఘటియింపకున్నె యిది? కాంతారత్నమా! రుక్మిణీ ౧

చ. అనిశమువల్లవీజనసమాగమ సౌఖ్యవిలోలతన్ జరిం
చిన జనుఁడట్టి వానికి వశీకృతవాటకు నెవ్వరేని కృ
ష్ణుని పరమాత్ముఁడాదిపురుషుండని చెప్పి భ్రమింపఁ జేసిరం
చునెటొ తలంచినన్ యదుకిశోరుఁడె కాఁడొకో? రుక్మిణీసతీ ౨

ఉ. ఇంతియకాదుసుమ్మ, వచియించెద విన్నది చిన్నిమాట సు
స్వాంతవు గాన, పాపమునల్ గణియింపక, లోకనింద కా
వంతయు భీతిలేకఁ దనయత్తను గుత్తగొనెంగదమ్మ! శ్రీ
మంతుని చెయ్దముల్ గనుక మాన్యతరమ్ములవయ్యె రుక్మిణీ! 3

ఉ. ఖండితవాదినౌట, గినుకన్ వహియింపకుమమ్మ పుష్పకో
దండశిలీముఖవ్యథలఁ దాళకఁ గోపనితంబినీ శర
ణ్యుండగు కృష్ణుఁడేడ; భయదోగ్రరణాంగణమందు దుర్దమో
ద్దండవిరోధి శాతశరధారకు నోర్చుటదేడ; రుక్మిణీ! ౪

ఉ. అండజయాన; విన్మ జవరాండ్రకు నైజగుణంబదేమొ నా
థుండు నిరంతరంబు దమతోడిద లోకమటంచునెంచి వే
ఱొండు తలంపుమాని ప్రణయోదధిఁ దేల్చుచు నిష్టుఁడును భృ
త్యుండునునై మెలంగఁ బురుషోత్తముఁడంచు నుతింత్రు రుక్మిణీ!

౧౮౬

బలి

శ్రీ నల్లాన్ చక్రవర్తి ప్రతాపం రాఘవాచార్యులు గారు

ఉ. మందిరమందుఁ బుత్రికిఁ గుమారున కెట్టి యజీర్ణ దోషసం
బంధము లైన రోగముల పాటవమెచ్చిన తుచ్ఛులందరా
నందముతోడ గొఱ్ఱెల ఘనంబుగఁ దెండిది యాదిశక్తి యా
క్రందనమే యటంచనిరి కాలముగాదె యిదేమి యీశ్వరీ. ౧

ఉ. ముడుపులు గట్టి నీకనుచు మూఢులు లెక్కడరాని గొఱ్ఱెలన్
గడుపునఁ బెట్టుచుండెద రకారణవైరు లిదేమి రోగమో
జడియరు పాపభీతికిని జంకరు కొంకరు చంపువేళ నా
ఘడియ ఫలంబో లేక కలికాలమహామహిమంబో యీశ్వరీ. ౨

చ. శివములటంచుఁ గల్లరి వశీకృతవేషములన్ ధరించి భూ
ధవుల ధనాఢ్యులందఱి నధర్మపదాప్తులఁ జేసి మాయుమా
ధవపదపద్మపూజలు వృథాయనుకైవడిఁ జేసి దుర్మదో
ద్భవులయి వామమార్గులయి పాడగుచుందు రిదేమి యీశ్వరీ. ౩

చ. గొరియలఁ గోళ్ల దున్నలను ఘోరముగా బలిబెట్టనేల కా
పురుషులు గారె వీరలు పుణ్యము భక్తియె గాయటన్న సం
బరమునఁ గన్న పుత్రులను బట్టి వధింప రదేలనో మహే
శ్వరి నిను నిందపాలు మనసారఁగఁ జేసిరి దుష్టులక్కటా. ౪

చ. జ్వరముల సీతిబాధలను జంతుభయంబులఁ గల్గఁజేసి ము
ష్కరుల మదంబడంచి కలికాలమహాత్మ్యముఁ జూపి దోర్బలో
దరపరిపూర్ణులన్ ఖలుల దండన కంతకు తోడఁ జెప్పి యీ
ధరణి నహింసయే పరమ ధర్మమటంచని చాటు మీశ్వరీ. ౫

౧౯౭

గున్నచింత

శ్రీ పస్పుల కోవ్రూమభరతయ్య గారు

సీ. సరివయస్కులను బాలురమెల్లఁ జెలరేగి
కూడియాడినది యీ గున్నచింత
గ్రామంబులోని గోగణమెల్ల నదమూనఁ
గూడి నీడవసించు గున్నచింత
మార్గంబు నడచెడు మనుజులందఱకును
గురుతరవిశ్రాంతి గున్నచింత
కడలేనిదీర్ఘ శాఖలచేతను చతుర్ది
శోన్నతంబైనది గున్నచింత
తే. అనతి దూరంబులోని రామాద్రితరులు
సఖులుఁగాఁదన్ను వేష్టింప సకలఖచర
భూత భేతాళ గణరవ పూరితప్ర
సన్నరాద్ధాంతపస్పుల గున్నచింత. ౧
సీ. నాతాత తండ్రి యనంతరాముఁడు నిన్ను
స్థిరలగ్నమునఁ బ్రతిష్ఠించినాఁడు
పురుషోత్తమాఖ్యుండు పుణ్యుండు నాతాత
బహుగౌరవమునఁ గాపాడినాఁడు
నాయనవల్లభ రాయుఁడు నినుబెద్ద
కాలంబు సత్కృపఁ గాంచినాఁడు
యూరనున్నట్టి నేనొక ఘాతలేకుండఁ
జెలువుమీరఁగను రక్షించినాఁడ
గీ. నిపుడు పరదేశములకు నేనేగినాఁడఁ
దెలియరాదయ్యె నీక్షేమ దివ్యవార్త
తావకాశ్రమ నానావిధద్విజాళి
కూర్మినున్నదె తెల్పుమా గున్నచింత. ౨

౧౮౯

దుర్యోధనుడు

శ్రీ ఏటూరు సత్యనారాయణరావు గారు
శ్రీ బోయినేపల్లి రంగారావు గారు

గీ. పసితనంబందె భీముఁ జంపంగఁదలఁచి
విసముఁబెట్టించియును నది విఫలమగుడు
పాండవులనంత మొందింపఁబంతమూని
లక్కయింటినిఁగట్టితె! లాఘవమున. ౧

ఉ. శూరులఁ బాండునందనుల సూనృతవాదుల ధర్మజాదులన్
ధారుణి నేలుచున్ విభవ తామరసాక్షినిఁగూడ నోర్వలే
కూరక మాయజూదమున నోడఁగఁజేసియుఁ గానకంపితో
రోరి దయావిహీనుఁడ సుయోధన నామము కూడదెంతయున్ ౨

గీ. మానవతియగు ద్రౌపదిన్ మాతరీతి
మానసంబునఁ బూజింపమాని వేడ్క
మానభంగంబుఁజేయఁగఁబూనినావు
యింతపాపిని నిన్ వచియింపరాదు. ౩

చ. కదనమునందు పార్థసుతు కార్ముకవిద్యకు భీతిఁజెందియున్
దదితరయోధులన్ గలిసి ధర్మవిరుద్ధపు యుద్ధమందు నా
పదియును నాలువర్షముల బాలుని నస్త్రవిహీనుఁజంప నీ
మదికలఁగంగలేదుగద మానవమాత్రుఁడవే నృపాధమా! ౪

౧౮౬

మారుతము

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు బి. ఏ. ఎల్. ఎల్. బి.

సీ. లలితరసాల పల్లవఖాది కోకిల
గానంబుతోడ సంగతమొనర్చి
విభ్రామకాపగా వీచికాసందోహ
నినదంబుతోడ నిస్వనము సేసి
విరహిణీజన దీర్ఘ తరతప్త సాంద్రోష్ణ
నిశ్వాసములతోడ నిశ్వసించి
యుద్యానవిహరణ ప్రోత్సుకితాంగనా
కిలకిలారవములఁ గలిసి నవ్వి
గీ. వనవిహంగమ కుహుకుహూస్వనముఁగూడి
ప్రౌఢకాంతాకరముల విపంచి గలిసి
గాన నిస్వన నిశ్వాస కలితహాస
వివిధవిభ్రమములఁ దేలె పవనుఁ డర్థి. ౧
సీ. అతులవిషాద సంభృతగాన మొనరించు
కలకంఠిరవము సంచలనమొంద
సాంద్రపుష్పనికుంజ సౌధంబులఁ జరించు
ప్రియదంపతులకుఁ దబ్బిబ్బుగల్గ
ప్రియసమాగమకాంక్ష బయలెల్లవీక్షించు
నభిసారికలకెల్ల నానఁగొలుప
నవవిలాసస్ఫూర్తి నవఘళింపఁగఁగోరు
కన్నెయద్దమువద్దఁ గళవళింప
గీ. గఱికగింజలు మునుపంటఁ గొఱికియిచ్చి
పాలనముసేయు శారికా జాలమునకు
సంభ్రమముగూర్చ నల్లన సంచరించె
వాతపోతంబు సకల దిగ్వ్యాప్తుఁడగుచు. ౨

౧౯౦

హైద్రాబాదు ప్లేగు

శ్రీ కె. ఎస్. జాషువ. గారు

ఉ. కవుల దొడ్డిలో దుముకు వ్యాఘ్రము కైవడి గొఱ్ఱెలందు సా
లావృకమట్లు "ప్లేగ" నెడు రక్కసియొక్క తెఱంగు హైద్రబాద్
లోవడిఁ జొచ్చి యిట్టునటు లోవుచుఁ జోపుచుఁ గాపురస్థులం
దావులఁ బాపె దానిదగు తాడనమేమని చెప్పదక్కటా. ౧

చ. నెలవులయందు రాత్రమున నెమ్మదినుండిన లేళ్లపుంజముల్
వెలువడు సింహగర్జనము వీనులసోకఁగ భీతినష్ట ది
క్కులఁబరువెత్తు మాడ్కిఁదగఁ గ్రూరతరంబగు ప్లేగుగర్జనన్
బలుదిశలేగి క్యాంపులను బన్నిరె యీపురవాసులెల్లరున్. ౨

చ. ధరపతి యెవ్వఁడో తనదు తండ్రికిఁ ద్రోహము సేయ క్షత్రులా
పురుషులమాత్రమే దునిమెఁ బూనిక భార్గవరాముఁడాతఁడిన్
దరుచుగ ప్లేగుతండ్రికిని దాతకు నే నరుఁడేమిచేసెనో
వరుసఁగ మ్రింగనాయె ప్రతివారిని జాలియొకింత లేకయున్. ౩

ఉ. మారణమొక్కచో మృతుల మాడ్చుట పూడ్చుట వేరుచోటఁ గ
న్నీరులు నించుటొక్కస్థలి నెత్తులుమోదుట వేరువీధిలో
మీరినశోకనాదములు మింటినిముట్టుట లెల్లచోట్ల నీ
తీరున యుద్ధభూమిస్థితిఁ దెల్పదె యీపురరాజమారయన్. ౪

చ. కసువునుఁగోయఁగోయ నికఁ గత్తియునైనను మొక్కవోవుఁదా
పసులను మెక్కి మెక్కిఁదుది వార్ధికమొందును వ్యాఘ్రమైన వే
లసువులఁదీయఁదీయఁ బరమాధమ ప్లేగున కేలకో మదిన్
విసువుఁగలుంగకున్నయది వృద్ధతయున్ గనరాకయున్నదే. ౫

౧౬౧
భావకవిత
శ్రీ అజ్మతుల్లా గారు

గీ. కటికి చీకటియందునఁ గానరాఁడు
వీడు గలఁడేఁడు దనసరి వాఁడులేఁడు
భూరితరశక్తి యుక్తులఁ బరగువాఁడు
మానవుఁడుగాఁడు మమ్మేలు మహితయశుఁడు ౧

గీ. ఘనుల దూషించు వాఁడిల ఘనుఁడుగాఁడు
దోషియగువాఁడు వృద్ధి నిర్దోషిగాఁడు
యోగ మొనరింపకున్న సద్యోగిగాఁడు
సత్ప్రవర్తనలేక సజ్జనుఁడుగాఁడు. ౨

గీ. ప్రవిమలాంబర పథమునఁ బర్వులిడుచు
రమ్యముగ భావగీతికల్ రాత్రులందుఁ
బాడుచుఁ గూ గులకీల ప్రాభవముఁజాటు
ఖేచరానీక ప్రాకట ఖేలనంబు. ౩

గీ. పలల భక్షణ మొనరించు భ్రాంతిమీఱ
పా మొకటివేగ మండూక పతినిఁనోరసి
పట్టి భీకరదంష్ట్రల బలము మించ
లాగినప్పుడు తాఁ దనలాఘవమున

గీ. మక్షికంబొండు వీక్షించి మాయఁగప్పి
త్తున్ని వారణసేయు దీక్షుద్రజంతు
వైన లభియించుననుఁ గోర్కె నాత్మఁబూని
పట్టుచో సృష్టి వైచిత్ర్యభాతిఁగంటి. ౪

౧౯౨

ప్రవరుని విచారము

శ్రీ కూడవెల్లి శ్రీనివాసరావు గారు

ఉ. విద్యయె మూలమంద్రు కవివేత్తలు సర్వజనాళి కంతయున్
విద్యయె భోగ భాగ్యములు వేడుకతో నొనఁ గూర్చునందురా
విద్యయె తెచ్చు గౌరవము విద్యయె నీతికి నాలవాలమౌ
విద్యలు లేనివాఁడు పశువే యని వేదము పల్కు మాతరో. ౧

గీ. తల్లిదండ్రులు నింటఁగాసిల్లుచుండ
వనిత నాలేమికై శోక వార్ధిఁదూల
యాజకీ దూగ్నిహోత్రంబు లారిపోవ
ముందు నినుఁగూడి యే సుఖ మందువాఁడ. ౨

గీ. సంధ్యలందున బైట సంచారమునకు
బోవనియ్యని నాతల్లి పుత్రురాక
కెంత యడలుచు నుండునో? యింటనుండు
నతిథి పూజలు భంగంబు లాయె నకట. 3

౧౯3

కులాంగనా!

శ్రీ రంగరాజు వేంకట ధర్మారావు గారు

చ. అనువుగ నత్తమామలకు నంచిత సేవలొనర్చి భక్తిచే
ననవరతంబు నాత్మధవు నాజ్ఞమెలంగుచుఁ బ్రీతిఁగొల్పుచున్
వినయమెరంగి బంధువుల వేడ్కలుగూరగ నాదరించుచూ
యనిశము బుట్టినింటికిని నంచితలీలల మెట్టినింటికీ
వనుపమకీర్తి సద్యశము నందఁగఁజేయఁగదే కులాంగనా.

౧౬౪

విద్య

శ్రీ బాలసరస్వతి కందాళ వేంకట నరసింహాచార్యులుగారు

మ. పరగన్ ద్రవ్యచయంబు నెంతయును సంపాదించినన్ ధాన్యసు
స్థిరగేహాంబర గోవ్రజంబులను దా సిద్ధంబుగన్ గూర్చినన్
సరసాలంకృతి సద్గుణాళియుతమౌ సద్విద్య లేకున్న నా
నరజన్మంబు నిరర్థకంబు విగతానందం బిలన్ జూడఁగన్ ౧

మ. సరసంబై చెలువొందు విద్యయె కదున్ సద్జ్ఞానసత్స్ఫూర్తియున్
వరధర్మంబును దెల్పు సద్వినయమున్ వాక్స్ఫూర్తిఁ గల్గించి శ్రీ
కరపాత్రత్వవిశుద్ధ సంపదలచేఁ గల్యాణసౌఖ్యంబుచేఁ
బరఁగన్ జేసి యఘంబుఁ బోఁదుడిచి గాపాడున్ సతంబీమహిన్ ౨

మ, ధరలో ధాన్యసమస్తరత్నముఖ సద్ద్రవ్యంబు తాఁ గూర్చినన్
బరఁగన్ దస్కరభూప పావకులచే భగ్నంబగుంగాని యీ
పరమార్థంబగు విద్యఁ జూడఁగ మహాభాగ్యాప్తికి న్మూలమై
బరఁగున్ సత్యమిదెందు విఘ్నతతిచే బాధ్యంబు గాదెన్నఁడున్ ౩

మ. పలుకున్ సత్యయుతంబు జేసియు సభాభాగప్రదేశంబునన్
జెలువొందన్మహనీయ గౌరవముచేఁ జెన్నొందఁగాఁ జేసి స
త్కులజాతంబగు కాంతరీతి సుఖమున్ గూర్పించి సర్వార్థులన్
విలయంబొందఁగఁ జేసి గాచునుమహిన్ విద్యాధనంబీధరన్. ౪

౧౬౫

మంగళగౌరీవ్రతము

శ్రీమతి సోమరాజు ఇందుమతీబాయి గారు

ఉ. పున్నెములందు సద్రచనఁ బొందిన యీ పరమవ్రతంబులోఁ
బన్నినకంకణమ్ముల కరపంకజమందలరారి భక్తి సం
పన్నత నారితేరిన యుమా సమలక్ష బదమంటి మ్రొక్కి న
య్యన్నులమిన్న లాడెడి ప్రియంబులు చెల్లియ? నిన్ను నోముతన్.

ఉ ఎవ్వరు నేర్పిరే చెలియ! యీగతి వాయనమిచ్చి పల్కఁ నీ
నవ్వీన నవ్వులోఁ దెలుఁగునాటి మనోహరకీర్తి వల్లికల్
పువ్వులు పూచెనమ్మ నరపుంగవుఁడౌపతి నెమ్మనంబులోఁ
గ్రువ్విన భావముల్ వెలికిఁ గూర్చినవే నునుసిగ్గుదొంతరల్. ౨

చ. కొసలమరల్చి వేసినది క్రొమ్ముడి నూతనధూపసౌరభ
ప్రసరసువాసితమ్మునయి వ్రాలెను వెన్నునసంటి దీర్ఘమై
ప్రసవచయమ్మునం దుపరిభాగమునందిటు నిల్పితమ్మ! యీ
పసపదిలించికొన్న పతిభాగ్యము నేమని ప్రస్తుతించెదన్. ౩

శా. ఆచారమ్ములలంకృతమ్ములు స్తుతివ్యాపారముల్ నేఁటివా
ప్రాచీనంబులు నిండికొన్నవి సమారబ్ధవ్రతంబందునో
హో చైతన్యకళాస్వరూపిణి! త్రిలింగోర్వీసుమారామముల్
బూచెడఁగా మధురాననేందుమధుసంపూర్ణప్రవాహంబునన్. ౪

౧౬౬

సుమవిలాపము

శ్రీ కోదాటి రామకృష్ణరావు గారు బి. ఏ.

గీ. త్రుంచినాఁడవు కఠిన! నాదోషమేమి
విడువలేవె జీవంబుల వీడువరకు
శాఖలో దుఃఖపర్యవసానమిట్టి
దౌటెఱుఁగక నేనెరింగిన మఱువకుండు
స్వాంతహారుఁడగు పవను గిల్గింతలకును ౧

గీ. పాకె నన్నెంత పేరిమి శాఖ యొసఁగి
యందమాఱి మలయ! నన్ను పల్యంకమందుఁ
బడయఁద్రోచితివీవు నా పరిమళంబు
శయ్యనింపుదు రాత్రి నిశావియుక్తిఁ
బారవేయుదునను మంటఁ బడి నశింప ౨

గీ. ఎగిరిపోయెడి చెదరినా యింపులోలుకు
రేకులు క్రమానుగతిని విస్మృతినిఁగనెడి
మన్నులో మన్నయి నిమేషమాన్య శోభ
కై యచిరసౌఖ్యలాలసతాప హేతుఁడ
వైహరించితోయి నా యసువులకట ౩

గీ. చారురుచిహీనమయ్యెడు శాఖ మధ్య
భాగమున నక్కటా తల్లిమొదినిఁబిడ్డఁ
బాసి కన్నీరునించు నకట బడయలేక
తేనెటీగలు చింతించు దీర్ఘదుఃఖ
వార్ధిలోమున్గఁ గోకిలల్ బంభరములు. ౪

గీ. పొందె సంక్షోభమక్కటా పూవు మొలక
మాలిహృదయంబు శోకానఁ దూలిపోయెఁ
గాంతిదీపిక చల్లారెఁగా యటంచు
శాఖ యేడ్చెడు నాకునుఁ జావుఁగలదు
చచ్చెదవునీవు నందఱు చావఁగలరు
తరుణమరణంబు జగతికంతముగదోయి. ౫

౧౬౭

దీనకర్షకా

శ్రీ జోయ్మిపల్లి విశ్వనాథరావు గారు

చ. ఇనుములనెన్నియో సతము నీవు భరింతువు ఘోరదుర్దశల్
బడయుదు వెల్లకాలముల బాధను గాంతువు క్షుత్పిపాసలన్
మిడుకుచునుండి దుఃఖమును మ్రింగుచునుందువుగాని సౌఖ్యమున్
గుడువఁగ నెన్నడైన మదిఁ గోరవదేలనో దీనవర్షకా. ౧

ఉ. నేరుపు కార్యశోధనమునీషత సత్యపథానురక్తి దు
ర్వారదరిద్రపీడితుఁడ వైనకతంబునఁ జెందలేక ని
స్సారములైన భూములను జాలగదున్ని ఫలంబుఁగాన కే
ధైర్యముఁదక్కి దిక్కులు వృథా పరికింతువు దీనకర్షకా. ౨

ఉ. వీనులవిందుగా మధురవేణునినాదమునల్ప వెన్నఁడున్
మానినులన్ వినోదమగు మాటలఁదేల్చు టెఱుంగ వెందు సం
తానముఁ గల్గి పోషణ యథావిధి సేయఁగ శక్తిలేక య
జ్ఞానుఁడవయ్యి దుఃఖముల కాకరమైతివె దీనకర్షకా. ౩

చ. అడవుల భస్మరాసులుగ నద్రుల ఘోరముగాఁగఁగాల్చుచున్
సుడవడఁజేయు దారుశిఖి చొప్పున నీహృదయంబు లేమిచే
నుడుకునఁజెంది దేహమును నుగ్రతరార్చులఁగాల్పగా దరి
ద్రుఁడవయియెట్లు సైచుదువో తోఁచదునీగతి దీనకర్షకా. ౪

చ. అడకువ క్రొత్తభావములు నాత్మవిచారణ క్రొత్తభావమున్
జెడని వివేకము న్గుణవిశేషత, మాటలసొంపు, మంచిదా
నడవడి, విద్య, పట్టుదల నాగరికంబునఁ గాంచి జాణవై
పుడమిని నీవు జీవితముఁ బుచ్చుట యెన్నఁడో దీనకర్షకా. ౫

౧౯౮

గంగాలహరి

శ్రీ పల్లా రామచంద్రశర్మ గారు

శా. శ్రీరామాహ్వయమారవింద సరణిన్ శృంగారభృంగాత్మ సం
చారంబొప్పఁగ సేయు శౌరి పదకంజాతంబునన్ బుట్టి లో
కారాధ్యున్ హరు నుత్తమాంగము నివాసాహంబుగానుండి మా
భూరిప్రార్థనలాన వచ్చితిటకున్ బుణ్యాబ్ధి గంగానదీ! ౧

మ. తరమా పంకజసంభవాదిసుర సంతానంబుకైనన్ భవ
ద్వరచారిత్రము సన్నుతింప గణుతింపన్ గాండ ఖండంబు వే
పరుగెత్తించెడి పాపపుంజముల నిర్భావించుపౌరాళి నా
తరమా వర్ణనసేయ నిన్ను కలుషత్వచ్ఛేది గంగానదీ! ౨

శా. ఆనాఁడాసగరాఖ్యభూమి ధవుఁడే యాగాశ్వముఁ వీడి పు
త్రానీకంబును రక్ష సేయనిడఁగా నామూకకున్ యోగిసం
తానాలంకరణుండు నా కపిలుచేతన్ జావు సిద్ధింపఁగా
నానాకస్థలవాసులన్ సలుపవే యంభోధి గంగానదీ! ౩

మ. హరగంగే, యని యొక్కమాటు నినునాహ్వానించి వే గ్రుంకినన్
బరమామ్నాయవిదుండు భాస్కరుఁడు ప్రాగ్భాగంబునన్ దోప నా
చరమాగంబునుఁగూర్చి పారు రజనీసంఘంబులన్ బోలె నా
వరపాపౌఘములున్ దొలంగవె దయాపాథోధి గంగానదీ! ౪

౧౯౬

అధునాతన విద్యార్థి

శ్రీ తాటిపర్తి గోపాలాచార్యులు గారు

శ్లో. విద్యార్థినంతమధునాతనమంగ; విద్ధి
యద్రీతిరాంగ్లజనతా మనుయాతి వేషే
వాణ్యాత్రకేస్ఫురతి యద్వినయోఽపి యస్య
విద్యాచపుస్తకగతా, గతిరన్యసేవా. ౧

ఏకేపురోఽగ్రానపరేఽభితోఽగ్రా
నన్యేతిరోఽగ్రానితి కాకపక్షాన్
అనేకధైవాస్తృణతే యథేష్టం
తత్రాపిభూయాంసి మతాని నూనం ౨

యావంతీకిల కాకపక్షరచనా సంస్కారసంపాదనే
లీలాకందుకఖేలనాదిషుచయా కాఫీపయశ్చూషణే
యాచోపానదువాసనే పటపరిష్కారక్రియాయాంచ యా
శ్రద్ధాఽర్ధాపినతత్రపాఠసమయే విద్యార్థినాం ప్రాయశః ౩

పరిణమతి యథాయథాచపాఠ్యం
సులభతరం పరితః ప్రకర్షణాయ
అనుసరతి తథాతథైవశాఠ్యం
మతిరలసాపిచ హైందవాన్ ప్రకామమ్. ౪

అహో! అధీయానమిహాత్మసూనూన్
గృహేషు సందర్శయతే స్వమేషః
వినీతభావాభినయోఽప్యముష్య
యథాగురుత్వాభినయో గురూణామ్. ౫

౨౦౦

సంపెంగ

శ్రీ చెన్నమరాజు కొండలరావు గారు

చ. ప్రకట దిగంతరంబులకు బారులు వెట్టు సుమాళిసౌరభ
ప్రకరములద్దిరా! భువన భాసురలీలఁ జెలంగ నీదు సొం
పౌక మలినాంగయా మధుపి యొల్లకయుండిన నేమిసేయునో
వికవికఁబోయి యన్యసుమవీచులఁజిక్కులఁజిక్కె సంపెఁగా. ౧

చ. అనిశమరందమాధురిమ నచ్చక నిశ్చలమూని చేరకే
చనెను భవత్ప్రసూనముల సారమెఱుంగమి భృంగమద్దిరా
జననవిధంబెఱింగి యల జాతులమాతులు నాకుచుంటయో
తనవుసఁజూచుకొంచుఁ దను దాఁదగ మద్యపి నంచొ సంపెఁగా ౨

చ. కదలి రసాలపల్లవ ముఖంబుల నాయుధము ల్ఘటించి నీ
వదనము చిన్నబుచ్చ మురవైరికుమారుఁడు నారిఁగూర్చెఁగా
మధుపినటంచుఁ గుందకుము మాటికి సంపెఁగ నీమరంద మే
విధమునఁ గ్రోలు కీటకపు వృత్తిమలీమస మొందుఁబోయెడిన్. 3

చ. జగముతెఱుంగు హేమసుమ సౌరభమారయ చంపకంబ! నీ
సొగసు విలాసినీ మణుల సుందరనాసికఁ బోల్చకుందుమా
వగవఁబనేమి నీదు మధువాసన నొల్లకయున్న తేటియే
తగువరి దాసి హీనతకుఁ దార్కొనితర్కమొనర్చఁ బోకుమా. ౪

౨౦౯

శరత్తు

శ్రీ బి. కె. వేంకటాచార్యులు గారు

చ. అకలుష సుప్రసన్న మధురాంబువులన్ నదులొప్పెఁ గాశ మిం
చుక విరియంగఁ బూచె నకుసుల్ తెగనారె విధూతవారి ద
ప్రకర కృతాంధకారమయి రాజిలె దిగ్వలయంబు చంద్రికా
వికసనముల్ తనర్చెఁ దెగవిచ్చె జపార్జునకోవిదారముల్. ౧

మ. హరిదీశప్రమదాశిరోజములఁ జెల్వారెం బ్రసూనంబులై
సరవిన్ ద్వీపవతీచయంబులడఁగెన్ స్వచ్ఛాంబుపూరంబులన్
గరమొప్పన్ ధవళాంబరంబులయి దిక్కాంతావలగ్నంబులన్
స్మరజీవాతువులైన శారదజగన్మాంగళ్య కీర్తిద్యుతుల్ ౨

సీ. మంచుచుక్కలతోడి మించుపచ్చికబయల్
తావిపూవుల గనుల్ దీవపొదలు
చందిరంబలఁదిన సంధ్యాస్తగిరిశోభ
పలుతెఱంగుల పులుంగుల బెడంగు
వెన్నెలపూవుల వెలయించు నెలహొయల్
జలజలఁబాఱు నిర్ఝరుల సిరులు
మలయానిలంబుల చలువలచెలువంబు
శ్యామలారామ కళ్యాణరుచులు

గీ. మొదలుగాఁ బ్రకృతి విలాసములఁ గరంబు
కవులయూహాప్రపంచానఁ గ్రాలునటుల
నీయలఘుశక్తిఁ బ్రసరింపఁ జేయరాదె
ప్రియగుణోద్దామ శారద శ్రీలలామ. 3

౨౦౨

నేను

శ్రీ వేంకటరామకృష్ణులు గారు

గీ. నన్ను గనిమీరు నవ్వీన నవ్వవచ్చుఁ
దనువుకొననేల కవికుమారుఁడను నేను
అమలమోహనమైన కావ్యములలోన
తతరుచిర మృదుతరాలంకృతులఁ జేర్తు
హృదయశాంతికి నిర్జన పదనివాస
మర్హమనియెంచి తిరుగు నన్నాపవలదు!
స్నిగ్ధకవితాలలామ హృత్సీమయందు
ప్రసవములఁగూర్పు నిందు యీ ప్రణయకవిని
ధర్మమనియెంచి యాకవితాలలామ
దృక్ప్రసారాభిలాషదోదూయమాన
మానసంబునఁ బచరింతు నేనుగాని
సఖుడ, గాఢానురాగార్ద్ర కలితకవిత
మేడ సోపానసరణి యే జాడఁగలనో
దారిఁజూపిన మెలమెల్లఁజేరఁబోదు
నింపుగుల్కుచు నవనవోన్మేషరక్తి
ధారయనియెడి దూతిక దారిఁజూపఁ
గలదు భయమున నేటికో కలతఁజెందు
లేతప్రాయమ్ము ధైర్యమ్ము లేదుసుమ్ము.

౨౦౩

భాగ్యపురోపవనము

శ్రీ చెన్నమరాజు వేంకటేశ్వరరావుగారు

సీ. మాధవీ పున్నాగ మాలతీమల్లికా
మాగధీ శోభిత మండపములు
తాపిఞ్ఛ సురసాల దాడిమనారంగ
కుంచిత వైచిత్ర్య కుంజగుహాలు
సహకారపల్లవ స్వాదనాదర శుకా
లాపకోకిలరవా లంకృతంబు
కలహంస కలకంఠ ఖంజరీటరథాంగ
సారసకలరవ సంకులంబు

గీ. జఠపిరఠరప్ర పూరిత పటుమరంద
పాన ఘూర్ణితబంభర భర్జితంబు
పూర్ణసంశోభితానేకపుష్పరజము
భాగ్యనగరోపవనము సుపర్వవనము. ౧

గీ. అభినవ లతాంతిక పరంపరాఢ్య యగుచు
తతసుమాయుధ తూణీరతావిలాస
గరిమఁజెన్నొఁది శుకకల కంఠమధుప
లలితరవములు పాంథులఁ గలఁచునొర. ౨

గీ. నిబిడ తరుశాఖ లెసగియు నింగిఁ బ్రాకఁ
బ్రావృడంబుదవిభ్రాంతి బరిఢవిల్లఁ
గాంచి పురివిచ్చి సరి నీలకంఠమాడు
వేసవిని నిమ్మహారామ వీథులందు. ౩

౨౦౪

విశ్వకర్మ

శ్రీ రాఘవనగరం రామసింహాము గారు

సీ. ఆదరించినవారి కపకారమొనరించి
ప్రజ్ఞఁ దెల్పుట మహాపాతకంబు
ఆపదఁ వోలఁగించి యాప్తులౌ వారితోఁ
బగఁ బూనుటయు మహాపాతకంబు
నిజమేదో తెలియక నిర్నిమిత్తంబుగాఁ
బరనిందఁ జేయుట పాతకంబు
నావంటి పరిపూర్ణుఁ డేవంక లేఁడని
భావించుకొనుటయుఁ బాతకంబు
తే. తగనిపాపిష్ఠిగురుని పాదమును బట్టి
భక్తితె మ్రొక్కుటయు మహాపాతకంబు
భక్తజననిందనము మహాపాతకంబు
విశ్వపాలనధర్మ శ్రీ విశ్వకర్మ. ౧

సీ. ఘోరరక్షోభట క్షోభకసహాకార
కారణాంచిత నిర్వికారవిభవ
భవమిత్రపద్మసంభవ భావజ జనక
జనకభావప్రపంచజాల గర్భ
గర్భస్థలోకభాగ్యఫలప్రదయజ్ఞ
యజ్ఞభృజ్జగదసాధ్యప్రతాప
తాపసాఖండ నుతశ్రీ హృషీకేశ
కేశవహృత శ్రితక్లేశసంఘ
తే. సంఘటితజయ నిస్తంద్ర జాయమాన
మానపరిపూర్ణ వసుపరిధానహీర
హీరఖచితకోటీర కోటీరధారి
విశ్వపాలన ధర్మ శ్రీ విశ్వకర్మ. ౨

౨౦౫

శింగమ్పల్లి

శ్రీ అభినవ పాణిన్యాచార్య నరసిఙ్గ శాస్త్రిగారు

రఙ్గత్తుఙ్గవిహఙ్గపుఙ్గవలసచ్ఛృఙ్గారవేషోజ్జ్వల
త్సఙ్గద్దివ్యభుజఙ్గ భూషణసదాఽలిఙ్గద్విపశ్చిచ్ఛుణా
గఙ్గానవ్యతరఙ్గరిఙ్గణసువాగఙ్గమ్బుధానన్దదా
శిఙ్గమ్పల్లిపురీచకాస్తి వసుధా శ్రీరమ్య కీర్త్యుజ్జ్వలా ౧

త్రాతా యస్య జగచ్ఛయత్ర జనకే సమ్బాధమావిష్కృతమ్
ఖ్యాతా విశ్వహృదిత్యసౌ త్రిగుణభాక్సఞ్జాతహర్షోదయః
సీతారామ ధరామరస్య భవనేచిత్రంవసత్యాదరా
ద్దాతాభక్తిగుణప్రబద్ధహృదయోభక్తాభిసంరక్షకః. ౨

పురాజనకభూధరప్రథితపత్తనాన్తస్స్థిత
శ్శ్రుతిస్మృతివిగీత సద్విబుధపూజనానన్దితః
హరిశ్చరణదోఽస్యభూసురమణేస్సపర్యాదరో
గృహేసదారమణయాసరసమావిరాసీద్దృఢమ్ ౩

నరీనర్తి చేతః కరీన్ద్రార్తిహన్తు
శ్శరీరేమదీయేవరీవర్తి విశ్వం
ధరాదేవమాలేః కలావత్సుహేతో
ర్ధ్రువస్తస్యపుత్త్రైరగణ్యైఃపరీతమ్. ౪

౨౦౬

భాగ్యనగర మారి

శ్రీ వేంకట పౌండరీక యాజుల వారు

శ్లో. పూర్వందూరతరేస్థితా ప్రభుభిరేవైషా మహామారికా
దిష్టం ప్రాప్తవతి ప్రభాగ్యగతభయాగత్యాత్ర సమ్యక్స్థితా
ఆరభ్యాశ్వినమాసమాసురసమామాఘాంత మత్యుగ్రతః
ప్రత్యావృత్యహరత్యసౌ ప్రతిగృహం ప్రాణాన్ నృణాం ప్రత్యహం.

ప్రాత స్తృధతరోద్ధానం సంగమే జ్వరదీపనం
మధ్యాహ్నే స్ఫోటకోత్పత్తిస్సాయ మగ్నిప్రవేశనం. ౨

ద్వారాణ్యనాబధ్య ధనాభిలాష
మచింత్యసంత్యజ్యచ బంధువర్గం
ఆరామవాపీవనకూపభూమి
మాశ్రిత్య జీవామ ఇతిప్రజగ్ముః. ౩

వీథ్యాంవీథ్యాం మందిరేమందిరేవా
గోష్ఠేగోష్ఠేచత్వరే చత్వరేచ
పశ్యేపశ్యే యత్రకుత్రాపిజంతు
ర్వారంవారం మాగ్రస్తో వానదృష్టః ౪

ఏవంమహామారికయాజనానా
మభూత్క్షయః పూర్వ కృతాఘదోషాత్
సోప్యాదిదేవీచరణారవింద
స్మృత్వా పునర్నైవ భవేత్కదాపి. ౫

౨౦౩

వారాణసి

శ్రీ శ్రీకృష్ణానంద భారతీ దేశికుల వారు

శ్లో. శ్రీమద్భూరమణీమణీగళలసత్థ్సాస్త్రేయసన్మాలికా
మధ్యాంచన్మణిసన్నిభాతి విపులార్యావర్త దేశస్థితా
రోదస్యాహ్వాయశుక్తి సంపుట సుముక్తాభాశ్రీలోకీనఖ
వక్త్రాంభోరుహమార్గ పంకతిలకో భాభాతి వారాణసీ.

గద్య. సేయంపురీ గండమండల పరిభ్రమద్భ్రమర మండలాఖండల
మణికుండల మండితప్రకాండపాండురమదశుండాల మండల
మండితా ఖరతరఖురఘట్టనోద్భూతధూళీపాళీపాళీముద్భూత
మృగపాళిమండలైరతిమానగతిమానైరవమానితపవమానై
రత్యుచ్చైరుచ్చైశ్రవశ్శ్రవః క్షుపణనిపుణైరశ్వబృందై స్స్పంద
రాభిర్మందురాభిరభినందితా జంభాసురదంభాపహ కుంభీశ్వర
డింభావళీకుంభస్థలసంభూతసుముక్తావళీ యుక్తాఖిలవస్త్రావళీ
శస్త్రాప్రియకరకంజార్పితమదిరాపానసంజాతమదఘూర్ణమానా
జనాంచితనేత్రకంజవిలసత్కుంజరయానాపుంజరంజితగంజావళీ
మంజులా.

శ్లో. నేదంమహీమండలమభ్రమేవ పురాణిసేమాన్యురుభానిభాని
కైలాశ్చనైతేంబుముచో సహీయంవారాణసీపూర్ణమృగాంకఏవ.

౨౦౫

కుసుమాపచయము

శ్రీ ఎం. వి. మాధవరావు గారు

వికసిత మనోహరములైన విరులఁగాంచి
కోసి యానందపఱెదవు కొంతసేపు
తమక మొకయించుకేనియుఁ దగ్గగానె
మూలఁబడవైచెదవు దాని ముక్కలెల్లఁ
దసవుఁబాసిన కుసుమంబు దక్కఁదనుచుఁ
బూర్వలావణ్యమంతయుఁ బోవుననుచుఁ
దెలిసియునుగోయ యత్నించుఁదెలివిలేని
పనిని, నేమనటో? పిల్లతనముగాక
కొమ్మనున్నట్టి పుష్పంబుఁ గోయఁబోక
తావులనఁగ్రోలు టుచితంబు దాపునుండి
మధువునాస్వాదన మొనర్చు మధుకరంబు
హానిసేయుటకలదె? ప్రసూనములకు
సుందరములైన వస్తువుల్ చూచినపుడు
భ్రాంతిఁజెందని మనుజుండు వరగఁగలఁడె
చక్కఁదనమును ప్రేమించు హక్కు కాని
దానిఁజెరచు ప్రయత్నంబు తప్పుకాదె?

[౮౩] శ్రీ కాఫ్లూరి రాజేశ్వరరావుగారు

[౯౯] శ్రీ రంగధామనాయుడుగారు

శ్రీ వారణాసి రామయ్యగారు

శ్రీ రామకవచం అనంతశాస్త్రి గారు

౨౦౯
విధి

శ్రీ శ్రీరామకవచం కృష్ణయ్య గారు

సీ. కలయెల్ల పక్వాన్నములవండి తినిపింపఁ
జవిలేదనుచు గోల సలుపువారు
భూమిపైయుడుఁగిడఁ బురబురఁ బొక్కుచు
నడువలేకను జాల నడలువారు
తులనెఱుంగని హంస తూలికపైనుంచ
మేను కందెనటంచు మినుకువారు
మేనసొమ్ములువెట్ట మేలిమిగాదని
యులకచే దిక్కులకురుకువారు
గీ. నట్టికొమరులకే కూడదనక నేడు
నాకులాహారములు కంటకాళినడక
తాలపడకలు చివురులుఁ రమ్యభూష
లయ్యె నెంచఁగ విధికసాధ్యంబుగలదె.

౨౧౦
క్షయోదయము

శ్రీ చకిలం శ్రీనివాసరాయశర్మ గారు

క్షయయు నక్షయమును లలికలిమిలేమి
వ్యయము నాదాయమును బరాజయము జయము
కష్ట సుఖములు లేశంబు ఘనము దీర్ఘ
హ్రస్వములును స్థూల సూక్ష్మంబులాదిగాఁగఁ
గడచె "క్షయ వత్సరంబా! నక్షయయొ గాని.

౨౧౧

స్మృతి

శ్రీ షబ్నవీస్ వేంకటరామనరసింహారావు గారు

సీ. సకలసత్కృతులందుఁ జాయపోలికనన్ను
ననుసరించినయట్టి వినయభరిత!
ప్రాణంబుకంటె న త్యధికంబుగను నన్నుఁ
బ్రేమించినట్టి స త్ప్రేమధామ!
స్వర్లోకమున కేగు సమయమందైననా
మాటదాటనియట్టి మహితశీల!
పెనుగష్టములయందు బెగడొందనీక న
న్నాదరించెడునట్టి ధీరచరిత!
తే. గీ. మగువ! నీఋణ మెన్ని జన్మములకైన
నగునె చెల్లింప నీకు సాయంబులేక?
జానకీ! నాయుదయలక్ష్మి సమసిపోయె,
నదయ వైచితె నను విషాదమునకు తన!

౨౧౨

కలికాల మహిమ

శ్రీ మరింగంటి సీతారామానుజాచార్యులు గారు

మ. అరయన్ సజ్జనులన్ హసించు దురితుండా వాక్య సంశ్రోత్రై
పరిపాలించరు భూపులాత్మగత సద్భావాపరాకర్షలై
హరియో స్వాత్మనిధాన మర్భకజన స్వాధీనముం జేసి సు
స్థిరచిత్తుండయి మౌనమూనె దురితుల్ శిక్షించ కెంతేనియున్.
క. వేదోపబృంహణస్మృతు లాదినిఖిలగ్రంథముల మహా నీచముగా
వేదముల నపార్థముగా బోధయొనర్తురు సమస్తమును గన కలిమిన్.

౨౧౩

గ్రంథాలయము

శ్రీ ఊటుకూరు అనంతరామయ్య శర్మ గారు

మ. కృతకృత్యుల్ మతిమంతు లుద్ధురజగద్విఖ్యాతు లుద్యత్కలా
తతిఖ్యాతేయులు పూర్వకాలికులు నిత్యం బాంధ్రభాషాసతిన్
హితకీర్తిం గనవృద్ధినొందె నిపుడో హీనస్థితిం జెందె దు
ర్గతిపాల్ చెందెను యస్మదీయులకు దౌర్బల్యంబు సూచింపుచున్.

ఉ. ఆంధ్రకలాసతీమణిని నారసి ప్రోచెడువారు లేక సై
రంధ్రియుఁబోలె దాస్యముఁ గరమ్ము భరమ్ముగఁ దోటిదుష్ట పా
రంధ్రుల చెంతనల్పె సుకరమ్మె మనోవ్యథ కాదె యక్కటా
ఆంధ్రజులార! చూచుటటు లాదరణంబును జూపి కావరే.

గీ. అఖిలధార్మికచింత లందతివిముఖ్య
మమల ధర్మార్థ కామమోక్షముల నలవు
శాశ్వతాధికకీర్తి శశ్వత్కరంబు
నాంధ్రగ్రంథాలయమ్మె సుమ్మార్యులార.

౨౧౪

విద్య

శ్రీ నలంతిఘళ్ చక్రవర్తులతంయూల వేంకట నృసింహాచార్యులుగారు

ఉ. భూరిగసంశయాపహరమున్ సుకృతావహమున్ బరోక్ష సం
చారమహార్థదర్శనము, సర్వవిలోచనమైన శాస్త్రమె
వ్వారికిదుస్సహంబగునొ, వారుమహాంధులటంచు నెన్న నా
నేరికినైనవిద్యను గ్రహింపఁగఁ జెల్లును సర్వకాలముల్

౨౧౫

వర్షర్తువు

శ్రీ శేషం జగన్నాథాచార్యులు గారు

ఉ. వారిదబృందముల్ దివిని వ్యాప్తములై దిననాథుదీప్తుల
న్నారయ మ్రగ్గఁజేసె హలికావళి భూమిఁ బెకల్చి బీజముల్
వారక జల్లుచుండిరిక వావిరి పంకిలభాజియయ్యె నీ
ధారుణి పల్లవాంకురితధామములై విలసిల్లె నెల్లెడన్.

సీ. విద్యుల్లతాజాల విభ్రమభ్రమణచే
భయదగర్జిత సముద్భ్రాంతమగుచు
గాఢాంధకారమై కప్పె వారిదపంక్తి
గగనభాగము కడు సొగసుఁదనర
చల్లనిగాడ్పులు చాలవీవఁగఁ జొచ్చెఁ
బక్షులరావముల్ పరగ హెచ్చె
పుష్పఫలాదులు భూరిమై ధరఁ వ్రాలె
వడి పరాగంబు దిగ్వ్యాప్తమయ్యె

గీ. నింతవింతయు నెన్నడు నెఱుఁగ నహహ
వానగురియంగఁ జొచ్చె నిబ్బరము చాల
గుడిసెలోనికి బోయెదఁ గొమరుమిగుల
నిలువఁజాలను వెలుపల నిక్కమిపుడు.

౨౧౬

పరిదేవనము

శ్రీ దొంతిరెడ్డి పట్టాభిరామారెడ్డి గారు

సీ. సిరిగుల్కు బంగారు చెలువంబు కళలీను
తిరుమేను సేవింపఁ దివురు టెపుడు
నిండుపున్నమనాఁటి పండువెన్నెలనేలు
చిరునవ్వుఁ గనుఁగొని చెలఁగు టెపుడు
పరువంపుజాబిల్లి గరువంబణఁపఁజాలు
నగుమోము వీక్షించు నయమదెపుడు
తరఁగొండజననమహా వరసుధారసమును
మించుఁబల్కుల నాలకించు టెపుడు

గీ. నా గురుస్వామి నా తండ్రి నాదు వేల్పు
నాదు పెన్నిధి గురుని నీనాఁడు బాపె
విధియటంచును దూరుచు వెతలనొంది
యొక్కయెడ చిత్తమున కొక్కయూహ దోఁచె.

ఉ. శోకమెలంగరాదు మఱిబోయినపిమ్మట సేవఁజేయఁ గే
రాకకు వీలులేదు యతిరాజుల పాలికి నేఁడె పోయి వే
నాకు జనించెఁ గాకలతి నాదగు భ్రాంతి నెఱుంగఁ బల్కెదన్
గాకయటంచు నేఁ దలఁపుఁ గాంచినయంతట దైవసూచనన్.



౨.౭౮

శరదృతువు

కవిసార్వభౌమ శతావధాని శ్రీ వరుకూరు వేంకట శాస్త్రి గారు

శరదారంభ విలోల శుభ్రజలదవ్రాతాంతరేషు స్ఫుర
ద్ధరినీలప్రతిమానసూక్ష్మజలముక్పుంజాః పరంజజ్వలుః
కలశాంభోనిధివర్ధితేషు విపులేషూర్మివ్రజేషు స్థితా
రమణీయా ఇవ వారిజాసనగురోశ్శ్యామా అభివ్యక్తయః. ౧

కింవర్షాపతటిద్వ్యాళముక్తనిర్మోకరాశయః
కించిత్క్వచిత్తత్రతత్రమలినాశ్శారదాంబుదాః ౨

ఉచ్చైశ్శ్రవోభ్రముపతీధవళౌ మఘోనో
ద్వే వాహనే వయమపి శ్రుతవాహనాని
అస్మాస్వయుక్తమతినైల్యమమీబభూవు
ర్ధారాధరాః పరిగృహీతవలక్షభాసః. ౩

శరదవనిభృతే సముద్ధృతాస్తే
పటనిలయా ఇవ భాంతి శారదాబ్దాః
ఉదధివిరహజాతదేవగంగా
గురుతరపాండిమమండలాని వాభ్రే. ౪

వరగంధర్వముఖాంచితో గ్రహపతిమార్గే నేశుభే బాహులే
సమభూద్విష్కిరితిప్రమోదభరితై బర్హిణముఖైస్సత్వరం
అవదాతానిపటానిశోషయితు ముద్ధాతానిగంగాంభసా
పరికీర్ణానిదివీవసంరురుచిరే పాథోభృతశ్శారదాః. ౫

రాజా సా పరిణీయదాస్యతి శరత్కాంతాం వసూనాంతతిం
నిశ్చిత్యైతి శుచిద్విజా ఇహాసమాగచ్ఛంతిసన్మానసాత్
స్వర్ణశ్రేణికృతే తదస్య భృతకీభూతౌషధీసంచయై
రాస్తీర్ణాస్తరణాని వా శరవణాన్యుద్రేజిరే సర్వతః. ౬

౨౧౮

దంతము

శ్రీ రంగాపురము వాడాల నరసింహము గారు

సీ. స్వాచ్ఛేష్ఠ నవ్యయోషాశిరోరత్నాంచి
తాధరపీయూష మానియాని
చటుల నూత్న ముకుర చ్ఛవిగల జవరాండ్ర
గండస్థలకుతుక్ గడపికడపి
లవణామ్లతిక్తాది లలితషడ్రసయుక్త
దివ్యాన్నరుచులెల్లఁ దెలిసి తెలిసి
ఘృత తైల గుడపిష్ట యుతపక్వపంచ భ
క్ష్యాంచిత సారంబులరసియరసి

గీ. వేసరితొ వృద్ధతనఁ జూచి రోసినావొ
ఉదయసమయాంగుళీ ఘాతకోర్చవైతొ
మిట్టిపడి కదలివిడి తోఁబుట్టువులను
బాసిచనుటొప్పునే యగ్రభాగరదమ. ౧

ఉ. మోమును జిన్నఁబోవఁగను ముగ్ధలుసూచి హసించుచుండ నెం
తోమదిచింత నొందఁగను దిన్నని పల్కులు దుస్సిపోవఁగన్
గోమలదంతచేల మదిఁ గుందుచు వ్రాలఁగఁ బూర్వజన్మ హృ
ద్ధామముఁ బాసిపోతివె రదంబ కదంబపరిత్యజంబవై. ౨

౨౧౯

కపోత విలాపము

శ్రీ శ్రీరామకవచం అనంతశాస్త్రి గారు

మ. దిశలాక్రాంత తమోభయానక దశాదృశ్యంబుత్రైయుండెఁ గ
ర్కశనిర్ఘోష వలాహకప్రకర మాకాశంబునుం గప్పె దు
ర్దశలంగూర్చెను గర్మబంధ మహహా దైన్యంబు పెంపొందెఁ దా
నశనోపార్జనబుద్ధినేగెను మదీయార్ధాంగి యెందుండెనో. ౧

ఉ. ఎంతటిదూరమేగినదొ యెంతటిదుర్దశఁ దూలియున్నదో
కాంత దురంతసంతమసకాలనిరంతరబాధ లొందెనో
వంతలఁ జిక్కి సొక్కి బలవంతపు వేదన నంతె మొందెనో
యింతిసిఁ బాసియెట్లు భరియింతును బ్రాణముఁ దోఁచ దింతయున్.

ఉ. శ్యేనము మెక్కెనో యురులఁజిక్కెనొ రెక్కలునొచ్చిసొక్కెనో
మానిని రాకఁ దక్కె బహుమార్గము లెక్కెను చిత్తవృత్తి లే
దేని విపత్తుగూడ నిది యింతయుపేక్షసహించియుందునే
కానసి కన్నులన్ గతముఁ గానక నేనిఁక నెట్లు దాళుదో. ౩

౨౨౦

స్మృతి

శ్రీ చొల్లేటి నరసింహశర్మ గారు

మ. శ్రీ శివరామ భట్టకులశేఖర యాశ్రిత లోక రక్షణా
శ్రీశివభక్త సత్యగుణ శిష్టుఁడ సోదర బంధుమిత్రులం
బాసి యథేచ్ఛనుంటకయి పొల్పడి యీభువి వీడనెంచితో
హా! నరనేకు వీడిచన న్యాయమె వేంకటరామ ధీమణీ.

౨౨౧

దైవకృప

శ్రీ పురుషోత్తమరావు గారు

నీదయాదృష్టి కలిగిన న్మేదినిపయి
నెందుకును గొరగానివాఁడేని భార
మించు కేస్ఫురింపక నిర్వహింపఁగలఁడు
త్యాగమువహించి పెద్ద కొండంతపనిని. ౧

నీదయాదృష్టికలిగిన న్మేదినిపయి
కరకు కరవాలమునఁదెగ నరకునట్టి
కటికవాఁడయిననిమేష కాలమందు
భక్తిమార్గవర్తనుఁడయి పరగఁగలఁడు. ౨

నీదయాదృష్టి కలిగిన న్మేదినిపయి
కాసునీలేనివాఁడు సిబాసనంగ
సరసగుణగణాలంకృత జనముఁబొగడ
చిత్రముగ దానధర్మముఁ జేయఁగలఁడు. ౩

నీదయాదృష్టి కలిగిన న్మేదినిపయి
వావివరుసలు లేనట్టి పాపియైన
కూటసాక్ష్యముఁబల్కెడు కుటిలుఁడైన
మారుపుజ్నెంది యోగివిచారుఁడగును. ౪

నీదయాదృష్టి కలిగిన న్మేదినిపయి
కన్నమునఁబోయి దొంగిలి కన్నమునను
సులభముగవచ్చు పేర్వడ్డ చోరుఁడైన
యాశ్రమునందు నిన్గూర్చి కార్యార్థియగుచు. ౫

౨౨౨

వసంత ఋతువు

శ్రీ జి. రాధాకిషన్‌రావు గారు

కోదమ తుమ్మెద గమి ధనుర్గుణము చేసి
ఫుల్ల చూతాంకురముల నమ్ములుగఁ జేసి
కాముకుల డెందములఁ జీల్పఁగాఁ దలంచి
చాన! చనుదెంచె ఋతురాజ వసంతుఁడదుగొ! ౧
రమ్య దీర్ఘికాంబువులకు రత్నకాంచి
కావితతికి విలాసినీ గణములకును
సోమరుచులకు పుష్పిత చూతములకు
నొసఁగు సౌభాగ్యమీ వసంతోదయంబు ౨
కర్ణములయందు నవకర్ణికారములను
కలితచంచల నీలాల కమ్ములందు
ఫుల్లనవమల్లికాశోక పుష్పతతిఁ
దాల్చి వెలయింతురా ప్రమదాజనమ్ము. ౩
చందనార్ద్రహారంబులస్తనములందు
వలయముల నంగదంబుల బాహులందు
నవ్యకమనీయ కాంచుల నడుములందు
తరుణులు ధరింత్రు కామసంతప్తలగుచు. ౪
కామశిథిలంబులైనట్టి గాత్రములను
వాఁడె యుచ్ఛ్వాసచేవీడు బంధములను
గలిఁగి దగ్గఱనేయున్న కాంతులందు
కమలనేత్రిలు కడు ప్రేమఁ గలిగియుంద్రు.

కాళిదాసు ఋతుసంహారమునుండి

౨౬౩

వసంతము

శ్రీ అవధానం శేషశాస్త్రి గారు

సీ. వేలకుమించు బల్ వింతజాతులుగల్గి
నంటుమామిళ్లు సౌఖ్యంబు దెల్ప
నల్లంబుదనియంగ ఝల్లుఝల్లనరాలు
పూలొప్పుచెట్లు సొంపులుఘటింప
చిన్నకాల్వలగుండ సన్నగాఁబ్రవహించు
లహరీవిశేషముల్ లలిదలిర్ప
పలురహస్యముల కిమ్ములుగాఁగఁదనరారు
బహునికుంజమ్ములు పరిఢవిల్ల
గీ. భళిరభాసిల్లు చిత్రసంపన్నమగుచుఁ
జూచువారికి మిగుల దృష్టులకుభ్రమను
గలుగఁజేయుచు లక్ష్మికాకరమునగుచు
భద్రకరమైన సుందర భవనమనఁగ ౧
సీ. చివురుటాకులమెక్కి చెలఁగిజొంపములందు
నిలచి కోకిలలు వా నేర్పునెరప
విహతపత్రములైన వృక్షజాలములెల్ల
కిసలయంబులతోఁడ నెసక మెసఁగ
కమనీయసౌరములై గంధవాహంబులు
జనులకు మిక్కిలి సౌఖ్యమొసఁగ
దినములకంటె రాత్రిగణంబులేచాల
సౌఖ్యకారణవిశేషము వహింప
గీ. నెందుఁజూచిన మల్లెపూల్విందుసేయ
మహిమ పెంపొంది సౌఖ్యధామంబుగాఁగ
నలరెడి వసంతఋతువెన్న నగునె మాకు
బ్రహ్మకైనను వేనోళ్ల వానికైన. ౨

౨౨౪

ధనగర్వితులు

శ్రీ గార్లపాటి రాఘవరెడ్డి గారు

గీ. బీదలను గొట్టియును దిట్టి సాధులట్టి
వారిరట్టులఁ బెట్టి పాపమొడిగట్టి
యక్రమంబుగ ద్రవ్యంబు నార్జనంబు
చేసినామని గర్వించు చెనఁటులార! ౧

గీ. పడపుఁ బడఁతియుఁగడియించు బాకదియును
కూడఁబెట్టును దెరవాటు కడుఁగూర్చు
న్యాయమునువిడి ఘనతఁబో నాడిభూతి
దయవిసర్జించి యార్జించు ధనముఘనమె. ౨

మ. ధనముంగూర్పఁగ న్యాయమార్గములఁ దద్దన్ గూర్చి శ్రీశుండు సా
ధనమాదానసె పాపభీతివిను దుస్తంత్రాళిచేఁ గూర్చుమీ
ధనమేలక్ష? గనలేదె మీవలనె యీ ధాత్రీతలంబం దనే
కనరుల్ చూరిచి సిగ్గిరందు నొకఁడున్ గన్వైనఁ గొంపోయెనే. ౩

చ. మఱచియుఁ జేయఁబోవరొక మాఱుసహాయము నేరికేని సా
దరమున దీనమానవులఁ దగ్గఱదీయఁగలేరు సత్కవీ
శ్వరులను సత్కరింపఁగల వారలుఁగారిఁక నింతమాత్రకే
గరువముఁబూననేటికి? జగంబున మీరలికెందు మిన్నలో! ౪

గీ. సత్కృతులకై వ్యయంబును సల్పనట్టి
విబుధ సత్కారమున వెచ్చఁ బెట్టనట్టి
హితులకాపదవేళ నందీయనట్టి
ధనము వహ్నిని వ్రేల్చు నింధనమునిజము. ౫

౨౨౫

సూర్యాస్తమయము

శ్రీ మాడభూషణం దేశికాచార్యులు గారు

శ్లో. నమః కమలినీకరోమ్యేనం నమంతం ధామసామగం
నమస్త్రైలోక చిత్రైక శర్మదం కర్మసాక్షిణం. ౧
శ్లో. అపిశ్రియామయో భాస్వాం శ్చరిద్వ్యాపి నభోంపథి
విశ్వాన్యవారుణేం కాలా ద్ధంతిస్నాతుంగతోంబుధిం. ౨
శ్లో. పాశ్చాత్త్యపానీయనిధౌ పపాతైష పతిస్త్విషాం
పశ్యతారాగణవ్యాజా దుత్పతంతి స్పృశంతిచ. ౩
శ్లో. ఆకాశవృక్షాన్మిహిరాపదేశా త్ఫలంసముద్రస్యతలేపపాత
తదుత్థితాంభఃకణసన్నికాశాః స్ఫురంతినక్షత్రగణాస్సమంతాత్. ౪
శ్లో. వసుమాన్ తరణిర్మజ్జత్యధునా పశ్చిమాంబుధౌ
ఇతివ్యోమాగ్రమాక్రమ్య క్రందత్యండజమండలీ. ౫

౨౨౬

గోపికా విలాపము

శ్రీ యామవరం వేంకటరాజశర్మగారు

మ. కచసౌగంధ సుమాపకర్ణకకుం గాంతాముఖాబ్జాత భా
క్కుచసంశ్లిష్టవధూవిలాసు నధరాంకూరామృతాహారు ద్య
త్కృపిచమూనందకరాంగునిం గనినచో రామల్మనోజాత బా
ణచలత్స్వాంతలు గానిచో శిలలపో నారీమణుల్ భూస్థలిన్. ౧
ఉ. మెచ్చి కనుంగొనంగను సమీపముచేరి సుమాస్త్రకేళిలో
ముచ్చటలుగ్గడింపుచు ప్రమోదముఁజెందఁగఁజేరి తల్లప్రో
ల్లచ్చికి పంచపందిరుల లాగుననుండు వనంబులోనికిన్
బొచ్చెములేని గూర్మిఁగల పొందొనరించిన మానరెవ్వరున్. ౨

నిశీథము

శ్రీ చిరుమర్త్తి నారసింహాకవి గారు

క. వరకిసలయమంశుకభా సురవిద్రుమములకుఁ దనరు శోభితములగాఁ
బురణింపనరుణరుచిచే జరఠార్క తపములింపెసఁగఁ బేశలమై

గీ. భుజగభుక్కంఠ కలకంఠపురవిరోధి
కంఠ కాదంబ కాకోల కాకవితతి
తనదురుచిరంబుచేఁ గేరననువుఁ దనరి
యిరులు వాటిల్లె జనులకబ్బురముగాఁగ. ౧

సీ. జలజాప్తుఁ డబ్ధి గుంకులిడంగఁ బైకుబ్బు
పూనిక పెల్లగయు తుంపురులనంగఁ
గముఖియల్లక్ష్మి శృంగార కలాపోన్న
తములకై కూర్చు ముత్యములనంగ
ఉలిదేటి కాలమాల్యకరిఁదా గగనదే
వతపైనిఁ జల్లుపువ్వులనంగ
నమరులాశశికళోత్క్రమముఁ గ్రోలెడివేళ
లను జారనగు సుధాకణములనఁగ.

గీ. ప్రాగ్వ్యఘూఘున హేలానుభవకరండ
మటుల బిసస్లి చిత్రంబు లలవరింప
బరఁగిపిరిసిన కపురంపుఁ బలుకులనఁగఁ
బెక్కుత్రై క్రిక్కిఱిసె మింటరిక్కగుంపు 3

శా. అంధప్రక్రియలంది పుల్గుగమి డాయంబోయి యత్రాత్రిమో
హాంధత్వమ్మున మేనులన్ నిమిరి యూహాళ్ జెందియూడాడనా
సంధిన్ ప్రేమ్మొడస్సినల్లడలఁ గాంతుం జెంది కంజస్థితిన్
జెందెన్ వేజతపక్షి గానకరవత్ చర్చింపఁగాఁ జక్రముల్ ౮

సీ. మేల్తోపనగు కప్పురాల్దాపు హారముల్
గళములందొక వింతఁ జెలువలర్ప
మించుతళ్కుల జమాయించు నెమ్మోముల
చెలిమి కస్తూరిచుక్క చీరలమర
చెలఁగు చన్గవలము స్త్రీమ గాఁగనునీలి
రవికలు బలుతీవి రాజిలంగ
వితతమామృగనాభి వెడవయాన వగుంపు
లందలి తావులు గ్రందుకొనఁగఁ

గీ. దల్లుఁలనులీలఁ బెల్లించి కల్లవల్కు
లెల్లమగలకు వాక్రుచ్చియింపుసొంపుఁ
జెంపు వాటిల్లఁ దమతమ ప్రియులఁ గదియ
నేగి రభిసారికాంగన లిరవలర్చి. ౯

మ. తరుమూలంబుల భిత్తిసంఘముల చెంతంగొండలందున్ సరో
వరతీరంబులఁ బాడుదేవళములన్ వంగళ్ళ బెంపూడ్చి బ
ల్సురతభ్రాంతిఁ బొసంగ సుందరులపై శోభాయమానోన్నతుల్
నెఱఁదూలన్ భుజఁగుల్ పెలంగిరటు మేల్నీటుల్ ప్రశంసించుచున్.

౨౨౭

గొల్లఁడా!

శ్రీ కేశవపంతుల వేంకటనరసింహ శాస్త్రిగారు

మ. పరకీయాన్నముఁ గోరవీవను జగత్ప్రఖ్యాతి నిక్కంబుగా
నరుఁడోద్యగ్రమనంబుఁ జూచి వెస నీకై సేవ నీయింట నా
పరమాత్ముం డొనఁగూర్చినట్టి కలియో పక్వాన్నమో మెక్కి దు
ర్భరమోహంబున నేగుచుందువఁట నీ భాగ్యంబదేమో కదా. ౧

మ. రసనా చంచలతన్ గణింపవు లసద్రాజీవ పత్రాక్షులిం
పెసలారన్ బరిచర్యసేయ నది పాపీయస్త్వ సంపాదకం
బసిరో యంచుఁ దలంచి పోయెదవు నీ వేవస్తువుల్ గాంచి దు
ర్వ్యసనంబుల్ మగిడింపఁగల్గితివొ ధీరా! చెప్పుమో గొల్లఁడా. ౨

చ. కృషికులు నిన్ను నీచుఁడని గేలినొనర్ప గణింపవైతి ప్రా
వృషికపయోదజాల జలవేగమునన్ భయమొందవీవు పం
చషముగు శౌనకంబువడి సాయముగాఁగ మృగేంద్రుఁడైన నా
మిషమును మెక్కనీవు తరమే వచియింపఁగ నీదు చెయ్వులన్. ౩

ఉ. క్రేవలఁ గొన్నిపూరిఁగొనఁ గ్రూరవృకాళి యొకింత దూరమం
దావికభీషణార్భటుల నాడ భవత్ప్రభుతా విశేష సం
భావనమద్దిరా యన భ్రమన్ బురికొల్పెడి నీదుసింహ నా
దావళి వీనులారవిను ధన్యతముండవఁడయ్య గొల్లఁడా. ౪

మ. భవుఁడో మాధవుఁడో విధాతయొ శచీప్రాణేశుఁడో కాక నిం
కెవఁడో నీహృదయాబ్జవాసి కన నీకే వేద్యమా మాకు నీ
వవనిన్ మానవుతోడ నేగుటయు నూహాబాహ్యమౌ పల్కులి
య్యవియే గోచరమింతకేది నిజమూహల్ సేయనో గొల్లఁడా. ౫

శ్రీః

దుష్టసతి

(శ్రీ యామిజాల వేంకటశాస్త్రులవారు

సీ. వినుఁడు పితామహ వినయవిహీనమై
పతియాజ్ఞ జరుపని భార్యయేల
ధర్మార్థ కామాదికర్మలకెల్లను
మూలమే భార్య సత్పూజ్యమైనఁ
గాకుండి శుభవిఘ్నకారియై క్రూరయై
మేరమీఱి స్వతంత్రధారియగుచు
భర్తనుల్లంఘించి భయభక్తులెడఁబాయు
భార్యనువిడుచుటే భావ్యమనుచు
గీ. వేదశాస్త్రములును వివిధపురాణము
ల్వాదకిఁజూచి వారు వేరువేర
కోరిజెప్పిరన్ని క్రూరభాషిణియైన
భార్యసేయుపనులు పతినివిడిచి. ౧
సీ. కఠినురాలై క్రౌర్యకార్యముల్సేయుచుఁ
బతితోడ కలహించు భార్యయొకతి
బుద్ధివిహీనయై ప్రొద్దులుబుచ్చుచుఁ
పొరిగిళ్లుదిరిగెడి పొలఁతియొకతి
పనులుసేయకనింట పాలుమాలుచునుండి
సోదిమాటలుజెప్పు సుదతియొకతి
పరులతో ఘనమని బలుమాటలాడుచుఁ
బకపకనవ్వెడి పడఁతియొకతి
గీ. మగనిమాటవినక మారుమాటలుబల్కి
భర్తతోట్టి తిరగబాటుజేసి
తనకుతోఁచినంతె ధర్మంబటంచును
విననిభామ నప్పుడె విడువవలయు. ౨

౨౩౦

మాతృభాష

(శ్రీ గంగా లక్ష్మన్న గారు

మ. మనమీరీతిగ మాతృభాషలను సన్మానింపుచున్ వేడ్కమై
మనుపంజాలక మూలఁ ద్రోసిన ఘనంబౌయంచు జాత్యేతరుల్
మనమందక్కటికంబు దక్కఁగదు పెల్చన్ వారలెగ్గాడ నే
మనఁజాలంగలనయ్య మానములు పోనైయుండఁగా నీయెడన్. ౧

గీ. ఆంధ్రులేతప్ప నితరు లేరైన గాని
మాతృభాషను గాదని మారుభాష
నభ్యసించిరె భూలోకమందు నెందు
మానధనులార భాషాభిమానులార. ౨

మ. కరుణాసార పరంపరల్ చిలుకుచున్ గౌతూహలంబొప్ప శ్రీ
కరులారా! మఱి మీరు నాదరమునన్ గన్గొంచు సొంపారఁగాఁ
గరమున్మాతృకమైన యాంధ్రసుకలాకాంతామణిం బ్రోవఁగా
నరుదా మాతృక కీర్తికై బరఁగదే యాచంద్రతారార్కమున్. ౩

గీ. మానసమునందు కడునభిమానముంచి
మనుపుఁడీ మీరు దయతోడ నాంధ్రభాష
దాన మీగౌరవము లేమి తగ్గిపోవు
కులము వెలిగాదు కీర్తియుఁగోలుపోదు. ౪

౨౩౧

పాండవుల సందేశము

శ్రీ మేకిశెట్టి వీరాస్వామి గారు

తే. గీ. భండనంబున కురుపతిఁ బరఁగ నేఁడు
చెండివేసెద నిదె చూడు ఖండితముగ
మండలేంద్రుని యాజ్ఞలో నుండ నేల
కొండలడవుల యందును గుందుచుండ ౧

ఉ. ఊరును వేగ దంతిపురి కేగి ముదంబున వారితోడ సత్
కారణకార్యముల్ మిగుల గల్గినఁ గీడు జయంబు ధాత్రిలో
వారకనొందు నిర్వురకు వైరము వద్దని చెప్పి యెంతయుఁ
గోరుమ యైదు గ్రామములఁ గూరిమి నిచ్చినఁ జాలు మాధవా. ౨

క. ఒడఁబరచి మాకు వారికి
పుడమి సగముఁ జేసి పొందు పొసఁగి మనుచు నుం
డెడునట్టి తెరఁగు సేయుట
కడు మేలది గౌరవము సుఖంబును గల్గుఁ. ౩

తే. గీ. కౌరవేయులు పాండవుల్ గలిసియుంట
స్వప్నవార్తయె గాని నిజంబుగాదు
ఎట్టులైనను సంతసమే జనించుఁ
గాన కోరుము సగఁబాలు మానివినత. ౪

తే. గీ. పాండవేయులు కౌరవుల్ పుండరీక
యొక్కటే గద బంధుత్వమునను మాకుఁ
గాన వారలు మేమును గలసి మెలసి
యుండునట్లుల నొనరింపుమో గుణాఢ్య! ౫

౨౩౨

హనుమత్ ప్రతిజ్ఞ

శ్రీ తుమ్ముగోటి సోమశేఖర కవి గారు

ఉ. భూరితరంగ వాలికలఁ బుష్కరమార్గము నడ్డగించు నీ
వారధిదాటి రాక్షస నివాసముఁ జొచ్చి విదేహ రాట్సుతన్
ధీరతఁ జూచి రేపటకుఁ దీవ్రముగాఁ జనుదెంచకున్న నే
మారుతినే మదీయఘన మంజులవాలము వజ్రతుల్యమే. ౧

ఉ. దూరమె వాయుపుత్రునకుఁ దోయనులేమ పిల్లకాల్వలిం
పారఁగ మీరుఁజూడ లవణాంబుధి గోష్పద లీలఁదాటి వే
సారక లక్ష్మణాగ్రజుని సాధ్వి సువార్తనఁదేకయున్న నే
మారుతినే మదీయఘన మంజులవాలము వజ్రతుల్యమే. ౨

ఉ. క్రూరుఁడు రావణుండిపుడు కోమలిఁదాచినఁ జూపుమంచు నే
దారుణలీల వాలమునఁ దప్పకఁ గంఠములన్బిగించి యీ
నీరధి ముంచియెత్తుచును నిక్కముగా నిటుఁదేకయున్న నే
మారుతినే మదీయఘన మంజులవాలము వజ్రతుల్యమే. ౩

ఉ. మీరినయుక్తి శోధనల మానవిలోచనఁ జూచువేళ నా
బారినఁబడ్డ రాక్షసులఁ బట్టివధింతు సురారులంతటన్
బీరముఁదక్కి కానలకు భీతిని బారఁగఁ జేయకున్న నే
మారుతినే మదీయఘన మంజులవాలము వజ్రతుల్యమే. ౪

ఉ. శూరుఁడనై విదేహజనుజూడక వత్తునె జాంబవంత! గం
భీరపరాక్రమప్రకట భీకరవాలము గ్రాల లంకలో
మారిమసంగిన ట్లసురమండలిఁ గూల్చిటురాకయున్న నే
మారుతినే మదీయఘన మంజులవాలము వజ్రతుల్యమే. ౫

౨౩౩

ఉత్తరప్రబోధము

శ్రీ బి. వి. రామరాజుగారు

చ. అంపముడగ్గి చెచ్చెఱగవాధిపుఁ డామెడఁ జేని గానమిన్
మరలి విచారతప్తుఁడయి మత్స్యనృపాల తనూజుఁడైన యు
త్తరుని నృపాంగనామణుల దండవసింపఁగఁగాంచి మ్రొక్కి యా
కరణి వినమ్రుఁడై పలికెఁ గంపితగాత్ర భయాంతరంగుఁడై ౧
చ. మను మనుజేంద్రుఁడాడె సభప్రోల మదీయతనూజుఁడాజి దు
ర్జనరిపు మండలప్రణుత చండతరోగ్ర సమగ్రశస్త్ర సా
ధనుఁడసమాన దోర్బలుఁ డుదారగుణుండని నిన్నుగాన నీ
వని యొనరింప లెమ్మిక నరాధిపనందన జాగదేటికిన్. ౨
మ. అరిదుర్వార భుజప్రతాప రణశౌర్యాభీల కోదండ ని
ర్భరచక్రాసిగదాస్త్రపూర్ణ నటనప్రాగల్భ్య మెల్లన్ భవ
త్కరనిర్ముక్త శరప్రయోగగరిమన్ ధ్వస్తంబు గాదే జగ
ద్భరణాయత్త కనత్ప్రభావుఁడ వసాధ్యంబెద్ది నీకారయన్. ౩

౨౩౪

ఋణబాధ

శ్రీ అబువాల శేషయ్యశర్మగారు

చ. పసగలయన్నినాళ్లు తమబంధువులాప్తులమంచు వత్తురా
పస చెడిపోవ నెవ్వరును బంచకుఁజేరరు బిల్చుచుండినన్
విసుకునుఁజెంది కోపమున భీషణ వాక్యములాడుచుందు నల్
దెసలకుఁ బర్వులెత్తి నరుదేరరు గావఁగ నెవ్వరేనియున్. ౧
గీ. మహిత మకరంద ముండఁగ మధుపచయము
పుష్పములఁ జేరుచుండును ముదముతోడ
నట్టిమధువును గోల్పోవు వంతవిరుల
చెంతఁజేరునె తలఁపఁగా సంతసమున. ౨

౨౩౫

ధన్యులు.

శ్రీ పోతంశెట్టి బాలయోగి గారు

సీ. అష్టాంగయోగముల్ గష్టసాధ్యంబులే
 యైననవియె పరమార్థమగుట
నిగ్రహంబును నపరిగ్రహంబు నహింస
 సత్యము లను యమ సంజ్ఞఁ దెలిసి
వీరాబ్జసిద్ధమయూరాదికాసన
 ములయందు స్థిరముగా నిలువఁగలిగి
ప్రాణాదులను తమ వశమొనర్చుకరేచ
 కము పూరకము కుంభకములఁ దెలిసి
గీ. పొరలివచ్చెడి సంకల్పముల జయించి
నిగ్రహంబున బుద్ధి నేకాగ్రపరచి
ధ్యానమున మగ్నులౌచు సమాధినొందు
నట్టివారలె ధన్యులైనట్టివారు

౨౩౬

నారికేళము

శ్రీ కొత్వాలు రామరాటుగారు

చ. ఫలభరితంబులౌ గెలలఁ బావనమౌ చదలేటి నీటితో
నిలనమృతమైన తియ్యఁదన మిచ్చుచుఁ దెల్లని నిగ్గులీనునా
సలిలముదెల్పు నిట్లనుచు సజ్జనులై సుయశోవిరాజమా
నుల కనువైనచోటు గడునున్నతమైనది విష్ణులోకమే. ౧

వర్షర్తువు

శ్రీ చెన్నమాధవ వేంకట రామరాజు గారు

శ్రీరామః ప్రదిశేచ్ఛుభంసభవతాంహంసస్తుతోద్యద్యశాః
సత్యానందకర స్సురాంగవరదో గోరాజసంసేవితః
కృష్ణో నంతమనోజ్ఞభోగరుచిర స్సద్ధర్మభృద్విగ్రహో
భాసీరేజపదస్థితో బుధగురుస్సంస్తుత్య ధామాఘుడః. ౧

సీ. అఖిలాగమప్రీతి నావహించుటచేతఁ
జరపయోధరభారభరణచేత
శరజన్మహేతువై మెరయుటచేతను
బరమహంసాళి శంప్రదముచేత
పూజ్యాజభాహారముఖకాంతిచేత నా
యమృతంపుగోనివహంబుచేత
నతనుసుఖావాప్తి నలరియుండుటచేత
నీలకంఠప్రియ లీలచేత

గీ. వామ దేవాంగనాకీర్తి వర్షఋతువు
వెలయుచుండఁగ నప్పుడు విశదముగను
మెరుములుత్తరదిశయందు మెరయుచుండఁ
బడమటను నింద్రచాపంబు ప్రబలుచుండె.

౨౩౫

మంథెనద్విజులు

శ్రీ తిరువరంగం పాపయ్య శాస్త్రి గారు

సీ. నేపాలదేశావనీపాలసభలలో
నగ్రతాంబూలంబు లందినారు
ఆదరంబొంది బరోడాధిపునిచేత
వర్షాశనభృతులఁ బడసినారు
పూనానగర రాజధాని రారాజుచే
నగ్రహారాదుల నందినారు
గద్వాల సంస్థాన విద్వత్పరీక్షలో
మనవారలదియె పెట్టినది భిక్ష
గీ. అరయనిట్లు స్వదేశదేశాంతరముల
స్థిరతరంబైన కీర్తి నార్జించి రట్టి
వారలొక్కరిపు లేకునిక్కవలన కనుల
సిరురాదొక్కొ మంథెన్న నిలయులార.

౨౩౬

కురంగమా!

శ్రీ బాలకవి అమరవాది వేంకటనరసింహాచారి గారు

చ. హరిణి తపోవనంబిది మహాసుఖకారియటంచు భ్రాంతిచే
నరగితివెందు కచ్చటికి నమ్మకిరాతపురీవరంబునన్
నరుకుము మ్రింగు ప్రాణముల నల్పుము జీల్పుమటంచుఁ బల్కెడిన్
దురవహశారికానికర దుర్భరవాక్యము లన్ని వింటివే. ౧
చ. జ్వలనసమావృతాటవియుఁ జక్కఁగ దిక్కునవాప్తపాశముల్
సలిలము నజ్జ్వలద్విషము సారెకు సారెకు గర్తమైన భూ
తలమున నిన్ను జుట్టిరి మదంబునఁ జావకరుల్ కిరాతకుల్
పలురక మేల వచ్చితివి బాలురతో నకటా కురంగమా. ౨

౨౪౦

దంపతివాదము

శ్రీమత్తిరుమల పంచాంగం వేంకటాచార్యులు గారు

సీ. జూదంబు ధర్మంబు గాదు నాథా యని
పలుకదే భీమ భూపాలపుత్రి
వేటాడ నప్పుడే వీరభటులనని
తెలుపదే చంద్రమతీ లతాంగి
చనకుఁడీ మీరిప్పుడని నొనరింపఁగా
నని వాలితోఁ దార యనఁగలేదె
పరసతులను గోరఁ భావ్యంబు గాదని
దశముఖుతో మయ తనయ యనదె
గీ. బోటులాడిన మాటలఁ బాటిచేసి
వీరు నెలఁతలఁ గడుఁ గారవించినారె
సతుల మాటలవిన్న మీ మతులు సెడవె
సాటివారలలో నగుఁబాటుగాదె ౧

సీ. దాక్షాయణింగోర్కె దక్షాధ్వరంబున
కనుపడే శంకరుండనఘుఁడయ్యు
కైకగోరిన రాముఁగన్నకుమారుని
దండకాటవికంపె దశరథుండు
జానకిఁగోరఁగా జనిమె లోకేశుండు
హేమమృగము వెన్క రామవిభుఁడు
పారిజాతము సత్యభామ గోరినఁ దెచ్చెఁ
బాకారిఁ గెలిచి గోపాలవిభుఁడు
గీ. పూరుషునకమృతమ్మై యొప్పు బోటిపలుకు
చెప్పినట్టుల సేయుటఁ గొప్పపదవి
నాతి వెనువెంటఁదిరుగుట నాకపదము
వినకయుండుట యెట్టులో కనకగాత్రి ౨

౨౮౧

శ్రీకృష్ణవిలాసము !

శ్రీ కాళ్ళూరు సీతారామరావు జమీందారు గారు

క. ఇక్కడ దనునిచితి పాపని
నిక్కడఁ గ్రీడించె కోమరుఁ డికనేమందున్
మిక్కుటమాయెను దుఃఖము
తక్కువకాదకట సుతుఁడు దక్కకయున్నన్. ౧

గీ. పాప! నీకయి యీపెద్ద పాడుగాలి
మృత్యువై వచ్చి చెచ్చెర మీఁదికెగరఁ
గొట్టుకొనిపోయె నేమందు కొడుకనీవు
చేష్టలన్నిఁటి మదినెట్లు చింతసేతు. ౨

ఉ. ఘోరనిశాచరుండు తనుగొంచు దివంబున కేగ బాలుఁడం
భోరుహపాణి యుగ్మమున భూరిశరీరు కఠోరకంఠమున్
జేరఁగఁబట్టి శల్యములు చిందరవందరలై ధరంబడన్
జారగఁద్రొచె వజ్రి కులిశక్షతిఁ గూల్చుధరాధరంబనన్. ౩

ఆ. ఇట్లు ధరనుగూల నిలఁగల గోపికా
జనము సంతసించి చక్కనయ్యఁ
దెచ్చి తల్లికీయ దీనమానసయగు
తల్లి జెందె ముదము వెల్లివిరియ. ౪

౨౪౨

చిలుక

శ్రీ జాతక మార్తాండ ఆరుట్ల వేంకటనృసింహాచార్యులు గారు

సలలితోద్యాన వనముల సంచరించి
పుష్పసౌధాగ్రముల యందుఁబొంచి నిద్ర
నుండనిలయానిలసినాద మహిమతోడ
నీదు మృదుమధుర వ్యక్తి నిస్వనంబు
మేళవించియు తరుల సమ్మేళనముగఁ
గూడి ప్రకృతి విచిత్రముల్ పాడుకొనుచుఁ
గవికుమార సుఖంబులఁగాంచినావు
బరగ స్వేచ్ఛాను సంచార నిరతివగుట
సౌఖ్యమునఁ గాలమంతయు జరిపినావు
చిలుక నీకీసుఖంబు శాశ్వతమెయెపుడు
మిగుల సుందరమగు నీదు మేనుఁగాంచి
మధురసముఁజిల్కు త్వద్గాన మహిమనరసి
చిన్నిబాలుండు పాల్ద్రావ చన్నుమరచె
నేడ్పుఁజాలించి తల్లిరాకెరుఁగదయ్యె
పంజరంబున బంధింపఁ బడుదువీవు
నైన దుఃఖింపవలదు నా యానసుమ్ము
బ్రహ్మ లిఖియించువ్రాతఁ దప్పింగఁదరమె
బంధమున మోక్షమొదవు నిర్బంధముగను
జిలుక దీనినెరుంగు నిశ్చింతసుఖము.

౨౪౩

ఆయుర్వేదము

శ్రీ పి. వి. వరదాచార్యులు గారు

ఉ. శ్రీకరుఁడౌ పరాత్పరుని సేవలఁజేయుచు సాధువృత్తిమై
ప్రాకట వైభవంబుల నపారసుఖంబులఁ జీవులందఁగా
నాకరముల్ శరీరములె యయ్యెడ సత్యము భూతలంబునన్
లోకుల కెల్ల తెల్లమది లుప్తతనొందఁ జగంబె లుప్తమౌ. ౧

ఉ. కాన శరీరమాద్యమనఁ గాఁదగు ధర్మమునాదరించి యే
మానవులీప్రశస్తమగు మార్గముఁదప్పక సంచరింతురో
యానయశీలురైన ఘను లాయురభీష్టఫలంబులంది స
న్మానితులై ప్రజాళిరుజ మాంద్యము లేక చరింతు రెయ్యెడన్. ౨

శా. ఆయుర్వృద్ధి వినాశధర్మముల కత్యంతంబు సుస్థానమై
యాయారోగములందు పాకవిదశా వ్యాపారపారీణమై
యాయా వ్యాధినిదానసాధనల సత్యస్ఫూర్తి కాధారమై
యాయుర్వేదము సెల్లు నీయిలను సౌఖ్యానంద మందారమై. 3

శా. మీ యుల్లాసము దేహదార్ఢ్యము సదా మీ యాత్మశక్త్యాదులున్
శ్రేయోవృద్ధులుగోరి యాశ్వినులు దా రేయుంబవల్ గావఁగా
నే యే రోగములున్న నేమి వినుఁడీ రెక్కాలమీ యుర్విలో
నాయుర్వేదము నాదరించి గనుఁడీ యారోగ్య మాయువ్యమున్

చ. వరమతులార మీకొక సువార్తను దెల్పెదఁ జిత్తగింపుఁడీ
ధరనెట నెవ్వఁడుద్భవిలు తద్దరఁబుట్టిన యౌషధంబుతో
న్నరహితమౌ చరించును మనంబుల నన్యథరోధమూలికా
వరములఁ జేయఁబోకుఁడీ కృపామతి మీ జనయిత్రిఁ జూడుఁడీ ౫

౨౪౭

శ్రావణి

శ్రీ వెలికట్టె నరసింహాచార్యులు గారు

మ. కరిసంఘంబులరీతి నాకసమునన్ గాదంబినుల్ దక్షిణో
త్తర దిగ్భాగములన్ జరింపుచు వడిన్ ధారాళిచేనీరముల్
గురియన్ సస్యములెల్ల సుందరముగా గ్రాస సంపూర్ణమై
నరసంఘంబులకెల్ల హర్షముగ విన్నాణంబుగా నొప్పెడిన్. ౧
మ. ఎచటన్ జూచినఁ బాడిపంటలు మహిన్నెవారి సౌఖ్యంబుచే
రుచులుం గ్రోలుచు మానవుల్దనువులన్ రోచిష్ణులై దేవతా
నిచయంబుల్ తగు పూజలందుటకు మున్నే జాజి మొల్లల్ లతాం
త చమత్కారములయ్యె మాసవనముల్ తత్కాలశోభాకృతిన్.
మ. వరలక్ష్మీవ్రతమున్ సుమంగళముగా వర్ధిల్లు గౌరీవ్రతం
బరయన్ కృష్ణునిజన్మ సద్దివసమున్ హర్యక్షరాశిందివా
కరుడుంటన్ దగు పౌర్ణమీశ్రవణ నక్షత్రంబుతోఁ గూడి భూ
సురదేవాళికి పూజ్యమై వెలసె విట్ప్రాదాది సంఘంబుచేన్. ౩

౨౪౮

ప్రభాతము

శ్రీ చింతామణి నరసింహాచార్యులుగారు అష్టావధాని

మ. నళినీ పుణ్యఫలంబు కోకమిథునానందాలవాలంబు ది
గ్వలయాలంకరణంబు మోక్షపదవీ ఘంటాపథంబంబర
స్థలమాణిక్యము బ్రహ్మవిష్ణు శివ తేజఃపుంజ మహాపాసకో
జ్వలనిక్షేపము భానుబింబము ప్రకాశంబయ్యెఁ బ్రాచీదిశన్. ౧
గీ. పూర్వపశ్చిమ దిగ్భాగముల నలంకృ
తంబులై సూర్యశశిమండలంబు లొప్పె
హరుని తేరికి బండికండ్లైన నాటి
చంద మిటువంటిదని తెల్ప జగములకును. ౨

౨౪౬

విద్య

శ్రీ చక్రహరి నారాయణభట్టుమూర్తి గారు

సీ. రారాజచంద్రుఁడై రంజిల్లిననుగాని
  విద్యాధికునె గారవించుచుండ్రు
నీచుఁడైననుగాని నిరుపమపాండిత్య
  మునఁగదా సభలోన ముఖ్యుఁడగును
వికటరూపుండైన విద్వాంసుడగుటచే
  పలువిధంబుల శ్రీలఁగులుకుచుండు
ధనవంతుఁడై లోక ధన్యుఁడైననుగాని
  శాస్త్రజ్ఞులనుజాల సన్నుతించు
గీ. తాకికంబెల్ల విద్యచే లభ్యమగును
దుదకు మోక్షంబునకు నిదే తోడుపడును
విద్యయే మానవాళికి వినయమిచ్చు
గానదీనికి సాటియే కానమెచట

౨౪౭

కార్పాస లక్ష్మి

శ్రీ వానమాముల జగన్నాథాచార్యులు గారు

సీ. తలదాఁచుకొనుటకై తగునీడయునులేని
  యొకచిన్నగుడిసెవా రుండువసతి
యాదాయమది యొక్క యకుగునఁబడియున్న
  నొకకొన్ని గింజల నూడ్చుకొనుటె
భార్యయూ తానొక పరమసాధ్వీమణి
  యిలుదాటి పొరుగిల్లు నెఱుఁగదెపుడు

మానమ్ముగా పాడు మాత్రపుంజినుంగుడు
వెలికే వారికి చాలకరువు
గీ. ఇట్టికష్టజీవనమున నేని నాథు
ననదుపల్లెత్తుమాటయున్న నెపుడు
పతిపదారవిందములె శ్రీపతిపదార
విందములటంచు లక్ష్మినా వెలసెభువిని
వరదగురుగృహలక్ష్మి కార్పాసలక్ష్మి.

౨౮౭

మాతృఋణము

శ్రీ వానమామల వరదాచార్యులుగారు

సీ. కనరాని ననునీవు గర్భంబునం దాచి
నవమాసములు పెంచు నాటిఋణము
దుస్సహప్రసవార్తితోఁ గని యొడిగట్టి
కంటకన్నిడిసాకు తొంటిఋణము
సవ్యాపసవ్యహస్తములంటియెత్తుచు
మూత్రపురీషాల మున్గుఋణము
రుధిరమ్మె స్తన్యమ్మె రూపుగ చేపురా
నర్లొంది చన్నిచ్చు నట్టిఋణము
ఆరాటపడుచేగె నాకటిప్రొద్దని
గోటిబుక్కలందృష్టిఁ గొల్చుఋణము
గీ. రోమరోమాన విరంబారి రుధిరనాళ
సంతతులప్రవహించు నక్షయఋణమ్మె
జన్మమున్నంతవఱకును చర్మమొలిచి
పాదరక్షల వినియోగ పఱతునేని
పాసిపోవునె నీఋణబాధజనని.

౨౪౯

అద్వైతము

శ్రీ శివరామ సిద్ధాంతి గారు

శ్లో. శ్రీ కాశీశశ్శ్రితజనతమో నాశకో విశ్వనాథః
శ్రీవాణీశ ప్రభృతిదివిజస్తూయమానాఙ్ఘ్రియుగ్మః
వాచాన్ద్ధారశ్శశికలకలాలఙ్కృతో వేదవేద్యః
సిద్ధమ్మన్ద్రీకృతనివసతిం రక్షతాద్బ్రహ్మభూయమ్. ౧

శ్రవణసుభగ వార్తాద్వైత వేదాన్తసారః
శ్రవణసుభగవార్తా బోధ కాన్తాకికాన్తా
శ్రవణసుభగవార్తాదాయకో విశ్వనాథః
శ్రవణసుభగవార్తాన్యాయ వేదాన్తసింహః. ౨

అద్వైతమతసిద్ధాన్త నీరదే గర్జితే సతి
ధరాన్తరగతా ద్వైతిబీజానాం హర్షణ స్తదా. ౩

అద్వైతిన్యాయవేదాన్తభాస్కరేఽభ్యుదితే సతి
సుధాంశుకిరణస్పృష్టపద్మానామివ న స్సుఖమ్. ౪

అద్వైతిన్యాయవేదాన్తపఞ్చాస్యే గర్జితే భవేత్.
పాఖణ్డబౌద్ధకాపాలగజానాం హృద్విదారణమ్. ౫

అద్వైతమతసిద్ధాన్తస్థాపనే శఙ్కరో యథా
తథా మతానాం సంస్థానే త్రయాణా మోబ్ధనేపిచ. ౬

౨౯౦

ఉషఃకాలము

శ్రీ రాజవైద్య డాక్టర్ పింగిలి లింబాద్రిరెడ్డి గారు

పరభృతావళి నదిగో చూడుము
నిరతమును గొంతెత్తి పాడఁగఁ
తరతరంబుల రవమునొలుకఁ
బరఁగుచుండె పికముల్. ౧

మేకములప్పుడు బయలువెడలెను
మేరకచాటుల దాగు కొనుచును
మెదవుగను దమ యడుఁగులిడుచు
మేఁతజాడఁ బట్టి. ౨

తెమ్మెరలు తమనేర్పుఁ జూపఁగఁ
నెమ్మితోడుత సాగఁదొడఁగెను
కమ్మగాడ్పులఁ గలువదప్పు
తమ్మిఁగానదుగా. ౩

వేఁడి వేలుపు జాడకొఱకై
వేడ్కగా నాతోయరుహాప్తు
వెడలెనో యనునట్లు దోపఁగ
వేగుఁజుక్క పొడచెఁ. ౪

౨౫౧

బృహన్నలోత్తరులు

శ్రీ బి. వి. శ్యామరాజు గారు

సీ. ప్రాగ్గిరిశిఖరాగ్రభాగ మోఘప్రభా
యతభగ్న నిర్మితలతికయనఁగ
నఖిలప్రపంచావ నానురాగైక ల
క్ష్మీశదివ్యకటాక్ష దృష్టియనఁగ
నటమహఃకాంతాభి నవఫాలఫలక సం
కలితకాశ్మీరజ తిలకమనఁగ
ఘటకరోద్ధృతసముత్కట పద్మరాగగు
చ్ఛచలద్ఘృషారణచ్ఛత్రమనఁగ
గీ. నాదిరేఖాకృతియు మీఁదనర్ధమూర్తి
పిదపఁ బూర్ణబింబము కాంతిసదనమగుచుఁ
దోప రవిపూర్వదిక్సను ద్యుతిఁగాంచి
యంతకంతకు గగనంబు నదిమికొనియె.

మ. ప్రథనాభీలవభీష్మ కుంభజకృప ద్రౌణ్యంగరాణ్ముఖ్యులౌ
రథికశ్రేష్ఠులు ధార్తరాష్ట్రులు సమగ్రక్రోధులై పోరిరే
నధరీభూతుఁడుగాఁడె యా శతముఖుండైనన్ జమీవచ్చుచే
వృథయేలామన కీవ్యథన్ బాగుల తే రెవ్వారు దప్పింపగన్. ౧

మ. అరదంబింక మజల్పుమా నగరి కేలా పోయెదట్లే భయ
జ్వరబాధన్ దపియింపఁజొచ్చెదను విష్వాసంబు హస్తచ్యుతిన్
బొరసెన్ దారిమెఱింగి కంపదుముకన్ కోనేమి యుక్తంబటే
సరసాన్నంబుల గీతవాద్యనట నాసౌఖ్యంబులన్ గోల్పడన్ ౨

గీ. చలముఁ జిది సాహసంబును బలిమికలిమి
పరుసము జయేచ్ఛ యాశ్రితపాలనంబు
సదభిమానము యుద్ధకౌశలముఁ దొలఁగి
పందతనముఁ బూనుట రాచ పాడియగునె. 3

గీ. తెలిసి యిల్లుల నెత్తైనె పలికెదీవు
కురుబలంబు నోర్చెడు శక్తి యరిదినాకు
బ్రతుకఁగలిగిన శుభములఁ బడయవచ్చు
ననెడి ప్రోడల నుడుగు మఱచినవె చెపుమ. ౪

౨౫౨

హిరణ్యకశిపుని తాపము

శ్రీ కందాడ నరసింహాచార్యులు గారు

మ. అతివా! నాకులముద్ధరింతువని నే నత్యంత సంతోషినై
ప్రతిలోకంబు జయించి మద్భుజబల ప్రాభవత్వముఁ జూపి య
ద్భుతరాజ్యంబును ద్రవ్యముల్ యశము నీ మూలంబుగా గెల్చి సం
మతి నీ కర్పణఁ జేసియుంటి బదులీ మాయాసుతుం గాంచితే. ౧

చ. పలువిధిమారణంబులకు బాలుఁడుఁ జావడు వెన్కఁ జూడ నే
బలమును లేదు నైజపు ప్రభావ మభేద్యము దండనాదులం
దలువఁడు నొవ్వఁడించుక సదా చిరునవ్వులయించు శాంతుఁడై
కలికి! నిజంబు నాసుతుఁడ కాలపుమృత్యువు నన్నుఁ జంపఁగన్. ౨

౨౫౩

విశేషము

శ్రీ ఒద్దిరాజు గోపాలరావు గారు

ప్రాప్తిగలదేని యొనఁగూడు ననుచు శక్తి
కలిగియు పరిశ్రమము సేయకను నిలుచుట
కన్న వ్యవసాయమున ఫలప్రాప్తినొంద
జతన మొనరించుటే విశేషంబు సుమ్ము. ౧

గురుఁడు నేర్పినఁదా నేర్చుకొనవలెనని
తలఁచుట మనుష్యబుద్ధికిఁ దగనియూహ
బుద్ధిగలదేని తెల్వినిఁ బూని విద్య
సంగ్రహించుటయే విశేషంబు సుమ్ము. ౨

స్వల్పఫలము నొసంగెడు పనులఁగూర్చి
కాలము వ్యయింపఁజూచుట కన్న నోడిని
చేతులను బెట్టుకొని నిరీక్షించి మంచి
సమయము గ్రహించుటే విశేషంబు సుమ్ము. ౩

పెద్దవారలతోడుత నృపులతోడ
గురువుతో భాషణ మొనర్చు తరిస తాను
హాస మొనరించుచుండరా దనుచు మదిని
నమ్మియుండుటయే విశేషమ్ము సుమ్ము. ౪

అనృతమాడుటచేఁ దన యాపదలు వి
ముక్తిఁ జెందెడుపట్ల స్వశక్తి ననృత
మాడకుండియు కష్టంబు ననుభవింప
సహనమూనుటయే విశేషంబు సుమ్ము. ౫

7

౨౫౪

కపోతము

శ్రీ యామవరము రామశాస్త్రి గారు

శ్లో. నమ్యేమానిమనోయనేనయ యమేనన్యేమనూనామినే
నానామ్నాయమయే మనోనియమయన్ నోంనాముమాన్యేమనా
మామానిన్యయనామనాననుయమీనో యామినీనాననో
మాంమాయామయనున్నయేన్నయమనా మోమేనమాన్యాయనం

శ్లో. సదానందాగారేవ్యహారదలమ క్రూరహృదయ
ప్రియస్ఫుత్యోపేతోనరకమురణచ్ఛేద్ధవనుతః
అఘుగ్రస్తానా వీచ్ఛిఖతతిమధోకం సమహర
ద్గురుర్శ్రీకృష్ణఃకింనభవతి సయోగోపజననః.

ఉ. మిక్కిలి సంగమమ్ము చెలిమిన్ రచియింపఁగరాదెవారితో
నెక్కడనేని చేయనట నించుకభంగముగల్గఁ జింతచేఁ
బొక్కను దాపమొందును గపోతము పోలికదీనబుద్ధిచే
నక్కట! ప్రాణముల్ వదలుఁ నాకథఁదెల్పెద నాలకింపుమా. ౧

తే. ఒకకపోతము కానలో నొక్కమ్రాను
పయిని గూఁడొనఁగూరిచి భార్యతోడఁ
గాల మొక్కింత నిరువురు గడుపుచుండఁ
జేర్మి దినదిన మింతింత పెరుఁగుచుండె. ౨

క. అవయవముల నవయవములు
దవిలిచి మతితోడమతినిఁ దనచూపులతో
నవరించి చూపుజతనా
కవస్నేహమ్మినుమడించె గార్హస్థ్యమునన్. ౩

క. వఁడుకొనినఁ గూరుచుండిన
నడచిన నిలచినను బలికినను గ్రీడించన్
వెడలినఁ గుడిచినఁ బ్రేముడి
విడకందిరిగి రిరువురడవిఁ బృఘుమిథునతతోన్. ౪

క. తొయ్యలి యెయ్యదిగోరిన
నొయ్యన నెయ్యంబుమీర నురుకష్టముతో
నెయ్యెడకేగియు నయ్యన
నయ్యది గొని తెచ్చి యిచ్చున జితేంద్రియుఁడై. ౫

క. తొలిమాలుఁ గాల్చియంతం
బులువు నెలత నీడమున స్వపురుషునికడ గ్రు
డ్డుల నీనె వానియందుం
గలిగెను నిసువులుసకాల కలనమువలనన్. ౬

క. హారి దుర్భిభావ్యశక్తిన
చిరకాలమునందె మృదురచిత తనురుహ వి
స్ఫురణములై వ్యక్తాఖిల
కరణములై పక్షిశాబకములిల వెలసెన్. ౭

వ. మఱియు నాపులువులజత తనసిసువుల ననువులంబరె గనుచు వీనుల తేనియలొలుకు చెలువంపుకులుకుపలుకుల నాలకించుచు మిక్కుటంబగు నక్కటికంబుల నొక్కొక్కపరి గ్రక్కున నక్కున నెక్కించుకొని చెక్కుల నొక్కుచు, చెక్కుచెదరి చిక్కులువడు నిరుపక్కలరెక్కలఁ దనముక్కున నొక్కటొక్కటి చక్కఁజేయుచు, నప్పుడప్పు డప్పుడమిఁ దప్పటడుఁగులిడుచు దొడదొడంబడుచునడుచు బుడుతలనడతల పోడిమి వేడుకతోడం జూచుచు, ముదమ్ములకు పద

మ్ములగు చెయిదమ్ములు కనుదమ్ముల కందమ్ము మందమ్ముగ నొనరించఁదిలకించి పులకించుచు; చెలిమికలిమి నన్యోన్యస్నేహబద్ధ హృదయులై విష్ణుమాయా విమోహితులగుట నాశిశువులఁ బోషించుచు తోషింపుచు నొక్కనాఁడు. ౮

చ. పులువులవంటకానఁ దమబొట్టెల కన్నము దేరఁబెద్ద ప్రా
ద్దిలఁ గడుదవ్వుఁజేరి చరియించుట సిడమునందు పిల్లలా
కలిఁగొని యిందునందుఁ దిరుగంగని యచ్చొజరించు వేటకాఁ
డెలమి వలన్ దవిల్చి గ్రహియించె కపోతకపోత జాతమున్. ౯

శా. ఆహారోచితవన్యవస్తుతతిఁ ద్రోట్యగ్రమ్మునందాల్చి యు
త్సాహంబొప్పఁ గపోతదంపతులు వత్సశ్రేణి నీక్షింప సు
స్నేహాక్రాంత మనస్కులై యరిగి యానీడంబునన్ బుత్రక
ప్రత్యూహమ్మం గనకచ్చొ జాలకృతమృత్యుగ్రస్తమున్ త్రస్తమున్.

క. కనికని కరమునఁగనలుచుఁ
దననెనయఁగ నెగసి వలలు దవిలికొనుట నే
లనబడి బుడఁబుడ నేడ్చెడి
చినిబుడుతలఁజేరి తల్లి చెదరినమదితోన్. ౧౧

ఆ. విష్ణుమాయతోడ ద్విగుణీకృతస్నేహ
దీనచిత్తయగుచుఁ దెలివిమాలి
వలనుమడియనున్న పావలం గాంచుచుఁ
దానుగూడ దానఁ దవులుకొనియె. ౧౨

వ. అంత కపోతరాజు పరేతరాజనికేతనాతిథులైన యాత్మాధికప్రియుల నాత్మజుల, నాత్మసమయును దుఃఖలతాలవిత్రమగు పవిత్రకలత్రంబు నాలోకించి శోకించి విస్మృతింగాంచి మేల్కాంచి యిట్లనియె. ౧౩

మ. కనఁడీ నాకడలేని దుఃఖమును సత్కర్మమ్ములం జేయనే
రని దుర్బుద్ధినిఁ గాన నైహికసుఖ ప్రావీణ్య భోగమ్ములం
దనివింగాంచకయున్న యక్కటకటా! త్రైవర్గికమ్మైన నా
ఘనగేహమ్ము నశించె నాకిపుడు మార్గమ్మెద్ది హా దైవమా! ౧౪

క. అనురూపయు ననుకూలయు
ననుదైవముగాఁ దలంచు నాతి సుతులతో
డనుఁ జనుచున్నది స్వర్గ
మ్మునకకటా! శూన్యగేహమున నన్నిడుచున్. ౧౫

మ. సుతులా పోయిరి భార్యయాత్రోలఁగె హా శూన్యాలయమ్మందునే
గతి జీవించెద నేమిసేయుటకు నీకాయమ్ము నే మోయు దీ
మృతకప్రాయము దుఃఖజీవితము స్వామీ! చాలుఁజాలెట్లొ నా
సతిపుత్రాదులఁ జేరఁబోదునని వాత్సల్యమ్మునన్ బొక్కుచున్.

చ. వలఁబడి మృత్యుపాశములఁ బ్రాణములన్ విడనున్న పుత్రులన్
గులసతిఁ గాంచుచున్ మిగుల గుంది కపోతము దుఃఖమోహని
స్తులతరవారిధిభ్రమిని ద్రుళ్లి వివేక విహీనతన్ గటా!
బలిమిమయిన్ వలంబడియె వైష్ణవమాయబలమ్ము నేమనన్.

ఆ. అంతలుబ్ధకుండు నాకపోతమువలఁ
బడుటఁ గాంచి వాని వడిఁ గ్రహించి
కార్యసిద్ధినొంది క్రౌర్యబుద్ధినలెండు
నిల్లుసేరె నేనదెల్లకంటి. ౧౮

తే. ఇటులె గృహమేధి శాంతి విహీనుఁడై కు
టుంబమును గాచుకొనుచు వేడుకనుగనుచు
ద్వంద్వవనములఁ బడి కపోతంబురీతి
సానుబంధుఁడుగను దుఃఖజలధిమునుఁగు. ౧౯

౨౫౫

మార్గదర్శి

శ్రీ రాళ్లబండి రాఘవయ్యగారు

క. నరహరి తననను నరయుచు
మురుపనుదనరును హరివయి మునిపావనులన్
హరువగు కనులన్ బరపుచు
కరుణన్ గనఁగొనినరహరినిఁ గనుమూయవలెన్. (అష్టవిధకందము) ౧

తే. అరుగుచుంటి నెందులకొ కారడవిదాన
దారిఁదప్పి తివురుచుంటి నేనుఁగాన
రారి నుండుఁగ్రుంకి గాఢాంధకారమంత
మెల్ల మెల్లన వ్యాపించె మృత్యువట్లు. ౨

సీ. కార్మొయిల్ గురుమహా గంభీరనిస్వనం
బున బెదరించుచుఁ బోవుచుండె
మెఱపు తీవలుకనల్ మిరుమిట్లుగొన ఖడ్గ
ములఁబోలి మెరసి కన్మొఱఁగుచుండె
బాణపరంపరల్ బలెనచ్చటచ్చటఁ
పిడుగులుఁ బడమంట వెడలుచుండె
జాలుగ్రుమ్మినరీతి జాలతోఁ జడివాన
కదలనీయక వళ్లు మెదపుచుండె

తే. నింతియే కాదు బెబ్బులు లేన్గుగున్న
లెట్టులో ఘూర్ణిలుచు ఘీంకరించుచుండె

నశుఁగిడిన కంటకములు బారాడుపాము
పిల్లలీస్థితి నాగుండె ఝల్లుమనదె. ౩

తే. కొంతవడి కంత వర్షమొకింత వెలసెఁ
గాని శంపాలతాదీప్తిఁ గానఁబడియు
కటికచీకట్లు గ్రమ్మె నాకటుచనుటకుఁ
దోపదయ్యె కటా! ఎంత పాపమొకొ. ౪

తే. కటకటా; ములుగొమ్మలు కాయమెల్ల
రక్తమయముగఁజేయ పారాడుచట్లు
నడవరానట్టి యడవినఁ బడిమిడికితి
నపుడు నాకొకవ్యక్తి ప్రత్యక్షమయ్యె. ౫

క. కరమున లాంతరు వేరొక
కరమున ఛత్రముధరించి కనఁగొనె నన్నా
పురుషుఁడు నేనాతనిఁగని
పరమామోదమునఁ గాళ్లఁబడితిని భక్తిన్. ౬

ఉ. చామనచాయ మేననొక చక్కని సొంపునుండి తొలసీ
దామము కంతవక్షమునఁ దార్కొను బెత్తెము పట్టుమచ్చయున్
మోమున నందమౌ తిలకమున్ జిఱునవ్వును గల్గి యాతఁడాం
తో మహనీయుఁడంచు మదిఁదోపకపోవ దెవారికేనియున్. ౭

ఆ. ముద్దులొలుకు వాక్యములనన్నుఁ బ్రశ్నించె
నెచటివాఁడ వెచటికేగుచుంటి
విట్టులేలవైతివింక నీకు వలసిన
దేమి చెప్పుమనుచు నెంతొప్రేమ. ౮

తే. ఏనువిని గద్గదమున నేమేమొ చెప్పఁ
బోయి యంటి "మార్గ"మని యాపూజ్యుఁడనియె
భయపడకుమీ విదేదారిఁ బట్టిచనుము
చేరగలవు స్వస్థానముం జిన్నవాఁడ.

చ. అరుగుచునుండ నొక్కెడ మహానది పారుచునుండు పూర్ణమై
తరణము నేనుఁ జాలవది దాటిననీయిలు సేరుదల్లదే
తరణియునుండె నీవుతగు ధైర్యముగల్గిన వెళ్లజాలు దే
కరణిని గాని యోడపయి కాలిడువేళకు తెల్లవారెనన్. ౧౦

తే. తెల్లవారిన నీప్రాంతమెల్లనీకు
విశదముగ గోచరించు నేవేళగాని
సంస్మరింపుము హరిని ప్రశాంతవృత్తి
సర్వభూతములందు ద్వేషమ్ములేక. ౧౧

తే. ఇంక నేమేమియో చెప్పి యేగ స్వాశ్ర
మమున కామహనీయుఁడు మఱవఁజాల
నతని యుపకృతి యతని దయాస్వభావ
మహహా! నారాయణుండెపో యనుచుతోఁచె. ౧౨

తే. దీనవత్సలుఁడు కృపానిధియు నమేయ
మహిముఁడీ ననుఁగాచిన మార్గదర్శి
ఈతని యనుగ్రహమ్మున నేఁగఁగలను
నాదు స్వస్థానమునకు నేనాఁటికైన. ౧౩

మ. ఘనసంసారమహావనీస్థలినహంకారాంధతామిస్రమం
దు నరుండైహికభోగజాలముల నెంతో కష్టముంబొంది దు
ర్ధన దారాత్మజ మోహపంకమున బాధంజెందునిల్లై మహా
త్ముని యాదేశముగల్గ భక్తిపథమందుంగాలిడున్ దాలిమిన్. ౧౪

తే. దీననడుచుచు మాయామహానదిఁదరి
యించి స్వాత్మధామముఁజేరనేగి యచటి
చిద్ఘనానంద మనుభవించి చెలఁగుటకు
మనకుఁ గావలయునుకదా! మార్గదర్శిన్. ౧౫

౨౫౬

పాండవోత్పత్తి

శ్రీ కడుకుంట్ల పాపశాస్త్రి కవికరి గారు

అస్తిసమస్తకురూణాం
హాస్తినసంజ్ఞాగరీయసీవిభవైః
హస్తిరథతురగపదగ
శ్రీస్థిమితానాకపత్తనాదమితా. ౧
తత్రావసదవనీన్ద్రో
విత్రాసితశత్రుభూమిభృచ్ఛంద్రః
పాణ్డురితిప్రఖ్యాతః
పాణ్డుతరస్ఫూర్తికీర్తివిఖ్యాతః. ౨
ఉగ్రాహవధీస్సమరే
జగ్రాహద్వేవధూమణీశిరమణీ
మద్రయదూత్తమపుత్ర్యౌ
భద్రమతీవికసితాంబురుహనేత్రే. ౩
జాతుసమృగయాసక్త
స్సంసక్తః పరికరైర్వధూయుక్తః.
అవిశద్ధిమవత్ప్రాన్తం
వవిధరవిభవోవిభుర్మృగదురంతం ౪
సత్వానీకమటవ్యాం
హత్వాకురువీరపసమపశ్యత్
అసమశరసమరయుగళం
లసదనురాగచ్ఛమ్మృమృగీయుగళం. ౫
తదనుజఘానసరాజా
మదనహతేమృగయుగేతదాపురుషమ్
తస్మిన్సమయే మృగరా
డ్విస్మితచేతాదధారమునిరూపమ్. ౬

కిందమనామాసమునిః
క్రందన్మందంనృపంప్రతిశశాప
అనవసరేఽనుచితాన్మృగ
హననాత్స్త్రీప్రియముఖఇహాభవత్వమితి. ౭
ఏవంరాజాశప్తః
పావనవనకందమూలఫలగుప్తః
ప్రాచ్యంస్వైనికనికరై
రాజ్యమ్మనసాజహౌసపత్నీకః. ౮
బుధజననిగదితభగవ
త్కథయానీత్వాదివానివసభూమౌ
అథరహసిపదన్రాజా
పృథయాసాకంవిచింత్యతామూహా. ౯
పుత్రధనాఖ్యానవయ
మపుత్రస్సగతిర్నహీతివిదురార్యాః
పాతివ్రత్యమహిమ్నా
సూతింప్రాప్నుహినచాన్యథాలలనే. ౧౦
పత్యేఘునామద్వాక్యం
సత్యజ్ఞదుర్దైవతంపతిస్స్త్రీణామ్
పత్యావిత్థంవదతి
ప్రత్యాహస్వానుభవకథాంకుంతీ. ౧౧
హేప్రాణనాథబాల్యే
మేప్రతిహతచేతనక్రియబాల్యే
పర్వణిమంత్రశ్రేష్ఠో
దూర్వాసస్సేవయాసముపదిష్టః. ౧౨
తత్సామర్థ్యాన్నస్యా
ద్వత్సానీకోత్సవస్తవాఞ్ఛాచేత్
ఇతిపత్యనుమత్యాసా
ప్రతిసుషువేపుత్రపంచకంమాద్ర్యా ౧౩

౨౫౭

హంవీర సంభవము

సురవరము ప్రతాపరెడ్డిగారు బి. ఏ. బి. ఎల్.

సీ. కుసుమాప్తుచీర నిగ్గులు దేర నెమ్మోని
క్రొమ్మించుకాంతులు గ్రమ్ముకొనఁగ
అఖిలప్రపంచ మోహన శక్తి బ్రకటించు
తెలిఁగన్ను గవమింత చెలువునీన
వడిసెలవల కేలఁ బట్టి త్రిప్పుచులీలఁ
గంకణకింకిణీ క్వణనమెసఁగ
ఒఱపైన కుచ్చెళ్లు చిఱుగాలిసోకునఁ
జెదరిపిక్కలకాంతి చెంగలింప
గీ. అవని విహరించునాది భిల్లాంగనావి
లాసమును దోఁపచేయుచు లలనయొక్తు
జొన్నచేలమునఁ బెడిసెల జోపుచుంచె
మంచెమీఁదనుఁ గన్పట్టె మహితదీప్తి. ౧
క. అంతఁ జిత్తూరుపురీ ప్రాంతాతిగహన వనమృగయావ్యసనపరి
శ్రాంత మహీకాంతవర నితాంతత్రస్తంబగు కిటి తద్దయు వచ్చెన్.
గీ. ప్రథిత రాజపుత్రస్థాన రాజధాని
యైన చిత్తూరురాజగు "అర్సి"యతఁడు
అడ్డ "యంద్వా" యనెడి వనమందు వేట
కొఱకువచ్చి వరాహంబు దఱుమఁజొచ్చె. ౩
క. భయదోత్కట ఘుర్ఘురరవ
మయమై కకుబంతరములు మారోర్మ్రియుంగా
రయమున సూకరమున్మ
ద్దియగాచెడి చేనిలో నదృశ్యంబయ్యెన్. ౪
గీ. మంచెనుండిన కన్నియ మానవేంద్రుఁ
గాంచి ముగ్ధభావంబు వ్యక్తంబుగాఁగ

[౨౦౯] శ్రీ రామకవచం కృష్ణయ్యగారు

[౩౦౯] శ్రీ పుల్లగుమ్మి వేంకటా
చార్యులుగారు

(౧౨౫) శ్రీ యం. ఉమామహేశ్వర
రావుగారు

[౧౨౮]
వెల్లాల సదాశివ
శాస్త్రిగారు

[౨౨౩]
అవధానం శేష
శాస్త్రిగారు

పైటసవరించి యల్లన పజ్జకేగి
కలరవంబున నీరీతిఁబలుకఁదొడఁగె. ౫

గీ. రాజచంద్రమ! మీకు విశ్రాంతిగాఁడు
గడియకాలములోన నూకరముజాడ
వెదికి వేటాడి మీకు నర్పింతుగనుఁడు
సెలవొసంగుఁడు కార్య సంసిద్ధికొఱకు. ౬

క. అనవిని పకపకనగి యి
ట్లను భూమీశుఁడు తలంపఁగ నబలవెయైనన్.
గనివినని మాట లహహా!
వినిపించితి గుండ్లుదేలి బొమలును నిగన్. ౭

క. నీ తెఱఁగెట్టిదియో గన మా తెఱవాసాహసంబు నుడుగుటతలంపన్
నీతియ యైనంజూతము నీ తెగువన్ దోలుముకిటి, నేర్పుననసుఁడున్.

గీ. ఉవిద కోడవలియె తన యాయుధముగాఁగ
జొన్నపొలమునఁ జొచ్చి యస్త్రాకశక్తి
పందితోఁబోరి, చెండాడి, బారిసమరి,
దానినీడ్చుచుఁదెచ్చె భూధవునికడకు. ౮

క. తెచ్చిన నత్తరళాక్షిని నచ్చెరువునఁజూచి ప్రీతి నధిపతియనియెన్
మెచ్చితివని తామణినిను ద్వచ్చరితము తెల్పుమవినవలతును వేడ్కన్.

వ. అనిన నక్కాఁపుకన్నె యిట్లనివిన్నవించె.

గీ. ధనికులకు మోకరించని దర్పయుతులు
నిత్యదారిద్ర్యమందును నియతిపరులు
యుద్ధమున వెన్నుజూపని యోధవరులు
మామకీనవంశ్యులు సుమ్ము మాన్యచరిత. ౧౨

గీ. పజ్జపల్లియనాదు నివాసభూమి
కాఁపుకులమున జన్మంబు గలిగెనాకు
వృద్ధపితరుల సతము సేవించుచుందు
నిదియె యీకన్యచరితమో యింగితజ్ఞ. ౧౩

క. తడవాయె సెలవొసంగుఁడు
పెడిసెల జోపవలయు నని వెడలికడంకన్

వశిసెల గిరగిరం ద్రిప్పుచుం
బడవేసెను గాలినొప్పం బార్థివహయమున్. ౧౪

గీ. భళిర! యీకన్య శౌర్య ప్రభావగరిమ
దీని మాధుర్యంబు చతురత దీనియతుల
మధురపీయూషనిష్యంది భాషణములు
దీని మోహనాకార మెన్నానిధన మొ.
యనుచు భూజాని తలపోయు నవసరమున. ౧౫

గీ. కలికి యల్లన నేతెంచి పలికెనిట్లు
కాకతాళీయమైన యికార్యమునకుం
గనికరంబున క్షమియింపు మనుజనాథ
యనుచు నొక్కింత యోజించి యనియె రాజు. ౧౬

మ. అతివా! నీయతిలోకరూపమది నాస్వాంతంబులో నాటె నా
కతిలేశంబును గోపతాపములు లేవబ్జాక్షి నీమీద న
మ్మతితో నీజనకున్ మదీయసభలో మాటాడరమ్మన్న సం
గతివేగన్ వినిపించు పొమ్ము కలుగున్ గల్యాణముల్ నీకికన్.

గీ. సాంధ్యరాగంబు పర్వెను సకలదిశల
మస్తకన్యస్త కుంభమై మగువయపుడు
మట్టియల మృదుస్వనతాళ మానములను
ఆత్మగేహాభిముఖియయ్యె నల్లనల్ల. ౧౮

గీ. భరత నాట్యంబు సేయు స్వర్భామదెగడి
సుధను జేగొన్న మోహినీ విధము మెఱసి
మేంతమోపును నొకకేల మేకనొక్క
కేలంబట్టి సాగెను దన గృహముదిక్కు. ౧౯

ఉ. అత్తతి వెంటవచ్చు నృపుసానుచరుం డొకరుండు వేడ్కమై
బిత్తరిమీదికిన్ హయము ప్రేరణసేసిన నా కువాళమున్
జిత్తమునందలంచి ప్రతిసేయంగ మేకను రేప లీలగాం
దత్తరపాటుతో హయము ధాత్రినిం గూలెను సాక్షికంబుగా. ౨౦

గీ. ముదితమోమున లేనవ్వు మొలకలెత్త
నృపునిసమ్మతి కన్నుల నిండియుండె
ఒండొరులదృష్టి ప్రేమార్ద్రనోలలాడె
అంత భూకాంతుఁడనియె నయ్యతివతోడ. ౨౧

గీ. తరుణి మనత్రోవ చీలెడి తావువచ్చెఁ
బోయివత్తుము చిత్తూరు పురము సేరఁ
దప్పకుండఁగ నెల్లి నీ తండ్రిననుపు
మనుచుఁ గ్రేగంటఁజూచుచుఁ జనియెనుసతి. ౨౨

గీ. కరువఁ బోసినయట్టి బంగారుబొమ్మ
ప్రాణమందిన నవ్యచిత్రంపుఁ బ్రతిమ
సౌరభంబెగఁజిమ్ము గొజ్జంగితీవ
విరియఁబూసిన తంగేడు, వీరకాంత

నవరశృంగార వనలక్ష్మి త్రిపురవైరి
వైరి సామ్రాజ్యదేవత, భవ్యచరిత
నెదను ధ్యానించుచున్న మహితతేజు
సభను మరునాఁడు సేరంగఁ జనియెఁగాఁపు. ౨౩

గీ. కాఁపుకూర్పుని యెకిమీని గద్దెమీద
తనను బిలుపింపనేలన ననియె రాజు
వియ్యమందంగ మదిఁగోరి పిలిచినాఁడ
మామనగుటకు నీకు సమ్మతముకలదె? ౨౪

గీ. కాఁపుకన్నను బెండ్లాడె ఖ్యాతతేజుఁ
డఖిల జనసమ్మతంబుగ హృష్టుఁడగుచు
వారికింబుట్టె వీరాతివీరుఁడైన
సుతుఁడు "హంవీర" నామ సుశ్లోకయశుఁడు. ౨౫

స్వైరిణీవిలాసము

శ్రీ గుడిమంచి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు

శ్లో. కదాచిద్గద్వాలాం మదవనగరీం ధూమశకటే
ప్రయాస్యన్నద్రాత్రిషం నయనయుగసాఫల్యమబలాం
కచేశ్యామామంగేఽప్యకృశచపలాంవృత్తకఠినాం
కుచేక్షామాం మధ్యేపులినమృదులాంసాధుజఘనే. ౧

ధూమానోద్వారదేశేఽవనతరుచిరసత్పూర్వకాయాహ్వాయన్తీ
బాలామామంగుళీభిర్ఘనపవనచలత్పల్లవస్పర్ధినీభిః
పశ్చాన్మయ్యప్రమత్తే సవిధముపగతే ద్వారముద్ఘాట్య విద్వ
న్నారోహేత్యబ్రవీత్సా వినయమృదుగిరా స్పష్టమావేదయన్తీ. ౨

ప్రథమమహమేవకిం వా, ధూమరథం మన్మనోరథం సైవ
ఆరూఢాకిముతత్వం నోవేద్మిభినత్తి సంశయంకఇహ. ౩

కిమపికిమపిమందం మందమాభాషమాణా
వదనమవనమన్తీ చారుమందం హసన్తీ
కుటిలచికురజాలం లాలయన్త్యఙ్గుళీభిః
కుచవిగలితపైత్రాం పాణినాచ్ఛాదయన్తీ. ౪

మయిప్రేక్షాపేక్షే భుజయుగమధోద్ధృత్యవివశం
ప్రలుభ్యన్త్యాంతస్యాం వితతబుజకాయః కుచతటాత్
పరిస్రస్తా పైత్రాత్రుటితఘటనాకఞ్చుకపటీ
యదేషాఽసిర్నిష్కోశితఇవ బభ్రాద్రాగతిపతేః. ౫
కరేణప్రచ్ఛాద్యస్తనతటముపైతకేనరమణీ

కిరంతీ మే చేలాఞ్చలచలనవాతా నవయవే
పరేణ ద్రాగంసద్వయమపినివర్త్యావృతిమతీ
మదాస్యం దృష్ట్వాలజ్జితమపిసలజ్జప్రతిపదమ్. ౬

తదీయచేలాంతసమీరణోఽయం, సమూలఘాతంసమఘాతయన్మే
ధైర్యద్రుమమంజ్ఞానలఘుప్రదీప, నిర్వాపణేస్యాత్కృతమూలకమ్పా.

పదాఙ్గుళ్యామర్దం భువిదశనదష్టాధరదళం
స్థితాభ్యాంపైతాంత ర్నిజమృదుకరాభ్యాంస్తనయుగే
బిధానాతన్వంగీజఘనవసనే సామిగలితే
నిరుంధంతూర్ధ్వంగస్త్వరితముపవిష్టాస్మితముఖీ. ౮

గాఢస్తదానీం సముపేత్యవిప్ర, స్త్రీయోనిషీదన్తి హిచాత్రతస్మాత్
పృథఙ్నిషేదేత్యవరోప్యసూంతు ప్రావేశయత్తత్రతతోఽన్యకాన్తాః.

యదాఽగచ్ఛంమధ్యం తదనువికలస్వాంతమసకృ
న్నిశ్వస్తాస్యంతస్యామహమనవధిచ్ఛాకులతయా
తదాద్వారోపాంతేవదనమబలాఽదర్శయదలం
నిమేషైశ్యాన్యంతన్మమహృదయమద్యాపిదహతి. ౯

జయతుభువిమనోజ్ఞా యోషితాంయౌవనశ్రీః
కమనహృదపహారాస్త్రీవిలాసాజయంతు
రతిపతిరపిలోకాం స్త్రత్కటాక్షక్షురప్రై
ర్నిధువనముదవిఘ్నం చాస్తు రాత్రిందివం వః. ౧౦

ఉత్పాదితేయం కపితావధూటీ సంప్రేషితాతత్రభవత్సకాశమ్
త్వమేవ పాణిగ్రహణంవిధాయ రమస్వనిత్యంహృదయేనిధాయ.

౨౪౯

ఈరాన్ న్యాయవిచారణ

శ్రీ వనం వేంకట నరసింహారావుగారు

క. ఒంటరిగ మైత్రి మెలఁగుచుఁ
గంటిని తనకండ్లననుచు కథ నెఱిఁగింపన్
వింటిని వాస్తవమెయ్యదొ
బంట్టు పరాభవంబు న్యాయ పాలనమందున్. ౧

చ. అతడు మహమ్మదీయ మత మందునఁ బుట్టిన వక్తృయాటచే
సతతము పాటిపిల్లలకు శాస్త్రము సంధ్యల స్తోత్రపద్ధతుల్
హితవుగ బోధసేయ జనదెంచె నొకప్పుడు వాదమాడి మా
మతమున న్యాయపాలనము మానవధర్మమటంచుఁ దెల్పగా. ౨

క. ఈరాను దేశమందున
ఖూరానుషరీఫు నీతి గొనియాడఁబడున్
శూరత్వమందు నరబులు
ధీరులు నివసించునట్టి దేశముసుమ్మి.

గీ. కోట్టునకు నొక్కపడుచగు గొల్లవసిత
పాలతట్టను దలమీద బట్టివచ్చి
రోదనంబొనరించుచు ఖేదపడుచు
ప్రభువుగానున్న న్యాయాధి పతికిదెల్పెఁ
దాను బాజారు దిరుగుచు ధరనుజెప్పి
యమ్ముకొనుపాల నొకచోట నమ్మఁబోవ
భటులు నిరువురు రమ్మని పాలుఁజూచి
గటగటనుద్రాగి పొమ్మని గండ్రగోళ
గొడవఁగావించి గెంటఁగఁ గూలఁబడుచు
వేడుకొంటిని పాలకు వెలనొసంగ
నిచ్చినంతెనె మీవల్ల నేగ్రహింతు

ననుచు బతిమాలుకొనినను న్యాయబద్ధ
దూరులైరి వారు జులుముకు తొలుతనుండి
సలుపఁబూనిరి నాయందు శక్తిలేని
యాడుదానను నన్యాయ మాయెననఁగ
సాక్ష్యమిచ్చెదవా యని సహాసభావ
మొదవనధికారి యడగెను మొదటనామె
అయ్య వారలు తను నేరమందు నొప్పు
కొనక దుష్టులై నీతి సంకుచితపరుప
రుజువుఁగావింతునిప్పుడే రోజుమీర
వలనుగ దయ్య నావల్లపాల రుజువు
సర్వపరిశీలనముఁజూడు సత్యవాద
ముభయపక్షంబు పరికింప సభను దేలు
ననఁగ న్యాయాధిపతికోర్టు నాజ్ఞసేయ
భటులు వెంటనె హాకుముతో పరుఁగులెత్తి
పట్టికొని తెచ్చిరిద్వార బంధనమున
వారు ప్రభువుకు సాష్టాంగవందనములఁ
జేసి దీనతఁ బలికిరి స్థితి గ్రహించి
ప్రభువువినిపించె యాగొల్లపడుచు మోఁపు
నేరమున వాస్తవంబును మెరుఁగఁబలుక
మనఁగ వారలు ప్రభువున కట్టివిషయ
మెరుఁగమనుచును నేరమా కిందియెయనిరి
తమనురచ్చకు సీడ్చించు తప్పునందె
తగినశిక్ష యొసంగిన ధర్మమగును.
ప్రతిఫలంబును గాకున్న పడుచులిట్లు
నిందెలను మోపు కపటముల్ నేర్తురనిరి
తరుణిపల్కెను నేరంబు తప్పుదైనఁ
దనదు ప్రాణాల కోర్టులోఁ దక్షిణంబె
చెండితీయఁగవచ్చును సిద్ధపడెద

వారు నేరస్థులైన వివాదమునకుఁ
దగినశిక్షనొసంగిన తెగువతగవు
ముందువారలు భయపడ ముఖ్యమిదియె
వారికడుపుల జీలిచి పాలుకన్న
నన్నునమ్మడి లేకున్న నాయుసురులు
వారిప్రాణాలసమము గాపలయునన్న
ప్రభువు వాఙ్మూలముల సిద్ధపరచి వేగ
శస్త్రవైద్యులరప్పించి చావులేని
కైపుమందుల నెక్కించి కడుపుజీల్చ
లోన పాలున్నసంగతి లోకమెఱుఁగ
పంచునామ మురత్తైబె భద్రపరచె
మరల వారిని బ్రతికించు మందులొసఁగ
గాయములుమానె క్రమముగ కట్టువదల
న్యాయశాస్త్ర విచారణ న్యాయమునకు
ఖండితంబుగ నిరువుర కైదువేయ
సత్యపాలన మప్పుడే సాధ్యమయ్యె
నిట్టిక్రమచర్య విధమున్న దిట్లుగంటి
ప్రజలతప్పులఁ బరికించి పాలనంబు
శిక్షలిడుచున్న ప్రభువు ప్రసిద్ధిఁజాటు
ననుచు వచియించె వింటిని న్యాయవిధము
సత్యపరిశీలనమునకు సామ్యకథగ.

౨౬౦

వ్యాధోపాఖ్యానము

శ్రీ కిడాంబి. వాదికేసరి. శృంగారం కృష్ణాచార్యులు గారు

శ్లో. వ్యాధఃపిపాసీ వినిహత్య చర్మణి
ప్రదర్శకం తస్య కపింజలం వనే
ఆపూర్య గృహ్యాప్రియయాం మరాత్మనే
కృతోపకారో భవతీహ దుఃఖదః.

చ. పరులను నిందజేయుచుఁ గుభావులునై కడు దుష్టమార్గులై
హరినిఁదలంపకుండి రకటా! జనులంచును గ్రోధమూని భా
స్కరుఁడన లాభమైన కరజాలముచేఁ దగ వేపుచుండె నీ
కరణి నటంచుఁ బోల్పఁదగు కాలము వేసవి యొప్పె భూమిపై. ౧

గీ. అంత నొకనాఁడు భాస్కరుఁ డంధకార
పటల సంహారుఁడై పూర్వ పర్వతంబు
పైన వెలుఁగొందఁగని లేచి వ్యాధుఁడొకఁడు. 3

క. వనితా నేఁడడవికినేఁ జనిమెకములఁదునిమి యామిషంబునుగొనివే
జనఁదెంతుననుచుఁ దనగృహమునువిడి శరధారియగుచు మోదము
తోడన్. ౪

చ. కరము రయంబదవ్వరిగి కాంచెను నిర్గత వాస్సరోఝరీ
సరిదభియుక్తమున్ మఱియు స్కన్నపలాశతరుప్రపూర్ణమున్
దరణి కరాతపోగ్రితర తప్తధరాధర భూప్రదేశమున్
గురుఖురకంటకప్రకర కుంఠితమార్గ మరణ్యదుర్గమున్. ౫

చ. ధనువున నంబకంబొకటి తద్దయుఁగూరిచి కందరంబులన్
ఘనతర వృక్షకుంజములఁ గ్రన్ననఁజూచుచు జంతువొక్కటేన్
గనులకుఁ గానుపింపమికి గాఢవిషాదము నొందిమెండచే
వవటనుఁజెంది నీటికయి పర్విడికానడ యెందుఁజూచినన్. ౬

[౩ప. ౪చ.] పడఁతి తోడుత నిట్లని పలికె నప్డుడు.

గీ. గట్లఁబొడలను దిరిగినకతనఁ జాల
నలసి మత్తి యొండవేడిమి నతులదాహ
మగుట దుఃఖాకులస్వాంతుఁ డగుచునొక్క
నగముక్రిందను గూర్చుండి వగచుచుండ. ౪

క. పిరుగుచు నొకవనచరమట
కరుదెంచియు దుఃఖితాత్ము వ్యాఘునిఁగని దాఁ
గరుణను దదీయవృత్తం
బెఱిఁగియు నుపకృతిని జేయ నెంచియుమదిలో. ౫

చ. తనవెనువెంట రమ్మనుచు దాపున నొక్కజలాశయంబు వే
గనఁబరచెన్ బరార్థముపకారము సేయుట పుణ్యమంచుఁ దా
మనమున నెంచి సల్పెనిటు పావనజన్మమటన్న దాని దే
యననగుఁగాదె జంతువులయందున నిట్టిహితంబు గంటిరే. ౬

గీ. జలములనుద్రావియును గతశ్రముఁడునగుచు
మనమునందున వ్యాఘుఁడిట్లనుచుఁ దలఁచె
దూరమెంతయో యుండు నాయూరు త్రోవ
నీరుదొరకదు కాన వనేచరమును
జంపి తచ్చర్మమునసీరు నింపికొందు. ౧౦

క. అని యాలోచించియు నా వనచరమునుబట్టిచంపెఁ బాపంబనకే
తనకుహితంబొనఁగూరిచెనని యెంచఁడుగా కృతఘ్నుఁడతినిర్దయుఁడై

ఉ. దానినిఁజంపి వాఁడపుడు ధాతువులన్ విడఁదీసివేసి యా
వానరచర్మ భస్త్రికను వారినినింపి ప్రసన్న భావుఁడై
కాననసీమఁదాఁటి తన కాపురమొందగ నేగె దుర్మదో
న్మాననులైనవారికి క్షమన్ హితకారియె దోషియయ్యెడున్. ౧౧

గీ. ఆరయఁగ దుష్టునకు నుపకారమెపుడు
సేయఁగా నొప్పదొకవేళఁ జేసెనేని
కాలసర్పంబునకుఁబోయు పాలవెల్ల
విషముగాఁ బరిణమించిన విధమునున్మ. ౧౨

౨౬౧

మానవతీలలామ

బాలకవి అష్టావధాని

శ్రీ గొబ్బూరి నృసింహాచార్యులు గారు

మ. నరనాథుండొక [illegible]డాత్మకాంతను మహానందంబునన్ జేరి యో
తరుణీరత్నమ రమ్మురమ్మ మన యుద్యానంబునం దేగి త
త్తరు గుల్మోరుల తావితానముల వింతల్ జూచి వేవత్తమా
సరసీజాప్తుఁడు గ్రుంకకుండఁగనె స్వస్థానంబు జేరందగున్. ౧

క. అనుటయు వల్లెయని యవ్వనితయు నిజపతినిఁగూడి వనసీమఁగనన్
గొనబగుసింగారంబునఁగనుపండువఁగాఁగ వెడలెఁగడు మోదమునన్

ఉ. వింతలఁగొల్పునట్టి వన వీథుల నాథునితోడ నేగుచో
సంతసమంది యత్తరుణి సాటకు కేల్గొని ప్రాణనాథ యీ
ప్రాంతమునందు గ్రుమ్మరుట భావమదేమొ చలించుగాని మీ
చెంత వసించుభాగ్యమున చిత్తమునందిగురొత్తు ధైర్యమున్. ౩

వ. కమ్మతేనియలజిమ్ము నమ్మగువపలుకులాలించి యమ్మహీవిభుండు

సీ. అతివ! నీదగుమందగతి నేర్వఁగాబోలు;
ఘనమరాళంబు లివ్వని వసించె
కలికి! నీముద్దుపల్కుల నేర్వఁగాబోలు?
చిలుకలయ్యవె ఫలావళి మెసంగు
ప్రమద! నీయధరరూపముఁ గాంచఁగాబోలు?
బింబమూతరు లతాప్తిని జెలంగె?
పొలతి! నీతనువుతోఁ బురుడొందఁగాబోలు?
చారులతాజాల మోజిగిల్లె

తే. గీ. తరుణి కనుఁగొంటె? యీసరోవరమునందు
నీకనుంగవ కెనఁగాంచ లోకహితుని
వీక్షఁగొలుచుచునుండె నస్తోకపద్మ
కాంత కోర్కుల వేఁడుకిఁ గష్టదములె. ౫

గీ. అంత సతిపల్కె నాథ! యేకాంతకైన
ధవుఁడెపో వాంఛ లీడేర్పఁదగినవాఁడు
తపనుఁడైనను స్వప్రాణధవుని సేవ
పరమహితమంచు దెల్పు నీపద్మలీల. ౬

గీ. కనుము ప్రాణేశ! మకరందకాంక్షఁ జేసి
హితముఁబొందించు వారల గతిచెలంగి
తుమ్మెదలు ఝుమ్మనుచుఁ జేరె తులువమతులు
పరసతులఁ జేరి టక్కులఁబన్నునట్లు. ౭

మ. తరుణీ! కాదది భృంగఝంకృతికి నర్థంబింక జాగేల? నా
సరసీజాప్తుఁడు గ్రుంకు వేళయగుటం జారాకృతిం బూని త
త్సరసీజంబుల చెంతఁ జేరి, యదిగో చంద్రోదయంబౌను మీ
మురిపెంబెల్ల యడంగునంచు మధుపమ్ముల్ తెల్పుచుంబోయెడిన్

శా. ఆవంకన్గనుగొన్మ పక్షిచయమాహా! యంచు విభ్రాంతిమై
తావుల్ చేరగఁ బారుచుండె దిశలందా చీకటుల్ గ్రమ్మెఁగ్రో
ధావిష్టాత్ముని మాడ్కి భానుఁడదె యస్తాద్రిందగన్ జేరెడిన్
తీవిన్నాబసి సరోజషండమునఁ గుంఠీభూతమయ్యెన్ సఖీ. ౯

గీ. పతివియోగాన తాస్యయా పద్మకాంత
కరులనుజయించి నీమనోహరుఁడు వేగ
తిరిగిరాగలఁడని తెల్పు తెరవుఁదోప
సంచితరుతంబు సల్పు నీ క్రౌంచవితతి. ౧౦

క. కాన నిఁక జాగుసేయక మానవతీ గీము వంక మఱలుదమన న
మ్మానిని యటులేయని పతితో నిలుచేరంగనేగెఁ దోడ్తోనచటన్.

గీ. సమదశాత్రవతతి ఘోర సమరమునకుఁ
బిలువ భూమీశ్వరుఁడుఁ దన ప్రియనుగాంచి
సెలవొసంగుమ చని యనిసేసిరిపులఁ
గెలిచివచ్చెదననిన నక్కలికియనియె. ౧౨

గీ. జనవరోత్తమ! జయపరాజయములరయ
దైవతాధీనములుగాన పోవవలదు

సంధినొనరించి మనుమల్లు సలుపవేని
సుతవిహీనను నాకేదగతి? హృదీశ. ౧౩

ఉ. సంతతిహీనమాట పితృసంతతిశోక పరీతవృత్తిమై
చింతలుచుండఁ బాలనముసేసెడి నాథుఁడులేక రాజ్యమా
క్రాంతవిరోధి వర్గముగఁ గ్రాలఁగ నీవనుదిక్కులేక నీ
కాంతయొకర్తు కెవ్విధినిఁ గాలముపుచ్చునొ? ప్రాణవల్లభా. ౧౪

మ. అనినన్ వల్లభుఁడిట్లనుం దరుణి! చింతాంభోధిలో మున్గనే
లనె? యుద్ధంబున శత్రులంగెలిచి లీలన్ వత్తు వేగింపఁగా
వనజాతోద్భవు వ్రాలుగల్గనెడ నాపద్ధర్మమంచెంచి ముం
దొనరింపందగు కార్యమేఁదెలుపుదున్ బూఁబోఁడి యాలింపుమా.

గీ. ఒరునికంటికిఁ గనరాక యుండుచోట
దేహధర్మంబుఁదీర్చెడి దివ్యపురుషు
కరుణ సంతతిఁగని చింతఁదొలఁగుమింక
వెలఁది సుక్షేత్ర ధర్మంబు విమవఁజాల. ౧౫

గీ. ఇటుల సతినూఱడించి పృథ్వీశవర్యుఁ
డరుల గెల్వంగ సైనిక వరులతోడ
నరుగఁ దరుణియుఁ బతితెల్పు సరణిఁగలుగు
పురుషవర్యునిఁబొడఁగాంచ నరయుచుండె. ౧౬

వ. అంత నొక్కనాఁడు. ౧౭

చ. ముదుసలియైన విప్రుఁడొక ముంతను జేకొని తీవ్రగామియై
పదములు తొట్రిలన్ ధరణిపైఁబడి చేఁగల మట్టిముంత నా
యదరున జారవీడిన తటాలున ముక్కలుగాఁగఁ జూచి తా
నెదవడి మోదుకొంచు నిఁక నేటికి నాబ్రదు కక్కటక్కటా. ౧౮

గీ. అనుచు రోదింప నాతనిఁగనిన జనులు
హాస్యమొనరించి యావృత్త మవనివిభుని
సతికిఁదెల్పిన నాతని చరితమేమొ
తెలియవలెనంచు విప్రునిఁ బిలువఁబంచి. ౨౦

క. జరిగినకథవిని భళిరా! ధరణీసుర! ఇంతకేడ్వఁదగునా? నీకే
పరికరములు కావలసిన వరుసఁగనిప్పింతుఁజింతవలవదటన్నన్. ౨౧

ఉ. భూసురుడిట్లుపల్కు నరపుంగవురాణి వికేమనందునా
చేసినపాప మెట్టిదియొ? చెప్పకతప్పదు తల్లి! బాల్యముం
బాసినదాదినే మఱొకపాత్రకు మానముఁ జూపలేదు నే
డీసరికిట్లుగల్గ బ్రతుకేటికి మాన విహీనమై ధరన్. ౨౨

గీ. సంపదలకేమి చంచలాసక్తములవి
సంతతికినేమి కర్మానుషంగ మదియు
మానవంతుండుఁగాగ నిమ్మహిఁజెలంగు
వానిదేజన్మ! వాఁడెపో మానవుండు. ౨౩

చ. నయమతి భూసురుండిటు సనాతనధర్మ నిబద్ధవాక్తతిన్
భయమునవీడి తెల్ప నృపభామిని హా! మునిలోకమాన్యయే
నయయొ కులాభివృద్ధికయి యన్యపతిన్ గమనింపఁజూచి నా
దయితుని చింతవీడి నిజధర్మము గంగన్రదోయనెంచితిన్. ౨౪

గీ. అనలసాక్షిగ నొకమనోహరునిపాణి
నట్టెచేపట్టి యాతఁడు చెట్టఁగాంచ
నీచసంతతి కింకొకనిన్ వరించి
మహిఁజరింతురె ధార్మిక మానవతులు. ౨౫

క. నిజధర్మమువీడక భూ ప్రజలన్ సోదరులభంగి భావించిన యా
గజగామిని తనపతికిన్ విజయముజేకూర్పలేదె! విబుధులుమెచ్చన్

మ. ఇటులా విప్రుడుఁదెల్పు వాక్యములకెంతేఁ జిత్తమున్ద్రిప్పితా
పటుధర్మంబుననుంటఁజేసి యట భూపాలుండు యుద్ధంబునన్
దృటిలో వైరులఁగెల్చి స్వీయపురికిన్ దృప్తాత్ముఁడైచేరె నిం
తటిదా? మీకథయంచునెంచకుఁడి సద్ధర్మంబుఁ బాటింపుఁడీ. ౨౭

౨౬౨

చంద్రశర్మోపాఖ్యానము

శ్రీ రంగరాజు కేశవరావుగారు

చ. క్షితిపసమూహమౌళి ధృతకీర్తియు నజ్జయునిన్ భజించు న
య్యతులితమూర్తికూతురు ప్రియంవద, చారువిలాసభాసురాం
చితకమనీయగాత్రి సరసీరుహ నూత్నపలాశనేత్రి య
ప్రతిమవయోవిశాలలగు బాలలఁగూడి వనింజరించుచున్. ౧

వ. చంద్రశర్మ నిద్రించెడువేది కోపకంఠంబునకరుగుఁదెంచి యతనిం గాంచి తదభినవ కమనీయవిగ్రహ సౌకుమార్య సౌష్ఠవలోలుపాతిశయాద్భుత నిర్నిమేషాలోకన నయనయగుచు ననుచరీజనంబు నుపలక్షించి. ౨

చ. సరసిజనేత్రలార మనుజాతుఁడు సత్కులజుండు నిక్కువం
బరయఁగఁబోలు వీని సకలాంగ శుభాకృతి లక్షణంబునన్
వెరవునఁజూడువీఁడు పృథివీసురపుంగవుఁడొండె భూమిభు
గ్వరసుతుఁడొండె గావలయుఁగాక వరాన్వయజాతుఁడవ్వఁడో.

ఉ. ఈకనులీభుజద్వయము నీయొడలీముఖకాంతిసూడ న
ప్రాకృత పుణ్యపుంస్త్వము విభాసిలుచున్నదిగాన సత్యమీ
లోకములేలు కౌస్తుభగళుండు సృజింపఁగఁబోలు వీని భ
ద్రాకృతిగాంచిఁగోరితి మదాత్మను నెచ్చెలులార వింటిరే!

వ. వీనియందు పతిభావంబు భజించితి క్షత్రియులకు స్వయంవరంబ కర్తవ్యంబగుట నితఁడు నాచేవరింపంబడెఁగాన మీ చాతుర్యంబున సంఘటనంబు గావింపుండనిన నచ్చెలికత్తియలు చంద్రశర్మకు నిద్రాభంగంబు కలిగింపంగోరి ప్రయత్నించి విఫలీకృతలగుడు నా రాజనందన యతని నతికాలనిద్రా ప్రయుక్తుండని నిశ్చయించి వేగంబ నగరికరిగి సభీజనముఖంబున తన యభిమతంబెల్ల జనకునకు నివేదించిన నమ్మనుజాధిపుండు.

క. ఒజ్జలఁగొందఱనాతని
పజ్జకుఁదోలింపుఁడనుచుఁ బంపినవారా
యుజ్జయినీపత్యనుమతి
నజ్జగదేకంపువిప్రు నంతికమునకున్. ౬

చ. చని పరికించి గాథనువిచారమొనర్చి, నరేంద్రచంద్ర! యీ
మనుజుఁడు పాలకాల మసమానఘనశ్రమ నన్నపాన వ
ర్జనమును నూర్కలేకిచట స్వప్నము నెందినవాఁడు గానఁ ద
త్తనువునఁ బాయఁగావలెఁ గదాయిరుపూటల నన్నసారముల్. ౭

క. తానై మేల్కొనువఱకీ
మానిసి మేల్కొలుపఁజనదు మనుజేశ్వర! తత్
ప్రాణములువోవు బలిమిన్
వీనిన్ మేల్కొలిపెదేని విస్పష్టముగాన్. ౮

వ. అట్లుపచరించి విప్రుండు మేల్కాంచిన నారాజతనితోనిట్లనియె. ౯

చ. ధరణీదేవ కులాగ్రగణ్య వినఁజిత్తంబయ్యె నీనామమున్
బురమున్ దెల్పుము నీయపూర్వరుచి మద్భోగార్హదివ్యాకృతి
స్ఫురణంబేల పిశాచజుష్టమగుటం బోలెన్ గృశీభూతమై
కొరగాకున్నది గాఢనిద్రఁ గొన నీకుం గారణం బేమనన్. ౧౦

సీ. రాజేంద్ర వేదనారాయణంబను పేర
నంబుధికడ నొక్క యగ్రహార
మమరెడు వివిధభోగాస్పదంబవ్విడు
మాయయ్య విష్ణుశర్మకు నొసంగె
తద్దేశమేలెడిధరణీశుఁడాతని
కొడుకులు నలుగురా కొమరులందు
మువ్వురన్నలు వేదములు తదంగంబులు
మొదలగు చదువులు చదివి సకల

గీ. జనులచేఁ బూజవడసెద రనఘ నేను
కొండికను గానఁ దల్లి మద్గురుజనైక
శిశుఁగడపక పెంచె నన్నికతమున
మదిరిపోతి ననక్షరముఖుఁడ నగుచు ౧౧

సీ. పట్టి బాలుర, బల్మి బడికీడ్వ రాజ వీ
థ్యంతరంబులఁ బొరలాడువాని
కోదండమెక్కించి గురుఁడఁటబో భూమి
కొరగి చక్కన పరుగెత్తువాని
బలుపంబుతో వ్రేళ్లు పట్టి యొజ్జలు పూని
దద్దించువేళ నిద్రించువాని
నేలనేర్చినవాని నిమిషమాత్రములోన
మఱచి యూరక నోరుఁ దెఱచువాని

గీ. కొట్టకయ మునున్న బల్మాఱు వెట్టువాని
వెఱచినంతన వెన్నుపై చరచువాని
మది జుగుప్సించి నను వీడి మద్గురుండు
వెడలఁద్రోపించె వటులతో బడికినవల. ౧౨

గీ. కన్నవారలు విడిచిన యన్నవార
లన్నవారలు వారల యాఁడివారు
మూర్ఖునగు నన్ను గృహదాస్యమునకుఁ జొనిపి
సమవృనకు నెడఁబాపిరి జనవరేణ్య. ౧౩

మ. కలుతున్ గట్టెలు దెత్తు పాల్పితుకుదున్ గ్రైసేతు గాలించి వం
టలు సేతున్ మడిదున్ను దింధనము తుంటల్ సేతు లాలించి బి
డ్డలనాడింతును గూరలేరుదును గోడల్ బూతు నిత్తెల్ల ము
గ్గులు వ్రేతున్ గలయంపి వెట్టు దనటాకుల్ దెత్తు సద్భక్తితో. ౧౪

ఉ. అంతట నొక్కరాతిరి దురాగ్రహుఁ డగ్రజుఁ డాత్మతల్పకా
భ్యంతరసీమ మేన్వాయిచి యద్దమరాత్రిప్రొద్దు కేళిహా
ర్మ్యాంతిక సుప్తుడై యెవఁడురా! యని లేపి మదంబెలర్ప నా
క్కింత పదంబులొత్తుమన నేను హసాదనఁ గాలుసాచుచున్. ౧౫

చ. అతిభయభక్తులొప్పఁగఁ దదంఘ్రిసరోరుహ మస్మదూరు సం
గతమగునట్లొనర్చి మృదుగాఁగ జటాపటి గ్రుద్ది యంగుళీ
ప్రతతి విదిర్చి యంతటను పార్శ్వపదాంఘ్రిను గుల్మజాంఘికో
రుతలము లొత్తి తింగరము ప్రొద్దతఁ డూరక నిద్రఁబోవఁగా. ౧౬

వ. అంత నేనాత్మగతంబున. ౧౭

శా. నాతోఁదీటగు వీనితమ్ములిరువుర్ నాయన్నలాహా కళా
చాతుర్యంబునఁ బెద్దతాటకద స్వేచ్ఛాగమంత్రుం పీఁడుగాద్వ్రతో
ఘాతుండై నను వారిమోలఁ జనువంబోనట్టి నాదుర్దశా
వ్రాతంబీ తెరువిడ్చెఁ బ్రాగ్జనన కర్మంబిట్లు బాధింపఁగా. ౧౮

చ. చదువున గౌరవంబును యశంబును వాదబలంబు సర్వసం
పదలునుగల్గి నాముగురు భ్రాతలు నిర్మలధర్మభార్యలున్ పుం
దుడల సఖసుఖావహా మధురగతిప్రణయైకదోర్గతా
సుకృతతిరోవగూహనలఁ జొక్కెదరక్కట నేనుఁదక్కఁగాఁ. ౧౯

వ. అని తలపోయుచు నించుక కూర్కుబట్టిన నాయగ్రజుండు సగదా
చిన విసిగి యిలువెడలి.

మ. భయదవ్యాఘ్ర మృగేంద్ర భల్లసమదేభ క్రోడ వాహద్విష
చ్చయసంచారకఠోరముల్ మదికి శశ్వద్భీతి సంధిల్లఁగాఁ
బయనంపుందమి రేప మోటుతన మొప్పంబోవుచో మ్రోలదృ
క్ప్రయ మృత్యూపముఁడైన వాఁడొక పిశాచస్వామి గన్పట్టఁగన్.

చ. చదివితి నెల్ల వేదములు శాస్త్రములారును బారఁజూచితిన్
గొదువలుదీర్చె శిల్పములు గూడె మహాస్త్రకళాప్రవీణతల్
బ్రిదిలితి వైద్యవిద్య గనిపెట్టితి యోగములెల్లఁ గల్ల గా
దిది యిదినాఁగ నేల పృథివీశ్వర నేర్చితి నెల్లవిద్యలన్. ౨౨

వ. అని సెప్ప విని రాజుహర్షించి ప్రార్థించి తనకూతునిచ్చి వివాహంబు
సేసిన నతండు సుఖుండై బహుకాలంబుమనియె. ౨౩

౨౬౩

కాంత

శ్రీ గాదె రామచంద్రరావుగారు

పసిడిచాయల దేహ వైభవముఁగలిగి
తీక్ష్ణమగు మోహనకరంపు దృక్కులందు
రూపరేఖావిలాసంపు దీపులందు
వయసుటిల్లాలి సహజ సంపదల మించి
"కాంత" యనుపేర శ్యామలు కాంతయలరు
రాజితగుణుండు ధిషణాధురంధరుండు
శ్రీయుతుండును చామన చాయవాఁడు
రహిని నలువందు శ్యామలరావుపేర
పూర్వకృత పాపఫలమొ యీపుట్టువందు
భార్యయౌపాన "కాంత" దుర్భ్రమలఁగొలిపె
పండితుండైన సర్వ సంపదలచేత
వెలయువాఁడైన భూరిదోర్బలపుఁగలిమి
నలరువాఁడైన మగువల తళుకుబెళుకు
సరసములనమ్మి చెడిపోని నరుఁడుగలఁడె
మగఁడు మేదకుఁడైనచో మగువలహహా!
పుడమినాడింపకుందురే బొమ్మలట్లు
టక్కుటకటొంకు టాటోటు టెక్కుగలిగి
పతినిరవళించి లోలోనఁ బ్రమదమందు
మగనిబంధువు లేతేరఁ బగనుబూని
యావరణఁజేరి మొగసి క్రోధానలంబు
లుమియు దుర్వారరూక్షమహోరగంబు
ననుకరించుచు నిర్భాగ్యుఁడైనపతిని
దిట్టు కొరకొరలాడు తద్దినమువెట్టు
కులుకు బెళుకులకొంప గయ్యాళిగంప

కాంత దుష్కాంత దుర్గుణస్వాంత జంత
నయజనంబుల తలలోని నాల్కయనఁగ
శ్యామలుండైనఁ గాని గౌరవాక్షుఁడయ్యెఁ
బ్రవిమలంబైన వాక్సుధా వర్షధార
సారహీనంపు సంసార ఘోరభయద
దారుణాగ్ని ప్రభాపూర సీరమందు

దారిగానక నల్లాడు వారివారి
పంకిలముగాని వాంఛాలతాంకురములఁ
బ్రాణబీజము, అధికారి మానసంబు
గుత్తకేఁగి సంచరించెడి కోవిదుఁడు
యిహపరంబుల సౌఖ్యంబు లెన్నియేని
పొందగలఁడంచు జనులాడు కొందఱైనఁ

బరమపద సౌఖ్య కోమల ప్రసవదామ
మెచ్చటోగాని యిటధరియించుటరుదు
ఐహిక సుఖంబులందుమా, ఆలిచేత
బుగ్గపోటులు లోలోన సిగ్గుచేత
మగ్గుటెగ్గుచేతకు మన సొగ్గకుంట
చిత్రమన్యథా యత్నమై చింతనొందు
నప్రసన్నతఁ జేర్చి దురాగ్రహంబు
ప్రత్యహంబును బొందె నొవ్వంగఁజేయు
కేల! మానవ ద్వేషణ జ్వాలహృదయ
మందు!మండుచునుండెనో! మానవాళి
తిని వహించిన రక్కసివనితయేమొ!

మాటమాత్రాననే విశ్వమానవప్ర
పంచమంతయును వసీకరించువాఁడు
భార్యకు పిశాచమట్లు కన్పడునదేమొ
సతత జాజ్వల్య మానప్రశస్తరత్న
వజ్రనీలాబ్జరాగప్రవాళవితత
మకర భాండార సరళిసామ్రాజ్యభోగ

మనుభవించెడి వారత్రే వినయవినమి
తోత్తమాంగుడై పాదంబు లొత్తుచుండ
విధికృతంబైన పతిపాద విమలసేవ
చేయఁజాలక పూలఁబూజించుమనును
భువన మోహన కల్యాణ పుణ్యమూర్తి
భార్యకుఁ బిశాచమట్లు కన్పడునదేమొ?
ప్రకృతి సర్వంబు నయనపర్వముగఁజూడ
విజయశశ్చంద్రికల ధాత్రి నివ్వటించి
సంతతానంద భరితుఁడై శ్యామలుండు
భార్యకు పిశాచమట్లు గన్పడునదేమొ?
ఏగడియ కేదివచ్చునో యెవ్వఁడెఱుఁగు
నిర్మలానంద డోలికా నిరతుఁడైన
శ్యామలుని చిత్త మొకరీతి చంచలించె
హేతువేమని ప్రశ్నింతురేమొ? దారి
వచ్చుచుండఁగఁ గయ్యాలక్రచ్చుమైన
కాంతబాధలు పడలేక చింతచేత
నగముకృశియించెఁ జూడుమీ శ్యామలుండ
టంచు" వనితలు వ్రేలుచూపించుచుండఁ
జూచి సహియింపఁజాలక వేచివేచి
వంతఁగుందుచు గంగా ప్రవంతికడకు
మెల్లఁగాఁజనె తనువు కంపించె రెండ
డుఁగులువేసెనో లేదో దుడుకుతనమున
నే దివాంధంబు పుట్టము నింగినట్లు
కూసె మిన్నువిరిగినట్లు గుండె, కలము
నడువఁగాఁ బోవదేఁదునో పిడుఁగుపడిన
శబ్దము వహించె ప్రకృతినిశ్చలతనుండె.

౨౬౪

తలుపుదగటి

శ్రీ దీక్షితుల నరసింహశాస్త్రి గారు

ఉ. యాదవనాథుఁడైన హరి యంబుజపాణులఁ గూడి క్రీడలన్
మోదము మీరనాడి యదుముఖ్యులతో మృగయావినోదసం
పాదనబుద్ధిచేఁ దిలక భాసుర సాలరసాల మల్లికా
మోద భరప్రపూర్ణ నవపుష్పవిరాజిత కాననంబునన్
శ్రీదయితుండు సేరి యతిచిత్రవిహారము సల్పె యంతటన్. ౧

చ. చనిభల్లూక వనేభఖడ్గ చమరీ సారంగ రంగద్ఘనా
ఘనసంకాశవరాహభీకర మహాకంఠీరవాక్రాంత ది
గ్జనభీమప్రద కాననంబున రమాకాంతా మనోహారి చ
య్యనమర్దించి మృగంబులన్ గనియె నయ్యబ్జాక్షి భిల్లాంగనన్. ౨

మ. కనిహాసంబునఁ జేరి చెంచువనితన్ కామోపభోగంబులన్
దనియన్ జేసియు నవ్యవస్తువుల చేతన్ బూని శ్రీ కామినిన్
గననేతెంచియుఁ దల్పుదీయుమన నక్కంజాక్షి తద్భావమున్
గనుఁగ్రేవన్ గని ద్వారమేసి నిలువన్ గర్వంబు దీపింపఁగన్ ౩

శా. కాంతా వేగ కవాటమున్ దెఱవుమా! కంజాతపత్రాక్షి య
త్యంతప్రేమ సువస్తువుల్ గొనుచునే నాలింగనాపేక్ష నీ
చెంతన్ జేరినవాఁడనైన నిష్ఠురో! శీతాంశు బింబాననా
పంతంబేల కటాక్షముంచుమనఁ గోపంబూని లేనవ్వునన్. ౪

ఉ. మాటలు వేయునేల బలుమాయలఁప్రోడ వరాంగనామణీ
కూటసముల్లసద్రుచిర కుంకుమ పంకము గానుపించు నే
బోటిని గూడినావొ యదుపుంగవ బొంకక తెల్పు వట్టి స
య్యాటలు చాలునింక పరిహాసము లెందుకు నేగు కేశవా. ౫

ఉ. భీతమృగేక్షణా యధికభీకర కాననసీమలందు నే
హేతిమృగాలఁ ద్రుంచఁగ మహీధ్రము లెక్కి చనంగఁ గింశుక
వ్రాతను మొల్లసద్రజము వక్షమునన్ బ్రసరించియున్న దిం
కే తెఱవే నెఱుంగఁ గరమెందుకు దూరెదు మత్తకాశినీ. ౬

మ. పలుకాటుల్ చిగురాకు మోవిపయినన్ భాసిల్లుచున్నావియే
కలకంఠీమణినొక్కియున్న దెబుఁగంగాఁ దెల్పు నాముందటన్
బలుమాయల్ పచరించినన్ మనములో భావింతునే నిక్కమౌ
పలుకంగా మగవాని నమ్మకురె గోపాలాగ్రచూడామణీ. ౭

మ. వికచాంభోరుహనేత్ర కాననమునన్ వేమారు క్రీడింపఁగా
శుకరాజంబును బింబవిభ్రమముచే సొంపొందఁగా వచ్చియో
పికవాణీ యధరంబు నొక్కి నది కోపింపన్ మదిన్ జెల్లునే
సకియా! వాదము తేలచేసెదవు బాసల్ సేతు బింబాధరీ. ౮

ఉ. మేనకురంగనాభ మతిమేదురమై గనుపట్టుచుండు నే
మానినిపొందుఁ గోరితివి మత్సరమున్ విడనాడి చెప్పవా
దానవభేది నాయెదుట దాఁచఁగ నేటికి యింద్రజాల వి
ద్యా నిపుణత్వ మాసఖుల తావునఁ జెల్లునె వో మురాంతకా. ౯

శా. శూరత్వంబునఁ గానలోపలను గస్తూరీ మృగస్తోమమున్
ఘోరాసిన్ విదళింప తత్క్షతజమున్ గోకస్తనీ! యంటి యీ
తీరున్ గన్పడు దైవసాక్షిఁగను నీ దీవ్యత్సుధామాధురీ
తారుణ్యాధరపల్లవామృతము నొందన్ జేయుమా వేడెదన్. ౧౦

చ. కమలదళాక్ష ఘుంఘుమసుగంధము పుష్పములంగ ముంచు పొం
కముగను గానుపించు పరకాంత సుఖంబుల నోలలాడి శ్రీ
రమణ యిటేల వచ్చితివి రవ్వను జెందక పోయిరమ్ము నీ
క్రమమును గానుపించు కులకామిని పొందు రుచించునే హరీ. ౧౧

చ. చిలుకలకొల్కి నామనవి చేకొనుమా విరజాక్షి తీగ పం
దిరులడరిన్ వసింప సుమనవ్రజంబవి పైనరాల యీ
చెలువును గానుపించు నొకచేడియ పొందును గుర్తెఱుంగ పే
చలమును మాని గబ్బిబిగిచన్నుఁగవన్ దయఁ జేర్చుమా ననన్. ౧౨

ఉ. అంతట తల్పుదీసి దరహాసము మోమునఁ జెంగలింప శ్రీ
కాంతుని చెంతఁ జేరి నవకంజవిలోచన హారతుల్ మహా
సంతసమొప్ప నిచ్చి హరిచారుపదంబుల మ్రొక్కి తెల్లచే
మంతుల హారమేసియు రమాసతి కౌఁగిటఁ జేర్చె నాథునిన్. ౧౩

౨౬౫

అభ్యాస పరిణామము.

శ్రీ ఇ. రాజయ్య గారు

తే. అరుణకిరణముల్ ప్రాగ్దిశనవతరించఁ
దమమడంగుచునుండె దిక్తటములందు
పక్షిగణము మేల్కొలుపులఁ బాడుచుండ
నిద్ర మేల్కొనుచుండెను నిఖిలజగము.

చ. తరుణవయస్కుఁ డొక్కరుఁడు తత్పమయంబున దారినేగుచున్
జరణము మెల్లగానిడుచుఁ జంచలమానవిభంగి నెంతయున్
బరవశుఁడై విచారమున భావముఁ జేర్చి నిజాత్మనేదియో
యరయుచుఁ జేరె నొక్క విపినాంతరసీమ నతండుపిమ్మటన్. ౨

ఉ. అచ్చటఁ గాంచె నాతఁడు ననంతములైన మహీరుహంబులన్
బచ్చని తేనెలన్ మిగులఁ బక్వములైన ఫలంబులన్ మనం
బచ్చెరువందఁ జేయు పొదరిండ్లనుఁ జారులతాంతసంతతిన్
మచ్చికమీఱ నల్లెసల మందసమీరము వీచుచుండఁగన్. ౩

క. ఈపగిదిఁ గొంతదూరము నా పాంథుడు నడుచుచుండ నంతఁ గుటీరం
బాపజ్ఞనుండఁగ నెనటఁ దాపసు లెవ్వరైననుంటఁ దలఁచిమనమునన్.

తే. పాంచభౌతికమయమైన ప్రకృతిలక్ష్మి
యనువుగాఁ దముఁ గొల్వ నిట్లనవరతము
శాంతిమయమగు నాశ్రమప్రాంతమందు
జ్ఞానసంపద యభివృద్ధిగాకయున్నె? ౪

క. అనితలఁచి యాకుటీరం
బున నున్నటువంటి పురుషమూర్తినిఁ జూడం
జనియందుఁ గని యెనాతఁడు
మునివరు సదయాత్ము శాంతమూర్తిఁ దపస్విన్. ౫

సీ. శారదచంద్రికా సదృశశుభ్రవిభూతి
ఫాలభాగమునందుఁ బరఁగుచుండు

నీలమేఘచ్ఛాయఁ బోలుకాంతినిఁగల్గి
శిరమునందున జటాశ్రేణిమెఱయ
పరిపూర్ణభక్తి సంభరిత భావస్ఫూర్తిఁ
గాన్పించునయన యుగంబుతోడ
దక్షిణహస్తాగ్రతలమందుఁ దిరుగాడు
మేలైనరుద్రాక్ష మాలతోడ

తే. బద్ధకౌపీన దేహుఁడై వరపవిత్ర
యుక్తహరిణాజినాసన యోగరతుఁడు
నిశ్చలమనోగతధ్యాన నిష్ఠపరుఁడు
ననఁగమునివరుఁడుండె నిజాశ్రమమున. ౭

తే. యువకుఁడిట్లు కుటీరమందున్న ఋషినిఁ
గాంచిసాష్టాంగముగ నమస్కారమును స
వినయముగఁజేసి యకుటిలమనముగలిగి
నిలచియుండెఁ దానచ్చట నెమ్మితోడ ౮

తే. అంత ఋషియాతనింగని యనియెనిట్లు
"ఏల యోకుమారా యిప్పుడీప్రభాత
కాలమునవచ్చితివి; తెల్పు కారణంబు"
ననిన ఋషివరుతోడ సవినయముగను. ౯

శా. "అయ్యా! మీదరిఁజేరినాఁడ; భవదీయాజ్ఞానువర్తుండనై
నెయ్యంబొప్పఁగనుండువాఁడ; దయతోనేర్పంగదే యీశ్వరుం
డెయ్యేమార్గమునంజరింపఁ గృపతోనిష్టార్థముల్ దీర్చినా
కుయ్యాలించి ప్రపంచమందుఁదగ నాకున్ శ్రేయముల్ గూర్చునో.

క. మునివరుఁడా యువకుని ప్రా
ర్థనమునువిని శిష్యుఁగాఁగఁదన చెంతన్ దా
ననుకంప మొదవనుండుట
కనుజ్ఞనొసఁగంగ యువకుఁడచటవసించెన్ ౧౧

మ. ఒకనాఁడా యతిపుంగవుండు మదిలోనుత్సాహముల్ మీఱఁద
న్నికటస్థంబగుచిన్న కాననమునన్ నీతింబ్రబోధింపఁగా

నకళంకంబగు ప్రేమతోఁ జనియె నయ్యభ్యర్థియున్ వెంటరా
నొకయుక్తస్థలిఁ గూరుచుండి రపుడా యోగీంద్రుఁ డావిస్మృతిన్. ౧౨

తే. అచటనున్న నవీన వటాంకురమును
దరుణునకుఁ జూపి దానిఁ బెఱికివేయు
నానతిచ్చిన వెంటనే దానినతఁడు
మూలములసహితము నవలీలఁ బెఱికె ౧౩

తే. అంతఁ దత్సమీపంబునఁ గొంతఁ బెఱిగి
యున్న మఱియొక మొక్కను యువకుఁ జూడఁ
జేసి దానిని పూర్వపుస్థితిఁ దనరఁగ
బెఱికివేయనాజ్ఞాపింపఁ బిదపనతఁడు. ౧౪

తే. మొక్కఁ బెల్లగించెనుగాని మొదటిదాని
కరణిసులభముగా నది కదలలేదు
పిమ్మట గురుండు శిష్యుని వెంటఁగొనుచుఁ
వానికిం జూపె వేరొక్క వనలతికను. ౧౫

ఆ. మొదటఁ జూపినట్టి మొక్కలకంటెను
జాలలోతుగాను నేలయందు
నాటుకొనుటచేత నద్దానిఁ బెకలింపఁ
జాలఁ గష్టమయ్యె జవ్వనునకు. ౧౬

క. అంతట గురుశిష్యులుమఱి కొంతయెడవినడచిమిగులఁ గూరిమితోఁ ద
త్ప్రాంతమున నాగిరప్పుడు సంతోషితవదనుఁడగుచు సాధువతనికిన్

తే. పెద్దయై కడుదృఢముగఁ బెఱిగియున్న
మొక్కనొకదానిఁ జూపింపఁ బూర్వరీతిఁ
దానినున్మూలన మొనర్పఁ దరుణుఁడంత
శ్రమమునొందియుఁ బెకలింపఁజాలఁడయ్యె. ౧౭

చ. మునివరుఁడప్పుడా యువకముఖ్యునిదగ్గఱఁ జేరఁబిల్చి యో
యనుఁగుకుమార! లక్ష్యముగ నాత్మఁదలంపుము మొక్కలన్ గ్రమం
బుననవియెట్లు గాఢముగ భూస్థలియందున నాటియుండెనీ
యనుభవముం గ్రహించి మదినారయు మాత్మనిసర్గ నైఖరిన్. ౧౮

మ. వినుమో శిష్య! మనుష్యునందుఁ దొలిదుర్వృత్తుల్ దురభ్యాసముల్
జననంబొందినకాలమందుగని విజ్ఞానంబుతో నట్టి వ
ర్తనముల్ దూరముగాఁగఁ జేయవలయున్ దద్వ్యత్యయంబైన న
మ్మనుజుండెప్డు దుష్పథంబునకు ధామంబై మెలంగున్ భువిన్.

తే. మూలములులోన దిగఁబాతి భూమియందు
దృఢముగానాటుకొనియున్న తృణమునైనఁ
బెఱికివేయుట కష్టమై వెలయునట్లు
దుస్స్వభావంబుఁ దొలఁగింప దుస్తరంబు. ౨౧

క. కావున లేఁ బ్రాయంబున
నేవిధమగుచెడుగుణంబు హృదయమునందున్
స్థావరమైయుండకముం
దే వెడలఁగఁ దోలవలయుఁ దెలివితనముచేన్. ౨౨

తే. దుష్ప్రవర్తనమును బోవఁ ద్రోలియిట్లు
సద్గుణము లలవడుటకు సంతతంబు
శ్రద్ధఁగొని యత్న మొనరించు జనవరునకు
సర్వవిధముల శ్రేయంబు సంఘటిల్లు. ౨౩

తే. తాపసుండప్పుడిదియె సద్ధర్మమఖిల
పూరుషార్థ సాధనకిది మూలమనఁగఁ
ద్రికరణవిశుద్ధిగా విని యకుటిలముగ
సాగిలంబడీ మ్రొక్కెనా సాధువునకు. ౨౪

తే. అంతటగురుండు "దీర్ఘాయురస్తు" టంచు
శిష్యు నాశీర్వదించి తచ్ఛిరముపైనఁ
గరమునిడి కృపఁజూపినఁ గడుముదమున
ననుమతింగొని గృహమున కరిగెనపుడు. ౨౫

రామ భార్గవ సంవాదము

అష్టావధాని

శ్రీ బెల్లంకొండ నరసింహాచార్యులుగారు

ఉ. ఆతతబాహువిస్ఫ్యుఁడచలాధిప ధైర్యుఁడు భూరిశౌర్యుఁడా
ర్యేతరశిక్షణాచణుఁడహీన యశోభరితుండు రాముఁడా
సీతనుఁబెండ్లియాడ శశిశేఖర కార్ముకఖండనంబు వి
ఖ్యాతిగ నాచరించెఁ ద్రిజగంబులు డిందుపడంగనుద్ధతిన్. ౧

శా. అంతంగాలమహోగ్ర రుద్రుగతి నుగ్రాకారుఁడై దృప్త భూ
కాంతచ్ఛేదననిస్రువత్ప్రబలరక్తస్నిగ్ధతీక్ష్ణాంత దు
ర్దాంతక్షాత్రికుఠారహస్తుఁడు ధనుర్బాణాసిధాముండు న
త్యంతక్రుద్ధతవచ్చె భార్గవుఁడు తద్ధ్వానంబు నాలించియున్. ౨

క. రామున్ రణరంగస్థల భీమున్ క్షత్రియవిరాము విశ్రుతనామున్
సౌమిత్రిగాంచి శ్రీరఘు రామునితో నిట్టులనెఁ బరాకుననగుచున్.

సీ. భసిత రుద్రాక్షవిభాసుర దేహుండు
లలిత జటాజూటలాంఛితుండు
ప్రళయాగ్నిజాజ్వల్య రక్తవిలోచనుం
డఖిలప్రపంచ భయాస్పదుండు
మౌర్వీశరాసనమౌంజీశితాశుగ
దర్భకృష్ణాజిన ధారిఘనుఁడు
వల్కలవసనుండు వల్గుగౌరాంగుండు
పరశుకమండలుకరుఁడు వరుఁడు

గీ. బ్రాహ్మణక్షత్రవర్గ సంభావితుండు
శాంతవీరరసంబులు జాలువారఁ
బ్రేక్షకజనంబు భీతిచేఁ జెదరిపోవ
వచ్చుచున్నాఁడు నీతఁడెవ్వఁడొ తెలుపు. ౪

శా. రాముండిట్లను తమ్ముఁడా యితఁడు క్షత్రచ్ఛేదనాదక్షుఁడు
ద్దామస్కందవిజేతఁ క్రౌంచధరణీధ్రప్రాభవోచ్ఛేదనా
సామాన్యుండును హైహయేంద్రభుజశీర్షవ్యూహ ధారాకన
ద్ధ్వని ప్రౌఢకఠోరహస్తుఁడు జగద్వీరుండు రాముండనా. ౫

గీ. అనుచు సానుజన్ముఁడై యెదురేగియు
భక్తిమీఱ నతని పాదములకు
మ్రొక్కినతఁడు ప్రేమనెక్కొనదీవించి
రాముఁగాంచి మదిని భ్రాంతిఁజెందె.

శా. సౌందర్యంబున శౌర్యధైర్యముల తేజశ్శాలితన్ముగ్ధతన్
గందర్పున్ బురవైరి దైత్యమథనున్నక్షత్రపుత్త్రుంచెనా
నందుండున్ గదనాతివీరుఁడతి శృంగారుండుఁ గారుణ్యాబ్ధి
స్త్రంద్రుండీరఘురామచంద్రుఁడు జగద్వంద్యుండుఁగాకుండునే. ౭

గీ. క్షత్రపోతమ! మా సదాచారగరిమ
నీకు దీవన నిడితిఁగానీ గిరీశ
కార్ముకవిమర్దవర్ధిత గర్వితాత్మ
నీకు తారంబు దునుమకున్నే యనంగ. ౮

శా. రాముండిట్లను కోపమేనొదయమో రానిమ్ముగానీ ముని
స్వామీ? పాత్రుఁడనయ్యెదన్ గని జగద్వంద్యంబునౌ శాంభవీ
భీమప్రౌఢశరాసనంబు విరువన్ వీర్యంబు నాకుండునే
సామాన్యంబుగముట్ట విర్గెనన నాత్మాదేవుఁడత్యుగ్రుఁడై. ౯

ఉ. మాయలమాటలేలఁ బలుమారు వచింతువు నేనెఱుఁగనే
నాయెడఁజూపుదో ఘనత నాదుకఠోరకుఠార మిప్పుడే
ఛాయక తావకీనగళబంధుర రక్తసుధారలన్ లఘూ
పాయముఁగాఁగఁ గ్రోలు మధుపంబులుఁ దేనెలఁ ద్రావురీతిగన్. ౧౦

గీ. అమితబలుఁడు భార్గవాత్మజుండాడిన
కటుదురంతవాక్య ఘనతనెల్ల
నాలకించి సస్మితాంబుజవదనుఁడై
చతురసరణి రామచంద్రుఁడనియె. ౧౧

చ. గలమున హారమో నిశితగాఢకఠోరకుఠారధారలో
లలనల నేత్రసీమల లలద్ఘనకజ్జలమో జలంబులో
దలపసుఖంబో ప్రేతపతి ధన్యముఖంబునో చూతుమైన మే
మిలను ద్విజాతికడ్డముగ నెప్పుడు నిల్వ మనాఁగమానియున్. ౧౨

శా. అన్నా! యెంతటిమర్త్విసీతుఁడవు దారాముక్త వస్త్రావృతుం
డన్నారీకవచుండు మత్సరశుభిన్నాంగుండుఁగాకుంట నేఁ
డిన్నిచాలవసంబులన్నినితి నెంతేశత్రుగోత్రంబులన్
మన్నించంగలవాఁడు మూర్ఖుఁడనుచు న్మాన్యుల్ ప్రబోధింత్రుగా.

క. పాఱుఁడవు బ్రహ్మవేత్తవు నోరుపులేకుంటఁదగునె యోర్తురెపెద్దల్
వేరెవ్వరడ్డమంచని బీరములాడంగ చెల్లెఁ బెద్దవుగానన్.

గీ. స్నానసంధ్యాదికంబులే సాగరమున
మునిఁగిపోయెను శాంతత్వ మణఁగెనచట
భైరవునిబోలి భీకరాకారుఁడవయి
శస్త్రధారుఁడవై తిర్గ సరణియగునె. ౧౪

క. తనపెద్దలఁ గొండాడెడు
జనునెవ్వఁడు మెచ్చఁబోఁడు క్షమనదియఘ కా
రణమని పెద్దలు సెప్పిరి
తనివారఁగఁ బొగడికొనెదు ధర్మంబగునే. ౧౬

తే. అట్లుఁ గాకున్నఁ జలమూని యల్పమతిని
ఘోరసుక్షత్రియులతోడఁ బోరునల్పి
మానహానియు నదిగాక ప్రాణహాని
గాన, వచ్చినత్రోవను బూని పొమ్ము. ౧౭

ఆ. అనుచుఁ దెగడ వాడునా సుమిత్రాసుతు
పలుకుఁ గాలకించి భార్గవుండు
పరశునెత్తివైవఁ జరతెంచునంతలో
గౌతమాత్మజుండు గడఁగి పలికె. ౧౮

తే. శమదను తపోభిరాముండు శాంతమూర్తి
సీదుజనకుండు జమదగ్ని నీతిపరుఁడు
నతనికి సుతుండవై నీవు నధికకోపి
వగుట తగదన్నఁ గోపించి యతఁడు బలికె. ౧౯

తే. ఎంతయో పెద్దవలెవచ్చియిచట నీతిఁ
బలుకవచ్చినవాఁడవా తొలఁగిపొమ్ము
జామదగ్న్యుని యార్భాట సరణిదెలియ
వనినఁ గోపించి శ్రీరాముఁడనియెనిట్లు. ౨౦

మ. పవికాఠిన్యము భర్గకార్ముకము నే భగ్నంబుగావించినన్
భవదీయాత్మసుశల్యమగ్నమయి యుబ్బంగిన్ విరోధించెగా
న వృథాలాపములేల శైవమయిన న్నారాయణీయంబు గా
ని వరాకంబుగఁ జేతు నన్నవినివారాని శ్రేష్ఠుఁడత్యుగ్రుఁడై. ౨౧

మ. వనమాలీ వనమాలికా పరిమళభ్రాంతి భ్రమద్భృంగని
స్వననీరంధ్రము దుష్టలోకభయదజ్యాఘోషమున్ దానవీ
జనతాశీకరరోదనధ్వని తతిస్వాధ్యాయబీజాంకురం
బును నీవైష్ణవకార్ముకంబుఁగొనుమా పూరించుమా తాల్మిమై.

చ. అనిజమదగ్నినందనుఁ డహంకృతిమీఱఁగ విల్లునీయఁగా
గొని రఘువంశనందనుఁడ కుంఠితవిక్రమలీల నొంచ న
ద్ధనువును గాంచి భార్గవుఁడు దర్పము వీడి రమావిభుండుగా
మనమున నెంచి రాఘవుని మాన్యతమీఱఁగఁ గౌఁగలించియున్.

గీ. లోకవందితపాద సుశ్లోకచరిత
నిన్నెఱింగితి నన్నుమన్నించుమయ్య
పోయివచ్చెద నాకానతీయుమనుచుఁ
జనియె భార్గవరాముండు సత్వరమున. ౨౪

8

ప్రబోధము

౨౬౭

భారతమాత

శ్రీమతి భో. ఆండాళమ్మ గారు

సీ. అనుపదోజ్జృంభ మాణాన్యదుర్మత
ఖండనాఖండ ప్రచండమతులు
సర్వవిద్యాసార సంప్రదాయవిచార
బోధనాచరణ ప్రపూర్ణధృతులు
ప్రకటాగమాంత మార్గప్రతిష్ఠానాఖ్య
ధీరాతిధీరతోదారమతులు
అఘటనాఘటన నిరాఘాట భువనైక
భావుకాత్యంత ప్రభావయుతులు
గీ. అజ్ఞసముదయోజ్జీవనాభిజ్ఞసహజ
మంగళకర కరుణాసమాలింగితులును
నైనశంకర రామానుజార్యసముల
దొరయు పుత్రుల గనవేమి భరతమాత. ౧

సీ. యమనియమాసనధ్యాన ధారణముఖ్య
యోగవిఖ్యాతులై యొప్పుద్విజుల
నిజవిక్రమక్రమ నిర్భిన్న ధర్మేత
రారంభదక్షులై యలరునృపుల
నిజకులోచితధర్మ నియతివిఖ్యాతులై
యార్జితస్థితిగాంచు నూరుభవులఁ
త్రైవర్ణికార్చనారంభ సంవర్ధిత
భద్రసంయుక్తులౌ శూద్రకులులఁ
గీ. బూర్వమునఁబోలె నిపుడేలపొడమఁజేసి
నీదువిఖ్యాతి దిక్కుల నివ్వటిల్లఁ
జేయవేలొకో! చేలవో? చిత్రమగును
పరమకల్యాణ గుణపూత! భరతమాత. ౨

౨౬౭

సోదరా!

శ్రీ గవ్వా అమృతరెడ్డి గారు

సీ. బంగారుపండించు పల్లపుభూములు
పిడికెడుగంజలేఁ బెట్టలేవు
రతనాలగనులచే రాజిల్లుతావులఁ
బలుగుఱ్ఱాలైనను బడయలేము
కవికోకిలముల చక్కని తోఁటలగు పట్ట
ణములనింపగు భాషణం బెవినము
కఠినశాత్రవుల నుక్కడఁచినవంశాన
శౌర్యరేఖలలోని జాడఁగనము
తే. గీ. ఆంధ్రులము కామొ! మనమీ యనంతభూమి
ఆంధ్రదేశంబొ? యను సంశయంబుపొడము
తమ్ముఁడా! నిన్నుజూచిన తరుణమందుఁ
గారణంబేమొ యూహింపఁగలిగినావె? ౧

సీ. చినిగినచింపురుల్ జీరాడుచుండెడు
ధోవతి మొలచుట్టు త్రోపుదేల?
మలమలమాడెడి మండువేసంగిలో
నరికాళ్లుకాలంగ నరుగుదేల?
ముక్కారుపండిన భూములున్నవికాని
అన్నమన్నంబని యరతువేల?
సౌధాగ్రములచేతఁ సౌభాగ్యమొప్పినఁ
బూరికొంపలలోనఁ బుట్టితేల?
తే. గీ. చెడితివేల? మహా కలిచేష్టలెల్ల
నీదుమోములనె నిజముగ నిలచెనేల?
సోదరా! ఆంధ్రజాతి యశోలతాంగి
విడిచెనిన్నేల? తలఁచితె? వెఱ్ఱివాఁడ! ౨

౨౬౯

జీవకళ

శ్రీ నీలకంఠ చంద్రమౌళీశ్వర కవులు

సీ. కంటిరే మనకెట్టి ఘనమున్నదో మున్ను
గన్నారఁ దిలకించి యన్నలార
వింటిరే మనకెట్టి విజ్ఞానమున్నదో
వీనులకింపుగా జ్ఞానులార
మనటలో మనవారి మహనీయగుణములు
దెలిసితిరే మీరు తేలపడఁగ
జగతిలో మనకెట్టి సంబంధముండెనో
కార్యతంత్రవిచారగౌరవమున
గీ. నేఁటిదినముల కేరీతి నాఁటివిధులు
నెగడుచున్నవె వానికొ నీతులేమి
మనకుఁ జూడంగ దూరమై మసలుచుండె
మేలుకొని జీవకళనింక చాలఁగనుఁడి. ౧
సీ. సోదరత్వము లేక యాదరత్వము లేక
భేదతత్వమదేమొ పెంపుమీఱె
మేధవిత్తము లేక సాధుభావము గాక
వేధకారణముల బోధలూరె
బహుయత్నములు లేక సహనమొందనుగాక
శక్తిసంభావనా చర్యదీరె
కనికరంబులు లేక యనుకరింపులఁ బోక
వినయవిఖ్యాతి కొ ఘనము మీఱె
గీ. నహహ భారతదేశ ధర్మానుసరణ
మెట్టిహీనతగాంచెడి గుట్టుతోలఁగి
భావగర్భితమైనట్టి ప్రాజ్ఞులార
మేలుకొని జీవకళనింక చాలఁగనుఁడి. ౨

౩౭౦

కర్షకా!

శ్రీ గంగుల శాయిరెడ్డి గారు

సీ. నీజాతివారలు రాజులై యుండియుఁ
గనఁజాలరైరి నీకష్టమెల్ల
నీకులమందు జన్మించిన యాజమాం
వారలుగనరు నీతాపమెల్ల
నీశాఖలో ధననిలయులౌ కొండఱు
పరికింపలేరు నీ బాధలెల్ల
నీతెగలో విద్యనేర్చిన బియ్యేలు
లక్షియుంచరైరి నీ లేములెల్ల
గీ. న్యాయవాదులు నీవార లమగరైరి
న్యాయమూర్తులునీవార లరయరైరి
ఇంక పెఱవారిముచ్చట లెందుకయ్య
కర్షకా! నీదుకష్టముల్ గాంతురెవరు?
సీ. జాగీరుదారులు స్థానంబులేకను
పరులపంచలఁజేరి బ్రతుకవలసె
అగ్రహారపుఁబ్రజ హక్కులన్నిటివీడి
యొరులొద్దఁజేరియు నొదగవలసె
బంజరురైతులు బాటలుగానక
దశదిశలంజూచి తారవలసె
కౌలుదార్లెప్పుడు కడగండ్లఁబడుచును
స్థిరముగు రైతుఁగక తిరుగవలసె
గీ. గొఱ్ఱెమేఁకలనావులఁ గుదువఁబెట్టి
పల్లెలోనున్న పైరుల నిల్లు విడిచి
ఆలుపిల్లలు దుఃఖింప నడలవలసె
కర్షకా! లెమ్మువేగమే కనులువిప్పి.

౩౮౧

నేంటి ద్విజులు

శ్రీ "వైద్యవర" వేంకటరాజన్న అవధాని గారు

సీ. స్వాధ్యాయనిరతులై వరలఁగాంచినవార
లక్షర శత్రువులైరి భువిని
నిత్యాగ్నిహోత్రసన్నిధినుండు వారలు
ధూమ్రపానాగ్ని సంతుష్టులైరి
త్రైలోక్యగురువులై రాణమించెడివారు
గురుమంత్రమునుదామె మరపుఁగొనిరి
అఖిలవేదార్థ విద్యావిభూషితులిప్డు
వేదనామమున కవేద్యులైరి
గీ పరహితార్థ సంపాదనా పరులునేఁడు
స్వార్థసిద్ధ్యైక కార్యతత్పరులునైరి
"ఆత్మవత్సర్వ భూతాని" యనెడివారు
జనులఁ బీడింపసమకట్టి రనుదినంబు. ౧

సీ ప్రజల దుష్టులనుండి రక్షించువీరులు
వారినిఁబీడించు వారలైరి
అరిరాజ బృంద సంహరణాభిలాషులు
పందలై మూలలఁ బడిరినేఁడు
రాజ్యనిర్మాణ దోర్బలమండితాగ్రణుల్
పరుల యేల్బడికిలోఁ బడిరినేఁడు
నిరతస్వరాజ్య సంస్కరణాభిలాషులు
దాసులై బ్రదికిరి దర్పముడిగి
దిక్తటవ్యాప్త పౌరుషాధిక్యులిపుడు
సహజభీరుత్వ బోధనాచార్యులైరి
ఆత్మ బలిదానమునకుముం దంజవేయు
వారు ప్రాణభీతిని తలల్ వంచినారు. ౨

౨౭౨

దేశమాత

శ్రీమతి వి. లక్ష్మీదేవమ్మ గారు

సీ. ఎండిన మోడులే చిగురులొత్తగ గీతి
కంఠబాడరేల త్యాగయ్యపగిది
శతవృద్ధుడైన మేన్ జలదరింపఁగఁ గైతఁ
గావింపరేల తిక్కన్న భాతి
డీకొన్నజముడైన డీలువోననిఁజేయ
రదయేల కృష్ణరాయలనఁబోలి
కృతులందివేగసత్కీర్తినిఁ గొనరేల
అరఘునాథ రాయలవిధాన
గీ. ప్రాజ్యసామ్రాజ్య కార్య చక్రంబుఁద్రిప్ప
మంత్రమొనరుపరేల తిమ్మరసురీతి
కోటికోరఁడైన నేఁటి నీకొడుకులందు
దివ్యవిఖ్యాతగుణజాత దేశమాత. ౧

గీ. ఆయురారోగ్య సంపద లతిశయిల్ల
నైహికాముష్మికంబుల కాటపట్టు
పరమకల్యాణ గుణపూత భరతమాత
మమ్ముఁ బునరుద్ధరింపఁగా నమ్మికొలుతు. ౨

గీ. వీరధర్మంబు దివికేగి విశ్రమించె
బ్రహ్మతేజంబుడస్సి విశ్రాంతిఁగనియె
భారతీయులు దౌర్భాగ్య పరతగనిరి
తిరిగి మమ్ముద్ధరింపుమో దేశమాత. 3

౨౭౩
విద్యార్థి

శ్రీ నిర్మల శంకరశాస్త్రి గారు

మ. మహనీయంబగు నాంధ్రదేశమున జన్మంబొందినావిప్డు నీ
గృహభాషన్ ప్రథమంబుగాఁ జదువుటే కృత్యంబుగా నెంచి స
త్స్పృహ వాసంబున మాతృసేవకయి నీ సర్వస్వమర్పించి య
స్పృహమీ సత్కృషికై కడంగుమిఁక విద్యార్థీ! శుభాభ్యర్థివై. ౧
మ. అకలంకంబు త్రిలింగభాషకును సామ్యంబెంచు లేదందు వ్యా
పకముం జేయుటకై యవశ్యవిధిగాఁ బాండిత్యమున్ బూని తా
వకదృష్టాంతము చేత నాంధ్రులను గర్వంబొందఁగాఁ జేసి పా
యక లోకంబును నుద్ధరింపుమిఁక విద్యార్థీ! శుభాభ్యర్థివై ౨
మ. ధనమార్జించుటకే కదా ప్రియతమాంధ్రంబున్ విసర్జించి యీ
దినమందన్యులభాషలం జదువ నెంతేని విజృంభించిరిం
కను నిక్కాలము నిల్వనేరదు సుమీ కళ్యాణవిద్యార్థికై
యనుమానింపకు మాతృభాష యిది విద్యార్థీ! శుభాభ్యర్థివై. ౩

౨౭౪
నిరుద్యోగ రాక్షసి

శ్రీ క. హే. సత్యనారాయణరావు గారు

చ. అడిగిన వాంఛితార్థము లొసంగెడి నిర్జరధేను కైవడిన్
జడియక పెక్కుదేశముల వారలకన్నము నిచ్చు వృత్తులన్
దడయక కూర్చు నీ భరత ఖండమునందు నపాంపతిన్ వడిన్
భోడమిన ఘోరహాలహల మో! యనఁబుట్టితి వేలరాక్షసీ. ౧
శా. క్షోణీజాతలతాదిసస్యగణముల్ సంపూర్ణవర్షంబుచే
నానాశోభల నొందఁజేయునదియా ధారాధరస్తోమముల్
నానావస్తులఁ బెట్టు వాయుకరణిన్ సంపాదనేచ్ఛాములన్
నానారీతులఁ బాడొనర్పఁదగునే? వ్యాపారశూన్యత్వమా. ౨

౨౭౪

దంపతుల కాశీస్సు

శ్రీ రేమిడిచర్ల వేంకట కృష్ణారావు గారు

తే. గీ. అవిరళప్రేమవాహినులందు మీర
లైక్యతను నీదుకొంచు రాయంచలట్లు
ప్రేమరాజ్యాధికారిచే వినుతినొంద
వలయు సత్కీర్తి ఘటియింప వలయునుండు. ౧

సీ. ఆర్యభావంబుల కనుగుణ్యముగనుండు
భావంబుతో వరలుమయ్య
అగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన ముగుదపైఁ
బ్రేమదృష్టిని గురిపించుమయ్య
పేదసాదలకుక్షి వేదనల్ తెగటార్చి
చిత్తమలరఁ బోషింపుమయ్య
సద్విద్యనేర్చి, విజ్ఞానార్జనముచేసి
సవినయమును నిల జాటుమయ్య

గీ. ఏగుణగ్రహణంబున నీవుజగతిఁ
గీర్తిసంపదనందగా నేర్తు వట్టి
సుగుణగ్రహణంబుచేదానిఁ జూఱఁగొనఁగ
హితవునీకిది మదిని నూహింపుమయ్య. ౨

గీ. ప్రేమతత్వస్రవంతులు వెల్లువలయి
పారఁ గృషిసల్పినట్టి రాధారమణుఁడు
నవవధూవరులగు మీకనవరతము
నాయువొసఁగుచు దీవన లంపుఁగాత. 3

౨౭౬

పారతంత్ర్యము

శ్రీ గవ్వా జానకిరామ రెడ్డి గారు

మ. ధర స్వాతంత్ర్యమె స్వర్గతుల్యమను తత్త్వజ్ఞాన లేశంబు లో
నరయఁజాలని మందబుద్ధులిటు లాహా! మాదృశుల్ విత్తలో
భరతిఁ తుచ్ఛసుఖానురక్తి నిజ యావచ్ఛక్తులఁ రిత్తవోఁ
బరతంత్రంబున బద్ధులౌదు రిది యే ప్రారబ్ధ కర్మంబొకో. ౧

సీ. స్వర్గమ్మునకుమించు సమ్మోద మొనరించు
జన్మభూమిని బరస్థలముఁ జేసి
కని పెంచి కఱపిన జననీ జనకుల శు
శ్రూషా పరత్వంబు సున్న చేసి
పిన్ననాఁటనుగోలె ప్రీతిఁ బోషించిన
పోషకావళి మేలు బూదిచేసి
తమశుభాశుభములన్మమతఁ బాల్గొనువట్టి
బంధుసంతతిఁ జూడఁ బ్రాలుమాలి

గీ. నిజ సహోదరబృందమ్ము నెచ్చెలులను
సతి సుతాదులవిడిచి దుశ్శాంతిగుంది
ఐహికాముష్మిక సుఖంబులందుఁ జెడుచు
దుర్విధిం జెందుచుందు రుద్యోగవశత. ౨

మ. వ్యవసాయంబుననో వణిక్సరణి నేవ్యాపారమందో స్వశ
క్తి వశంబౌ మఱియే క్రియాకళలనో! ధీపారగుండై దృఢా
ధ్యవసాయాత్మక వృత్తిఁ బూని విలసద్ధర్మార్థ కాముండునై
యవనిన్ జీవితకాలయాత్ర నడుపన్యాయ్యంబు మోక్షార్థికిన్. ౩

౧౮౭

హరిజన దీనాలాపములు

శ్రీ పొన్నలగడ్డ హనుమంతరెడ్డి గారు

సీ. పుట్టినప్పటినుండి వెట్టిచాకిరిఁ జేయ
శారీర బలమెల్ల సమసిపోయెఁ
కులకాంత పగలెల్లఁ గూలిఁ జేసినఁగాని
యొక్కపూటకె తిండి చిక్కదాయెఁ
గొడుకు గష్టించియుఁ గొలువుఁ జేసినఁగాని
కట్టుటకై గుడ్డ కరవువచ్చె
ఋణదాతలెల్లరు ఋణములు రెట్టించి
యన్యాయముగఁ జేల నాచికొనిరి
కటకటా జీవనముఁ జేయఁ గష్టమయ్యె
నెవరికేనియు మామీఁద నెనరులేదు
బ్రతుకఁ దెఱవును జూపియు భద్రముగను
దీనులగు మమ్ముఁ బ్రోవవే దేవదేవ.

౧౮౮

పరితాపము

శ్రీ ఊటుకూరు సూర్యనారాయణరావు గారు

శా. నిర్భీత ప్రతిమాన పౌరుషులనన్ నిర్దిష్టులౌవారలే
దుర్భావంబుల నీచజాతి వలలన్ దూరన్ వినాథాంగనా
గర్భంబుల్ వెలిఁ జేసి సంఘములచే గష్టింపఁగాఁ జేయు నీ
దౌర్భాగ్యంబెటునుండి తారసిలెనో ధర్మంబు వమ్మైచనన్.
మ. తుదకాలంబున దుష్టదానవుల శక్తుల్ వాపి సద్భక్తులా
పదలన్ బొందక యుండునట్లుగ నొనర్పం జాలు పద్మాక్షుఁ డి
య్యెదనన్ హైందవజాతి శీలములు నిర్యాణంబు గాకుండఁ గా
చి దయన్ సాయమొనర్చి ప్రోచుతనినన్ శ్రీఘంబె మాతామణీ.

౨౭౯
స్త్రీ విద్య
శ్రీ పులిగోటి ఆనందమాంబ గారు

గీ. విద్యయన్నను స్త్రీలకు వెగటుగల్గ
వనితలజ్ఞానులగుచును వాడుకొనుట
యబ్బురంబేమి దీపంబునవలఁద్రోయ
నున్నయింటిలోఁ జీకటి యుండకున్నె. ౧

ఉ. కాంతలు మాతృభాషపయి గౌరవముంచక నన్యభాష న
శ్రాంతము నేర్చినంతటను సారములేదిక గొప్పదైన శ్రీ
మంతముగల్గి యున్నదని మంగళసూత్రముఁ బారవైచి య
త్యంత సుభూషణంబులను దాల్చినరీతిని యెంచిచూడఁగన్. ౨

౨౮౦
బాలవితంతువు
శ్రీ తిరువాయిపేట రంగకవి గారు

సీ. తమ్ముపాలించు నాత్మజులపైఁగల ప్రేమ
కన్న బాలికలపై సున్నటంద్రు
ఆత్మజుల్తా కాంతలైపునర్లగ్నముల్
జేయుటే యొప్పని చేయుచుంద్రు
బాలవితంతువై పసుపు కుంకుమలేక
ముంగిటనున్నను ముదమటంద్రు
మరుపెండ్లి తంద్రు తామగవారలకె కాని
స్త్రీకిలేదను మాట స్థిరమటంద్రు
గీ. ధర్మశాస్త్రప్రమాణము ల్త్రాచిదోచి
బాల్యవివాహములు చేసి భంగపఱచి
విధవలనుజేసి దుష్క్రియా విధమురోసి
నేలుగానుంద్రు జనకులిక్కాలమునను.

౨౫౧

భవ్యమతులార!

శ్రీ పులిజాల వేంకట రంగారావు గారు

సీ. వీర్యసంపదచేత వెలుఁగొందవలెనన్న
బాల్యవివాహముల్ వదలవలయు
మతభేదములుమాని మతికెక్కవలెనన్న
వెఱ్ఱివిశ్వాసముల్ వీడవలయు
భ్రూణహత్యాదులఁ బోఁద్రోలవలెనన్న
విధవలపెండ్లి గావింపవలయు
అనుకూలదాంపత్య మమరంగవలెనన్న
వరశుల్కములరోసి ప్రబలవలయు
తే. గీ. బలము తేజంబు వృద్ధిగాపలయునని
దురితభోగములందుండి తొలఁగవలయు
మనము కావింపఁదగు ప్రయత్నమనయమిది
భవ్యమతులార భారతవాసులార. ౧

శా. ఈరాజ్యంబు సమస్తముఁ మనది నేఁడిద్దానిఁబాలించునా
రారాజేంద్రుఁడు నెల్లవారలకు సర్వక్షేమముల్ గూర్చుచుఁ
దారిద్ర్యంబడఁగింపఁ బూనుకొనె మీ త్యాగంబుఁజూపించి దే
శారాధ్యైకహితంబు సేయఁదగు నైజామాంధ్రులారా యికన్. ౨

౨౮౨

రైతులార

శ్రీ అరిగె రామస్వామి గారు

సీ. మాలమాద్గు లన్యమతములఁ జేరిరి
ఢేడ్ చమారటంచు దిట్టుకతన
దేశమతము దిక్కు ఢేడ్ చమార్లే కదా
రక్తబంధులార రైతులార. ౧
గీ. హిందుమతము జీవహింసను నొవ్వదు
మాలమాద్గులన్న మండిపడును
దనను హింసఁ జేయఁ దగసలాములఁ జేయు
రక్తబంధులార రైతులార. ౨

౨౮౩

కలిరాజు

శ్రీ కె. సీతాపిరాట్టమ్మ గారు

సీ. యజ్ఞయాగాది నిత్యాగ్నిహోత్రము లెల్లఁ
జుట్టబీడీలలోఁ జుట్టఁబడియె
వేదపురాణముల్ విపరీతములటంచు
నందఱి భావంబు లమరియుండె
భక్తివిజ్ఞానముల్ పరిపూర్ణమై తలన్
గ్రాపుహాపంబుతోఁ గ్రాలుచుండె
నేయుంటు పైఁజూడ నింగ్లీషుభాషలోఁ
బేర్లనుజెక్కించి పెద్దలైరి
గీ. యాడువారలు మగవారలందఱెల్ల
నొక్కసీమంతమున నైక్యమొందిరిపుడు
సెప్పఁగాలేము నీయొక్క గొప్పఁదనము
లార! కలిరాజ నీమహిమాద్భుతంబు.

౨౫౮
ఆంధ్రపుత్ర

శ్రీ వడగం రాజేశ్వరరావు గారు

స్వీయదేశము నందుండి చిద్విలాస
మొసఁగువస్త్రములఁ వీడి వేర్వసనమునకుఁ
జేతులఁ జాచు టెంతయు సిగ్గటంచు
నరయ లేకున్న బ్రతుకేల? ఆంధ్రపుత్ర! ౧
తనువునఁ బికిలాంగుఁ డుద్భవమునొందె
నేని, స్వప్రేమనిలువదా వానిపైన
నటుల నీదేశవస్త్రము నాదరించి
ముతకదైనను దాల్చుటే ముఖ్యమంచు
నరయలేకున్న బ్రతుకేల? ఆంధ్రపుత్ర! ౨

౨౫౯
రాష్ట్రప్రేమ

శ్రీ మొలుగు నరసింహాచార్యులు గారు

శ్లో. సర్వంబ్రహ్మాత్మ్యవగత మిదంవేదమూలప్రమాణాత్
తస్మాత్పూజ్యంసుకవిరితి యద్వాక్య మత్యంతపూజ్యం
యేనాత్యర్థంసుకవిజనతాపూజ్య పద్యాపదాన
శ్రేత్రూసిద్ధిస్సుజనవితతేస్సాధితా భూదపూర్వా. ౧
నైజాంరాష్ట్రే సుజనభరితే సర్వసంపత్సమృద్ధే
సంపన్నత్వాత్కవికులతతి స్సామ్యవృత్తిస్సదాభూత్
కాలేనేత్థంవచనకళయా తాడితాతీవకష్టా
మానంవ్యక్తాభవదపగతం మానినాం మానమూలం. ౨
సత్యేశస్యాదఖిలచిదచిత్స్వప్రవృత్తి ప్రవృత్తః
సర్వాత్మానస్స్వపరసదృశజ్ఞాన సంపాదకాస్స్యుః
సర్వంభోగ్యం ప్రకృతిజమిదం సత్వదంస్యాత్స్వకాలే
నైజాంరాష్ట్రే భవతు సతతం సత్కవీనాంసమృద్ధిః. ౩

౨౫౬

నిజాంరాష్ట్రవిజయము

శ్రీ ఆచి వెంకటాచార్యులు గారు

శా. శ్రీ రంజిల్లెడు నాంధ్రరాజ్యముల వీక్షింపంగ స్వాతంత్ర్య వి
స్తారంబందున నైకమత్యమున విద్యా భాషలందున్మహా
సారంబై యిల నన్నిరాజ్యముల మించన్ జాలు సత్ప్రేమ యా
నీరాజ్యంబె యటంచుఁ బేరుఁగొనె నెంతేని ప్రభాశాలియై. ౧

ఉ. అందమున న్నిజాముప్రభు నాజ్ఞకులోబడి నైకమత్య సం
బంధముగల్గి రాజునక వారితకీర్తినిఁ గల్గఁజేసి యే
తొందరలేక సౌఖ్యములఁ దూఁగుచునున్న ప్రజావ్రజంబుతో
బాంధవమున్న మాదిరిగ భాసిలుచుండె నిజాము రాజ్యముల్.

౨౫౭

యువకులారా !

శ్రీ వట్టెము నరహరికవి గారు

సీ. చాళుక్యరాజుల శాసనాంగమ్ములు
భూగర్భమున నింకి పోవుచుండ
జీర్ణావశిష్టముల్ జినదేవళంబులు
పూర్వచిహ్నములఁ గోల్పోవుచుండ
ప్రాచీనసత్కావ్య పటలంబులాంధ్రుల
యిండ్లలోపల నంతరించుచుండ
పూర్వచరిత్రాంశములనుద్ధరింపఁగా
దేశీయులెవరు యత్నింపరైరి

గీ. మాతృభాషాభిమాన సంపన్నులైన
నాయకులుమార్గదర్శులై నడువరైరి
యువకమణులార మీరిఁక నూరకున్న
రాదుకీర్తింత నైజాము రాజ్యమునకు.

నిజాం రాష్ట్రీయ కవిజన ప్రబోధము

శ్రీ బి. విశ్వనాథశాస్త్రి గారు

చంపకమాల

సిరులకుఁ బాడిపంటలకుఁ జేరినవారి దరిద్రదోష సం
హారణముఁ జేయుదాతలగు నార్యులకుఁ ద్రవిడాంధ్ర సంస్కృతా
ది రుచిర సర్వభాషలకు ధీరులకుఁ రణవీరపాళికిన్
బరమదయాళులైన కవిపండిత మండలి కాశ్రమంబవై
గురుతర యజ్ఞకార్యములకుఁ జననస్థలివై విశేష శి
ల్పరచన చాతురీకులకు వాసమవై నట గాయకాళికిన్
శరణమవై సమస్తజన సంస్తుతిపాత్రమవై సమున్నత
స్థిరతర వైభవంబునఁ బ్రసిద్ధమవైన నిజాము రాష్ట్రమా
పొరపడి నీదుగర్భమున భూరికవీంద్రులు లేరటంచు నె
వ్వరో యరయంగలేక యొకవాక్యముఁ బల్కిన యంతమాత్రనే
దురపిలెదేల నీకరణిఁ దొందరఁజెందకుమమ్మ తావకో
దరభవు లెందరో కవు లుదారమతుల్ వివిధప్రబంధముల్
సరసముగాఁ దెలుంగునను సంస్కృతమందునుఁ గూర్పఁజాలునే
ర్పరులుగదమ్మ వీరి ప్రతిభాగతి భారతి భాతి నింతలో
మరచితో వారికున్నయనుమానముఁ మానుపఁబూనుమమ్మ బం
ధురరస పూరితోరుతర ధోరణులన్ బొలుపారువాకులన్
ద్వరపడి పత్రికాముఖమునం బ్రచురింపఁగదమ్మ సత్కవీం
ద్రరచిత సత్కథాపద సుధారస ధారల నొల్కుపల్కులన్
బరగెడు భవ్యకావ్యముల నవ్యవిధానము నోపిచూపఁగాఁ
దొరకొనుమింక నీకుఁ బ్రణుతుల్ వినుతుల్ పొనరింతుమమ్మరో.

9

నిజాం రాష్ట్ర పతనం

శ్రీ సింగిలి [illegible]శాస్త్రి గారు

శ్రీ వసం వెంకటనరసింహారావు గారు

[౨౭౩] శ్రీ అరిగె రామస్వామి గారు

శ్రీ

నిజాము రాష్ట్ర ఘనత

(శ్రీ తోపు వేంకటాచార్యులు గారు

శ్లో. సుందరముఖారవిన్దం సురుచిరనూలావిలోలకురువిన్దమ్
వన్దారుకజనబృన్దం వందేహం ధామగోపికానన్దమ్. ౧

సీ. తొగచెలికానిబల్ సొగసుమీరిన హాయల్
జిగిఁగల్గు నగుమొద్దు మొగమువాఁడు
మెఱుఁగుబంగరుచాయ మేనిసొంపువహించు
కలుముల జవరాలు గల్గువాఁడు
తెలిఁదమ్మిపూవురేకులనిగ్గుచెన్నారు
కన్నుల జగమేలు చున్నవాఁడు
తొలకరిమబ్బుతోఁ గలహించి జయమొందఁ
జాలు సొంపగు మేని డాలువాఁడు

గీ. సకలసామ్రాజ్య యుక్తమై సత్కవిత్వ
వచనరచనాధురీణ విద్వత్కవీశ
దివ్యజనభూషిత నిజాం స్వదేశమునకు
ఘనతనొసఁగుచు నిరతంబు మనుచుగాత. ౨

సీ. పటుకవిత్వాభ్యాస పారీణకవిరాజ
పటలసమాక్రాంత భవ్యపురము
ఆశ్రితజనరక్షణా సక్తమానస
సామంతభూపాల సంచయంబు
సంతతేజ్యాశీల సవనసాహాయ్యక
ధార్మికభూయిష్ఠ ధనికకులము
వేదవేదాంగాది వివిధశాస్త్రపురాణ
వాచనాశీల సుధీచయంబు

గీ. సంతతార్థికమానుష సంతతికిని
దినదినము జీవనంబిచ్చి తేజరిల్లు
మహిత నైజాము రాజ్యమిమ్మహి వెలుంగు
దీనికెనయగు దేశంబుఁ గానమెందు. 3

సీ. ఆస్థానసుకవీశ్వరాదరణముఁ జూడఁ
జలువత్రేనికైనన నలవికాదు
ఆశ్రాంత నిజవిప్ర విశ్రాణనముఁ జూడఁ
బలుకుల చెలికైనఁ బలుకరాదు
ఉపకారులకును బ్రత్యుపకారములుఁ జూడ
ధాతకైనవచింపఁ దరముగాదు
నిరతాన్నవితరణ నియమంబులేఁ జూడఁ
గడుబృహస్పతికైన నుడువరాదు

గీ. ఇట్టి సంస్థానములయందు దిట్టమైన
వసుమతీపాల జాలక మెసఁగుచుండుఁ
గాన నిర్దేశముననుండు మానవులకు
సంపదలునిండి యుండు నిలింపవినుత!

౨౬౦

నిజాముభూమి

శ్రీ టి. ధర్మయ్యాచార్యులు గారు

సీ. జీవనదులచేతఁ జెన్నారుచుండెడి
సస్యాఢ్యమైనట్టి చారువసతి
సోమనపోతన భీమకవ్యాదులు
పుట్టివర్ధిల్లిన పుణ్యభూమి
ప్రతిభఁగాంచినయట్టి ప్రభువరుండు స్వామ్న
ధీవరుఁ డేలెడి దివ్యభూమి
శిల్పచాతుర్యముఁ దెల్పు దేవాలయం
బులు మసీదులుగల్గి చెలఁగుభూమి

గీ. నిధులచే ధాన్యతతులచే నెగడుభూమి
వీరరాజన్యులనుగల్గి వెలయుభూమి
విజ్ఞులకు నాకరంబయి వివిధకళల
స్థానమైఖ్యాతిగాంచె నిజాముభూమి,

శ్రీకా.సి

ఆన్ధ్రజననీ పరిదేవనము

వేదకావ్య స్మృతితీర్థ సాహిత్యవిశారద న్యాయాచార్యపండిత
శ్రీ చిదిరెమఠము వీరభద్రశర్మ గారు

యా పణ్డితైశ్చ మునిభిః కవిభిర్మహద్భిః
జ్ఞాతా స్మ లోకవిదితా కృతిసారముక్త్యై
సాఽహం త్వదీయజనని పతితాఽస్వతన్త్రీ
దుస్సహ్యదుఃఖగలితేతి కుతోఽద్య పుత్రాః. ౧

పూర్వాన్ధ్ర ఏవ కవి రస్మిన్నిజాంగవిభాగే
జాతాదృశశ్చ కవి రప్యథ పశ్చిమాన్ధ్రీ
జ దివ్య ఆంధ్రః కవి రుజ్జ్వల ఇత్యబద్ధం
క్షుద్రాః సుతాః కిమథవా కలియాతుధానాః. ౨

శ్రుత్వాఽపి మాతృపరిదేవన మేత దుగ్రం
సంశేరతే విశదమాధ్యవశాదిమే చేత్
ఆన్ధ్రీయ దంభశరణా దల మస్య నూనం
వన్ధ్యాఽస్మి భూమివలయే వనితాఽహ మేకా. ౩

సీ. వేదశాస్త్రపురాణ విద్యావిలాసినై
తృప్తియొక్కింతేని దీర్చియెఱుఁగ
భవ్యవిశ్రుత మహాభారతీయుఁడనయి
గర్వము నిసుమంతేఁ గాంచియెఱుఁగ
భూసురవరకుల పుత్రరత్నంబునై
సత్కారకాంక్షతో సాగియెఱుఁగ
ననయంబు బ్రహ్మచర్యాశ్రమ సేవినై
స్వశిరమున్నతముగఁ జాచియెఱుఁగ

గీ. సకలసుఖహేతు సాహిత్యశాలినయ్యు
దుఃఖపావక కీలకుఁ దూలమగుట
భావ్యమాయని చింతాబ్ధిఁబడితపించి
పారతంత్ర్య కారణగీతిఁ బ్రస్తుతింతు. ౪

౨౯౨

రాష్ట్రాధిక్యత

శ్రీ పురాణం మల్లయ్య గారు

సీ. కానఁడా యష్టావధానముల్ సల్పి భూ
కాంతులతో మెప్పుఁగాంచుకవుల
నరయఁడా పెక్కు శతావధానములన
ర్గళముగా నొనరించు కవివరులను
నెఱుఁగఁడా సకల శాస్త్రేతిహాసాది సా
రాంశముల్ చవిగొన్న యమలమతుల
యోజింపఁడా ప్రబంధోత్తమంబుల రచి
యించినయట్టి కవీంద్రవితతి

గీ. నిట్టి పండితసత్తము లెందఱో ని
జాము రాష్ట్రంబునందు నెసంగుచుండఁ
గవులు లేరన్న యతని వాగ్గరిమ నెంచ
సంధుఁడు జగంబు లేదని యనుటగాదె. ౧

సీ. ఆంధ్రగీర్వాణ విద్యావిశేషములచేఁ
గణుతికెక్కిన సుధీమణులుగలరు
జ్యోతిషప్రముఖ శాస్త్రోత్తమవేత్త లై
చతురత మెలఁగు పండితులు గలరు
సకలప్రబంధనాటక శతకంబులఁ
గృతులొసంగిన కవితతులుగలరు
కమనీయసంగీత కలితబోధకులైన
గానవిద్యాధిక ఘనులుగలర

గీ. టెందు లేగాదు గద్వాలయందె వినుఁడి
యిట్టి విద్యాధికులను పోషించునట్టి
యాదిలక్ష్మి మహారాణి ననవరతము
కేశవస్వామి కరుణ రక్షించుగాత. ౨

౨౬౩

నిజాంరాష్ట్ర జనప్రశంస

శ్రీ ముత్యంపేట సాంబయ్య గారు

చ. ధనికత దాతృభావము బుధత్వము సత్కవితారసజ్ఞతల్
కనివిని యున్న యొక్కయెడఁ గల్గినవాఁడొకరుండె ధాత్రి నొ
ప్పునుగద తాదృశోరుగుణ పూజ్యతనిచ్చటి వారలెందఱో
తనరుదు రీనిజాముజన దర్పగుణంబు వచింపశక్యమే. ౧

శా. ఆజన్మంబు శివార్చనావిమల సద్వ్యాపార ధౌరేయులై
భ్రాజత్సర్వకళా నిరంకుశమహా పాండిత్యచాతుర్యులై
సౌజన్యాన్వితులై యగర్వితమతిన్ జానొందువారౌర యీ
నైజాంరాష్ట్ర జనప్రభావముల నెన్నన్ దక్షుఁ డెవ్వాఁడిలన్. ౨

ఉ. న్యాయ ధనార్జనాపరు లయాచితశీలురు పుణ్యకార్య పా
రాయణు లన్యదూషణ పరాఙ్ముఖు లాస్తికతావలంబకుల్
గేయచరిత్రు లంచిత సుకీర్తు లకల్మషు లీ నిజాము రా
ష్ట్రీయు లనిందితుల్గద విచిత్రముఁగాదె యవిద్యులన్నచోన్. ౩

ఉ. పండితవర్యులార ప్రతిభాయుతులార కవీశులార మీ
పాండితి యున్నవిత్వమును బాగుగఁదెల్పి సమస్త సత్కవి
ప్పండిత మండలీహృదయ పంకజముల్ వికసింపఁజేసి యు
ద్దండ భవద్యశోమల సుధాంశుమరీచికలీ నిజాము రా
ణ్మండలి నిండఁజేయుఁడు నమస్కృతులన్విరచింతు మీకిటన్. ౪

౨౯౮

హనుమకొండ

శ్రీ దేవంభట్ల సత్యనారాయణశాస్త్రి గారు

సీ. ఏసీమ కవివరా వాసమై వాణీ వి
హారస్థలంబను యశముఁగాంచె
నేరాజ్యరమగాంచె రారాజతుల్య ధ
నాఢ్యుల కాకరంబను బ్రసిద్ధి
నేదేశమత్యంత ఋజుమార్గవర్తనల్
ప్రజలన్న కీర్తి నిరహింవహించె
లక్షింప శిల్పకళాకల్పనముల కాక
రంబయి నెగడిన రాజ్యమెద్ది
ఆ. యానిజాము రాష్ట్రమందుండు షోడశ
మండలాళికెల్ల మండనాయ
మాన మోరుగల్లు మండలంబందుని
హనుమకొండ రత్నమనగనొప్పు. ౧

౨౯౯

తెలంగానా

శ్రీ సి. ఇ. ఆండ్రూస్ గారు

గీ. వెలయుచున్నది దేశభాషలకు మిన్న
యాంధ్రభాషామతల్లి ప్రయాసమునక
ప్రబలుచున్నది తెనుఁగు కబ్బము చెలంగి
నివురుగప్పిన యనలమై కవులమదిని. ౧
గీ. ఓరుగంటి యగడ్తల నొరసి వేయు
స్తంభముల గుడిలోపల దవిలి శిథిల
శాసనములందు వేడి నిశ్వాసమిడుచు
బహుళవైచిత్ర్య శిల్పవైభవము వెలయు. ౨
గీ. సోమనాథ విద్యానాథ సుప్రసిద్ధ
కవివరేణ్య వాఙ్మయవిహార గములవిమల
గీతికా నినాదంపుఁబ్రభాతకిరణ
జాలమున దేలుచున్న నిజాము వెలయు ౩

౨౯౬

నిజాంరాష్ట్ర ప్రశంస

శ్రీ మామునూరు నాగభూషణరావు గారు

సీ. తొలుఁదొల్త జల్లు గంటలు మ్రోగ నాంధ్ర భా
షా సరస్వతి నాట్యమాడినట్టి
లలితశారద చంద్రికలు మల్లెనుడి తేనె
విశ్వమోహనకావ్య భిక్ష వెట్టి
కవికరీంద్రులకుఁ బ్రక్కన బల్లమైన బీ
దరికంబుతోఁ బ్రేమ నేర్పినట్టి
వివిధశిల్పకళా ప్రవీణులచాతుర్య
సృష్టులఁదనివొంది చెలఁగినట్టి
గీ. దేశమెయ్యదియందు మాదియునఁ లేదె
కాలవశమున నిక్కేరి గాని నేఁడు
మధురకవితా విలాస సామ్రాజ్యమందు
వీరలుదుఁగని కృషికులు గారె తొలుత. ౧

చ. అమలనిశాంతకాంతుల హాయల్ వెదజల్లునమూల్యరత్న రా
శులు నిజప్రభావ గుణసంగతమై భువినెల్లనిండు మో
దములొనఁగూర్ప వీలగు ప్రదర్శనపుర్ ప్రతిపత్తి లేమి మా
టుమడఁగవో సముద్రపు మడుంగుటగాధ తమోబిలంబులన్. ౨

౨౬౭

భాగ్యసంపూత

శ్రీ కన్నెకంటి సత్యనారాయణమూర్తి గారు

శా. ధీరోదారుఁడు రామచంద్రుఁడు జగద్విఖ్యాత చారిత్రుఁడో
కారుండో ముఖ లక్షణాఢ్యకవితా ఖండప్రతాపాయతో
దారత్వంబు నిజామురాష్ట్రనిజ భక్తశ్రేణికిన్ బ్రట్టినన్
భారంబౌకవికోటి నాస్తియను దుర్వాక్యౌఘముల్ ద్రుంచుచున్. ౧

సీ. సరసవిద్యాప్రౌఢి శారదాసింహాస
నంబునై జామురాజ్యంబనంగ
నకలంకవైభవంబలరు లక్ష్మినికే
తనములకునికి సంస్థానమనఁగ
భుజబల విఖ్యాత భూరిప్రతాప గాం
భీర్యులఁగాంచిన వీడనంగ
దానధర్మంబులఁ దనకెనలేదని
మురిపె మొందెడి కల్పతరువనంగ

గీ. నామమార్జించి దశదిశల్ విమలకాంతి
నింపు నీదృష్టిఁబరవ్రము నీకుజోత
లిడెదు కవికోటి యిచ్చలీ డేర్చుమమ్మ
భాగ్యసంపూత హైదరాబాదమాత. ౨

౨౬౮

నిజాం రాష్ట్రము

శ్రీ మందడి వేంకటకృష్ణకవి గారు కవిశరభ

సీ. గుణదోషములెఱింగి కొమరారుకబ్బముల్
చవులూర రచియించు కవిగణంబు
సదమలానప్రాస పదవిరాజద్గ్రంథ
రచనాప్రవీణులౌ ప్రాజ్ఞమణులు
పదపదంబున రసాస్వదపుఁబెంపొనరించి
కృతులరచించు బుధేంద్రచయము
నలుదెఱంగులకైత లలవడఁబసమీర
నవధానములుసేయు నార్యవరులు
గీ. నెలయు నాస్థానరాజముల్ గల నిజాము
రాష్ట్రమునఁ గవిలేఁడని వ్రాయనగునె
తెలుఁగునకు నిక్కమైన యీ దేశమందు
కవివరేణ్యులు పండితుల్ గలరు కలరు. ౧
సీ. కవితాలతాంగి సత్కారాళిమెసయదే
ప్రతివత్సరమున గద్వాలసభల
నాంధ్రభారతిమహానందమొందదే
ప్రతివత్సరము వనపర్తిసభల
పండితమండల ప్రాభవంబెసఁగదే
ప్రతివత్సరమున గోపాలుపేట
నాంధ్రసాహిత్యవిద్యావినోదములేదె
యాత్మకూర్పురిని ప్రత్యబ్దమందు
గీ. నిట్టియాస్థాన చయముల కింపుఁబెంపు
తేజమొసఁగిన నైజాము దేశమందుఁ
దెలుఁగునకు నిక్కమైన యీ దేశమందు
కవివరేణ్యులు పండితుల్ గలరు కలరు. ౨

౨౯౯
రాష్ట్రమాత
౨
శ్రీ గిరిధరరావు గారు

గీ. రాజితంబగు మానిజాంరాష్ట్రమందు
నక్కడక్కడ దేశభాషాభివృద్ధిఁ
గాంచఁగల్గెడి దివసముల్ గాననయ్యె
సాంధ్యగృహదీపికలు వెల్గుచందమునను. ౧

గీ. జీర్ణవస్త్రంబుతోడ సజీవమగుచుఁ
బుత్రగర్హితవైచాలఁ బొక్కుచకట
ఈనిజాంరాష్ట్రమందతి హీనమగుచు
దిరుగకుమురోత సీవింక దేశమాత.

శా. నీపుత్రుల్ బలవంతులాఢ్యులు మహానీతిజ్ఞులైనార లే
లోపంబున్నను దీర్పనేర్పరులు చాల్పన్ దుఃఖముల్ జెంది నా
పాపంబంచుఁదలంపఁబోకు జననీ భద్రంబు చేకూరు నీ
ప్రాపే మాకని నమ్మియుంటిమిఁక నీ భాగ్యంబు సామాన్యమే.

౩౦౦
మాత
శ్రీ ఆసూరి మరింగంటి శ్రీరంగాచార్యులు గారు

సీ. తల్లిరో నీపెద్ద తనయుఁ డుస్మానలీ
పాదుషాకారోగ్య ఫలము నొసఁగు
మాతరో నీప్రేమ మాన్యులౌ సౌజన్య
పండితాళికి శాస్త్ర పటిమ నొసఁగు
జననిరో సంగీత జాణలౌ గాయక
నిచయంబునకు శ్రావ్య నినద మొసఁగు
మమ్మరో యానంద మిమ్ము సత్కవులకుఁ
గమ్మనిపదసమూహమ్ము లొసఁగి

గీ. యిట్టులే నీదు పొట్టను బుట్టినట్టి
సుగుణసంపదఁగలిగిన సుతులకెప్పు
డాయురారోగ్య సంపదాద్యఖిల మొసఁగు
రత్నమయజాత నైజాము రాష్ట్రమాత.

10



౩౦౭

కవిత్వము

శ్రీ ఒద్దిరాజు సీతారామచంద్రరావు గారు

శా. ద్రాఘిష్ఠాసిత రుక్సముజ్జ్వల దదభ్రప్రావృడభ్రోద్భవ
వ్యాఘోష ప్రతిమాన కర్కశ రవ ప్రాధ్మాన నిధ్మాన శ
బ్దాఘోచ్చ్రాయ సమాన ఘూర్ణిత ధారోత్థాత బంహిష్ఠ ని
ర్ఘోషఘుష్టిమ కవిత్వ మొక్కకవి కూర్చున్ బ్రౌఢి దీపింపఁగన్. ౧

మ. లలితారావ లసచ్ఛలత్ప్రియకరోలంబావృతానూన మం
జులతాంతోపచిత ప్రతీత రసవస్తు స్వాదునీకాశ ని
శ్చలనుస్వాదు పదప్రయోగ మహిమా సందీపి తామేయ ని
స్తుల సారల్య కవిత్వ మొక్కకవి కూర్చున్ బ్రౌఢి దీపింపఁగన్. ౨

మ. తలపన్ బువ్వులనుండి జాల్వెడు నిద్రా తేనెలో ముంచు గ
డ్డలఁ బాల్మీగడ కండచక్కెరల జంటన్ పొత్తు పొత్తించు న
ట్టుల నిద్దంపుఁ దెరంగుమాటలిడి యుల్లోలంపు దిత్తిపి మె
చ్చుల చొక్కంపుఁ గవిత్వ మొక్కకవి కూర్చున్ బ్రౌఢి దీపింపఁగన్

మ. తులలేనట్టి ప్రకాశమాన మణిసందోహమ్ము నిద్దంపు గం
దళుకుం గేరు ప్రవాళపాళి నిడి ప్రోద్యత్తారహారంబు ని
చ్చలు చెల్వారఁగఁ గూర్చు భాతి పృథునిష్ఠన్ సంస్కృతాంధ్రంపుఁ గూ
ర్పులు సంధిల్లఁ గవిత్వ మొక్కకవి కూర్చున్ బ్రౌఢి దీపింపఁగన్.

మ. యతి సంబంధము ప్రాసమైత్రి పద వాక్యన్యాసపుం గట్టు సం
తత ధారాపరిశుద్ధి నేమ ముచితత్వజ్ఞాన సంబంధ సం
గతులన్ బిట్టు నిరాకరించి నిజకాంతిపూర్తి సంధిల్లఁ బ్ర
స్తుత మందారఁ గవిత్వ మొక్కకవి కూర్చున్ బ్రౌఢి దీపింపఁగన్

౩౦౨

భారతి

శ్రీ బుక్కపట్టణము రామచంద్రకవి శతావధానిగారు

సీ. నివసించితివిగదా నిఖిలప్రసిద్ధులౌ
  గాళిదాసాది సత్కవులనోటఁ
బోషించితివిగదా భువనసంపూజ్యులౌ
  తిక్కనాదికకవి ధీరవరుల
ఆక్షించితివిగదా యార్యసంస్తుత్యమై
  యలరారునట్టి మహాతిశయము
స్థాపించితివిగదా శరణాగతావన
  బిరుదాంకమును గృపావీక్షణమున
గీ. వసుధ నీసరివేల్పు లెవ్వరును లేరు
భక్తులకుఁ గల్పకంబవై బరగినావు
సర్వదా నిన్ను సేవింతు స్వాంతమందు
తల్లి నమ్మలుమో శారదామతల్లి. ౧

సీ. నీదయనే కదా నిఖిలజనంబులు
  విద్యావిహారులై వెలయుచుంట
నిఁగొల్చియే కదా నిశ్చలస్వాంతులై
  ఘనులెల్ల మోక్షమార్గంబుఁ గనుట
నీకటాక్షముచేతనే గదా ప్రజలెల్ల
  దారిద్ర్యమును బాసి ధన్యులగుట
నీయాశ్రయంబుననే కదా ప్రజలెల్ల
  రాజాధిరాజ గౌరవముఁ గనుట
గీ. దలఁప నీపాదపద్మ సంస్తవము భవ్య
ములనుఁ గూర్పఁగ మూలమై యలరుగాదె
పాకశాసనవినుతే లోకైకమాత
భవ్యతరకీరవాణి యో బ్రహ్మరాణి ౨

౩౦౩

భావకవి

శ్రీ పత్రి విశ్వేశ్వరశాస్త్రి గారు

ఉ. చల్లనిరాజుగల్గఁగ నశక్తుఁడు శుద్ధజడాత్ముఁడంచు న
ల్లల్లనఁగొండ పాల్పఱచితార యిరాఫుఁడవైననీవు మ
త్రిల్లవా? తెల్లవారెనిటు తెల్వితిరంబని యెంచదేల? నేఁ
డెల్లిత్వదీయ శత్రులుపయింబడి రాఁగశిలాయుఁగాఁ గవీ!

మ. కనుదోయింకనివార సర్వసుమనః కల్యాణముల్ సూచి యో
ర్వని దోషాచరపక్షపాతివి "స్వయంరాజాస్వయంమంత్రి" వా
ట నిరాధారముగా బుధప్రముఖుఁడుండంగత్తె నిన్నిఁక నే
మనరాదాడినదాట పాడినదిపాటయ్యెన్ సెబాసో కవీ!

శా. స్వామిద్రోహముకాదొకో నెవియునక్షత్రోత్తముండంచు నెం
తోమన్నింపుచుఁ జేరఁజీరఁ గనమాత్యుండాటయే కాకరా
జైమిన్నందితి వీవుప్రేలిడ నెడంబైనన్ బడంబూనితో
రా! మాంసాశన మత్తచిత్తులకుఁ జెల్లాటంబులౌఁగాఁ గవీ!

ఉ. భార్గవుఁడౌటనేమి? నగువారినిఁగూర్చితి వందొకం డపా
మార్గరతుండు వేష్టకుఁడు మంచుఁడు పంగుఁడు కాలుఁడిట్టునై
సర్గికమిత్రవర్గకము సామిచరిత్రము మాఘ్యదోషనం
సర్గముఁ కేమనన్ శశవిషాణములయ్యె శుభంబులో కవీ!

చ. సురగురులోక బాంధవుల సూడొనరించితి వార్యవైరమేన్
గరమునననార్యసంగమము కన్నవరంబగుఁగానఁ జెల్లెఁబో
పరుసములాడినాఁడను నెపంబున నేమొనరించెదో మనో
హరముహితంబు నౌవచనమూరయ దుర్లభ మాఁగదా కవీ!

౩౦౮

కావ్యలక్ష్మి

కవికులతిలక సాహిత్యకల్పద్రుమ
శ్రీ తెలికపల్లి రామచంద్రశాస్త్రి గారు

శ్లో. సులలితపదసమ్పచ్ఛోభినీ కామినీవా
నవరసపరిపూర్ణా జాహ్నవీవ ప్రసన్నా
కిమపి వశదయన్తి మఞ్జులాచారతత్త్వం
రసికహృదయ మాన్యా వర్ధతాం కావ్యలక్ష్మీః. ౧

నవసరసకథాభిర్నన్దయన్తి ప్రసన్నా
సపిమధురకలానాం సారమావేదయన్తి
హృదయహరమపూర్వం శిల్పమాలోకయన్తి
సకలసుజనలాభ్యై వర్ధతాం కావ్యలక్ష్మీః. ౨

అతులవిమలవృత్తిఖ్యావ నాత్మజ్ఞితానాం
హృదయ సరసిజే భృశ్ప్రర్పయన్తి వికాసమ్
పరమపురషకారం వ్యంజయన్త్యార్ధిదేశే
కవితిలకకుమారీ వర్ధతాం కావ్యలక్ష్మీః. ౩

అతులవిమలవృత్తా పూర్ణమాధుర్యసమ్పత్
ప్రకృతిరశపరాసానవ్య నవ్యావతారా
జగతినిజమహిమ్నః పౌరుషం శిక్షిపన్తి
ప్రకటితనవనీతిర్వర్ధతాం కావ్యలక్ష్మీః. ౪

నవనవనిజభావాకృష్టహృద్వృత్తిరక్షా
సపదికు జనవాదాన్కుర్వతీ భగ్నయత్నాన్
కవిపికకులకామాన్పూరయన్తి నికామం
సతతమిహజగత్యాంజీవభోః కావ్యలక్ష్మీ. ౫

౩౦౫

కవితాహంకారములు

శ్రీ శ్రీపెరుంబూదూరు వేంకట కృష్ణమాచార్యులు గారు

శ్లో. మధురామధురాలాపా మాధవపదపద్మమహామామధుపా
సురసరిదివధుతతాపా సుమనః కవితా విభాతి హతపాపా. ౧
నవరసభరితా కవితా నానాలంకారభూషితా చేతః
సుఖయతిసుఖయతి మిళితా వనితే వ్యాఖ్యాతవిఖ్యాతా. ౨
కవితాకల్పకవల్లి పల్లవితమై కన్పట్టు నద్దానికిన్
గవి తానే రసపుష్టిదోహదవిధిన్ గావింపఁ బెంపొందుచున్
భువి తావుల్ వెదఁజల్లఁ బుష్పవతియై భూరిష్టపాకంబులన్
జవులూరన్ రసికాగ్రణీజనమనస్సంతృప్తిఁ గావింపదే. ౩

మ. కనదుద్దామ కవిత్వమిద్ధరణిలోఁ గల్యాణసంతానమై
ఘనతామోదసులక్షణాజరయశః కారుణ్యధీచాతురీ
జనకంబై ధనధాన్యధన్యతమమై జైవాతృకంబై జగ
జ్జననీజాని కృపారసాంచితమునై శ్రావ్యంబుఁ గాకుండునే. ౪

శా. గీర్వాణాంధ్ర కవీంద్రులిద్ధరణిలోఁ గీర్త్యాత్ములై వారు దు
ర్గర్వాంధత్వముఁ జూపిరా తమకృతిన్ గారాబముం జూపిరా
గుర్వారాధనలేక బోధపడునా గూఢార్థతత్త్వంబు లే
యర్వాచీనుల గోలయేల కవితాహంకారహుంకారముల్. ౫

౩౦౬

స్థానకవిత

శ్రీ నల్లాని చక్రవర్తుల రంగాచార్యులు గారు

శ్లో. శ్రీమచ్ఛిష్టపదార్థకావ్యరచనా సంపాదితార్థాంతర
స్త్వర్గాలంకృతిభావపాకవిబుధ ప్రఖ్యాపనాఖ్యాయికాన్
కర్తుంకౌశలసాధనాయుత యుతాస్సంత్యత్రనాస్తీతిత
త్సర్వాంశ్శ్మశ్రులసక్తమాక్షికలిహః ప్రత్యర్థిభిర్గృహ్యతే. ౧

జాతంకావ్యకదంబ భూరుహబుధః ప్రోల్లాసనత్వాశ్రయం
సమ్యక్థ్సాన్యధికార్యపాశ్రయ వశాన్నైవాద్యవిద్యోతితం
తత్త్రామ్యంతుకదృష్టిధూర్వహావహ స్సద్యఃఫలం స్వాశ్రితా
శోద్ధారఃప్రభవంత్వితీహనునునో గృహ్ణంతుకాలాంతరే. ౨

లతాస్వస్థానాద్వ్యఫలతివిఫలత్వాన్యవికృతి
ర్భజత్యాకాలాంతాత్పురుషఘన సంస్థాపితవశాత్
తథావ్యాకాండాంతాత్ప్రసృతిరితిముహ్యంతిసతతం
నతన్మూలేచ్ఛేదే ప్రభవతి హి తత్కారణధియః. ౩

జాతివ్యక్తివిభిన్నవృత్తిఘనతాం జాత్యంతరాభ్యంతరే
ప్రఖ్యాతప్రబలప్రభావనిపుణాం కన్యాంకథంవిందతే
తద్వత్ప్రాక్తనజన్మజాత సుకవిత్వాఖ్యాన పారంపరీం
జానంతోఽపినసంతి మానససరః కాంతారకారండవత్. ౪

నగృహ్ణంతు నశోకంతు నానువిందంతు నిందకాః
నాపరోక్షే పరోక్షార్థే నాన్యఃకర్తాస్తిదేహినామ్. ౫

౩౦౭

కవిత

శ్రీ గోవిందుల కృష్ణమాచార్యులు గారు

శ్లో. సుదతీవ రతిప్రవర్ధనే కమలేవార్థచయప్రదాయినీ
విమలా సురనిమ్నగా యథా భవతీయం కవితామతల్లికా.
సుకవితావశగాయది సర్వదా వితనుతే తనుసౌఖ్యమివాబలా
నవశగా యది మారభవాం దశాం దిశతి జాగరతా కృశతాదికాం.

౩౦౮

ఆంధ్రము

శ్రీ సేనాపతి నరసింహాచార్యులు గారు

చ. ప్రకృతి జగంబునం దఖిల భాషలకెల్లను సంస్కృతంబు త
ద్వికృతియు నాంధ్రభాష కడు వీనులవిందగు దానికన్న ని
ర్వికృతిగ నున్న పైడిజన విశ్రుతకీర్తి దిగంతమొందినన్
సుకృతసుభూషణావళులఁ జూచిన సంతసమొందరే జనుల్. ౧

చ. శ్రుతితతి రూపధారిణివి సూతపరాశర మౌనివాఙ్మయా
శ్రితపదచారి వీవు బుధచిత్తవిహారివి సంస్కృతాంబ సం
తతమధురంబుఁ జిల్కు కవితా భుజయుగ్మము సంచలింప నీ
వతులితకీర్తిఁ గాంచవలె యాంధ్రజయధ్వజ ముద్ధరించినన్. ౨

చ. సదయహృదబ్జ సంస్కృతమ సర్వకళాంచితురాలవుండఁ ద్వ
త్పదయుగళాశ్రితాంధ్రకృతి పండితపామర రంజనీయమా
నదిహితమయ్యెఁ బార్వణసుధాకరునిన్ నుతియింపరెవ్వరున్
విదియనఁ బుట్టు చంద్రికకు వేయుజనంబులు మ్రొక్కకుందురే. ౩

౩౦౯

ఆంధ్రీ

శ్రీ పుల్లగుమ్మి వేంకటాచార్యులు గారు

మునిమానసకలహంసం జితకంసం నౌమి దేవతోత్తంసం
యాదవకులావతంసం కృష్ణం యువతీమృగీవితంసం తం. ౧
నైషికృపాళవికాత్వయి నైయోజ్యవినీతకాభవద్దానే
దేవస్వభావిమైషాయద్వ్యస్తకి భావభాయికాక్వవసేత్. ౨
సంస్కృతకవితే వృద్ధేశ్వజ్ఞాంధ్రీలసతి సుందరీ తేన
మోదస్వసద్భిరుక్తం పుత్రాదిచ్ఛేత్పరాభవం జనకః. ౩
శంభయితాహే యుద్ధే డింభయితాహే రఘోఃకులేసత్యే
పృథుభయితాహే శాంతౌ ఖరభయితాహే ప్రతాపే త్వాం. ౪
సంఖ్యాతీత గ్రంథాస్సంత్యము నాకిమితి నోవిశంకధ్వం
అన్యేషు శిశుషు సత్స్వపి నోపుత్రీయతి జనఃకిము వనితే. ౫
తత్కాంత్యంగారకావ్యచ్యుతనరనగరీ సర్వసంబుద్ధయఃక్వ
క్వాప్తానీక్షోణి పాలాఖిలవసతి వికల్పార్థజగ్ధిస్వరూపం
కింసూత్రం పాణినీయం పణధరపతినా క్లిబతాయేన చోక్తా
వక్తవ్యంసత్కవీంద్రైః పరమ కరుణయా వ్యాకృతౌ సంచరద్భిః. ౬

చ. వనజభవాదిజుష్టవరి భాషకు పూజనొనర్పరెవ్వరున్
మనుజవరేణ్యులందఱును మన్ననసాకు నొనర్చుచుండుగా
యనియతిగర్వహంకృతుల నాడి విజృంభణనొందకుండు మా
తెనుఁగుకవిత్వమా జనని దీవెనలందివెలుంగు మిద్ధరన్. ౭

11

సంఘర్షణ

౩౧౦

నీతి

శ్రీ తోగిటి రామబ్రహ్మాచార్యకవి గారు

సీ. దైవంబునెడ తల్లి దండ్రులయెడల స
        ద్భక్తిమెలంగెడు ప్రాజ్ఞుఁడెవ్వఁ
డేవేళ స్వార్థపరిత్యాగమొనరించి
        సంఘసేవనొనర్చు సాధువెవఁడు
శాంతవృత్తియుఁ దాల్మి సత్యవాఙ్నిరతియు
        సదభిమానముగల్గు సరసుఁడెవ్వఁ
డతిథిసత్కారంబు నాత్మరతియు పర
        స్తోత్రంబుసేయు సుధర్ముఁడెవ్వఁ
గీ. డొరులమనములనొప్పింప నొల్లఁడెవఁడు
మంచినడువడిగని సంతసించునెవ్వఁ
డెపుడు విజ్ఞానమునను జరించునెవఁడు
వాఁడెపో చూడ సత్కుల పావనుండు. ౧

సీ. తామెఱుంగనివెల్ల దప్పులంచనుబల్కు
        కుమతులకొలువులఁ గొలువరాదు
తమకేధనంబను తమకే శుభంబను
        కుక్షింభరులప్రాపుఁ గోరరాదు
అభివృద్ధిచర్యల నడ్డగింపుచు సంస్థఁ
        జెడఁజూచుభ్రష్టులఁ జేరరాదు
ప్రాజ్ఞులదూషింపఁ బాల్పడుచుండెడు
        దనుజతుల్యులనింతఁ దలపరాదు
గీ. ఎపు డసూయతగలిగి వర్తించునట్టి
యొరుల యౌన్నత్యముఁ గని యోర్వనట్టి
దేశకాలపాత్రంబులఁ దెలియనట్టి
మూర్ఖులగ్గాడి చరియింపఁ బూనరాదు. ౨

౩౧౧
వినుతి

శ్రీ భట్టర్ అనంతాచార్యులు గారు

ఉ. అబ్జధరుండు పౌత్రుఁడుగ నబ్జభవుండు కుమారుగావిలా
సాబ్జమెకీకిగాఁగ లసదబ్జధరుండె మగండుఁగాఁగ మే
లబ్జముచేతఁదాల్చి దరహాస జితాబ్జకమైన నీదు పా
దాబ్జములఁదలంతు హృదయాబ్జమునందున శ్రీరమాసతీ. ౧

ఉ. ద్రావిడభాషలోనిగమ ధర్మజనార్దన నామమేసదా
భావనఁజేసి పద్దెము లపారసహస్రములెల్ల చేతనో
జ్జీవనకై రచించిన విశేషకృపానిధి యాశరారిప
జ్జీవనజంబులఁగొలతు శ్రీవ పురాగత సిద్ధికైమదిన్. ౨

౩౧౨
రాజలింగ

శ్రీ ముదిగొండ మల్లనారాధ్యకవి గారు

సీ. బాణాసురుని గేహ బహిరంగణంబున
ఘనముగాఁగావలి గాయలేదె
పిట్టవ్వపెట్టిన పిట్టారగించియు
నెట్టితట్టలుమోసి యేలలేదె
గిలకలమారయ్య కేలనునివసించి
గులుకుచు నాట్యంబు సలుపలేదె
కిన్నెరబ్రహ్మయ్య పన్నుతిఁబిలువనీ
నిలయంబులలోనుండి పలుకలేదె

గీ. భక్తులడిగినవరములు ప్రకటితముగ
నిచ్చెదనటంచు బలుకవే యిచ్చచేత
నిట్టివాత్సల్య మెవరికి నెట్టులుండు
రమ్య వేములవాడ శ్రీరాజలింగ.

౩౧౩

మాతృప్రేమ

శ్రీ పంతం ఆంజనేయకవి గారు

చ. కొడుకొకవేళ దుష్టుఁడయి కూళలఁగూడి చరించివిద్యలన్
బడయక మూర్ఖపద్ధతిని బంధువుఁగేరుచుఁదండ్రిఁదిట్టి దుం
డుడుకుతనంబుఁజూపి బుధదూషణుఁడై వెసనుంటఁదండ్రి యా
బుడుతనిశాస్తిఁజేయుఁదలఁ పుణ్డలఁబెట్టినఁదల్లి యోర్చునే. ౧

ఉ. నందను ముద్దుమోము స్మరణంబుననిల్పుచుఁ జిత్తమందునా
నందముఁజెందుఁగాని నిజ నందను దుష్టచరిత్రకెంతయుఁ
గొందలమొందదెన్నఁ డనుకూలముఁగానిజపుత్రుమానసా
నందమునందఁజేయుఁగద నాతులకుండెడుప్రేమతోఁడయే
చందముఁబోల్పఁగాఁదగును జాలవుగా నెటువంటి వస్తువుల్. ౨

సీ. ఎండవేఁడిమికోర్వ కింటికినేతెంచు
కొడుకుచెమ్మటఁగొంగుఁ దుడుచుఁదల్లి
తుడిచియంతటఁగ్రాఁగు తోయముల్ వెసఁగూర్చి
మజ్జనమాడించి బొజ్జనిమురు
నిమిరి భోజనమిడి నియతిఁజెంతనుఁజేరి
యతులనీతులబోధ నమరఁజేయుఁ
జేసి తెచ్చినవిత్త మాసింపకనుఁబ్రీతిఁ
దనయపోషణలోన వినయపఱచుఁ

తే. బఱచి కంటిరెప్పనుబోలెఁ గాంచుఁగాంచి
వత్స! యీరీతిఁజనుమంచుఁ బ్రోత్సహించు
తల్లి కరుణకు మించిన ద్రవ్యమెద్ది
జననికెనయైన దైవంబు జగతిఁగలదె. ౩

౩౧౪

తలపోత

శ్రీ విక్రాల నరసింహాచార్యులు గారు

నెనరుంజిల్కుచు నింపునింపుచు మరుల్ నిండార నన్యోన్యమై
యనుకూలించిన యామిటారి ననుచెయ్యందింక నాకబ్బునే
గొనుకొన్నంతనె లీనమైమనసు బ్రహ్మనందమే నేనుగాఁ
గనుచుండు న్వాలిచెయ్యి లేవియు నెఱుంగంజాలకే యద్దిరా! ౧

పొగడపూదండ తావుల పొలుపుఁ దెలుపు
బిగువుపాలిండ్ల హత్తించి నగుమొగంబు
నాదు మెడచెంతఁ గదియించి నాతినన్నుఁ
గాఁగిటను జేర్చు భాగ్యంబు గలుఁగునొక్కొ. ౨

సీ. హృదయకుడ్యమునఁ జిత్రింపఁగాఁబడెనో యీ
తీరున హృదయమే తీర్చఁబడెనో
హృదయగోళమునందుఁ బొదిగింపఁబడియెనో
వజ్రలేపమున లోఁబరుపఁబడెనో
యభ్యంతరమున మూయంబడెనేమొ మ
న్మథుముల్కు లేనింట నాటఁబడెనో
చింతావళీతంతు సంతానజాల సం
భేదమందునఁ జిక్కు వేయఁబడెనో

గీ. లేక ప్రతిఫలించెనొ తాను లేకయెట్లు
ప్రతిఫలించును కావునఁ బాలునీళ్లుఁ
గలియుమాదిరిఁ బ్రేమసివఱపు మిగుల
నామనంబునఁ గలిసియున్నది నిజంబు. ౩

మ. కనుచోఁ గన్నులపండువై వలపులొల్కంజేయు లోకాన నుం
డినయానందములెల్లఁ జిత్తమునయందే ప్రోదిఁగావించుఁగా
మునిలీరానిలయాంగణమ్ము చెలినెమ్మోమద్దిరా! బాలచం
ద్రునిసారాంశమునొక్క మారుమట్టి కన్గొఁగల్గునో కల్గదో! ౪

౩౧౫

శ్రీయాదవాద్రీశ్వరా

శ్రీ బొమ్మినేని రాజరెడ్డి గారు

ఉ. శ్రీయదుశైలరాడ్గుహా నృసింహ త్రిలోకభయంకృతాస్య ల
క్ష్మీయుత వజ్రసన్నిభవిశేషలసన్నఖరప్రదీప్త దై
తేయకులేంద్ర దుర్విపిన తీక్ష్ణకరాళకుఠారధార శ్రీ
నాయక నాయఖండవృజినంబెడఁబాపవె యాదవాద్రిపా.

మ. కొడుకుల్ పెందుడుకుల్ స్వకాంతలహితోక్తుల్ బుద్బుదప్రాయముల్
కడఁజేర్పింగల సుట్టపక్కములు దొంగల్ వీరలిట్లాట యా
రడిసంసారపయోధి దాటుట కుపేంద్రా మోక్షదంబైన నీ
యడుఁగుందోయి సుభక్తినావనిఁకు దేవా యాదవాద్రీశ్వరా.

౩౧౬

కమలదళాక్షా

శ్రీ నేరెళ్ల నరసింహారామకవి గారు

క. చలిబువ్వఁ దినెడువాఁడు
న్పలుమరు నిద్రించువాఁడు పలుమాసిన బ
ట్టలుఁ గట్టువాఁడు సిరులన్
దలఁగుం దమ్మన్నపేట దళితనిశాటా! ౧

క. ధనముండి యిడనిలోభిన్
దనువుండియుఁ జక్రముద్రఁ దాల్పనిమూఢున్
నినుఁదలపని యాదుష్టున్
గనఁగూడదు దమ్మనపురి కమలదళాక్షా. ౨

౩౧౭

రాఘవా

శ్రీ డింగిరి నరసింహాచార్యులు గారు

శా. సుత్రామోపలరాజితాంగ సురసంస్తుత్యాంఘ్రి పంకేజ భూ
పుత్రీవల్లభ సారసప్రియకులోద్భాతేశ సర్వేశ త
త్సుత్రారాతిధనుర్విభంజన మునీశవ్రాతహృద్ధామ నీ
పౌత్రప్రజ్ఞలఁ బ్రస్తుతించుటకు నాశక్యంబె యోరాఘవా. ౧
వక్రంబించుకలేక న్యాయపథ సంచారుండవై నీవు భూ
చక్రంబేలుటమాని తాపసుఁడవై చాపంబుఁ జేఁబూని వీ
ర్యాక్రాంతాఖిలలోకశాత్రవనికాయంబెల్ల మాయించియా
శక్రస్థానము భక్తసంఘమును కౌసల్యాత్మజా ప్రోవవే. ౨
కర్ణాఽలంబితశాక పత్రములతో కైశోరరూపంబుతో
స్వర్ణాఽలంకృతభూషణావళులతో భ్రాతృద్వితీయంబుతో
పూర్ణేందుప్రతిమాననసన్ముఖముతో భూపుత్రికాంకంబుతో
స్వర్ణాంచన్మణిపీఠిపై వెలసి శ్వత్సందర్శనంబీగదే. ౩

౩౧౮

ప్రార్థన

శ్రీ మాడుగుల వేంకయ్య గారు

శా. శ్రీనారాయణ నాభిపద్మమునఁ దాజన్మించి యీసృష్టికిన్
దానే కర్తనటంచు బల్కునెడ వక్త్రింబంమఁ గూర్చుండి వీ
ణానాదంబును మీటుచున్ విభునకానందంబుఁ గల్గించువా
ణీ నాకుం గవితారసంబునిడి రాణించంగృపం బ్రోవవే.

౩౧౯

వానితోఁ జిత్రకారుఁడొకఁడు

శ్రీ చెరుకుపల్లి నరసింహ సిద్ధాంతి గారు

మగుడునడగాక విధివిరామంబులేక
యేది యెట్లగుచుండినయేనిఁ గనక
తనపనియె తానుగా నేమొ మునిఁగిపోయి
నటులుగా నేరికినిఁ దెలియంగఁబడక
పరచు కాలప్రవాహగర్భమున యందు
మొలచికతలఁ జూపి యంతనమునిఁగిపోవు
ననుపదార్థంబయేని బ్రహ్మాండమేని
కడచినదివచ్చునే యెంతకాలమునకు
స్రష్టకును శక్యమే పునస్సృష్టిసేయ
దానినిలఁద్రొక్కి జగముండుదాకకనుల
యెదుట నాడించునెఱజాణ యెవ్వఁడొక్కొ
అమృతమయమైన తనశిల్పమందునిలిపి
తనదుసృష్టికి తానె స్వతంత్రుఁడగుచుఁ
దానుచేపట్టియుండిన దానిఁగూడ
నమృతమయముగఁజేయు దివ్యాత్ముఁడనినఁ
గవియొకఁడు వానితోఁ జిత్రకారుఁడొకఁడు.

౩౨౦

కందగీతగర్భ చంపకమాల

శ్రీ ముదిగొండ సాంబశివకవి గారు

చ. పురహరధూర్జటీ వనజ భూసురపూజిత పాదపద్మ సుం
దరసుగుణాకరా భుజగనాయకకంకణ భూతనాథ శం
కర కరుణానిధీ గరళ కంధరమన్మథ గర్వభంగ తా
మరససుతాభవా కుధర మందిర తాపసకోటిపోషణా.

౩౨౧

చాటువులు

శ్రీ నంద్యాల అనంతరాఘవాచార్యులు గారు

శ్లో. కలశోదధికన్యాపదకమల రుహాలక్తలక్షితోరస్కం
కమలాపతిమనిశం మమకలయే కారుణ్యశేవధింమనసి. ౧
ఉత్సంగే వినివేశ్య చంద్రవదనా ముత్తుంగపీనస్తనీం
పద్మాం నేత్రపరాజితోత్పలసరోజాతాం జగన్మాతరం
ఉత్తుంగం శశికాంతిపీతమధునా లంకృత్యమధ్యేసభం
బాభాత్యాశ్రితవత్సలోగుణనిధి శ్శ్రీకేశవస్సంప్రతం. ౨
కోయుగ్యోద్రిసుతాకమంచతినరాః కస్యాంచరంత్యుత్సుకః
కోవామాసుజనార్దనఃకిమహరత్కా దేహాభూః కాసరః
క్వాస్తేకోబిసజో విరాజతిరవిర్యస్యాస్స్వభూఃకీదృశో
గౌరీశంభు వినాయకోదధిసుతాపంకేజజన్మార్చితః. ౩
కోమలకమలవిలోచనయుగలారాత్రావుపస్థితంకాన్తం
నసమాపశ్యద్వనితా మానసజనునర్మమానసాపిదృష్టం. ౪

౩౨౨

నుతి

శ్రీ కొండపాక నారాయణాచార్య కవిగారు

శా. ఓంకారాలయునిన్ జగజ్జరునిన్ వ్యోమాదిభూతాంగునిన్
సంకాశస్థితి లీనరూపుని సదా సచ్చిత్కళాభాసునిన్.
సంకల్పాదివికారశూన్యుని విలక్ష్యబ్రహ్మము న్నిర్గతా
హంకారాత్ముఁడనై స్మరించెదను సోహంసోహమంచతురున్. ౧
ఉ. భావమునందు నీదుపద భక్తివహించినధన్యులెల్లస
త్త్వావసునైరటంచు మును బ్రాజ్ఞులు దెల్ప గ్రహించి నిత్యసం
జీవుడవంచునమ్మి నుతిఁజేయుచునుంటి ననంతవేదసం
సేవిత నిశ్చలాత్మ దయఁజేసి నను న్దరిఁజేర్పరాగదే. ౨

౩౨౩

ఎలనాగ

శ్రీ గోవర్ధనం వేంకట నృసింహాచార్యులు గారు

సీ. కుటిలభారముతన కుంతలంబులయందు
కానివర్తనమునఁ గదియనీక
చపలభారముతన చారునేత్రములందు
కానిశీలంబునఁ గదియనీక
కఠినభారముతన గబ్బిగుబ్బలయందు
కాని నెమ్మనమునఁ గదియనీక
మంజుభావముతన మహితసద్గతియందు
కానిమెలుకువలందుఁ గదియనీక

గీ. తనరు పెంపొందు నిందు సుందరితటిల్ల
తావితానసముద్భవ స్థానశుభత
నూవితాన విసర్జిత నూత్నగంధ
కుసుమపటువల్లికా వల్లి కుముదవల్లి. ౧

ఉ. కారుమెరుంగుడాలు జిగి గ్రమ్మెడు వెన్నెలడాలు మేలిబం
గారపుడాలు మారువిరికైదువడాలొకచోటఁ గూర్చి శృం
గారరసంబుచే మెదపి కాంచనగర్భుఁడు సేసినట్టి యొ
య్యారపుఁ బొమ్మగాఁదనరె నాయెలనాగ విలాసవైఖరుల్. ౨

౩౨౪

కామిని

శ్రీ ఇ. పి. వేంకటరామకవి గారు

ఉ. భానుఁడులేని వాసరము భామినిలేని గృహంబు పుత్ర సం
తానములేని జన్మమును దానములేని ధనంబు శాంతముం
బూనఁగలేని యోగమును భూపతిలేని పురంబు మర్త్య స్వా
ధీనునిఁజేయలేని యువతీమణియేల పయోజసంభవా. ౧

ఉ. కంబును నేలు కంఠము పికంబునుఁ బోలు రవంబు పుండరీ
కంబును మీఱు నవ్వు కనకంబునుఁ దూఱు తనూవిభూతి నా
కంబును మించు మధ్యము శుకంబున నొంచు మృదూక్తి చక్ర వా
కంబును గేరు చన్గవలు కామిని సౌరు నుతింపశక్యమే. ౨

౩౨౫

సంప్రార్థనము

శ్రీ ముదిగొండ శంకరశాస్త్రి గారు

ఉ. దానజపాది సత్క్రియలఁ దన్పసమర్థుఁడగాను నిన్ను "సో
మేనయజేత" అంచు జనమేజయులీల వితానసంతతుల్
పూనికఁజేసి స్వర్గపుర భోగములందఁగ నిచ్చగింప ను
త్ధానభవత్పదంబుల సదాహృది నిల్పిభజింతు భక్తిచేఁ. ౧

శా. లావణ్యాంచిత భస్మదేహాళిఖులఁ లౌల్యాహిఁబోకార్చి వి
ద్యావైశద్యజలప్రదానమున హృత్తాపాగ్నిఁ జల్లార్చి జ్ఞే
యా వేదప్రతిపాదితా కృతిరతి ధ్యానేన యంచున్మనుల్
నీవిశ్వాకృతిఁజూచుచుంద్రు సతముం నిర్నిద్ర రక్షింపుమా. ౨

మ. స్తవనీయంబగు త్వచ్చరిత్రవితతిం సాంతంబుగాఁజూడ నో
ప విశాలంబగుటం భవద్గుణగణ ప్రాశస్త్యమెన్నంగ వే
ద విదుత్తుల్ పచరింపఁజాలవన మత్స్వల్పోక్తికిం శక్యమే
దివిషద్వర్గసమర్చితాంఘ్రియుగళా దేవా కటాక్షింపుమా. ౩

౩౨౬

వసంతుఁడు

శ్రీ చింతామణి నరసింహాచారి గారు

సీ. మత్తిలివర్తిలు మంజులకోకిల
          శుకముఖద్విజకుల సూక్తిపాళి
నైష్ఠికానుష్ఠేయ నవ్యసుస్వరశోభ
          నిగమపారాయణ నియతిఁదెలుప
మకరంద రసపాన మహిమ మేచుచుఱచి
          కావించునళివధూ రావములను
శృంగారరసపూర్ణ మంగళసంగీత
          భంగీ సమాఖ్యాతిఁ బయలుపరుప
గీ. చారువీరుద్గణాహ్వావే శ్యగణంబు
ప్రేరితంబయి యలమాత రిశ్వభరిత
సత్కళావేదిచేఁజేయ సాగె రమ్య
నృత్యకేళీవినోదంబు నేర్పుమెయిని.

సీ. పవమానవలనంబు వలన మర్మరములౌ
          తాళముల్ దూర్య వాదనము సేయఁ
జంచరీకాక్రాంతిఁ జరియించుమల్లికా
          వధువులు సుమలాజ వర్షముంప
వికచ నానాపుష్ప వితతినుండి స్రవించు
          మాధ్వీచూర్గము ధూళి మట్టువెట్ట
నమృతాయితాంబువు లలరునారికెడంబు
          లనఘ ప్రపాపాళి ననుకరింప
గీ. నిత్యసూరివిలోచన నిస్తులోరు
పర్వమగుచుండ వాహ్యాళి పరిఢవిల్ల
హస్తిశైలాధిపునినప్పు డాదరించెఁ
గంతుకూరిమి చెలి యావసంతుఁడెలమి.

౩౨౮

మిత్రస్మృతి

శ్రీ మాడపాటి హనుమంతరావు గారు

చ. ఫలములచేతఁ గొన్నిటిని; బల్లవసంతతిచేతఁ గొన్నిటిన్
సలలిత సౌఖ్యదాయియగు ఛాయనుగొన్నిటి; నేవిధాల నీ
యిలను ననేకజీవుల కహీనసుఖంబిడు వృక్షరాజమున్
బలువడి బీకివైచితె? తుఫాన! వినాశము చేసివైచితే? ౧

చ. నయగుణభూషణుండు; పర నారులకెల్లను సోదరుండు; ని
త్యయశుఁడనన్యలభ్యసముదారచరిత్రుఁడు; సాహసాత్ముఁడున్
దయకును సౌహృదంబున కుదాత్తనిదానుఁడు; సర్వసజ్జన
ప్రియుఁడగువాని నిట్లు విపరీతపుఁగాలమ! మ్రింగివైచితే. ౨

మ. స్వకుటుంబమ్మును రక్షసేయుటకె యీసర్వంబటంచున్దలం
చి, కడున్ స్వార్థపరాయణత్వమున నిశ్చింతాత్మతోనుండు, లు
బ్ధకులోత్తంసులు కానరారయిరె నీపాపంపుఁ గందోయికి
ట్లకటా! మృత్యువ! ఏమనంగఁదగు నీయంధత్వమాహాత్మ్యమున్.

మ. అమలస్వాంతత నెవ్వఁడాంధ్రసుకలా వ్యాప్త్యర్థమై సత్సమా
జములన్స్వజనోపయోగమునకై స్థాపించె; నెవ్వానికిన్
సముఁడే నాతఁడు గానఁగాఁబడుట దుస్సాధ్యంబౌ యవ్వానినా
మము నేడీగతి మాపికొంటివె? నిజామ్రాష్ట్రాంధ్ర భూభాగమా.

ఉ. పోమ్మిక; రంగరాయ! ఘన పుణ్యుల లోకమునందునుండ; నీ
సొమ్మగుఁగాక యెన్నఁడును శోకములేని మహత్సుఖంబు ముం
దమ్మలు నీగుణావళిని నాత్మసుతాళి కెఱుంగఁజేసి నే
మమ్మున వారినెప్పుడు సుమార్గమునన్నడపింత్రు గావుతన్. ౫

౩౭౫
అన్వేషణము

శ్రీ తూము రామదాసు గారు

సీ. అధికబింబఫలారుణాంశుమాలికఁ దెచ్చి
రదనావళికి ననురాగమీయ
స్వర్ణకుంభద్వయ సంకాశకుచభార
కంపమానావలగ్నంబు దనర
దరహాసజనిత జ్యోత్స్నామరీచులు సర్వ
దిక్కుల మునుకొని తెలివిసూప
శింజానమంజు మంజీరగర్భోద్భవ
రవములు సెవులపండువులు సేయ
గీ. సజ్జసౌరభ కౌతూహలావతీర్ణ
మత్తరోలంబతతి గరిమమునఁగుఱులు
ఫాలభాగంబుఁగప్పిన వామకరన
ఖరములఁదలరఁదోలునుఁ గారవమున.

౩౭౬
శ్రీరామచంద్రప్రభో

శ్రీ వటపురి వేంకటాచార్యులు గారు

శా. భూనాథోత్తమ వార్ధిబంధన లసద్భోగీశ పర్యంక య
జ్ఞానాంభోనిధి హవ్యవాహన విభాస్వత్కీర్తిధారేయ వి
జ్ఞానాపేత దశాస్యభంజన సదా శాంతాత్మ కంజాక్ష బ్ర
హ్మానందాబ్ధి విహార కంబుగళ దేవా రామచంద్రప్రభో. ౧
మ. పతిశాపంబున నాతి రాతిగతి దుర్వారోగ్రకాంతార మం
దతిశోషిల్లుచు వేలవర్షములు దుఃఖాక్రాంత చిత్తంబుతో
గతిలేకన్ బడియుండఁ జూచి మదిలోఁ గారుణ్యతన్ బూనుటల్
మతినూహింపగఁ జోద్యమున్ గలిగె దేవా రామచంద్రప్రభో. ౨

౩౩౦
రమణి
శ్రీ సయ్యదలీ గారు

సీ. కొమ్మయో యది పూలరెమ్మయో బంగారు
బొమ్మయో తోఁచె గందమ్ములకును
ఇంతియో వలరాజ దంతియో నతనిచే
బంతియో వింతనా స్వాంతమునకు
బోటియో రతనాల పేటియో యచ్చర
మేటియో కంటి వనవాటికందు
చానయో యమృతంపు సోనయో ముద్దుల
బానయో చెదరె నా మానసంబు
గీ. దానివయసు వయారంబు తళుకుబెళుకు
సోయగము ప్రౌఢతనమును సొరదినమర
నెట్లుచేసెనో విధిదీని కెనయుసాటి
కాంతగల్గునె కన ముజ్జగంబులందు.

౩౩౧
కృష్ణనుతి
శ్రీ గుడిపల్లి వేంకటరెడ్డి గారు

ఉ. సజ్జనసంతతిన్ గలుషసంఘము వాయ కళత్రపుత్ర భా
స్వజ్జన మోహలంపటత బారగదూరము శుద్ధతత్వమీ
వజ్జను జేరునంట మరి బ్రహ్మపథంబు లభించునంట నా
యొజ్జవు గూర్చుమట్టి సఖు నూర్జితశక్తి భజింతు మాధవా. ౧
ఉ. బాలరసాలపల్లవము భక్షణఁజేసెడి పక్షిజాతికిన్
మేలగు గాత్రమే కళ యమేయసుమావపు మచ్చెకంటికిన్
శీలమె సుందరంబుకళ సేగికి విద్య జదువున్న రూపునౌ
తాలిమి రూపు మానులకు ధర్మమె దాతకు రూపు మాధవా. ౨

౩౩౨
నృసింహస్తోత్రము

శ్రీమరింగంటి లక్ష్మణదేశికులుగారు

శ్లో. శ్రీమద్భాసురదేహకాంతివిజితప్రద్యోత నేందుప్రభం
కోపాగ్నిస్ఫుర దీక్షణాంచితకన జ్జ్వాలాయుతంసన్ముఖం
ప్రహ్లాదాస్యసరోజచిత్రకిరణం బహిఃర్ముఖానందదం
దేవాద్రిప్రభుమీశదాతృవినుతం లక్ష్మీనృసింహంభజే. ౧
లోకానాంభయదం హిరణ్యకశిపుం హత్వాసురాణాంసుఖం
యచ్ఛన్ సర్వదిగీశ్వరస్తుబహుధా సంస్తూయమానంసదా
భక్తానాంకుశలప్రదం రిపుహరం దాసౌఘకల్పద్రుమం
దేవాద్రిప్రభుమీశధాతృవినుతం లక్ష్మీనృసింహంభజే. ౨
గీర్వాణాధిపతిం మహాబలయుతం భీమాట్టహాసోన్నతం
క్షీరాంభోధిసుతామనోహర విహారప్రౌఢలీలాన్వితం
దివ్యాస్త్రక్షత దేవదానవచయం వేదాంతసూక్తిస్థితం
దేవాద్రిప్రభు మీశధాతృవినుతం లక్ష్మీనృసింహంభజే. ౩
మందారాతి వదాన్యతావిలసితం మాణిక్యదిగ్ధాంగదం
ముక్తాహారవిరాజితోరస మతిప్రాంచత్కిరీటంశిరం
సంగ్రామోజ్జ్వల శక్తిసంయుతచతుర్బాహుద్విషద్భీకరం
దేవాద్రిప్రభుమీశధాతృవినుతం లక్ష్మీనృసింహంభజే. ౪

౩౩౩
శివశాంకరి

(శ్రీ శ్రీధర కృష్ణశాస్త్రిలవారు

శ్లో. అతిభీషణ కటుభాషణ యమకింకరపటలీ
కృతతాడన పరిపీడన మరణాగతసమయే
ఉమయాసహ మమచేతసి యమశాసన నివస
శివశాంకరి శివశాంకరి హర మామక దురితం.

౩౩౪

స్తోత్రము

సాహిత్య శిరోమణి

శ్రీ తిరుమల బుక్కపట్టణం అణ్ణయాచార్యులు గారు

శ్లో. ఏకైకావిచినోతు కుంజమధునై వైకైకమస్తంగతే
త్వింహా వైంద్రమణిప్రభోనసులభ స్స్వాద్వల్లవీవల్లభః
ఇత్యుక్త్వాధృతి యోషిదాకృతిరమూ స్సంప్రేష్యకుంజాన్విశ
న్నైకైకాంచరమయ్య ముదాకలయతా ప్రేచ్ఛయాంసిభూయాంసివః
నిగమాంచలసంచారీ నిరతంసాత్రాజితీ మనోహారీ
పాయాద్దీనోద్ధారీ శౌరిర్వో నరకదనుజసంహారీ. ౧
ధరణీతనయేఽపనయే కరుణాం హి తేఽహి తే జగద్విత తేః
నరకేసురకేసరిణాంశరభే పరిభేదయతి జగతి ప్రితయామ్. ౩
భువనే విపత్త్యధీనే రాజకుమారీజనే చిరందూనే
ఊనే దివిషన్మానే మానేనయనేఽ శుభరసముచ్ఛ్రానే. ౪
సత్యాసుదత్యా సమమేత్య సత్యా
క్షిత్యాత్మజాతం సమరేనిపాత్య
రాజన్యకన్యా వృతధన్యమూర్తిః
పాయాదపాయాదవిగేయకీర్తిః. ౫

౩౩౫

నృసింహస్తుతి

శ్రీ దమూరి శీతారామానుజచార్యులు గారు

శ్లో. వైకుంఠేఽపివిహాయ భూతికలనాం శేషాద్రిసాన్వాశ్రితః
శ్రీశస్సద్గుణయాద్య భక్తనివహం సంరక్షితుం దీక్షితః
శ్రీమద్యాదగిరీంద్రసద్మనిమహాలక్ష్మీనృసింహోభవ
చ్ఛ్వేమఃకందరమందిరాకృతి రభూద్భ్రహ్మాద్యమర్త్యార్చితః. ౧
కామారాతిశిరఃకిరీటమణి సత్కాంతిచ్ఛటాసంగతో
ద్దామశ్రీచరణాంబుజం నతజన ప్రాణైకసంజీవనం
కామక్రోధమహావికారదమనం కంజాతపత్రేక్షణం
శ్రీమద్యాదగిరీంద్ర మందిరమహాలక్ష్మీనృసింహంభజే. ౨

౩౩౬

అనావృష్టి

శ్రీ చిగుళ్లశేవు వేదాంతాచార్యులు గారు

శ్లో. పరంవ్యాతన్వానాయవసలవహీనాంవసుమతీ
మశేషాన్కాసారానుదకకణశూన్యాన్విదధతీ
మహీజాతాన్ శుష్కానపివిరచయంతీవిధివశా
దనావృష్టిస్సాభూవజనిభువనోన్మూలనకరీ. ౧

శ్లో. ప్రబలాతపమిళితనిలాఘాతవిఘాతాన్యశేషసస్యాని
స్వాయతననైష్ఫల్యధియాశుష్కాణ్యాసన్కృషీవలాస్యాని. ౨
గ్రసాధరణేచోగ్రైర్మనోజనానాందురంతదుఃఖైశ్చ
ప్రాదురభూవన్ప్రబలావ్యాధివిషాన్నృణాంపశూనాంచ.

సాధుప్రవరాశ్చింతాదంతురచిత్తాబభూవురనవరతం
విజిహీర్షాంకృషికర్మణిదధతఃకృషికావిదూనహృదఆసన్. ౩

కేచనసమీక్షమాణాఃపయోదతతిమేవవృష్టిలుబ్ధహృదః
ప్రలపంతిజలదనిచయావర్షేయుశ్చాద్య వాపరేహనివా. ౪

కలిబలధుతసత్కర్మణి నహివర్షేదేవజలధరోజగతి
యదిచకదాచిద్వర్షేదనవసరేతదపినహిఫలాయభవేత్. ౫

ప్రతిగేహమశనవసనాభావకథా అతితరాంసమైధంత
గ్రహమహిమోత్త స్థాభూవహా ప్రగాఢసంబాధా. ౬

నిఖిలజగదుదయరక్షావిలయకృదేవైత దపనయాయేష్టే
తస్మాత్తమేవశరణంయాతజనాఃకిమితరైరుపాయశతైః. ౭

౩౩౭

చాటుపద్యములు

శ్రీ హారతి దీక్షాచార్యులు గారు

శ్లో. సంపత్తిం విదదాతి కాఽఖిలజనైరర్థ్యైశ్చ కః ప్రేయసీ
కాశ్లో శేః క్వవసంతి భూమిపతయః శ్రీశః కురుధ్వే చకిమ్
సంబుద్ధా చ కిమవ్యయం బహువచో ధారా సుధా కీదృశీ
శ్రీమన్మక్కరవంశ వారిధివిధోః శ్రీరామభూమీపతేః. ౧
కిం కర్తే చ సదాఽత్మకూరు నగరాలంకారచూడామణి
ర్విద్వద్బృందచకోర పార్వణసుధా ధామా సుధీభ్యశ్చిరమ్
ఏనేనాత్మహి తేనకస్సమవితః షిడ్గోజనః కీదృశః
శ్రీ రామామణి జాతధామని మహామోహేన నాశం శ్రితః. ౨

౩౩౮

పుష్పికావిచికిత్స

శ్రీ మంగవెల్లి బుచ్చి వేంకటాచార్యులు గారు

కింపుష్పం వద హేసఖేశముదమంభోజం నహిక్షోణిజం
కింకుందం నలతాశ్రయం విబుధహస్తాగ్రే సదాశోభతే
కింసంతానసుమం నహి త్రిదివజం హృత్పుండరీకోద్భవం
కీదృగ్రూపమహోస్య బుద్ధిగతతద్రూపం విచిత్రం మహత్. ౧
కేనానీతమిదం ప్రతాపసహజస్థైర్యేణ కీర్త్యర్థినా
కుత్రస్థం కవిసార్వభౌమహృదయే కింకారణం వేత్సితత్
నైజాం రాష్ట్రసుధీకవిత్వ సరణా మాధుర్యమాదృగ్భవే
దిత్యేతద్వచనం సమస్తభువనే సంస్థాపనార్థం ముదా. ౨
వర్ధన్తాం భువనత్రయస్థితజనజ్ఞానప్రదాశేష తా
మిస్రఘ్నస్ఫురదర్యమోత్థితకరత్విడ్భాస్వదంభోధిజా
దృక్పాత్రైక్షణ భక్తరక్షణరమావక్షస్థలాపాంగసం
వృద్ధీభూత పటుత్వధార కవితాశక్త్యాస్యసంతస్సనా. ౩

౩౩౯
వియోగి విలాపము
శ్రీ శివరామశాస్త్రి గారు

సీ. అమృతము లొల్కెడి మోవి నతివ కేల్దమ్మిచే
నధరపానము వేళ నడ్డుపరచెఁ
బరచిన పూపాన్పు పడతి సేరునటన్న
క్రేగంటిచూపున గేరిమారు
మారుమాటాడని మగువ కెమ్మోవిని
కదలించి మాటాడఁ గలిగెనపుడు
గలిగెఁగా నాపైన కలికి చొక్కపుఁబ్రేమ
యనుకొన్నయంత నాట్యమ్ముఁజూపు

గీ. జూపువలపునఁ జూచినే సొమ్మసిల్లి
దక్కెనా సొమ్ము కౌంగిటఁ జిక్కెననుచుఁ
దలఁచియుంటిని గాని యీ దైవఘటన
పథము గననైతి వంతలఁ బడయనైతి.

౩౪౦
రమా మనోహరా
శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు గారు

ఉ. శ్రీపతి వీవు నా హృదయసీమ వసించి యహర్నిశంబులన్
బాపము సేయఁ బంచితొ కృపామతి బుణ్యము సేయఁబంచితో
యాపగిదిన్ జరించితిని నెట్టికృతంబుల కేన బాధ్యుఁడన్
బాపతమఃపతంగ భవభంగ శుభాంగ రమామనోహరా?

ఉ. కన్నకుమారుఁ డెన్ని కొరగాములొనర్చినఁగాని తండ్రి తా
మన్ననఁ బీడఁగన్ గరుణమానక రక్షణసల్పుభంగి నీ
వున్నను గన్నతండ్రివి విభూ కరుణానిధివై క్షమింపు మా
పన్నశరణ్య మద్రచితపాపము బాపు రమామనోహరా.

౩౪౧

సూర్యుఁడు

సంగీతాష్టావధాని హరిదాసు
శ్రీ పేరకరంగాచార్యులు గారు

సీ. యిందిందిరము లెల్ల నెవనిగాంచినయంత
పరిపూర్ణవికసన ప్రభలనొప్పుఁ
చక్షులెవ్వనిరాక వీక్షించినంతనే
కలరవంబులతోడఁ గలయుబారు
లోకంబులెవని నాలోకించిన సమస్త
కర్మలఁ జేయఁగాఁ గడఁగుచుండు
రాత్రించరుఁ డెవని రాకచేతఁ గలంగి
దనపూర్వకాంతినిఁ దప్పుచుండుఁ
గీ. బుట్టనెవ్వఁడు కర్మలు బుట్టుచుండు
వృద్ధినెవఁడొందఁ గర్మలు వృద్ధిఁ జెందు
నస్తమెవఁడొందఁ గర్మలు నస్తమించు
నట్టిసూర్యుఁడు నుదయించెనంబరమున.

౩౪౨

చాటువులు

శ్రీ చింతామణి సింగరాచార్యులు గారు

శా. శ్రీశాస్యావని భృత్సమానవిలసచ్ఛృంగార దేహోష్టది
గ్రారాజద్గజకుంభ నిర్దళనదంష్ట్రాభీలకాంతిచ్ఛటా
దూరీభూతకుపాట సైన్యభవదుద్దోర్దండ సంకాశశం
ఖారీంద్ర ప్రతిమానకే వలఘృణఁ గాపాడు విశ్వేశ్వరీ. ౧
మ. కరిభూభృన్నికటావనీస్థలి దళత్కంజాత కల్హారపు
ష్పరసోజ్జ్వలహారి వితానజనితస్ఫారత్తరంగచ్ఛటో
పరిఖేలద్భ్రమరీస్వన శ్రుతిరతిప్రాప్తామరీ లోకమై
సురలోకాపగఁ బోలె వేగవతి నాశోభిల్లు వాణీశ్వరీ. ౨

౩౪౩

పూజ్యము

శ్రీ గోవర్ధనం రామానుజాచార్యులు గారు

పూజ్యాశ్రీరఘునాయకస్య విమలాఽయోధ్యాపురీసంతతం
పూజ్యాభూతపురీతథైవసుమహత్కాంచీప్రకాశోజ్వలా
పూజ్యాగోకులనాథ నిత్యవసతిః కాశీగయావంతికా
సర్వంస్థావరరూపమండలమిదంపూజ్యంహిసందృశ్యతే. ౧
పూజ్యశ్రీకమలాపతి స్సురగణాధీశః ప్రపూజ్యస్తథా
పూజ్యాస్తే గురుదేవతాతచరణాః పూజ్యాస్సతామగ్రణీః
పూజ్యంజంగమరూప విశ్వమఖిలం సర్వత్రదృష్టంశ్రుతం
పూజ్యత్వే ప్రబలప్రమాణ మపివేదార్థేషు సందృశ్యతే. ౨
హేకృష్ణమాధవ మనోరథమేకమస్తి
దీనస్యమేయదిదదాసిసదాయయాచే
మాయావిమోహితధియాపహతస్యపుంసః
కస్యాపినోద్భవతువైషమికీప్రవృత్తిః. ౩

౩౪౪

శంకరా

శ్రీ పాపకంటి పుల్లమరాజ కవిగారు

చ. నరునితపంబుమెచ్చి మది నమ్మిక పాశుపతాస్త్రమిచ్చి సం
గరమున వాయునందనుని గానఁగవచ్చి మహీంద్రులాదిగాఁ
గురుపతులెల్ల చావఁగను గృచ్చి జయప్రదమిచ్చితౌర! భూ
వరనుత కండనూలు పురవాస గిరీశ మహేశశంకరా. ౧
చ. మరువను నీదుసేవఁ బలుమారునుతింతు మహానుభావ వే
సరకను బ్రోవలేవ మది సంసయముంచకు వామదేవ నీ
చరణసరోజముల్మదిని సన్నుతిఁజేసెద దేవదేవ భూ
వరనుత కండనూలు పురవాస గిరీశ మహేశశంకరా. ౨

౩౪౫

స్త్రీసంగ నిరాకరణము

శ్రీ కొక్కెరేణి నరసింహరాయకవి గారు

క. ఎక్కడి యనుభావమతని
కెక్కడి యాశిత్వతేజమే క్రియగల్గున్
జిక్కక జనువనితనుగొనఁ
గ్రక్కునఁ జను తన్నఁబడిన గార్దభముగతిన్. ౧

ఉ. సిద్ధులు విద్యలేమిపనిజేయు తపస్సునసేమి సార్థకం
బిద్ధరత్యాగ విశ్రుతములేమిటి కోసరమా వివిక్తసం
శుద్ధతమాన భావమున శోభిలుచేది సతీసమాజిచే
బద్ధము నైయు కామమునఁ బొల్పకు నెవ్వనిమానసంబిలన్. ౨

గీ. స్వార్థము నెరుంగనట్టి యావ్యర్థమూర్ఖ
పండితాత్మాభిమతు నాదుప్రజ్ఞయేల
నీశ్వరత్వము బొందియు నిందుముఖుల
చేత గోఖరపశుల పోల్కె చిక్కుబడితి. ౩

గీ. వర్షపూగంబులందు నూర్వశి వెలంది
యధరమధురాసవముగ్రోలి యైనదృప్తి
నందదాత్మజ మాకామమహాహావహ్ని
యాహుతులచేత వృద్ధియైనట్లునుండు. ౪

గీ. పుంశ్చలులచేతహృతమైన పురుషచిత్త
మెవఁడు విడిపించుటకుఁ బ్రభువితరుఁడగును
నాత్మరమణేశ్వరుఁడు భగవంతుఁడధిపుఁ
డగునధోక్షజునికిఁ దప్ప యవనియందు. ౫

క. ఆయువతిచేత బోధితుఁ
డైయు వివేకంబులేని యపగత బుద్ధిన్
బాయదు మానసగతమగు
హేయమహామోహామాయధీ నాత్మకున్. ౬

౩౪౬

శ్రీ రాణీ భాగ్యలక్ష్మమ్మగారు

శ్రీ జోస్యం వేంకటాచార్యులు గారు

శ్లో. ముక్తాహారసుఖాతతో హరిపదాసక్తావిరక్తాసతీ
ముక్తారవిభూషణాదిభిరలం త్యక్త్వాకృశాంగప్రభా
స్వర్గంప్రాప్తవతిప్రియే నరపతౌ శ్రీరామభూపాలకే
రాజ్ఞిత్వ(సమభూన్మహాగుణనిధి శ్రీభాగ్యలక్ష్మ్యంబికా. ౧
దిగంతవిఖ్యాతలసత్స్వకీర్తేః శ్రీరామభూపస్యవిభాతిపత్నీ
కారుణ్యపూర్ణాకమలాలయేన శ్రియంకిరంతీవిబుధేషునిత్యం. ౨
శ్రీరామభూపాలకధర్మపత్నీ శ్రీరామపాదాబ్జయుగం స్మరంతీ
రారాజనూనామల దివ్యకీర్తి రారాజతేభాగ్యరమాధరణ్యాం. ౩
ఆత్మకూరు పురీరాజ్ఞీధాత్రీ సుమనసాంముదం
విభాతిశశిరేఖేవ సదాసన్మార్గవర్తినీ. ౪

౩౪౭

శ్రీ రాణీభాగ్యలక్ష్మాంబగారు

శ్రీతిరుమలబుక్కపట్టణం "జాతకవిద్వన్మణి" వేంకటాచార్యులు గారు

శ్లో. శ్రీరామభూపబుధమౌళిగుణావృత శ్రీ
సాధ్వీమణిర్వివిధసజ్జన కల్పవల్లీ
బాభాతిసాహసయశస్సుగుణాభిరామా
ఖ్యాతాత్మకూరుపురభాగ్యలతేవసద్యః. ౧
సీతారామనృపాలమౌళిసరణిం ప్రాప్నోతినిత్యంముదా
బుద్ధ్వారాజ్యవిచిత్రతంత్రసరణావాజ్ఞాదిరీతివ్యపి
చాతుర్యేపిచధైర్యకార్యవినయప్రఖ్యాత కీర్త్యాంముహుః
శ్రీమద్భాగ్యపద ప్రయుక్తకమలాసర్వంకరోతిస్ఫుటం. ౨
ఆదాయవ్యయమార్గనీతి నిపుణాకాలానువృత్తిస్థిరా
దానాధానవిధానవృత్తిచతురారాష్ట్రాభివృద్ధిప్రదా
ఏతాంస్ఫీతగుణాంసదావతుమహాలక్ష్మీర్విశిష్టఃప్రభూ
రాజ్ఞీంభాగ్యదభాగ్యలక్ష్మ్యభిధసుశ్రీరామపత్నీంముదా. ౩

౩౮౭
కమలకాశీసు

శ్రీ మాడభూషి రాఘవాచార్యుల గారు

శ్లో. శ్రీమత్త్రైయ్యంతపాథోనిధిమథనమహా మందరాద్రిప్రదీప్త
ప్రజ్ఞానీతార్థసారామృతవితరణకృచ్ఛ్రీ కలిధ్వంసినామా
జీయాన్నోని స్వపాదాంబుజయుగళలస త్తీర్థవిశ్రాణనేన
ప్రధ్వస్తాంహోభరశ్రీ గగనగిరిరమా ధీశవిన్యస్తభారః.

శా. శ్రీమత్కూర్మతిశైల శీతలగుహా ప్రేంఖద్వి నీలాంబుద
శ్యామాకారుఁడు కంజసంభవ భవాద్యాదిత్య కోటీర స
ద్ధామూల్యారుణ రత్న భాస్వరిత పాదాంభోరుహద్వంద్వుఁ డు
ద్దామారోగ్య ధనాయువుల్ మిగుల నొందన్ జేయు మీకెప్పుడున్.

ఉ. శ్రీరమణీయమైగగన రింఖదభంగ సరిత్స్ఫురంబునన్
స్ఫారదరీపతద్విమల వార్ధనికంబయి పేర్కొనంబడున్
ధారుణిభవ్య కుర్మతియనన్ దగు శైలమునన్ వసించు ల
క్ష్మీరమణుండు మి మ్మురకించి శుభంబులొసంగిప్రోవుతన్,

౩౮౮
చెలి!

శ్రీ వానమామలై లక్ష్మణాచార్యులు గారు

ఉ. కొమ్మను వంచెదేలనె నికుంజము నందలి ముద్దు గ్రుచ్చగాఁ
గొమ్మరొ పూవుఁదేనియలఁ గ్రోలెడు తుమ్మెదఝుమ్మఝుమ్మనన్
గమ్మని వాసనల్ గొనఁగఁ గాంక్షయొకించుక గల్గుగాక దా
నిమ్మఫలంబు జీల్చు శుకనిష్ఠను గాంచ రుచించునే చెలీ!

శా. గాలిందూలుచు లేగొమల గదలి మూకల్ మూకలై జారుచున్
వ్రాలన్ బూవులగుత్తులల్లవె యటన్ వ్రాలెన్ దలల్ క్రిందుగాన్
జాలింబొందదె నీ యెడందకనుచున్ సంతోషముం జెందెనో
పూలంగోయఁగ నుద్యమంచితివె నబ్బో! యెంతయున్ ధీరవే!

బంధములు

౩౫౦
హారబంధః

శ్రీ తిరుమల బుక్కపట్టణాం రంగాచార్యులు గారు

శ్లో. శూరోధీరోవిరోషోసమశమరమణీమోమహామంజుమత్తే
భోసాశ్రీసౌఖ్య సాధోధికసుకనకవాఙ్ శ్రీకరఃకల్పకల్పః
మారాకారాభిరామో ఘనజనవనపర్తి శితాశిల్పశిక్షః
శ్రీమాఙ్ధీమాఙ్ సమానోహ్యనఘనవనయః శ్రీకరఃకల్పకల్పః

౩౫౧
వ్యాళీ బంధః

శ్రీ కిడాంబి శాపురం రంగాచార్యులు గారు

శ్లో. మత్యానిత్యామతామేశ్రితహితనుతతా శౌరిణారిక్తలిప్సా
సీతాజాతాహితాయప్రథమమథనృణాంయావిదేహేషుభూమేః
సేయంశ్రియస్త్రియష్షుహ్యాఙ్దయాదరదళత్పద్మమధ్యాసమానా
సాత్రేయేరంగనాథే కవికులతిలకే నిత్యగత్యాసమిద్ధే.

౩౫౨
గోమూత్రికాబంధము

శ్రీ ఆమన్గల్లు హనుమంతరావుగారు

క. దరధర నారదవినుతా
సురనుత శ్రీహరిసురారి సుతపరిపాలా
పురహర తారకవినుతా
వరసుతవాహయసురారి వ్రతపరిపాలా.

౩౧౩

కుఠారబంధః

శ్రీ రే. వే. కృష్ణరావు గారు

శా. పక్షశ్రీయుత వేంకటేశ్వర ధరావర్యాగ్రణీ శారదా
నక్షత్రేశ్వర కల్పభాసురయశా నాకస్థ సంరక్షణా
రక్షోఘప్రకటాద్రి రాడ్ధర శతారావిద్రుమాంచత్సదా
దాక్షిణ్యావన వానరేశ్వర నిషాదావారణాసుప్రదా.

౩౧౪

చిత్రకవిత్వము

శ్రీ గుండా రాజలింగకవి గారు

క. గిరిధర శరకరుణాకర
నరహరిహర నందివాహ నాగసుహారా
శరణాగత రక్షకనను
కరుణించఁగలోఁదలంచు కాయజహరణా. ౧
పురహరశంకరా భుజగభూషరమాధవ పూజితార్యశాం
కరివరదాశివా సుగుణకారణ యీశ్వర శుభ్రదేహసుం
దరగిరిమందిరా సురనుతా పరదానవ శోషభర్గ బం
ధుర సుగుణాకరాశరధితూణ శుభాకర శత్రుశోషణా. ౨

కవి పరిచయము

కవి పరిచయము

సంకేతములు		సంకేతములు	
జ. స్థా.	జన్మస్థానము	బి.	బిరుదు
జ.	జననము	మ.	మరణము
వ.	వయస్సు	కు.	కులము
తా.	తాలూక	ము. ర.	ముద్రిత రచనములు
జి.	జిల్లా	అ. ర.	అముద్రిత రచనములు.

౧

శ్రీ॥ శ్రీ॥ శ్రీకృష్ణ బ్రహ్మతంత్ర పరకాల యతీంద్ర మహాదేశికులవారు

వీరు గృహస్థాశ్రమమునందు వనపర్తి సంస్థానములో ధర్మాధికారులుగా నుండి శ్రీమాన్ హాసదుర్గం॥ కృష్ణమాచార్యులవారని నామధేయము గలవారై యుండి-పరశ్శత-గ్రంథములను రచియించిన వారు-౧౫ ఏండ్ల క్రిందట పరమపదించిరి. బి. విద్వత్కవి సార్వభౌమకవి గండభేరుండాదులు.

ముద్రితాముద్రిత రచనలు

శ్రీపరకాలగురు విజయము-ఉత్తరపరకాలగురు విజయము-రామేశ్వర విజయము-రఘునాథ విజయము-శ్రీనివాస విలాసము-రంగరాజ విలాసము-నృసింహ విలాసము-కార్తికోత్సవదీపికా-కేశవోత్సవమాలికా-శ్రీలక్ష్మీసహస్రం-రసాస్వాదినీ-ఆచార్య వేదపాదస్తవ వ్యాఖ్యానము-నవరత్న హారస్తవ వ్యాఖ్యానము-కావ్యోత్కర్షరత్నా-సరస్వతీ మూల ధనము-శ్రీకృష్ణ జయంతీ పౌర్వాపర్య నిర్ణయము-శిష్టసిద్ధాంత పద్ధతి-శూద్రాశీర్నిర్ణయము-కర్తృక్రమ నిర్ణయము-స్వయంవ్యక్త ప్రతిష్ఠా నిర్ణయము-అధికమాసోత్సవనిర్ణయము-సోదర కన్యాద్వయ వివాహ నిర్ణయము-అతిక్రాంత శ్రాద్ధకాల నిర్ణయము-వివాహకాల నిర్ణయము-ప్రపన్నాభరణము-అలంకార మణిహారము-వృత్తిముక్తాహారస్తుతివ్యాఖ్యానము-విజయదశమీ నిర్ణయము-నూతనోపాకర్మ నిర్ణయము-సుభద్రా పరిణయము-విక్రాంతరాఘవము-ఉన్మత్త పాండవము.

స్తోత్రములు

ప్రపన్నానందస్తవము - ప్రపన్నామృత స్తవము-శ్రీరామ వేదపాదస్తవము-శ్రీనివాస వేదపాదస్తవము-దేశికేంద్ర వేదపాద స్తవము-ఆచార్య వేదపాదస్తవము-నవరత్న హారస్తవము-చపేటాహతిస్తుతి-శ్రీరామ సుప్రభాతము-శ్రీహయగ్రీవ సుప్రభాతము-శ్రీ గోపాల సుప్రభాతము-శ్రీ రంగనాథ సుప్రభాతము-సూర్యదండకము-ఆచార్య గద్యము-వేదాంతదేశిక సుప్రభాతము-శ్రీ హయగ్రీవ పంచరత్న స్తవము-శ్రీలక్ష్మీ పంచరత్నస్తవము-శ్రీనారాయణాష్టకము-శ్రీ సంపత్కుమారాష్టకము-శ్రీ రామాష్టకము-పంచాయుధ స్తోత్రము-శ్రీనివాస నవరత్నమాల- లక్ష్మీ నవరత్నమాల- అలంకరణ మాలికా-కావేరీ లహరీస్తుతి-ప్రపన్న సౌభాగ్యము-వృత్తముక్తాహారస్తుతి-నేత్రోల్లాసము-ధర్మానుశాసనము-ఆళవందార్ స్తోత్రము-జితంతే స్తోత్రము--చామరాజేంద్రాశీర్నవరత్నమాలిక.

వివిధ గ్రంథములు

ఆహ్నికరత్నము-శ్రీ మద్భాగవత సప్తాహవ్యాసపత్రిక-నవోపాకర్మ నిర్ణయము-మేఘమాల-సమయామృతము-సూర్యోపరాగ దర్పణము-రాజవంశరత్నావళి-కల్యాణగీతమంజరి-ఉత్తరరంగమాహాత్మ్యము- మదనగోపాల మాహాత్మ్యము-శ్రీరామాయణ వైభవము-ఆరాధనక్రమము-స్వస్తివాచనము"శ్రీపరకాల శ్రీమఠ శిలాశాసనశ్లోకావళి-ఉత్తర రంగనాథా"ధ్యయనోత్సవమంటపశిలాశాసన"ఉత్తర రంగనాథ మహాద్వార గోపుర శిలాశాసన శ్లోకావళి-శంక

రాం బా సముద్ర శిలా శాసన శ్లోకావళి—శంభురహస్యం—శ్రీనివాససుప్రభాతం—పేరోద్దిష్టాక్ష్యవ్యభోక్త్ర ప్రాయశ్చిత్తాది నిర్ణయము—శీశరదంబుజమాలా—శ్రీసర్వేశ కుసుమమాలా—శ్రీ రామచంద్ర మంగళమాలికా—శ్రీ దశావతార స్తుతిః—శ్రీమజ్జ్జ్జ చక్రవర్త్యాశీర్మాలికా—తిరుపతి వెంకటేశ్వర గోవింద నామములు—

౨. కీ. శే. హరాసదుర్గం

వేదాంతాచార్యులు గారు

వీరు శ్రీపరకాలస్వాముల (నంబరు ౧) సహోదరులు. గద్వాల సంస్థాన ధర్మాధికారులుగనుండి ౨ మాసములక్రింద గతించిరి.

జననము. శా॥ శ॥ ౧౭౬౪ సం॥ శుభకృత్సంవత్సర మాఘ శు. ౫లు. వయస్సు ౯౦ ఏండ్లు. భావసం॥ శ్రా॥౩ పరమపదించిరి.

ము. ర. శ్రీకృష్ణ బ్రహ్మ తన్త్రార్య వేద పాదస్తవము ముద్రితము.

అ. ర. ఆచార్యవైభవాదులు జ. స్థా. వనపర్తి జి. మహబూబునగరము.

౩. సుదర్శన తిరుమలాచార్యులు

వీరు సుమారు ౪౦ ఏండ్ల క్రిందట మృతించిరి. జ. స్థా కలువకొలను గ్రామము తా. నాగరకర్నూలు జి. మహబూబునగరము అ. ర. మైథిలీపరిణయము కవివంశ్యులగు సుదర్శనం పురుషోత్తమాచార్యులు కొండాపుపల్లె గ్రామం. తా. నాగరుకర్నూలుగారివద్ద యున్నది.

౪. కీ. శే. హరాసదుర్గం

కృష్ణమాచార్యులు గారు

వీరు. (నంబరు ౨) కుమారులు. జ.—శా. శ. ౧౮౦౧ ప్రమాది. సం॥ ఆషాఢబ౩లు. తన ౧౮వ ఏట పరమపదించిరి.

బి. „కవికులతిలక" జ. స్థా. వనపర్తి జి. మహబూబునగరం

ము. ర. (౧) శ్రీనివాససుప్రభాతము

(౨) శ్రీహయగ్రీవవదన ప్రాబోధిక స్తుతి.

(౩) ప్రసన్నానందలహరి

(౪) శ్రీకృష్ణ పంచరత్నమాల

(౫) నవరత్నమాల

అ. ర. ఆచార్యగద్యాదులు.

౫. ఆచి రాఘవాచార్య శాస్త్రిలు

జ. బహుధాన్యసం॥ చైత్ర బ॥౭ శ:౫౬

జ. స్థా. అవునూరు. తా॥ సిరిసిల్లా జిల్లా కరీంనగరు

బి: ఆంధ్రగీర్వాణ వాణీప్రవీణ

అ. ర. (౧) శ్రీనివాసప్రసాదము

(౨) ప్రపత్తి పారిజాతము

(౩) అధ్యాత్మహారావళి

౬. వారణాసి రామయ్యగారు

హరిదాసు

జ. స్థా. సికిందరాబాదు

వ. ౬౨ సంవత్సరములు.

ము. ర. [౧] శ్రీరామాచల పూర్ణబోధ

[౨] దత్తాత్రేయ పంచవింశతి

[౩] శ్రీరామ మానసిక పూజ

[౪] బమ్మెరపోతరాజ విజయము

[౫] అచల హరిశ్చంద్రోపాఖ్యానము

అ. ర. [౬] అభినవ ప్రహ్లాదోపాఖ్యానము

[౭] ధృవోపాఖ్యానము

[౮] సర్వమతసార సంగ్రహ చరిత్ర

కొండా వేంకట రంగారెడ్డిగారి యాస్థానకవి.

౭. శ్రీ వెల్లాల శివరామ శర్మ

వ. ౩౦ సంవత్సరములు.

జ. స్థా. అయ్యవారిపల్లె గ్రామం. జటప్రోలు సంస్థానము. మహబూబునగరు:

వీరు సుప్రసిద్ధులైన కొల్లాపురాస్థాన పండితులైన కీ, శే. వెల్లాల సదాశివ శాస్త్రులవారికుమారులు.

౮. శ్రీ పత్రి సత్యనారాయణ

శాస్త్రిగారు

జ. స్థా. కొల్లాపురం. జటప్రోలుసంస్థానము. జి. మహబూబునగరు

వీరితండ్రిగారును కవులు.

౯. సిరివెల్లి విశ్వనాధశాస్త్రి గారు

వ ౨౪.

జ. స్థా, కొల్లాపురము (సంస్థానం) జి. మహబూబునగరు.

ము. ర. శ్రీశైలరాజమౌళీశ్వర తారావళి
ఆ. ర. మదనగోపాల స్తవము.

౧౦. వలిపె వేంకటరావుగారు వకీలు

జ. స్థా. కొల్లాపురము జి. మహబూబు నగరు.

వ. ౪౦.

ఆ. ర. [౧] భగవత్ప్రార్థన
[౨] లక్ష్మీస్తోత్ర నక్షత్రమాల

౧౧. కీ. శే. బుక్కపట్టణం శ్రీనివాసాచార్యులు గారు

ఏ తరములుగా ఏవంశమువారు కవులు. సుప్రసిద్ధులైన కిరీటి వెంకటాచార్యులు వీరిపూర్వులలోనొకరు. వీరు ౭వసంవత్సరమునుండియే కవితచెప్ప నేర్చిరి. ౧౫వఏట బాలకవియను బిరుదమందినారు. తర్వాత మైసూరు సంస్థానమందు బాలసరస్వతీ బిరుదమందినారు నవద్వీపములో తర్కతీర్థ బిరుద మందినారు ఉత్తర హిందూస్థానములో దర్భాంగ, జోధపూరు, బుందీకత్రియా, గ్వాలియర్, జ్యోతిపురము, కోటాంజీ, ఇండూరు, ధారానగరు జమ్మూ మున్నగు ననేకసంస్థానములలో దిగ్విజయము గాంచినారు. ప్రాకృతములు, సంస్కృతము ఆంధ్రము ఈఅష్టభాషలలో ఆశుధారగా శతనుంటము చేయువారు బళ్లారి మద్రాసు, కడప ప్రొద్దుటూరు, బనగానపల్లె, పెనుగొండ తాటిపర్తి, సుర పురము, అనెగొంది మున్నగుస్థలములలో చాల యవధానములుచేసినారు. బహుగ్రంధ కర్తలు విశేషముగా సంస్కృతమందు వ్రాసినారు.

[౧] శతఘంటావధానములు
[౨] శ్రీనివాసవిలాసము
[౩] వీరశైవ శిరస్తావము
[౪] దుర్విగ్రహనిగ్రహము
[౫] నంజరాజపరిణయ చంపు
[౬] తత్వమార్తాండ పరిభాపటలము
[౭] కిరీటివేంకటాచార్య విజయ వైజయంతీ నాటకము
[౮] రాజవంశ రత్నావళి
[౯] లక్ష్మీసరస్వతీ దండకములు

వీరివి ముద్రితగ్రంధములు చాలకలవు. వీరికుమారులగు జాతకవిద్వన్మణి తిరుమల వేంకటాచార్యులు [ఆత్మకూరు సంస్థానము వారివద్దనున్నవి.

జననము ౧౭౮౫ శా. శ. మన్మథ చైత్రబ౯లు మరణము ౧౮౪౧ శా. శ. సిద్ధార్థి ఫాల్గుణ శు౧౪ లు.

వీరినివాసము–అనుకచింత–వయస్సు ౫౮ సం॥ ఆత్మకూరుసంస్థానము మహబూబునగరం జిల్లా

ఆంధ్రదేశమంతటను వీరినెరుగని పండితులుగాని పత్రికలుగానిలేరు. ఆంధ్రవాలక పితామహులగు ధర్మవరము కృష్ణమాచార్యులు ఉత్తర హిందూస్థాన హిందూ సంస్థానకవీశ్వరులను నానావిధముల శ్లోకరూపమునను, పద్యరూపమును వీరిని స్తుతించియుండిరి. హిందూ మద్రాసు మెయిల్, స్టాండర్డు వంటి ఆంగ్లపత్రికలును వీరి ఆశుకవితను గాంచి యచ్ఛెరువడి అనేకవిధముల శ్లాఘించియుండిరి

౧౨. కంబము వీరరామయ్యగారు

జ. స్థా. బాలనగరము. మహబూబునగరు జిల్లా

కు. వీరశైవమాహేశ్వరుడు
ఆంధ్రశైవ పురాణముల రచయిత.

నవాబ్ ఖాజాఅంమల్లాఖాన్ బహద్దరు గారిజాగీరగు రావికల్ దగ్గరనున్న రామేశ్వర క్షేత్రాధీశ్వరుడగు శ్రీరామ లింగేశ్వరుని యనుగ్రహమువలన తన పక్షపాత వ్యాధికుదురుటచే రామలింగశతకమును రచియించి ౧౯౨౪ క్రీ. శ. లో ప్రకటించెను. శతకమంతయు నంత్య ప్రాసతో సలక్షణముగనున్నది. ౩ ఏండ్ల క్రిందట వీరు కైలాసవాసులైరి.

౧౩. ఒద్దిరాజులక్ష్మీనరసింహారావుగారు

జ. విళంబి. ఆషాఢశు౫, వయస్సు ౩౬ సంవత్సరములు.

జ. స్థా. ఆలంఖానుపేట తా॥ మహబూబాబాదు జి. వరంగల్.

ఆ. ర. [౧] భక్తసత్యకీర్తి, [౨] దయావీరుడు } నాటకములు

కు. గోలకొండ నియోగులు.

౧౪. పుల్లగుమ్మి శ్రీనివాసాచారిగారు

జ. స్థా. గద్వాల. రాయచూరు జిల్లా.
వ. ౪౧ సంవత్సరములు.
ము. ర. వేదపాదస్తవము
సంస్కృత భాషా బోధిని
౨ భాగములు
ఆ. ర. సంస్కృతవాచకములు ౩ భాగములు } ఇందు ౨ భాగములు ముద్రితములు.
భారతసంగ్రహము } అముద్రితము.
సం. [౧౯౧౯] వారికుమారులు.

౧౫. నంబాకం రాఘవాచార్యులు గారు

జ. స్థా. వనపర్తి జి. మహబూబునగరు
వ. ౮౦ ఏండ్లు;
ఆ. ర. సంకీర్ణశ్లోకములు

౧౬. చక్రపాణి నరసరాజుగారు

జ. స్థా. వెంట్రవెల్లి గ్రామం జటప్రోలు సంస్థానము. మహబూబునగరు జిల్లా.
వృత్తి. హైకోర్టువకీలు.
కు. భట్రాజు.

౧౭. ఆవుల పురుషోత్తమదాసు గారు

జ. స్థా. నెలకొండపల్లి గ్రామము తాలూకా ఖమ్మముమెట్టు వరంగల్ జిల్లా
వ. ౨౨ సంవత్సరములు
ఆ. ర. భగవన్నుతి,

౧౮. మాటేటి వరవరరావుగారు

జ. స్థా. హార్లజాగీరు జి.
ము. ర. గోపాల చూడామణి శతకము.

౧౯. శ్రీ ధర్మవరము మణిమణి హరిగోపాల సూరిగారు

జ. స్థా. ధర్మవరము గ్రామం. గద్వాల సంస్థానము.
వ. ౨౫
కు. చాత్తానివైష్ణవుడు
ఆ. ర. వేంకటేశ్వరశతకము [అచ్చు తెనుగు]
ఈకవి తాతపేరు గోపాలయ్య అతడును కవియే

౨౦. శ్రీ. శే. కొండా యెల్లయ్యగారు

జ. వ్యయ సం॥ శ్రావణ శు ౫ ౧౮౨౬
జ. స్థా. హైద్రాబాదు నగరము-మరణము ౧౯౦౩ క్రీ. శ.
ము. ర. సుందరకాండము
[౨] గీర్వాణపారాయణ గ్రంథము
ఆ. ర. [౧] శ్రీ దశరథరామశతకము
[౨] శ్రీరామకీర్తనలు.
కు. పద్మశాలి.

౨౧. జొన్న ఎల్లారెడ్డిగారు

జ. స్థా. భువనగిరి (నల్లగొండజిల్లా) లోని కొల్లపల్లియను గ్రామము. ౬౦ సం॥ వయస్సు. ప్రస్తుతము గౌరాయపల్లె (భువనగిరి తా॥ లో నున్నారు.
ము. ర. [౧] కాళీశతకము [౨] శ్రీగురు మానసపూజావిధానము [౩] శివపూజావిధానము [౪] సద్బ్రాహ్మణ శతకము.

౨౨. అర్చకం పెరుమాళ్లాచార్యులుగారు

జ. స్థా. పెద్దమందడి గ్రామం మహబూబునగరం జిల్లా [వనపర్తి పోస్టు]
ము. ర. వివేకవిజయము
వీరి పెదతండ్రిగారు వనపర్తి సంస్థానాస్థానకవులైన అయ్యమాచార్యులు పెద్దమందడి చెన్నకేశవ విలాసమును, రామేశ్వరవిజయమును ఆంధ్రకౌలావృతమును, గద్వాల చెన్నకేశవశతకమును రచించిరి.

౨౩. కొండపర్తి వీరమల్లుగారు

జ. స్థా. రామన్నపేట జి. వరంగల్
కు. పద్మశాలి
వ. ౨౩

౨౪. చాగంటి భాస్కరలింగము గారు

జ. స్థా. వరంగల్
వ. ౨౨
కు. బ్రాహ్మణుడు

౨౫. ముదల్ ఘుర నరహరిరావు గారు

జ. స్థా. ఎల్లమ్మబజారు-వరంగల్
వ. ౨౫ సం॥
కు. బాహుసార క్షత్రియుడు

౨౬. అత్తలూరు విశ్వనాథ శాస్త్రి గారు

జ. స్థా. వేములవాడ తా॥ సిరిసిల్ల, జి. కరీంనగరు

వ. ౨౬

వీరివంశ మూలపురుషుడు. శరభాంకుడు అత్తలూరి పాపకవి మొ॥; కవులు శరభాంకలింగము చెన్నబసవపురాణ కర్త

౨౭. వట్టెము పాపకవిగారు

జ. స్థా. వట్టెము గ్రామం తా॥ నాగరకర్నూలు జి. మహిబూబునగరం

కు. నంబి

జ. ౧౨౭౨ ఫ, మః ౧౭ సంవత్సరముల క్రిందట

అ. ర. ఆనంద రామాయణము

కానియీ గ్రంథము తద్వంశీయుల అశ్రద్ధచే [illegible]లులో పొగొట్టుకొని పోయినదట ఇదిగాక [౧] తులాభార నాటకము [౨] తిమ్మాజీపేట హరిశ్చంద్ర నాటకము [౩] సీతారామాంజనేయశతకము [౪] శ్రీనివాసశతకము ఇవి కవిగారి కుమారులవద్ద నున్నవి.

౨౮. మరితాటి వేణుగోపాలాచార్యులు గారు

జ. స్థా. అమరచింత-ఆత్మకూరు సంస్థానము

వ. ౧౩

ఇతడు నం (౧౩) మనుమడు

౨౯. కవితార్కికసింహాచార్యులు గారు

జ: స్థా: అమరచింత ఆత్మకూరు సంస్థానము

వ. ౨౧

జాతకవిద్వన్మణి తిరుమల వేంకటాచార్యుల కుమారులు.

30. శిలిగం జగన్నాథంగారు

జ: స్థా. రుద్రంకోట నూకలుమాస్టరు కుక్కునూరుపోస్టు పాల్వంచ సంస్థానము

౩౧. మేల్నాటి లక్ష్మయ్యగారు

వ. ౫౭

జ. స్థా. దౌలతాబాదు తా॥ కోడంగల్ జి. గుల్బర్గా

వీరు నం (౧౨౩) గారి కుమారులు

౩౨. కీ. శే. రజాఅల్లి లక్ష్మణరాయుడు గారు

జ. స్థా: సీతారామపురము తా॥ జనూబీ జి: అత్రాపుబల్దా

ము. ర. (౧) నృసింహశతకం (౨) ప్రహ్లాద నాటకము.

కు. గోలకొండ వ్యాపారి.

మ. ౧౫ సంవత్సరముల క్రిందట

౩౩. రంగానందస్వామి గారు

జ. స్థా. బొందుగుల గ్రామం తా॥ భువనగిరి జి. నల్లగొండ

వ. ౩౬

కు. చాత్తాని వైష్ణవులు

౩౪. గుండ్లా రాజమౌళి గారు

జ స్థా; హనుమకొండ-ఒరంగల్ జిల్లా

వ. ౪౧

అ. ర. సిద్ధేశ్వరకీర్తనలు. సోమేశ్వరభజనలు.

వీరివంశమందు ఫణికుండల రాజమౌళి మున్నగు కవులుండిరి.

౩౫. కీ. శే. కేశవపట్నం నరసయ్య గారు

జ: స్థా. రామన్నపేట తా॥ భువనగిరి జి. నల్లగొండ

ము. ర. జీడికంటి రామశతకము

అ. ర. వానకొండ నృసింహ శతకము నిరోష్ఠ్య నారాయణసంఖ్య

మ. ౫ ఏండ్లక్రిందట

౩౬. యస్. బి. రాములుగారు

జ. స్థా. నల్లగొండ

వ. ౨౩

౩౭. భట్టరాజు రామకృష్ణయ్య గారు

జ. స్థా. ఇప్పటూరు జి మహబూబు నగరం

ము. ర. శ్రీకృష్ణాష్టోత్తర శతనామావళి-శత కము

౩౮. ధర్మపురి

సత్యనారాయణాచార్యులు గారు

జ. స్థా. ఓజవెంగి-ఎల్లంముల టప్పా జి కరీంనగరము

బి. అష్టావధాని-విద్వాన్

౩౯. శ్రీ రామార్పాల

రామాచార్యులు గారు

జ స్థా. మార్పాల తా॥ కల్వకుర్తి జి. మహబూబునగరం

వ. ౩౦

ఇతను మంచి చిత్రలేఖకుడు

వీరి చిత్రలేఖనములు సుజాతమున్నగు మా సపత్రికలందు ప్రకటింపబడెను. ఇంకను అము ద్రితములైనవి చాలకలవు. ఈసంచికాముఖపట ము వీరు వ్రాసినదే.

౪౦. కీ. శే. అక్షింతల సింగరశాస్త్రి

గారు

జ స్థా. అయ్యవారిపల్లె-జటప్రోలు సం స్థానము జి. మహబూబునగరు

వీరు సుప్రసిద్ధులైన అక్షింతల సుబ్బాశా స్త్రిల రెండవకుమారులు వీరు గద్వాల వనపర్తి ఆత్మకూరు వేంకటగిరి సంస్థానములలో గొప్ప పండితగౌరవము నొందిరి.

ఆ. ర. [౧] భాష్యరక్షాంతము [౨] దశ దశమంజరీ స్తోత్రములు

అన్నపూర్ణాష్టకము మొదలగు స్తోత్రము లు చాలరచించిరి కడపలోని వేదాంతసభలో పరీక్షాధికారులుగా కొన్నియేండ్లుండిరి

మ. విశ్వావసు సంవత్సరములో

౪౧ కే. యామునాచార్యులుగారు

జ. స్థా. గద్వాల రాయచూరుజిల్లా

వ: ౪౩ సం॥

ము: ర: [౧] జానకీపరిణయము

[౨] కల్యాణి

౪౨ మార్పాల రంగాచార్యులుగారు

జ: స్థా: మార్పాల తా: కల్వకుర్తి జి: మహిబూబునగర్

నం ౩౯ గారి అన్నగారు వీరిపద్యములు క-వ-టత-వ” వర్ణాక్షరముల కలియిక లేకుండ కూర్పబడినవి.

జ. విజయ-ఆషాఢ శు-౫

అ: ర. (౧) నిరోష్ఠ్యకృష్ణశతకము [౨] ఆపంచరత్నీయతారాహారము [౩] దివ్యసూరిచరి త్రము (౪) అభినవశిరోమణి నాటకము మున్న గునవి:

ఆసూరికారంచేడు హరితాన్వయ తిలక వేదవేదాంత విద్యాప్రవీణ శ్రీ విద్వాన్ అనం తాచార్యులవారు వీరియన్న దమ్ములు—

౪౩. కీ శే॥ కాళ్ళూరి రాజేశ్వరరావుగారు

జ. స్థా అన్నపురెడ్డిపాలెము గ్రామము తా॥ మధిర జి. వరంగల్లు

ము. నియోగి బ్రాహ్మణులు భద్రాచలం తాలూకాలో పెనుబల్లి గ్రామం వీరికిజాగీరు. తండ్రిగారు కోగరాయదీక్షితులు గొప్ప సంస్కృతపండితులు ఒకధర్మశాస్త్రము వ్రాసి యుండిరి: అదియసంపూర్తియగుటచే వీరు పూ రించియుండిరి.

అ. ర. „వేంకటేశ్వరశతకము”

వీరు కొలదికాలముక్రిందటనే గతించిరి:

౪౪. కీ. శే. వేంకటగిరి

రామాచార్యులు గారు

జ: స్థా. గద్వాల జి: రాయచూరు

మ. సుమారు ౩౫ సం॥ క్రితము

వీరికి గద్వాలలో „అభినవాంధ్ర కవితా పితామహుడు” అని బిరుదు లభించియుండెను

౪౫. శ్రీ ముడుంబ

రామానుజాచార్యులు గారు

జ స్థా: అంబాల (టప్పా అంబాల) తా॥ హుజూరాబాదు జి॥ కరీంనగరు

వ: ౪౦

అ. ర: వేంకటేశ్వరశతకము- కదంబిని (నవల)-ప్రేమచాంచల్యము (నవల)-రమానంద స్మృతి-పద్యములు

౪౬. తిరువాయిపేట రంగయ్య సూరిగారు

జ: స్థా. కందుకూరు తా॥ మధిర జి: వరంగల్

౪౭. విశాల చంద్రమౌళి శాస్త్రి గారు శతావధాని

జ. స్థా. గజవెల్లి గ్రామం (టప్పా) సిద్దిపేట తా॥ మెదక జిల్లా

వ: ౩౦

ము. ర: భక్తవిజ్ఞప్తి ౨ భాగములు

అ. ర. భక్తవిజ్ఞప్తి ౩వభాగము కుశలవాదినాటకముల-

బి: శతావధాని

౪౮ శ్రీ జ్ఞానమాంబగారు

జ. స్థా. ఖమ్మంమెట్టు జి: వరంగల్

"నాభర్త పేరు సూర్యనారాయణుండగుటచేతను నాయుపాస్యదేవత సూర్యనారాయణుండగుటచేతను వీరియందు నాకుగల ప్రేమచేతను "ద్వ్యర్థి"గా సూర్యనారాయణయను మకుటను చేవ్రాసితిని" అని కవయిత్రిగారు వ్రాసినారు

౪౯. ఉత్పల వేంకటరావుగారు

పూజారి వేంకటరావుగారని యందురు.

జ. స్థా. భువనగిరి జి. నల్లగొండ

వ ౩౮ సం॥ శోభకృతు శ్రావణము.

బి. "సదాసనయోగి" అని తనగురువుగారిచే నీయబడినది —

ము. ర: ౧: శ్రీరామ పూజావిధానము– ౨. శ్రీరామభజనావళి, ౩: శ్రీరామనామ మహిమ ౪. పరమాత్మభజనావళి ౫. ఓంకారమహిమ ౬: హనుమద్దండకము

అ: ర: ౧: ప్రేమగీతాంజలి ౨, ఆత్మనిష్ఠ ౩. యోగాభ్యాసము

కు: క్షత్రియవంశము

౫౦. ముదిగొండ విరూపాక్షకవిగారు

వ: ౨౬

జ: స్థా: నవాబుపేట

నివాసము జనగామ-వరంగల్ జిల్లా

ము: ర. సోమశేఖరశతకము

బి: [illegible]వి—

౫౧. కీ. శే. శ్రీధర కృష్ణశాస్త్రిగారు

వీరు జటప్రోలు సంస్థాన పండితులుగా నుండిరి.

జ: స్థా: అయ్యవారిపల్లె జటప్రోలు సంస్థానము

మ: సుమారు ౧౫ ఏండ్ల క్రితము

౫౨. కీ. శే. కోట్రిక పుల్లయ్యగారు

జ. స్థా. కోడంగల్ జి. గుల్బర్గా

వ. ౮౦

మ. ౧౮౫౨ శా. శ.

అ. ర. (౧) గయోపాఖ్యాననాటకము (౨) రసికజన మనోరంజనము

౫౩. లక్ష్మణసింగుగారు

జ. స్థా. నేలకొండపల్లి తా॥ ఖమ్మం జి. వరంగల్

కు. రజపూత్

వ. ౫౨

అ. ర. కేశవశతకము వీరిది ఉత్తర హిందూస్థాన రాజపుత్ర తిలకుచందుకవికము.

౫౪. అయిల్నేని గోపాలరావు గారు

జ. స్థా. మూడేపల్లిగ్రామము తా॥ సిరిసిల్లా జి. కరీంనగరు

వ. ౬౪

మ. దుర్మతిసం॥ వైశాఖ బ॥

కు. వెలమ

ము. ర. శ్రీరామ శతకము-రఘువీర శతకము—

౫౫. బి. లక్ష్మీనరసమ్మగారు

జ. స్థా. రామాయంపేట తా॥ అంబరుపేట

కు. చాత్తాని వైష్ణవము

వ. ౩౦ వితంతువు

అ. ర. (౧) స్త్రీల పాటలు (౨) భక్తవత్సలశతకము

౫౬. బచ్చు రామన్న గుప్తగారు

జ. స్థా. సదాశివపేట

జి. మెదకు

వ. ౫౮

కు. కోమటి

సంస్కృతాంధ్ర కర్నాటక మహారాష్ట్ర భాషలందు పాండిత్యము కలవారు

ము. ర. నవనాథ చరిత్రము

అ. ర. కీచకవధ నాటకము_శ్రీరామప్రపత్తి శతకము

౫౭. భాగవతము సీతారామశర్మగారు

జ. స్థా. మెదకు

ము. ర [౧] వినాయక చతుర్థి పద్యములు

[౨] సద్గోత్ర రత్నావళి— ,,

[౩] అవతారము [ప్రబంధము] [౪] దేవకీనందన తారావళి

అ. ర. పశ్చాత్తాపము నవల

పుష్పావతి ,,

ఈశ్వరసంకల్పము ,,

బాలబోధిని పద్యములు

ఆరోగ్యదీపిక ,

౫౮. ముదిగొండ వీరేశలింగ శాస్త్రి గారు

బి. సాహిత్యవిద్యాప్రవీణ_విద్వాన్

జ. స్థా. ఓరుగల్లు

వ. ౩౧ (క్రోధి ఆశ్వ॥ శు॥ ౯

ము: ర. ౧. కాశీసారము ౨: సంభవకాండము ౩: శంకరారాధ్యచరిత్రము ౪: శైవసిద్ధాంతదర్శిని

అ:ర: ౧. రాజరాజేశ్వరశతకము ౨: కాళేశ్వరమాహాత్మ్యము ౩: ఆచార్యవిజయము ౪. అగస్త్యేశ్వరశతకం ౫: హరిహరతారతమ్యము ౬: సుందరి [నాటకం] ౭: శివపురాణము

„మా పూర్వులు నిజాము రాష్ట్రవాసులు: వారు నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలో చేరిన ముదిగొండ గ్రామము నివాసముగా జేసికొని యుండిరి. అందువల్లనే మాయింటిపేరు ముదిగొండవారు" అనివచ్చినది అని కవిగారు వ్రాసినారు.

౫౯. సముద్రాల రామానుజాచార్యులు గారు

సీ॥. జన్మమా దాత్మత్వసజ్జనాధ్యక్షమైన రాజ్య సన్నుత నిజాం రాష్ట్రమందు। [illegible] విబుధసం క్రాంతమై యుత్తర శ్రీరంగమన [illegible] శ్రీకోరు ట్లని గోత్రమా విమలచారిత్ర శ్రీవైష్ణవసన్నుత వా ధూలసాన్వయ మందు। వాయమా శ్రీ చిత్రభానువ రాదిగా భవవర మునకు [illegible]। అతులి తౌదార్య శ్రీనివాసార్యదేశి [illegible] తుండను శ్రీ పరాంకుశవరాత్మ। [illegible] దేశిక మూర్తి పదము। తైన రామానుజా [illegible] డుయభిథ "

అని కవిగారు వ్రాసియున్నారు.

౬౦. ఘంటబట్ల వేంకట భుజంగకవిగారు

జ: స్థా. ముసలాపుర [illegible] కడి పెద్దాపురం పోస్టు తా॥ [illegible]

వ. ౩౯

ము. ర: అభినవ [illegible] ము నాటకము

అ: ర: అధ్యయనోత్సవము ౨. దమయంతీపరిణయము ౩ సీ[illegible] ప్రభావము

౬౧. రంగనాథాచార్యులు గారు

జ: స్థా. మార్చాల గ్రామము తా. నాగరకర్నూలు జి: మహబూబునగరు

౬౨. విక్రాల వేంకటాచార్యులుగారు

జ: స్థా. రాజనగరము వనపర్తి సంస్థానము జి. మహబూబునగరు

వ. ౪౫

వీరు కాశీలో కొన్నియేండ్లు చదివినారు గొప్ప వైయాకరణులు

౬౩. పలివెల వేంకటఅప్పారావుగారు

జ. స్థా: కలకోట గ్రామం తా॥ మధిర జి. వరంగల్

జ: ౧౭-౧౧-౧౩౧౧ ఫ.

కు: నియోగి

అ. ర. ౧. దీనబంధు (పద్యములు)

౨. జానకి ,,

౩: పూర్ణానందము_నాటకము

౬౪. కీ. శే. గడ్డం రామదాసకవిగారు

బి. ఆశుకవిరత్న

జ. స్థా. సిద్దిపేట. జ_బహుధాన్య సం॥

మ. ప్రమోదూత

కు. పద్మశాలి

ము. గ. కుచేలోపాఖ్యానము_కాళింగ మర్దన_ప్రభావతి_విప్రనారాయణ

అ. ర. ౧. సత్యవర్మ చరిత్రము ౨. దు ర్యోధన గర్వాపహరణము ౩. ఇంద్రసభ ౪. ద్రౌపదీవస్త్రాపహరణము ౫. కౌసల్యావివాహ ము ౬ మదాలస ౭. లక్ష్మణాపరిణయము ౮. మాంధాతచరిత్రము ౯. సముద్రమథనము ౧౦. బ్రహ్మగర్వాపహరణము ౧౧. కృష్ణలీలా విలా సము ౧౨. రాధామాధవ విలాసము ౧౩. ఋతు ధ్వజవిలాసము ౧౪. జలక్రీడలు ౧౫. జయదేవ చరిత్రము ౧౬. సత్యనారాయణ వ్రతము ౧౭ బి ల్హణీయము ౧౮. వృత్రాసుర వధ. ౧౯. నళిని విభాకరప్రబంధము.

౫_౬ సం॥క్రితము చనిపోయినారు. వీరి చరిత్రచాలచిత్రమైనది. ఆధునికులు విశ్వసింపరే మో! వీరినిగురించి స్థానికులిట్లు చెప్పుదురు. వీరి చిన్నతనములలో వీరి తలిదండ్రులు భద్రాచల యాత్రకుపోయిరి. తానునుభద్రాచలము పోవుదు నని హఠము చేయగా బంధువులితనిని నొకగదిలో బంధించిరి. కాని మరునాడెట్లో తప్పించుకొని గ్రామమందలి శ్రీరామ దేవాలయములో దాగె ను. ఆనాడు రాత్రి యాగ్రామకరణము స్వప్న ములోవచ్చి భాగవతముచదువుమనిచేతికియ తన కుచదువేరాదనిచెప్పగా నాలుకపై యేవో బీజా క్షరములు వ్రాసిపోయెను. మరునాటినుండియే ఆశువుగాకవిత చెప్పుచు గ్రామములు సంచరించె ను అచ్చ తెనుగునవే కాక సంస్కృతమందును వీరుకవనమల్లినారు. వీరకవి. భగవద్వరప్రసాదల బ్ధమేకాని అభ్యసించి నేర్చిన విద్యకాదు. ఆశువు గా నుభయభాషలందుకవనమల్లువారు. వీరిఅచ్చ తెనుగు సామాన్యముగా పండితులకే యర్థము కాదనుటకిందు ముద్రించిన పద్యములే సాక్ష్య మిచ్చుచున్నవి.

౬౫. నెమిలికొండ శ్రీ రంగాచార్య శాస్త్రి గారు

బి. అష్టావధాని

స్వవిషయమై యిట్లు పద్యరూపముగా వ్రాసికొనినారు.

సీ॥ ..వాసమారాధ్యగవాళ్దాసు జాగీరు. నారాయణపురంబునయము తంబు। పాం డిత్యమాబుధవర్య సన్మాన్యమా నాటకాలంకా రపాటవంబు। కవనమాపద్యములవల్లిలగా గూ ర్పు నష్టావధానవిశిష్టితంబు। వాక్ప్రయమూసభా భవనములందు పన్యాసోక్తి వైశద్యభాసురంబు। గోత్రమా భరద్వాజ పవిత్రితంబు। ప్రాయమా యిరువదియొకవత్సరంబు। అఖ్యయా శ్రీరంగాచా ర్యులంద్రుభువిని। బర్హిగిరగ్ర్రహా నాకుమా ప్రాజ్ఞు లార.

౬౬. కీ. శే. మఠం రామయ్య గారు

జ. స్థా. బెక్కెము గ్రామం జటప్రోలు సంస్థానము జి. మహబూబునగరు

మ. ౫_౬ ఏండ్లక్రితము

ము. ర. శివానందలహరికి తెనుగు సేత.

౬౭. జములాపురము వేంకట రామారావుగారు

జ. స్థా. ఎఱుపాలెముగ్రామం

తా. మధిర జి. వరంగల్

వీరిపద్యములసంపుటి వెల్లంకి లక్ష్మీకాం తారావుగారు ఖమ్మంమెట్టు తాలూకా మధిరనివాసులవద్ద నున్నది.

౬౮. కీ. శే. పదిరెలక్ష్మణశాస్త్రిగారు

మ. దుర్మతి.

జ. స్థా. పదిరెముఖ్యా తా. శిరిసిల్లా జి. కరీంనగరు

వీరిరచితగ్రంథములు వీరికుమారులగు టి. కృష్ణశాస్త్రివారివద్ద నున్నవి.

౬౯. శ్రీ శాస్త్రుల వారి అనంతరామ శర్మగారు

జ. స్థా. లింగంపేట తా. ఎల్లారెడ్డి జి. నిజామాబాదు

వ. ౧౬

౨౦. ఏ. నరసింహారావు గారు
జ. స్థా గద్వాల జి. రాయచూరు

౨౧. టి. పాండురంగయ్య కవి గారు
వ. ౩౨
జ. స్థా. లింగాలగణపురము తా. జన్గాము జి. నల్లగొండ
ఆ. ర. వేంకటరమణ శతకము
కు. చాత్తాద వైష్ణవులు.

౨౨. కీ. శే. చెన్నమాధవుని పెరుమాళ్ల రాజుగారు
జ. స్థా. బచ్చన్నపేట తా. జన్గాం జి. నల్లగొండ
ఆ. ర. కృష్ణశతకము
సుమారు ౩౫ ఏండ్లక్రిందట చనిపోయి నారు.

౨౩. కీ. శే. గంగు కృష్ణదాసు గారు
కు. వైదికబ్రాహ్మణుడు
జ. స్థా. హనుమకొండ
మ. ౨౦ సం॥ క్రిందట

౨౪. శ్రీ కొండపల్లి రామచంద్రరావు గారు
జ. స్థా. కల్లూరుగ్రామం తా॥మధిర జి. వరంగల్
వ. ౨౫
ఆ. ర. (౧) ముకుందమాల
(౨) లక్ష్మీనృసింహస్తోత్రము

౨౫. ఉమాపతి నాగయ్యగారు
జ. స్థా. సిద్దిపేట జి. మెదకు
వ. [illegible]౦

౨౬. కీ. శే. చక్రహరిఅచ్యుత రాజుగారు
వ. ౬౦
మ. మంచుభి
జ. స్థా. శిరిసిల్లా
జి. కరీంనగరు
ము. ర. శిరిశాలశతకము

౨౭. శివదేవుని వీరభద్ర శాస్త్రిగారు
జ. స్థా. రాజన్నపేట జి. వరంగల్
వ. ౨౪

౨౮. ఖండేరావు రామారావు గారు
జ. స్థా. కరీంనగరము
వ. ౭౦
వీరితండ్రికవులు. చాలగ్రంథములు రచించినారు. అన్నియు అముద్రితములు.

౨౯. బండి వేంకటరామారెడ్డి గారు
బి. అష్టావధాని
జ. స్థా. కందుకూరు తా. మధిర జి. వరంగల్
వ. ౨౬
ము. ర. సుందరీతిలక. మరికొన్ని అష్టావధానములు
ఆ. ర. అచ్చ తెనుగు భారతము
శ్రీరామనాటకము
చెరసాలనాటకము
మాటపద్యాల శతకము

౩౦. గజవల్లి హనుమత్కవిగారు
జ. స్థా. అల్లాదుర్గము జి. మెదకు తా. మెదకు
ము. ర. మనోహర పద్మావతి_నాటకము
వ. ౩౧

౩౧. నేతి రామకృష్ణ శాస్త్రి గారు
జ. స్థా. పెంట్లవెల్లిగ్రామము జటప్రోలు సంస్థానము జి. మహబూబునగరు
వ. ౩౦

౩౨. పుల్లగుమ్మి అహోబలాచార్యులుగారు
జ. స్థా. గద్వాల
వ. ౩౨
ఆ. ర. సూర్యసిద్ధాంతసారము
అభినవతిథివల్లి
దృక్సిద్ధ గ్రహగణితము
విరు సం (౩౦౯) గారి కుమారులు

౩౩. కీ. శే. వేంకటేశ్వరరావు గారు
కు. వెలమ
మ. భావ సం॥
యింటిపేరు_పాట్లపల్లి
జ. స్థా. పెండ్యాల జి. వరంగల్
ము. ర. హరిస్తుతి

౫౪. భట్టు అచ్యుతరాజు గారు

బి. చిత్రబంధాంత కవికేసరి

జ. స్థా. బండలింగాపురము తా. జగిత్యాల జి. కరీంనగరు

వ. ౪౦

ము. ర. (౧) బంధగర్భ పద్మనాభశతకము

(౨) జగన్మోహినీ నాటకము

(౩) అనంతశతకము

౫౫. రాజా వేంకట శ్రీనివాసరావు గారు

జ. స్థా. మఖ్తా [illegible] పురము కోసిగి జాగీరు జి. [illegible]

కు. రెడ్డి

తండ్రి — రాజా రామారెడ్డి దేశముఖు గారు

ము. ర. వేంకటేశ్వర స్తోత్ర రత్నములు

౫౬. కందాళై శఠగోపాచార్యులు గారు

జ. స్థా. రాజులకొత్తపల్లి తా. మానుకోట జి. వరంగల్

౫౭. ఆకుల లక్ష్మీనారాయణ గారు

జ. స్థా. ఖమ్మం జి. వరంగల్

౫౮. నల్లాని చక్రవర్తుల వేంకట పెన్న రంగాచార్యులు గారు

జ. స్థా. కలకోట తా॥ ఖమ్మం జి. వరంగల్.

వ. ౨౫

౫౯. మేడిసెట్టి బృహస్పతిరావు గారు

జ. స్థా. వరంగల్

వ. ౨౨

ఆ. ర. (౧) ఆంజనేయ విజయము

(౨) వ్యభిచారము

(౩) ధూమశకటము

౬౦. కీ. శే. ఆర్తి నమ్మాళ్వారు గారు

కు. సాత్తాని వైష్ణవులు

జ. స్థా. జీడికల్లు. తా॥ జన్గాం నల్లగొండ ౧౫ ఏండ్లక్రిందట.

అముద్రిత గ్రంథములు చాల వ్రాసినారు. దిక్కులేనందున చెదలుపట్టినవి.

౬౧. చంద్రమౌళిగారు

జ. స్థా. పెద్ద పెండ్యాల గ్రామం నవాబ్ సాలార్జంగు ఎస్టేటులో.

వ. ౩౫

౬౨. శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమదభినవ రంగనాథ బ్రహ్మతంత్ర పరకాలస్వాములవారు

శ్రీపరకాల దేశికులవారు మానాజిపేట గ్రామము, (మహబూబునగరము జిల్లాలో) తారణ సం॥ ఆషాఢ కృష్ణ అమావాస్య పునర్వసూ నక్షత్రమునందు జన్మించినారు.

వీరికి పూర్వాశ్రమములో ఆత్మకూరు రంగాచార్యులు అని నామధేయము.

వ. ౫౦

ఇప్పుడు శ్రీపరకాల పీఠాధిపతులును శ్రీమైసూరు మహారాజా వారి గురువులును నై మైసూరులో నున్నారు:

రచనలు — పూర్వాశ్రమములో

[౧] సర్వసూక్తార్థాన్వయము.

[౨] ఈశావాస్యోపనిషద్భాష్యటిప్పణి

[౩] ఆచార్యనాటకమ్

[౪] గ్రంథత్రయ నిబంధన

మోక్షాశ్రమములో

[౧] సర్వార్థసిద్ధి వ్యాఖ్యా భావప్రకాశిక

[౨] హయశిరోరత్న భూషణము

[౩] హయశిరోరత్న మాలాస్తవము

శ్రీవారి మాతామహులు ఆచార్ల రాఘవాచార్యులనువారు కవులు. వారు మైరావణచంపువను గ్రంథమును రచించియున్నారు.

౬౩. అప్పె నరసింహాచార్యులుగారు

విద్య: పండితశిరోమణి

వ. ౪౬

జ. స్థా. కౌగిలి [illegible] హైద్రాబాదు [illegible]

౬౪. శ్రీగుండా కేశవులుగారు

జ: స్థా: భువనగిరి జి. నల్లగొండ

కు: వైశ్యులు

వ. ౨౫

౯౫. కీ. శే. శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీవాగీశ బ్రహ్మతంత్ర పరకాలయతీంద్రస్వాములు

పూర్వాశ్రమములో పురాణం నరసింహాచార్యులవారు: జ: స్థా. గద్వాల. గద్వాల రాజా సీతారామభూపాలరావుగారికి విద్యాగురువులు శిష్యునిగూడ సంస్కృతాంధ్ర కవినిగా జేసినవారు సంస్థాన ధర్మాధికారులు. అసమాన శతావధానులు. వీరికి తిరుపతి వేంకటకవులకును హోరాహోరిగా శాస్త్రవాదము జరిగెను. పరకాలపీఠ స్వాములైనతర్వాత శ్రీవాగీశ బ్రహ్మతంత్రనాములైరి.

రచనలు.

[౧] బ్రహ్మలక్షణ భూషణం [౨] సంసర్గదోష నిష్కృతి పరిష్కృతి [౩] తృతీయార్థవాదము [౪] శాస్త్రైక్య పరిశుద్ధిః [౫] సాధు సిద్ధాంతపద్ధతి [౬] తృతీయాదర్పణ విరోధ విధూననం [౭] విజయోద్యోతము [౮] నిర్ణయ మహోదధి [౯] తృతీయాదర్పణం [౧౦] వాద రత్నాకరం (అముద్రితం) [౧౧] శ్రవణద్వాదశీ నిర్ణయము (అముద్రితం) [౧౨] మహానవమీ నిర్ణయం (ముద్రితమైనది. కొనిప్రతులు దొరకవు) [౧౩] ఉపాకర్మ నిర్ణయము (అముద్రితం) [౧౪] శబ్దధాతత్త్వం (అముద్రితం) [౧౫] ద్రవిడ వేదాపౌరుషేయత్వవిచారము (అముద్రితం) [౧౬] ఊనమానసికాది నిర్ణయము (అముద్రితము) [౧౭] జానకీపరిణయము, ఆంధ్రము, అముద్రితం [౧౮] సుభద్రాపరిణయము ఆంధ్రము, అముద్రితం [౧౯] శ్రీరామభూప చరిత్రం ఆంధ్రము, అముద్రితం [౨౦] మరుత్ప్రేక్షణ శిక్షణం (ముద్రితము కొనిప్రతులు ఖర్చైపోయినవి) గ్రంథములు గద్వాలలోనుండు శ్రీహోసదుర్గం దేశికాచార్యులవారివద్ద నున్నవి:

జ: శా. శ. ౧౭౮౯ ప్రభవ ఆషాఢ శు॥
౧౦ స్వాతినక్షత్రం ధనుర్లగ్నం.
సన్యాసము ఆనంద కార్తీకము
పరమపదము కలి. ౫౦౨౭ క్రోధన ఆశ్వయుజ బ॥ ౩ లు:

౯౬. ఆచి వేంకటనృసింహాచార్యులుగారు

బి. కవికేసరికిశోర_అవధానకుశల అష్టావధాని

జ. కీలక_ఆశ్వీజ_శు౯

జ. స్థా. అప్పునూరు గ్రామము తా. సిరిసిల్లా జి. కరీంనగరు

కవిత్వవిషయ మిట్లు వ్రాసుకున్నారు.

సీ. అమర భారతి నాటకాలంక్రియా పాణి
నియాదిసాహితీ నిశ్చితంబు
ఆంధ్రమాయచ్ఛత వ్యావహారిక కథా
కల్పన సామర్థ్య ఘటనసుస్థ
కవనమా సత్సభాభవనముల ఛ్చాను
ధారా ప్రసంగావధాన సీమ
వాఖ్యగరిమా మహోపన్యాస రచనావి
శేషదక్షత్వ సంజీవనస్త్ర
యవనభాషావిశేష మభ్యస్తమేను
ఆంగ్లమనసరఫూర్తి మాద వునూరు
ఆఖ్యయా, వేంకట నృసింహార్యుడంద్రు
ఆచిమాగృహనామమో యార్యులార.

౯౭. కీ. శే. హోసదుర్గం శ్రీనివాస రాఘవాచార్యులు గారు

జ. స్థా. వనపర్తి జి మహబూబునగరు
జ. ప్రజోత్పత్తి కార్తిక బ ౧ లు ౬౦ సంవత్సరముల వయస్సున కీర్తిశేషులైరి.
ము. ర. వీరరాఘవీయ భూమిక
౧. ఆచార్యవైభవము
౨. స్వభావపద్ధతి

వీరు వ్యాకరణ న్యాయ వేదాంత జ్యోతిష వైద్యశాస్త్రములందు ప్రవీణులు. వీరి తండ్రిగారే నంబరు ౧. వవారగు శ్రీకృష్ణబ్రహ్మతంత్ర పరకాలస్వాములవారు వీరియముద్రితగ్రంథములు శ్రీహోసదుర్గం దేశికాచార్యులు (గద్వాల)వద్ద నున్నది.

౯౮. కో. క. అణ్ణ సంపత్కుమారాచార్యులుగారు

జ. స్థా. కొల్లాపురము-జటప్రోలుసంస్థానము జి. మహబూబునగరు

ము. ర. రాఘవశతకము

అ. ర. ౧. పద్మాలయశతకము
౨. సత్యనారాయణ స్తవరాజము
౩. ఆంధ్రరామాయణత్రయ సమదర్శిని.

జాగీర్దారు వేముకల్ అగ్రహారము జటప్రోలుసంస్థానము మంత్రి మున్నేహాలతా కవితాసంఘ సభ్యుడు.

వీరును నం [౧౯౦౦]ను కలిసి కృష్ణమాత్య మిత్రులను పేర ఖండపద్యములు ౫ తెలుగు వ్రాయువారు.

౯౯. రంగధామ నాయుడుగారు

జ. స్థా. హైద్రాబాదునగరు
వ. ౭౦

ము. ర. ౧. ఆళ్వారాదులచరిత్రము ౨. భక్తపోషణశతకము ౩. రామాయణ సీసమాలిక ౪. శంకర విజయము ౫. సచ్చిదానందస్వామి జీవితము ౬. సత్యనారాయణ వ్రతకల్పము ౭. నీతిబోధశతకము ౮. నవగ్రహ ఫలాఫలస్తుతి ౯. వైరాగ్యశతకము ౧౦. శ్రీగురుస్తవము ౧౧. వేంకటేశ్వరశతకము ౧౨. అలుమేలుమంగతాయి శతకము ౧౩. శ్రీకృష్ణలీలలు.

అ. ర. ౧. యాదగిరినరసింహశతకము ౨. సంపూర్ణరామాయణము ౩. సంపూర్ణభాగవతము (గానములు) ౪. యామునాచార్య చరిత్రము ౫. కేశవనామసీసమాలిక.

౧౦౦. గోవర్ధనం నారాయణాచార్యులుగారు

వ. ౫౧

జ. స్థా. బండలింగాపురము తా. జగ్త్యాల. జి. కరీంనగరు

అ. ర. రామానుజాశ్వధాటీకావ్యము

౧౦౧. ఖండవల్లి నరసింహశాస్త్రిగారు

జ. ౧౩౧౮ ఫ,

జ. స్థా. పల్లెము బిజినేపల్లి టప్పా తా. నాగరుకర్నూలు జి. మహబూబునగరు,

౧౦౨. భవానీసింగ్ ఠాకూరుగారు

జ. స్థా. నేలకొండపల్లె తా. ఖమ్మం జి. వరంగల్

వ. ౪౫

అ. ర. ౧ పుత్రనీతి
౨. పుత్రికోపదేశము
౩. కృష్ణస్తవము
౪. సదర్మ రాఘవము

ము. ర. ౧. శ్రీధరశతకము
౨. గురుటి మల్లేశ్వరశతకము
౩. సంగమేశ్వరశతకము.

వీరి మేనమామ గారగు లక్ష్మణసింగుగారు కవులు వీరికే వరశతకము ముద్రితము.

౧౦౩. అంబటిలక్ష్మీనరసింహరాజుగారు

వ. ౪౨ వికృతి వైశాఖ శు|| ౫లు.

జ. స్థా. కంఠాత్మకూరు, జి. వరంగల్

ము. ర. ౧. పాండవప్రభావము
౨. ప్రచ్ఛన్నపాండవము
౩. భారతనాటకము
౪. సుమతీనాటకము
౫. హనుమద్విజయము
౬. మనువిజయము ప్రబంధము

అ. ర. ౧. ప్రభావతీ ప్రద్యుమ్నము
౨. ప్రహ్లాద
౩. రుక్మాంగద
౪. యాదగిరి మాహాత్మ్యము.
౫. శాంతాబాయి నవల.

౧౦౪. దేవులపల్లి వేంకటాచలపతిరావుగారు

జ. స్థా. దేశాయిపేట జి. వరంగల్

వ. ౩౬

అ. ర. ద్రౌపదీ పరిణయనాటకము.

౧౦౫. సిద్ధప్ప రాజయోగి గారు

జ. స్థా. సంగారెడ్డిపల్లి జి. కరీంనగరం

కు. కుమ్మరి

ము. ర. సిద్ధప్పవరకవి విజ్ఞానబోధిని

కవి వివరకవి. మహాయోగి సద్గురు సంస్కృతెలిసిన వాడు కాడు. ఆశువుగా చెప్పు చేస్తున్నాడు. మంచిభావములు కొన్ని కైకి వోపము లున్నను అట్లే ప్రకటించినాము. మ. ఎవరైనా ఇతరులు తెలియని బ్రహ్మము వంటి పరము సిద్ధుడు వంటి శిష్యుడులేడు" అని వ్రాసెను.

౧౦౬. జి. యం. దేవీ ప్రసాదు గారు

జ. స్థా. గుమ్మడెదు సంస్థానము జి. మహబూబునగరు

కు. వృష్ణియాదవ

వ. ౩౦

ఆ. ర. సనాతనధర్మము లోని శుద్ధి.

౧౦౭. శ్రీరాముల లక్ష్మీనారాయణ గారు

జ. స్థా. జి. వరంగల్

౧౦౮. ఇబ్బనూరు చంద్రయ్య గారు

తనవంశగురువులగు నిడుమామిడిస్వాములవారి మతములోగల మల్లికార్జున గురుస్తుతో నేకీభవించి అతిక్లిష్టసమాస శబ్దభూయిష్ఠమగు ఏకవింశతిస్తోత్రరత్నమంజూషను రచించెను,

జ. స్థా. ఇబ్బనూరు తా. ధారూరు జి. ఆత్రాఫుబల్దా

వ. ౬౦

కు. జంగము

౧౦౯. పైడిమఱ్ఱి వేంకటసుబ్బా రావుగారు

జ. నళ వైశాఖ శు. ౨. లు

జ. స్థా. అన్నెపర్తి గ్రామం జి. నల్లగొండ

ఆ. ర. ౧. సింగపురి కృష్ణేశ్వరశతకము

౨. బాలరామాయణము ౩. వేంకటేశ్వరస్తుతి తారావళి ౪. కాలభైరవప్రసన్నవచల

నోటు—వీరింటి పేరు పైడిమఱ్ఱి.

౧౧౦. నేరళ్ల వేంకటాచార్యులుగారు

బి. శతావధాని

ఆ. ర. అవధానములు

జ. స్థా. బండలింగాపురము

తా. జగ్త్యాల జి. కరీంనగరు

౧౧౧. శ్రీ. శే. అమరచింత రామ చంద్రకవిగారు

జ. స్థా. అమరచింత జి. మహబూబునగరము

వ. ౯౦ పైగా కింకట

ము. ర. కృష్ణార్జున జలక్రీడలు.

౧౧౨. శ్రీమతి లక్ష్మీబాయిగారు

కు. రెడ్డి

వ. ౨౦.

నివాసము. హైదరాబాదు నగరము.

జ. స్థా. కుమ్మరిపేట అలావేంకట నారాయణరెడ్డి దేశాయి పుత్రిక.

౧౧౩. రెవరెండ్ యం. వై, జీవరత్నం గారు

మతము క్రైస్తవులు

జ, స్థా. అనంతగిరి గ్రామం తా. సూర్యాపేట జి. నల్గొండ

వీరు క్రైస్తవ మత బోధకులు కొడిమేలలో మెథడిస్టు మిషను యొక్క అధిపతులు.

జ. ౧౮౯౭ క్రీ. శ.

వీరు తెలుగును చిలుకమర్తి లక్ష్మీనరసింహముగారివద్ద నేర్చిరి.

ము. ర. యోనా చరిత్ర

౧౧౪. పుల్లతుంబాక

దుర్గాప్రసాదరావుగారు

జ. స్థా. మహాదేవపురము తా. మధిర జి. వరంగల్

౧౧౫. పులిపాక

మహానంది శాస్త్రిగారు

జ. స్థా. గిర్మాజిపేట వీధి–వరంగల్

వ. ౪౪

ఆ. ర. శ్రీశైలఖండము

౧౧౬. చిలుకమఱ్ఱి

వేంకటనృసింహాచార్యులుగారు

జ. సిద్ధార్థి కార్తిక బహు

జ. స్థా. ముత్యాల నారాయణపురము తా॥ సిరిసిల్లా జి. కరీంనగరు

ఆ. ర. వేణుగోపాలశతకము

౧౧౭. [౧] శ్రీ కొండపల్లి గోపాలరావుగారు
[౨] శ్రీహరి రామలింగ శాస్త్రిగారు

[౧] జ. స్థా. అన్నపురెడ్డిపల్లి తా. మధిర జి. వరంగల్

వ. ౨౮

[౨] వీరిట్లు వ్రాసినారు.

„కొరుకొండకినాహ అనిసెట్టిపల్లి ప్రస్తుత నివాసము.

జ. స్థా. కలువపాముల గన్నవరం తా. కృష్ణా జిల్లా

వ. ౨౮

రేమిడిచర్ల తాలూకా మధిరలో యినాము మామిడిదార్ల మన్నా ఆయన కుటుంబములో భాగస్వామిని శతావధాని కవిరత్న బాల కవిభూషణ యిత్యాది బిరుదాంకితుడను" అని వ్రాసినారు.

వీరుభయులు జంటకవులు

వీరిరచనలు

౧. హనుమద్విలాసము
౨. పద్మిని
౩. ప్రణయసౌరభము
౪. రాజేశ్వరమాహాత్మ్యము
౫. మధుకుల్య
౬. నక్షత్రపతనము

౧౧౮. కీ. శే. కర్నమడకల అనంతాచార్యులుగారు

జ. స్థా. గద్వాల గద్వాలాస్థాన పండితులుగానుండిరి. న్యాయ వేద వేదాంత వ్యాకరణమీమాంసా సాహిత్యములందు చాలగొప్ప ప్రవీణులు. వీరిపాండిత్య ప్రకర్షకె యీయంశము గమనింపదగినది. కాశీనుండి శివకుమార పండితులనువారు గద్వాలకువచ్చి అనంతాచార్యులవారు పేరువిని తమ పాండిత్య ప్రకాశమునకై సభచేయించుటకు సభకు రాజనుబొంది యాసభలో తనకు జయించువారే లేరని శపథము చేసి యందఱి నోడించిరి. తర్వాత రాజుగారు అనంతాచార్యులవారిని ప్రార్థించి పిలిపించిరి. వారువాదమున నొక్క పూర్వపక్షమును ఖండించినంతనే శివకుమార పండితులు „వీరు అనంతాచార్యులవారుతప్ప యింకొకరుండరు" అని పలికెను. మ. హేమలంబి సం॥ కార్తిక శు॥ ౧ నాడు కాశీలోమరణించిరి.

ఆ. ర. (౧) మదన విజయభాణము (౨) ఆచార్యవింశతి (౩) ఆంధ్ర శబ్దచింతామణి. పేర్కొనదగినవి. ఇందుమూడవది ముద్రితము వారి కుమారుడు నంద్యాల అనంత రాఘవాచార్యుల వద్దనున్నవి.

౧౧౯. జాజాల వాసుదేవశర్మగారు

జ. కీలక నామసంవత్సరము

వ. ౨౮

జ. స్థా. గోపాలపేట సంస్థానము

ఆ. ర. ఆంధ్ర సత్యనారాయణవ్రతకథలు

౧౨౦. ఉదయరాజు శేషగిరరావు గారు బి. ఏ.

జి. వరంగల్

సంస్కృతాంధ్రాంగ్ల పారసీక భాషలందు కవిత్వము చెప్పగలుగువారు

ఆ. ర. ౧. మనోరమ
౨. భీష్మము
౩. కపోతము
౪. „కరీమా" తర్జుమా

వ. ౩౦

ప్రస్తుత నివాసము

ఫస్టు అసిస్టెంటు. మిడిల్ స్కూల్ పానకోల కరీంనగరుజిల్లా

౧౨౧. గంధము వేంకట నరసింహాచార్యులుగారు

వ. ౩౪

జ. స్థా. కొల్లాపురము జి. మహబూబునగరు

ము. ర. మాధవశతకము ధ్రువ చరిత్రము

అ. ర. సీతగీతలు

౧౨౨. కీ. శే. అన్నగారి వేంకట కృష్ణారాయుడుగారు

జ. స్థా. బీబీనగరం (హైద్రాబాదునగర సమీపము)

మ. ౧౫ ఏండ్లక్రింద

ఆ. ర. కృష్ణనామాంకిత స్త్రీవిరహ వీసశతకము.

అద్భుత రామాయణము

శీతికంటి శతకము

శ్రీరామనామ ప్రతిపాదిత ధైర్యశతకము

లక్ష్మీశతకము

౧౨౩ చిదిరెమఠము వీరయ్యగారు

జ. స్థా. మునికుంట నల్లగొండకు ౧౩ మైళ్లదూరమున ఆంధ్రభారత కర్తయగు [illegible]మర్తి సింగయ్యమహాకవిగారి శిష్యులు

ఆ. ర. శ్రీకృష్ణశతానందీయము

భల్లాణచరిత్రము

శరభవిజయనాటకము

చాటువులు

„ఇతడు నిత్యబ్రహ్మచారి ౩౫ సం॥క్రిందట విరాగియై శ్రీశైలవనమునుజేరి తపమాచరించుచుండెను. ౧౦ సం॥క్రింద నాబంధువులనే కులీకవిని గాంచితిమనిరి. ప్రస్తుతము జీవితుడో కాడో తెలియదు. ఇతడు నాపినతండ్రి" అనిచి. వీరభద్రశర్మగారు వ్రాయుచున్నారు.

౧౨౪. పెండ్యాల హనుమచ్ఛర్మగారు

జ. స్థా. ఆందోలు జి. మెదకు

జ. విశ్వావసు సం॥

౧౨౫. నల్లాన్ చక్రవర్తి ప్రతాప రాఘవాచార్యులుగారు

జ. ఓరుగల్లు

ము. ర. వేంకటేశ్వర నక్షత్రమాల

వేశ్యాముఖము

అ. ర. హైరావణచరిత్ర

శారదాశతకము

యాదగిరిలక్ష్మీనృసింహతారావళి

సీతాపతి స్తవము

బాలనీతి

గోపిక

బాలికానీతి.

౧౨౬. ముదిగొండ బ్రహ్మయ్య లింగంశాస్త్రిగారు

జ. స్థా. కరీమాబాదు జి. వరంగల్

వ. ౨[illegible]

౧౨౭. మేల్నాటి రంగయ్యగారు

మ. ౧౩౧౫ ఫ

వ: ౭౦

జ. స్థా. సురపురసంస్థానము జి: గుల్బర్గా

వీరిపూర్వులగు పురుషకారం కేశవయ్యఅను వారు గొప్పకవులు వీరనేక గ్రంథములు రచించినారు. గ్రంథాంతగద్యలో నీప్రకారము వ్రాసియున్నారు. „శ్రీమత్సురపురసంస్థానస్థిత శ్రీవేణుగోపాలచరణారవిందమిళింద దాయమానమాన సకలకోపరిష్కృత గోత్రత్రిమత స్థాపనాచార్య మహాభాష్యకార యతిమాత్రద్రావిడామ్నాయ ప్రవర్తకగీర్వాణాంధ్ర కర్ణాటకత్రివిధకవితావిశారద మేల్నాటి గోష్ఠీవర్యరంగయార్యకవి"

వీరికుమారులు నంబరు [౩౧]

౧౨౮. వెల్లాల సదాశివశాస్త్రులవారు

జ. స్థా. అయ్యవారిపల్లె జటప్రోలు సంస్థానము జి మహబూబునగరు

సంస్థానాస్థానకవులు ప్రజగత్ప్రసిద్ధిగాంచిన అక్షంతల సుబ్బాదీక్షితుల మేనల్లుడు.

ఆ. ర. ౧. స్త్రీధర్మప్రదీపిక ౨ అచ్యుతస్వామిచరిత్రము ౩: మూర్తిత్రయాభేద విచారము ౪. ఆఖ్యాతచింతామణి ౫. శబ్దతత్త్వప్రకాశికా ౬. దత్తాశౌచవిచారము ౭ ప్రత్యాబ్దికనిర్ణయము

ము: ర. ౧. కన్యకాంబాచంపు ౨. వెలుగోటివంశచరిత్రము ౩: సురభివంశ చరిత్రము ౪ ఆంధ్రులచరిత్రవిమర్శనము ౫. కావ్యాలంకారసంగ్రహము ౬. ఆంధ్ర దశరూపవిమర్శనము ౭. పారిజాతచంద్రిక ౮. నామిరెడ్డిచరిత్రము ౯. యతినిందానిరాకరణము ౧౦. ఖండనాభాసనిరాసము ౧౧. రామానుజ గోపాలవిజయము ౧౨. కంఠీరవచరిత్రము ౧౩. విద్యావాభాసనిరాసము ౧౪. చంద్రికాపరిణయ వ్యాఖ్య ౧౫: రామచంద్రచరిత్రము

జ. శా.శ. ౧౭౮౩ దుర్మతి కార్తీకశు౧౦

వీరిగురువులు-అక్షంతల సీతారామశాస్త్రిలు

అలంపూరి మల్హారి శాస్త్రిలు కాశీలోని

మానవల్లి గంగాధరశాస్త్రిలు

బొబ్బిలి మహారాజాగారిచే ౨-౩ పర్యా

యములు ౧౧౧౬రు: బహుమతులుగొందిరి.

మ. ౬౫వవీట శా: శ. ౧౭౪౩: క్రోధన పుష్య బ ౨

౧౨౯. చిదిరె రాజేశ్వరరావుగారు

జ: శుభకృత్ మాఘశు౫

జ. స్థా: అందోలు మెదకజిల్లా

మ: ౧౦ సం॥ క్రితము

౧౩౦. అమరవాది వేంకటనృసింహాచార్యులుగారు

జ. ఆనంద ఆశ్వీజ బ౧౦

జ. స్థా. ముస్తాబాదు

తా. సిరిసిల్ల జి. కరీంనగరు

౧౩౧. ఏటూరి సత్యనారాయణ గారు

జ. స్థా. చిత్తలూరు తా॥ సూర్యాపేట జి. నల్లగొండ

వ. ౨౦

౧౩౨. మాటేటి గోపాలరావు గారు

వీరు ప్రతివాది భయంకర వేదాంత దేశికుల శిష్యులు

ఆ. ర. సింధుమతీవిలాస ప్రబంధము గార్ల వెంకటేశ్వరసీస శతకము

వీరు నంబరు [౧౮] గారి పెద్దతండ్రిగారు సంస్కృతాంధ్ర కవులు.

జ. స్థా, గార్ల జి: వరంగల్

౧౩౩ మునిపట్లపట్టాభి రామ రావుగారు

జ. స్థా. తిరుమలగిరి తా. పరకాల జి. కరీంనగరు

వ. ౪౦

ము. ర. విజయోర్వశీయము

ఆ. ర. రాధామాధవోద్వాహము దీన సంరక్షకశతకము.

౧౩౪. వీరవల్లి నృసింహాచార్యులుగారు

బి. శతావధాని

వ. ౩౮

జ: స్థా: మడికొండ జి: వరంగలు

౧౩౫. కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారు

బి. సాహిత్య శిరోమణి

జ. స్థా. వనపర్తి జి. మహిబూబునగరం

౧౩౬. గండూరు వేంకటశర్మగారు

జ. స్థా. వ్యాపర్ల వనపర్తి సంస్థానం జి. మహిబూబునగరు

జ. రాక్షస చైత్ర శు॥ ౧౨

౧౩౭. వనం సీతారామ శాస్త్రిగారు

కొల్లాపురము ఆస్థానపండితులు

వ. ౪౫

జ. స్థా. కొల్లాపుర సంస్థానము.

౧౩౮. గొబ్బూరు సంజన్నగారు

జ: స్థా. గద్వాల జి. రాయచూరు

వ. ౫౨

ము. ర. ఆదిశిలాక్షేత్ర జీర్ణోద్ధార వ్యాసములు

అ. ర. శ్రీగిరిశాచల వేంకటేశ్వరశతకము

౧౩౯. భావి కృష్ణశాస్త్రిగారు

పి. రాడ్భగవాఙ్నాస రక్షితనారాయ
ణపురంబు మన్నివాస పురవరము
సరసపద్యమ్మత సద్భావివంశ సా
గరము మజ్జన్మకోకరమువరము
ఆంధ్రగీర్వాణ ప్రబంధకారక పరి
చయము మద్వ్యాప్తధాచయము నమము
నవరసాలంకృతి నాటక కావ్యాది
పరిశీలనోక్తి మత్ప్రకృతశక్తి
సప్తవింశతివత్సర సమమువయము
సలలితంబైన మద్వ్యాప్త కులమమలము
మాధవాంఘ్ర్యర్చితంబుమన్మనముఘనము
సరసమహా కృష్ణనామమిదో సరసులార.”

అని కవిగారు వ్రాసుకున్నారు.

౧౪౦. ఆర్తి కిష్టయ్యగారు

జి. కరీంనగరు

౧౪౧. రంగరాజు వేంకట కిషన్ రావుగారు

జ. స్థా. లద్దనూరు తా. జనగాం, జి. నల్లగొండ.

౧౪౨. తూము వరదరాజులుగారు

జ. స్థా. వరంగల్
వకీలువృత్తి
వ. ౪౫.
వీరి వంశీయులు సంబరు (౩-౪౭) గొప్ప
కవులు.

౧౪౩. పులిజాల గోపాలరావుగారు

జ. స్థా. దోనిపాముల తా. పర్కి
జి. అట్రాపుబల్దా
వ. ౨౫
త: ర. విజయ భాస్కరము నాటకము:

౧౪౪. అయితరాజు కొండల్ రావుగారు

జ. స్థా: వరంగల్
ప్రస్తుతము వవపత్రిలో నున్నారు.
జ: బహుధాన్య-భాద్రపద బ౩ం
ము: ర: ఉర్దూ తెనుగు నిఘంటు

౧౪౫. అమరచింతపద్మనాభయ్యగారు

జ: స్థా. అమరచింత జి. మహబూబు
నగరం
ము:ర. చంద్రగిరి రామలింగేశ్వరశతకము

౧౪౬. బొమ్మకంటి
యోగానందరావుగారు

జ. స్థా. కలకోట తా. ఖమ్మం
జి. వరంగల్
అ. ర. హనుమచ్ఛతకము
నృకేసరిశతకము
రాఘవశతకము
కోదండరామ శతకము

౧౪౭. చిదిరె లక్ష్మణశాస్త్రి గారు

జ. వికారి ఫాల్గుణబ౭
జ. స్థా. అందోలు జి. మెదకు
అ. ర. శ్రీనివాసచరితము
విశాలాక్ష్మీయుద్వర నాటకము
మెదకు సంస్థానాధీశ్వర చరిత

౧౪౮. నరహరిగోపాలాచార్యులుగారు

వ. ౨౫
జ. స్థా. తిమ్మర తా. హుజూరునగరు
జి. నల్లగొండ

ము. ర. జానకీనాయక శతకము
శ్రీకృష్ణశతకము
అ. ర. శ్రీరామభద్రస్తుతి

౧౪౯. తిరుమలబుక్కపట్నం రంగా
చార్యులుగారు

సుప్రసిద్ధ కిరీటి వారి వంశీయులు
జ. స్థా. ఆత్మకూరు (సంస్థానము)
జి. మహబూబునగరు

౧౫౦. మోటుపల్లి కృష్ణమా
చార్యులుగారు

జ. స్థా. కల్లెడ జి. వరంగల్
వ. ౩౩.
వీరి అన్నగారగు కే. శే. శ్రీనివాసా
చార్యులు కవులు.

౧౫౧. ఆత్మకూరు అంజనిదాసుగారు

ఇతడు సహజకవి. గురుముఖమున విద్యా
వ్యాసంగ మొనరింపలేదు. వ. నిరక్షరాస్యుడు [?] [ఉడిక]
వ. ౪౦ జ. స్థా. ఆత్మకూరు గ్రామము
జి. నల్లగొండ
ము. ర. శ్రీరామకృష్ణ భజనావళి
పరమాత్మ భజనావళి

౧౫౨. వైద్యం రాజారాంగారు

జ. స్థా. అమ్మాపురము జాగీరు తా
జనగాం. జి. నల్లగొండ.

౧౫౩. కందాళలక్ష్మణాచార్యులుగారు

జ. స్థా. అందెబండ తా. దేవరకొండ
జి. నల్లగొండ
వ. ౬౦
౬ హరికథలు రచనలు అన్నియు నము
ద్రితములు.

౧౫౪. బి. కృష్ణదేశికాచార్యులుగారు

జ. స్థా. అమరచింతసంస్థానము ఆత్మ
కూరు.
వీరు కిరీటివేంకటాచార్యులవంశమువారు

౧౫౫. శ్రీరాణీ వేంకటలక్ష్మమ్మ సర్ దేశాయిగారు

వ. ౪౯
భర్త. కీ. శే. రాజా వేంకటమర్యారెడ్డిగారు.
వీరు పాపన్నపేట సంస్థాన పరిపాలకులు
కు. రెడ్డి.

౧౫౬. గొట్టుపర్తి సుబ్బారావు గారు

జ. హేవళంబి ఆషాఢ శు ౧౧
హైకోర్టువకీలు
అ. ర. వెంకటేశ్వరశతకము
వీరిపూర్వులందఱను కుంచవర్తి గ్రామం మధిర తాలూకాలో నుండెడివారు గాని యిపుడు మాటపల్లి గ్రామం యిల్లెందు తాలూకాలో నున్నారు.

౧౫౭. కే. రామచక్రంగారు

జ. స్థా. ఖమ్మం

౧౫౮. పూజారి సోమలింగంగారు

జ. స్థా. రఘునాథపురము
తా. భువనగిరి జి. నల్లగొండ వ. ౫౫

౧౫౯. రెడ్డిసెట్టి హనుమద్దాసు గారు

జ. స్థా. బీబీపేట జి. నిజామాబాదు
ము. ర. జ్ఞానబోధాధ్యాత్మలు
మ. ౬ ఏండ్ల క్రితము

౧౬౦. కీ. శే. రూఖ్బానుపేట రత్నమ్మ గారు

జ. స్థా. ఇప్పటూరు
నివాసము. రూఖ్బానిపేట తా. పర్గి
ము. ర. వేంకటరమణ శతకము
శివమణిపంజి
శ్రీనివాసశతకము
బాలబోధ
అ. ర. కృష్ణునిదశావతారవర్ణన వ. ౭౨
మ. ౫ ఏండ్లక్రిందట కు. రెడ్డి

౧౬౧. గుండాము క్రిలింగముగారు

జ. సాధారణ పుష్యము
జ. స్థా. వరంగల్ [గిర్మాజీపేట]
ము. ర. రాజరాజేశ్వరీశతకము
అ. ర. సింధుసేనోపాఖ్యానము
రాజేశశతకము
నళచరిత్ర
ప్రాణలింగశతకము
భాస్కరనాటకము
రాజరాజేశలింగ శతకము
ప్రతాపరుద్రచరిత్ర
రాజవంశశతకము
నీతిశాస్త్రము
ధూర్జటిశతకము
కేదారేశ్వరశతకము

౧౬౨. వ్యాపర్ల మహబూబలీ గారు

మతము. ముసల్మాను
జ. స్థా. వ్యాపర్ల జి. మహబూబునగరు
గురువులు అనుముల వేంకటసుబ్రహ్మణ్య శర్మగారు. ఎవరో ,,యితడుతురక యితనికేమికవిత్వము వచ్చును'' అని ఆక్షేపింప వారిట్లుచెప్పిరి.

క. తురకకులసుంబాంధ్రం
బెరిగి సశాస్త్రంబుగాగ నింపుగకవితన్
ధరణిరచింపగలేనని
పరిహాసముచేయమీర బాడియెయార్యా

క. ధరణీసుర కవిశిఖను
నరవరకవితావలోక నంబున నేని
కరణికవిత్వంబల్లగ
బరకవితాచోరుడంచు బలికితివార్యా.

౧౬౩. పేరక రామానుజాచార్యులుగారు

జ. స్థా: హైద్రాబాదునగరము వ. ౨౯

౧౬౪. నలంతిఘుల్ చక్రవర్తులరంయాల సింగరాచార్యులు గారు

జ. సాధారణ వైశాఖబ౨
వీరు నం (౧౩౬) గారికుమారులు.
బి. ఉభయభాషా ప్రవీణ
అ. ర. భయంకర మానవవ్యాఘ్రము
పరమపదవిలాసము
చంద్రకళాగర్వనిరసనము సంస్కృతము
జ. స్థా. (ఎల్లమ్మబజారు) వరంగల్.

౧౬౫. బద్దిరాజు రాఘవరంగారావుగారు

జ: విజయ ఫాల్గుణ బ౧౪
జ. స్థా. ఇనుగుర్తి తా. మహిబూబా
బాదు జి. వరంగల్
ము. గ్ర. ౧ ఉపదేశరత్నమాల
౨ తిరుప్పళ్లాండు
౩ నవలలు
౪ భక్తిసారచరిత్ర
వి. గోలకొండపత్రిక. వీరునంబరు ౧౮౦౧
గారిసోదరులు ౧౨ గ్రంథములు ఈ
యుభయులు రచించినారు.

౧౬౬. నలంతిఘల్ చక్రవర్తుల తంయాల లక్ష్మీనృసింహా చార్యులుగారు

జ. తారణ జ్యేష్ఠశుద్ధ
జ స్థా. [యల్లమ్మ బజారు] వరంగల్
బి కవినాథ
ము. గ్ర. ముకుందశతకము
రమేశశతకము
అచ్చతెనుగు కుబ్జాకృష్ణ విలాసము

అ. గ్ర. శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిరోష్ఠ్యకైకయ రాజనందన చరిత్ర శ్రీ రామాష్టకథాస్తోత్రము. [సంస్కృతము] నిర్వచనకుభాంగీ కల్యాణము. నిరోష్ఠ్యకాంతేయచరిత్రయోగభూషణోపాఖ్యానము ప్రచండ పరశురామము సూర్యరాజపురాణము ఆంధ్రతత్త్వత్రయము శుద్ధాంధ్రరామాయణసంగ్రహము వేల్పుకొండ క్షేత్రమాహాత్మ్యము పాదుకాపట్టాభిషేకము హేమాంగీవిలాసము శకుంతల, ధంసా జీజీవితము, భగవదవబోధ, శ్రీ శ్రియఃపతిసంవాదము. గంధవతి యుత్సవము: ఉంజల్ ఉత్సవము, అలంకారార్చనము,

౧౬౭. విద్యార్ణ గోవర్ధన అళహసింగరా చార్యులుగారు

జ. స్థా. ఇభురాంపేట తా. మిర్యాల
గూడ జి. నల్లగొండ

౧౬౮ వేలూరు మాణిక్యరావు గారు

జ. స్థా. గడిచర్ల తా. వరంగల్

౧౬౯. కే. వీ. నరసింహాచార్యులుగారు

జ. స్థా. రెడ్లపాక జి. వరంగల్

౧౭౦. కవి రంగదాసుగారు

కు. నంబివైష్ణవ
జ. స్థా. నూరవరము జి. మహిబూబ
నగరు
వీరివంశము లో శేషయ్యాఅను వారు కవులై
యుండిరి.
వీరు సాముద్రికము, జ్యోతిషము, జలార్గ
ళాది శాస్త్రముల నెరుగుదురు.

౧౭౧. శ్రీ రిసినహాల్ కృష్ణమాచార్యులుగారు

బి. అష్టావధాని, దైవజ్ఞశిఖామణి
జ. స్థా. మోరతాడు తా. ఆరుమూరు
జి. నిజామాబాదు వ. ౩౦.
ము. గ్ర. కళాశాలాభ్యుదయము, కోరు
ట్లజగ్త్యాల అవధానములు, పద్మావతీపరిణ
యము, రుక్మిణీకల్యాణము, మనోజవిజయ
బాణము; గీతతత్త్వమీమాంసా గ్రంథము

౧౭౨. సముద్రాల లక్ష్మీనృసింహా చార్యులుగారు

వ: ౪౦
జ స్థా. ఆత్మకూరు జి: వరంగల్
ము. గ్ర. గోదాస్తవము
అ. గ్ర. లక్ష్మీనృసింహశతకము
రామానుజనేయము

౧౭౩. టీ. కృష్ణశాస్త్రిగారు

జ శుభకృత్ ఆషాఢ శు. ౫.
జ. స్థా. పదిరె తా. శిరిసిల్ల జి: కరీంనగరు
బి: అష్టావధాని. వీరితండ్రిగారగు లక్ష్మ
ణశర్మగారు సుప్రసిద్ధకవులు వారు శ్రీరా
మచంద్రశతకమును రచించినారు. అ
ముద్రితము.

౧౭౪. నేరళ్ల వేంకటాచార్యులుగారు

వ. ౨౩. జ: స్థా. బండలింగాపురము
తా. జగ్త్యాల, జి. కరీంనగరు
అ. గ్ర. అతిసుందర విలాసము

౧౭౫. పరవస్తు నంబెరుమాళ్లుగారు

జ. స్థా. గూడెము తా. శిరిసిల్ల జి: కరీంనగరు. ఆ. ర. యోగభూషణచరిత్ర, నరహరిదాసుచరిత్ర, తిరుప్పావు. వ. ౪౦.

౧౭౬. పల్లా చంద్రశేఖరశాస్త్రిగారు

జ. స్థా. కేతేపల్లి గోపాలపేట సంస్థానము జి. మహబూబునగరు, వ. ౨౮

౧౭౭. ఆవునూరు వేణుగోపాలరావు గారు

జ. కీలక పుష్య బ. ౧౧ జ. స్థా. ఆవునూరు తా. సిరిసిల్లా జి. కరీంనగరు
ఆ. ర. జోహరాబాయి నవల

౧౭౮. శ్రీ హెచ్. గుండేరావుగారు వాచస్పతి

బి. వాచస్పతి
ఉద్యోగము నాజిము తాలూక్దారు గద్వాల సంస్థానము
ఆ: ర. [౧] ప్రవాసీ [౨] చైత్యవిలాసము [౩] తత్త్వముక్తావలీ.
అన్నియు సంస్కృతమందే.

౧౭౯. శేషభట్టర్. వేంకటరామానుజాచార్యులుగారు

హైకోర్టువకీలు గారు జ ౧౨ ఖుర్దాదు ౧౩౦౯ ఫ. జ. స్థా. నల్లగొండజిల్లా ప్రకృతము హైద్రాబాదులో నివాసము
ము. ర. [౧] ప్రాకృతదాంపత్యము [౨] నల్లగొండ చరిత్రము.
ఆ. ర. భావప్రపంచము

౧౮౦. యం. రామకృష్ణారావుగారు

జ. సాధారణ శ్రావణ బ. ౧
జ. స్థా. కొల్లాపురము జి. మహబూబునగరు బి. చిత్రవిశారద
ర. చూడుడు నం: (౯౮)
స్నేహలతా కవితా సంఘసభ్యుడు
"నిర్వేదము" యొక్క చిత్రము ఈ కవిగారే చిత్రించినారు. కావునవీరు కవితాశిల్పకులంబారగులు.

౧౮౧ కే. శే. వడగం రాజేశ్వరరావు గారు

వీరును కేమిడిచర్ల వేంకటకృష్ణారావు గారును జంటకవులు. రాజకృష్ణకవులను పేరుతో వ్రాయుచుండిరి.

౧౮౨. కీ. శే. బెల్లముకొండ వేంకటాచార్యులు గారు

జ ౧౩౧౨. ఫ. ప. ౧౩౪౮. ఫ.
జ. స్థా. వడ్డేపల్లి తా॥ మేడిచల్ జి. అత్రాఫు బల్దా.
ము. ర. సుకుమారి నాటకము.
ఆ. ర. నళినివిభాకరీయము. [పద్యకావ్యము]

౧౮౩. ఓరుగంటి లక్ష్మీనారాయణ శాస్త్రులుగారు

జ. స్థా. సింగవటము. కొల్లాపురముసంస్థానము మహబూబునగరము జిల్లా.
వ. ౩౮.
ఆ. ర. శ్రీలక్ష్మీనృసింహస్థలమాహాత్మ్యము.

౧౮౪. గోవర్ధన సింగరాచార్యులు గారు

వ: ౬౦:
జ. స్థా. బెముగల్. సంస్థాన బండలింగాపురము. తా॥ జగ్త్యాల జి; కరీంనగరు.

౧౮౫. యం. ఉమామహేశ్వరరావు గారు

వ ౩౬
జ. స్థా. కొల్లాపురము, మహబూబునగరము జిల్లా.
వీరు తమతండ్రిగారికాలము నుండి [౬౦ సం॥ నుండి] యీసంస్థానములో నివాసమేర్పరచుకొని నిలిచిపోయినవారు.
ఆ. ర. రాఘవము.

౧౮౬. నల్లాన్ చక్రవర్తుల ప్రతాపం రాఘవాచార్యులు గారు.

జ. స్థా. వరంగల్.
వ. ౨౮.

౧౮౭. పస్పుల కోవూరు భరతయ్య గారు

వ. ౪౦
జ. స్థా. పస్పుల. తా॥ నాగరకర్నూలు. జి. మహబూబునగరు.

ప్రకృతముండునది జింకలపల్లి గ్రామం గద్వాల సంస్థానము.
ఆ. ర. తిరువాయిమడి [వాస్తువర్గ గణితము.]
వీరితండ్రిగారగు వల్లభరాయడు ఉత్సవ మాహాత్మ్య సంగ్రహము: అను గ్రంథకర్తలు.

౧౮౮. [౧]వేలూరు సత్యనారాయణ రావుగారు

వ. ౧౯;
జ. స్థా. చిత్తలూరు గ్రామం

[౨] బోయినేపల్లి రంగా రావుగారు

రాక్షస. శ్రావణ బ. ౭
జ. స్థా. చిత్తలూరు తా. సూర్యాపేట జి. నల్లగొండ వీరుభయులు జంటకవులై నను వం. ౧౫౧ పద్యములను ఏటూరు వారును. యీనంబరులోని పద్యములను రెండవవారును వేరుగా వ్రాసిపంపినారు:

౧౮౯. బూర్గుల రామకృష్ణారావుగారు బి. ఏ. ఎల్ ఎల్. బి.

వ. ౪౦. జ. స్థా. బూర్గుల జి. మహబూబునగరు.
రచనలు ఖండకావ్యములు. వీరి మాతామహులగు పుల్లమరాజు నరసింగరావుగారు కవులు వారురచించిన గ్రంథములువీరివద్ద నున్నవి. వీరు ద్వితీయాంధ్రమహాసభాధ్యక్షులు: సుప్రసిద్ధులు.

౧౯౦. కే. యస్. జాషువాగారు

జ. స్థా. సూర్యాపేట జి. నల్లగొండ
మతము క్రైస్తవులు

౧౯౧. అజ్మతుల్లాగారు

మతము. ముసల్మాను వ. ౩౨

జ. స్థా దేవరకొండ జి. నల్లగొండ
ఆ. ర. సత్యసింధుచరిత్ర, తత్వపుష్పము, మార్కండేయ జననము
వం (౩౩౦) సోదరులు.

౧౯౨. కూడవెల్లి శ్రీనివాసరావుగారు

జ. స్థా. దూడవెల్లి జి. మహబూబునగరు
ఆ. ర. మనుచరిత్ర, రామాయణము

౧౯౩. రంగరాజు వేంకట ధర్మారావుగారు

జ. స్థా. నర్మెట తా. జనగాం జి. నల్లగొండ వ. ౨౫
ఆ. ర. శ్రీరామరామ శతకము

౧౯౪ బాలసరస్వతి కందాళ వేంకట నరసింహాచార్యులుగారు

జ. స్థా. రామన్నపేట జి. వరంగల్
వ. ౨౨ బి. బాలసరస్వతి
ఆ. ర. సావిత్రీపరిణయ నాటకము

౧౯౫. సోమరాజు ఇందుమతీ బాయిగారు

జ. స్థా. అమ్మపాలెము తా. మధిర జి. వరంగల్. వ. ౨౩
ఆ. ర. శకుంతలా పరిణయము, పతిభక్తి శ్రీరంగదేవస్తోత్రము వేణుగోపాలస్వామి శతకము

౧౯౬. కీ. శే. కోదాటి రామకృష్ణా రావుగారు బి. ఏ.

చిన్నవయస్సుననే ౨౮ సం॥ క్రితము చనిపోయిరి జ. స్థా. సూర్యాపేట జి. నల్లగొండ

౧౯౭ బోయినపల్లి విశ్వనాథ రావుగారు

జ. స్థా. రావిపహాడు తా: సూర్యాపేట జి. నల్లగొండ

౧౯౮. పల్లా రామచంద్రశర్మగారు

జ. స్థా. కల్వరాల గ్రామం జి మహబూబునగరు. వ. ౨౫

౧౯౯. తాటిపర్తి గోపాలాచార్యులుగారు

వ: ౨౦. జ. స్థా రాజనగరము జి. మహిబూబునగరు.

౨౦౦. చెన్నమరాజు కొండలరావుగారు

జ. స్థా. కొందుర్గు జి. మహబూబునగరు విలాసము మున్సిఫ్. ధర్మాబాదు

ము. ర. వేంకటేశ్వర శతకము

అ. ర. తెనుగు తిరువాయిమొడి వీరి మాతామహులు కవులు

౨౦౧. బీ. కే. వేంకటాచార్యులుగారు

వ. ౩౬

ము. ర. (౧) సత్యనారాయణవ్రతము.
(౨) రామపూజావిధానము.

యితరులతోగూడ రెండుపద్యకావ్యములువ్రాసి ముద్రించినారు.

అ. ర. శ్రీమదాంధ్ర రామాశ్వమేధము. వంశము. ఆంధ్రపూర్ణాచార్యులు వీరికూటస్థులు. సంస్కృతమున ప్రపన్నామృతమును వీరిపూర్వులు వ్రాసినారు.

జ. స్థా. బిజినపల్లిగ్రామము, తా. నాగరకర్నూలు. జి. మహిబూబునగరు.

౨౦౨. వేంకటరామకృష్ణ కవులు

జ. స్థా. పింగారము సూర్యాపేట.

తా. నల్లగొండజిల్లా.

వ. ౨౨.

ము. ర. రాలినపూవు.

(౧) గాదే వేంకటరావుగారు. (౨) రామకిషన్ రావుగారు. ఉభయులనుకలిసి వేంకటరామ కృష్ణకవులనుపేరునతఖుంచు వ్రాయుచుందురు.

౨౦౩. చెన్నమరాజు వేంకటేశ్వర రావుగారు

జ. స్థా. కొణుదుర్గుగ్రామము. తా. పరిగి. జి,మహిబూబునగరము.

అ. ర. ఒకనాటకము.

౨౦౪. రాఘవనగరం రామసింహముగారు

కు. బొందిలి.

జ. స్థా. రాఘవనగరము. జి. నల్లగొండ

ము. ర. విశ్వకర్మ శతకము:

౨౦౫. అభినవపాణిన్యాచార్య నరసింగశాస్త్రిగారు

జ. స్థా. అచ్చంపేట. జి. మహిబూబు నగరు,

వ. ౫౦.

౨౦౬. కీ. శే. వేంకటపౌండరీక యాజులవారు

జ. స్థా. కుక్కునూరుపల్లి. తా. సిద్ధిపేట. జి. మెదకు

వీరు ౨౫ సం॥ వరకే ఘనాంతము యజుర్వేదము అభ్యసించిరి. ౨ పౌండరీకాంత శ్రౌతప్రయోగత్రయము నేర్చిరి. అసామాన్యసాహితీవిద్య నభ్యసించిరి. సంగీత జ్యోతిషములందు ప్రౌఢిమకలదు. దోంతిసంస్థానమువారు వీరిని రప్పించిరి. స్థానవిద్వాంసులజేసి యినాములిచ్చిరి.

రచన. శ్రౌత సూత్రవివరణము. తన ౬౩ వ సం॥న రౌద్రి అధిక శ్రావణ బ॥ ౨ నాడు చనిపోయిరి. వీరిశిష్యులలో నొకరు. నం. (౨౫౪)

౨౦౭. కీ. శే. శ్రీకృష్ణానంద భారతీ దేశికులవారు

జ. స్థా. కుక్కునూరు. జి, మెదకు. వీరి పూర్వాశ్రమనామము యామవరము కృష్ణశాస్త్రిగారు. జ్యోతిష పండితులు. సాహిత్యచక్రవర్తి యని విద్వాంసులచే పొగడ్త గాంచినారు వీరు నంబరు (౨౫౪) గారికి తాతగారు. ప్రాథమిక గురువులును తమ వ: ౬౦ వ సం॥ విరోధికృతులో చనిపోయిరి.

అ. ర. సీమంతీని పరిణయ చంపు.

వీరుయత్యాశ్రమము స్వీకరించిన కొంత కాలమునకు పరమపదించిరి.

౨౦౮. ఎం. వి. మాధవరావుగారు

జ. స్థా. చెన్నూరు గ్రామము. జి. ఆసిఫాబాదు.

వ. ౨౨

౨౦౯. కీ. శే. శ్రీరామకవచం కృష్ణయ్యగారు

జ. స్థా. నారాయణపురము సంస్థానము జి. నల్లగొండ.

జ. ౧౮౬౩ క్రీ.శ. మ. ౧౯౨౬ క్రీ.శ.

ఆ. ర. భానుమతీ పరిణయము. యక్షగానము. హరిప్రియ నాటకము. శాకుంతలము. సంస్థానచరిత్ర.

౨౧౦. చకిలం శ్రీనివాసశర్మగారు

జ. స్థా. ఇంద్రుగొండె. తా. సూర్యాపేట. జి. నల్లగొండ

౨౧౧ కీ. శే. షబ్నవీసు వేంకట రామనరసింహారావుగారు

౪౫. సంవత్సరముల క్రింద కీర్తిశేషులైరి. "నీలగిరి" యను వారపత్రికను ఐదు సంవత్సరములు నడిపిరి.

జ. స్థా. నల్లగొండ.

౨౧౨. మరింగంటి సీతారామానుజాచార్యులుగారు

జ. స్థా. మల్లంపల్లి. తా. జన్గాం. జి. నల్లగొండ

౨౧౩. పాటుకూరు అనంతరామయ్యశర్మగారు

జ. స్థా. నారాయణపురము. జి. వరంగల్,

వ. ౪౬.

౨౧౪. నలంతిఘుల్ చక్రవర్తుల తంయాల వేంకట నృసింహాచార్యులుగారు

జ. పరీధావి, ఫాల్గుణ బ. ౧౦

జ. స్థా. గోవిందనగరం. జి. వరంగల్.

వ. ౨౧.

ఆ. ర. భయంకరపిశాచభవనము (నవల) కమలాకుమారి. నాటకము.

౨౧౫. శేషంజగన్నాథాచార్యులుగారు

జ. స్థా. మంకాల తా॥ షహాబాదు

జి. అత్రాఫుబల్దా జ. రక్తాక్షి మార్గశిర శు ౩. వ. ౫౦

ఆ. ర. (నాటకములు) సుమతీ స్వయంవరము, మయూరధ్వజ, బభ్రువాహన, విప్రనారాయణ రాజసూయాశ్వమేధము ఈ హరికథలున్ను రచించినారు.

౨౧౬. కీ. శే. దొంతిరెడ్డి పట్టాభిరామారెడ్డిగారు

జ. స్థా. యాముజాల జి. అత్రాఫుబల్దా

బి. శృంగారకవి మ. సుమారు ౩౦ఏండ్ల క్రింద

ము. ర. ఆంధ్రపూర్ణాచార్య ప్రభావము (ప్రబంధము)

౨౧౭. కవిసార్వభౌమ శతావధాని వరకూరు వేంకటశాస్త్రిగారు

జ. స్థా. సురపురము సంస్థానము

జి. గుల్బర్గా బి. కవిసార్వభౌమ

మ. సుమారు ౩౦ఏండ్లక్రితము

ము. ర. పాండవాశ్వమేధచంపు సంస్కృతము

౨౧౮. కీ. శే. రంగాపురము వాడాల నరసింహముగారు

మ. ౩౫ సం॥ క్రిందట

జ. స్థా. రంగాపురము తా. కల్వకుర్తి

జి. మహబూబునగరు. కు. నియోగి

౨౧౯ శ్రీరామకవచం అనంతశాస్త్రిగారు

జ. స్థా. నారాయణపురము సంస్థానము

జి. నల్లగొండ జ ౧౩౦౪ ఫ.

నం (౨౦౯) గారి కుమారులు వీరు సద్విస్మృతాంధ్ర కవులు

౨౨౦. చొల్లేటి నరసింహ శాస్త్రిగారు

క. ౧౮౭ జ. స్థా. ఖిలేషాపురము తా. అంబరుపేట జి. అత్రాపుబల్దా

ఆ. ర. అణిముత్యము, స్వధర్మము, నీతి గీతలు.

౨౨౧ కే. వి. పురుషోత్తమరావుగారు

హైకోర్టుకకీలు జ. స్థా. చెన్నూరు గ్రామం తా. మధిర జి. వరంగల్

ఆ. ర. ఆనందము

౨౨౨ జి. రాధాకిషన్‌గారు

జ. స్థా. బుట్టారెడ్డి జి. కరీంనగరు

ఆ. ర. ఋతుసంహారము తెనుగుసేత

౨౨౩ కీ. శే. అవధానము శేష శాస్త్రిగారు

జ. స్థా. అయ్యవారిపల్లె. జటప్రోలు సంస్థానము జి. మహబూబునగరు ఆస్థాన విద్వాంసులుగానుండిరి.

ము. ర. వీరును సం(౧౮౯౨)కలిసి చంద్రికాపరిణయ వ్యాఖ్యను, సురభివంశచరిత్రను కావ్యాలంకారసంగ్రహమును వ్రాసిరి

మ. ౫౦ ఏండ్లక్రితము

౨౨౪. గార్లపాటి రాఘవరెడ్డిగారు

జ. స్థా జి వరంగల్

వీరు లక్ష్మీకాంతరావు గారను వారును లక్ష్మీకాంతరాఘవ కవులనుపేర అనేకపద్యములు ప్రకటించినారు.

౨౨౫. మాడభూషణం దేశికాచార్యులుగారు

జ. స్థా: పెద్దఆలూరు వ. ౩౫

ఆ. ర. అభినవ భాణము.

౨౨౬. యామవరం వేంకటరాజ శర్మగారు

జ. స్థా. కుక్కనూరు జి. మెదకు

౨౨౭. చిరుమర్తి నారసింహకవిగారు

జ. స్థా. కంపాలపల్లె తా. మిర్యాలగూడ జి. నల్లగొండ

మ. సుమారు ౪౦ ఏండ్ల క్రిందట: ౭౦ ఏండ్లవృద్ధులై చనిపోయిరి.

ఆ. ర, ఇంద్రనారద సంవాదము:

„ఇవిగాక వీరుచాలగ్రంథములు రచించిరి. కాని వీరి మనుమలగు సింగయ్యగారి అజాగ్రత్తవలన పోగొట్టుకొని పోయినవి.” అని శ్రీ. హనుమంతురెడ్డిగారు వ్రాసినారు. ఈకవిచనిపోవునప్పుడొకమిత్రునికోరికపై సూర్యస్తోత్రము చేసెనట. ఆసూర్య భగవన్నవరత్నము లాశువుగా చెప్పి ప్రాణములు విడిచిరి. ఆపద్యములుగూడ దొరకలేదు. మూడుమాత్రమే దొరకినవని రెడ్డిగారు వ్రాసినారు. ఆపద్యములివి.

శా. శ్రీమత్సారస మిత్రమిత్ర కరుణాసింధూ జగన్నేత్రను । త్రాముస్తుత్యబుధేంద్ర పూజ్య భవవిధ్వంస సార్వనిత్యాయుష । నాకుం బెన్నగ మోక్షముల్ సిరులువిద్యాసౌఖ్యభోగ ప్రపం । చామోదంబులు డాయునయ్య గ్రహరాజా సూర్యనారాయణా:

మ దినముల్ ప్రస్తుతులెన్న క్షేమనమునన్ దీం డ్రింపకే కల్లలాధనమర్పింపక కూహక ప్రతతిచేతమూర్తిని వేడినన్ ఘనభక్తిం బ్రకటించినన్ భవము చీకాకై జయుల్ నిక్కమా। జనితప్రాభవుడాగదయ్య గ్రహరాజా సూర్యనారాయణా.

శా. సుంమందున్ జముడున్ నిజాత్మజాలు ప్రేమన్ గూర్పుచున్ సంతతా । నందంబందెడి ఛాయయున్ బొరయ విజ్ఞానాత్మయా పద్మిని । సౌందర్యాంగన భార్యయై చెలగ నీచందంబుచిత్రంబగున్ । సందేహంబిక లేదు మాకు గ్రహరాజా సూర్యనారాయణా.

౨౨౮. కేశవపంతుల వేంకట నరసింహశాస్త్రిగారు

జ. స్థా. పత్తెపాడు జి. రాయచూరు

ఆ. ప్రమాదీచ శ్రావణము.

౨౨౯. కీ. శే. యాముజాల వేంకట శాస్త్రిగారు

జ. స్థా. ఖ్యదంకోట గ్రామము పాల్వంచ సం॥ వీరి పితృపితామహులు హైద్రాబాదు నగరమునకు పరిసరమునగల „యాముజాలపాడు” ను గ్రామమున నివసించుచుండెడివారు: కవి

గారు తమ వయఃకాలములో కారణాంతరములచే హైదరాబాదు నగరమునకేగి ఆచట శ్రీరాజా కందస్వామిగారి అనుగ్రహమునకు పాత్రులై వారికడ నుద్యోగమును నిర్వహించుచు, వారితోపాటు సకల తీర్థయాత్రలను సేవించియుండిరి. తీర్థయాత్రానంతరం తత్ఫలితముగ నీ క్రిందబాంటుపరచిన మాహాత్మ్య గ్రంథములనురచించియుండిరి:

ము: ర. గౌతమీ మాహాత్మ్యము, భద్రాచలక్షేత్ర మాహాత్మ్యము. కాశీక్షేత్ర మాహాత్మ్యము, సేతు రామేశ్వర మాహాత్మ్యము, శ్రీశైలమాహాత్మ్యము, చిదంబరక్షేత్ర మాహాత్మ్యము కాంచీ వరదరాజ మహాత్మ్యము, జగన్నాథ మాహాత్మ్యము, శ్రీరంగ మాహాత్మ్యము. హాలాస్యక్షేత్ర మాహాత్మ్యము, కాశేశ్వర మాహాత్మ్యము, కాళహస్తీశ్వర మాహాత్మ్యము, యాళువందారు స్తోత్రము, ముకుందమాల పద్యములు, ఆధ్యాత్మ బాలరామాయణము, భజన గోవింద పద్యములు, సకలార్థ ప్రదీపిక, మహాసప్తాహ మహోత్సవ పుణ్యకథ, ఆంధ్ర కాలామృతము, వరసింహ శతకము

యీకవిగారిమనుమలగు బ్ర శ్రీ.యాముజాల వేంకటశాస్త్రిగారివద్ద సదరు గ్రంథముల ముద్రణ ప్రతులన్నియు గలవు:

౨౩౦. కీ. శే. గంగా లక్ష్మన్నగారు

మ. ౧౫ ఏండ్లక్రిందట

జ. స్థా. మంథెన జి. కరీంనగరు

ఆ. ర. కృష్ణదేవరాయ నాటకము, చంద్రకాంతా నాటకము, సుభద్రా పరిణయము, సిద్ధి చింతామణి, దండకారణ్య చరిత్ర, కుచేలోపాఖ్యానము.

మున్నగు అముద్రితగ్రంథములు ఆని కాగితముఖున్నగా వ్రాసుకొనవలసి వచ్చినదే కాని వారి వంశీయులెవరో పాపము ఆ గ్రంథములలో నొక్కటియైన నుంచుకొనలేదట! కావున యీపద్యములే స్మృతిచిహ్నములు.

౨౩౧. కీ. శే. మేడిసెట్టివీరాస్వామిగారు

నంబరు [౯౯] గారితండ్రి. వ ౫౫.

ఆ: ర. కృష్ణ రాయబారము నాటకము అంబరీషో పాఖ్యానము

మ. ౧౩౩౨. ఫ.

౨౩౨. తుమ్మగోటిసోమశేఖరకవిగారు

జ. ౧౨ అబాన్ ౧౨౯౯ ఫ.

జ. స్థా. కొండ్రపోలు తా. మిర్యాలగూడెం జి. నల్లగొండ

ఆ ర. తృణావర్తుని వధ

౨౩౩. బి. వి రామరాజుగారు

జ. స్థా. భట్టుపల్లి అగ్రహారము తా: తాటికొండ జి మహబూబునగరం

వీరు నంబరు [౨౫౧] గారి సోదరులు ఇరువురును జంటకవులు; వివరములు నం. [౨౫౧] వారివద్ద చూడనగును.

ఆ. ర. రామాంజనేయము, గజగౌరీవ్రతము, శశిరేఖ. దక్షిణ గోగ్రహణము.

౨౩౪ అలువాల శేషయ్యగారు

జ. స్థా. దోనిపాకుల తా. షర్కి జి. అత్రాఫుబల్దా.

వ. ౨౧

ఆ ర. శివధనుర్భంగ నాటకము.

౨౩౫. పోతంశెట్టి బాలయోగిగారు

జ. స్థా భువనగిరి జి. నల్లగొండ

వ. ౯౦.

యోగాభ్యాసముచేయువారు. కీర్తనలు, భక్తిస్తోత్రములు రచించినారు,

౨౩౬. కొత్వాలు రామరాట్‌గారు

కు. రెడ్డి.

జ. స్థా. గద్వాల.

ఆ. ర వ్యాసములు. ఖండపద్యములు

౨౩౭. కీ- శే. చెన్నమాధవ వేంకట రామరాజుగారు

జ. స్థా. బచ్చన్నపేట తా. జనగామ జి. నల్లగొండ.

మ. పరాభవలో ౨౦ ఏండ్లక్రితము.

కు. నియోగి.

ఆ. ర. (౧) రామకృష్ణ యుధిష్ఠిరచంపు త్ర్యర్థి [సంస్కృత]చంపు (౨) నూర్యనారాయణీయము ఆంధ్ర ప్రబంధము. (3) కేశవశతకము.

వీరు నానాసంస్థానములందు జేరాంచినకవులు. ౫ దినములవరకు ఆశువుగా శ్లోకములు కాని పద్యములు గాని చెప్పినవి చెప్పక చెప్పుటకై దీక్షవహించివారు. త్ర్యర్థిచంపువను దానిమే వ్యాఖ్యవ్రాసినారు. ఈగ్రంథములు వీరికుమారులు నారాయణరాజు గారికడ్డ నున్నవి:

౨౩౮. తిరువరంగం పాపయ్య శాస్త్రిగారు

జ. స్థా. మంథెన జి, కరీంనగరు,
వ. ౫౧.
బి. అష్టావధాని.

౨౩౯. బాలకవి అమునవాది వేంకట నరసింహాచార్యులు

జ. స్థా. వరంగల్.
వ. ౨౩.
ము. ర. యదుగిరిగద్యం,
లక్ష్మీనరసింహ పంచాంగము
యాదాద్రి లక్ష్మీనరసింహస్తోత్రము
అ. ర. ధనంజయవిజయ నాటకం
కవిజన మనోరంజనము
ప్రాకృతమంజరి
ప్రచండ భార్గవవ్యాయోగము
భారతకథాను క్రమణిక
గోదాగాథా వ్యాఖ్య
శ్రీ భాష్యాధికరణ సారస్వాదిని
ఆంధ్రీకృత శ్రీరంగరాజ స్తవము

౨౪౦- తిరుమలపంచాంగం వేంకటాచార్యులుగారు

జ. స్థా: సీతారాంబాగు హైదరాబాదు
వ. ౪౫.
అ. ర. జానకీపరిణయము చంద్రమతీ పరిణయము.

౨౪౧-కీ. శే-కాళ్లూరు సీతారామరావు జమీందారుగారు

వః ౨౦౫౦॥ క్రితము
జ. స్థా: అన్నపురెడ్డిపల్లె మధిర

అ.ర. రుక్మాంగద నాటకము, శ్రీకృష్ణవిలాసప్రబంధము భారతద్విపద

౨౪౨-జాతకమార్తాండ అరుట్ల వేంకట నృసింహాచార్యులు గారు

వ. ౨౩ జ. స్థా. భీమవరము జి వరంగల్

౨౪౩. పి-వి-వరదాచార్యులు గారు

జ. స్థా. సీతారాంబాగు హైద్రాబాదు
వైద్యులు

౨౪౪- వెలికట్ల నరసింహాచార్యులుగారు

జ. స్థా, వెలికట్ట జి. మహబూబునగరు
వ. ౩౭ ము. ర. ౧] అభినవ శశిరేఖా నాటకము ౨] దత్తశతకము
అ. ర సదాశివరామాయణము

౨౪౫- చింతామణి నరసింహాచార్యులుగారు

అష్టావధాని. జ: స్థా. గంగవరము జి మహబూబునగరు వ ౩౮
అ. ర. ౧. రాఘవాశ్వమేధము ౨. చంద్రహాసము, ౩. వరూధిని. ౪. సుచంద్ర ౫, శృతికీర్తి. ౬. శాకుంతల ౭. సప్తాహమహిమ ౮. శ్యమంతకమణి. ౯. తామ్రకౌతుచరిత్ర ౧౦. కన్యకామహిమ ౧౧. మిత్రవింద ౧౨. జానకీపరిణయము

౨౪౬- చక్రహరి నారాయణభట్టు మూర్తిగారు

మ. భట్టురాజు.
వ. ౨౧.
జ. స్థా. లింగంపేట తా: జగిత్యాల
జి. కరీంనగరు.

౨౪౭. వానమాముల జగన్నాథాచార్యులుగారు

జ. స్థా. మడికొండ: జ. వరంగల్.
అ. ర. కార్పాస లక్ష్మీనాటకము

౨౪౮ వానమాములవరదాచార్యులు

జ. స్థా. మడికొండ. వరంగల్ జిల్లా.
నం. (౨౪౭) సోదరులు.

ఆ. ర. వైశాలీ పరిణయము

౨౪౯- శివరామ సిద్ధాంతిగారు

జ. స్థా. సింగంపల్లి తా. తాటికొండ

జి. మహబూబునగరు.

వ. ౨౩.

౨౫౦- డాక్టరు పింగిళి లింబాద్రిరెడ్డి

జ. స్థా. నెమిలికొండ జి. కరీంనగరు

విజ్ఞానప్రచారిణి గ్రంథమాల సంపాదకులుగానుండి అర గ్రంథముల ప్రకటింపజేసిరి:

౨౫౧. బి- వి, శ్యామరాజుగారు

నంబరు [౨౩౩] సోదరులు. వీరిరువురు జంటకవులు. నం (౧౨౭)కి శిష్యులు.

జ. స్థా. ఘట్టుపల్లి తా. తాటికొండ జి. మహబూబునగరు. వ, ౩౪

ఆ. ర. ద్రౌపదీ మానసంరక్షణము తామ్రధ్వజ కీచకవధ సానందోపాఖ్యానము ప్రహ్లాద సావిత్రి శ్రీకృష్ణజననము కుచేల ఉత్తర గోగ్రహణము.

క. ఘట్టురాజు

వీరితండ్రి చంద్రమరాజుగారు ప్రబంధకవులు.

౨౫౨. కందాడ నరసింహాచారిగారు

జ. వికృతి ఫాల్గుణబ ౨

జ. స్థా. రెడ్లరేపాక

తా, భువనగిరి జి. నల్లగొండ.

ఆ. ర. అభినవహరికథా మహాభారతము రామాయణము కుచేల ప్రహ్లాద రామానుజ చరిత్ర గోదాకల్యాణము సత్యాకల్యాణము

౨౫౩. ఒద్దిరాజు గోపాలరావుగారు

జ: స్థా: ఇనుగుర్తి. జి. కరీంనగరు

ము. ర. మనోరమ

౨౫౪. యామవరము రామశాస్త్రిగారు

వ. ౩౭ జ. స్థా. కుకునూరు జి మెదకు

బి. శ్లేషయమక చక్రవర్తి అష్టావధాని

ము ర. మాతృప్రార్థనము

ఆ. ర. గురుస్తుతి, కుమారశతకము, చిత్రచిత్రవివాదము, దత్తాత్రేయపూజ, మాణిక్యదండకము, వృత్తిపరామర్శ, యమకస్తవరాజము, కుమారబోధ, శుద్ధాంధ్రఉషానిరుద్ధము, భాగవత ఏకాదశస్కంధము

౨౫౫: రాళ్ళబండి రాఘవయ్యగారు

జ. స్థా క్షీరసాగరము హాములపర్తి టప్పా జి. మెదకు వ ౨౪

౨౫౬. కీ. శే. కడకుంట్ల పాపశాస్త్రిగారు

బి. కవికరి

జ. స్థా. కడకుంట్ల వనపర్తి సంస్థానము తన ౫౦వఏట మృతినొందెను.

అ ర. భారత సంగ్రహము పద్దెందు గుచ్ఛములది, సంస్కృతము భీమరాంబికాసంవాదము. ఆంధ్రప్రబంధము, తెనుగు గ్రంథము కవివంశీయులయొద్దనుండి మాయమైనది. సంస్కృతము శిథిలమైనది.

ము. ౨౦ సం॥ క్రితము

౨౫౭. సురవరము ప్రతాపరెడ్డి గారు బి. ఏ. బి. ఎల్

జ స్థా. ఇటిక్యాలపాడు తా. ఆలంపూరు జి. రాయచూరు వ. ౩౯

ము. ర. ౧, హిందువుల పండుగలు ౨, సంఘోద్ధరణము, ౩, ఉచ్ఛలవిషాదనాటకము, ౪, కర్నూలురాజులవంశావళి, ౫, గ్రంథాలయములు, ౬, మద్యపానము, (మూడు వివిధగ్రంథములపేరున ప్రకటితములు) ౭. పూనా వ్యవసాయప్రదర్శనము, ౮. గ్రామజన దర్పణము, ౯, సోమనాద్రి ౧౦, రామేశ్వరచరిత్ర

అ.ర. ౧, తుకారాంనాటకము ౨, శుద్ధాంతకాంతనవల, ౩, చంపకభ్రమరము ప్రబంధము

౨౫౮. శ్రీ. శ్రీ. గుడిమంచి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు

జ. స్థా. శ్రీరంగాపురము వనపర్తి సంస్థానము జి. మహబూబునగరము

ఆ.ర. భారతసంగ్రహము

మ. ప్రమోద్దూత బి. భావకవిప్రకశిరోమణి ఈ బిరుదమును గద్వాల సంస్థానములో అనెగొంది నారాయణశాస్త్రిగారు సభామధ్యమున నిచ్చినారు. చనిపోవునప్పుడు వయస్సు ౩౫

౨౫౯. వనం వేంకటనరసింహారావు గారు

జ.స్థా. పెదమండువ తా. ఖమ్మం జి. వరంగల్ వ. ౪౦

ము. ర. శ్రీవెంకటేశ్వరశతకము
పద్మినీబాయి నవల

అ. ర. రుక్మిణీనాటకము
గాంధీశతకము

వీరి తాత నారసింహారాయడు అనువారు తెనుగుకవి ధర్మాంగదచరిత్ర నీలకంఠస్వామి దండకము, శారదాదండకము రచించినారు.

ముత్తాతయు కవియని ధర్మాంగదలో నుదహరింపబడినాడు

౨౬౦. శ్రీకిడాంబి వాదికేసరి శృంగారం కృష్ణాచార్యులుగారు

జ. ౧౩౧౩ ఫ.

జ.స్థా. సీతారాంబాగు హైదరాబాదు నగరము

సంస్కృతాంధ్ర కవి జ్యోతిశ్శాస్త్ర పండితులు

౨౬౧. గొబ్బూరు నృసింహాచార్యులుగారు

బి. బాలకవి, అష్టావధాని

జ. విశ్వావసు భాద్రపద శు౨

జ.స్థా. వేలూరు తా. సిద్దిపేట జి. మెదకు

ము.ర. శ్రీరామాయణసారము, కుశలవ, బాలభక్త భజనమాల,

అ.ర. చక్రీసునియా నాటకము, పుండరీకచరిత్ర, సూరదాసుచరిత్ర. గోరాకుంభా. కన్యకాపరమేశ్వరి. శ్రీనివాసకథాకల్లోలిని. మహాభారతము, ఉత్తరరామాయణము, నృకేసరిశతకము

౨౬౨. శ్రీ. శ్రీ. రంగరాజు కేశవరావుగారు

అరబీ: ఫార్సీ: ఉర్దూ, సంస్కృతము తెనుగు వీనిలో అసమానపండితులు. ఫార్సీకవిత్వము చేసినవాబు యక్బాలుద్దౌలాను మెప్పించి కవిశిరోమణియను బిరుదమందినారు మ. ౧౩౧౪ ఫ.

జ. స్థా: ఖిలేషాపురము జి. ఆత్రాపుబల్దా

జ. కాళయుక్తి జ్యేష్ఠ బ౧౪

అ.ర. ౧, విక్రమాదిత్యీయము. ౨, ఇంద్రద్యుమ్నీయం, ౩, రామాభ్యుదయము, ౪; లీలాపరిణయము, ౫, కల్కిపురాణము. ము. ర. దాశరథి శతకము

౨౬౩. శ్రీ. శ్రీ. గాదె రామచంద్రరావుగారు

జ.స్థా: సింగవరము జాగీరు

మ. ౯౦॥ క్రితము

ము.ర. కాంతపద్యకావ్యము

౨౬౪. శ్రీ. శ్రీ. దీక్షితుల నరసింహశాస్త్రిగారు

జ.స్థా. ఆత్మకూరు [సంస్థానము] జి. మహబూబునగరు

బి. సంస్థాన ప్రభువులచే మహాకవి అను బిరుదము లభించెను మ. ౫౬ సం॥ క్రితము

అ.ర. ౧, లక్ష్మణపరిణయము ౨, తెనుగు సత్యనారాయణవ్రతకల్పము, ౩, విమలాశ్వత్థమాహాత్మ్యము, ౪. శ్రీరంగమహాత్మ్యవర్ణమాలిక, ౬. పానువేట పద్యములు

౨౬౫. ఇ. రాజయ్యగారు

జ.స్థా. చెన్నూరు జి. ఆదిలాబాదు

జ. ప్లవ కార్తిక బ॥ ౬

ము.ర, ౧, సాంఘికనీతి, ౨ ఉత్తమధర్మము

ఆ.ర. ౧, ఉమామహేశ్వరశతక ము ౨. శిల్పమాత్రృవిలాపము, ౩. ప్రాకృతిక శిక్ష

౨౬౬. బెల్లంకొండ నరసింహాచార్యులుగారు

బి. అష్టావధాని

జ.స్థా. మఖ్తా నడిపల్లి-తూప్రాన్ టప్పా జి. అత్రాపుబల్దా వ. ౩౪

వీరు దేశబంధుమాసపత్రికా సంపాదకులుగా ౭ సంవత్సరములు నడిపిరి. సంస్కృతాంధ్రకవులు కవిపండిత వంశము

ఆ.ర. ఆంధ్రరామాశ్వమేధము. ఆంధ్రవిశ్వగుణాదర్శము, ప్రభావతీప్రద్యుమ్నము, చామతీపరిణయము, మండోదరీపరిణయము: భాగవతసంగ్రహము, రామాయణసంగ్రహము, మీనాక్షి, సత్యభామాగర్వాపహరణము, ఉత్తరకల్యాణము. కుశలవవివాహము, అభిమన్యువివాహము, కీచకవధ. తులసీవివాహము, కవ, కసేనవిజయము, సత్యభామావిజయము, రాజహంసోపాఖ్యానము, రత్నమాల సంపూర్ణరామాయణము, కుమారవిజయము, ఉగ్రపాండ్యచరిత్రము, చీనాసుందరి.[నవల] మల్లికార్జున కీర్తనములు

ము,ర. శ్రీశివమహాభక్తవిజయము ౪ భాగములు

౨౬౭. బో. ఆండాళమ్మగారు

కు. శ్రీవైష్ణవ. వ.౧౫

శ్రీ బి. వెంకటాచార్యులుగారి భార్య భర్త చనిపోయినవారు జ. స్థా. గద్వాల ఈయన వం [౪౧] గారి సోదరి

౨౬౮. గవ్వా అమృతరెడ్డిగారు

జ.స్థా. పిల్లలమఱ్ఱి తా. సూర్యాపేట జి. నల్లగొండ ఆ.ర. అమృతగీతములు

౨౬౯. నీలకంఠ చంద్రమౌళీశ్వర కవులు

నీలకంఠ శాస్త్రిగారు, చంద్రమౌళీశ్వర శాస్త్రిగారను సోదరులు కవులు

జ.స్థా. మారామునగాల, తా, ఆలంపూరు జి. రాయచూరు

౨౫-౨౧ వయస్సు గలవారలు గ్రంథాలయమునొకటి తమగ్రామమందు స్థాపించి నడుపుచున్నారు.

ఆ.ర. దేవచూడామణి సదాశివశతకములు, మార్కండేయ చరిత్ర

౨౭౦. గంగుల శాయిరెడ్డిగారు

జ.స్థా. జీడికల్లు తా. జనగాం జి.నల్గొండ వ. ౪౦ ఆ.ర. కాంపుబిడ్డ

౨౭౧. వెంకటరాజన్న అవధానిగారు

బి. వైద్యవర కు, బ్రాహ్మణులు వ. ౨౫

జ.స్థా. మంథెన జి. కరీంనగరు

౨౭౨. వి-లక్ష్మీదేవమ్మగారు

జ.నళ చైత్రశుద్ధ

జ.స్థా అమరచింత జి. మహిబూబు నగరు

౨౭౩. నిర్మల శంకరశర్మగారు

జ. పింగళి శ్రావణ బ౧౦

జ.స్థా. నిర్మల

౨౭౪- కె- హే-సత్యనారాయణ రావు గారు

జ.స్థా. మటుమరి జి. రాయచూరు

ఆంధ్రకన్నడకవులు: —

రచనలు కన్నడములో హనుమేశ శతకము, ౨,త్రివేణి, ౩,ధైర్యం సర్వసాధనం. ౪. యాదవరాజనూయ నాటకము

వీరు హెచ్చుగా కన్నడమందే ప్రసిద్ధినొందినకవులగుటచేతను, కన్నడగ్రంధ రచయితయగుటచేతను ఆంధ్రిమందు ఛందోదోషములు కనబడుచున్నవి

౨౭౫. కేమిడిచర్ల వేంకటకృష్ణా రావు గారు

వ. ౨౩

జ.స్థా. కేమిడిచర్ల తా-మధిర.జి. వరంగల్. నం౨౫౪న్న వీరున్నకలిసి రాజకృష్ణులుఅనుపేర రచించిన గ్రంథములు

౧-పుష్పమాల-౨- గర్వభంగము-౩-దీక్ష ౪-లలిత

౨౭౬. గవ్వా జానకిరామరెడ్డి గారు

వ. ౩౦ నం [౨౬౮] సోదరులు

జ.స్థా. పిల్లలమర్రి తా. సూర్యాపేట జి. నల్లగొండ

ము. ర. దేశబంధు. దానకల్పద్రుమము

అ.ర. సత్పథము. సుధాకరుడు. దైవచింతన

౨౭౭. జొన్నలగడ్డ హనుమంతురెడ్డి గారు

జ శుభకృతు శ్రావణ బ౮

జ.స్థా. యాదగిరిపల్లె తా. మిరియాలగూడ జి. నల్లగొండ

౨౭౮. ఊటుకూరు సూర్యనారాయణ రావుగారు

వ. ౨౮ జ.స్థా. వల్లాపురము తా. ఖమ్మం జి. వరంగల్

౨౭౯. పులిగోటి ఆనందమాంబగారు

కన్యక-వ. ౧౨ అష్టావధానము చేయును కు వెలపు

తండ్రి పులిగోటి మంగారావు గారు

జ.స్థా. కొడిమేల తా. జగిత్యాల జి. కరీంనగరు

౨౮౦. తిరువాయిపేట రంగకవి గారు

వ. ౪౮ జ.స్థా. చేర్యాల తా. జన్గామ జి. నల్గొండ ము. ర. బిల్హణచరితము

అ.ర. ప్రమీళార్జునీయము. రంగవాస్తువు, వేంకటేశ్వరమహత్త్వము

౨౮౧. పులిజాల వేంకట రంగారావు గారు

జ.స్థా. నల్లగొండ దేశపాండ్యాలు హైకోర్టువకీలు తృతీయాంధ్ర సభాధ్యక్షులు బి. యల్. డి. బి. యస్ సి

౨౮౨. అరిగె రామస్వామిగారు

కు. హరిజనులు వ. ౪౫

ఆంగ్లములో మెట్రికువరకుచదివినారు రైల్వేలో చాలకాలముద్యోగము చేసినారు.

ప్రకృతము హైద్రాబాదు నగరమునిసిపాలిటీలో సభ్యులుగానున్నారు

౨౮౩. కే. సీతాపిరాట్టమ్మగారు

జ.స్థా: నల్లగొండ ఉపాధ్యాయిని

౨౮౪. వడగం రాజేశ్వరరావు గారు

వ. ౨౬ జ.స్థా. రేమిడిచర్ల జి వరంగల్ చూడుడు నం (౨౬౫)

౨౮౫ మొలుగు నరసింహాచార్యులు గారు

జ.స్థా. మొలుగు తా. సిద్దిపేట జి. మెదకు వ. ౩౫

౨౮౬. ఆది వేంకటాచార్యులు గారు

జ. ఆనంద ఆషాఢ శు౧౦

జ.స్థా అవునూరు తా. సిరిసిల్ల జి. కరీంనగరు

౨౮౭. వట్టెము నరహరికవి

వ. ౬౨ జ.స్థా. వట్టెము తా. నాగరకర్నూలు జి. మహబూబునగరు నం ౨౩) పుత్రులు

౨౮౮. బి. విశ్వనాథ శాస్త్రి గారు

జ.స్థా. సిద్దిపేట జి. మెదకు

అ.ర. ప్రబోధచంద్రోదయము, ఆంధ్రీకృతము

౨౮౯. తోపు వేంకటాచార్యులుగారు

జ.స్థా గద్వాల వ. ౬౦ సంస్కృతాంధ్రకవి

౨౯౦. టి. ధర్మయ్యాచార్యులు గారు

కు. విశ్వబ్రాహ్మణులు

జ.స్థా, భువనగిరి జి. నల్లగొండ

౨౯౧. చిదిరెమఠము వీరభద్ర శర్మ గారు

కు. వీరశైవులు

జ.స్థా. చన్నపల్లి జి. నల్లగొండ వ. ౨౮ ప్రకృతము కాశీలోనున్నారు.

బి. వేదతీర్థ. కావ్యతీర్థ, స్మృతితీర్థ, ధర్మాచార్య, సాహిత్యవిశారద.

ము.ర. వీరశైవవివాహవిధి [తెనుగు] ౭౦

(ధవీరశైవులు (కన్నడము) కాశీపీఠప్రాచీ
నత (మరాటి)

ఆ.ర. ఆంధ్రమాలవికాగ్నిమిత్రము, ఋగ్వేదము, (ప్రథమాష్టకము) తర్కసంగ్రహము, (తెనుగు) మీమాంసాపరిభాష శిఖాసిద్ధాంత శిఖామణి, సంస్కృతవాఙ్మయపరిచయ (కన్నడం)

నంబరు(౧౨౩) వీరిపినతండ్రి. వీరితాత తండ్రిచిత్తారగంగయ్య ప్రగల్భకవి. ఈయనతాతపేరునవిదియే ఈతెమరలించి నశృంగారభిల్హణ చరిత్రను మద్రాసు శ్రీ శృంగారగంధమాలవారు ప్రకటించినారు, వీరిజనకులు కవులే

చిదిరెమఠము అనుపేరు బీదరుజిల్లాలోని చిద్రిఆనుమఠమునుండివచ్చినది ఆమఠమునకు ౧౭౦౦౦ శిష్యులు కలరు.

ఈకవిగారు మరాటీ కన్నడము సంస్కృతాంధ్రములు బాగుగా తెరిగి కవిత్వము చేయువారు

౨౯౨. పురాణం మల్లయ్యగారు

వ. ౪౦

జ.స్థా. గద్వాల. జి. రాయచూరు

౨౯౩. ముత్యంపేట సాంబయ్య గారు

జ.స్థా. సిద్ధిపేట జి. మెదకు

౨౯౪. కీ. శే. దేవంభట్ల సత్యనారాయణ శాస్త్రిగారు

నిజాంరాష్ట్రమందలి యినాముదారులు యూమ్యాదారులు

మ. దుందుభి ఆషాఢము వీరి మేనల్లుడు నం (౨౫౪) జన్మస్థానమేదియో తెలుపలేదు.

౨౯౫. సి. ఇ. ఆంధ్రదాసు గారు

జ.స్థా. హనుమకొండ జి. వరంగల్

వ. ౨౫

ఆ.ర. కుసుమాలయము, పుష్పాంజలి

౨౯౬. మామునూరు నాగభూషణ రావుగారు

జ. శోభకృతు

జ.స్థా. మామునూరు. తా మధిర జి.వరంగల్

ఆ.ర. తొలిపూత ప్రేమారాధనము ప్రణయాగ్నకృతు, నాటకము

కు. నియోగి

౨౯౭. కన్నెకంటి సత్యనారాయణ మూర్తిగారు

జ.స్థా. మానుకోట వ. ౨౧

౨౯౮. మందడి వేంకటకృష్ణకవిగారు

బి. కవిశేఖర జ.స్థా. పెద్దమందడి జి. మహబూబునగరము

ము.ర. ౧, శిద్ధిఫలనిర్ణయచంద్రిక (శేషాద్రిరమణకవులతో కలిసి) ౨. కేశవవిలాసము

ఆ.ర. నిర్వచనభక్త విజయము, గద్వాల సంస్థానచరిత్ర. మానుటేవిలాసము

౨౯౯. శ్రీ గిరిధరరావుగారు

జ.స్థా. హుజూరాబాదు జి. కరీంనగరు

౩౦౦. ఆచూరి మరింగంటి శ్రీరంగాచార్యులుగారు

జ.స్థా. దేవరకొండ జి. నల్లగొండ

కవితమ వివరములేమియు తెలుపలేదు.

౩౦౧. ఒద్దిరాజు సీతారామచంద్ర రావుగారు

జ. సర్వజిత్తు కార్తిక బ౬

జ.స్థా. ఇనుగుర్తి తా. మహబూబాబాదు జి. వరంగల్

ము.ర. ఉపదేశరత్నమాల, తిరుప్పల్లాండు, భక్తిసారచరితము, ప్రేమప్రవాహము, శశవిషాణము

..వీరు "తెనుగు" వారపత్రికను ౫ సంవత్సరములునడిపి చాలప్రబోధము కావించిరి.

౩౦౨. బుక్కపట్టణము రామచంద్ర కవిగారు

బి. శతావధాని, జ. విజయ

ము.ర. బభ్రువాహన, సురుచి, సత్యరామ

ప్రతకల్పము. లక్షణాపరిణయము, నాగ్నజితీపరిణయము

అ.ర. ఆనందరామాయణము

జ.స్థా. గోపాలపేట సంస్థానము

౩౦౩. పత్రి విశ్వేశ్వరశాస్త్రిగారు

వ. ౩౪ తండ్రి కవులు

ము.ర. రామాయణసంగ్రహము

జ.స్థా, కొల్లాపురము, స్నేహలతాకవితా సంఘసభ్యులు

౩౦౪. తెలికెపల్లి రామచంద్ర శాస్త్రి గారు

జ.స్థా. రాజాపురము గోపాలుపేట జి. మహబూబునగరు వ.౩౪

బి. అభినవకాళిదాస, సాహిత్యకల్పద్రుమ అలంకారనటరాజ, కవికులతిలక

ము.ర. భారతీతారామాల, లలితస్వయంవరము... లలితస్వరఝరీ, హనుమద్గిరిశతకము, కవితాకాస్త్రాస్వయంవరము

ఆ.ర. కావ్యలక్ష్మి, కలిశతకము

౩౦౫. శ్రీ పెరుంబూదూరు వేంకట కృష్ణమాచార్యులుగారు

వ.౭౦ సంస్కృతాంధ్రకవులు

జ.స్థా, గద్వాల. జి. రాయిచూరు

వాణాలశేషాచార్యులు వీరి వంశీయులు మైథిలీపరిణయకర్తలైన పూర్వకవి

౩౦౬. నల్లానిచక్రవర్తుల రంగాచార్యులుగారు

జ.స్థా. శుభవీడు జి. వరంగల్

౩౦౭. గోవిందుల కృష్ణమాచార్యులు గారు

జ.స్థా. బండలింగాపురము తా. జగ్త్యాల జి. కరీంనగరు వ ౧౮

౩౦౮. సేనాపతి నరసింహాచార్యులు గారు

జ.స్థా, కోరుట్ల జ. చిత్రభాను

౩౦౯. పుల్లగుమ్మి వేంకటాచార్యులు గారు

జ.స్థా. గద్వాల జి. రాయిచూరు

ము.ర. లక్ష్మీస్తవము। అలంకారావళి, ఆదిలక్ష్మీకర్ణపూరము నామావళి. శేఖరసారము, ఆంధ్రవ్యాకరణసూత్రావళి, దీర్ఘప్రసనధికొ్కారము

వ.౬౬ తాతతండ్రి ఆంధ్రకవులు

కీ. శిరమాతామహులు పురాణందీక్షాచార్యులుకవులు, మేనమామ పురాణం నృసింహాచార్యులు గారు తిరుపతివేంకటకవుల తో డీకొన్ననారు.

౩౧౦. తొగిడి రామబ్రహ్మాచార్య కవి గారు

జ.స్థా. వరంగల్ వ. ౮౦ కు. విశ్వబ్రాహ్మణ అ.ర. సాంఖ్యకబోధము

౩౧౧. భట్టర్ అనంతాచార్యులుగారు

జ.స్థా. మోతుకూరు తా. భువనగిరి జి. నల్గొండ వ. ౩౧ బి. నరసకవి

అ.ర. పద్మప్రభాకరీయ నాటకము

తాత బుచ్చమాచార్యులు కవులును ప్రసిద్ధగాయకులునైయుండిరి.

౩౧౨. ముదిగొండ మల్లనారాధ్య కవిగారు

వ. ౨౪ జ.స్థా. [గిర్మాజిపేట] వరంగల్

ము.ర. అహల్యా సంక్రందనము

౩౧౩. పంతం ఆంజనేయకవిగారు

జ స్థా. సికింద్రాబాదు

ము.ర. విచిత్రరాఘవీయం, మోక్షసాధని, శ్రీకృష్ణలీలాతరంగిణి

౩౧౪. విక్రాల నరసింహాచార్యులుగారు

జ. శా.శ. ౧౮౨౫

జ స్థా. రాజానగరము వనపర్తి జి. మహబూబునగరు

ము. ర. భారతీస్తుతి, కల్యాణి

ఆ.ర. మాలతీమాధవము [ఆంధ్రీకృతము]

కురుసంధానము: మాతాంగదము, జగన్మోహనభాణము

వీరిపూర్వులైన విస్రాల శేషాచార్యులు మెనూరులో కంఠీచంద్రహారము. గజ బహుమతులను కవికంఠీరవ బిరుదమును బొందిరి

3౧౫. బొమ్మినేని రాజరెడ్డిగారు

జ.స్థా. పెద్దపెండ్యాల తా. రాయిగిరి నవ్వాబుసాలార్జంగుగారి ఎస్టేటులో ప్రకృతము వెంకటాపురము తా. ములుగు వ.౫౫ ము.ర. లక్ష్మీస్తవము

అ.ర. యాదగిరినృసింహ స్తవము, అంజనేయస్తవము, ధర్మసంగ్రహము

3౧౬. కీ. శే. నేరెళ్ల నరసింహరామ కవిగారు

జ. క్రోధన ఆషాఢశు ౨ మ: సిద్ధార్థి.

జ.స్థా. మట్టెవాడ జి. వరంగల్

అ.ర. చంద్రహాసనాటకము; శుద్ధాంధ్ర నిఘంటు, లక్ష్మీశతకము, గోవిందనామ కీర్తనము

3౧౭- డింగిరి నరసింహాచార్యులుగారు

జ.స్థా. ఇస్లాంపురము- మాసాయిపేట స్టేషన్ వ.౨౨ అ.ర. రాఘవశతకము

3౧౮. కీ. శే. మాడుగుల వేంకయ్యగారు

కు. ఈడిగ జ.స్థా. కుంట్లూరు తా. షర్కీ జి ఆత్రాపుబల్దా మ. ౧౫ ఏండ్లక్రితము

అ.ర. ద్రౌపదీవస్త్రాపహరణము

3౧౯. చెరుకుపల్లి నరసింహ సిద్ధాంతిగారు

జ.స్థా. కొల్లాపురము జి. మహబూబునగరు

ము.ర. సంగమేశ్వరశతకము, సంగ్రహ భారతము, సంగ్రహరామాయణము

అ.ర. సింగపట్న నృసింహశతకము

" నృసింహవిలాసము

" లక్ష్మీనృసింహ క్షేత్ర మాహాత్మ్యము

3౨౦. ముదిగొండ సాంబశివ కవిగారు

జ.స్థా. పులిమామిడి తా. ధారూరు జి. ఆత్రాపుబల్దా కు: పద్మశాలి. వ.3౨

3౨౧. నంద్యాల అనంత రాఘవాచార్యులుగారు

జ.స్థా. జమ్మిచేడు-గద్వాల జి. రాయచూరు. జాగీర్దారుగారు నంబరు ౧౧౫ గారిపుత్రులు

3౨౨. కీ. శే. కొండపాక నారాయణాచార్యులుగారు

కు. విశ్వబ్రాహ్మణ జ.స్థా. దేశాయిపేట జి కరీంనగరు మ. ౧3౩౬ ఫ.

అ ర. బ్రహ్మానందలీలాకరము

3౨3. గోవర్ధనం వేంకటనృసింహాచార్యులుగారు

జ.స్థా. విభురామపేట తా. మిర్యాలగూడ జి.నల్లగొండ వ ౮౦

బహుగ్రంథకర్త అన్నియునముద్రితములు

3౨౪. ఇ. పి. వేంకటరామ కవిగారు

జ.స్థా. ఆత్రేయ ము.ర. కౌసల్యాపరిణయము కృష్ణార్జునీయము, రుక్మాంగద, యమకరామతారావళి, పరకాలవిజయము సత్యనారాయణస్వామి

3౨౫. ముదిగొండ శంకరశాస్త్రిగారు

బి. సాహిత్యవిద్యాప్రవీణ

జ.స్థా. పాపయ్యపేట జి. వరంగల్

3౨౬. చింతామణి నరసింహాచారిగారు

జ.స్థా, శంకరమ్మపేట. వనపర్తి జి.మహబూబునగరు మ 3 ఏండ్లక్రితము

ము ర. వరదాభ్యుదయము పద్యకావ్యము

3౨౭. మాడపాటి హనుమంతరావుగారు

సుప్రసిద్ధులు. జ.స్థా: ఎఱ్ఱుపాలెము తా. మధిర జి.వరంగల్ వ.౫౦

ము.ర. మల్లికాగుచ్ఛము, క్షాత్రకాలపు హిందూ ఆర్యులు

అ. ర. మహాభారతసంవీక్షణము

౩౨౮. తూము రామదాసుగారు
వ.౪౯ జ.౧౮-౮-౧౮౫౬
మ. ౨౯-౧౦-౧౯౦౪
ము.ర. విత్రివిందోద్వాహము, కాళిదాసునాటకము, ఆంధ్రపద నిధానము
అ.ర. రుక్మిణీకల్యాణము గేయము గోపికావిలాసము జ.స్థా. వరంగల్

౩౨౯. వటపురి వేంకటాచార్యులుగారు
జ.స్థా. కందికట్కూరు తా. సిరిసిల్ల జి. కరీంనగరు

౩౩౦ సయ్యదలీగారు
మతము. ముసల్మాను,
ఎం (౧౯౧) సోదరులు
జ.స్థా. దేవరకొండ జి. నల్లగొండ
అ.ర. జలంధరాసురకథ ప్రమీల, బిగంబరమోహాని, శాంతశీల హరిప్రియ నవీన సత్యహరిశ్చంద్ర, నలచక్రవర్తి, భీమవర మహాత్మ్యము, తారోపాఖ్యానము, బభ్రువాహన, ధృవ, సగర, ఆనందగురుగీత. ముక్తిపదాయిని, సత్యాద్రౌపదీసంవాదము. కాళింది, వీరసినగండ్ల నలనాటకము, సీతారామశతకము, సురాభాండేశ్వరము, మానవిక రాజయోగము

౩౩౧. గుడిపల్లి వేంకటరెడ్డిగారు
జ.స్థా. చిత్తలూరు జి నల్లగొండ

౩౩౨. మరింగంటిలక్ష్మణదేశికులుగారు
జ.స్థా. మల్లంపల్లి తా. జనగాం జి. వరంగల్ వ.౬౫
ము.ర. కారికావళి, సూక్తిరత్నమాల
అ.ర. రామానుజాష్టోత్తరశతము

౩౩౩. శ్రీధర కృష్ణశాస్త్రిగారు
జ.స్థా. పంచాలకట్ట కొల్లాపురసంస్థానము జి. మహబూబునగరము
అ.ర. శ్రీరామమందహాసము చంపూ ఇది కర్నూలులో ఇంద్రగంటి కృష్ణంభట్టు అనువతనివద్ద దొరికినది. వారు గ్రంథమును చూపింపనే చూపింపరు. తమకు తెలియదను

౩౩౪. తి.బు. అణ్ణయాచార్యులుగారు
బి. సాహిత్యశిరోమణి
జ.స్థా. ఆత్మకూరు జి.మహబూబునగరు
సుప్రసిద్ధకిరీటివంశస్థులు
జ. విజయ నిజాషాఢ బ౯

౩౩౫. కీ.శే. దమారి శ్రీతా రామానుజాచార్యులుగారు
జ.స్థా. తుంగతుర్తి తా. సూర్యాపేట జి.నల్లగొండ వ.౭౨ మ ఏండ్లు
ము.ర. యాదగిరిగీత
అ.ర. రామానుజాష్టకము, తిరునామములు

౩౩౬- చిగుళ్లరేవు వేదాంతాచార్యులుగారు
జ.స్థా. జిల్లెళ్లటప్పా కొణుమర్గు జి. మహబూబునగరు వ.౬౦

౩౩౭. హారతి దీక్షాచార్యులుగారు
జ.స్థా. అమరచింత జి.మహబూబునగరు
అ.ర. మహాంతర్లాపరత్నమాల, శ్రీనివాసపంచస్తుతి, శ్రీరామమంగళహారతి, శ్రీరామకేశవస్తుతి, అలంకరణమణిమాల, ఆచార్యగద్యం. ఆచార్యవింశతి

౩౩౮. మంగవెల్లి బుచ్చి వెంకటాచార్యులుగారు
జ.స్థా. కొలనుపాక జి నల్లగొండ వ.౬౨

౩౩౯. శివరామ శాస్త్రి
జ.స్థా. అలూరు తా. తాటికొండ జి. మహబూబునగరము వ. ౨౮
ము. ర. సౌందర్య సౌశ్రుతికాసాంతకము, సమస్యామంజరి

౩౪౦. బొమ్మకంటి సత్యనారాయణరావుగారు
జ.స్థా. కలకోట తా.ఖమ్మం జి.వరంగల్
జ. శోభకృతు పుష్యబ౨
మ. శుక్ల చైత్రబ౫
అ.ర. రమామనోహరశతకము

౩౪౧. పేరక రంగాచార్యులు గారు
బి. సంగీతాష్టావధాని హరిదాసు

జ.స్థా. గౌలిగూడ హైదారాబాదు వ.౩౦
ము.ర. శతకంఠరామాయణము, గీతారహస్యము
అ.ర. విప్రనారాయణనాటకము. మాయాతురంగము

౩౪౨. చింతామణి సింగరాచార్యులు గారు

జ.స్థా. రాచలూరు మంకాలటప్పా జి. మహిబూబునగరు
అ.ర. చక్రాచలమాహాత్మ్యము, జయప్రదాపరిణయము

౩౪౩. గోవర్ధనం. రామానుజాచార్యులు గారు

జ.స్థా. సీతారాంబాగు హైదరాబాదు నగరము

౩౪౪. పాపకంటి పుల్లమరాజు గారు

కు. భట్టురాజు జ. స్థా. జంగమాయిపల్లె వనపర్తిసం॥ జి. మహిబూబునగరము

౩౪౫. కీ, శే. కొక్కెరేణి నరసింహరాయ కవిగారు

జి, వరంగల్ తా. మానుకోట బీరవోలు
ము.ర. విష్ణుభాగవతము ఏకాదశస్కంధము ఆంధ్రపద్యాత్మకము

౩౪౬. జోస్యం వేంకటాచార్యులుగారు

జ.స్థా. అమరచింత జి.మహిబూబునగరు

౩౪౭. తి. బు. జాతకవిద్వన్మణి వేంకటాచార్యులుగారు

జ.స్థా. ఆత్మకూరు జి.మహిబూబునగరు
కిరీటి వేంకటాచార్యుల వంశము
వం (౧౧) యొక్క కుమారులు
జ: శా.శ: ౧౮౦౭. పార్థివ చైత్రబ౬
బి. జాతకవిద్వన్మణి

౩౪౮. మాడభూషి రాఘవాచార్యులు గారు

జ.స్థా. అమరచింత జి. మహిబూబునగరము

౩౪౯. వానమామలై లక్ష్మణాచార్యులుగారు

జ.స్థా. మడికొండ జి. వరంగల్
వం [౨౪౭][౨౪౮] వీరున్న సోదరులు.
ము ర. ప్రణయాభిజ్ఞానము

౩౫౦. కీ. శే. తి.బు. రంగాచార్యులుగారు

జ.స్థా. ఆత్మకూరు జి.మహిబూబునగరు
సం౧౧. తమ్ములు జ. శుక్ల.సం. త్రయ
అ.ర. స్తోత్రజాలములు, రంభోర్వశీయము బంధకవి అనేక బంధములు రచించినారు

౩౫౧. కీ. శే. కిడాంబి శాపురం రంగాచార్యులు గారు

జ.స్థా పాపురము తాడికొండ జి మహిబూబునగరు వ.౬౬ ను ౧౨సం॥క్రితము
బి. అనంతశయనములో "ప్రాచీనసరస్వతి" అనియు రామనాథపురములో సాహిత్యచూడామణి అనియు లభించినవి.
ము.ర. ప్రసన్నవక్త్రాభరణము, మనుకా సుభము, వ్యూహవైభవము, నవగ్రహయంత్రము
అ.ర. సుమారు ౧౦౦కి పైగా

౩౫౨. అమనగల్లు హనుమంతరావుగారు

జ.స్థా. మంకాల తా. షాబాద జి. అత్రాపుబల్దా

౩౫౩. కీ. శే. కుమ్మరిగుంట్ల వేంకటాచార్యులు గారు

జ.స్థా. రేమిడిచర్ల తా. మధిర. జి. వరంగల్
ము. రక్తాక్షి.

౩౫౪. గుండా రాజలింగ కవిగారు

జ.స్థా. గోవిందనగరం. జి.వరంగల్
కు. కోమటి. వ. ౩౫
అ.ర. షణ్ముఖజననము

పూర్వకవుల పట్టిక

శా. శ. ౧౬౫౯

సర్వతంత్ర స్వతంత్ర, రాజాధిరాజ గురుసార్వభౌమ, శ్లేషయమకచక్రవర్తి,
తర్కాలంకార వాచస్పతి, సకలభాషా విశేషకవితాధురంధర
ప్రతినవ ప్రబంధ పరమేశ్వరేత్యాద్యనేక బిరుదాంకితులైన
శ్రీ తి. బు. కిరీటి వేంకటాచార్య స్వాములవారు

శా. శ. ౧౬౭౯

శ్రీ నిగమాంతదేశికా పరావతార
శీవాస దేశికులవారు

శా. శ. ౧౬౭౮

శ్రీ తి. బు. అన్నయారుదీక్షితా
చార్యస్వాములవారు

పూర్వ కవి పరిచయము

— పీఠిక —

ఆంధ్రదేశమునందుఁ జాలభాగము మహాఘనతవహించిన శ్రీ నిజాము దొరతనమువారి యధీనమునందున్నది. ప్రభుత్వభేదమున నాంధ్రరాష్ట్రము చీలికలగుటచేఁ బ్రత్యేక వ్యక్తిత్వము కవితలో నిజామురాష్ట్రమునఁగల యాంధ్రదేశమున నెంతవరకుఁగలదో తెలిసికొనవలసిన యవసరము తటస్థించినది. ఈరాష్ట్రమున నెన్నియో ఆంధ్రసంస్థానములుగలవు. ఎందఱో కవులుగలరు. ప్రసిద్ధినొందిన శిల్పమెంతయోగలదు. గాయకులలో శిల్పులలో రాజనీతివిదులలో నెందఱు ప్రసిద్ధులుగలరో వారలొనరించిన సేవ యెట్టిదో పూర్తిగ గ్రంథస్థము కాలేదనుట వాస్తవము. దాదాపుగ నిచటి వాఙ్మయము అజ్ఞాతావస్థలోనున్నది. ఆధునికులలో నిచటివారు పలువురు సాహిత్యసంపన్నులై కవితాఝురుల నాంధ్రదేశమునఁ బ్రవహింపఁజేయుచున్నారుగాని పర్వతపరివృతమగు నీ పీఠభూమి యా ప్రవాహము నావలికేగ వీలుగలిగింపకున్నది. కాననే ఈరాష్ట్రమున కవులు మృగ్యస్థితిలోనుండిరని యొకానొక లేఖకుఁడు వ్యాసమునఁ జేర్కొనెను. వ్యక్తిగతమగు అభిప్రాయభేదముతో నిచటివారని స్థిరపడిన పూర్వకవుల జీవితచరిత్రములపై ఒక వ్యక్తి భిన్నాభిప్రాయములు వెల్లడించుచున్నాఁడు. అవి ప్రస్తుతాంశములు కావు. ఇప్పుడు నిజామురాష్ట్రమునందలి ఆంధ్రదేశమున వాఙ్మయసేవకులు పలువురు కావ్యకర్తలగుచున్నారు. ప్రతిభాశాలురును యువకులునగు కవివతంసులు కవితాపుష్పములతో నాంధ్రభారతి నారాధించుచున్నారు. చిరకాలమునుండి పరంపరగఁ జెప్పికొను "ఈరాష్ట్రమునఁ గవులేలేరు" అను వాక్యమెంతవఱ కీరాష్ట్రీయులు విని సహింపఁగలరు? ఇదిగో చూడుఁడు. మా రాష్ట్రములోని యాంధ్రదేశమున వాఙ్మయపోషకులగు పూర్వకవులు పెక్కండ్రుగలరు. ఆంధ్రసంస్థానములు నాఁటినుండి నేఁటివఱకు నొనర్చు మహాత్యాగముచే నేఁటికిని ఇతరప్రాంతములకుఁ దీసిపోని కవితాకళాలాలసత్వము ఈ రాష్ట్రమునఁగలదని సమాధానము చెప్పుటకే ఈ గోలకొండకవులసంచిక బయలువెడలినది. తనవ్యక్తిత్వము నిలుపఁబెట్టుకొనుచు నీసంచిక కవికుటుంబమునకు సన్నిహితసంబంధము సమకూర్చుట యొక విశేషము.

ఈరాష్ట్రమునందలి యాంధ్రభాగమునందేగాక ఆంధ్రేతరప్రాంతములందును ఆంధ్రకవులు కవితాకుసుమ సౌరభమును బ్రసరింపఁజేసిరి. పలువురు

కవులచరిత్రము కాలగర్భమున మరుగుపడినది. నాఁటి గ్రంథసముదాయము చాలవఱకు నశించినది. విస్మృతిసాగరమునందు అడుగుబట్టిన ప్రబంధరత్నముల వెలికిదీసి ప్రాచీనత్వము గుర్తింపనెంచుట సామాన్యకార్యముకాదు. ఆంధ్రవాఙ్మయమునఁ గవితాకళ పేరెన్నిక నొందినదిమొదలు ముద్రణయుగము వచ్చువఱకుఁగల ప్రాచీనకవుల పట్టిక సిద్ధపఱచి దానిని వర్తమానకవుల పట్టిక కనుబంధముగఁ జేర్చుటచే నీకవులసంచిక నొకవిధముగ నీరాష్ట్రపు ఆంధ్రవాఙ్మయ నివేదిక యనవచ్చును. ఈప్రయత్నము తీవ్రదీక్షతో నిర్వహించిన కార్యశూరులగు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు ప్రశంసాపాత్రులు. వారికృషియే ఈగ్రంథమునకుఁ బ్రధానసాధనమైనది. ఈ సంచిక సమగ్రమనవీలులేదు. సమగ్రమగు కార్యము జరుగుటకు అనంతమగు కాలము పట్టును. కాన లభించిన పరికరములతో స్వల్పవ్యవధిలో నీ కవితాకుసుమమాలిక కూర్పఁబడినది. ఈమాలిక యసమగ్రమయ్యుఁ బ్రతిప్రసవము సుగంధభరితము. మకరందబంధురము. పరాగభాసురము.

ఈ రాష్ట్రమునందలి యాంధ్రదేశమున కొంకయావరణ రేఖగీసి యందలి యాంధ్రవాఙ్మయవిశేషము లరయుదము. పశ్చిమచాళుక్యులు ఆంధ్రకవితావిలాసములకు దోహదము నొసంగిరి. విక్రమాదిత్యుని కొఱవి శాసనమువలన నన్నయభట్టారకునకుఁ బూర్వముననే పశ్చిమచాళుక్యులు రసవత్తరమగు తెలుఁగురచనముల వచనములలో శిలాశాసనములపయి లిఖించిరని తెలియును. రాజరాజనరేంద్రుఁడు ఆంధ్రభారతీనిలయము నెలకొల్పి నన్నయభట్టారకునిచే నారాధన విధినిర్వహింపఁ జేయుకాలమున నీరాష్ట్రమున రాజకీయపరిస్థితులుచాల క్లిష్టముగనుండెను. అనంతరమచిరకాలముననే కాకతీయనరపాలురు ఆంధ్రపతాకమును నిలువఁబెట్టిరి. ఆపతాకచ్ఛాయ క్రిందఁ బలువురుకవులుచేరి కవితాగీతములఁ బాడిరి. కాకతీయ మహాయుగమున బయలువెడలిన గూడూరు నగునూరు కొడిశాల (ఉప్పరపల్లి) శాసనములు ఆంధ్రకవితారచనమునకు నాఁటికాలమునఁగల రాజావలంబనము వెల్లడిచేయుచున్నవి. మల్లికార్జునారాధ్యులు సోమనాథుఁడు భాస్కరరామాయణ కవులు, గోనబుద్ధారెడ్డి, కాచవిభుఁడు విఠలరాజు మారన మున్నగు ప్రముఖులు కాకతీయ యుగమునాఁటి ఆంధ్రకవులు. విద్యానాథుఁడు కపర్ది అభినవమయూరసూరి మల్లికార్జునుఁడు జాయసేనాని అగస్త్యేశ్వరుఁడు, త్రిపురాంతకుడు ఆనాఁటి సంస్కృతకవిసత్తములు. కాకతీయ

సామ్రాజ్యాంతముతో నాంధ్రసంస్కృత వాఙ్మయాభివృద్ధి కెంతయో ఆటంకము సంభవించెను. ఆవల రాచకొండ, దేవరకొండ, ఓరుగల్లు, భువనగిరి దుర్గముల నాధారముచేసికొని చెదరిన యాంధ్రవీరుల సమకూర్చి అనపోత నాయకుఁడు రాజ్యము స్థిరముగావించినపిదప సర్వజ్ఞ సింగమభూవల్లభుఁడు, సంస్కృతాంధ్ర భాషాభివృద్ధికి మంచిదోహదము నొసంగెను. తాను స్వయముగఁ గొన్నిగ్రంథములు రచించెను. ఆనాటికవులలో బమ్మెర పోతరాజు బొమ్మకంటి హరిహరుఁడు, విశ్వేశ్వరుఁడు, గౌరనమహాకవి, మనకుస్మరణీయులు. శ్రీనాథ మహాకవి సర్వజ్ఞ సందర్శనార్థ మరుగుదెంచి వాఙ్మయాభిరుచి జనసామాన్యమునకుఁ గలిగించి వెనుకకుమఱలెను. కాలవిప్లవముచే దిటవుచెడిన ఈ రాజ్యము క్రమముగఁ దేవరకొండ కొల్లాపురముచేరి పూర్వభోగభాగ్యములఁ గోల్పోయినను వాఙ్మయసేవ మఱవలేదు. ఈ రాష్ట్రమునందలి యాంధ్రసంస్థానములలో వాఙ్మయచరిత్రమున సువర్ణాక్షరములతో వ్రాయఁదగినవి గద్వాల, వనపర్తి, ప్రాగుటూరు, సురపురము, ఆత్మకూరు దోమకొండ, జటప్రోలు సంస్థానచరిత్రములు. ఈసంస్థానాధీశ్వరులలోఁ బేరెన్నికఁగన్న కవులుగలరు. వారిపోషణమున విరాజిల్లినవాఙ్మయ మెంతయేని కలదు. దొంతి, నారాయణపురము, పాపన్నపేట, గోపాలపేటసంస్థానములు కవులనాదరించి కవితాకళను బెంపొందించెఁగాని యాసంస్థానములలోని రాజకవులపేరులు నాఁటికవులగ్రంథములు ఆంధ్రులదురదృష్టవశమున నేఁటిదనుక మిగులకపోవుట సంతాపకరము.

పదునేనవ శతాబ్దారంభముననుండిన జగద్విఖ్యాత వ్యాఖ్యాతయగు కోలాచలమల్లినాథసూరి మెదకుమండలములోని కొలిచలమనివాసి. నేఁటికచటనీయనవంశజులొద్దవారిగ్రంథసముదాయము విరివిగఁగలదు. మల్లినాథునకుఁ బూర్వులగు కపర్దియుఁ బ్రథమమల్లినాథుఁడును లోకఖ్యాతిగాంచిన మహామహులు. అంతియగాదు. విఖ్యాతగ్రంథకర్తలును. మల్లినాథుని కావలివాఁడగు నారాయణపండితుఁడు చంపూరామాయణ వ్యాఖ్యానములోఁ దమపూర్వులవృత్తాంతముఁ జెప్పుటచే మల్లినాథుని నీరాష్ట్రీయుఁడని నిశ్చయింప వీలుచిక్కినది. భవిష్యత్పరిశోధనమున నిటులెందఱినేని గుర్తింపవచ్చును. అప్పకవి నివాసస్థలవిషయమున ఉత్తమవ్యాసమువ్రాసి యందు కవినివాసస్థలము మహబూబునగరుజిల్లాయని బూ. రామకృష్ణారావుగారు యుక్తియుక్తములగు సాధనములతో సమర్థించిరి. ఇట్లింకఁబలువురుకవుల

చరిత్రమును సమన్వయింపవలసిన యవసరము విశేషించికలదు. మంథెన, ధర్మపురి, కాళేశ్వరము, లేములవాడ, చెన్నూరు మున్నగు గోదావరీప్రాంతగ్రామములు ఒకకాలమున విద్యాపీఠములు. ఇచటి వాఙ్మయ విశేషములు స్థానికుల నిరుత్సాహవశమున మరుగుపడియున్నవి. లోకవిఖ్యాత విద్వాంసులలో ఏలేశ్వరోపాధ్యాయులొకరు. ఈయననివాసము నల్లగొండమండలములో కృష్ణాతీరమునందున్న ఏలేశ్వరము. ఈ గ్రామమిపుడు శిథిలమైనను నాటి ప్రాచీనచిహ్నములు మాత్రము మిగిలియున్నవి. విస్మృతవాఙ్మయమున నీ యేలేశ్వరోపాధ్యాయుల గ్రంథసముదాయ మెంతగలదోగదా! "సకల నీతిసమ్మతము" ఒక సంగ్రహగ్రంథము. అందుఁ బదునేనవశతాబ్దమువఱకు ప్రసిద్ధములగు గ్రంథములు పెక్కులుదాహరింపఁబడినవి. అవి చాలవఱకీరాష్ట్రములోని గ్రంథరాజములే. దురదృష్టవశముననందుఁబేర్కొనఁబడిన గ్రంథములు పరిశోధకుల కలభ్యములుగ నున్నవి. ఈ సకలనీతిసమ్మతమునకు సంబంధించిన రామగిరి దుర్గము సబ్బినాటిసీమకు రాజధానియై తెలుఁగురాజులకు నెలవై ప్రసిద్ధకవులకుఁ గ్రీడానిలయమై పదునేఁడవ శతాబ్దమున నొకవెల్గువెల్గి యాఱిపోయినది. ఐనను నాఁడు మడికి సింగన వెలిగించిన కావ్యరత్నదీపము నేటికిని జ్యోతిర్మండలమువలె వెలుఁగొందుచున్నది. దేశము సందిగ్ధావస్థలోనున్నతఱి అసమాన సామర్థ్యముతో రాజ్యము నెలకొల్పిన గోలకొండ దుర్గపాలకులగు మహమ్మదీయ నరపాలురును వారియనుచరులుగూడ తపతీసంవరణము, యయాతిచరిత్రము మున్నగు తెనుఁగుకబ్బముల నంకితమొంది వాఙ్మయసేవ రాజధర్మమనిసాటిమనకు జిరస్మరణీయులైరి. రాజపోషణములేని మధ్యకాలమునఁగూడ సింగరాచార్యులు పండరినాథకవి నారాయణకవి మున్నగువారలు నిరుత్సాహపడక కావ్యరత్నముల భగవానున కర్పించి కవితాంశకుఁ బెంపుఁగూర్చిరి. సంస్కృతాంధ్ర వాఙ్మయములకు శ్రీ తిరుమల బుక్కపట్టణ వంశజులు ఎన్నయోతరములనుండి గావించినసేవ అసాధారణము, అనన్యసాధ్యము.

ప్రాచీనకవులనామములు ఇందు అకారాదిగ సమకూర్పఁబడినవి. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ రజతోత్సవ సంచికయందు ౧౧౮ మంది కవులవివరములు పేర్కొనఁబడినవి. పిదపలభించిన యాధారములవలనను కవివంశజులుపంపిన చరిత్రపత్రములవలనను కవులసంఖ్య ఈసంచికలో ౧౮౩వఱకు పెరిగెను. భవిష్యత్పరిశోధనమున నింక కొందఱు ఈరాష్ట్రీయులు కాక

పోవచ్చును. ఇంక నెక్కుండ్రు లభింపవచ్చును. కానీ పట్టిక నింకను ననమగ్ర మనియే మాతలంపు. కవుల సంఖ్య పెరుగుటకును క్రొత్త విశేషములు గ్రహించుటకును, శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారి కృషియే ప్రధానసాధనము. ఇందులకు వారికిఁ గృతజ్ఞత దెలుపుట మాధర్మము. మామిత్రులొకరు శ్రీ. కృ. నిలయ రజతోత్సవసంచికలో నెక్కు ౧౦౫ మంది పూర్వకవుల యొక్కయు వారి గ్రంథముల యొక్కయుఁ బట్టిఁ జూచి యానంద బాష్పములతో నోలలాడినాఁడు. అంత కెక్కువగఁ దేఁగు యాకవుల పట్టిక నింక నెంతయేని సంతోషకరము కాఁగలదని మా విశ్వాసము. సకాలమున నే వ్యవధియుండఁగనే ఈ ప్రాచీన కవుల పట్టిక సిద్ధము చేయు పనిని మాసుహృద్వతంసులగు ప్రతాపరెడ్డిగారు మాకు నియోగించిరి. కాని వాఙ్మయసంబంధములగు నితర నిర్బంధముల వలన తొందరలో దీనిని ఈ విధముగ ముగింపఁగలిగెము.

ఆ- వె. గోలకొండ కవుల కుసుమముల్ సమకూర్చి
దండఁ గ్రుచ్చె మా ప్రతాపరెడ్డి
అందు దాపులను నలుకు సమర్పింపఁ
బడయు టెట్టి సుకట భాగ్యరేఖ.

సీ. కాకతీయ నృపాల ఖడ్గధారాంచల
తరళీకృతంబులో తమ్మిపూలు
రెడ్డిభూపతి శౌర్య రేఖాతపోత్తప్త
లలితపత్రంబులో కలువపూలు
పద్మనాయక వీర బాహార్గళోన్ముక్త
గంధబంధురములు కలువపూలు
యవనసాధకకళా ప్రవిలంబి విచికిల
పల్లవావృతములు మల్లెపూలు

గీ. కలవు గోల్కొండ రాజ్య సత్కవివతంస
పద్యసంచికలో వీనిఁ బ్రస్తుతించి
భారతీకంఠమునఁ గూర్చు భాగ్యరేఖ
అలవడె ప్రతాపరెడ్డి కత్యనఘమతికి.

హనుమకొండ
భావసం॥ మార్గశిర శు॥ ౫

ఇట్లు భాషాసేవకులు
శేషాద్రి రమణ కవులు
పరిశోధక మండలి

పూర్వ కవి పరిచయము

సంకేతములు	సంకేతములు
ని. నివాసము	వి. వివరము
కా. కాలము	ము. ముద్రితములు
ర. రచనలు	అ. అముద్రితములు

౧. అగస్త్యుడు

ని. ఒరంగల్లు. కా. ౧౩౦౦ క్రీ.శ. ప్రాంతము

ర. నలకీర్తికౌముది. (సం) బాలభారతము (సం)

వి. మొదటి గ్రంథము ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలో ముద్రితము. ఈకవియే విద్యానాథుడని కొందఱు విమర్శకులనిరి. అగస్త్యుడు రెండవప్రతాపరుద్రుని కాలము ననుండెను. ఇతనియాంధ్ర గ్రంథములు కానరావు. ౭౪ కావ్యములువ్రాసెనని గంగాంబయొక్క మధురావిజయములో నుదహరింపబడినది.

౨. అణ్ణయాచార్యులు తిరుమల బుక్కపట్టణము

ని. సురపురము కా. ౨౫౦సం॥క్రిందట

ర. దేశికయశోభూషణము అ. ఆచార్య వింశతి ము. సిద్ధాంతరత్నావళి అ. సిద్ధాంతవైజయంతి ము.

వి. ఈ అణ్ణయాచార్యుల వారు తత్త్వమార్తాండ కర్తలగు శ్రీనివాసాచార్యులవారి పితామహులు. గ్రంథరచనము భాగస్వాములుగ వీరిసోదరులగు వేంకటదీక్షితులవారుండిరి. (వీరిసంపూర్ణచరిత్ర ముందు ప్రకటింపబడును)

౩. అణ్ణయ్యదీక్షితులవారుతిరుమల బుక్కపట్టణము

ని. సురపురసంస్థానము

కా. జననము శా.శ. ౧౫౨౭

ర. గీతార్థసంగ్రహమువ్యాఖ్య విరోధి వరూధినిప్రమాథిని రసోదారభాణము ఇవి అముద్రితములు.

వి. వీరనేకయజ్ఞము లొనరించిరి. తత్త్వమార్తాండాది గ్రంథకర్తలగు శ్రీనివాసాచార్యులవారు వీరితమ్ములు అచలాత్మజా పరిణయగ్రంథకర్త వీరికుమారులు. కాలము క్రీ.శ. ౧౭౦౦ కానోపును.

౪. అనంతామాత్యుడు

ని. రాయచూరుజిల్లా

కా. క్రీ.శ. ౧౮౦౦ ప్రాంతము

ర. భోజరాజీయము, రసాభరణము అనంతునిఛందస్సు

వి. ఆంధ్రవిజ్ఞానసర్వస్వమున నిట్లుకలదు, కృష్ణానదియమలప్రభానదిగలియుచోటు ఈకవియునికి. ఈకలయిక నైజాముదేశపు పశ్చిమసరిహద్దువద్ద. ఇదియిపుడుకన్నడదేశము. కృష్ణ-భీమనిజాము రాయచూరునకు ౧౭మైళ్లలో గలియును. ఇది తెలుగు దేశము కవియచటివాడు

౫. అనంతరామ కవి పరశురామ పంతుల

ని. ఒరంగల్లు, క్రీ.శ. ౧౫౩౦ ప్రాంతము

ర. హనుమద్విజయముఅసంపూర్ణము అ.

వి. పరశురామపంతుల రామమూర్తి కవి

కీటుఁవకుమారుడు. ఈయన ఇంకకొన్ని గ్రంథములు రచించెగాని అలభ్యములు

౬. అప్పలాచార్యులు, కామ సముద్రము

ని. గద్వాల సంస్థానము
కా. ౧౫౦ సం॥ల క్రిందట
ర. ఆంధ్రాష్టపదీటీక కృష్ణలీలాతరంగిణి
ము. యథాశ్లోక తాత్పర్యరామాయణము కిష్కింధాకాండము ఆశ్వాసములు౩
వి. కవి అష్టభాషాకవి కృష్ణార్యకుమారుడు. ఈ కవి విద్వత్కవికుంజర బిరుదము గడించెను. ఆంధ్రాష్టపదీటీకతరంగ ప్రబంధము ముద్రిత ప్రతి గద్వాల సంస్థానమున లభించును.

౭. అప్పలాచార్యులు, నలంతిఘులు

ని. శుభ్రవీడు హుజూరునగరు తా.
కా. ౧౦౦ సం. క్రిందట
ర. ధరాపాగరేశచరిత్రము ఆ.
వి. ఈగ్రంథము ఏనూళ్లగోత్రుఁడగు పరాంకుశనృపతికి అంకితము జేయబడినది. కవి వెంకటాచార్యులకుమారుడు

౮. అప్పలాచార్యులు, బొమ్మకంటి

ని: రాచకొండ కా. క్రీ.శ. ౧౪౦౦ ప్రాంతము
ర. నామలింగానుశాసనమునకువ్యాఖ్యానము
వి. సర్వజ్ఞసింగభూపాలునకీయన ఆస్థానకవి ఇతరవివరములు తెలయవు

౯. అయ్యలార్యుడు

వి. ఓరుగల్లు ప్రాంతము
కా. క్రి.శ. ౧౩౦౦ ప్రాంతము
ర. భాస్కరరామాయణము యుద్ధకాండశేషము
వి. ఈయనవివరములు తెలియవు

౧౦. అప్పకవి, కాకునూరి

ని. లేమావిళ్ల (నవచూతపురి) తా: నాగరకర్నూలు. మహబూబునగరుజిల్లా
కా. క్రీ.శ. ౧౫౫౦—౧౫౮౦
ర. అప్పకవీయము, సాధ్వీధర్మముద్విపద శ్రీశైలేశ్వరశతకము కాలబాలార్ణవము (జ్యోతిశ్శాస్త్రము)
వి. ఈకవి నిజామురాష్ట్రములోని లేమావిళ్ల వాసియని బూర్గుల రామకృష్ణరావుగారు సుపరిశోధితమగు వ్యాసము గోలకొండ పత్రికకు వ్రాసిరి. అదిచూడఁదగినది. అప్పకవీయముదక్క ఇతరగ్రంథములు అనుపలభ్యములు. (ఇతనివివరములు మున్ముందు ప్రకటింతుము.)

౧౧. అయ్యవారాచార్యులు

ని. వనపర్తి ప్రాంతము
కా. ౧౦౦ సం॥ క్రిందట
ర. చెన్నకేశవ విలాసము ఆ. రామేశ్వర విజయము.
వి. మొదటిపుస్తకము పెద్దమందడి వెంకటకృష్ణకవిగారియొద్ద కలదు. రెండవది వనపర్తి ప్రభు గ్రంథాలయమున నుండవచ్చును.

౧౨. ఉదయాదిత్యుడు

ని. వర్ధమానపురము
కా. క్రి. శ. ౧౦౮౦ ప్రాంతము
ర. ఉదయాదిత్యాలంకారము
వి. ఈగ్రంథమింకను లభింపలేదు. లక్షణగ్రంథములలో నీగ్రంథనామము వినఁబడుచున్నది. ఒకరాంధ్రగ్రంథమనియు నింకొకరు కర్ణాటక గ్రంథమనియుఁజెప్పిరి. ఎవరెట్లుచెప్పినను కవిమాత్ర మాంధ్రుఁడు. వర్ధమానపుర రాజ్య ప్రభువగు ఈయనకుమారులె భీమరాజు.గోకర్ణుఁడు. ఈయంశము మామిళ్లపల్లి శాసనమునగలదు: ఉదయాదిత్యుడు. భీమరాజు గోకర్ణులు సోదరులనుట అప్రమాణము.

౧౩. ఎల్లారెడ్డి, కామినేని

ని. చిక్కనవోలు, మెదకు జి.
కా. క్రీ, శ. ౧౫౫౦—౧౫౮౦

ర. వాసిష్ఠము, లైంగ్యము.

వి. ఈకవి మల్లారెడ్డికవికి సోదరుఁడు. దోమకొండ సంస్థానాధిపతి. కవిపేరు గ్రంథనామము తెలియుచున్నదిగాని గ్రంథము లుపలభింపలేదు.

౧౪. ఎల్లన, చింతలపల్లి

ని. గంగాపురము, మహబూబునగరు. జి

కా. ౨౦౦ సం॥ క్రిందట

ర. శిరోభూషణము

వి. ఇక్కవి చింతపల్లి వీరరాఘవకవికిఁ బూర్వుఁడు. కవిగ్రంథము దొరకలేదు. మధురవాణీవిలాసమునుండి పై యంశములు ఉద్ధృతములు.

౧౫. ఏకామ్రనాథుఁడు

ని. ఒరంగల్లు ప్రాంతము

కా. క్రీ. శ. ౧౬౦౦ ప్రాంతము

ర. ప్రతాపచరిత్రము. (వచనము)

ద్వాత్రింశత్సాలభంజికల కథలు

వి. ఓరుగంటి రాజులచరిత్రము ఆంధ్ర సాహిత్యపరిషత్తు పత్రికలలో ముద్రింపఁబడెను. ఒరంగల్లు శైవప్రచారిణి ముద్రణాలయమునఁగూడ ముద్రింపఁబడెను.

౧౬. కపర్ది

ని. కొలిచలమ, మెదకుజి.

కా. క్రీ. శ. ౧౩౦౦లు.

ర. ఆపస్తంబ గృహ్యపరిశిష్టభాష్యము, ఆపస్తంబ గృహ్యసూత్రభాష్యము, ఆపస్తంబ శ్రౌతసూత్రభాష్యము, భారద్వాజ గృహ్యసూత్ర భాష్యము. మొదలగుగ్రంథములు. అ.

వి. మల్లినాథసూరియను మహా వ్యాఖ్యాతకీతనపూర్వుఁడని నారాయణపండితుఁడు చెప్పెను. చూ. రామాయణ చంపూ వ్యాఖ్య.

౧౭. కవిభల్లటుఁడు

ని. రాయచూరు

కా. క్రీ. శ. ౧౨౫౦.

ర. గణమంజరి, విక్రమార్క చరిత్రము.

వి. ఈకవి గోనబుద్ధభూవల్లభునిచే సత్కారములొందినటులఁ జెప్పుకొనుటచే బుద్ధభూపతితోబాటు రాయచూరు మండలవాసి.

౧౮. కాచవిభుఁడు; విఠ్ఠలరాజు,

ని. రాయచూరు ప్రాంతము

కా. క్రీ. శ. ౧౨౫౦ ప్రాంతము

ర. (ఉత్తర) రామాయణము ద్విపద. ము.

వి. పిఠాపురముచెంత చిత్రాడ శ్రీరామవిలాస ప్రెస్సులో ముద్రితము. అచటనే ప్రతిలభించును. కవులిద్దరు సోదరులు మహబూబునగరు జి. బూదపూరులో ఈయిరువురిని దెలుపు శాసనము గలదు. ఇందు ఉత్తరరామాయణకథ గలదు.

౧౯. కుమారరుద్రదేవుఁడు

ని. ఒరంగల్లు ప్రాంతము

కా. క్రీ. శ. ౧౩౦౦ ప్రాంతము

ర. భాస్కర రామాయణము అయోధ్యాకాండము.

వి. ఈయన ప్రత్యేకగ్రంథము కానరాదు.

౨౦. కుమారస్వామి, సోమయాజి

ని. కొలిచలమ

కా. క్రీ. శ: ౧౪౫౦ ప్రాంతము

ర. రత్నాపణము అను ప్రతాపరుద్రవ్యాఖ్యానము.

వి. ఈకవి మహోపాధ్యాయ మల్లినాథుని కుమారుఁడు. పెద్దిభట్టునకుఁ దమ్ముఁడు.

౨౧. కృష్ణారావు, తడకమళ్ల

ని. హుజూరునగరు తాలూకా

కా. క్రీ. శ. ౧౭౫౦

ర. కంబుకంధర చరిత్రము, రామావతార కాలనిర్ణయము, చిత్రకథా వివరణము, కామరూపకథ, లీలావతీ గణితము:

ర. మొదటనితఁడు హుజూరునగరు ప్రాంతమునుండితిరువళిక్కేణిచేరి అందువసతి

లఁగడించెను. బహు భాషావిదుఁడు గోల కొండవ్యాపారి.

౨౨. కృష్ణమాచార్యులు, కర్పూరము

ని. చెర్లపల్లి

కా. క్రీ. శ. ౧౬౫౦ ప్రాంతము

ర. భగవద్గీత ద్విపద

వి. చర్లపల్లి కేశవాంకితము. ఈ గ్రామము నల్లగొండ మండలములోనిది గ్రంథము నిజాము కాలేజిలో నుండఁగఁజూచి నోటు వ్రాసికొనబడెను.

౨౩. కృష్ణమాచార్యులు, యుణయవల్లి వైయ్యాకరణగజ కంఠీరవ

ని. మంచాలకట్ట జటప్రోలుచెంత

కా. జననము శా. శ. ౧౭౨౦ మరణము శా. శ. ౧౭౭౦.

ర. అష్టప్రాసరామ శతకము సంస్కృతము
శ్రీకృష్ణచంపు ,,
నిరోష్ఠ్యకృష్ణ శతకము ,,
రసజ్ఞానందదము ,,
జాతకచంద్రిక వ్యాఖ్య ,,

వి. గద్వాల వనపర్తి సంస్థానములలోఁ బారితోషికములొంది జటప్రోలు సంస్థానమున విద్వాంసులుగనుండిరి. ఘంటాశతిగ సంస్కృతరచన మొనర్చుచు ఈయన కీర్తిఁగడించెను.

౨౪. కేశవయ్య, సురపురము

ని. ఆత్మకూరుప్రాంతము

కా. ౧౫౦ సం॥

ర. నిరోష్ఠ్య రామాయణము. అ.

వి. ఆత్మకూరు రాజా సోమభూపాలునకంకితము. గ్రంథములోని కొన్ని పద్యములు లభించినవి. ఇతనికవిత ప్రౌఢము.

౨౫. కృష్ణమాచార్యులు

ని. కొల్లాపురము

కా. ౬౦ సం॥ క్రిందటనుండిరి

ర. నృసింహవిలాసము [అ. ప. కా.]

వి. ఈ కవి ఇప్పటి కిదాదాపు ౫౦ సం॥ క్రిందగతించినకొల్లాపురప్రభుత్వాస్థ రాజా జగన్నాథరావు బహదరుగారి ఆస్థానకవి. ఈ గ్రంథము వారికే అంకితము గావింపబడినటుల. కం. వీరేశలింగము పంతులువారు మల్ల భూపాలీయపీఠికలో వ్రాసిరి.

౨౬. కృష్ణమ్మ, మక్తల

ని. మక్తల. జి. మహబూబునగరము

ర. ఉదాహరణము

వివరములు చిక్కలేదు.

౨౭. కృష్ణమాచార్యులు, ఎల్లెవెల్లి కవికంఠీరవ

ని. మంచాలకట్ట జటప్రోలుసంస్థానము

కా. ౧౦౦ సం॥ క్రిందట

ర. నిరోష్ఠ్యరామాయణము [సంస్కృతము]

౨౮. కృష్ణమాచార్యులు, తిరుమల

ని. గద్వాలసంస్థానము

కా. ౧౫౦ సం॥ క్రిందట

ర. యథాశ్లోక తాత్పర్య రామాయణము సుందరకాండము అశ్వాసములు ౩.
గద్వాలసంస్థానమున ను.

౨౯. కేసన మల్లనకవులు

ని. బమ్మెర

కా. క్రీ. శ. ౧౬౫౦

ర. దాక్షాయణీ పరిణయము. అ.
విష్ణు భజనానందము. అ.

వి. మొదటిగ్రంథము నరకాల తాలూకా గురిజాల పాలకుఁడగు పులిజాల సోమమంత్రికంకితము. రెండవగ్రంథము పరిశోధింపఁబడవలసి యున్నది. పైకవులిద్దరు సోదరులు.

౩౦. గంగాధరయ్య, చిత్తారు

ని. చర్లపల్లి. జి నల్లగొండ

కా. క్రీ. శ. ౧౭౨౩ ప్రాంతము

ర. కాలిపాశ మాహాత్మ్యము [ద్విపద]
శృంగార బల్లాణచరిత్రము, శృంగార సింహాసనచరిత్రము, శుకసప్తతి [వచనము]

వి. కవివంశజుంకీ కవికాలమునుండి సరసకవి బిరుదుకలదు. పూర్వమీ కుటుంబమువారు వెనవేళ్ల నివాసులు. రెండవగ్రంథము విజయనగరము శృంగార గ్రంథమాలలో. ము.

౩౧. గంగాధరకవి, అద్దంకి
  ని. గోలకొండ
  కా. క్రీ. శ. ౧౫౧౭ — ౧౫౪౩
  ర. తపతీ సంవరణోపాఖ్యానము
  వి. గోలకొండనవాబగు మల్కిభరాము అనఁబడు మలిక్ ఇబ్రహీమున కంకితము గావింపఁబడినది. మహమ్మదీయు లంకితము గొన్న ఆంధ్రగ్రంథములలో నిది మొదటిది.

౩౨. గణనాథకవి
  ని. గోలకొండ
  కా. క్రీ. శ. ౧౫౫౦ ప్రాంతము
  వి. ఈయన నృసింహపండితుని కుమారుఁడు కుతుబుషాయొద్ద ఆస్థానకవిగా నుండెను. మల్లారెడ్డికవికి సమకాలికుఁడు. సహాయుఁడు.

౩౩. గట్టయ్య, కనకబండి
  ని. నేలకొండపల్లి
  కా. ౧౫౦ క్రిందట
  ర. హరిశ్చంద్రకథ ద్విపద, పోలురాజుకథ, కాటమరాజు కథ.
  వి. కవి యాదవుఁడు.

౩౪. గోపాలమంత్రి, చింతలపల్లి
  ని. గంగాపురము
  కా. ౩౫౦ సం॥ క్రిందట
  ర. ఆర్యాశతకము
  వి. మధురవాణీవిలాసము రచించినవీరరాఘవ కవికీతఁడుపినతండ్రి. గద్వాల. జటప్రోలుసంస్థానములోఁ జేరొందెను.

౩౫. గోపమంత్రి
  ని. గార్ల
  కా. క్రీ.శ ౧౮౦౦ ప్రాంతము.
  ర. సింధుమతీవిలాసము స.కా. అ.
  వి. కవి భారద్వాజగోత్రుఁడు సింధుమతియను వేశ్యకుజయుఁడను యువకునకుగల సంబంధము దెలుపు శృంగారకావ్యము. ఇందు సంస్కృతాంధ్రకవితగలదు.

౩౬. గోపాలకృష్ణకవి, కుందావఝ్ఝుల
  ని. ములకనూరు [కరీంనగర్]
  కా. ౧౨౦ సం. క్రిందట
  ర. బ్రహ్మవైవర్తమునందలి శ్రీకృష్ణజన్మఖండము (అముద్రితము)
  వి. హైదరాబాదు లక్ష్మణరాయ పరిశోధకమండలియందును హనుమకొండ పరిశోధకమండలియందును మడికొండలో మోదుకూరి రామారావుగారికడను ప్రతులు గలవు.

౩౭. గౌరనమంత్రి
  ని. రాచకొండ
  కా. క్రీ. శ ౧౪౦౦ ప్రాంతము.
  ర. లక్షణదీపిక [సంస్కృతము] హరిశ్చంద్రచరిత్రము ద్విపద నవనాథచరిత్రము ద్విపద
  వి. ఈ కవి పితృవ్యుఁడగు వెంకటప్పయ్యమంత్రి దేవరకొండదుర్గపాలకుఁడగు మాధవరాయ ప్రభు నియమాత్యుడు ఈ వెంకటప్పయ్యమంత్రి ప్రశంస శాసనమందుగలదు.

౩౮. గోపాలరావు, రాజాబహిరీ
  ని. వనపర్తి ప్రభువు.
  కా. క్రీ. శ ౧౬౫౦ ప్రాంతము
  ర. రామచంద్రోదయము సంస్కృత శ్లేష కావ్యము. శృంగారమంజరి భాణము
  వి. అనర్ఘరాఘవము పద్యకావ్యము వ్రాసిన బిజ్జాల తిమ్మనృపుఁ డీతని మేనల్లుఁడు. ఈకవి వనపర్తిలోని సూగూరునందు రాజ్యము చేసెను. షట్ దర్శనివల్లభుడు. అష్టభాషాకవి. గ్రంథములు వనపర్తి సంస్థానమున ముద్రితములు.

౩౯. గోకర్ణుఁడు

ని. వర్ధమానపురము

కా. క్రీ.శ ౧౧౪౦ ప్రాంతము.

ర. గోకర్ణచ్ఛందస్సు

వి. ఈ గ్రంథకర్త జైనుఁడని కొందఱనిరి. భీమన రచితమనబడు కవిజనాశ్రయమే ఈయన గ్రంథమని కొందఱు విమర్శకు లనిరి. గోకర్ణచ్ఛందస్సు నామము అప్పకవి పేర్కొనెను. ఇది కవిజనాశ్రయము కాదని మాతలంపు.

౪౦. చంద్రమరాజు

ని. భట్టుపల్లి

కా. ౪౦-౫౦ సం|| క్రిందట

ర. మనిషావలోకనదర్పణము

వి. కవికుమారులగు రామరాజు గారియొద్ద (భట్టుపల్లి తాడికొండ తాలూకా మహబూబునగరు జిల్లాలో) కలదు.

౪౧. చంద్రశేఖర కవి, వెన్నెకంటి

ని. ఒరంగల్లు

కా. క్రీ.శ ౧౨౦౦ ప్రాంతము

ర. హరిశ్చంద్రచరిత్రము ద్విపద

వి. గ్రంథము రెండు భాగములుగ నున్నది. హనుమకొండలో నొక వర్తకునియొద్ద తాటాకుపుస్తకము గలదు. ఈకవి మామయగు రామకవి ఒరంగంటివాఁడగాన కవియు నచటివాఁడె కానోపు:

౪౨. చినమాధవరావు, సురభి

ని. జటప్రోలు

కా. ౧౫౦ సం|| క్రిందట

ర. శూద్రస్మృతి. సంస్కృతము

వి. కం. వీరేశలింగము పంతులువారు మల్లభూపాలీయముపీఠికలో వ్రాసిన అంశమునుండి గ్రహింపఁబడినది. సురభివారి వంశచరిత్రమున ఈగ్రంథము పైరాజారచింపఁజేసినట్లు కలదు.

౪౩. చెన్నకృష్ణమాచార్యులు, మరింగంటి

ని. కనగల్లు

కా. ౭౦సం|| క్రిందట

ర. యాదగిరినృసింహ శతకము.

వి. ఇంకఁగొన్ని శతకము లీయన రచించెను. ఈయన గ్రంథములు వివరములు మరింగంటిరంగాచార్యులు కనగల్లు, నల్లగొండ జిల్లా అనువారికడఁ గలవు.

౪౪. చెన్నకృష్ణకవి

ని. వనపర్తి సంస్థానము

కా. ౩౦౦సం|| క్రిందట

ర. యాదవభారతీయము (ద్వ్యర్థి) ముద్రితము

వి. వనపర్తి సంస్థానమున ముద్రితము జనంపల్లివల్లభరాయనికంకితము. కవినందవరీకి.

౪౫. ఛాయాపతి, చింతలపల్లి

ని. గంగాపురము మహబూబునగరు

కా. ౧౦౦సం|| క్రిందట

ర. రాఘవాభ్యుదయము ౫ ఆశ్వాసములు

వి. ఈకవితాతయగు వీరరాఘవకవి మధురవాణీ విలాసమును రచియించెను. ఈకుటుంబములోఁ బలువురు విద్వత్కవులు గలరు.

౪౬. జగన్నాథరావు, పానుగోటి

ని. పానుగోడు దేవరకొండ తా||

కా. ౩౫౦సం. క్రిందట

ర. కుముదవల్లీవిలాసము (ప. కా)

వి. ఇనుగుర్తిలో ముద్రితము. వ్రాత ప్రతివడెపల్లిలో బెల్లంకొండ నరసింహాచార్యులవారికడ గలదు. కవికి ౧౧వ పురుషుడు ముద్రించెను.

౪౭. జాయ సేనాపతి

ని. ఒరంగల్లు

కా. క్రీ.శ ౧౩౫౦ ప్రాంతము

ర. నృత్తరత్నావళి

వి. ఆంధ్రనృత్యవిశేషము తీయన సంస్కృతమున గ్రంథరూపమువరచించెను. ఈయన కాకతిగణపతి దేవునికి రాజప్రతినిధి. ఈతనిశాసనములు గలవు.

౪౭. తిమ్మయ్య, సారంగు

ని. గోలకొండ

కా. క్రీ. శ ౧౫౫౦ ప్రాంతము

ర. వైపనారాయణచరిత్రము ముద్రితము

వి. గోలకొండలో కుతుబ్షాహి కాలమున సలకరణీకము చేయుచుండెను. గోలకొండ వ్యాపారి. వైష్ణవమతస్థుడు.

౪౮. తిమ్మభూపాలుఁడు, బిజ్జుల

ని. ప్రాగుటూరు సంస్థానము

కా. ౨౦౦ సం. క్రిందట

ర. అనర్ఘ రాఘవము ముద్రిత ప్రబంధము

వి. వనపర్తి సంస్థానాధిపతులగు అష్టభాషా గోపాలరావుగారి కీకవి మేనయల్లుఁడు. కర్నూలు మునిసిపల్ స్కూలు పండితులు అనుముల వేంకటసుబ్రహ్మణ్యశర్మగారికడలభించునుకవివంశజులు పత్తిపాటిజాగీరుదారులుగ నిపుడున్నారు.

౫౦ తిరువేంగళము, పరాంకుశము

ని. డబీరుపురము. హైద్రాబాదు

కా. ౫౦ సం॥ క్రిందట

ర. రాశికగణితచూడామణి (పద్యకావ్యము ముద్రితము)

౫౧. తిరుమలభట్టారకుడు

ని. లేమావిళ్ళ [నవచూతపురము]

కా. క్రీ. ౧౪౫౦–౧౫౦౦

ర. కాలామృతము.

వి. అప్పకవీయము ౪ ఆ ౧౧౩ ప. నందు శ్రీమద్వేంకటనాయకం అనుశ్లోకముదాహరించి ఇక్కవి మదీయాన్వయభవుండని అప్పకవివ్రాసెను.

౫౨. తిరుమలరాయకవి, బైరంపల్లి

ని: గద్వాల

కా. ౪౦ సం. క్రిందట

వి. ఈయన సంస్కృతాంధ్రములలో ఆశుకవియై సమయోచితచాటువులు పెక్కురచించెను. ఒకప్పుడీయనసిరస్తాదారు పదవినొందగ మిత్రులుకొనియాడిరట. అపుడాయన మానుడు శిరస్తాదారుఁడు,అని యొకమాలికలో శిరస్తాదారులకన్వయించునటు పద్యము చెప్పెనట.

౫౩. తెలగనార్యుఁడు, పొన్నకంటి

ని. గోలకొండ

కా. క్రీ. శ ౧౫౪౫—౧౫౭౦

ర. యయాతిచరిత్రము. ముద్రితము

వి. మదరాసు వావిళ్ళవారు గ్రంథప్రకాశకులు. తెనుగుభాషలో తొలుత బయలుదేరిన శుద్ధాంధ్రకావ్యమిది. మహమ్మదీయ ప్రభువగు అమీనుఖానునను కుతుబ్షాకడ రాజకీయోద్యోగి కృతినొందెను. ఇదే అచ్చతెలుగున మొదటికృతి.

౫౪. త్రిపురాంతకకవి, రావిపాటి

ని. వరంగల్లు

కా. క్రీ. శ ౧౩౦౦ ప్రాంతము

ర. త్రిపురాంతకోదాహరణము [వనపత్రిలో ముద్రితము]

ప్రేమాభిరామము

చంద్రతారావళి

అంబికాశతకము

మదనవిజయము

వి. వరంగల్లుస్థితిగతుల ప్రేమాభిరామమున వర్ణించుటచేతను ఓరుగంటివాసియని మాతలపు.

౫౫. దీక్షాచార్యులు, పురాణము

ని. పుల్లగుమ్మి. గద్వాల

కా. ౪౦ సం. క్రిందట

ర. రామచంపు, ఛందోముకురము } సంస్కృతము.

రామనృపకరణపూరము, కేశవసుప్రభాతము, కావ్యోత్కర్ష } అముద్రితము

వి. గద్వాలసంస్థాన విద్వాంసులగు పుల్లగుమ్మ వేంకటాచార్యులవారికీకవి మేనమామ. గద్వాలప్రభువు రామభూపాలునకు విద్యాగురువు. సాహిత్యవిద్వన్మణి బిరుదాంకుడు. జననము శా.శ ౧౭౪౪ మరణము శా.శ ౧౭౯౧

౫౬. ధర్మకవి, చరికొండ

కా. క్రీ.శ ౧౫౫౦—౧౬౦౦

ని. ధర్మపురి నివాసి

ర: చిత్రభారతము [ముద్రితము]

వి. వరంగల్లు పరిపాలించిన చితాపుఖాను ప్రభువునకు మంత్రియగు ఎనుములపల్లి పెద్దనమంత్రికి చిత్రభారతము అంకితము.

౫౭. నరసింగరావు, పుల్లంరాజు

ని. బూరుగుల మహబూబునగరు జిల్లా

కా. ౨౦సం. క్రిందట

ర. నృకేసరిశతకము అ. రామానుజ సుప్రభాతము అ.

వి. హైద్రాబాదు బూర్గుల రామకృష్ణరావు గారికితాత. వారివద్ద లభింపను.

౫౮. నరసింగరావు, సురభి

ని. కొల్లాపురముచెంత మంచాలకట్ట

కా. ౧౨౦సం॥ క్రిందట

ర. నక్షత్రఖేలనము (సం)

వి. ఈగ్రంథమాకవిరచించినటుల కం. వీరేశలింగము పంతులువారు మల్లభూపాలీయము పీఠికలో వ్రాసిరి.

౫౯. నరసింహాచార్యులు, అంబాళం

ని. ఆనగొంది

కా. ౪౦సం॥ క్రిందట

ర. విశ్వగుణాదర్శ వ్యాఖ్యాత

వి. ఆనెగొంది సంస్థానములోఁగల వంశజులయొద్ద నీగ్రంథముగలదు.

౬౦. నరసింహకవి, చరిగొండ

ని. చరిగొండ జి. మహబూబునగరు

కా. క్రీ.శ ౧౬౦౦

ర. శశిబిందుచరిత్రము అ.

వి. ఇది యప్పకవీయమునం దుదాహృతము. గ్రంథము తాటియాకులలో నున్న గ్రామమునకు నొకవర్తకుని చెంత గలదు.

౬౧. నరహరి (లేక) సరస్వతీతీర్థముని

ని. భువనగిరి

కా. క్రీ.శ ౧౧౪౨

ర. కావ్యప్రకాశికకై బాల చిత్తానురంజని వ్యాఖ్య, స్మృతిదర్పణము, తర్కరత్నము

వి. తననివాసము త్రిభువనగిరి యని చెప్పుకొనెను. భువనగిరికి ప్రాచీననామము త్రిభువనగిరియని శాసనములలోఁ గలదు.

౬౨. నరసింహనాయకవి, వనము

ని. గువ్వలగూడెము (కుంభముమెట్టు తా॥)

కా. ౫౦సం॥ క్రిందట

ర. ధర్మాంగదచరిత్రము ప్రబంధము నీలకంఠదండకము (అలభ్యము)

వి. గ్రంథము కవిమనుమలగు వనంనరసింహారావు గారి యొద్ద గువ్వలగూడెములో గలదు.

౬౩. నారాయణాచార్యులు, చెట్లూరి

ని. గద్వాల

కా. ౩౦ సంవత్సరముల క్రిందట

ర. ప్రతాపరుద్రీయ సారము. అ.

వి. గద్వాల సంస్థానమునందీయన పరీక్షాధికారిగనుండెను.

౬౪. నారాయణకవి, నెల్లుట్ల

ని. బమ్మెర

కా. క్రీ.శ ౧౬౦౦ ప్రాంతము

ర. వ్రజాభ్యుదయము

వి. గ్రంథకర్త బమ్మెర పోతనవంశములోనివాడు. బమ్మెరలో నెల్లుట్లవారికడ జీర్ణప్రతికలదు. మొదటిరెండాశ్వాసముల వరకు ఆంధ్రసాహిత్యపరిషత్తు కాకినాడలోఁ గలదు.

౬౫. నాగనాథ కవి

ని. ఓరంగల్లు ప్రాంతము

కా. క్రీ.శ ౧౩౫౦ ప్రాంతము

ర. మదనవిలాసభాణము [సం] విష్ణుపురాణము. తెలుగు

వి. లక్షణగ్రంథములయందీ రెండుగ్రంథములుదాహరింపఁబడినవిగాని యింతవఱకు లభింపలేదు. ఈకవియే ఆయినవోలులోని అనపోతనాయకుని శాసనకవి. ఈతడు వశుపతిపండిత పుత్రుడు.

౬౬. నాగేంద్రకవి

ని. భువనగిరి ప్రాంతము

కా. క్రీ.శ ౧౪౦౦ ప్రాంతము

ర. రమాధీశ్వరశతకము

వి. శతకము మిగుల ప్రాచీనము ప్రౌఢము. కవి ఆయినవోలు శాసనమువ్రాసినవాడగు నాగనాథుడు కాడు. ఈ కవి వైష్ణవమతాభిమాని. ముద్రితము వావిళ్లవారికడ లభించును.

౬౭. నారాయణపండితుడు, కొలిచలము

ని: కొలిచెలమ మెదకుజిల్లా

కా. క్రీ.శ ౧౬౫౦ ప్రాంతము

ర. చంపూరామాయణ వ్యాఖ్య

ఈయన కోలాచల మల్లినాథ సూరివంశమునబుట్టినవాడు. మల్లినాథుని కుటుంబమునుగూర్చిన వివరములు చాల ఇతఁడొసంగెను. ప్రతి మద రాసు ఓరియంటలు లైబ్రరిలోగలదు.

౬౮. నారయ, వెలిగందల

ని. వెలిగందల కరీంనగర్ జిల్లా

కా. ౧౪౫౦-౧౫౦౦ క్రీ.శ.

ర. భాగవతములో మూఁడవస్కంధములో గొంతయు ౧౧.౧౨ స్కందములు పూర్తిగ నితఁడు రచియించెను.

వి. బమ్మెరపోతరాజునకీతఁడు ప్రియశిష్యుడు.

౬౯. నింబగిరిశాస్త్రి, గోవిండ్ల

ని. కోరుట్ల కరీంనగరుజిల్లా

కా. క్రీ.శ ౧౬౫౦

ర. ప్రహసనగ్రంథము

వి. వే. రామానుజాచార్యులుగారిచెంత కోరుట్లయందీప్రతి గలదు.

౭౦. పండరినాథకవి, మోదుకూరి

ని. మడికొండ

కా. ౧౦౦సం॥ క్రింద నుండెను.

ర. అధ్యాత్మ రామాయణము (స.కా) అముద్రితము, రామకథా కల్పలత ౨౪౦౦ శ్లోకములు,

వి. మొదటిగ్రంథము ప్రత్యంతరము వ్రాయుచుండుటచే హనుమకొండ పరిశోధకమండలిలోనున్నది. రెండవది మిగుల జీర్ణదశలోనున్నది. కవి గ్రంథరచనము అనుమకొండలో గావించెను.

౭౧. పరశురామరెడ్డి, తూము

ని. మామిడిమడ మహబూబునగరు జిల్లా

కా. ౧౫౦ సం॥ క్రిందట

ర. అలమేలు మంగాపరిణయము అ.

౭౨. పాపాశాస్త్రి, దీక్షితుల

ని. అమరచింత ఆత్మకూరు సంస్థానము

కా. జననము ఫ॥ ౧౨౬౧ మరణము ౧౩౦౧

ర. చెంచునాటకము, హనుమచ్ఛతకము అ.

౭౩. పాపయశాస్త్రి, పాత

ని. కోరుట్ల

కా. క్రీ.శ ౧౯౨౦

ర. విక్రమార్కీయము

గ్రంథముదొరకలేదనియు ప్రయత్నింతుమనియు కోరుట్లనుండి వే. రామానుజాచార్యులుగారు తెలిపిరి.

౭౪. పామనాయకుఁడు, బహిరీ

ని. వాగినగిరి

కా. ౨౦౦ సం. క్రిందట

ర. భార్గవపురాణము అ.

వి. గద్వాలసంస్థానమునందు ప్రతి కలదు. భార్గవపురాణము మహబూబునగరుజిల్లాలోని మురుపురను వేణుగోపాలస్వామికి అంకితము.

౨౫. పిన్నయ్యప్రభాకరుఁడు, ఎలకూచి
వి. జటప్రోలు ప్రాంతము
కా. క్రీ.శ ౧౬౫౦ ప్రాంతము
ర. ఆదిత్యపురాణము
వి. ఇది ఆంధ్రసాహిత్య పరిషత్తులో గలదు గాని అత్యంతశిథిలము. ఎలకూచి బాలసరస్వతికవికీయన తమ్ముఁడు.

౨౬. పెద్దనసోమయాజి, కాణాదము
వి. గద్వాల
కా. ౧౫౦ సం॥ క్రిందట
ర. అధ్యాత్మరామాయణము (ము)
ముకుందవిలాసము [ము]
మత్స్యపురాణము, శేషశైలేశలీల
యథాశ్లోక తాత్పర్య రామాయణము [బాలకాండము] రామాయణ చంపూ వ్యాఖ్య
వి. ఈయననందవరీకబ్రాహ్మణుఁడు ప్రౌఢకవి.

౨౭. పోతరాజు, బమ్మెర
వి. బమ్మెర ఒరంగల్లువద్ద
కా. క్రీ.శ ౧౪౦౦-౧౪౫౦
ర. భాగవతము, భోగినీ దండకము, నారాయణశతకము, వీరభద్రవిజయము
వి. ఈకవి కడపజిల్లా ఒంటిమిట్ట నివాసియను వాదము ప్రమాదము, కవిని భాగవతము అంకితము గోరినది సర్వజ్ఞసింగభూపతి. ఈయన నల్లగొండ జిల్లా రాచకొండ పాలకుఁడు

౨౮. ఫణికుండల కవి
వి. మాహేశ్వరము
కా. ౮౦ సం॥ క్రిందట
ర. సీమంతినీ కల్యాణము ప్రబంధము. ము.
వి. సంస్కృతాంధ్రములలో నితఁడు ప్రౌఢకవి. వరంగల్లు రామలింగేశ్వర ప్రెస్సులో ముద్రితము

౨౯. బసవప్ప, పిడుపర్తి
వి. ఒరంగల్లు
కా. క్రీ.శ ౧౫౫౦ ప్రాంతము
ర. ప్రభులింగలీల పద్యకావ్యము అముద్రితము
వి. ఈకవి పిడుపర్తి సోమనాథకవితమ్ముఁడు పాలయార్యుని కుమారుఁడు. పిడుపర్తి బసవకవి ఇతని పితామహుఁడు

౩౦- బసవకవి, పిడుపర్తి
వి. ఒరంగల్లు ప్రాంతము
కా. క్రీ. శ ౧౪౮౦
వీరశైవ దీక్షాబోధ, శీలవయణా కథ, బ్రహ్మోత్తరఖండము
ఇవి ద్విపదగ్రంథములు ౨-౩ గ్రంథములు అముద్రితములు

౩౧. బాలసరస్వతి, ఎలకూచి
వి: మహబూబునగరు జి.
కా. క్రీ.శ ౧౬౦౦ ప్రాంతము
ర. మల్లభూపాలీయము, [ముద్రితము] చంద్రికాపరిణయము, ఆంధ్ర చింతామణి వ్యాఖ్య, రంగకౌముది, రాఘవయాదవపాండవీయము
వి. యీకవి మహబూబునగరు మండలములోనివాఁడు. మొదటి గ్రంథము జటప్రోలు ప్రభువుల పూర్వుఁడగు మల్లభూపతికంకితము, రెండవది మధిర కాలూక పరిటాలపాలకుఁడగు జూపల్లి వెంకటాద్రికంకితము

౩౨. బుచ్చి వెంకటాచార్యులు, తిరుమల బుక్కపట్టణము
వి. గద్వాల సంస్థానము
కా. క్రీ.శ ౧౭౦౦
ర. వేదాంతకారికావళి [ముద్రితము] అభినవశృంగారరసమంజరి భాణము, కల్యాణపురంజనము, శృంగారసర్వస్వము
వి. అచలాత్మజాపరిణయ గ్రంథకర్త కీకవి తమ్ముఁడు ఈయనచతుశ్శాస్త్రపారీణుఁడు ౭౫సం॥న మరణించెను. గద్వాలసోమభూపాలునికాలమునందుండెను.

౮౩. బుద్ధారెడ్డి, గోన
  ని. రాయచూరు
  కా. క్రీ.శ ౧౩౦౦ ప్రాంతము
  ర. రంగనాథరామాయణము [ద్విపద] ము.
  వి. ఇతఁడు రాయచూరురాజు. కాకతీయుల సామంతుఁడు

౮౪. బ్రహ్మయ్యలింగము, ముదిగొండ
  ని. మెదకుమండలము
  కా. ౧౨౦౦ క్రీ. శ. ప్రాంతము
  ర. శివరహస్యఖండమను వచనము అముద్రితము
  వి. మెదకుజిల్లా శేకమూలలో హైకోర్టువకీలు శేకమూల అనంత కిషన్‌రావుగారి యొద్ద తాటాకుపుస్తకము గలదు. ప్రౌఢశైలిగల వచనకావ్యము

౮౫. భాస్కరకవి
  ని. ఒరంగల్లు
  కా. క్రీ.శ ౧౩౦౦
  ర. భాస్కర రామాయణము అరణ్య యుద్ధ కాండము
  వి. భాస్కర రామాయణములోని భాస్కరుఁడితఁడని కొందఱందురు. ఒకడే యనియు నతఁడు తిక్కనసోమయాజి తాతయనియుఁ గొందఱందురు.

౮౬. భీమకవి, వేములవాడ
  ని. వేములవాడ
  కా. వేములవాడ కరీంనగరు జిల్లా
  ర. కవిజనాశ్రయము, నృసింహ పురాణము, బసవపురాణము కన్నడము
  వి. భీమకవి వేములవాడ నివాసియను పక్షమే బలవత్తరము. ఈవాదములో జ. రామయ్య, మా. రామకృష్ణకవి, వే. ప్రభాకరశాస్త్రి, శేషాద్రిరమణకవులు సిద్ధాంతములు గావించిరి గాన విశ్వసనీయము.

౮౭. మడివ్యాళయ్య, మఠం
  ని. బోధన్‌గ్రామం జి. నిజామాబాదు
  కా. ౧౧౦౦ ఏండ్ల క్రితము
  ర. శారదరామాయణము అ.
  వి. కవి. కర్ణాటాంధ్రకవి వివరము ముందు ప్రకటింపబడును గోలకొండపత్రిక శ్రీముఖ పుష్యశుద్ధ పత్రికలో వివరము మఠం సిద్ధవీరయ్య గారు వ్రాసినారు

౮౮. మంథానభైరవుఁడు
  ని. అలంపురము
  కా. క్రీ.శ ౧౧౦౦ ప్రాంతము
  ర. భైరవతంత్రము (సంస్కృతము)
  వి. దీనికే మంథానతంత్రమని నామాంతరము అపూర్వమగు నీ యుత్తమ గ్రంథప్రతి హైదరాబాదు లక్ష్మణరాయ పరిశోధక మండలిలో గలదు

౮౯. మల్లికార్జున సిద్ధయోగి
  ని. కొలనుపాక ప్రాంతము
  కా. క్రీ.శ ౧౨౦౦ ప్రాంతము
  ర. గౌడపురాణము ద్విపద [అముద్రితము]
  వి. ఇది మూఁడాశ్వాసముల గ్రంథము. ఇతను కొలనుపాకలో గౌడమత స్థాపనచేసిన యంశము కలదు. ప్రతిగవండ్లవారికడ లభించును.

౯౦. మల్లారెడ్డి
  ని: బిక్కనవోలు మెదకు జిల్లా
  కా. క్రీ.శ ౧౫౫౦–౧౫౮౦
  ర. షట్చక్రవర్తి చరిత్రము, పద్మపురాణము, శివధర్మోత్తరఖండము
  వి. ఇవి దోమకొండసంస్థాన ప్రభువుగారిచే ముద్రితములు. దోమకొండ ప్రభువులకీ కవిపూర్వుఁడు. కవుల చరిత్రమున ఈబిక్కనవోలు గోదావరిమండలములోనిదనుట ప్రమాదము. బిక్కనవోలు నిజామాబాదు రైల్వేలైనులోని స్టేషను. దోమకొండకుచాల సమీపములోనున్నది.

౯౧. మల్లికార్జునభట్టు, శాకవల్లి
  ని. ఒరంగల్లు
  కా. క్రీ.శ ౧౩౦౦
  ర. భాస్కరరామాయణము, బాలసుందర

కాండము, (అభిషిక్త రాఘవము (సంస్కృతము సరస్వతీచంద్రిక సం

వి. ఈయన ప్రతాపరుద్రుని కాలమున సంస్థానములో అత్యంతాదర సత్కారములొందినట్లు కవులచరిత్రములో గలదు.

౯౨. మల్లికార్జున పండితారాధ్యులు

ని. జన్మస్థలము శ్రీశైలప్రాంతము

కా. క్రీ.శ ౧౧౬౦–౧౧౮౦

ర. శివతత్త్వసారము ముద్రితము కన్నడమునఁగొన్నియు సంస్కృతమునఁ గొన్నియు గ్రంథములు రచించెను.

వి. కవిజన్మము శ్రీశైలప్రాంతము. బాల్యము ద్రాక్షారామమునగడిపి పిదప చందోలులో వెలనాటుచోడునిసభలో శిక్షితుఁడై బసవేశ్వరునిదర్శింప కల్యాణమునకు బయలుదేరెను. అమరావతికి వచ్చుసరికి బసవనివిభూతికతన కవితయుఁ బోయిన కన్నులువచ్చెను. అవల గ్రంథరచనము గావించుచు పానుగల్లులోను గాఁగల తావులదిరిగి కవితారచనముతో మతప్రచారముచేయుచు ముందునకేగుతరి బసవేశ్వరుల లింగైక్యమైరనివిని ఈకవి శ్రీశైలప్రాంతమునఁగల వెల్లటూరుననిల్చి మరణించెను. రామప్పగుడి వెయ్యిస్తంభముల గుడిలోనగు తావుల నీయన చిహ్నములుఁగలవు. ఓరుగల్లు మహబూబునగర మండలములలోనీకవి వాఙ్మయ జీవితలు గడచుటచేతను జన్మము శ్రీశైలప్రాంతమునను గాన ఈకవి నిజాము రాష్ట్రీయుని గ గ్రహింపనగును.

౯౩. మల్లినాథసూరి, కొలిచలమ

ని. కొలిచలమ మెదకు జిల్లా

కా. క్రీ.శ ౧౪౦౦ ప్రాంతము

ర. పంచకావ్యములకు వ్యాఖ్యాత ఇంకనెన్నో గ్రంథములువ్రాసెను.

వి. కామకాయనసగోత్రులగు ఈయనవంశజులు నేటికిని కొలిచలమలో నున్నారు.

ఈయన ఉత్తమవ్యాఖ్యాత. మహామహోపాధ్యాయ బిరుదాంకితుఁడు

౯౪. మల్లేశము, దొంతర

ని. అన్నవరము సూర్యాపేట తా॥

కా. ౬౦సం॥ కింద నుండియు.

ర. అలవాలక్షేత్రమాహాత్మ్యము ముద్రితము

వి. పెరికకులము వాఁడు. మహాజపాండిత్యముతోఁ గవిగారించిన వాఁడు. బజారులలో సితని గ్రంథము వెలకుఁ జిక్కును. అంత ప్రౌఢకవిత కాదు

౯౫. మాధవరావు

ని. రాచకొండ ప్రభువు

కా. క్రీ.శ ౧౪–౨౩

ర. రాఘవీయము అను రామాయణవ్యాఖ్యానము

వి. ఈరామాయణ వ్యాఖ్యానమునకని ఒకానొకశాసనమునఁ జెప్పబడెను. అది రాచకొండ వెంకటగల నాగవరమునఁగలదు. ఈగ్రంథముఁ లభింపలేదు

౯౬. మారనకవి

ని. ఒరంగల్లు

కా. క్రీ.శ ౧౩౦౦

ర. మార్కండేయ పురాణము

వి. ఓరుగంటి ... గన్న స్థానికిఇది ... తిక్కన సోమయాజిశిష్యుఁడు. ఇతనితండ్రియు తిక్కనయేగాని ... తిక్కనకు భిన్నుఁడు

౯౭. ముద్దయకవి

ని. మంథెన

కా. ౧౦౦సం॥ క్రిందట

ర. మంథెనరామాయణము యక్షగానము. అముద్రితము

వి. ఈగ్రంథము మంథెనలో బ్రాహ్మణుల యొద్ద బలుతావులఁ గలదు. విశేషించి పలువురు కంఠస్థము చేసి పాడుచుందురు.

౯౮. మునినాథకవి, పరవస్తు

ని. కేశవపట్టణము

కా. ౪౦సం. క్రిందట

ర. లలితాశతకము

లక్ష్మీశతకము

వి. కవిత్వము ప్రౌఢము ముద్రితములగు నీశతకములు మదరాసువావిళ్ల వారికడలభించును. శేషమత పీఠాధీశులగు జియ్యరుశిష్యుఁడగు నిక్కవి వృత్తాంతము స్పష్టముగఁ దెలియదు.

౯౯. రంగాచార్యులు, తిరుమలబుక్క పట్టణము

ని. అమరచింత

కా. ౬౦ సం॥ క్రిందట నుండిరి:

ర. గుణరత్నాకరము, పద్మినీపరిణయము చంపువు. అముద్రితములు

వి. ఇరువదవయేట గతించిరి. బాలసరస్వతి శ్రీనివాసాచార్యులగారి పినతండ్రి. పైపుస్తకములు అమరచింతలో బు. తి. వేంకటాచార్యులవారికడ గలవు

౧౦౦. రంగప్ప, బంగారు

ని. పిల్లలమర్రి

కా. ౧౪౪౦ క్రీ.శ ప్రాంతము

ర. బేతాళచరిత్రము ద్విపద అముద్రితము

వి. అన్నసముద్రము చినవీరయ్య సంస్కృతమునఁ జెప్పినదానికిది తెనుఁగు అంపురేచర్లగోత్రులగు రెడ్డివీరులలో జేరిన బేతాళరెడ్డి పరాక్రమము ఆలయ నిర్మాణము అభివర్ణితము. ప్రతులు హనుమకొండ పరిశోధక మండలియందును హైదరాబాదు ల॥ ప॥ మండలియందును గలవు

౧౦౧. రంగనాథుఁడు, చక్రపాణి

ని. వరంగల్లు ప్రాంతము

కా. క్రీ.శ ౧౨౦౦ ప్రాంతము

ర. నయనగతిరగడ

సంస్కృతాంధ్రకృతులు పెక్కులు

వి. తొలుతనితఁడు వైష్ణవుఁడుగనుండి అనంతరము శైవుఁడై పాలకురికి సోమనాథుని శిష్యత్వముగడించి రంగకవియని పేరొందెను. ప్రాచ్యలిఖిత గ్రంథాలయము మదరాసులో మాతృకగలదు

౧౦౨. రాఘవరెడ్డి, చేడ

ర. రామాయణము [ద్విపద]

ని. దమ్మారావుపేట

కా. ౧౫౦. సం. క్రిందట

ర. రామాయణము [ద్విపద]

వి. పరిశోధక మండలి[అనుమకొండ]లోఁగలదు. ఇటగలప్రతి చాల శిథిలావస్థలో నున్నది.

౧౦౩. రామాచార్యులు, ఆరుట్ల

ని. చెన్నూరు. ఆసిఫాబాదు తా॥

కా. ౫౦-౬౦సం క్రిందట

ర. జగన్నాథచంపువు [ద్వి]

వి. ముద్రితము. గ్రంథము లభింపకపోవుటచే విశేషాంశములు తెలియలేదు. లభించినశ్లోకములు ప్రౌఢతరములు. రసవంతములు

౧౦౪. రామకవి, ధర్మవరము

ని. గద్వాల

కా. ౧౫౦సం. క్రిందట

ర. గ్రంథముల పేరులు తెలియవు

వి. గద్వాలసోమన్నపాలుని అనుజ చేముకుందవిలాసమునుశిక్షించి యందొకపద్యమునందుఁదానుకవినని చెప్పుకొనినాఁడు: ఆపద్యము ప్రౌఢముగ నుంటచే గ్రంథములభించువఱకు నామమేని జపియుంచుకొనఁదగును.

౧౦౫. రామచంద్ర శాస్త్రి, గడిశాస్త్రుల

ని. రాయపర్తి. వరంగల్లు తా.

కా. ౩౦ సం. క్రిందట

ర. సగరపురాణము (పద్యకా) ముద్రితము.

వి. హనుమకొండ నివాసులలోఁ గొందఱు ఉప్పరులు తమవంశచరిత్రము నీగ్రంథ

మునఁ జేర్పించి క్రీ. శ. ౧౯౦౧ లో మద రాసులో ముద్రింపఁజేసిరి. కవివివరము గ్రంథమున నొంచమేని లేదు.

౧౦౬. రామలింగకవి, తెనాలి

ని. గోలకొండ ప్రాంతము.

కా. ౨౫౦ సం. క్రిందట?

ర. ధీరజనమనోవిరాజితము,

వి. కవి విశ్వబ్రాహ్మణుఁడు. ఇందు అమర సింహుఁడు విశ్వబ్రాహ్మణుల నిందించుటచే దానిచేఁ గలిగిననష్టములు మున్నగు కథలుగలవు. ఇతఁడు అక్కన్న మాదన్న లకాలమున నుండెను.

౧౦౭. రామాచార్యులు, గొత్తపల్లి

ని: గద్వాల సంస్థానము.

కా. (తెలియదు) ౧౫౦ సం. క్రిందట

ర. యథాశ్లోక తాత్పర్య రామాయణము. అయోధ్యాకాండము, ౫ ఆశ్వాసములు ముద్రితము.

వి. గద్వాల సంస్థానమునందు ముద్రితము.

౧౦౮. రాజమౌళి

ని: మాహేశ్వరము. పాకాలతాలూకా

కా. ౪౦ సం. క్రిందట

ర. పెక్కుగ్రంథములు రచించెను. అందువి శేషభాగములు ముద్రితములు

వి. ఈకవి ఫణిమండలకవికిఁ గుమారుఁడు. తండ్రివలెనీయనయు ప్రౌఢకవి.

౧౦౯. రామభూపాలుఁడు, ముష్టిపల్లి

ని. గద్వాల సంస్థానము

కా. ౭౦ సం. క్రిందట

ర. ఛందోముకురము (సంస్కృతము)

వి. శా. శ: ౧౭౦౦ లో గద్వాలయందు ముద్రితము. పురాణము దీక్షాచార్యులు గారీకవికి విద్యాగురువు. రామభూపాలుఁడు గద్వాలసంస్థానప్రభువు

౧౧౦. రామానుజాచార్యులు, అచ్చి

ని. వరదన్నపేట

కా. ౧౩౦౦ క్రీ. శ. ప్రాంతము

ర. తత్త్వార్థదర్పణము (ద్విపద) అముద్రితము మోక్షసారము (అముద్రితము) ముముక్షుజనకల్పము. (ముద్రితము)

వి. కవి వరంగల్లు ప్రాంతమునఁగల అచ్చి వారికిఁబూర్వుఁడు. గ్రంథముల మొదటిది హనుమకొండ పరిశోధక మండలియందు గలదు

౧౧౧. రామానుజాచార్యులు కాండ్రపేటి

ని. కొండ్రవేడు

కా. క్రీ. శ. ౧౬౦౦

ర. తిరువాయి మొడిద్విపద

వి. శృంగారకవిరాయ బిరుదాంకితుఁడు. మా. రామకృష్ణకవిగారి ప్రకటనమైనది వేయి. ఇదివేయి గ్రంథము.

౧౧౨. రామానుజాచార్యులు, సముద్రాల

ని. కోరుట్ల. కరీంనగరు జిల్లా

కా. ౧౫౦ సం.

ర. సుశీలోపాఖ్యానము (అముద్రితము)

. కోరుట్లప్రాంతమునగల సముద్రాలవారను వైష్ణవ కుటుంబమునకు జెందినవాఁడు. ఈకవికృతగ్రంథములుకోరుట్లలో లక్ష్మణరాయ గ్రంథాలయమునందుఁ గలదు

౧౧౩. రామన్న, చెన్నూరు

ని. యాదవాకిళ్ల. హుజూరునగరుతాలూకా

కా. ౧౦౦ సం. క్రిందట

ర. రామాయణము [ఆంధ్రీకరణము]

వి. హుజూరునగరు తాలూకాలోని చిలుకూరునందలి శ్రీరామస్వామికిది అంకితము. కవితరసవత్తరము. అచటి కరణము గారి కడఁగలదు.

౧౧౪. రాఘవాచార్యులు, అంబాళం

ని. ఆనెగొంది సంస్థానము

కా. ౪౦ సం. క్రిందట

భారతచంపూ వ్యాఖ్య

వి. ఈగ్రంథము ముద్రితమైయున్నదని ఒకానొకరు తెలుపుచున్నారు. లభింపలేదు.

౧౧౫. రామానుజరావు, పండరి

ని. రామాయమ్మపేట. సిద్ధిపేట తాలూకా

కా. జననము క్రీ. ౧౮౩౦ మరణము క్రీ. శ. ౧౯౦౮

ర. గాంగేయచరిత్రము యక్షగానము. అహల్యాసంక్రందన విలాసము. హనుమదవతారమండలి. అముద్రితములు.

౧౧౬. రామమూర్తి, పరశురామ పంతుల

ని. ఒరంగల్లు మట్టెవాడ

కా. ౧౨౦ సం: క్రిందట

ర. శుకచరిత్రము, వివేకసారము, ఆధ్యాత్మ రామాయణము, సీతారామాంజనేయము యక్షగానము, వేదాంతకీర్తనలు, ఈమల వాయ రామశతకము, పరశురామశతకము, మనోహరశతకము.

వి. కవివంశజులు వరంగల్లు చెంతమట్టెవాడ లోగలరు. గుర్తించినవి ముద్రితములు. అముద్రితగ్రంథములు కాకినాడలో ఆ. సా. పరిషత్తులో గలవు.

౧౧౭. రుద్రదేవచక్రవర్తి

ని. హనుమకొండ

కా. క్రీ. శ. ౧౨౬౨ ప్రాంతము

ర. నీతిసారము

వి. ఈగ్రంథమింతవఱకు దొరకలేదు. మా. రామకృష్ణకవిగారు కొన్నిపద్యము లుదాహరించి ఈనృపుడుకవియని గుర్తించిరి.

౧౧౮. రుద్రుడు, కొలను

ని. ఓరుగల్లు

కా. క్రీ. శ. ౧౩౦౦ ప్రాంతము

ర. రాజరుద్రీయము ఇది కాశికయను పాణినీయ సూత్రవృత్తికి వ్యాఖ్య

వి. ఈగ్రంథము మద్రాసు ఓరియంటల్ లైబ్రరిలో కలదు. ఇంకఁగొన్ని గ్రంథముల కయనకర్తృత్వము కలదు. రాజరుద్రీయ కర్త ప్రతాపరుద్రచక్రవర్తి యనియేపలువురభిప్రాయము. ఈకర్తృత్వ విషయమింకను వివాదాంశమై యున్నది.

౧౧౯. రేమంతకవి, వేంకటరాజు

ని. తూముగుంట. గోపాలపేట సంస్థానము

కా. ౧౦౦ సం. క్రిందట

ర. గ్రంథములు దొరకలేదు.

వి. గోపాలపేట సంస్థానమున నితనిగ్రంథములు కలవఁట. తత్సంస్థానాధిపతుల పేర గొన్ని గ్రంథములు ఈయనరచించెనఁట.

౧౨౦- లక్ష్మీపతి, రాపాక

ని. పరకాల

కా. క్రీ. శ. ౧౮౦౦ ప్రాంతము

ర. భద్రాయురభ్యుదయము, శ్రీకృష్ణవిలాసము, శంకరవిజయము. శ్రీమదుపాఖ్యానము, నీలావివాహము.

వి. మొదటిరెండు పాత్రములు దోమకొండ రాజావారు ముద్రింపఁజేసిరి. మూఁడవపుస్తకము మదరాసు ఓరియంటలు లైబ్రరీలో అసంపూర్ణముగఁ గలదు.

౧౨౧- లక్ష్మణాచార్యులు, అచ్చి

ని. వరంగల్లు మండలము

కా. ౧౫౦ సం. క్రిందట

ర. ముముక్షుజనకల్పము ముద్రితము

వి. ఇది విశిష్టాద్వైత మతప్రశస్తి దెలుపు అనుచు లక్షణ దేశికసంవాదచ్చా అనుమకుటముగలకవి సంబోధనతోగూడిన సీసపద్యగ్రంథము. కవివంశజులు వరంగల్లుమండలములోఁ బలుతావులఁగలరు.

౧౨౨- లక్ష్మీనరసింహము లేక నరసింగమయ్య

ని. గద్వాల

కా. క్రీ. శ. ౧౬౫౦

ర. నృసింహవిలాసము [అముద్రితము]

వి. కాణాదము వారికీకవి కుటుంబము బావమఱదివరుసలోనిది. రామకృష్ణకవిచే దూషింపఁబడిన ప్రగడరాణ్ణరసకవి ఇతఁడే మో. ఈగ్రంథము ప్రకృతము దుర్లభము.

౧౨౩- లక్ష్మణసింగు

ని. నేలకొండపల్లి

కా. ౫౦ సం. క్రిందట

ర. కేశవశతకము [అముద్రితము]

వి. నేలకొండపల్లిలో భవానిసింగువద్దకలదు.

౧౨౪- లింగమూర్తి, పరశురామ పంతులు

ని. ఒరంగల్లు. మట్టెవాడ

కా. ౧౫౦ సం. క్రిందట

ర. సీతారామాంజనేయము, రతిమన్మథవిలాసము. సీతపాట, సాంఖ్యయోగము మానసశతకము:

వి. ఇక్కవిసమాధి వరంగల్లులోగలదు. కవి వంశజాలు మట్టెవాడలో నున్నారు. వివరములు వావిళ్లవారి సీతారామాంజనేయ పీఠికలోఁ గాంచనగును:

౧౨౫. వల్లభ రాయకవి, కోవ్రూరు

ని. పసుపుల మహిబూబునగరుజిల్లా

కా. ౪౦-౫౦ సం. క్రిందట

ర. ఉత్సవ మాహాత్మ్యము [ప.కా]
అముద్రితము

వి. కవికుమారులగు కోవ్రూరు భరతయ్యగారి వద్ద ప్రతిగలదు. వీరిచిరునామా జింకలపల్లి. గద్వాల పోష్టు

౧౨౬. విఠలరాయకవి, పండరి

ని. రామాయమ్మపేట సిద్దిపేట తాలూకా

కా. జననము ౧౮౭౪ క్రీ.శ మరణము క్రీ.శ ౧౮౯౬

ర. గజగౌరీవ్రతము యక్షగానము
కౌసల్యాపరిణయము ,,
శ్రీరామవిజయము ,,
ఇవి ముద్రితములు
వామనచరిత్రము, మదనసాయకపరిణయము, హేమాంగీవిలాసము, రాజసూయయాగము. సత్యనారాయణ వ్రతము, సుమాలినీస్వయంవరము, బభ్రువాహన చరిత్రము

వి. ఈయన పండరిరామానుజరావుకుమారుఁడు ఈయన గ్రంథములలోఁ బైజెప్పిన వానియందు ఎక్కువభాగములు గేయములు. జనసామాన్యమునందు ఈకవిగేయములకు ఎక్కువ ప్రచారము కలదు.

౧౨౭. విద్యానాథ కవి

ని. వరంగల్లు

కా. క్రీ.శ ౧౩౦౦ ప్రాంతము

ర. ప్రతాప రుద్రయ శోభూషణము [సంస్కృతము] అలంకారశాస్త్రము

వి. విద్యానాథుఁడాంధ్రుఁడేకాని నిజముగు పేరుమల్లినాథుఁడని కొందరుఅగస్త్యేశ్వరుఁడని కొందరుతలంచుచున్నారు. ప్రతాపరుద్రునిచే నొక మల్లినాథుఁడు కనకాభిషేకము బడసెగాన నితఁడాతఁడేమో.

౧౨౮. విశ్వేశ్వరకవి

ని. రాచకొండదుర్గము

కా. క్రీ.శ ౧౪౫౦ ప్రాంతము

ర. చమత్కారచంద్రిక [సంస్కృతము]
వీరభద్రవిజృంభణము; కరుణాకందళము
కందర్పసంభవము

వి. చమత్కారచంద్రిక రెండవసర్వజ్ఞ సింగభూపాలుఁడు రచించినటుల విశ్వేశ్వరకవి చెప్పుకొనెను

౧౨౯. విశ్వేశ్వర శివదేశికులు

ని: ఒరంగల్లు

కా. క్రీ.శ ౧౨౦౦ ప్రాంతము

ర. శివతత్త్వరసాయనము

వి. మల్కాపురశాసనములో ఈయనచరిత్రము గలదు. కాకతీయగణపతిదేవునకు ప్రతాపరుద్రునికి ఈయనదీక్షాగురువు. శివతత్త్వరసాయనము యీయన రచితమనుటకుఁ జరిత్రకారుల ఉదాహరణములే ప్రమాణములు. గ్రంథము లభింపలేదు.

౧౩౦. వీరరాఘవాచార్యులు, కొటికలపూడి

ని. గద్వాలసంస్థానము

కా. ౧౫౦ సం. క్రిందట
ర. యథాశ్లోక తాత్పర్యభారతము ఉద్యోగపర్వము అశ్వాసములు ౭ ముద్రితము
వి. పూడూరు కేశవస్వామికంకితము. కవివివరములు తెలియవు. గ్రంథము గద్వాలసంస్థానమునందు లభించును.

౧౩౧. వెంకన్న, తక్కసీల

ని. తక్కసీల ఆలంపురము తా॥ రాయచూరు జిల్లా
కా. క్రీ.శ ౧౭౬౦ప్రాంతము
ర. పార్వతీదండకము, సీతారామ శతకము అముద్రితములు సు.ప్రతాపరెడ్డిగారి వద్దనున్నవి

౧౩౨. వెంకట నరసింహాచార్యులు, మరింగంటి

ని. కనగల్లు నల్లగొండజిల్లా
కా. ౧౦౦ సం॥ క్రిందట
ర. చిలువపడిగరేని పేరణము శుద్ధాంధ్రకావ్యము,పద్మినికన్యకాభ్యుదయము[ప్రబం]
రతిమన్మథాభ్యుదయము ,,
రామాభ్యుదయము ,,
శ్రీకృష్ణశతానందీయము ,,
శ్రీకృష్ణతులాభారము [ద్విపద]
వి. సిరిపినగండ్ల, దేవరకొండసీమలోనున్నది. మరింగంటి సింగాచార్యులనుకవి కీయన అరవపురుషుఁడు

౧౩౩. వేంకట నృసింహాచార్యులు, మరింగంటి

ని. కనగల్లు
కా. ౫౦సం॥ క్రిందట
ర. అనిరుద్ధవిలాసము యక్షగానము
వి. సింగరాచార్యులు, ౧. వెంకటనరసింహాచార్యులు వెంకటరాఘవాచార్యులు ఒక వంశములోనివారు.

౧౩౪. వేంకట రాఘవాచార్యులు, మరింగంటి

ని. కనగల్లు నల్లగొండజిల్లా
కా. ౬౦సం. క్రిందట
ర. కేశవస్వామిశతకము, కృష్ణావింశతి
వి. కేశవశతకము హనుమకొండ ఆంధ్రాభ్యుదయము అనుపత్రికలో ముద్రింపఁబడినది. ఇదిఅంత్యనియమము గల భక్తిరస శతకము

౧౩౫. వేంకటకవి, తిరువాయిపాటి కొలనుపాక

ని. కొలనుపాక
కా. ౫౦సం. క్రిందట
ర. యాదగిరీంద్రశతకము
యాదగిరినృసింహ శతకము
వి. ఈరెండు శతకములు ముద్రితములు వంగ రామువాళ్ల వారికడలభించును. కవి చాత్తాదవైష్ణవుడు.

౧౩౬. వేంకట నరసింహాచార్యులు, అసూరి మరింగంటి

ని. దేవరకొండ సీమ
కా. ౧౦౦సం. క్రిందట
ర. రతిమన్మథాభ్యుదయము అముద్రితము
వి. యావకుల అనంతరాజాగారియొద్ద పెద్దిశెట్టితాలూకా వరదాపురములో బ్రతికెను.

౧౩౭. వేంకటేశకవి, మాటూరి

ని. మంటూరు మధిర తాలూకా
కా. ౧౦౦సం క్రిందట
ర. బుధమనోల్లాసశతకము
భక్తిభరితము కవిత్వము ప్రౌఢము గాదు.

౧౩౮. వేంకటప్పయ్య, మాటూరి

ని. మాటూరు మధిర తాలూకా
కా. ౭౦సం. క్రిందట
ర. భూరిగుణాలశతకము. ము.
వి. కవిత్వమంత ప్రౌఢముగాదు ఇతర పద్యాలంకరణములు పార్శ్వపదములు పవుప్యలు

గలవు. ఏలూరు మంజూలవాణీప్రెస్సులో ముద్రితము

౧౩౯. వేంకటాచార్యులు, తిరునగరి
ని. హనుమకొండ
కా. ౨౦౦సం. క్రిందట
ర. యతిరాజశతకము ముద్రితము
వి. యతిపతీహనుమద్గిరి రాజమందిరాయనని శతకము విశిష్టాద్వైతప్రతిపాదకము; రసవత్తరము. గ్రంథకర్త వంశజులిపుడు రాయపర్తిలోనున్నారు

౧౪౦. వేంకట నరసింహాచార్యులు, మరింగంటి
ని. కనగల్లు నల్లగొండ జి.
కా. శా.శ ౧౭౬౪ క్రీ.శ ౧౮౪౨
ర. తాలాంకనందిని పరిణయము, ఇందిరాల భాగవతము [యక్షగానము] అముద్రితములు
వి. ఈరెండుగ్రంథములు హైదరాబాదు లక్ష్మణరాయ పరిశోధకమండలిలో గలవు.

౧౪౧. వేంకటరామకవి, శ్రీనాథుని
ని. ఆశ్వారావుపేట ప్రాంతము
కా. క్రీ. శ. ౧౮౦౦ ప్రాంతము
ర. శ్రీరామ పట్టాభిషేకము (శతక) అశ్వారాయచరిత్రము (అ.)
వి. కవిసగోత్రులు కంభముమెట్టు ప్రాంతమున బలుతావులలో గలరు. వెలమవీరులకు ధంసాతో జరిగిన సంగ్రామమించు జరిత్రానుకూలముగా నభివర్ణితము ప్రతి నెరపురములో గలదని వినికి.

౧౪౨. వేంకటరమణయ్య, కృష్ణగిరి
ని. ధర్మపురినివాసి
కా. ౧౮౩౦ క్రీ: శ.
ర. వాసిష్ఠరామాయణము [ముద్రితము]
అధ్యాత్మరామాయణము
గయోపాఖ్యానము [కన్నడము]
వాసిష్ఠ రామాయణ వ్యాఖ్య.

వి. మొదటిది వదరాను పూర్వముద్రిత ప్రతులలో లభించినది. రెండవది అలభ్యము మూడవది ఓరియంటలు లైబ్రరి క్యాటులాగునుండి ఉద్ధృతము.

౧౪౩. వేదాంతాచార్యులు, కవితార్కికసింహ
ని. మంచాలకట్ట
కా. జననము శా: శ ౧౬౭౬
ర. రంగనాథపంచాశత్, విష్ణపశుసమర్థనం, ఏకాదశీశ్రాద్ధమీమాంస, వ్రతరత్నప్రదీపిక, వాసోయజ్ఞోపవీత విచారము, రామత్రింశత్ స్తోత్రము, దశనిర్ణయము, ఉపయుక్తాంశసంగ్రహము, సత్క్రియాకల్పమంజరి.
ర. ఇంక నెన్నియో గ్రంథములు రచించిన ఈ గ్రంథకర్త చతుస్తంత్రవేత్త

౧౪౪. వేంకటాచార్యులు, తిరుమలబుక్కపట్టణము
ని. సురపురము సంస్థానము
కా. క్రీ. శ. ౧౭౩౦ ప్రాంతము
ర. గదాధరీయఖండనము (ఝంఝామారుతం) శృంగారతరంగిణి, అలంకారకౌస్తుభము, రసికమానస సోల్లాసము భాణము, శుకాభిపతనము, ఉషాపరిణయము నాటకము, యతిరాజదండకము, హయగ్రీవ దండకము, దశావతారస్తోత్రము, భావశతకము, అచలాత్మజా పరిణయము, గజసూత్రవాదము, శృంగారలహరి.
వి. చివరవాల్గుపుస్తకములు ముద్రితములు; ముద్రితముగు నాలుగుపుస్తకములలో మొదటిమూడు ఆత్మకూరునందును తుది అచలాత్మజాపరిణయము, ఏలూరు మంజూవాణీప్రెస్సునందును లభించును. ఈకవి మహావిద్వాంసుడు. సురపుర ప్రభువులగు పామనాయకపుత్రులైన వెంకటప్పకాలమున శిక్షవియుండి కాశీమొదలగు ప్రసిద్ధస్థలములలో శాస్త్రవాదముసవిద్వాం

సులగల్పి ద్వైతా ద్వైతమతములగుపా ముకలు స్వమతస్థాపనము పరమతఖండన మను చామరములు విశిష్టాద్వైతమను కిరీటముధరించుటచే నీకవికి, కిరీటి బిరుదుగ లిగెను. ౬౨ సం॥ జీవించిరి. అహోబిల పీఠాధీశులజయించిరి. (ఈకవి సంపూర్ణ చరిత్రము ముద్ర ప్రకటింపబడును.)

౧౪౫. వేంకటబాసు, రాకమచర్ల

ని. పెద్దకొమ్మెరాల తా, పర్గి జి. మహబూబునగరు

కా. ౮౦ సం॥ క్రిందట

ర. రాకమచర్ల కీర్తనలు. వేలువ్రాసెనుకాని ౫౦౦వరకు ముద్రింపబడినవి. ఇతడు వర కవి. భక్తాగ్రేసరుడు.

౧౪౬. వెంకటదాసకవి, రాపాక

ని. పరకాల

కా. క్రీ. శ. ౧౮౦౦

ర. శివరహస్యఖండము (అముద్రితము)

వి. చందాపురవిశ్వేశ్వరుడిందు బ్రశంసింపబడెను. వేములవాడ రాజేశ్వరునికిది అంకితము. శివునూరి అచ్చనమంత్రి ఇకవిని బ్రోత్సహించి గ్రంథమురచింపజేసెను. రాపాక లక్ష్మీపతికీకవిసహోదరుడు.

౧౪౭. వెంకటరాయకవి, ఉద్దమర్రి

ని: భువనగిరిచెంత ఉద్దమర్రి

కా. క్రీ.శ ౧౮౦౦ ప్రాంతము

ర. సర్వోపనిషత్సారసంగ్రహము [అముద్రితము సంస్కృతము]

వి. యీగ్రంథము ఆంధ్ర సాహిత్య పరిషత్తు కాకినాడలోగలదు. ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడిన ధర్మము లిందుగలవు. భువనగిరినితడు ఏకశిలానగరముగ ప్రశంసించినాడు

౧౪౮- వేంకటాచార్యులు, ముదుంబ

ని, మహబూబునగరుజిల్లా

కా. క్రీ.శ ౧౮౦౦ ప్రాంతము

ర. దేవహూతివిలాసము [అను] రసదీపిక. ముద్రితము

వి. వరంగల్లు ప్రాంత నివాసియని ఋజువుచేయదగిన వివరములు దేవహూతివిలాసమునందుగలవు. ఈగ్రంథము ఆంధ్రవిశ్వవిద్యాలయమునందుగలదు.

౧౪౯- వీరరాఘవాచార్యులు

ని. వనపర్తిసంస్థానము

కా. ౧౫౦ సం, క్రిందట

ర. భాగవతమునకు వ్యాఖ్య, వీరరాఘవీయము [ముద్రితము]

వి. వనపర్తి సంస్థానమున ప్రతులు లభించును, ఇది విశిష్టాద్వైతవ్యాఖ్య

౧౫౦. వేంకటాధ్వరి, ఆరిశాణపాలము

ని. ఆత్మకూరు సంస్థానము

కా, తెలియదు

ర. లక్ష్మీసహస్రవ్యాఖ్య

౧౫౧, శరభాంకుడు

ని. ఒరంగలు

కా: క్రీ.శ ౧౩౦౦ ప్రాంతము

ర, శరభాంకలింగశతకము

వి. యీశరభాంకకవి వేమనవలె తనపేరశతకము వ్రాసికొనెను. ఇతని ప్రతాపరుద్రునిమంత్రియని లింగధారణచంద్రికలో గలదు. వేములవాడ నుండి ఓరుగల్లు కరుమాకు ఈకవివంశమున మూలపురుషుడని వ్రాసిరి.

౧౫౨. శివదేవయ్య

ని. వరంగలు

కా. క్రీ.శ ౧౨౫౦-౧౩౨౦

ర. పురుషార్థసారము

శివదేవధీమణిశతకము

వి. గణపతిదేవుడు రుద్రమ దేవులకు మంత్రిగానుండి యీయన పెక్కుగ్రంథములు రచించెగాని అవిలభించుటలేదు. బాలబోధము అక్షణశిరోమణి సకలనీతిసమ్మత

తము ఆప్రగ్రంధములలో శివదేవునికృతు లు ఉదాహరణముగాఁ గైకొనఁబడెను

౧౫౩. శేషాచలపతి, యామునజాల

ని, నాగవరపాడు మధిర తాలూక

కా. ౧౨౦సం॥ క్రిందట

ర. వసిష్ఠజనక సంవాదము (ముద్రితము) రామాయణము యక్షగానము (అ.ము.)

వి. మొదటిది వావిళ్లవారికడ మదరాసులో లభించును. రెండవగ్రంథము కవివంశజా లకడ కంభము మెట్టులోఁ గలదు.

౧౫౪. శేషప్ప

ని. ధర్మపురి కరీంనగరు జిల్లా

కా. ౧౫౦సం. క్రిందట

ర: నరసింహశతకము, నరహరిశతకము ధర్మ పురిరామాయణము యక్షగానము

వి. ఈధర్మపురి గోదావరి తీరమునందున్నది. కవి సాతానివైష్ణవుఁడు. ఈతనిగూర్చి పె క్కుకథలు వాడుకలోనున్నవి.

౧౫౫. శేషాచార్యులు, బోరవెల్లి

ని. గద్వాలసంస్థానము

కా. ౧౫౦సం. క్రిందట

ర. యథాశ్లోక తాత్పర్య రామాయణము. యుద్ధకాండము.పూర్వభాగము రఘునాథా సములు (ముద్రితము)

వి. ముద్రితప్రతి గద్వాల సంస్థానమునందు లభించును. కవితండ్రి రాఘవాచార్యులు కృతి గద్వాల కేశవస్వామి కంకితము

ని. కలువకోలను మహబూబునగరుజిల్లా

౧౫౬. శేషాచార్యులు, వాడాల

కా. ౧౦౦-౧౨౦సం॥క్రిందట

ర. మైథిలీపరిణయము (ప.కా) అముద్రితము

ని. గద్వాలసంస్థానమునఁ ఇక్కవి ఆస్థానకవి ఈగ్రంథము కొండ్రావులపల్లి కోడేరు పోష్టు మహబూబునగరుజిల్లాలో సుద ర్శన పురుషోత్తమాచార్యుల గారి వద్దను గద్వాల శ్రీ పెరుంబుదూరు కృష్ణమాచార్యు లవద్దను వీరిప్రతులు కలవు.

౧౫౭. శ్రీనివాసాచార్యులు, కవితా ర్కికసింహ

ని. మంచాలకట్ట జటప్రోలుసంస్థానము

కా. ౩౦౦సం: క్రిందట

ర. [తెలియదు]

వి. సంస్కృతమున నెన్నియో గ్రంథములు రచించిరి. [యీవివరము ముందు సంపా దించి ప్రకటింపబడును]

౧౫౮. శ్రీనివాసాచార్యులు, తిరుమల బుక్కపట్టణము

ని. సురపురము సంస్థానము

కా. శా.శ ౧౬౩౦ ప్రాంతము

ర. తత్త్వమార్తాండము ౨౪౦౦౦ శ్లోకముల గ్రంథము,నయద్యుమణి గుణమీమాంస, సిద్ధాంతచింతామణి, ఉపసంహారవిజయా వరాజయ. జ్ఞానరత్నప్రకాశిక ,చతుస్సూ త్రి, త్రయ్యంతఘంటాపథ. దురుపదేశధి క్కార, రహస్యత్రయ సారగాథావ్యా ఖ్య మొదలగు వేదాంతగ్రంథములు, దత్త రత్న ప్రదీపిక, గ్రహణభుక్తి దీపిక, శ్రీజ యంతినిర్ణయము మొదలగునవి. వివర ములు ముందు ప్రకటింపబడును

౧౫౯. శ్రీనివాసతాతాచార్యులు, బుక్కపట్టణము తిరుమల

ని. సురపురము

కా. క్రీ.శ ౧౬౦౦ప్రాంతము

ర. రసోద్గారభాణము

వి. ఈకవి ౧౫౮ అగు శ్రీనివాసాచార్యులకు తండ్రిగారు. అఖండవిద్వాంసులు

౧౬౦. శ్రీనివాసరాఘవాచార్యులు, కవితార్కికసింహము

ని. మంచాలకట్ట జటప్రోలుచెంత

కా. శా.శ ౧౮౦౭ జ. ము.౧౮౮౫ లో

ర. లక్ష్మీపంచాశత్తు, ధ్వాంత మాత్రాత్మవి చారము

వి. ఈయన చతుస్తంత్ర పారంగతులు

౧౬౧. శ్రీనివాసాచార్యులు, కవితార్కికసింహ

ని, పంచాలకట్ట జటప్రోలుచెంత
కా. శా.శ ౧౫౯౪-౧౫౯౬
ర: అచపప్రామాణ్యగమనిక, ఏకాదశినిర్ణయము, శృతప్రకాశిక, ఊర్ధ్వపుండ్రప్రద్వవిద్యాంగనిర్ణయము, పాదావళి, మాధ్వమతశతదూషణి, బ్రహ్మనందీయ ఖండనము, భేదధిక్కారన్యక్కారః
వి. ఇవిగాక ౬౦ పుస్తకములు రచించెను కొయిలకొండలో సురవరం అనంతరెడ్డిగారి వలన యీయన శా.శ ౧౬౨౭ లో నొక గ్రామము దానముగనొందెను.

౧౬౨. శ్రీరంగాచార్యులు, వాత్స్య

ని. బూరుగుగడ్డ
కా. ౨౦౦సం: క్రిందట
ర. శాల్మలీకందచందన విలాసము. ఆ.
వి. ఇందుబూరుగుగడ్డదేవాలయమహాత్త్వము నిర్మాణక్రమముచరిత్రమునకనుకూలముగ పద్యరూపముగ రచింపఁబడెను. హైదరాబాదు లక్ష్మణరాయపరిశోధక మండలిలో ప్రతిగలదు కవిస్తుతిలో అల్లసాని పెద్దన్నను పేర్కొనెను.

౧౬౩. శ్రీరామకవి, రాపాక

ని. పరకాల కా. ౧౭౮౦ క్రీ.శ
ర. అధ్యాత్మరామాయణము

౧౬౪. సంజీవకవి చింతలపల్లి

ని. గంగాపురము మహబూబునగరు జి.
కా. ౨౦౦ సం|| క్రిందట
ర. చంద్రాంగదోపాఖ్యానము
వి. ఈకవి చింతలపల్లి వీరరాఘవకవికిఁ బూర్వుఁడు: గద్వాలాది సంస్థానములలోఁ పేరొందినవాఁడు గ్రంథమలభ్యము.

౧౬౫. సంజీవరాయకవి, రావూరి

ని. కొలనుపాక
కా. క్రీ.శ. ౧౭౫౦ ప్రాంతము
ర. రుక్మిణీపరిణయము. [ము.] వీరనారాయణశతకము [ము.] త్రివిక్రమవిలాసము, వసుదేవనందన శతకము, భాగవతము, ౧౧. ౧౨. స్కంధములు.
రుక్మిణీపరిణయము కొప్పర్తి నరసకవికృతమనికొందఱితలంపు.

౧౬౬. సర్వప్ప, కాసె

ని. ఓరుగల్లుప్రాంతము
కా. క్రీ.శ. ౧౪౦౦ ప్రాంతము
ర. ప్రతాపచరిత్రము
సిద్ధేశ్వరచరిత్రము ద్విపద
ర. వరంగల్లు ప్రాంతవాసియగుట నిచటిప్రవాదములను గ్రంథస్థము గావించెను. కవితావిషయముకంటె చరిత్రాంశమున నితనివి ప్రమాణగ్రంథములు.

౧౬౭. సర్వజ్ఞ సింగభూపాలుఁడు

ని. రాచకొండ
కా. క్రీ.శ. ౧౩౪౦౩౧౪౨౦
ర. రసార్ణవసుధాకరము [సంస్కృ] అమరవ్యాఖ్యానము
వి. ఈపేరుగలవారు రాచకొండపాలకులలో నిరువురుగలరు. ప్రకృతవ్యక్తి మొదటివాఁడు. ఈతఁడుకవియు సర్వజ్ఞ బిరుదాంకితుఁడునైయున్నాఁడు. రసార్ణవసుధాకరము విలువగలలక్షణగ్రంథము (ముద్రి)

౧౬౮. సింగనార్యుఁడు, మడికి

ని. రామగిరిదుర్గము
కా. క్రీ.శ: ౧౪౦౦ ప్రాంతము
ర. జ్ఞానవాసిష్ఠరామాయణము, పద్మపురాణము, సకలనీతిసమ్మతము, భాగవత దశమస్కంధము, నీతితారావళి.
వి. రామగిరిలో నివాసమేర్పఱచుకొని అచటిమంత్రులతో బాంధవ్యముజరిపి కృతులంకితము నొసంగెను.
జీవితము దుర్గమునందుఁజరిపెను.

౧౬౯. సింగరాచార్యులు, మరింగంటి
ని. దేవరకొండసీమ
కా. ౨౫౦ సం॥ క్రిందట
ర. శ్రీకృష్ణశతానందీయము, కృష్ణతులాభారము. రామకృష్ణచరిత్రము, నాటకశాస్త్రము. ప్రేమాభిరామము, ధనాభిరామము, నలయాదవ రాఘవపాండవీయము, అలంకారసంగ్రహము ఆంధ్ర భాషాభూషణము, రతిమన్మథాభ్యుదయము, రామాభ్యుదయము, నిరోష్ఠ్యరామాయణము, నిరోష్ఠ్యశుద్ధాంధ్ర సీతాకల్యాణము.
వి. తుదిరెండును ముద్రితములు. ఇంకనెన్నో గ్రంథములు రచించినట్లు కృతులలోం జెప్పఁబడెను.
వివరములు. ముందు ప్రకటింతుము.
చూ. గోలకొండపత్రిక శ్రీముఖ భాద్రపద శు॥ ౧౫

౧౭౦. సింగయ్య, సిరుమర్రి
ని. సిరుమర్రి నల్లగొండజిల్లా
కా. ౪౦౦ సం॥ క్రిందట
ర. ఆంధ్రీకరణ భారతము అముద్రితము.
వి. భువనగిరిలో నొకవైశ్యునకీ గ్రంథమంకితము. ఈవివరములు కాశినుండి చిదిరెమఠము వీరభద్రకవిగారు తెలిపిరి

౧౭౧. సింగనార్యుఁడు, ఏర్చూరి
ఏర్చూరు
కా. క్రీ. శ. ౧౫౦౦ ప్రాంతము
ర. భాగవతము షష్ఠస్కంధము. కువలయాశ్వచరిత్రము
వి. ఏర్చూరు నల్లగొండమండలములోనిది. ఈ ప్రౌఢకవి రచించిన కువలయాశ్వ చరిత్రము అముద్రితము. ఉదాహరణపద్యములందలివి చాలప్రౌఢముగానున్నవి.

౧౭౨. సింగరాచార్యులు
ని. వేల్పుకొండ
కా. క్రీ.శ ౧౮౦౦ ప్రాంతము
ర. అర్చిరాదిప్రబంధము [ద్విపద] అ.
వి. ప్రతివాదిభయంకరము నరసింహాచార్యులకిక్కవిశిష్యుఁడు. ప్రతి హనుమకొండ పరిశోధకమండలియందుఁగలదు.

౧౭౩. సుబ్బాశాస్త్రులు, అక్షింతల
ని. వేపర్ల, వనపర్తి సంస్థానము
కా. ౬౫ సం॥ క్రిందటనుండెను
ర. భాష్యార్థరత్నమాల. [ఆర్యావృత్తము] ప్రహసనము అ. ము. కర్నూలు వెల్లాల శంకరశాస్త్రిగారవద్ద నున్నది.
వి. జగద్విఖ్యాత విద్వాంసులు అనేకసంస్థానములలో నఖండ గౌరవములందిరి. వేదాంతశాస్త్రమునందీయన అత్యంతవిజ్ఞాని. [ఈతని చరిత్రము ముందు ప్రకటింపబడును.]

౧౭౪. సుబ్బాశాస్త్రి, గార్గేయపుర
ని. గద్వాల సంస్థానము
ర. యథాశ్లోకతాత్పర్య రామాయణము, అరణ్యకాండము, ఆశ్వాసము 3. ము:
వి. ప్రతిగద్వాల సంస్థానమున ముద్రితము.

౧౭౫. సోమనాథకవి, పట్టమెట్ట
చిక్కావోలు [దోమకొండ]
కా. క్రీ.శ. ౧౫౦౦-౧౫౫౦
ర. సూతసంహిత, బ్రహ్మోత్తరఖండము.
వి. ఈరెండుగ్రంథములు దోమకొండసంస్థాన ప్రభువులచే ముద్రితములు. దోమకొండ సంస్థానాధిపతుల కాలముననిది మెదకుజిల్లాయందుండెను.

౧౭౬. సోమనాథకవి
ని. వేములవాడ
కా. క్రీ. శ. ౧౬౫౦ ప్రాంతము
ర. వసుచరిత్రమునకు విద్వన్మనోరంజనివ్యాఖ్య, చతుర్భుజాభిషేకము [అము] యాదవచరిత్రము [అము] గంగాగౌరీ సంవాదము [అము]
వి. కవితనవ్యాఖ్య వేములవాడ రాజేశ్వరున కంకితము గావించెను. మిగిలిన మూఁడు గ్రంథములపేరులు వసుచరిత్ర వ్యాఖ్యనుండి ఉద్ధృతములు.

౧౭౭. సోమభూపాలుఁడు

ని. గద్వాల
కా. రతిరహస్యము, అష్టపదులు అను.
ర. ౨౦౦ సం॥ క్రితము
వి. హరిభట్టారకుఁడు సంస్కృతీకరించిన రతిరహస్యము ఈ తెలుఁగునకు భాషాంతరీకరణము. రతిరహస్యము (తెలుగుపద్యముల, తాళపత్రప్రతి సు. ప్రతాపరెడ్డి గారివద్దకలదు.

౧౭౮. సోమనాథుఁడు, పిడుపర్తి

ని. ఒరంగల్లుప్రాంతము
కా. క్రీ.శ. ౧౫౦౦లు.
ర. బసవపురాణము పద్యము
ప్రభులింగలీల ద్విపద
వి. ఈయన బసవకవికిఁ కుమారుఁడు ప్రౌఢకవి. ఈ రెండుగ్రంథములు (ముద్రి)

౧౭౯. సోమనాథకవి, పాలకుర్తి

ని. పాలకుర్తి
కా. క్రీ. శ. ౧౧౫౦ ప్రాంతము
ర. బసవపురాణము, పండితారాధ్యచరిత్రము అనుభవసారము, చెన్నమల్లుసీసము, వృషాధిపశతకము ఇవిముద్రితములు, బసవోదాహరణము. సోమనాథభాష్యము, రుద్రభాష్యము. బసవోదాహరణము. నమస్కారగద్యము, పంచప్రకారగద్యము పంచప్రకారగద్యము, అక్షరాంకగద్యము, అష్టోత్తర శతనామగద్యము, వృషభాష్టకము, బసవాష్టకము.
వి. ఈయన కన్నడము తెలుఁగు సంస్కృతములలో గ్రంధములురచించెను. మరియు పాలకుర్తి (వరంగల్లుచెంత) గలదు. సిద్ధిపొందినది యిటనేయని కొందఱందురు. సిద్ధిపొందిన చిహ్నములు చూపుదురు. మతకర్తలలో నింతప్రౌఢకవి ఆంధ్రవాఙ్మయమునందు లేఁడు ఈయనకంకితముగా రచింపఁబడిన గ్రంథము లాంధ్రమునఁ బెక్కులుగలవు.

౧౮౦. హనుమంతమ్మ

ని. బొల్లెం జి. నిజామాబాదు
కా. ౧౦౦ఏండ్లక్రితము
ర. స్తవములు అ.
వి. ఈయమ మడివ్వాళ్లయ్యగారిభార్య పరమపతివ్రత, వరప్రసాద లబ్ధముగా బసవలింగప్పఅనుకుమారుని గాంచెను:

౧౮౧. హరిభట్టు

ని. కంభము మెట్టు
కా. క్రీ.శ ౧౬౦౦ప్రాంతము
ర. రతిరహస్యము [సంస్కృతము] మత్స్యపురాణము (ముద్రితము, నృసింహపురాణము పిఠాపురములోను
కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్తు లోను ముద్రితము

౧౮౨. హరిహరుఁడు, బొమ్మకంటి

ని. రాచకొండ
కా. క్రీ.శ ౧౪౦౦ ప్రాంతము
ర. అనర్ఘరాఘవమునకువ్యాఖ్య
వి. బొమ్మకంటి అప్పలాచార్యులకీయన శిష్యుఁడు. మహా విద్వాంసుఁడు. ప్రతిమ ప్రదాసు ఓరియంటలు లైబ్రరిలోఁగలదు.

౧౮౩. హొన్నయ్య, చరిగొండ

ని. చరిగొండ
కా. క్రీ.శ ౧౫౦౦ ప్రాంతము
ర. జ్యోతిషరత్నాకరము [ప.కా]
మహబూబునగరుజిల్లా చరిగొండ నివాసి, చరిగొండధర్మకవి చరిగొండ నరసింహకవి, ఈహొన్నయ్య ఒకకుటుంబములోనివారి. పూర్వోత్తరములు పరిశీలింపవలసియున్నవి.

తప్పొప్పుల పట్టిక

పుట	పద్యపంక్తి	తప్పు	ఒప్పు
౭	౩	చిదాన్వ	చిదన్వ
౧౦	౬	సూర్యసం	సూర్యసం
౧౧	౨	నాత్మ్మ	పెంపున్
౧౧	౨౦	గిఁయు	గిఁయు
౧౪	౧౧	ఝేలఁ	నేలఁ
౧౪	౨౦	కంకపత	కంకపత్ర
౧౫	౧౦	తాష్పస్వ	తాష్టస్వ
౨౫	౩	శ్రీధవభాను	శ్రీధవబాణు
౨౬	౧	శ్రీవనిత	శ్రీవనితా
౨౬	౯	దృగోత్పల	దృగుత్పల
౨౮	౮	శరుణం	శరణం
౨౯	కవిపేరు	శిలింగం	శిలిగం
౩౬	౫	ధీరా	వరా
౩౭	౩	భూమేల్	బూమేర్
,,	౪	ధామై	ప్రోమై
,,	౭	యూప్లా	యూపా
,,	౯	భవ్య	భూరి
,,	౧౧	నవ	ధుత
౩౮	౧౮	భక్తిముక్త	భక్తముక్తి
౩౯	కవిపేరు	శ్రీ కె యూమునా	శ్రీ. కె యామునా
౪౦	౧౦	సరసీరుహాక్షీ	సరసిరుహాక్షీ
౪౬	౯	పుపాశ్య	పుపాస్య
౫౧	౧౪	జగత్పతే	జగత్పతీ
౯౦	౨౧	ర్భరశ్లోక	ర్భరమగుశ్లోక

పుట	పద్యపంక్తి	తప్పు	ఒప్పు
౯౮	౬	నొండయండ	నొండయుండ
౯౯	౩	కుంభీఢ్థితి	కుంభీఢ్డితి
౯౯	కవి. పేరు	పైడికంటి	పైడిమఱ్ఱి
౧౧౪	౧౧	వేగ	మగువ
,,	౨౩	వేగ	మగువ
౧౧౯	౯	రీత్యన్ని	రీత్యాన్ని
౧౨౮	౬	రిష్ఠ	రిష్ట
,,	౧౨	సత్పృథయా	సత్పృథమా
౧౨౯	౨	కబ్ది	కల్మ్రి
,,	౧౮	జేసిన	జేయన
౧౩౦	౫	సేయు	సేయ
౧౩౧	౧౬	నేల	నెల్ల
౧౩౫	కవి, నెం	౧౪౪	౧౪౫
,,	౩	శుభస్క	శుభంక
,,	౭	సహిన్న	సన్ని
౧౩౬	౧౩	నవుడు	నవుడు
౧౩౯	౧౨	శీతకాహాన	శీతకరవాన
౧౮౪	౩	భూరితర	బహుళతర
౧౮౮	౧౫	చితోయి	చితివోయి
౧౮౯	౪	గ్గుడువ	గుడువ
,,	,,	దీనవర్ష	దీనకర్ష
,,	౧౪	నుడవడ	నుడివడ
,,	౧౭	అడకుఁవ	అడఁకువ
౧౯౫	౫	వల్లవ	పల్లవ
,,	౯	జరపిరతర	జరరపితర
,,	౧౩	రాఢ్యయ	రాఢ్యమ
౨౧౨	౧౨	చూరిచి	గూరిచి
౨౧౩	౫	తైషపతి	తైషఃపతి
౨౧౮	౧౪	నాంధ్రబాషి	తెనుఁగుబాస

పుట	పద్యపంక్తి	తప్పు	ఒప్పు
౨౨౧	శ్రీ౩ క.	ఉతరప్రభో	ఉత్తరప్రభో
౨౨౬	౧౫	ధీనమాన	దీనమాన
౨౨౭	౧౦	శాశ్వత	నిశ్చిత
,,	౧౯	జలుక	జిలుక
౨౨౯	౧౨	విట్యూచ్ద్రా	విట్యూఛ్ద్రా
౨౩౦	౫	విదాం	విద్వాం
౨౪౧	౧౦	నీక్షుంప	నీక్షింప
౨౪౬	౨౦	చమృమృ	చమృ
౨౪౭	౨౩	మంత్రశే	మంత్రశ్రే
౨౫౦	౧౨	స్వాతం	స్వాంతం
౨౫౯	౧౬	వ్రమద	ప్రమద
౨౬౩	౨౨	ముఖుంబు	ముఖంబు
౨౬౫	౪	కొరగి	కెఱగి
౨౭౭	౩	జెదరి	బెదరి
౨౮౩	౧	దుర్మత	దుర్మతవాద
౨౯౦	౬	భావంబుతోవరలు	భావంబుతోడుతవరలు
౨౯౩	౨	లజ్ఞాను	లజ్ఞాన
౨౯౮	౧౨	దరధవు	దరభవు
,,	,,	ము౯	ముల్
౩౦౭	౨	నాట్యమాడి	నటనసల్పి
౩౦౮	౧౩	నామమా	పేరునా
,,	౧౫	మమ్మ	మమ్మ
౩౧౬	౯	ఖ్యావనాత్	ఖ్యాపనాత్
,,	౧౪	ప్రకృతిరిశ	ప్రకృతిరివ
౩౨౪	౭	శరారి	శరారి
,,	౧౫	పన్నుతి	సన్నుతి
,,	౧౬	నిలయంబులలో	నిలయంబులో
౩౨౬	౨౩	మునిలీరానిల	మునిలీలానిల

గోలకొండ పత్రికా ప్రచురములు

౧	హిందువుల పండుగలు—౩౨౦ పుటలు అనేక పటములు కర్త: సురవరము ప్రతాపరెడ్డిగారు	౧—౮—౦
౨	సంఘోద్ధరణము—సంఘాభివృద్ధి మార్గములు చక్కగా నిరూపింపబడినవి. పుటలు ౯౦ కర్త. ప్రతాపరెడ్డిగారు	౦—౬—౦
౩	ఉచ్ఛలవిషాదము—కాశ్మీర దేశచరిత్రాత్మకమైనది వీరరసప్రధానము సుమారు ౧౦౦పుటలు	౦—౧౨—౦
౪	కృష్ణార్జున సంవాదము—ద్విపద ప్రాచీనకవి నాదెండ్లగోపప్రధాని కృతము కృష్ణరాయల నాటిది అపూర్వగ్రంథము	౦—౬—౦
౫	కృష్ణాలహరి—సంస్కృత శ్లోకములు తెలుగు పద్యములతో సహా పారాయణ యోగ్యము.	౦—౨—౦
౬	కర్నూలురాజుల వంశావళి—చారిత్రికము	౦—౨—౦
౭	చార్మినార్—పద్యములు కర్త సముద్రాల రాఘవాచార్యులు సచిత్రము	౦—౨—౦
౮	రఘునాథ్ వచనము—ఊటుకూరు సత్యనారాయణరావు బహదరువారు వ్రాసినది చారిత్రిక గాథ	౦—౨—౦
౯	గోలకొండ భావసంవత్సరాది సంచిక—	౦—౮—౦
౧౦	సుధాలహరి—శ్లోకములు పద్యములు పారాయణ యోగ్యము	౦—౨—౦



మావద్ద అమెరికా దంతములు శ్రేష్ఠమైన జర్మని హిండో లైట్ ప్లేటులో నూతనపద్ధతిగా తయారుచేయబడును. ఒకసారి కట్టించుకొనిన తమజీవితకాలములో తిరిగి కట్టించుకొన అవసరములేదని గ్యారెంటి యివ్వగలము.

పండ్లనొప్పులు పుచ్చులు నోటిదుర్గంధము ఔషధములచేతను యింజక్షన్ లిచ్చియు అత్భుతముగా నివారణ చేయగలము.

బీదసాదలకు తగురీతిని చార్జిచేయబడును.

డాక్టర్, ఆర్. యస్. దుర్గయ్యా దంతవైద్యులు

దవాఖాన.— విక్టర్ అండు కో,

సుల్తాన్ బజారు హైదరాబాదు-దక్కన్

I Chamboowala
Gulzhar Houze
Hyderabad-Dn.
AUTHORISED DEALERS
West End
and
Favre Leuba

ఐ. చంబూవాలా
గుల్జారుహౌజు
హైదరాబాదు-దక్కన్
ఆథరైజుడ్ డీలర్సు
వెస్ట్ యెండ్
ఫేవిలాబా

బి. జి. చిమల్గి

ఫోటోసామానులు మరియు గ్రామొఫోనుల
వ్యాపారులు జాంబాగు

అన్ని క్రొత్త తెలుగు రికార్డులును దొరకును.

ఎచ్. యం. వి., ట్విన్ మరియు హచిన్సు

క్రొత్త పౌరాణిక, సాంఘిక నాటకములు

అన్ని కొడకు సప్లయర్లకు భవనము

మరియు మిక్కిలిపేరు పొందిన ఫోటోస్టోర్సు

మేము శ్రేష్ఠమైన జర్మనుమాడలు క్యామెరాలను చౌకధరలకు విక్రయించెదము. ౧. నమ్మకమైన రకము. ౨. ధనవంతులకును సామాన్యులకును కూడ అనుకూలించు ధరలు. ౩. డ్రాయింగు, ఎన్లార్జింగు సామగ్రి స్టాకులోనున్నది. ౪. అమెచూరు డెవలంపుపి. పంకి స్పెషల్ సర్వీసు.

చాలచిన్న రిఫ్లెక్సు కెమిరా వెల: రూ. ౧౦౫. పతా:— మెహతా బ్రదర్సు.

ఫోటోగ్రఫు డీలర్లు, సుల్తాన్ బజారు హైద్రాబాదు - దక్కన్.

మీకండ్లపై  దయదలచుడు

అమిత ప్రకాశముగలవస్తువును దీర్ఘకాలము చూడకుడు. ప్రకాశము మంచిదై యుండవలెను. అనగా అట్టిప్రకాశముగాని, మసకమసకగాగాని యుండరాదు. అంతేగాక కాంతి వెనుకనుండిగాని లేక యెడమప్రక్కనుండిగాని వచ్చి కంటిలోగాక పుస్తకముపై బడవలెను. వీపును కిటికీవైపు మళ్లించి కూర్చుండినచో యిదిజరుగును.

అస్పష్టముగాను చిన్నఅక్షరములలోను ముద్రింపబడిన పుస్తకములను గాని పేపరుగాని చదువవలదు. అక్షరములు ఎప్పటికిగాని ఎత్తులో ౧½ మిల్లిమీటర్లకంటె చిన్నవిగాగాని లావులో పావుమిల్లిమీటరుకంటె తక్కువగాగాని నుండరాదు.

నేరుగా ఎండలోగాని, ప్రదోషకాంతిలోగాని చదువవలదు.

తళతళలాడు తెల్లకాగితమును ముఖ్యముగా మిరుమిట్లుగొల్పుచు కనులకు బాధకలిగించు గ్లేజుకాగితమునుగాని ఉపయోగించవలదు.

అప్పుడప్పుడు పుస్తకము నుండి దూరముగాచూచుచు కండ్లకువిశ్రాంతినిమ్ము. పుటను త్రిప్పునప్పుడెల్ల యిట్లుచేయవలెను.

ఆరోగ్య స్థితినిబట్టి ౬ లేక ౭ వ సంవత్సరములవరకు పిల్లలను బడికి పంపరాదు.

రైలు బండిలోగాని, యితరబండిలోగాని, పడకలో పరుండిగాని చదువవలదు.

చదువునపుడును వ్రాయునపుడును శిరస్సును శరీరమును చక్కగానుంచవలెను. డెస్కులనుగాని కుర్చీలనుగాని హాయిగా కూర్చుండుట కనుకూలముగను, శిశువు పుస్తకములపై వ్రాలకుండునట్లును నిర్మించవలెను. పుస్తకముపైకి వంగరాదనియు, ౧౨ మొదలుకొని ౧౫ అంగుళములదూరము వరకు తనకు అవసరమగునంతదూరము డెస్కుపై యెత్తుచేసుకొనవలసినదనియు శిశువుకు చెప్పవలయును. శిశువు వంగవలసిన అవసరములేకుండ డెస్కుమీద చెక్క ౩౦ డిగ్రీల కోణముగల వంపు గలదై యుండవలెను. బడిపిల్లలలోనుండు గూనియు, తలఅదరుటయు ఉపాధ్యాయుడును ఆరోగియు సరియైనవిధమున కూర్చొనువిషయంలో శ్రద్ధవహింపనందుకు ఫలములే.

వివేకముగలవారు క్రిందవర్ణించిన ప్రకృతి హెచ్చరికలను జాగ్రత్తగ గమనించుడు:—

నీళ్లుకారుట, మంటలు, వెలుతురును ఓర్వలేకపోవుట, దురద, ఎరుపు, కంటిరెప్ప అంచునకాయ, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవుట, ఒకకన్ను కంటె మరియొకకన్ను చిన్నదిగానుండుట, రెప్పలల్లార్చుట, కండ్లచుట్టును నల్లటిడాగరాలు ముడుతలు, మెల్లకన్ను, నొసటిముడుతలు, నత్తి, సభాపిరికితనము, బిత్తరచూపు, తలతిరుగుట, తలనొప్పి, పుస్తకములపై అయిష్టము, చదువునపాదుకునకుపాటు, మూర్ఛ, దృష్టిచెదరుట, మునికోపము, మఱపు, నిర్లిప్తత, అలసట, చదువుటకు పుస్తకాలను ౧౨ యించులకంటె దగ్గఱగాని దూరముగగాని ఉంచుకొనుట, రాత్రిళ్లు చిన్న అక్షరములను చదువుటవల్ల కష్టము, కంటియెదుట సాలీళ్లమాదిరి తిరుగుచున్నట్లు కనబడుదారములు, లేక నల్లనిమచ్చలు;

ఎండకైగాని, కంటిచూపునకైగాని వైద్యులవల్లగాని, ఆస్పత్రులనుండిగాని సలహాపొందక కండ్లఅద్దములను కొనవద్దు. గుమాస్తాలకు సగము ద్దములు కల్లారూపా ౧౦ నుండి అంతకంటెయెక్కువ వెలగలవియుగూడ దొరకును.

హార్డి అండు కో

ఆప్టిషియన్సు అండ్ అక్యూలిస్టు, (లండన్)

124 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

మీరు మిక్కిలి తప్పు దారిలో యున్నారు

అన్ని ప్రకటన పత్రికలవారును మిక్కిలి లాభము లేకుండా యున్నవి. మీరు ఒకసారి అతంకనిగ్రహ గోలీలను వాడిన తెలుసుకొనగలరు. యింతవరకు తప్పుత్రోవలో యున్నారు. ఈ మాత్రలు అజీర్ణం, రక్తము చేయుట, ముష్టి మైథునవల్లకలుగు రోగములను, మరియు, స్వప్నస్ఖలనం, నపుంసకత్వము యిటువంటి వ్యాధులను నిర్మూలముగా పోగొట్టి వీర్యవృద్ధి బలమును కలుగజేయును. మాత్రలబుడ్డి వెల రు ౧_౮ అణాలు మాత్రమే. దొరకు స్థలము.

భగవాన్ అండు కంపెనీ గుల్జార్ హౌజ్ హైదరాబాద్_దక్కన్



సర్ సి. వి. రామన్, కె. టి, యం. ఏ. పి. ఏచ్ డి., డియస్‌సి., యల్‌యల్. డి., యఫ్. ఆర్. యస్.- యన్. యల్., గారిట్లు వ్రాయుచున్నారు:— మీ టాయిలెటు సబ్బులు నా యింట్లో ఉపయోగింప బడుచున్నవి. అవి సంతృప్తికరముగా నున్నవి, నంబరు 1 [లింబాసబ్బు] ముఖ్యముగా, పిల్లలకు చాల ప్రయోజనకరముగా కనబడినది.